జాయిస్ మేయర్

# సన్నిహితముగా దేవుని తెలుసుకొనుట

నీవు అనుకున్నంత సన్నిహితముగా ఆయనతో ఉండుట

# సన్నిహితముగా
# దేవునిని
# తెలుసుకొనుట

# సన్నిహితముగా దేవుని తెలుసుకొనుట

నీవు అనుకున్నంత సన్నిహితముగా ఆయనతో ఉండుట

జాయిస్ మేయర్

JOYCE MEYER
MINISTRIES

Nanakramguda, Hyderabad - 500 008

© 2003 by Joyce Meyer

All rights reserved. No part of this book may be reproduced in any form or by any electronic or mechanical means, including information storage and retrieval systems, without permission in writing from the publisher, except by a reviewer who may quote brief passages in a review.

Knowing God *Intimately - Telugu*

*FIRST PRINT - 2009*

*Printed at*

Caxton Offset Pvt. Ltd.

Hyderabad - 500 004

*ఈ పుస్తకమును దేవుని సన్నిధిలో నేను ఏవిధముగా నివాసము చేయాలో మరియు ఆత్మీయముగా ఏ విధముగా ఎదగవలెనని ఎల్లప్పుడును నాకు బోధించి నాకు త్రోవ చూపిస్తూ నన్ను నడిపించుచున్న ఆ పరిశుద్ధాత్మ దేవునికి అంకితము చేయుచున్నాను.*

# విషయసూచిక

పరిచయం : ఇంకా ఉన్నదా ?. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ix

సన్నిహిత స్థాయి – 1 : ప్రత్యక్షపరచబడిన దేవుని సన్నిధి. . . . . . . . . . . . . . . . . .1

**1.** ఏదో కోల్పోయినట్లనిపిస్తుంది. . . . . . . . . . . . . . . . . . . . . . . . .3

**2.** అవును, ఇంకా ఉన్నది!. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .19

**3.** దేవుని గృహము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .37

**4.** నూతన నిబంధన క్రింద జీవించు. . . . . . . . . . . . . . . . . . . . . .52

సన్నిహిత స్థాయి – 2 : రూపాంతరపరచే దేవుని శక్తి. . . . . . . . . . . . . . . . . 65

**5.** శక్తిచేతనైనను బలముచేతనైనను కాదు గాని నా ఆత్మచేతనే. . . . . . . . . . . . .67

**6.** దైవిక సహాయకుడు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 87

**7.** దేవుని ఏడు ఆత్మలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .105

**8.** అసాధారణ రాజ్యము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .131

**9.** పరిశుద్ధాత్మ పూర్ణత్వాన్ని పొందటం. . . . . . . . . . . . . . . . . . . . .151

సన్నిహిత స్థాయి 3: ప్రతిఫలించు దేవుని మహిమ. . . . . . . . . . . . . . . . . .167

**10.** పరిశుద్ధాత్మతో నిత్యము నింపబడుడి. . . . . . . . . . . . . . . . . . . .169

**11.** పరిశుద్ధాత్ముని దుఃఖపెట్టకు. . . . . . . . . . . . . . . . . . . . . . .182

**12.** పరిశుద్ధాత్ముని ఆర్పకుడి. . . . . . . . . . . . . . . . . . . . . . . . 194

**13.** ఆత్మవరములు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .206

సన్నిహిత స్థాయి – **4 :** దేవుని నిత్యజీవఫలము. . . . . . . . . . . . . . . . . . . . . . . . **229**

**14.** ప్రతిఒక్కరికీ ఈవులు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . **231**

**15.** అగ్ని బాప్తిస్మము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . **242**

**16.** పరిశుద్ధాత్మ సహవాసము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . **264**

**17.** అన్నిటిలో అద్భుతమైనది. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . **274**

ముగింపు: ప్రత్యక్షత – వేదన తీవ్రతను తగ్గించును. . . . . . . . . . . . . . . . . . **279**

# పరిచయం: ఇంకా ఉన్నదా?

చాలామంది క్రైస్తవులు మందిరానికి  వెళ్తూ, తాము పాటించాలి అని అనుకునే పద్ధతులు / నియమాలను పాటిస్తూ, ఇదే  క్రైస్తవ జీవితం అని అనుకుని జీవిస్తారు. అయితే, వారి అంతరంగంలో "అది ఇదేనా? ఉన్నదంతా ఇంతేనా?" అని ఆశ్చర్యాలోచనలలో ఉంటారు.

దేవునిని సేవించే విధానాల ప్రకారం చేస్తున్నాననుకొంటూ ఒక క్రైస్తవురాలిగా అనేక సంవత్సరాలు నేను మందిరానికి వెళ్తూ గడిపాను. ప్రభువుతో ఉండవలసిన సంబంధం ఎక్కడో ఏదో లోపం ఉన్నట్లుగా నాకు అనిపించేది. అదేదో మనసుకు తట్టేదికాదు. నా జీవితానికి సంబంధించి దేవుని ద్వారా అనేక విస్మయాత్మక మేలులను పొందినను, నాకు తెలిసిన దేవుని ఎరుగనివారి జీవితానుభవాలు ఎలా ఉన్నాయో నాకును అలాగే ఉన్నట్లుగానే అనిపించేది తప్ప తేడా తెలిసేది కాదు. నా వ్యక్తిత్వంలోను, జీవన విధానంలోను ఎన్నో సమస్యలున్నాయి. వాటిని అధిగమించాలి. మరి ఆ మార్పు తేవడానికి నాకు శక్తి చాలడంలేదు. భావరహితమైనదిగా, నిరుపయోగమైనదిగా నా ఉనికి ఉండటం నాకిష్టంలేదు. ఇదేనా క్రైస్తవ జీవితమంటే?

దైవం నుండి నాకు ఇంకా ఇంకా కావాలి. ఆయన సాన్నిధ్యం మరెక్కువగా కావాలి. ప్రభువునడిగాను – "నాకు లోపించినదేదో నాకిమ్మని". నాకేమి కావాలో, నేను వెదకుతున్నది దేనికొరకో నాకు తెలియకపోయినా ప్రభువు నా మనవి విని, నా కోరికను మన్నించి నాకు ఉత్తరమిచ్చాడు. దైవజ్ఞానంలో పెంపొందుతూ, ఆయన సాన్నిహిత్యాన్ని వృద్ధిచేసుకుంటూ మనుగడ సాధించడమే ప్రధానాంశమనీ, అదే మన జీవితాశయంగా మలచుకొని మన సృజనకార్యాన్ని సాఫల్యం చేసి అనుభవించాలనీ నాకు విశదమయింది.

ప్రతిదినం ప్రభువుతో సహవాసాన్ని కోరుకోవటాన్ని చాలా సంవత్సరాల క్రితం నేర్చుకొనకపోయినట్లయితే, ఇప్పుడు నేనీ పుస్తకం వ్రాయగలిగేదాన్ని కాదు. ప్రభువు సువార్తను అంకితభావంతో దశదిశలా ప్రచారం చేస్తున్న ఐదు వందలమంది సువార్తికులు గల – ప్రపంచ ప్రచార, ప్రసార కేంద్రాన్ని స్థాపించి, సంచాలకురాలిగా కాగలిగే దాన్ని కాదు. ప్రతి

ఏడాది వేలాదిమంది ప్రభువును తమ స్వరక్షకునిగా అంగీకరించి, మా అంతర్జాతీయ సభలలో పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందుతున్నారు.

మా ప్రచురణ కర్తలు వెలువరిస్తున్న మిలియన్ పుస్తకాలతోపాటు "లైఫ్ ఇన్ ద వర్డ్" మా సంస్థ చేయు పరిచర్య **43** ప్రపంచ భాషలలో **1.7** మిలియన్ పుస్తకాలు వెలువరించింది. **5** మిలియన్‌లకుపైగా, పుస్తకాలు ఒక్క సంవత్సరకాలంలోనే మేము పంపిణీ చేయగలిగాము. ప్రపంచవ్యాప్తంగా మూడింట రెండువంతుల భూభాగానికి విస్తరించి **2.1** బిలియన్ ప్రజలకు జీవితాలను మార్చివేసే బైబిల్ వాక్య ప్రబోధం చేసే నిమిత్తం, **250** రేడియో స్టేషన్లు, **350** టెలివిజన్ స్టేషన్ల ద్వారా ప్రతిదినం, బైబిలు వాక్యసేవ జరుగుతుంది.

లైఫ్ ఇన్ ద వర్డ్ భాగస్థుల సహకారం ద్వారా ప్రతి ఏడాది నూతన మందిరములు మరియు వేదాంత పాఠశాలలు నిర్మించబడుతున్నవి. సంస్థ ప్రభువునుండి పొందిన సహకారము వలన చెరసాలల సందర్శన, శిశు సంరక్షణ కేంద్రాలు, అనాథ శరణాలయాలు, అన్నదాన కేంద్రాలు మరియు నిరాశతో క్రుగ్గుతున్న యువతకు సద్బోధ ద్వారా జీవితాలను మలుపు త్రిప్పే కార్యక్రమాలు సాగుతున్నాయి. దేవుని వాక్యం వల్ల పరిణామం చెందిన అనేకుల ఒప్పుదల వల్ల మారిన వారి జీవితాలతో మేము మమేకం కాగలుగుతున్నాము.

జనాకర్షణగల వ్యక్తిత్వంపై ఆధారపడి మేము చేయు ఈ పరిచర్యను ఎవరును చేయలేరు. లోకములోని ప్రజలందరిని చేరుటకు ఈ పరిచర్యను పురికొల్పువాడు దేవుడే. దేవుడే ఈ పరిచర్యను కాపాడుచు పురోగమింప చేస్తున్నాడు, ఈ పరిచర్య వ్యయమును భరించుచు ప్రజల హృదయాలను తాకుచు ప్రేరేపించువాడు దేవుడే; కాని ఎవరి వ్యక్తిత్వం పరిగణించవీలులేదు. దేవుడు మమ్మును ఆదుకొననియెడల ఒక మాసములోనే వీధులపాలగుదుము. మా జీవితములలో అవసరతలు తీర్చగల మహోత్తరశక్తి దేవుడు.

దేవునితో ఒకే స్థానమునుండి మేమందరము బయలుదేరుతాము. దీర్ఘకాలము మేము ప్రభువుతో ఉండాలంటే, ఆయనతో పాటే ఎంతలోతుకైనా మేము వెళ్లవలెను. నేను నా భర్త డేవ్ అందరిలాగే సామాన్యులం. ఆయన మమ్ములను వాడుకొన్నట్లు ఆయన పనిని జరిగించడానికి ఎవరినైనా ఉపయోగించుకోగలడు. ఆయన ధ్యేయం నెరవేర్చుకోడానికి ఆయన వాక్యపరిచర్య చేయటానికి తగిన పరిశుద్ధాత్మ శక్తి నాపైన కుమ్మరించకపోతే నేను కూడా మౌనినై కూర్చుండవలసినదే. ప్రజలు వేలాదిగా నా సభలకు ఒక టెలివిజన్ పర్సనాలిటీని చూడడానికి రారు - వారు కేవలం నా ద్వారా దేవుని అభిషేకం పొందడం కొరకు వస్తారు - ఆయన ప్రత్యక్ష సన్నిధి వారి అవసరతల కొరకు ప్రత్యక్షపరచబడుతుంది.

ఒకవేళ దేవుడు నా మాటలను (బోధలు) అభిషేకించక పోయినట్లయితే అందరు నిద్రలోనికి జారుకుంటారు. కాబట్టి నా ప్రసంగాలు వినడానికి వేలాదిగా నా సభలకు

జనాన్ని ఆకర్షిస్తున్నది నా వివేకవంతమైన మాటకారితనం కాదని నాకు తెలుసు. ఆయన తన కృపాపాత్రనుండి నా ప్రసంగ సారాంశంపైన అభిషేకాన్నుంచటమే కారణం.

దేవునితో మనకున్న సన్నిహిత సహవాసము మాత్రమే మనం మనల్ని పిలిచిన కార్యనెరవేర్పునకు తగిన బలం సమకూర్చుతుంది. గృహనిర్వాహకత్వములో పాలుపంచుకోవాలా, వ్యాపారం చేయాలా, ప్రపంచ వ్యాప్తంగా తన పరిచర్య జరిగించాలా అను వివిధ అంశాల్లో ఏదో ఒకటి ప్రతిఒక్కరికీ ప్రభువే నిర్ణయించి మనల్ని శుద్ధీకరిస్తాడు.

ఈ అవకతవక దినాలలో ఏదైనా దుకాణంలో ప్రవేశించి వస్తువు కొని బయటికి రావాలన్నా ప్రభువు నీడ మనపైన పడవలసినంతగా ప్రపంచంలో నమ్మదగనంత ఒత్తిడి పెరిగింది. పరిస్థితుల్లో నెమ్మది లేదు. దుర్దినాలను అనుభవిస్తున్నవాడు ఏ క్షణంలో దానిని ప్రయోగిస్తాడో మనకు తెలియదు. పరిశుద్ధాత్మ ద్వారా దేవునితో సహవాస సంబంధాలు లేనివారు ఎప్పటికీ దుఃఖితులే. అట్టివారు తమ తోటి వారికి అదే పరిస్థితులు కల్పించే ప్రయత్నం చేస్తారు.

క్రీస్తు శరీరంలో కట్టబడినవారు దినదినాభివృద్ధిచెందుతూ ఆనందమయ జీవితం గడుపుతారని, లోకవాంఛలకు లొంగి జీవించేవారు నిరాశ నిస్పృహలతో మరీ పతనమై పోతారనేది నా నమ్మకం. యెషయా **60:2**వ అధ్యాయంలో యెహోవా వాక్కు "కటికచీకటి జనములను కమ్ముచున్నది ఆయన మహిమ నీమీద కనబడుచున్నది". ఆయన మహిమ మనపైన కుమ్మరింపబడులాగున ఆయన మనలో ప్రవేశించి పనిచేయునట్లు తగిన పాత్రలుగా మనలను మనము మలుచుకొన్నట్లయితే ఆ సన్నిధికాంతి మనయెడల మిక్కిలి ప్రకాశవంతమవుతుంది.

మరింతగా ఆయనను తెలిసికొని సాన్నిహిత్యాన్ని మనము ఆయనలో పెంచుకోవాలన్నదే దేవుని కోరిక. ఉద్దేశ పూర్వకంగానే మనము ఆయనలో శుద్ధినొంది ప్రవేశించగలమని వాక్యము తెలుపుతుంది. "ప్రభువా, నీ ప్రజలను దాస్యవిముక్తులుగా చేయడానికి నన్ను పంపుతున్నావు. సరే నాకు తోడుగా వచ్చేదెవరు?" అన్న మోషే ప్రశ్నకు ప్రభువిచ్చిన సమాధానం నిర్గమకాండము **33:14** "నా సన్నిధి నీకు తోడుగా వచ్చును, నేను నీకు విశ్రాంతి కలుగజేతును" అని. దేవుడు మనతో ఉంటే పరిస్థితులను ఆయనే చక్కపరుస్తాడు. అందుకే ప్రభువు ఆత్మ కుమ్మరింపును "పరిశుద్ధ విశ్రాంతి"గా నేను తరచుగా అంటుంటాను.

పాత, క్రొత్త నిబంధనల సమాంతర కారణాలు – నాలుగు విధాలైన సన్నిహిత సంబంధ బాంధవ్యాలు మోషే ద్వారా, ఇశ్రాయేలు జాతి ద్వారా యేసుక్రీస్తుని వెంబడించినవారి ద్వారా విశదీకరించబడ్డవి ఈ పుస్తకములో విశ్వాసులకు లభ్యమవుతున్నాయి.

"ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని" యేసు చెప్పాడు (యోహాను **3:3**). కనుక ప్రభువును తెలుసుకోవడమన్నది తొలి అనుభవము.

రక్షణ ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మనలోకి వచ్చి మనల్ని నివాసస్థలముగా చేసుకుంటాడు. **2 కొరింథీ 1:21,22**లో చెప్పబడినట్లు దేవుడు మనల్ని అభిషేకించి తనవారిగా మనపై తన ముద్రవేసి, సంచకరువుగా తన పరిశుద్ధాత్మను మనలో నింపి మనము క్రీస్తునందుండునట్లు స్థిరపరచినాడు. దినాహారాన్ని, జ్ఞానాన్ని ప్రసాదించుమని ఆయన నడుగవలెనని దేవుని అభీష్టము (యాకోబు **1:5**). మన నడిపింపు నిమిత్తము ఆయన స్వరము వినమని ఆయన కోరుతున్నాడు. “మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుక నుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును” (యెషయా **30:21**).

ఈ గ్రంథంలోని రెండవ భాగములో అ. కా. **1:4,5** క్రొత్తగా జన్మించిన తన శిష్యులతో యేసుప్రభువు విశదీకరించిన దేవునియొక్క రూపాంతరీకరణ శక్తి యొక్క ప్రశస్తమైన బహుమానముగా చూస్తాము. "నేను మీతో చెప్పిన నా తండ్రి ప్రసాదిస్తానన్న బహుమానము కోసం ఎదురు చూడండి. యోహాను నీటితో బాప్తిస్మం ఇచ్చాడు. కొద్దిదినాల్లో మీరు పరిశుద్ధాత్మ వలన బాప్తిస్మం పొందుతారు" అని ప్రభువు బోధించాడు. మనలో పరిశుద్ధాత్మ ఉన్నది, అది మనకు రక్షణనిస్తుంది అని తెలిసినా మనలో కొందరు ఈ నిరీక్షణను విస్మరించి అ. కా. **1:8**లో యేసుప్రభువు చెప్పిన పరిశుద్ధాత్మ శక్తి వరం మనకు అందకపోతేనో అన్న సంశయంతో అది పొందటానికి అన్న తాపత్రయంతో ఎన్నో కొన్ని సత్కార్యములనునవి చేస్తూ ఉంటారు "అయినను పరిశుద్ధాత్మ శక్తి మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి (సమర్ధత, నిర్దిష్టత, సాధ్యాసాధ్యాలు) నొందెదరు." పరిశుద్ధాత్మ శక్తి నిన్ను కమ్ముకొన్నప్పుడు ఆ శక్తి నీకు సులభతరంగా ఆయన కార్యాలు నిర్వర్తించటానికి తగిన సమర్ధత, నిర్దిష్టత, సుసాధ్యత అనుగ్రహిస్తాడు.

దేవుడు మనకు నిర్దేశించిన కార్యక్రమముతోపాటు సునాయాసంగా నెరవేర్చు నేర్పు సంతరించుకోడానికి మనదైనందిన జీవనాన్ని ప్రభావితంచేసే దైవికసాన్నిధ్యం గురించి చివరగా చూద్దాము. విధేయత అనునది దేవుని ఉనికిని తెలుసుకోడానికి మనల్ని ఎంతోలోతుకు తీసుకువెళ్తుంది. **1** యోహాను **2:3**లో గమనించినట్లు "(నిత్యాభ్యాసం ద్వారా) ఆయనను తెలుసుకొని (చూడటం, గుర్తించడం, అర్ధం చేసుకోవడం ద్వారా, ఆయనతో సన్నిహితం పెంచుకొని) మనమాయన ఆజ్ఞలను (సూచకక్రియలు, బోధనలు) గైకొనినయెడల (మనస్సు పెట్టుట, గమనించుట, సాధన చేయుట ద్వారా) తెలుసుకొందురు". మనము దేవునికి విధేయులమైనప్పుడు ఆయన మనపై కుమ్మరించే అత్యున్నత కృప మరియు మహిమ, ఆయన ఇతరులకై ఉద్దేశించిన గొప్పపనులకు సాదృశ్యంగా ఉంటాయి. మనలో ఆయన వరాలను పనిచేయుటకు సమ్మతించినట్లయితే మనము ఇతరులకు ఆశీర్వాదముగా ఉంటాము.

కాని ఇంకా కొంత ఉన్నది. ప్రభువు మత్తయి **5:8**లో "హృదయశుద్ధిగలవారు ధన్యులు, వారు దేవుని చూచెదరు" అని అన్నాడు గదా! దేవుని ఆత్మ అగ్నిని మనము మన జీవితాల్లోనికి ఆహ్వానిస్తే క్రీస్తువంటి మనస్సు క్రియలు లేని మన హృదయాలను ఆయన కడిగి శుభ్రపరచి శుద్ధీకరించటానికి సిద్ధంగా ఉన్నాడు. మనలను మనం తగ్గించుకొని మనలోను మనకొరకు జరుగవలసిన క్రియలకై ఆయనమీద ఆధారపడినట్లుగా ఆయనకు తెలియపరచుకుంటే ఎండుటాకులను కొమ్మలను తొలగించి వృక్షాలను ఫలింపచేసే తోటమాలివలే దేవుడు మనలను శుద్ధీకరించి ఫలింపచేస్తాడు.

వేదగ్రంథం చెప్తుంది సంఖ్యా **12:3**లో "మోషే భూమిమీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు" (నమ్రత, దయ, విధేయత వంటి సుగుణాలతో). మోషే దేవునితో ముఖాముఖిగా మాట్లాడాడు. ఇది సన్నిహితత్వానికి నిదర్శనం (నిర్గమ **33:11**), స్నేహపూరితమైన వాతావరణం. యోహాను **13:23**లో గమనిస్తే చివరిరాత్రి భోజనం బల్ల దగ్గర యోహాను తన శిరస్సును యేసుప్రభువు రొమ్ముపై ఆనుకొనినట్లు చూస్తాము. ఆత్మీయత, సన్నిహితత్వము అనునవి మరో నిదర్శనం. దేవుని సన్నిధిలో ఉన్న అనేకులకంటే మోషే, యోహానులు ఆయన సాన్నిహిత్యం కోసం ఎంతో తపన పడినట్లుగా గుర్తించగలము. భూమిపైన గల సమస్తం కంటే దేవుని సాన్నిహిత్యంకోరే ఎవరికైనా ఆయన ముఖాన్ని దర్శించుట మహాభాగ్యం ఉత్తమ వరం. **1** దిన **28:9** చూడండి. "హృదయపూర్వకంగాను, మనఃపూర్వకంగాను ఆయనను సేవించుచు సమస్త హృదయాలను, ఆలోచనలను పరిశోధించువాడును మీ అంతరంగ ఆలోచన పరిధిని ఎరిగినవాడై యున్నాడు. ఆయనను నీవు వెదకితే (ఆయనను గూర్చి పూర్తి అవగాహన కలిగి ఆయనను పొందటం మీ ప్రథమ ముఖ్యావసరంగా గుర్తించుటద్వారా) ఆయన నీకు ప్రత్యక్షమవుతాడు" అని దేవుని వాక్యం చెబుతుంది.

ఆదికాండము **2**వ అధ్యాయంలో దేవుడు ఎలా ఆదాముతో ఒక మిత్రునిలాగా ప్రక్కన నడిచి మాట్లాడుతూ గడిపేవాడో మనతోను అలాగే ప్రవర్తించదలచుకొన్న తన ప్రణాళికను మనం ఈ పుస్తకం ఆసాంతం గమనించవచ్చు. మనలను నిత్యం వెంటాడుతున్న సమస్త పాపాల కారణంగా దేవుని సన్నిధి నుండి దాగుకొన ప్రయత్నంచేస్తున్న మనల్ని వెదకిపట్టుకొని ఎంతో తపనతో మనల్ని రక్షించేందుకు ప్రయత్నిస్తున్న దేవునిని మనతో నడిచి, మనతో మాట్లాడవలెనని అభిలాషిస్తున్న కృపామయుడిని మనం ఈగ్రంథంలో చూస్తాము.

తాను ప్రేమించిన తన ప్రజలనుండి తన శక్తియుతమైన సన్నిధికాంతి వారిపై ప్రసరించి వారిని అశక్తులనుగా చేయకుండు నిమిత్తం దేవుడు పర్వతశిఖరాలపైన, గుడారాల్లోను, నిగూఢ ప్రదేశాల్లోను పరిశుద్ధమైన తెరలవెనుక తన ముఖాన్ని మరుగుపరచుకొన్నట్లు పాత

నిబంధన చెప్పుచున్నది. క్రీస్తు పరిశుద్ధ రక్తం మన ఘోర పాపాలపైన ప్రోక్షించబడితేనే తప్ప ఆయన ప్రత్యక్షత మనకు లభించదు.

అయితే మన పాపాల నిమిత్తం క్రీస్తు తన పరిశుద్ధ రక్తం చిందించిన పిమ్మట ఆయన పరిశుద్ధ రక్తత్యాగం మన సమస్త పాపాలను కడిగి మనలను పవిత్రులనుగా చేసింది కనుక మహా పరిశుద్ధత లోనికి దేవుడు మనలను ఆహ్వానిస్తున్నాడు. మనయెడల తనకు గల గొప్ప ప్రేమను నిరూపించుట కోసం మరింత దగ్గరగా మనం ఆయనను చేరడం దేవునికిష్టం. తన ప్రజలనుండి ఒకప్పుడు చాటు చేయబడ్డ ముఖాన్ని ఇప్పుడు తెరవెనుక దోబూచులాడుచూ చూడవలసిన అవసరంలేదు. ఇప్పుడు మనం పూర్తిగా ఆయన సన్నిధానమును అనుభవించవచ్చు.

జీవితాలలో మనమే దేవుని ప్రత్యక్షత కావాలి. ఆయనతో సన్నిహిత సహవాసము కావాలి. మనం నివసిస్తున్న ప్రపంచమే భయకంపితమైనది. కొన్నిసార్లు ఏమి చేయాలో ఎలా సరి చేసుకోవాలో తెలియని పరిస్థితులలో ఉంటాము. అయితే దేవుడు తన ప్రభావం ద్వారా మనకు సక్రమమైన మార్గం చూపి మనలను నడిపించటానికి సిద్ధంగా ఉన్నాడు. ఆయన ఉండటానికి శాశ్వతనివాసంగా మనం మన హృదయాలను మలచుకోవాలంతే.

ఆయన మనలను రక్షించుటయే కాక, మన ద్వారా ఇతరులను కూడా రక్షించాలన్నది ఆయన కోరిక, ప్రపంచమంతటా, ప్రతి సంస్థలోను, ప్రతి సంతలోను, ప్రతి వైద్యశాలలోను, ప్రతి పాఠశాలలోను, ప్రతి స్థలంలోను, నిర్దిష్ట పద్ధతులతో తన ప్రతినిధులను ఏర్పాటు చేశారు. ఈ అంత్యదినాల్లో చీకటి మరీ చిక్కబడుతున్న స్థితిలో ఆయనకు చెందినవారిపైన ఆయన మహిమ మహా ప్రకాశవంతమై ప్రసరిస్తుంది. దారితప్పిన వారిని సరళమైన దారికి వారు మళ్లించగలరు.

స్వచ్ఛంద సేవకులు తాము ప్రకాశిస్తూ పూర్వంకంటే ఎక్కువగా ఆయనచేత వాడబడవలసిన దినాలివి. కేవలం ఏ కొందరు పరిచారకుల వల్ల ప్రపంచం బాగుచేయబడదు. తమ పరిసరాలతోను, తమ కార్యకలాపాలతోను, వీధిసంతలలోను, ఒకరికన్నా ఒకరు మిన్నగా పనిచేయగల పరిచారదళాలు కావాలి. అందుకే నీ గిన్నె నిండి పొర్లునంతటి దేవుని కృపాసాన్నిధ్యాన్ని పొంది ఆయన కోరుతున్నట్లు సంపూర్ణ సిద్ధిని పొంది తరించటానికి అతి సన్నిహిత స్థాయి కోసం ప్రయత్నించమని నా మనవి. దేవుని అవసరత నీకుండుటయే కాదు నీ అవసరత దేవునికి ఉన్నదని గుర్తించు.

నిన్ను దేవుడు వినియోగించుకోడేమో అన్న సందేహం నీకక్కరలేదు. దేవుడన్నాడు “అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు

కలుగును. మీ వృద్ధులు కలలు కందురు." అ. కా. **2:17,18.** ప్రభువు ప్రవచన వాక్యము మనకందరికి వర్తిస్తుంది.

యెహోవా మందిర గడపలనుండి నీరు ప్రవహించడం తనకు దృశ్యమైనదని యెహెజ్కేలు ప్రవక్త తన **47**వ అధ్యాయంలో చెప్తాడు. ఈ నీరు విడుదల చేయబడుతున్న దైవాత్మకు నిదర్శనంగా నేను భావిస్తున్నాను. ముందుగా వచ్చిన నీరు యెహెజ్కేలు కాలు చీలమండల వరకు వచ్చి మోకాళ్లవరకు ప్రాకి చివరకు మొలవరకు వచ్చినవి. ఈతలోతు వరకు వచ్చినవి గనుక ఇక పైకి ప్రాకలేదు.

ఇక్కడ మనము దేవునితో మనం చేసుకోవలసిన నాలుగు దశల నిబంధలను గుర్తుకు తెస్తున్నవి. కొందరు దేవుని సమీపించాలని ప్రయత్నిస్తారు గాని వారు మోకాటిలోతంత దూరము మాత్రమే వెళ్తారు. తమను తాము నియంత్రించుకోడానికి గట్టిదైన నేల ఆసరా కావాలనుకొని అక్కడ ఆగిపోతారు. దైవాత్మను పోలియున్న ఈ నది చివరి అంశము వరకు చేరే నిమిత్తము తమ నిలకడ ఆసరా వదులుకోడానికి ఇష్టపడరు.

ప్రకటన **3:20**లో ప్రభువన్నాడు "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి నేనును నాతో కూడా అతడును భోజనము చేయుదుము" అని మనకై ఆయన ఏర్పరచిన సమస్త సుఖభోగములను పూర్తిగా అనుభవించే అవకాశం ఆయన మనకిచ్చాడు. మరియు దానికి ఆయన సన్నిధి మనకు కావాలి గదా! ఆయన అభిషేకం కావాలి. ఆయన కృప మన జీవితాలు సఫలం కావడానికి మనలో ఆయన పనికి ప్రధానమైన శక్తి మనకు కావాలి.

దైవసాన్నిధ్యమనే కొండలు ఎంతవరకు ఎగబ్రాకగలవని నీవనుకుంటున్నావు? నీ తలవాల్చుకోడానికి ప్రభువైన యేసు రొమ్ముకు ఎంతదగ్గరగా వెళ్లగలనని నీవనుకుంటున్నావు? జీవపునదిలోనికి ఎంతలోతు వరకు పరిశుద్ధాత్మ నిన్ను తీసుకొని వెళ్లవలెనని నీవు కోరుకుంటున్నావు?

ఎవరు దేవునిని చూడాలని, వెదకి, కోరి, తపనపడతారో వారు ఆయనను దర్శించి సమస్త జ్ఞానమునకు మించిన దేవుని శాశ్వత సమాధానమును అనుభవిస్తారు (ఫిలిప్పీ **4:7** చూడండి). నీవు దేవుని సాన్నిధ్యాన్ని కోరుతున్నా, లేదా దేవుని తెలిసికొని కూడా ఆయన సన్నిధి పూర్తి ఫలాలను నీవు అనుభవించలేక పోతున్నా, ఆయనతో సంబంధ మెరుగుపరచుకోలేకపోతున్నా, నీవు తెలుసుకో ఆయన ఎప్పటికీ నీకు అందుబాటులోనే ఉంటాడని, అందుకొని ఆయన సంపూర్ణతను అనుభవించు. దేవుడు నాకు కనుపరచిన మేరకు, మీకు సహాయపడటానికి, లోతైన, గంభీరమైన ఆయన సన్నిధి, మార్గం చూపటానికే ఈ పుస్తకం వ్రాయబడింది.

చివరివరకు ఈ పుస్తకం నీవు చదువుతూ వెళ్తుండగా ఎఫెసీ **1:17**లో వలె మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తి యొక్క అపరిమితమైన మహాత్యమెట్టిదో, మీరు తెలిసికొనవలె నని, మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు నేను నా ప్రార్థనయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.

విరివిగా నీవు ఆయనను తెలిసికొని, మహిమా స్వరూపుడైన తండ్రియగు దేవుడు స్తుతింపబడు లాగున నీవు వృద్ధి చెందవలెనని క్రీస్తు ప్రభువు ద్వారా వేడుకొనుచున్నాను.

# సన్నిహితముగా

# దేవుని

# తెలుసుకొనుట

# సన్నిహిత స్థాయి

# 1

## ప్రత్యక్షపరచబడిన దేవుని సన్నిధి

మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తి గలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను. మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమేన్.

ఎఫెసీ **3:15-21**

# 1

# ఏదో కోల్పోయినట్లనిపిస్తుంది

**1976** సంవత్సరములో యవనస్థురాలుగా ఉన్నప్పుడు నాలోని శూన్యస్థితి నాకు జ్ఞాపకం. మంచిపనులు తాత్కాలిక సంతోషమును తీసుకొని వచ్చును గాని, లోతైన సంతృప్తికరమైన ఆనందమును తీసుకురాలేవని నేను గ్రహించియున్నాను. సీనాయి పర్వతశిఖరముపైన మోషే దేవునితో ముఖాముఖిగా మాట్లాడుచున్నప్పుడు ఇశ్రాయేలు ప్రజలు సీనాయి పర్వత క్రింది భాగంలో ఉండి దేవుని చూసి ఉండవచ్చుననే రీతిగా నా ప్రారంభ దినములలో దేవునిని నేను కొంతదూరము నుండి చూచి ఆయనతో స్నేహం చేసాను. ఇశ్రాయేలు ప్రజలు దేవుని స్వరమును విని ఉండవచ్చును గాని ఆయన వీరికి దహించు అగ్నిలా కనపడినాడు.

నిస్సందేహంగా దేవుడు ఎంత గొప్పవాడో అంత శక్తిమంతుడని నేను చూసాను, మరియు నేను ఆయన సమకూర్చు సరిహద్దులలో క్షేమముగా నిలిచియుండాలని కోరుకున్నాను కాబట్టి నేను సంఘపు నియమం ప్రకారం జీవించియున్నాను. ప్రతి మీటింగులో నన్ను కనుపరచచుచున్నాను, ఆయన సేవ చేయుటకై అనేకమైన అవకాశములను నేను అంగీకరించియున్నాను కాని నా జీవితమంతా ఆగ్రహముతోను పూర్తిగా చెడినదై నా నుండి నిజసంతోషము ఆ సంఘ నియమముచే దొంగిలించబడినది.

అనేకులు వారి ఆశయాల నెరవేర్పువేటలో నేను చేసిన రీతిగా చేసి భంగపడినారు. ఎందుకనగా వారు ఆ ఒక్కదానికై ఎటువైపు చూడాలో వారికి తెలియదు కాబట్టి ఇంకా దేనినో వెదకుచున్నారు. ఎక్కువమంది ప్రజలు ఇశ్రాయేలీయులవలె తమ భౌతిక అవసరములు తీర్చబడినప్పుడు వాటినుండి వచ్చే మంచి స్థితిగతులు, భద్రత మరియు సుఖానుభవముల వలన తృప్తి కలుగుతుందని భావిస్తారు. కాని ఇది దానికంటే మిన్నయైనది. అంతరంగ సంతృప్తి అనునది జీవితంలో చాలా ప్రాముఖ్యమైనదని అర్థం చేసుకొనుటకు ముందే నేను కొన్ని సంవత్సరములు క్రైస్తవురాలిగా ఉన్నాను. అంతరంగ సంతృప్తి దేవుని సన్నిధిలో నిలచియుండుట వలన ఆనందించే జీవిత ఫలితార్థమే.

ఒక దినమున కీర్తనాకారుడైన దావీదు వ్రాసిన మాటలు చదివియున్నాను. ఆ మాటలలో జీవితానికి అవసరమైన ఒక దానిని గూర్చి సంక్షిప్తముగా చెప్పియున్నాడు. తాను భావించిన ఆ ఒక్కటే మిగిలిన వాటన్నింటికంటే చాలా ప్రాముఖ్యమైనది. యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. (పంతముతో) యెహోవా ప్రసన్నతను (మనోహరమైన ఆకర్షణ మరియు రమణీయమైన సౌందర్యము) చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో (ఆయన సన్నిధిలో) నివసింపగోరుచున్నాను (కీర్తనలు **27:4**).

దావీదు అనేక తరుణములలో తన అంతరంగిక తృప్తిని మరియు యోగ్యతను కనుగొనుటనుబట్టి ఆనందమును కలిగియున్నాడు. దావీదు దేవుని సన్నిధిచే నింపబడిన తన అధికారము ద్వారా తన వట్టిచేతులతో సింహమును, ఎలుగుబంటిని చంపినాడు. బలవంతుడైన గొల్యాతును ఐదు చిన్నరాళ్లు, ఒకే ఒక్క వడిసెల దెబ్బతో కొట్టి చంపినాడు. అభిషేకంతో కీర్తనలు వ్రాసే ఆ వ్యక్తి తన కుటుంబములో చిన్నవాడైనను తన సహోదరులందరు తనకంటే ఉన్నతమైనవారు అయినప్పటికిని దేవుడు దావీదును ఇశ్రాయేలు దేశమునకు రాజుగా ఎన్నుకొన్నాడు. తన కీర్తి ప్రఖ్యాతులు మరియు ఐశ్వర్యములు తుదకు తనకు ఆంతరంగిక తృప్తిని తీసుకువస్తాయని ఎక్కువమంది ప్రజలు భావించియుండవచ్చును.

దావీదు తన జీవితంలో అనేక అసాధారణ సంఘటనలలో దేవుని సన్నిధిని అనుభవించిన తరువాత కూడా దేవునిని అధికంగా కలిగియుండుటకు ప్రయాసపడినాడు. ఈ సంగతి ఇప్పటివరకు నేను దేవునిని తెలుసుకొనినదానికంటే అధికంగా తెలుసుకొనవలెననే నిశ్చయతను నాకిచ్చినది. ఇవన్నియు జరిగిన తరువాత దావీదు కూడా సన్నిహితముగా దేవునిని అధికముగా తెలుసుకునే అవసరతవున్నదని భావించినాడు. శాశ్వతమైన ఆంతరంగిక ఆనందమును ఒకవేళ మనము అనుభవించాలంటే మనము దేవునితో సన్నిహిత సహవాసమునకై "ఎడతెగని" వాంఛ కలిగియుండే అవసరతవున్నదని నేను నమ్ముచున్నాను.

కీర్తన **27:4**వ వచనమును ధ్యానించినప్పుడు "వెదకుట" అనే మాటను నేను నొక్కి చెప్పుచున్నాను. (యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. (పట్టుదలతో) యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో (ఆయన సన్నిధిలో) నివసింపగోరుచున్నాను). ఎందుకనగా ఈ మాట బైబిల్‌లో అనేకసార్లు వ్రాయబడినది గాని కొంతమంది ప్రజలు దానిని పరిపూర్ణముగా అర్థం చేసుకొనలేకపోతున్నారు. "వెదకుట"యనునది ఆశించునది మరియు అపేక్షించునది, అంతేకాక ఇది వేడుకొనేది, వెంబడించేది మరియు నీ బలమంతటితో ఏదైనా ఒకదానిని వెంటాడుట లేక వెంబడించుట.

అనేకులు దేవుడు తమకు త్రోవ చూపాలని కోరుకుంటారు గాని దానికొరకు దేవునిని వేడుకొనరు మరియు ఆయనను వెంబడించరు. దావీదు ఆయన వాక్యాన్ని "వెంబడించుట"కు మిగిలిన వాటన్నింటిని స్వల్పముగా ఎంచి వాటిని ప్రక్కనపెట్టి తన జీవితానికి అవసరమైన ఈ ఒక్కదానినే కోరుకున్నాడు. కీర్తనలు **27:4**లోని దావీదు మాటలు నా జీవితమంతటికి ఇష్టమైన లేఖనమైనది. నేను తరచుగా ఆటోగ్రాఫ్‌లు ఇచ్చినప్పుడు సంతకము చేసిన తరువాత ఈ మాటలు వ్రాసేదానిని, ఎందుకనగా మన అంతరంగములోని వాంఛను నిజముగా తృప్తిపరచేది నిన్నటికంటే ఈరోజు సన్నిహితముగా దేవునిని అధికముగా తెలుసుకొనుట అనునది ఒక్కటేయని నేను నమ్ముచున్నాను.

అధికశాతం దేవుని వలె నీవు ఒక్క క్షణం దేవునితో ప్రతిబింబింపవచ్చును. అది నీ జీవితములో మిగిలిన సంఘటనలన్నింటికంటే అధికముగా నీకు సంతృప్తినిచ్చును. కాని ఆ క్షణము కొన్ని సంవత్సరముల క్రితం గాని లేక నిన్నటిదినం గాని అయినట్లయితే ప్రతిదినము తన పరిశుద్ధాత్మ ద్వారా తండ్రియైన దేవునితో సహవాసమునుండి వచ్చే ఐశ్వర్య సుఖములను నీవు కోల్పోతున్నావు. ప్రభువు ఇలా సెలవిచ్చుచున్నాడు "నన్ను ప్రేమించువారిని నేను ప్రేమించుచున్నాను. నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొందురు" **(సామెతలు 8:17).** మరియు "మీరు నన్ను వెదకినయెడల, పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు" **(యిర్మీయా 29:13).**

మనము ఏమి కలిగియున్ననూ, మనము ఎక్కడికి వెళ్లినను లేక మనము ఏమి చేసినను మనకేదియు నిజమైన సంతృప్తిని లేక సంతోషమును ఇవ్వలేవు గాని దేవుని సన్నిధి మాత్రమే ఇచ్చును. ధనము, యాత్రలు, సెలవులు, గృహములు మరియు గృహోపకరణములు, దుస్తులు, అనేక అవకాశములకు ద్వారములు తెరువబడుట, వివాహము, పిల్లలు మరియు ఇంకా అనేకమైన ఆశీర్వాదములు అనునవన్నియు ఖచ్చితముగా మనలను ప్రేరేపించవచ్చును లేక ఉత్సాహపరచును. మరియు ఇవన్నియు కొంతమట్టుకు కొంతసమయము వరకు సంతోషము అందించును. ఆనందమనునది ఒక క్షణంలో ఏమి జరుగుచున్నదో దానిపై ఆధారపడియున్నది. అదే సమయంలో సంతోషమనునది బాహ్య పరిస్థితులపై ఆధారపడక అంతరంగ నిశ్చయతపై ఆధారపడియున్నది.

నూతన నిబంధనలోని సంతోషము గ్రీకు పదమునుండి బాషాంతరము చేయబడినది. దాని అర్థము "నిశ్చలమైన సంతోషము". ఇది తప్పనిసరి లేక ఆవశ్యకము గాని ఆనందమైనను కలుపుకొనవచ్చును గాని నిశ్చలము మరియు సంతోషము అనునవి అద్భుతమైనవి. తృప్తి చెందియుండుటకంటే శ్రేష్టమైనది ఇంకేదియు లేదని నేననుకొనుచున్నాను. ఉదయకాలము లేచి ఆలోచించినచో "జీవితము మంచిది, దేవునికి స్తోత్రము, నేను సంతృప్తి చెందియున్నాను"

మరియు మరలా రాత్రివేళ పడకమీదికి వెళ్లి అటు తరువాత కూడా సంతృప్తిచెందుట అనునది సమృద్ధియైన ఆత్మ నింపుదలతో నిజముగా జీవించే జీవితము.

దేవునితో సమయము గడుపుట ద్వారా మాత్రమే వచ్చే అంతరంగిక సంతృప్తిని వెదకుటకు బదులుగా, ఒకవేళ మనము మనలో ఉన్న శూన్యమును ఆర్పివేయుటకు ఏవో సంగతులను కలిగియుండుట లేక వాటిని చేయుటకు వెదకినట్లయితే మనము శాశ్వతముగా ఏకరీతిగా నుండెడి సంతృప్తిని పొందలేము. నేను ఈ అంశమును లేక విషయమును ఒత్తి చెప్పుచున్నాను. ఎందుకనగా తిరిగి జన్మించి అసంతోషముగా ఉన్నవారు మరియు ఆత్మతో నింపబడి విశ్వాసులమని పిలువబడేవారు తమ ఎండిన మరియు నెరవేర్పులేని జీవితాలకు సంబంధించి ఏమి చేయాలనే జ్ఞానములేని విశ్వాసులు ఎంతోమంది ఉన్నారని నేను నమ్ముచున్నాను. నేను "విశ్వాసులమని పిలువబడి, అనబడేవారు" అని చెప్పుచున్నాను. ఎందుకనగా నింపబడుటయనునది అనుదినము ఆయనను (దేవునిని) ఎరిగి ఆయన (దేవుని) మార్గములను వెంబడించుటచేత దేవుని ఆత్మలో సంపూర్ణముగా నిలచియుండుటపై ఆధారపడియున్నది.

దేవుని వాక్యము ఎఫెసీ **5:18**లో ఎప్పటికిని "ఆత్మపూర్ణులై యుండుడి" అని చెప్పబడింది. ఎప్పటికిని అనగా ఎల్లప్పుడును, ఏ సమయములోనైనా లేక అనుదినము అని అర్థమిచ్చును. మన పొట్ట ఎప్పుడు నిండుగా ఉండదు మనం తింటూ త్రాగుతూ ఉండకపోనట్లయితే. ఒక మంచి పుస్తకము, ఒక మంచి చదువుకునే తరగతిగది లేక ఎవరితోనో ఒకరితో మంచి సంభాషణ అనునవి మన ఆలోచనా జీవితాన్ని ఎప్పటికిని తృప్తిపరచలేవు, అంతేకాక దేవునిని ఒకసారి కలిసికొనుటయనునది ఆయనకు ఒకసారి ఎదురు పడుటయనేది ఎప్పటికి మనలను ఆత్మీయంగా సంతృప్తిగా ఉంచలేవు.

ప్రతి దినము మనలను మనము పోషించుకొనుటకు మిక్కిలి పాటుపడి సమకూర్చుకుంటాము, జాగ్రత్తగా ప్రణాళికలను వేస్తాము. అంతేకాకుండా మనము సమయమును మరియు ధనమును వెచ్చిస్తాము. కొన్నిసార్లు మనము రేపు ఎక్కడికి వెళ్తున్నామో లేక ఏమి తినబోతున్నామో అని ఈరోజే ప్రణాళికలు వేసుకుంటాము. ఇట్లు మన శరీరము తప్పక పోషించబడాలనేది మంచిదే అయితే అదేరీతిగా మన అంతరంగ పురుషుడు కూడా తప్పక పోషించబడాలి గాని మనము ఆయన వాక్యముతో మనలను పోషించుకోకుండా మరియు ఆయన సన్నిధిలో మనలను నింపుకోకుండా ఆయనతో మనము గొప్ప సంబంధమును కలిగియుండవచ్చునని ఏదో ఒకరీతిగా మనము ఆలాగున కనబడుచున్నాము.

యేసుప్రభువు "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును" అని చెప్పినాడు (మత్తయి **4:4**). యోహాను **6:33**లో

"పరలోకమునుండి దిగి వచ్చి, లోకమునకు జీవము నిచ్చునది దేవుడనుగ్రహించు ఆహారమై యున్నదని" యేసు చెప్పెను. దేవుని నుండి వచ్చే ఈ అనుదినాహారము మన జీవితాలకు ప్రాముఖ్యముగా అవసరమైనదైనను మనము పస్తులుంటున్నాము.

మనము దేవునితో ప్రాణాధారమైన సంబంధము కల్గి ఆనందమయమైన జీవితాన్ని జీవించుటకు సృజించబడినాము. దేవుని వాక్యమును గూర్చి చదువుటయు, ఆయన బోధ మరియు వాగ్దానములను వినుటయు మనకు ఎంతో ఆశ్చర్యకరముగాను, ఏదో ఒక అసాధారణముగాను ఉండును. మనము స్వతంత్రించుకొనుటకు దేవుని మాటలలో శక్తియున్నది. నేను మీతో చెప్పు మాటలు ఆత్మయు జీవమునైయున్నవి (యోహాను **6:63** చూడుము). మనము దేవునిని వెదకకుండా ఆయన సత్యముతో మన ఆత్మ పోషణ కొరకు ఆయనతో సమయము గడపకుండినట్లయితే మనము ఎప్పటికిని తృప్తి చెందలేము. అన్నివేళలా ఆత్మీయ స్థితిలో తక్కువ స్థాయిలో ఉండి అసంతృప్తితో జీవించుటకంటే మిక్కిలి చెడ్డది లేక పనికిరానిది ఏదియు లేదని నేను తలంచుచున్నాను.

## నీవు కోరుకున్న విధముగా నీవు దేవునికి దగ్గరగా ఉన్నావు

మనందరికి అర్థమైనది ఏమిటంటే కొంతమంది ప్రజలు ఇతరులకంటే దేవునికి దగ్గరగా ఉన్నారు. కొంతమంది దేవునితో భక్తిపూర్వకమైన చనువుకలిగి ఇతర క్రైస్తవులకు పరాయి వారుగా కనపడతారు. దేవునికి "దగ్గర స్నేహితులు" అయిన వీరు దేవునిని వ్యక్తిగతముగా ఎరిగి ఆయనతో మాట్లాడినట్లు కొన్ని సంఘటనలను పంచుకుంటారు. "దేవుడు నాతో మాట్లాడినాడు" అని వీరు సాక్ష్యమిచ్చినప్పుడు వారి ముఖాలు ఉత్సాహముతో ప్రకాశించును. అట్టి సమయములోనే నమ్మనివారును, ఊరకయే చూచుచున్న వారును తమలో తాము సణుగుకొనుచూ "మంచిది, దేవుడు నాతో ఎప్పుడును ఆవిధముగా మాట్లాడలేదు" అని అందురు.

అది ఎందుకు అలా జరిగింది? దేవుడు పక్షపాతం గలవాడా? దేవుడు మనుష్యులను బట్టి పక్షపాతం చూపేవాడా? కాదుగాని మనమే అటువంటివారమని దేవుడు కాదని లేఖనములు బోధించుచున్నవి. ఇది అంతయు మనకు దేవునితో మనము కలిగియున్న వ్యక్తిగత అన్యోన్య సంబంధమే నిర్ణయిస్తుంది. దేవుడు మనందరికి బహిరంగ ఆహ్వానమును అందించియున్నాడు. అది "మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు (మన అపజయాల నిమిత్తము, తగిన సహాయము మరియు సమయానుకూల సహాయము, మనకు అవసరమైనప్పుడు మనకు వచ్చే సహాయము) ధైర్యముతో కృపాసనమునొద్దకు (పాపులమైన మనము దేవుని దయకు అనర్హులమైనను

మనపై దయచూపే దేవుని సింహాసనము) చేరుదము" (హెబ్రీ 4:16). ఈ క్షణంలో మనందరము మనము ఎన్నుకొనిన రీతిగా మనలోని ప్రతిఒక్కరము దేవుని కృపాసింహాసనమునకు సమీపస్థలముగా ఉన్నాము.

నిర్గమకాండము 19 వ అధ్యాయము ప్రారంభములో దేవుడు ఇశ్రాయేలు ప్రజల పట్ల ఏవిధముగా వ్యవహరించినాడు అనే విషయమును మనము మొదటగా చూద్దాము. దేవునితో అన్యోన్యముగా ఉండుటకు మనము ఎన్నుకొనదగిన నాలుగు మెట్లను అక్కడ చూడగలము. దేవునితో మాట్లాడుటకు మోషే ఒంటరిగా పర్వత శిఖరముపైకి వెళ్లినాడు గాని దేవుడు ఇతరులు కూడా తనకు సమీపముగా వచ్చేందుకు మరి మూడు సరిహద్దులను పర్వతముపై ఏర్పాటుచేసినాడు. ఈ సరిహద్దులు ప్రజలు దేవునిని వెంబడించాలని వారు చేసుకొనిన ఒడంబడికలకు మరియు వారి పరిణతి స్థాయికి సమతుల్యముగా సరిపడునట్లు ఉన్నవి.

మొదటి సరిహద్దు పర్వత క్రింది భాగము:

> "యెహోవా మోషేతో – ఇదిగో నేను నీతో మాటలాడునప్పుడు ప్రజలు విని నిరంతరము నీయందు నమ్మకముంచునట్లు నేను కారు మబ్బులో నీ యొద్దకు వచ్చెదనని చెప్పెను. మోషే ప్రజల మాటలను యెహోవాతో చెప్పగా: యెహోవా మోషేతో – నీవు ప్రజలయొద్దకు వెళ్లి నేడును రేపును వారిని పరిశుద్ధపరచుము; వారు తమ బట్టలు ఉదుకుకొని మూడవనాటికి సిద్ధముగా నుండవలెను; మూడవనాడు యెహోవా ప్రజలందరి కన్నులఎదుట సీనాయి పర్వతము మీదికి దిగివచ్చును. నీవు చుట్టు ప్రజలకు మేరను ఏర్పరచి – మీరు పర్వతము ఎక్కవద్దు, దాని అంచును ముట్టవద్దు, భద్రము సుమీ. ఈ పర్వతము ముట్టు ప్రతివానికి మరణశిక్ష తప్పక విధింపబడవలెను" (నిర్గమ 19:9-12).

తరువాత దేవుడు ఆహ్వానించిన అహరోను, నాదాబు, అబీహు అను ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమంది యెహోవా యొద్దకు ఎక్కివచ్చి దూరమున సాగిలపడి ఆయనను ఆరాధించిరి. ఇది దేవునితో సంబంధము కలిగియుండుటకై ఏర్పరచబడిన రెండవ మెట్టుకు నిదర్శనమైయున్నది. యెహోషువ మోషేతో దేవుని కొండమీదికి ఎక్కెను. ఇది దేవునితో సంబంధము కలిగియుండుటకై ఏర్పరచబడిన మూడవ మెట్టుకు నిదర్శనమైయున్నది. అటు తరువాత మోషే యెహోషువను విడిచి ఒంటరిగా పర్వత శిఖరము పైకి ఎక్కి దేవునికి అతి సమీపముగా చేరెను (నిర్గమ 24:9-17).

> మోషే అహరోను నాదాబు అబీహు ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమందియు ఎక్కిపోయి ఇశ్రాయేలీయుల దేవుని చూచిరి. ఆయన పాదముల క్రింద

నిగనిగలాడు నీలమయమైన వస్తువువంటిదియు ఆకాశమండలపు తేజమువంటిదియు ఉండెను. ఆయన ఇశ్రాయేలీయులలోని ప్రధానులకు ఏ హానియు చేయలేదు వారు దేవుని చూచి అన్నపానములు పుచ్చుకొనిరి. అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను - నీవు కొండయెక్కి నా యొద్దకు వచ్చి అచ్చటనుండుము; నీవు వారికి బోధించునట్లు నేను వ్రాసిన ఆజ్ఞలను, ధర్మశాస్త్రమును, రాతిపలకలను నీకిచ్చెదననగా మోషేయు అతని పరిచారకుడైన యెహోషువయు లేచిరి. మోషే దేవుని కొండమీదికి ఎక్కెను. అతడు పెద్దలను చూచి - మేము మీ యొద్దకు వచ్చువరకు ఇక్కడనే యుండుడి; ఇదిగో అహరోనును హూరును మీతో ఉన్నారు; ఎవనికైనను వ్యాజ్యె మున్నయెడల వారియొద్దకు వెళ్లవచ్చునని వారితో చెప్పెను. మోషే కొండమీదికి ఎక్కినప్పుడు ఆ మేఘము కొండను కమ్మెను. యెహోవా మహిమ సీనాయి కొండమీద నిలిచెను; మేఘము ఆరు దినములు దాని కమ్ముకొనెను; ఏడవ దినమున ఆయన మేఘములోనుండి మోషేను పిలిచినప్పుడు యెహోవా మహిమ ఆ కొండ శిఖరముమీద దహించు అగ్నివలె ఇశ్రాయేలీయుల కన్నులకు కనబడెను.

దేవుడు కొంతమంది ప్రజలను తన సన్నిధిలోనికి నిర్ధిష్టమైన సరిహద్దులలోనికి అనుమతిస్తాడు. ఇతరులను ఇంకొంచెము సమీపముగా రావటానికి మరికొందరికి మోషేవలె ఆయనను చూచి ముఖాముఖిగా మాట్లాడుటకు అనుమతిస్తాడు. ఎందుకు? నిర్గమకాండము 32వ అధ్యాయములో ప్రతిగుంపు వారు దేవునితో చేసుకొనిన నిబంధన స్థాయికి సమాంతరముగా సీనాయి కొండపై ప్రతిగుంపు దేవునితో సహవాసం చేసి అనుభవించిన స్థాయికి సమాంతరముగా ఉండుటను మనము చూడగలము. మన జీవితాలలో మనము దేవుని సూచనలకు ఏ స్థాయిలో విధేయత చూపుతామో ఆ ప్రకారముగానే మనము ఆయన సన్నిధిలోనికి అంతలోతుగా ప్రవేశించుటను మనమే నిశ్చయించు కొనుచున్నాము.

మొదట సరిహద్దులో ఉన్న ప్రతిఒక్కరితో దేవుడు "నేను మిమ్ములను దర్శించుటకు వచ్చుచున్నాను గాని, మీరు నా సన్నిధిలోనికి ఇంతవరకు మాత్రమే రాగలరు" అని చెప్పెను. వీరందరు కొండ దిగువ భాగమున హాయిగా ఉండి మోషేతో దేవుడు మాట్లాడుచున్నప్పుడు ఆయన స్వరమును మాత్రమే విన్నారు. వీరందరు ఈ సరిహద్దును దాటి ముందుకు వెళ్లలేదు. ఎందుకనగా దేవుడు వీరందరికి దహించు అగ్నివలె కనబడినాడు. జ్ఞాపకముంచుకొనుడి, ఇదే గుంపు ప్రజలు అటు తరువాత మోషే దేవుని దర్శనము పూర్తి చేసుకొని తిరిగి వచ్చే వరకు వేచియుండుటయందు హెచ్చుగా అలసిపోవుట వలన తమ

చెవులకున్న బంగారు పోగులను తీసి ఆరాధించుట కొరకు ఒక దూడను చేసిరి. దీనిని ఒకసారి ఆలోచించండి. వీరందరు ఐగుప్తును విడచినప్పుడు చెవుల రింగులను దేవునిగా ఆరాధించియున్నారు (నిర్గమ **32:1-6** చూడండి).

అహరోను రెండవస్థాయి వరకు పైకి ఎక్కిన యాజకులు మరియు పెద్దలగుంపులో ఉండి, దేవుని పాదముల యొక్క సౌందర్యము చూసే భాగ్యము కలిగినను (నిర్గమ **24:9-10**) ఇశ్రాయేలు ప్రజలు అపవిత్రమైన అర్పణలు అర్పించుట కొరకైన బలిపీఠము కట్టుటకు అహరోను సహాయపడినాడు. మరియు ఇతని కుమారులు నాదాబు అబీహులు కూడా దేవునితో ఎదురుపడిన ఇటువంటి అనుభవమును అనుభవించినప్పటికీ తుదకు వీరు ఆజ్ఞలేని అర్పణలను యెహోవాకు అర్పించుట వలన యెహోవా సన్నిధిలో చనిపోయిరి (సంఖ్యా **3:1** చూడండి).

మోషే పరిచారకుడైన యెహోషువ దేవునితో సన్నిహిత సహవాసమునకై మూడవ స్థాయిలో ఎక్కేందుకు అనుమతి పొందినాడు. ఇతడు మూడవ స్థాయిలో ప్రవేశించి అక్కడ మోషే దేవుని సన్నిధి అనబడిన మేఘములో ప్రవేశించుట చూసినాడు. మనము యెహోషువను గమనించినప్పుడు అతనిలోని నమ్రతను మరియు దేవుని సేవకొరకైన సమర్పణను అంతేకాక మోషేకు తాను అవసరమైనప్పుడల్లా నమ్మకముగా సహాయపడుటను మనము చూడగలము. నిర్గమకాండము **33:10-11**లో గమనించినట్లయితే యెహోషువ మోషే కొరకైన ఆజ్ఞకై ఇటు అటు పరుగెత్తునప్పుడు యెహోషువ లోపల ప్రార్థించుచు కనబడియుండవచ్చును. కనాను దేశమును సంచరించి చూచుటకు పంపబడిన **12** మంది వేగులవారిలో యెహోషువ ఒకడైయున్నాడు. అంతే కాకుండా వాగ్దాన దేశమును దేవుడు మనకు స్వాధీనపరచగలడని దేవుని సామర్థ్యమునందు నమ్మకముంచి మంచి సమాచారముతో తిరిగి వచ్చెను (సంఖ్యాకాండము **13**వ అధ్యాయము చూడండి). వాగ్దాన దేశంలోనికి ఇశ్రాయేలు ప్రజలను నడిపించుటకు సరియైన సమయము వచ్చినప్పుడు దేవుడు మోషే స్థానంలో యెహోషువాను ఏర్పరచుకొనెను.

## సంబంధమునకు ఒప్పందము అవసరము

కేవలం మోషే మాత్రమే కొండ శిఖరము పైకి వెళ్లి దేవుని సన్నిధిలో సన్నిహిత సంబంధములోనికి ప్రవేశించినాడు. మోషే వ్యక్తిగతముగా ఎంతో గొప్ప సమర్పణ కలిగి దేవునికి విధేయత చూపుటకు ఎంతో తెగింపు కలిగినట్లు లేఖనములు స్పష్టముగా తెలియజేయుచున్నవి. దేవుని ప్రజలు ఆశీర్వదించబడుటకై మోషే తన వ్యక్తిగత జీవిత అభివృద్ధిని తగ్గించుకొనియున్నాడు. ఐగుప్తీయునిగా పిలువబడుటకంటే ఇశ్రాయేలుగా

పిలువబడుట గొప్పభాగ్యమని ఎంచుకొని ఫరోకుమార్తె యొక్క కుమారుడనని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు (హెబ్రీ **11:24-27** చూడండి). మోషే తనకొరకై ఎంత గొప్ప ప్రాముఖ్యమైన నిర్ణయము తీసుకున్నాడో చూడండి. ఇతడు ఫరో ఇంటిలో పెరిగినది మొదలు ఎవరైనా భూసంబంధమైన ప్రతి ఐశ్వర్యములు కలిగియుండుటకు సాధ్యమైనచో వారికంటే కూడా మోషే ధనవంతుడు మరియు మరొకప్రక్క ఇశ్రాయేలీయులు ఎంతో పేదవారిగా కఠినమైన బానిసలుగా ఇతడు అనుభవించే సుఖభోగములలో ఏ ఒక్కటైనను అనుభవించ లేదు.

హెబ్రీ **11:25**లో మోషేను గూర్చి ఈ విధముగా చెప్పబడింది "అల్పకాలము పాపభోగము అనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని" ఎంచుకొనినాడు. ఇది చాలా శక్తివంతమైన లేఖనభాగము. మోషే తన శరీరములో ఈ లోకపరమైన వైభవమును కలిగియుండవచ్చు గాని ఇతడు దీనిని మించిన మరొకదానిని వెదకినాడు. ప్రతిఒక్కరూ ఇటువంటి వెలను చెల్లించలేరు.

మోషే స్వప్రయోజనము (స్వార్థము) మరియు ఆశ అనే పరీక్షలో విజయం సాధించాడు. ఇతడు అన్నిటికంటే ప్రాముఖ్యముగా దేవునితో అన్యోన్య సంబంధమునే కోరుకొనుచున్నాడు. మోషే రేయింబగళ్లు నలుబది దినములు దేవునితో గడిపి పది ఆజ్ఞలు పొందాడు. మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను (నిర్గమ **33:11**). మోషే ముఖము దేవుని మహిమచే ప్రకాశించినది గనుక అతడు తన ముఖమునకు ముసుగు వేసికొనెను. ఎందుకనగా తన ముఖము ప్రకాశమానము ప్రజలకు గ్రుడ్డితనము కలిగించెను (నిర్గమ **34:30-35** చూడండి).

సన్నిహితమును గూర్చిన ఈ నాలుగు రకములైన స్థాయిలు యేసుప్రభువును ఎరిగిన వారిలో కూడా ప్రతిపాదించబడినవి. మనందరికి తెలిసిన రీతిగా యేసుప్రభువు డెబ్బదిమంది ఇతరులను నియమించి, తాను వెళ్లబోవు ప్రతి ఊరికిని ప్రతిచోటికిని తనకంటే ముందుగా పంపెను (లూకా **10:1** చూడండి). ఈ డెబ్బదిమంది నుండి యేసుప్రభువు తనతో లోతైన అన్యోన్యతను కలిగియుండుటకు పన్నెండు మంది శిష్యులను ఏర్పరచుకొనెను. ఈ పండ్రెండు మంది నుండి పేతురు, యాకోబు మరియు యోహానులు అను ఈ ముగ్గురు యేసుప్రభువుచే ఇతరులెవ్వరును కూడ పంచుకొనలేనటువంటి పరిస్థితులలోనికి తీసుకొనిపోబడినారు. కాని ఈ ముగ్గురులో నుండి యేసుప్రభువుకు చాలా సన్నిహితుడుగా ఉన్న యోహాను మాత్రమే తన తలను యేసుప్రభువు ఛాతీమీద పెట్టుకొని విశ్రాంతి తీసుకొనుచూ దేవుని రాజ్యమును గూర్చిన ఆయన బోధను మరియు ఆయన మాటలను ఆలకించినాడు.

యేసుప్రభువు డెబ్బదిమంది పరిచయస్థులను, పండ్రెండుమంది శిష్యులను, ముగ్గురు ప్రాణస్నేహితులను మరియు తాను ప్రేమించిన మరొక వ్యక్తిని కలిగియున్నాడు. యేసుప్రభువు అందరిని ప్రేమించాడు, వారందరూ యేసును ప్రేమించారు, గాని ఆయనతో ఎక్కువ అన్యోన్య సహవాసము చేయుటకు ప్రవేశించిన వారందరూ ఒకే స్థాయిలో వాగ్దానము లేక ఒప్పందము చేసుకొనుటకు ఇష్టపడలేదు.

దేవునిని సమీపించుటకై వెల చెల్లించేందుకు అందరూ ఇష్టపడరు. దేవునికి సమీపముగా ఉండుటకై అందరూ సమయమును కేటాయించుటకు ఇష్టపడరు. దేవుడు మన సమయమంతటిని అడగడు. ఆత్మ సంబంధమైన కార్యము తలపెట్టుట మాత్రమే కాక ఇతర కార్యములు కూడా చేయాలని ఆయన కోరుతున్నాడు. ఆయన మనలను ప్రాణము, ఆత్మయు మరియు దేహముగా రూపించినాడు కాబట్టి ఈ మూడింటి ఉనికిని మనము భద్రముగా కాపాడాలని ఆయన ఆశించుచున్నాడు.

మన శరీరము వ్యాయామము చేయుటకు సమయము తీసుకొని ప్రయత్నము చేయాలి. మన ఆత్మకు కూడా భద్రత అవసరమై యున్నది. మన భావోద్రేకముల నిమిత్తము ఉపచారము కావలెను, మనకు వినోదాలు వేడుకలు కూడా అవసరమైయున్నవి, ఇతరులతో సహవాసము చేయుటయందు మనము ఆనందించవలసియున్నది. అదేరీతిగా మనము కలిగియున్న ఆత్మీయ స్వభావమునకు కూడా శ్రద్ధ అవసరమై యున్నది. మనకున్న మూడు రకాల ఉనికిలో ఏ ఒక్కటైనా సమతుల్యతనుండి తొలగిపోయినట్లయితే ఆత్మీయముగా శ్రమననుభవించుట ప్రారంభమగును. అప్పుడు మన ఆత్మీయ జీవితాలు త్వరగా బలహీనపడతాయి మరియు కార్యములు జరుగవలసిన రీతిగా జరుగవు.

దేవునితో సన్నిహిత సంబంధమంతటి విషయమై తేలిన ఫలితార్థము ద్వారా సమయము ఆవశ్యకమై యున్నదని నేను నమ్ముచున్నాను. మనము దేవునిని వెదకుటకు సమయము లేదని చెబుతాము కాని మన జీవితాలకు ప్రాముఖ్యమైన కార్యములను చేయుటకొరకై మనము సమయమును కేటాయించుతాము. నేను పనిభారములో ఉన్నాననేది ఒక సాకుగా ఉండవచ్చును. మనమందరము దేవునిని వెదకుటకైన సమయమునకై ప్రతిరోజు ఉండు అయోమయ పరిస్థితులతో పోరాడవలెను. మన జీవితాలకు ఆయనే ప్రాముఖ్యమైన వాడు కాబట్టి మన జీవితాలలో ఎందుకు ఆయన ఆ ప్రాముఖ్యమైన స్థానాన్ని కలిగియుండలేదు? ఎందుచేతననగా ఒకవేళ మనము ఆత్మీయ పరిశోధన చేయుట ప్రారంభించినప్పుడు మనము ప్రారంభించిన ఆ క్షణములోనే సంతోషపెట్టుటను లేక తృప్తిపరచుటను ఆశించుచున్నాము కాని దేవునిని వెదకుటయనగా ఎడతెగక ఆయన కొరకై నిరీక్షించుచుండవలెను.

మనము తక్షణమే సంతోషపెట్టుటను అనుభవించలేము. మనము కోయుటకు ముందు విత్తవలెను. మనము సంపాదించుటకు ముందు తప్పక పెట్టుబడి పెట్టవలెను, అనగా

మనము లాభము పొందుటకు ముందు తప్పక నష్టపడవలెను, దేవునితో అన్యోన్య సహవాసము అనుభవించుటకు ముందు మనము తప్పక సమయమును ఆయనకు ఇయ్యవలెను.

## దేవునితో సమయము అతి ప్రాముఖ్యముగా ఆవశ్యకమైనది

దేవుని జ్ఞానములో మన ఎదుగుదలను దూరంగా ఉంచేందుకు ప్రయత్నించుచున్న మన ఆత్మీయ స్తబ్ధతను ఎదిరించేందుకు మనము మన శరీరముతో కఠినముగా వ్యవహరింపవలెను. దేవునితో సమయము గడుపుటకై మనము చేసుకునే ఒప్పందమనునది మునుపెన్నడును మనము చేసుకోనని గంభీరమైన ఒప్పందము.

"నా సన్నిధి వెదకుడని (నా సన్నిధి ప్రాముఖ్యముగా అవసరమైనదని మరియు దానిని గూర్చి విచారించుడని) నీవుసెలవియ్యగా - యెహోవా నీ సన్నిధి నేను వెదకెదనని (నీవాక్య అధికారమును బట్టి మరియు ఆవశ్యకమైనదిగా) నా హృదయము నీతో అనెను" అని కీర్తనలు **27:8**లో దేవుని వాక్యము ఈవిధముగా సెలవిచ్చుచున్నది "మీరు నన్ను వెదకినయెడల, పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ (ప్రాముఖ్యముగా అవసరమైనది) చేయునెడల మీరు నన్ను కనుగొందురు" (యిర్మీయా **29:13**). ఈ లేఖన భాగమంటే నాకెంతో ఇష్టము. జీవితములో దేవుని ప్రాముఖ్యత ఎంతో అవసరమని ఆ లేఖనభాగము మనకు చెబుతున్నది.

మా అంకుల్ ప్రస్తుతం ప్రభుసన్నిధిలో నిద్రించి ప్రభు గృహములో ఉన్నారు. ఈయన తన గుండెకు సంబంధించిన ఒక యంత్రవిభాగమును ప్రతి కొద్ది దినములకొకసారి శక్తితో నింపుకొనవలెను. ఒకరోజు శనివారము నేను మరియు నా భర్త డేవ్ ఇద్దరం కలసి మా ఆంటీని మరియు అంకుల్‌ని హోటల్‌కి రాత్రి భోజనమునకు ఆహ్వానించినాము కాని మా అంకుల్‌కి అదే రోజు తన గుండెకు సంబంధించిన యంత్రవిభాగమును మార్చవలెను కాబట్టి వారు రాలేదు.

మా ఆంటీ మేము హోటల్‌కి రాలేమని చెప్పినప్పుడు మొదట్లో నాకు అర్థము కాలేదు. మరుసటి దినమున అంకుల్ తన గుండెకు సంబంధించిన విభాగమును శక్తితో నింపుకొన వచ్చునుగా గదా అని చెప్పినాను.

ఆమె నాతో "జాయిస్, ఆయన ఈ రోజు గనుక తన గుండెకు సంబంధించిన యంత్రవిభాగమును మార్చుకొనకపోతే రేపటిదినమున ఆయన ఇక్కడ ఉండడు" అని చెప్పింది.

మా అంకుల్ తన గుండెకు సంబంధించిన యంత్ర విభాగమును తిరిగి శక్తితో నింపుకొనుటకు సమయము తీసుకొనకపోతే తన గుండె చప్పుడు ఆగిపోతుంది. తన జీవితమునకు సంబంధించిన యంత్రవిభాగమునకు ఇచ్చిన సమయమును పాటించుట తనకు ఎంతో ప్రాముఖ్యమైనది మరియు ఎంతో అవసరమైనదియునై యున్నది. దేవునితో మన సమయమును మనము పరిశీలన చేసికొనినచో మన హృదయాలను కూడా తిరిగి శక్తితో నింపుకునే (రీఛార్జి చేసుకునే) అవకాశం కలుగుటయే కాక ఇది మనకు ప్రాముఖ్యమైనదని దీనిని చేయుటకు సరిపడినంత సమయమును తీసుకొని పాటించాలనే నిశ్చయతను చేసుకొనగలము. మనము ఇతర కార్యక్రమాలకు ఎలాగు సమయాన్ని కేటాయిస్తామో అలాగే దేవునితో మనం సమయం గడిపే విషయంలో కూడా శ్రద్ధవహించినప్పుడు మనం సరియైన రీతిలో ఉంటాము. అయితే అకస్మాత్తుగా ఎదురయ్యే పరిస్థితులను బట్టి మనము వాటివైపు మరలిపోతున్నాము.

ఒకవేళ నాకు మూత్రపిండాల వ్యాధి కలిగి వారానికి తప్పకుండా రెండుసార్లు రక్తమును శుభ్రపరచే చికిత్సకై (డయాలసిస్) ఉదయం **8.00**గంటలకు ఆసుపత్రిలో ఉండవలసినట్లయితే ఎటువంటి ఆహ్వానము నాకు వచ్చినను ఎంత బలవంతముచేసినను నేను ఖచ్చితముగా స్వీకరించను. నేను తీసుకునే నిర్ణయాలపైనే నా జీవితము ఆధారపడియున్నదని నాకు తెలుసు. అదే విధముగా దేవునితో మన సమయమును సరిచూడవలెను. మన జీవితము యొక్క నాణ్యత మనము దేవునితో గడిపే సమయముచే ప్రభావితం చేయబడుతుంది మరియు మన దినచర్యలలో ఇది తప్పక ప్రథమ స్థానంలో ఉండవలెను.

దేవుడు నిత్యం అందుబాటులో ఉంటాడని దేవునికి ప్రథమస్థానం ఇవ్వడానికి బదులుగా, మనకు ప్రాముఖ్యం అని అనిపించేవాటికి ప్రతిస్పందిస్తాము ఎందుకంటే దేవుడు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు కాబట్టి, ఆయనతో తరువాత సమయం గడపవచ్చునని అనుకుంటాము. ఇతర కార్యక్రమాలకు స్పందించుటను ఎంచుకొనుచున్నాము. కాని ప్రాముఖ్యముగా ప్రథమంగా మనము దేవునితో సమయము గడిపినట్లయితే మన సమయమును దొంగిలించే అనేకమైన అత్యవసర కార్యములను మనము కల్గియుండము. మనము ప్రార్థన ద్వారా సమయమును విమోచించవలెను.

నీవు దేవుని సన్నిధిలో కూర్చుండినప్పుడు కనీసం ఏదైనా క్రొత్త సంగతులను నేర్చుకోవాలని అనిపించక పోయినప్పటికీ ఇంకనూ నీవు నీ జీవితములో మంచి పంట పండేందుకు అవసరమైన విత్తనములు విత్తుచున్నావు. పట్టుదలతో ఆయన సన్నిధిలో నీవు గడిపినట్లయితే అక్కడ నీవు దేవుని వాక్యమును బాగుగా అర్థము చేసుకొనే స్థాయికి ఇతరుల

పట్ల నీ ప్రవర్తన విధానము మరియు నీ హృదయవాంఛలు అనునవి నిన్ను గూర్చియు మరియు నీకు నీ దేవునితో ఉన్న నీ సంబంధమును గూర్చియు బాహ్యపరముగా కనిపించే మిగిలిన సూచనలన్నింటికంటే అధికముగా బయలుపరచును. మోషే దేవునితో లోతైన సహవాసమందు ఆనందించినాడు. అంతేకాకుండా దేవుడు తన ప్రజలను ఆశీర్వదించాలని మోషే ఆశపడినాడు. దేవుడు నా కటాక్షము నీకు కలిగినదని మోషేతో చెప్పినప్పుడు (నిర్గమ 33:12), మోషే తన హృదయ వాంఛ ప్రకారము ఏదైనా దేవునిని అడుగవచ్చునని అర్థము చేసుకొనినాడు. (ఒకవేళ మోషే స్థానంలో నీవు ఉంటే నీవు ఏమి అడుగుతావు?)

మోషే దేవునితో, "నీ కటాక్షము నా యెడల కలిగిన యెడల నీ కటాక్షము నా యెడల కలుగునట్లుగా దయచేసి నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను (క్రమముగా మిక్కిలి లోతుగా మరియు సన్నిహితముగ నిన్ను గూర్చి తెలుసుకొనుట, పట్టుదలతో మరియు గుర్తింపుతో, స్పష్టముగా బలమైన రీతిలో అర్థం చేసుకొనుట) తెలిసికొందును. చిత్తగించుము, ఈ జనము నీ ప్రజలే గదా అనెను" (నిర్గమ 33:13). మోషే ఇప్పటికే చరిత్రలో మిక్కిలి గొప్పవియైన దేవుడు చేసిన అద్భుతములను చూసియున్నాడు, అయినప్పటికిని తను దేవుని మార్గములను గూర్చి అధికముగా నేర్చుకొనుటకై దేవుని కటాక్షమును ఎడతెగక పొందుకోవాలని ఆశపడుచున్నాడు. అంతేకాకుండా తన అధీనములో ఉంచిన ఇశ్రాయేలు ప్రజలను ఆశీర్వదించమని దేవునికి జ్ఞాపకము చేస్తూ అడిగినాడు.

దేవునితో ఎప్పుడూ నిలచియుండే ఒకే సన్నిహిత స్థాయి సంబంధము కలిగియుండుట యనునది మనలను సంతృప్తి పరచదు. దేవునితో మనము సమయము గడపకుండా మనలను దూరముగా ఉంచి వ్యాకులపరచే స్పష్టమైన మూడు సంగతులు, అవి వినోదముల నిమిత్తమైన మన వాంఛలు, మన పనులు మరియు ఇతరుల యొక్క కోరికలు ఇవన్నియు అనివార్యమైనవియని, అంతేకాకుండా ఇవికూడా చాలా అవసరమైనవి అయినప్పటికిని మనము దేవునిని వెదకుటకు సమయము తీసుకొనుటలో సమతుల్యతలను నేర్చుకొనుటకు మరియు అన్నింటికంటే అధికముగా దేవునిని కోరుకొనుటకై నాణ్యమైన తీర్మానమును చేసుకొనవలెను.

ఎక్కడో ఒకచోట ఉండుటయనునది భయంకరమైనది, గాని అక్కడకు చేరుటకు మార్గమును కనుగొనలేక పోవుచున్నాము. నీవు ఎక్కడ ఉండాలని కోరుకొనుచున్నావో అక్కడికి నీవు చేరుటకు నేను నీకు సహాయము చేస్తాను. విజయవంతమైన జీవితాలను ఎలా జీవించాలని, ఉన్నతమైన స్థానాలను ఎలా అధిగమించాలని మరియు శ్రేష్టమైన సంబంధాలు కలిగి ఎలా ఆనందించాలని ప్రజలు పుస్తకాలు చదువుతారు మరియు సదస్సులకు హాజరవుతారు. ప్రతి అవసరమునకు దేవుడే జవాబివ్వాలి. మనమందరము కేవలం

చేయవలసినది ఆయనతో సహకారముగా ఉండటం. దేవుడు మన శక్తి సామర్థ్యములకు మించినది మనము చేయాలని మనకు చెప్పడు, ఆయనకు కావలసినదంతయు మన సమ్మతి మాత్రమే, అప్పుడు ఆయన పని జరిగిస్తాడు.

## దేవునియందు సంపూర్ణ నమ్మకముంచుము

నా భర్త సంపాదించేంత డబ్బును నేను సంపాదించే నా పూర్తికాల ఉద్యోగమును విడిచిపెట్టమని దేవుడు నాతో చెప్పినది నాకు జ్ఞాపకమున్నది. దీనికి తోడుగా అప్పుడు నేను అధికారిని, కాబట్టి నా ఉన్నత స్థితిని బట్టి నేను అనేక మేలులు అనుభవించినాను. కానీ దేవుడు నాలో పనిచేయుట ప్రారంభించి "నీవు వీటన్నింటిని విడిచిపెట్టి ఇంట్లోనే ఉండి నా పరిచర్య నిమిత్తము సిద్ధపడుము" అని చెప్పినాడు.

ఉద్యోగ బాధ్యతలు కాకుండానే నేను ఫెంటన్, మిస్సోరిలో ముగ్గురు చిన్న పిల్లలతో ఒక గృహిణిగా ఉన్నాను. అయినప్పటికీ దేవుని యొద్దనుండి నేను విన్నాననే నిశ్చయతను నేనెలా తెలుసు కొనగలను? దేవుడు నాతో సంభాషించినాడు మరియు దేవుడు నాతో పనిచేసినాడు, గాని నేను నా ఉద్యోగమును విడిచిపెట్టుటకు భయపడినాను. చివరికి నేను ఒప్పందమును చేసుకొనుటకు ప్రయత్నించి దేవునితో "నేను నీతో చెప్పుచున్నాను ఏమనగా, ఎప్పటికిని నేను పూర్తి సమయము చేయను గాని పార్ట్‌టైమ్ చేస్తానని" చెప్పినాను.

కాబట్టి నేను ఒక కంపెనీకి పార్ట్‌టైమ్ ఉద్యోగమునకు వెళ్లినాను, ఎందుకనగా నేను నా మార్గమంతటిలో దేవునియందు నమ్మకముంచుటకు భయపడినాను. ఇంతకుముందు మాకున్నంత ఆదాయం ఇప్పుడు నాకు మరియు నా భర్త డేవ్‌కి లేదుగాని మేము సంపాదించే కొద్ది ఆదాయంలోనే మేము ఏదోవిధముగా బ్రతుకగలుగుతున్నాము. మా ఖర్చులలో కొన్నింటిని తొలగించినాము గాని మా బిల్లులు మేము చెల్లించాలి. అది మాకు ఫర్వాలేదు. ఇది నాకు మంచి ప్రణాళికగానే యున్నది గాని అది దేవుని ప్రణాళిక కాదు.

ఒప్పందములు చేసికొనుటయనునది దేవునికి అవసరంలేదని నేను నేర్చుకొన్నాను. చివరికి నేను కోపాల పాలైతిని. ఉద్యోగములో ఎవరైనా నాపై కోపపడే విధంగా ఉండే వ్యక్తిత్వం నాది కాదు. ఇంతకు ముందెన్నడూ కూడా ఎవరి కోపానికి నేను గురికాలేదు. నేనెప్పుడూ ఆజ్ఞాపించే దానిగా ఉన్నాను. నేను ఇతరులపై కోపపడే దానిగా ఉండేదానిని గాని ఇప్పుడు నేను ఇతరుల కోపానికి గురౌతున్నాను. అటు తరువాత నేను నా ఉద్యోగమును కోల్పోయినాను. మొత్తానికి దేవునిపై ఆధారపడి దేవుడు నన్ను ఎక్కడ ఉంచాలని ఆశపడినాడో అక్కడ నన్ను ఉంచినాడు.

నాకు ఉద్యోగము లేనప్పుడు నేను ప్రతి చిన్నదానికి అనగా సాక్సులకి, డ్రాయర్లకి, చిన్న పాత్రలకి, పాత్రలు తోమే పీచుకి మరియు నా పిల్లల బూట్ల కొరకు దేవునిపై ఆధారపడుటను ఆయనయందు నమ్మకముంచుటకు నేర్చుకొనినాను. ఇటువంటి ఆరు దీర్ఘకాలిక సంవత్సరములు కొనసాగినవి. ఆ సంవత్సరములలో దేవుని నమ్మకత్వమును గూర్చి నేనెంతో నేర్చుకొనినాను. ఇప్పుడు నేను నా భర్త డేవ్ మా పరిచర్య నడుపుటకై అవసరమైన దానికై దేవునియందు అతి ఉన్నతమైన నమ్మకముంచవలెను. ఒకవేళ నేను ఆ పరీక్షా శోధన సంవత్సరములగుండా వెళ్లకుండా నా విశ్వాసమును విశాలపరచుకొనక పోయినట్లయితే ప్రస్తుతము నేనున్న స్థితిలో నేనుండకపోయే దానిని.

శ్రమలు లేక శోధన సంవత్సరములలో అనేకులు విశ్వాసమును విడిచిపెడతారు. వారు తమ శోధనలను ఎప్పటికిని జయించరు కాబట్టి వారు తమ జీవితకాలమంతా ఒకే పర్వతము చుట్టూ మరలా మరలా తిరుగుదురు (ద్వితీ **2:3** చూడండి). ప్రస్తుతం నీవు వేటిగుండా వెళ్లుచున్నావో అవి నీకు అర్థం కాకపోవచ్చును గాని నీవు ఒకవేళ విశ్వాసమును విడిచిపెట్టుటను తృణీకరించినట్లయితే రాబోయే దినములలో దాని ఉద్దేశములను నీవు చూడగలవు.

నీవు నీ ఉద్యోగమును విడిచిపెట్టి పరిచర్య కొరకు సిద్ధపడమని నేను నీతో చెప్పుట లేదు. నేను నా భర్త ఒకే దినాన మా మంచములను మడతపెట్టి ప్రపంచమంతటా వేలకొలది ప్రజలతో దేవుని పనిని ప్రారంభించలేదని వివరించుటకు మాత్రమే ఈ సంఘటనను మీతో చెప్పుచున్నాను. యేసు ప్రధాన యాజకునిగా తన ఆలయములో శక్తిచేత నింపబడినాడని మరియు తన శ్రమలలో అనుభవమును సంపాదించుకొనినాడని బైబిలు సెలవిచ్చుచున్నది. యేసుప్రభువు కూడా తనకు ముందుగా రాబోయే సంవత్సరములలో తాను చేయనుద్దేశించిన పరిచర్యకు సహాయపడే సంఘటనలగుండా వెళ్లినాడు (హెబ్రీ **5:5-10** చూడండి).

దేవుడు నన్ను ఉద్యోగమును విడిచిపెట్టమని చెప్పాడు, దానిని బట్టి నాకు కావలసిన వాటన్నిటి కొరకై ఆయనయందు నమ్మకముంచే అనుభవమును నేను పొందుకొనగలిగినాను. గాని దయచేసి మీరు మీ ఉద్యోగమును విడిచిపెట్టవద్దు మరియు శరీరపరంగా ఏదో ఒకటి చేయుటకు ప్రయత్నము చేయవద్దు. దేవుడు అనేకులకు వారు చేయుచున్న దానిని విడిచిపెట్టమని చెప్పలేదు గాని ప్రస్తుతం నేను మరియు డేవ్ ఆయనయందు నమ్మకముంచుట వలనను ఆయనకు తెలిసిన సంగతులనుబట్టి విశ్వాసముతో నేను జీవించుటకై ఆయన నాకు బోధించవలసి వచ్చినది. దేవుడు మనలను ఏమి చేయుమని పిలిచినాడో దానిని ప్రతిదినం కొనసాగించి చేయుటకు అవసరమైన విశ్వాసమును కేవలం అనుభవం మాత్రమే మనలో నింపగలదు.

ప్రారంభ దినములలో దేవునితో నా నడక, ఆయనను తెలుసుకొనవలెననే ఆశ ఇట్టి జీవితకాలపు ప్రార్ధనను ఎదిగింపజేసినవి. నీవు ఒకవేళ దేవుని కొరకు ఆకలిగొనినట్లయితే నీవు కూడా ఈ క్రింది ప్రార్ధనను చేయుమని నిన్ను ప్రోత్సహిస్తున్నాను:

*దేవా, నేను నీ దయను పొందినట్లయితే నీ మార్గములను నాకు కనపరచుము. నేను నీలా ఆలోచించి నీలాగున ఉండవలెనని ఆశపడుచున్నాను. నేను నిన్ను గూర్చి మరియు నీ పునరుత్థాన శక్తిని గూర్చి తెలుసుకొనవలెనని ఆశపడుచున్నాను. ఆత్మ ఫలములో నడుచుటకు ఓ దేవా నాకు సహాయము చేయుము. ప్రజలతో అసభ్యముగా ప్రవర్తించకుండా ఉండులాగున నాకు సహాయము చేయుము. ఈ రోజు నేను వెళ్లే ప్రతిచోట నేను ఆశీర్వాదకరముగా ఉండుటకు నాకు సహాయము చేయుము.*

ఒకవేళ ఎవరైనా దేవునిని గూర్చి అధికముగా పొందినట్లయితే నేను కూడా అధికముగా పొందవలెనని తీర్మానము చేసుకున్నాను.

# 2

## అవును, ఇంకా ఉన్నది!

**1976** ఫిబ్రవరిలో ఒక శుక్రవారం ఉదయమున నేను కారు నడుపుతున్నాను. మేము పనికి వెళ్తున్నాము మరియు నేను నిరుత్సాహముతో ఉన్నాను. మేము పనికి వెళ్లుటకు ముందు నాకును నా భర్తకు మధ్య సర్వసాధారణముగా ఒక వివాదము వచ్చినది.

నేను చేయవలసిన దానిని, సంఘము నాతో చెప్పిన సమస్తమును నేను చేయుచున్నానని నాకు తోచుచున్నది. లేఖనములలో వాగ్దానము చేసిన రీతిగా నాకు శాంతి సమాధానములు వచ్చు నిమిత్తము నేను యథాతథముగా నా మంచి పనులకొరకు నేను ఎదురుచూసినాను. అయితే దీనికి బదులుగా ఏమియు జరుగుటలేదని నాకుతోచి పూర్తిగా నన్ను నేను అధైర్యపరచుకున్నాను.

డేవ్ మరియు నేను మేమిద్దరము చర్చి పనులలో చేరినాము. తను ఒక సంఘపెద్దగా ఉన్నాడు. నేను చర్చి బోర్డ్‌లో ఉన్నాను. ఆ సమయములో సేవచేయువారిలో నేనొక్కదానినే స్త్రీని మరియు మొట్టమొదటగా ఎన్నుకొనబడిన స్త్రీని. సంఘములో పరిపాలనా పద్ధతులన్నింటిని బట్టి తీర్మానాలు చేయుటకు సహాయము చేయటమనునది మిక్కిలి నిష్ఫలమైపోయేది. దాదాపుగా గుర్తింపులేని చిన్న చిన్న విషయాలలో తీర్మానాలు చేయుటకు తరచుగా అనేక మీటింగులను ఏర్పాటు చేసేవారము.

డేవ్ మరియు నేను మేమిద్దరము సువార్తీకరణ బృందములో ఉన్నాము. వారంలో ఒక రాత్రి మేము ఇతరులకు యేసును గురించి చెప్పుటకు ఇంటింటికి వెళ్లినాము. మా జీవితాలు సంఘముచుట్టూ గుండ్రముగా మరలా మరలా తిరిగేవి. నా పిల్లలు అక్కడే స్కూల్‌కి వెళ్లేవారు. మేము సాంఘికపరమైన మంచి క్లబ్‌లలోను, క్రీడాకారుల బృందాలలోను చేరినాము. రాత్రివేళలోని చర్చి విందులన్నింటికి హాజరయ్యేవారము. మాకు స్నేహితులు ఏర్పడినారు. వారందరూ మంచివారని మేమనుకొనినాము గాని త్వరలోనే మరియొకలాగున విరుద్ధముగా దానిని కనుగొనినాము.

నేను ఏమి తలంచితే దానినే దేవుడు నా యొద్దనుండి కోరుకుంటున్నాడు అని నేను దానిని చేస్తున్నప్పటికీ ఇంకనూ జీవితంలో నాకు ఏదో మార్పు కావలసిన అవసరతను నేననుభవించుచున్నాను గాని ఆ అవసరమైన దానిని గూర్చి నాకు ఖచ్చితముగా తెలియదు. నేను వెదకుచున్నాను గాని నేను దేనిని వెదకుచున్నానో అది నాకు తెలియదు.

ఆ ఉదయకాలమున లోతైన భంగపాటు మరియు నిరాశ నిస్పృహలనుండి నేను దేవునికి జరుగుతున్న సంఘటనలను బట్టి అసలు ముందుకు వెళ్లలేనసే అనుభవము నాకు కలిగి మొరపెట్టుట ప్రారంభించినాను. నేను మొఱ్రపెట్టి చెప్పినది నాకు జ్ఞాపకమున్నది అది "దేవా, నేనేదో ఒకటి కోల్పోవుచున్నాను. అది ఏమిటో నాకు తెలియదు గాని ఏదో ఒకటి కోల్పోవుచున్నాను".

నేను కరువులో పస్తులుండే వ్యక్తిగా ఉంటిని. ఆత్మీయంగా నేను ఎంతో ఆకలిగొని దేవుని యొద్దనుండి ఏదైనా వచ్చిందని నాకు తెలిసినంత కాలము నేను దానిని అంగీకరించుటకై సిద్ధపడియున్నాను. ప్రజలు ఆకలిగొనవచ్చును గాని వారేమి భుజించాలని అనుకొంటే దానినే వారు తీసుకుంటారు. అయితే ప్రజలు మిక్కిలి ఆకలిగొనినప్పుడు వారి ముందు ఏది ఉంచితే దానినే భుజిస్తారు. నేను ఆత్మీయంగా మిక్కిలి ఆకలిగొనినాను కాబట్టి నా జీవితంలో ఆ స్థితిలో నేను పూర్తిగా దేవుని కొరకు తెరువబడితిని.

ఆ ఉదయకాలము నా కారులోని ఆడియో ద్వారా నాకు ఆశ్చర్యం కలిగేలా నేను దేవుని స్వరం విన్నాను. ఆయన నా పేరు పెట్టి పిలిచి ఓర్పును గూర్చి నాతో మాట్లాడినాడు. ఆ క్షణంలోనే నా పరిస్థితిని బట్టి దేవుడు ఏదో అద్భుతం చేయబోవుచున్నాడని నిశ్చయముగా నేను తెలుసుకున్నాను. ఆయన ఏమి చేయబోవుచున్నాడో లేక ఎప్పుడు చేస్తాడో నాకు తెలియదుగాని ఆయన నా జీవితంలో గొప్ప అద్భుతం చేయుటకై కదలటానికి సిద్ధపడియున్నాడని నాకు తెలుసు.

శుక్రవారాలు పని ముగించిన తరువాత నేను నా జుట్టు కత్తిరించు మంగలి దగ్గరకు వెళ్లాను. అటు తరువాత డేవ్ మరియు నేను పరస్పర సహాయార్థం ఎల్లప్పుడు బంతితో ఆడే తోటకు వెళ్లాము. ఆ శుక్రవారం మధ్యహ్నం బ్యూటీ పార్లర్ నుండి ఇంటికి కారును నేను నడుపుతూ ఫెంటన్‌లో సెయింట్ లూయిస్ సబర్బ్‌లో మా నివాసమునకు వెళ్లేందుకై హైవే **270** నుండి గ్రావైస్ ద్వారము ద్వారా మలుపు తీసుకొన్నాను. సిగ్నల్ దగ్గర నేను కారులో కూర్చునియున్నప్పుడు నా హృదయం దేవుడు చేయబోయే అద్భుతకార్యమునకు సంబంధించిన విశ్వాసంతో నింపబడుతుందని నేను భావించాను. అది ఏదో నాకు తెలియనప్పటికిని దానిని బట్టి నేను ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుట ప్రారంభించాను.

అదే క్షణంలో యేసుప్రభువు పరిశుద్ధాత్మ సన్నిధితో ఇదివరకు ఎన్నడూ నేననుభవించని రీతిలో నన్ను నింపినాడు. ఏమి జరుగబోతుందో నాకు తెలియదు గాని దేవుడు శక్తివంతముగా మరియు భిన్నమైనరీతిలో ప్రత్యక్షమైనాడని నేను ఖచ్చితముగా తెలుసుకున్నాను.

ఆ క్షణంలో నేను నా భావాలను శ్రేష్టమైన రీతిలో వివరించి చెప్పాలనుకుంటే, అది ఎవరో ఒకరు పరిపూర్ణ ద్రవమువలె ప్రేమను నాపై క్రుమ్మరించినట్లయినది. దాదాపుగా మూడు వారాలపాటు ఒకవేళ నేను దేవుని ప్రేమను త్రాగినాననే అనుభవము కలిగినది. ఇది నా ప్రవర్తనపై ప్రభావము చూపినది. నేను సమాధానముగా, సంతోషముగా, ఉత్సాహముగా మరియు దానికి అనుగుణముగా నేను పొందుకొని ఉంటిని. నేను అందరిని మరియు అంతటిని ప్రేమించాననే అనుభవము కలిగినది.

గతంలో వ్యర్థమైన కలుపుమొక్కలున్న మైదానములో కారు నడుపుతూ అవి ఎంత సుందరముగా ఉన్నాయోయని తలంచుటను జ్ఞాపకము చేసుకొంటిని. ఎందుకనగా వాటిని దేవుడే చేశాడని నేను తెలుసుకొన్నాను కాబట్టి దేవుడు సమస్తముతో ఏది చేసినా అది నాకు అందముగా ఉంటుంది. ఇంతకుముందు నాకున్న ప్రజలు నాచుట్టూ ఉండాలని నేను కోరుకోలేదు గాని అకస్మాత్తుగా వారు నాకు ఇష్టులుగాను మరియు మనోహరమైన వారుగా ఉన్నారు. నిజానికి భిన్నముగా ఉన్న వ్యక్తిని నేనే గాని మనము మార్పు చెందినప్పుడు ప్రతిఒక్కరును మరియు ప్రతిఒక్కటి మనకు మార్పు చెందినవిగా కనబడును.

ఆ ఉదయకాలం సమస్తము నిరుత్సాహపు అంచులలోకి వచ్చినవని నేను భావించి లేచినాను. అదే రాత్రి నేను నూతన ప్రారంభంలో ఉన్నానని గ్రహించి పడుకొనుటకు మంచము మీదికి వెళ్లాను. దేవుడంటే ఆవిధముగా ఉంటాడు. ఆయన మన జీవితాలలో అకస్మాత్తుగా కదులుతాడు (సంచరిస్తాడు). నీవు ఒకవేళ ఈ పుస్తకం చదువుతున్నట్లయితే నీవు కూడా అకస్మాత్తుగా నీ జీవంలోకి నీవు వస్తావని నేను నమ్ముచున్నాను.

ఇంతకుమునుపెన్నడూ లేని విధంగా నీ హృదయమును దేవుని కొరకు తెరువుము. ఆయన నీ జీవితమును చూసి సక్రమముగా మరియు సరిగా అమర్చేవరకు నిన్నును నీ జీవితమును మార్చుమని ఆయనను అడగండి. మనలో ఎవ్వరూ కూడా ఎటువంటి మార్పులేకుండా ఇంతవరకు నిలచియుండలేదు. మనము దేవునితో ముందుకు కొనసాగక పోయినట్లయితే మనము వెనుకకు కొట్టుకొని పోవుచున్నాము.

దేవునితో అనుభవము తరువాత ప్రజలు ఏమి జరిగినది అని నన్ను అడుగుట ప్రారంభించునంతగా నా ప్రవర్తనలో మార్పు వచ్చినది. దీనిని ఏమని పిలువవలెనో తెలియదు గాని దేవుడు నా చేతులలో వస్తువులను పెట్టిన వెంటనే మరుక్షణములో ఏమి జరిగిందో నాకు అదే బోధించినది.

## విశ్వాసమునకు విరుద్ధము అనుభవము

నేను నా అనుభవమును మీతో పంచుకొనుటయనునది మీరు దేవునితో అనుభవమును వెదకమని అర్థమిచ్చునట్లు పంచుకొనలేదు. నేను నా జీవిత సంఘటనను మీరు మీ దేవునితో ఉన్న సంబంధముతో అసంతృప్తి పడకుండా ఉండునట్లు సూచించుటకు మాత్రమే పంచుకొన్నాను. అంతేకాక అనుదినము ఆయనను గూర్చి తెలుసుకునేది అధికము ఉన్నది. మనము అనుభవమును కాక ఆయనను వెదకువారముగా ఉండాలి మరియు మన జీవితాలలో ఆయన సన్నిధిని ఎప్పుడు ఏవిధముగా బయలుపరచవలెనో ఆయన మాత్రమే నిర్ణయిస్తాడు. ఆయన మనందరి పట్ల వ్యక్తిగతముగా వ్యవహరిస్తాడు గాని మనము ఆయనను వెదకినట్లయితే ఆయనను కనుగొనగలము అనే వాగ్దానములు ఆయన చేశాడు. మనము ఒకవేళ తండ్రియైన దేవునిని పరిశుద్ధాత్మను అత్యధికముగా ఇవ్వమని అడిగినట్లయితే దానిని ఆయన తప్పక దయచేస్తాడు.

యేసు తనను వెంబడించేవారికి ఈవిధముగా చెప్పియున్నాడు:

> అటువలె మీరును అడుగుడి, మీకియ్యబడును; వెదకుడి మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైన వాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పామునిచ్చునా? గ్రుడ్డునడిగితే తేలునిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారైయుండియు మీ పిల్లలకు మంచి ఈవులనియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీతండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను (లూకా **11:9-13**).

వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు (హెబ్రీ **10:23**). దేవుడు పక్షపాతికాడు (అ.కా. **10:34**). ఏదైతే ఒకనికి అందుబాటులో ఉన్నదో అది అందరికి అందుబాటులో ఉన్నది. దేవుడు మనందరికి ఒకేరీతిగా జవాబులు ఇవ్వకపోవచ్చును గాని ఆయన మన ప్రార్థనలకు జవాబులిచ్చి మరియు మన అవసరములను తీర్చుతాడు.

మనము వెదకునది యథార్థముగా ఉండవలెను మరియు మనము ఎల్లప్పుడు లోతైన ఒప్పందము చేసికొనుటకు సిద్ధముగా ఉండవలెను. పరిస్థితులు ఆవిధముగా ఉంటే దేవుడు కదలుటయే కాక మనందరిని ఒక ప్రత్యేకరీతిలో తాకుటకు తన పరిశుద్ధాత్మను పంపును. విశ్వాసముతో అడిగి నమ్మినట్లయితే దేవుడు తప్పక ఆశ్చర్యకార్యము చేయును. ఆయన

దానిని చేయుటకై ఆయనయందు వేచియుండి ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుచు ఆయనను స్తుతించుడి.

నీవు మందిరము వైపు చూస్తూ ముందుకు సాగిపోతూ ఆసక్తికరముగా వెదకుచున్నావా లేక తప్పనిసరిగా చర్చికి వెళ్లాలి కాబట్టి దానికి బద్ధుడవై ఏదో అక్కడ ఉండాలని వెళ్లుచున్నావా? నీ జీవితంలో నీవు ఎంత కోణంలో విజయాన్ని కలిగియున్నావు లేక అధిక మొత్తంలో జయమును కలిగియుండినను ఒకసారి గ్రహించుకొనకుండా ఇంకా ఏదో ఒకటి కోల్పోయిన అనుభూతిలోనే ఉన్నావా? నీవు క్రైస్తవునిగా ఒకవేళ ఒకప్పుడు నాలాగా ఏదో సాగిపోతుండవచ్చును.

చాలామంది ప్రజలు యేసుప్రభువుని రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించి వారి క్రైస్తవ జీవితాలను జీవించి వారికి అందుబాటులో ఉన్న పరిశుద్ధాత్మ దేవుని సంపూర్ణ సామర్థ్యమునకు అసలెన్నటికిని సమీపముగా రాకుండా మరియు దేవుడు ఉద్దేశించి వారికియ్యాలనుకొనిన నిజమైన విజయమును అసలు ఎన్నడూ అనుభవించకుండా పరలోక రాజ్యమునకు వెళ్తారు. ప్రజలు పరలోక ప్రయాణంలో లేక యాత్రలో ఉండవచ్చును. అయినప్పటికీ వారు ఆ యాత్రను ఆనందించరు.

మనము తరచుగా ధనము, గొప్పస్థానము, పలుకుబడి, పేరు ప్రఖ్యాతులు మరియు శారీరకపరమైన ఇతర లక్షణాలు గల వారివైపు చూచి వారినే గొప్పవారిగా విజయవంతమైన ప్రజలని ఎంచుతాము. విజయవంతమైన ప్రజలుగా కనబడ చాలామంది ప్రజలలో మంచి సంబంధము, మంచి ఆరోగ్యము, సమాధానము, సంతోషము, సంతృప్తి మరియు ఇతరమైన ఆశీర్వాదములు కొదువైయుండి, యేసుక్రీస్తు ద్వారా దేవునితో వ్యక్తిగత సంబంధమున్న వ్యక్తులకు అందుబాటులో ఉన్న నిజమైన దేవుని ఆశీర్వాదములు వారికి అసలే లేవు. ఇటువంటి ప్రజలు ఇప్పటికిని స్వతంత్రులే. ఇటువంటి వారు పరిశుద్ధాత్మ దేవుని సామర్థ్యముపై సంపూర్ణముగా ఆధారపడుటను ఎప్పటికిని నేర్చుకొనలేరు.

స్వయం సంపూర్ణత కలిగిన కొంతమంది ప్రజలు దేవునిపై ఆధారపడుటయనునది ఒక బలహీనతకు గుర్తు అని తలంచెదరు గాని వారు పరిశుద్ధాత్మ దేవుని సామర్థ్యమునకు సమీపముగా చేరి ఆయనపై ఆధారపడితే వారి స్వసామర్థ్యముతో నెరవేర్చే పనులకంటే అత్యధిక పనులను వారి జీవితములో నెరవేర్చగలరు. ఏ ప్రజలైతే వారి స్వశక్తిపై ఆధారపడతారో అటువంటివారు కొన్ని సందర్భాలలో కొన్ని సమయాలలో ఇతరులకు సహాయం చేయుటకు తమకు తాము సహాయం చేసుకొనుటకు శక్తిహీనులనుగా కనుగొనగలము గాని పరిశుద్ధాత్మ దేవుడు శక్తితో నింపి వారి ద్వారా పనిచేయగలడు.

దేవుడు మనలను శక్తిమంతులుగా సృష్టించినప్పటికీ ఇంకను మనలో బలహీనతలు కలిగి ఆయనపై ఆధారపడేలా సృష్టించినాడు. ఆయన మనకు సహాయపడేందుకు ఇష్టపడుతున్నాడని మనకు తెలుసు ఎందుకనగా ఆయనే ఆదరణకర్తయు సత్యస్వరూపియగు పరిశుద్ధాత్మ దేవుని మనలో నివసించేందుకు పంపినాడు (యోహాను **14:16, 1** కొరింథీ **6:19** చూడండి).

మనము పరిశుద్ధాత్మ సహాయం పొందుతున్నప్పుడు కూడా మనలో లెక్కింపలేని సంగతులతో పోరాడవలెను. చాలామంది ప్రజలు తమ ప్రశ్నలకు సరియైన జవాబు ఎన్నటికిని పొందలేరు. ఎందుకనగా వారు ఉత్తరవాదియైన పరిశుద్ధాత్మ దేవుని ఆలోచనలు సలహాలు అడుగుటకు బదులుగా తప్పుడు సలహాలు ఆలోచనలు ఇచ్చే వారిని వెదకుతున్నారు. మనలో ఎటువంటి ప్రభావము చూపని అనేక సూచనలు సలహాలు అనేకమంది మనకిచ్చుచున్నారనే విషయం మనలను ఆశ్చర్యపరుస్తుంది. కానీ దేవుడు మనకు ఏదైనా చెప్పినప్పుడు అది పూర్ణశక్తిగలదై దానినుండి మనకు సంపూర్ణ సమాధానము ఇచ్చేదిగా ఉండును.

యేసుప్రభువు మనకేదో ఒక మతమును ఇచ్చుట కొరకు చనిపోలేదు. ఆయన మరణించాడు గనుక దానిని బట్టి మనము ఆయనయందు ఉంచే విశ్వాసము ద్వారా మనము దేవునితో సన్నిహిత సంబంధము కలిగియుండవచ్చును. దేవునితో మిక్కిలి చెడ్డదియైన ఒక దినము దేవుడు లేకుండా మనకు మంచిగా ఉన్నదనుకొనిన దినము కంటే కూడా ఎంతో శ్రేష్ఠమైన దినము.

అనేకమంది ప్రజలు ప్రతిదినము భయము చేత పీడించబడుతూ బ్రతుకుచున్నారు. బాధాకరమైన విషయం ఏంటంటే వారికి పరిశుద్ధాత్మ దేవుని సామర్థ్యం నుండి సహాయం అందుబాటులో ఉన్నదనే విషయం గ్రహించలేకపోవటం. మనకు అవసరమైనప్పుడల్లా పరిశుద్ధాత్ముడు మనకు సహాయం చేసి మనలను ఆదరించాలని కోరుకుంటున్నాడు. మనము నిరుత్సాహపడినప్పుడు, గాయపరచబడినప్పుడు లేక మనపట్ల అసభ్యముగా ప్రవర్తించినప్పుడు లేక నష్టాలను మనమనుభవించుచున్నప్పుడు ఆయన మనలను ఆదరించును. మనము ఏదో ఒక మార్గములో విఫలమైనప్పుడు, మనము సాధారణముగా అలసిపోయినప్పుడు మరియు మన జీవితములో మార్పు చెందుచున్నప్పుడు కూడా ఆయన మనలను ఆదరించును. కొంతమంది ప్రజలు ఎన్నడును ఇటువంటి ఆదరణను అనుభవించలేక పోతున్నారు. ఎందుకనగా అడిగిన వారందరికీ ఇది అందుబాటులో ఉన్నదని వారు గ్రహించలేకపోవుటయే.

తృణీకరణ ఫలితముగా నేను నా జీవితములో అనేకమైన భావోద్రేకబాధలను కలిగియున్నాను. అందరివలెనే తృణీకరించబడుట వలన వచ్చే ఒంటరితనమును నేను అసహ్యించుకొనేదానిని. మనుష్యులముగా మనందరము అంగీకారము కోరుకుంటాముగానీ తృణీకరణను కోరుకొనము.

తృణీకరణను బట్టి నేను అనేక సంవత్సరములు ఎంతగానో బాధననుభవించినాను. ఎందుకనగా అప్పట్లో దానికి సంబంధించి ఏమి చేయవలెనో నాకు తెలియదు గానీ, ఇప్పుడు దేవునికి స్తోత్రములు. ఎందుకనగా పరిస్థితులన్నియు మారిపోయినవి. ఇటీవల కాలంలో ఏదో ఒక సంఘటన జరిగినప్పుడు తృణీకరణ వలన నేను అనుభవించిన పూర్వదినములలోని బాధలు తిరిగి జ్ఞప్తికి తెచ్చినది. నా బాల్యదినములలో ఒక వ్యక్తి నన్ను మిక్కిలి గాయపరచిన సందర్భములోకి వెళ్లాను. క్షమాపణ చెప్పవలసిన ఆవ్యక్తి దానికి ఏ తప్పిదము చేయని నన్ను నిందించుటయే కాక ఆ వ్యక్తికి నిజంగా నాపై ఎటువంటి ఆసక్తి లేదని స్పష్టమైన సందేశమును కూడా ఇచ్చినాడు. వెంటనే నేను సంఘటన జరిగిన పూర్వపు దినములలోకి పోయి ఏదో ఒక మూలన కూర్చుని నా గాయాలకు నేను పరిచారిక చేసుకోవాలనే పాత తలంపుల అనుభవమును అనుభవించాను.

నా భావోద్రేకములలో ఉన్న బాధ చాలా మిక్కుటమైనది. నన్ను బట్టి నాతో నేనే క్షమాపణచెప్పుకొని ఎక్కడో ఒకచోట దాగి ఉండాలని కోరుకున్నాను కాని దేవునికి స్తోత్రములు ఇప్పుడు అటువంటి పరిస్థితులకు జవాబున్నదని నాకు తెలుసు. వెంటనే నేను పరిశుద్ధాత్మ ఆదరణను దయచేయమని దేవునిని అడిగాను. గాయపడిన నా భావోద్రేకములను స్వస్థపరచమని, అంతేకాకుండా ఇటువంటి పరిస్థితులలో యేసుప్రభువు ఏవిధముగా స్పందిస్తాడో నేను ఆలాగున స్పందించునట్లు శక్తి నియ్యమని అడిగినాను. నేను దేవునిపై ఆనుకొనుటను కొనసాగించిన కాలం నాలో నేను వెచ్చదనాన్ని అనుభవించినాను. ఇది నిజంగా నూనె నా గాయాలమీద పోయబడినట్లు నాకెంతో ఉపశమనము కలిగించింది.

నన్ను గాయపరచిన వ్యక్తిని నేను క్షమించునట్లు నాకు సహాయం చేయమని దేవునిని అడిగినాను. "గాయపరచుచూ ఉన్న ప్రజలు, గాయపరచిన ప్రజలు" అని ఇతరులకు నేను చెప్పే సంగతులను నేను జ్ఞాపకము చేసుకొనుటకు దేవుడు తన కృపను అనుగ్రహించియున్నాడు. ఆయన సన్నిహిత మరియు వ్యక్తిగతంగా ఆయన ఇచ్చిన స్పందన గాయపడిన నా ఆత్మకు స్వస్థతనిచ్చింది.

**2 కొరింథీ 1:3,4** వచనములలో దేవుడు కనికరము చూపు తండ్రియు మరియు సమస్త ఆదరణను అనుగ్రహించు దేవుడు మరియు ప్రతివిధమైన ఇబ్బందులలోను, విపత్తులలోను మరియు శ్రమ అంతటిలో ఆయనే ఆదరించువాడును, ఓదార్పునిచ్చు వాడునై యున్నాడని సెలవిచ్చుచున్నది. "నాకు ఆయనతో వ్యక్తిగతముగా సంబంధము ఉన్నదా? అన్యోన్యముగా నేను దేవునిని ఎరుగుదునా?" అని నిన్ను నీవే ప్రశ్నించుకొనుము.

దేవునితో మనము వ్యక్తిగత సంబంధము నెలకొల్పుటకు యేసుప్రభువు మన జీవితాలలోనికి రావాలని ఆశిస్తున్నాడు. మనము దేనినైతే చేయుటకు ప్రయాసపడుచున్నామో

దానిని సులువుగా చేయుటకు ఆయన మనలను బలపరచును. మరియు ఆయన లేకుండా మనము ఎన్నటికిని దానిని చేయలేము. దేవునితో మన సంబంధము లోతుగా కలిగియుండుటకు దేవుడు ఏమైయున్నాడనే సమస్త విషయములను ఒకదానివెంట ఒకటి అన్యోన్యముగా మనకు వాస్తవము చేయుటకు యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనకు పరిశుద్ధాత్మను అనుగ్రహించినాడు. ఉదాహరణకు దేవుడు కేవలం మనకు బలమును ఇవ్వాలని మాత్రమే ఆశించుటలేదుగానీ పరిశుద్ధాత్ముని ద్వారా ఆయనే మన బలమై యుండాలని ఆశిస్తున్నాడు.

ఒకవేళ నీవు దేవునికి అవసరమని ఆయన నిన్ను సృజించినట్లయితే మరి నీవేమో ఆయనకు అవసరము లేదని ప్రవర్తించిన యెడల నీవు నిత్యము ఏలాగు నింపబడగలవు? నీ జీవితములో నీవు పరిశుద్ధాత్ముని సంపూర్ణ సామర్ధ్యమును మరియు ఆయన సన్నిధిని అనుభవించాలనే ఆశ నీకు లేదా? దేవునిని అన్యోన్యముగా తెలుసుకొనుటకై నీవు ఆత్మ మూలముగా జన్మించుట ద్వారా యేసుప్రభువు మాత్రమే నీ రక్షకుడు మరియు ప్రభువని తప్పక స్వీకరించవలెను.

## ఆత్మమూలముగా జన్మించుట

యోహాను సువార్త 3వ అధ్యాయములో యేసుయొద్దకు వచ్చి ప్రశ్నలడిగిన నికోదేముతో యేసు చెప్పిన సంగతులు.

> ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని (తెలుసుకొనుట, దానిని తెలుసుకొనియుండి, దానిని అనుభవించుట) నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను (**3**వ వచనము).
>
> నికోదేము ఆయనతో అనెను
>
> ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా (**4**వ వచనము).
>
> యేసు ఇట్లు జవాబిచ్చెను:
>
> ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (**5**వ వచనము).

యేసు సిలువలో చేసిన కార్యమును ఏ వ్యక్తియైనా తన స్థానములో ఆయన చేసినాడని నమ్ముతూ యేసుప్రభువును సొంత రక్షకుడుగా అంగీకరించినప్పుడు ఆ వ్యక్తి పరిశుద్ధాత్మ మూలముగా జన్మించిన లేదా తిరిగి జన్మించిన వ్యక్తియగును (**3**వ వచనము చూడండి). ఇది ఆ వ్యక్తి ఏదో మంచిపనులు చేసియున్నాడనో లేదా ఎల్లప్పుడూ చేయుచున్నాడనో కాదు గాని కేవలము దేవుని కృపయు, దయయు ఆయన ఏర్పాటైయున్నది. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది:

> మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెసీ **2:8,9**) అని సెలవిచ్చుచున్నది.

తీతుకు **3:5** వచనములో దేవుని వాక్యము "మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను" అని మనకు బోధించుచున్నది. మన రక్షణ విషయములో పరిశుద్ధాత్ముని పాత్ర ఎంతగానో ఉన్నది. అంతము వరకు ఆయన మనకు తోడైయుంటాడు. దేవుడు పరిశుద్ధాత్ముడని, ఈ లోకంగుండా ప్రయాణించే విశ్వాసులైన మనందరితో నడుచుటకు మరియు నిర్ణయ కాలములో మనందరిని సురక్షితముగా విడిపించి పరలోకముందున్న తండ్రియైన దేవునియొద్దకు చేర్చుటకు ప్రత్యేకముగా మనకొరకు నిర్ణయించినాడు.

నీవు ఆత్మ మూలముగా జన్మించినావా? లేనియెడల నీ జీవితమును మనఃపూర్వకముగా యేసుక్రీస్తుకు అప్పగించుకొనుచున్నావని తెలుసుకొనిన వెంటనే ఇప్పుడే ఈ క్రింది ప్రార్థనను చేయుము, అప్పుడు నీవు ఆత్మమూలముగా లేక నీటి మూలముగా జన్మించిన వ్యక్తివగుదువు. అప్పుడు నీవు దేవునితో సన్నిహిత సంబంధమును తన పరిశుద్ధాత్మ ద్వారా నిజముగా అనుభవించుటను ప్రారంభిస్తావు.

## ప్రభువుతో వ్యక్తిగత సంబంధము కొరకు ప్రార్థించుము

దేవుడు రక్షణ అను తన ఉచిత బహుమానమును నీవు స్వీకరించాలని ఆశపడుచున్నాడు. యేసుప్రభువు అన్నింటికన్నా మిన్నగా నిన్ను రక్షించాలని మరియు పరిశుద్ధాత్మతో నిన్ను నింపాలని కోరుకొనుచున్నాడు. నీ జీవితంలో ఇంతకు మునుపెన్నడును సమాధాన అధిపతియైన యేసుప్రభువుని అంగీకరించనియెడల, నీవు దాని పట్ల యథార్థముగా మనఃపూర్వకముగా ఆసక్తి కలిగియున్నయెడల ఇప్పుడే ఆయనను ఆహ్వానించి

అంగీకరించుము. అప్పుడు నీవు క్రీస్తులో ఒక నూతన జీవితమును అనుభవించెదవు. ఈ క్రింది ప్రార్థనను నోరుతెరచి బిగ్గరగా చేయండి.

*తండ్రీ,*

*నీవు లోకమును ఎంతో ప్రేమించితివి. కాగా నీవు నీ అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు నీవు ఆయను అనుగ్రహించితివి.*

*వాక్యము చెప్పుచున్నదేమనగా మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.*

*యేసుక్రీస్తు నీ కుమారుడనియు ఈలోక రక్షకుడనియు నేను నమ్ముతున్నాను మరియు ఒప్పుకొనుచున్నాను. ఆయన నా పాపాలన్నింటిని భరించి నా నిమిత్తము ఆయన వెల చెల్లించి సిలువలో మరణించాడని నేను నమ్ముచున్నాను. నీవు ఆయనను మృతులలోనుండి లేపినావని నా హృదయమందు విశ్వసించుచున్నాను.*

*నా పాపాలు క్షమించమని నిన్నడుగుచున్నాను. యేసుక్రీస్తు నా ప్రభువని నేను ఒప్పుకొనుచున్నాను. నీ వాక్యప్రకారము నేను రక్షించబడియున్నాను మరియు నేను నీతో నిత్యము గడుపుతాను. తండ్రీ నీకు వందనాలు. నేను నీకు ఎంతో కృతజ్ఞుడనై యున్నాను. యేసుక్రీస్తు నామములో ప్రార్థించుచున్నాను తండ్రీ! ఆమేన్!* ***(యోహాను 3:16, ఎఫెసీ 2:8,9; రోమా 10:9-10; 1 కొరింథీ 15:3-4; 1 యోహాను 1:9; 4:14-16; 5:1,11,12,13)***

## పరిశుద్ధాత్మలో ముంచబడుట

**1976**వ సంవత్సరం ఫిబ్రవరి మాసం ఆ శుక్రవారమున నేను బ్యూటిపార్లర్‌నుండి ఇంటికి కారు నడుపుతూ వెళ్తున్నప్పుడు నాకేమి సంభవించెననగా అపొస్తలుల కార్యములు **1** మరియు **2**వ అధ్యాయములలోను మరియు పరిశుద్ధాత్మ లేఖనాలలో అనేక స్థలములలో వ్రాయబడిన ప్రకారముగా నేను అటువంటి అనుభవమును కలిగియున్నాను. నేను పరిశుద్ధాత్మలో ముంచబడినాను లేక పరిశుద్ధాత్మతో నింపబడినాను.

యేసుప్రభువు మరణమునుండి పునరుత్థానుడైన తరువాత ఆయన పరలోకమునకు ఆరోహణుడు కాక మునుపు భూమిమీద నలుబది దినములు సజీవునిగా సంచరించి

(అ.కా.**1:3**) ఆయన శిష్యులను సమకూర్చి మీరు యెరూషలేము నుండి వెళ్లక నావలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడని ఆజ్ఞాపించెను. యోహాను నీళ్లతో బాప్తిస్మమిచ్చెను గానీ కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను (అ.కా. **1:4,5**).

తండ్రియొక్క వాగ్దానము పరిశుద్ధాత్మను కుమ్మరించుట. "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకునుచు, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అ.కా.**1:8**).

యేసుప్రభువు మాటలు తన శిష్యులకు చెప్పిన తరువాత ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనపడకుండా ఒక మేఘము ఆయనను కొనిపోయెను (అ.కా. **1:9**).

ఇదే శిష్యులకు యేసు పునరుత్థానుడైన తరువాత ఒకసారి వారికి ప్రత్యక్షమాయెను. ఆ సమయములో ఆయన వారి మీద ఊది పరిశుద్ధాత్మను పొందుడని చెప్పెను (యోహాను **20:22**). ఆ సమయానికి శిష్యులు తిరిగి జన్మించియుంటారని నేను నమ్ముచున్నాను. వారు కలిగియున్న పరిశుద్ధాత్మను వారు ఇంతకు ముందే పొందియున్నట్లయితే యేసుప్రభువు పరలోకమునకు ఆరోహణము కాకమునుపు వెంటనే ఆయన వారికి ఆజ్ఞాపించిన ప్రకారం అప్పుడు వారెందుకు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుటకు వేచియుండవలెను?

ఒక గ్లాసును సంపూర్ణముగా నీటితో నింపని యెడల ఆ గ్లాసును నీటితో నింపుట యనునది సాధ్యపడును. ఇదేరీతిగా మనము తిరిగి జన్మించినప్పుడు మనలో పరిశుద్ధాత్ముడు ఉన్నాడుగాని అప్పుడే మనము పూర్తిగా ఆత్మచేత నింపబడక యుండవచ్చును. అ.కా.**1:8** లో మీరు భూలోకమంతటికి క్రీస్తు సాక్షులుగా ఉండుటకు పరిశుద్ధాత్ముడు మీమీద తన శక్తితో (సామర్థ్యము, శక్తి మరియు బలము) తప్పక పొదిగివచ్చును. అ.కా. **4:31**లో ప్రజలు పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు వారు దేవుని వాక్యమును ధైర్యముతో బోధించిరని వ్రాయబడినది.

పాతనిబంధనలో దేవుని ఆత్మ తన దాసులైన గిద్యోను, సమ్సోను, దావీదు, ఏలియా మరియు ఎలీషా వంటి వారి మీదికివచ్చి, వారి మానవ సామర్థ్యమునకు మించిన అద్భుతములు నశించిపోయే లోకమునకు దేవుని శక్తి బయలు పరచుట ద్వారా జరిగినవి. మనందరము చరిత్రలో ఉత్సాహము కలిగించే దినములలో జీవిస్తున్నాము. ఎందుకనగా తనను అంగీకరించే వారందరిపై పరిశుద్ధాత్ముడు క్రుమ్మరింపబడుచున్నాడు. రక్షణ ద్వారా మనలో నివసించే దేవుని ఆత్మ సన్నిధిని ఇప్పుడు మనము ఆనందించవచ్చును. మరియు

అంతేకాకుండా నశించిపోయే మన చుట్టూ నివసించు ప్రజలకు ఆయన మహిమను ప్రత్యక్షపరచుటకు మనము ఆయన శక్తితో నింపబడేందుకు ఆశకలిగి యుండాలి.

యోహాను **1:29-33**లో బాప్తిస్మమిచ్చు యోహాను నేను నీళ్లలో బాప్తిస్మమిచ్చితిని గాని నా వెనుక వచ్చువాడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చునని చెప్పెను. మత్తయి **28:19**లో యేసుప్రభువు తన శిష్యులకు మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామము లోనికి బాప్తీస్మము ఇయ్యుడి అని చెప్పెను.

ఒక వ్యక్తి తన జీవితమును యేసుప్రభువుకి అప్పగించుకొనుటకు మరియు ఆయనను వెంబడించాలని అంతరంగంలో తీసుకొనిన నిర్ణయమును బాహ్యముగా కనుపరచే సూచనయే బాప్తిస్మము. ఇది పాతజీవితము యొక్క పునరుత్థానమునకు సూచనయై యున్నది. యోహను **1:33**లో బాప్తిస్మమిచ్చు యోహను చెప్పినది పశ్చాత్తపము నిమిత్తము తీసుకొనే బాప్తిస్మము. ఎవరైతే ఈ బాప్తిస్మము తీసుకొనుచున్నారో వారు తమ పాపములనుండి వైదొలగి నూతన జీవితము జీవించాలనే దానికి సారాంశమైయున్నది.

ఒక వ్యక్తి ఏదైనా చేయాలనే ఆశ ఉన్నప్పటికిని దానిని చేయుటకు కావలసిన శక్తి మాత్రము లేదు. ఆ శక్తి పరిశుద్ధాత్మ బాప్తిస్మము నుండి వస్తుందని నేను నమ్ముచున్నాను. అనేక సంత్సరములు నేనేమి చేయవలసియున్నదో దానినే చెప్పకుంటూ వచ్చాను, దాని ప్రకారము చేయాలని ఆశపడినాను కాని చేయలేకపోయాను. నేను పరిశుద్ధాత్మలో బాప్తిస్మము, లేక ముంచబడిన తరువాతే దేవుని చిత్తప్రకారము చేయాలనే నిజమైన కోరికను మరియు దానిని చేయుటకు కావలిసిన శక్తిని కనుగొన్నాను. కావాలనుకొనే లేక ఆశకలిగియుండే స్థాయిలు హెచ్చుతగ్గులుగా ఉన్నాయి. నేను ఎల్లపుడు దేవునికి విధేయత చూపాలని కోరుకునే దానిని గాని నా కోరిక ఆంత బలమైనది కాకపోవుటచే కఠిన పరిస్థితులలో విధేయత చూపుటకు అది నన్ను తీసుకొని పోయేది కాదు. నేను పరిశుద్ధాత్మతో నింపబడిన తరువాత నాఆశలు కోరికలు కూడా బలపరచబడి, అవే నన్ను ముగింపునకు తీసుకొనిపోయేవి.

నీటి బాప్తిస్మమును గూర్చి "యోహాను **1:33**లో బాప్తిస్మమిచ్చు యోహాను ఉపయోగించిన గ్రీకు మాట నుండి అనువాదము చేయబడిన బాప్తిస్మమను మాటనే యేసు ప్రభువు అ.కా.**1:5**లో "యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరని" చెప్పిన సందర్భములో ఉపయోగించినాడు. రెండు వచనాలలో రెండు రకముల బాప్తిస్మములకు ఉపయోగించిన బాప్తిస్మమునకు "ముంచుట, నీటిలోముంచుట" యని అర్థమిచ్చును.

*తిరిగి జన్మించిన వ్యక్తులలో ఎవరైతే దేవుని కొరకు తమ జీవితములను తెరచియుంచుతారో వారు వ్యక్తిగతముగా పరిశుద్ధాత్మలో ముంచబడినవారుగాను మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మములతో నింపబడినవారుగా ఉండవచ్చును.*

అ.కా.**1:8** లో యేసు ప్రభువు తనశిష్యులతో పైనుండి మీరు శక్తిని పొందినతరువాత మీరు నాకు సాక్షులైయుందురనిచెప్పెను. ఇక్కడ యేసుప్రభువు నాకు సాక్షులైయుందురని చెప్పుటయే కాక ఉండుటయను మాటను నొక్కిచెప్పినాడు. చేయుటకు మరియు ఉండుటకు మధ్య ఉన్నవ్యత్యాసమును స్పష్టముగా తెలియపరచబడుటకై ఒక అంశముగా నేను ఇక్కడు విశదపరచినాను.

నేను పరిశుద్ధాత్మలో ముంచబడకముందు వారమునకు ఒకమారు ఇంటింటికి వ్యక్తిగత సువార్తీకరణకొరకు వెళ్లేదానను, అయినప్పటికిని అనుదినము నాజీవితములో నేను ఏవిధముగా ఉండాలని బైబిలు భోధించుచున్నదో ఆవిధముగా ఉండాలని కోరుకొనేదానిని గాని అలా ఉండేందుకు చేయగలిగిన శక్తినాకు లేదు. జీవితములో అనుదిన సంఘటనలలో విజయములను సంభాషించుటకై శిక్షలేనంతవరకు నాకును మరియు అవిశ్వాసికిని మధ్యవ్యత్యాసమేమో ఉండవచ్చునుగాని, ఉండవలసినంత వ్యత్యాసము లేదు. నేను తిరిగి జన్మించినప్పటికిని నాకు ఇంకా ఏదో కావలిసియున్నది.

## పరిశుద్ధాత్మతో అభిషేకించబడుట

యోహాను యేసు ప్రభువుకు నీటిలో బాప్తిస్మమిచ్చినపుడు పరిశుద్ధాత్మ పావురాకారముతో ఆయనమీదికి వచ్చెను.

> యోహాను చేత బాప్తిస్మముపొందుటకు యేసు గలిలయనుండి యొర్దాను దగ్గరనున్న అతనియొద్దకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి యేసు మీదికి వచ్చుట యోహాను చూచెను. **(మత్తయి 3:13,16)**

ఫిలిప్పీ **2:6-7** వచనములలో యేసుని నిజస్వరూపమును గూర్చి అర్ధముచేసుకొనుట చాలా కష్టతరమేకాని దానినితప్పక అర్ధము చేసుకొనే అవసరము ఎంతో వున్నది. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, వాక్య స్వరూపుడై మరియు ఆ వాక్యస్వరూపుడైన దేవుడు, శరీరధారియై (యోహాను **1:14** చూడండి), దేవునితో సమానంగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని

స్వరూపమును ధరించుకొనినాడు. ఆయన మన ముందు మాదిరి ఉంచినాడు ఆమాదిరిని మనము వెంబడించాలని ఆయన కోరుచున్నాడు.

యేసుప్రభువు నీళ్లలో మాత్రమే ముంచబడలేదుకాని పరిశుద్ధాత్మలో కూడా ముంచబడినాడు. మరొక విధముగా చెప్పాలంటే తండ్రియైన దేవుడు ఏపని చేయమని తనను పంపినాడో ఆ పనిని చేయుటకు సమర్థునిగా చేసే శక్తిలో ముంచబడినాడు. అ.కా.**10:38**లో "దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించుననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచుండెను" అని చెప్పెను.

యేసుప్రభువు తన బహిరంగ పరిచర్య ప్రారంభించుటకు ముందు ఆయన పరిశుద్ధాత్మతోను మరియు శక్తితోను అభిషేకించబడెను. మనము పరిశుద్ధాత్మతో నింపబడినపుడు దేవుని రాజ్యములో సేవచేయుటకు సిద్ధపరచబడతాము, అనగా ఆయన మనమీదికి వచ్చినపుడు మనము ఆయన సాక్షులుగా ఉండుటకు మనము పొందుకొనినిన ఆ పరిశుద్ధాత్మ శక్తి (సామర్థ్యము, సమర్థత మరియు బలము)పై ఆకర్షించుబడుటకు మనము సమర్థులమగుతాము. అ.కా.**1:8**చూడండి దేవుడు మనలను ఏమి చేయమని కోరుతున్నాడో దానిని చేయుటకు ఈ శక్తియే మనలను సమర్థులనుగా చేయును.

యోహాను**1:32**లో యేసుప్రభువు మీదికి పరిశుద్ధాత్మ ఆకాశమునుండి దిగివచ్చి శాశ్వతముగా ఆయనపై నిలిచెనని వివరించబడినది. పరిశుద్ధాత్మ ఆయనపై నిలిచెను (ఎన్నటికిని విడిచిపోలేదు) లేక ఆయనపై నివాసము చేసెనని మరొక భాషాంతరములో వ్రాయబడినది.

> "ఆత్మ పావురమువలె ఆకాశమునుండి దిగి వచ్చుట చూచితిని, ఆ ఆత్మ ఆయనమీద(ఎన్నటికిని విడిచిపోని)నిలిచెను." బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పెను. "నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు – నీవెవనిమీద ఆత్మ దిగివచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను." మరియు నేను దానిని చూచితిని (అది జరిగెను – నిజముగా దానిని నేను చూశాను) మరియు ఈయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితిననెను **(యోహాను1:32–34).**

యేసు ప్రభువుతో పరిశుద్ధాత్ముడు నివసించుట ఒక సూచనగా ఉన్నది. ఎందుకనగా పాతనిబంధనలో పరిశుద్ధాత్ముడు ఒక ప్రత్యేక పని నిమిత్తము ప్రజల మీదికి దిగివచ్చెను గాని

ఆయన వారితో శాశ్వతముగా నివసించలేదు. పరిశుద్ధాత్ముడు యేసుమీదికి దిగి మరియు నిలిచిన తరువాత ఆ ఆత్మయే యేసు ప్రభువుని ఎంతో నిర్దిష్టమైన మార్గములో నడిపించెను.

యేసు... నలువది దినములు ఆత్మచేత అరణ్యములో నడింపింపబడి అపవాదిచేత శోధింపబడుచుండెను (లూకా **4:1-2**). ఆయన పరీక్షలో నెగ్గి "పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను" (మత్తయి **4:17**). ఆయన అద్భుతములు చేయ మొదలుపెట్టెను, ఆయన దయ్యములను పారద్రోలుట రోగులను స్వస్థపరచుట వంటి అద్భుతములు కూడా చేసెను (లూకా **4,5** అధ్యాయములు). యేసుప్రభువు పరిశుద్ధాత్మ చేత నింపబడనంతవరకు ఆయన ఎటువంటి అద్భుత కార్యములను మరియు ఇతర బలమైన కార్యములను చేయలేదనే విషయాన్ని గమనించుట ఎంతో ప్రాముఖ్యమైనది. నీతియావత్తు జరిగించు నిమిత్తము యేసుప్రభువే (మత్తయి**3:15** చూడండి) బాప్తిస్మము పొంది మరియు పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడినట్లయితే మనమెందుకు ఆవిధముగా ఉండకూడదు?

పౌలు కూడా పరిశుద్ధాత్మ శక్తితో నింపబడినాడు.

## పౌలు పరిశుద్ధాత్మతో నింపబడినాడు

> అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచి – సౌలా (పౌలు), సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టిపొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను (అ.కా.**9:17**).

విశ్వాసులైన వారు యేసు ప్రభువుని స్వంతరక్షకునిగా అంగీకరించినప్పుడే వారు సమస్తము పొందుకున్నారని వారికి ఇక ఎన్నటికిని, ఏదియును పొందుకొనవలసిన పనిలేదని కొందరు చెబుతున్నారు. అది కొంతమంది విశ్వాసులలో జరిగి ఉండవచ్చునేమో గానీ అందరి విషయములో ఖచ్చితముగా ఆలాగున జరిగియుండదు. వివిధ ప్రజలు వివిధ అనుభవములు కలిగియుంటారు. కొంతమంది తిరిగి జన్మించిన సమయములోనే పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందుదురనే సత్యమును నేను తృణీకరించుటలేదుగానీ అందరి జీవితములో ఆ విధముగా జరుగదు, పౌలు మాత్రము వారిలో ఒకడైయున్నాడు.

పౌలు ఇంతకుముందు సౌలుగా పిలువబడినాడని ఒక మత ప్రవిష్టుడని మరియు పరిసయ్యులకే పరిసయ్యుడని మీకు తెలిసే ఉండవచ్చును (అ.కా.**23:6**). అతడు క్రైస్తవులను మరియు విశ్వాసులను శ్రమపెట్టుచూ ఈ విధముగా చేయుటయే దేవునిసేవ అని తలంచి చేసినాడు (ఫిలిప్పీ **3:5-6**).

ఒక దినమున పౌలు (యెరూషలేమునుండి దమస్కుకు ప్రయాణమై) దమస్కులోని క్రైస్తవులను విశ్వాసులను బంధించి యెరూషలేమునకు తీసుకొని వచ్చి హింసించు నిమిత్తము యెరూషలేమునుండి దమస్కునకు ప్రయాణము చేయుచూ దమస్కు దగ్గరకు వచ్చినప్పుడు, అకస్మాత్తుగా ఆకాశము నుండి యొక వెలుగు అతనిచుట్టూ ప్రకాశించెను. అప్పుడు అతడు నేలమీద పడెను. అటు తరువాత - "సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించుచున్నావని? ఒక స్వరము పలుకుట వినెను" (అ.కా. **9:4**).

వణకుతో ప్రభువా, నేను ఏమి చేయవలెనని నీవు కోరుకొనుచున్నావని చెప్పెను (**6**వ వచనం చూడండి). ఈ క్షణమే సౌలు మారిన క్షణము, ఈ సమయమే సౌలు తనను తాను ప్రభువుకు సమర్పించిన సమయము. నీవు లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని ప్రభువు చెప్పెను.

ఈ అనుభవ సమయములో పౌలు గ్రుడ్డివాడాయెను. అతని కన్నులు తెరువబడే ఉన్నవి కాని, ఏమియు చూడలేని స్థితి కాబట్టి అతనితో ఉన్న తోటి ప్రయాణీకుల చెయ్యిపట్టుకొని దమస్కులోనికి నడిపించిరి. అతడు మూడు దినములు చూపులేక అన్నపానీయములు పుచ్చుకొనకుండెను.

దమస్కులోని అననీయ అనుపేరు గల తన శిష్యునితో దర్శనమందు తార్సువాడైన సౌలు కొరకు మరియు అతడు ఉన్న స్థలమును గూర్చి విచారించుమని ప్రార్థన చేయుచున్నాడనే విషయమును గమనించి ప్రభువు చెప్పెను. అదే సమయములో సౌలు అననీయ అనే ఒక మనుష్యుడు లోపలికి వచ్చి తాను దృష్టిపొందునట్లు తలమీద చేతులుంచుటను దర్శనమందు చూచెను. సౌలు పరిశుద్ధులను హింసించుటను గూర్చి సంఘము పట్ల అతడు చేసిన దుష్కార్యములను గూర్చి అననీయ అనేకుల వలన విన్నాడు. అయినను అతడు అయిష్టముతోనే వెళ్లవలసి వచ్చెను. గాని ప్రభువు అననీయా "నీవు వెళ్లుము" అని చెప్పినాడు. అతడు వెళ్లెను. ప్రభువు అననీయతో అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల ఎదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడని చెప్పెను (అ.కా. **9:15** చూడండి).

అననీయ సౌలు ఉండిన ఇంటికి వెళ్లినాడు. అక్కడ అననీయ సౌలు మీద చేతులుంచి సౌలా, సహోదరుడా (ఇక్కడ సహోదరుడా అని అననీయ సౌలును పిలుచుటయనునది సౌలు మారుమనస్సుకు మరొక రుజువనే సత్యమును తెలియజేస్తుంది). నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టిపొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను (అనేక మాటలలో, **17**వ వచనం చూడండి). వెంటనే సౌలు కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగి, లేచి బాప్తిస్మము పొందెను.

ఇది మనకు చాలా స్పష్టముగా కనబడుచున్నది. మొదటిగా సౌలు మార్పుచెందినాడు (మారుమనస్సు పొందినాడు), అటు తరువాత మూడు దినముల అనంతరం సౌలు పరిశుద్ధాత్మతో నింపబడెను. మరియు బాప్తిస్మము పొందెను. సౌలు అనే మనుష్యుడు అపొస్తలుడైన పౌలుగా మారుటకు పరిశుద్ధాత్మ నింపుదల అవసరమైయుండుటను బట్టి మనకు కూడా అవసరమున్నదని నేను నమ్ముచున్నాను.

## అన్యజనాంగము కూడా పరిశుద్ధాత్మతో నింపబడినారు

> పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను. (అ.కా. **10:44**)

అపొస్తలుల కార్యములు **10**వ అధ్యాయములో దేవుడు మరొకసారి భిన్నమైన ఇద్దరి మనుష్యులకు తన దర్శనమిచ్చి తన ఉద్దేశము నెరవేర్చుకొరకు ఆ ఇద్దరిని ఒకేచోటికి ఏవిధముగా తీసుకొని వచ్చినాడో అనే సంగతులను చదవగలము.

పేతురు కొర్నేలి ఇంటికి వెళ్లి ప్రార్థన చేయుచుండగా తాను ఆ ఇంటివారందరికి సువార్త ప్రకటింపవలెనని ఒక దర్శనము కల్గినది, కొర్నేలి అన్యుడు కాబట్టి ఇంతకు మునుపెన్నడును పేతురు వ్యక్తిగతముగా అతనికి ఏమియు చేయలేదు, యూదులైన వారు ఖచ్చితముగా అన్యజనులతో ఏమియు చేయరు. దాదాపుగా ఇదే సమయములో పేతురు కొరకు మనుష్యులను పంపవలెనని కొర్నేలికి ఒక దర్శనము కలిగినది. ఈ అసాధారణ సంఘటన జరుగుట ద్వారా ఈ ఇరువురు ఒకచోటికి నడిపించబడి కలుసుకొనినారు.

పేతురు కొర్నేలి ఇంటిలో కూడుకొనియున్న అన్యజనాంగముతో మాట్లాడుట ప్రారంభించగా పెంతెకోస్తు దినమున విశ్వాసులైన యూదుల మీదికి మరియు తనమీదికి దిగివచ్చిన ప్రకారముగా పరిశుద్ధాత్ముడు అన్యజనాంగముపై దిగెను. మేడగదిలో పరిశుద్ధాత్మకొరకు కూడుకొనిన **120** మంది క్రీస్తు శిష్యులు, పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ వారిమీదికి దిగిరాగా వారు అన్యభాషలు మాట్లాడిన రీతిగా అన్యజనులు అన్యభాషలు మాట్లాడుట ప్రారంభించిరి (అ.కా. **1:13, 2:1-4**). కొర్నేలి ఇంటిలోని వారందరిపై పరిశుద్ధాత్ముడు క్రుమ్మరింపబడిన తరువాత పేతురు మీరందరును నీటి బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించగా వారందరూ నీటి బాప్తిస్మము పొందిరి.

కొర్నేలి ఇంటిలో జరిగిన దానికి ముందుగా ఫిలిప్పు సమరయ పట్టణమునకు వెళ్లి ఏ విధముగా సువార్త ప్రకటించాడో అనే సంగతిని అపొస్తలుల కార్యములు **8**వ అధ్యాయము తెలియజేస్తుంది. నమ్మినవారిలో సీమోను అను ఒక గారడీచేయువాడు కూడా నమ్మి

బాప్తిస్మము పొందెను. యెరూషలేములో ఉన్న అపోస్తలులు సమరయులు కూడా యేసుప్రభువును అంగీకరించుచున్నారనే వార్త వినగా పేతురును మరియు యోహానును నమ్మిన సమరయులు పరిశుద్ధాత్మను పొందవలెనని ప్రార్థన చేయు నిమిత్తము వారియొద్దకు పంపబడిరి. అపొస్తలులు ప్రజలపై చేతులుంచుట వలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడి శక్తితో నింపబడుట సీమోను చూచి విభ్రాంతినొంది వారి యెదుట ద్రవ్యము పెట్టి ఈ వరమును సంపాదించుకొనవలెనని ప్రయత్నించగా పేతురు తీవ్రముగా అతనిని గద్దించెను **(అ.కా.8:9,13-15,17-23).**

సీమోను ఒక విశ్వాసి. ఇతడు నీటి బాప్తిస్మమును పొంది ఇంతకు మునుపెన్నడునూ లేనివిధముగా ఫిలిప్పును ఎడబాయకుండి "సూచక క్రియలును, గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతినొందెను" **(అ.కా.8:13).** అతడు ఏమైతే చూస్తున్నాడో అది తన మనస్సులో నాటబడి దానిని కొనవలెనని ఆశపడినాడు? అందుకు పేతురు నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించుకొందునని తలంచినందున నీ ద్రవ్యము నీతోకూడా నశించును గాక అనియు, ఈ నీ చెడుతనము మానుకొని మారుమనస్సునొంది ప్రభువును క్షమించుమని వేడుకొనుమనెను. ఇక్కడ ప్రాముఖ్యమైన సంగతి ఏమనగా సీమోను ఇంతకుముందు తాను చేయు కార్యములకంటే మించిన ఎంతో అధికమైన కార్యములను సాక్ష్యార్థముగా చూసినాడు.

యేసు ప్రభువు, పౌలు మరియు అన్యజనులు పరిశుద్ధాత్మతోను మరియు శక్తితోను నింపబడినారు. వీరు నింపబడిన రీతిగా గాక మనమెందుకు ఇటువంటి నింపుదల లేని జీవితాల గుండా వెళ్లాలని ఆశపడుచున్నాము?

# 3
# దేవుని గృహము

అన్నింటికంటే ఎక్కువగా నేను దేవుని స్వరమును స్పష్టముగా విని మరియు అన్నివేళలా నిలిచియుండే ఆయన సన్నిధిని ఎరిగియుండవలెనని ఆశపడుచున్నాను. నేను ఏమి చేయవలెనని దేవుడు నన్ను పిలిచినాడో అది నేను ఎరిగియున్నాను, అంతేకాకుండా దేవుడు నాతో ఉన్నాడనే సంగతిని తెలుసుకొనని యెడల నేను దానిని చేయలేనని కూడా ఎరుగుదును. నా జీవితంలోని దేవుని సన్నిధి ప్రత్యక్షత కొరకై నేను మిగుల ఆశతో ఉన్నాను. ఆయన సన్నిధి లేకుండా ఆయనతో అన్యోన్య సహవాసమునందు ఆనందించవలెనని మరియు ఈ శరీరములో నేను నివసించలేననియు నేను ఎరుగుదును.

ఇంతకుముందుగా నేను వివరించి చెప్పినట్లు, యేసుప్రభువును అనేక సంవత్సరములు నా స్వంత రక్షకునిగా నమ్మినాను గాని దేవునితో అన్యోన్య సహవాసముయందు ఆనందించలేదు. నేను ఎల్లప్పుడు ఆయనను చేరుకుంటున్నాననియు మరియు నా గురికి అతి సమీపములో ఉన్నాననియు అనుకునే దానిని. ఒక దినమున నేను అద్దము ముందు నిలబడి నా తల దువ్వుకునే సమయంలో నేనాయనను ఒక ప్రశ్న అడిగాను "దేవా నేను ఎందుకని ఇలా తరచుగా భావిస్తున్నాను, నీకు చేరువవుతున్నప్పటికిని నిన్ను కనుగొనటంలో వెనకబడుతున్నాను"అని ఒక సాధారణమైన ప్రశ్న అడిగాను.

వెంటనే నేను నాఆత్మలో "జాయిస్, నీవు బాహ్యముగా చేరువ అవుతున్నావు గాని నీవు అంతరంగముగా చేరువ కావలసిన అవసరమున్నదనే" స్వరము విన్నాను.

దేవుడు మనలో నివాసము చేయునని బైబిలు గ్రంథము సెలవిచ్చుచున్నదిగాని అనేకులు ఈ సత్యమును అర్థము చేసుకొనలేక పోతున్నారు. 2కొరింథీ 4:6–9లో

> అంధకారములోనుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా

> హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని, క్రీస్తుయేసునుగూర్చి ఆయన ప్రభువనియు, మమ్మునుగూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము. అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు. ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము, అపాయములో నున్నను కేవలము ఉపాయము లేనివారము కాము; తరుమబడుచున్నను దిక్కులేనివారము కాము, పడద్రోయబడినను నశించువారము కాము.

మనలో ఐశ్వర్యవంతమైన దేవుని సన్నిధిని, మనము కల్గియున్నాము. భూలోక సంభంధమైన పాత్రలు నీళ్లతో నింపకుండా ఏవిధముగా పొర్లిపారవో, మనము కూడా ప్రార్ధనా మార్గముగుండా వెళ్లి, పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొంది, అన్యభాషలు మాట్లాడే వరమును నింపుకోవాలి. ఒక్కసారి నింపబడుటయనునది మనము ఆత్మీయులమని అర్ధము కాదు, ఆత్మీయముగా ఉండాలంటే దేవుని సన్నిధి తెలిసికొని మరియు దానికి అనుగుణముగా నడుచుకొనవలెను.

కొరింథీలో ఉన్నసంఘము పరిశుద్ధాత్మ వరములన్నిటిచే నింపబడి పనిచేసెను. అయినప్పటికి అపొస్తలుడైన పౌలు మీరు శరీర సంబంధులుగా ఇంకనూ ప్రవర్తించుచున్నారని వారితో చెప్పెను. మీరు శరీర సంబంధులని నాకెట్లు తెలియును? ఎందుకనగా అసూయ, కలహము, కక్ష్యలు మరియు గుసగుసలు మీరు కల్గియున్నారు, వీటిలో ఏఒక్కటి మీలో తొలగి పోలేదు (**1** కొరింథీ **3:3** చూడండి) అని పౌలు అడిగెను.

యేసు ప్రభువు మతపరమైన ప్రజలను ఎంతగానో సవరించి వారితో "అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు సున్నముకొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగపడును గాని లోపల చచ్చినవారి యెముకలతోను సమస్తకల్మషము తోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల, మనుష్యులకు నీతిమంతులుగా నగపడుచున్నారు గాని, లోపల వేషధారణతోను అక్రమముతోను నిండి యున్నారు" అని చెప్పెను (మత్తయి **23:27-28**).

ఆ లేఖనము నా హృదయమును గట్టిగా పట్టుకున్నది. సున్నము కొట్టిన సమాధులవలె చనిపోయిన ఎముకలతోనిండుకొని నేనుండాలని కోరుకొనుట లేదు! యేసుప్రభువు మిగిలిన వారందరికంటె ఆధికముగా కపట ప్రవర్తనలతోను, మరియు వేషధారులతోను అధిక శ్రమల పాలైనాడు.

ఒక దినమున నేను వంటగదిలో నుండి తలవాల్చుకొని నన్నునేను ఈడ్చుకొని వచ్చినట్లు వచ్చి చిన్నపోయిన దానిగా, నాలో నేను సణుగుకొనుచూ మరియు ఫిర్యాదులు చేసుకొంటూ "దేవా వీటన్నిటిని బట్టి నేనెంతో అలసిపోయినాను, నీవు ఏదో ఒకటి ఎప్పుడు చేయబోవు చున్నావు? నేను నా జీవితములో గొప్ప మలుపును ఎప్పుడు పొందుకుంటాను? నేనెప్పుడు ఆశీర్వదింపబడబోవుచున్నాను?" అని చెప్పినాను.

అప్పుడు వెంటనే "జాయిస్ నీలోపల సర్వశక్తుడైన దేవుని జీవమును నీవు కల్గియున్నావని నీవెరుగవా? అదే నీవు ఇప్పటినుండి ఆనందముతో చుట్టూ తిరిగి గంతులు వేయునట్లు మరియు యేసుప్రభువు వచ్చి నిన్ను తీసికొని పోవువరకు నిన్నుభద్రపరచుటకు తగియున్నది" అని పలికి దేవుని స్వరమును వింటిని.

ఎఫెసీ **3:17** లో "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించున్నాడని" సెలవిచ్చుచున్నది. ఒకవేళ మీరు తిరిగి జన్మించినట్లయితే పరిశుద్ధాత్మశక్తి ద్వారా యేసుప్రభువు మీలోపల నివసించుచున్నాడని, మీరు తెలిసికొనగలరు, గాని దేవుడు మీ హృదయమును ఒక గృహముగా భావించి హాయిగా ఉండగలుగుచున్నాడా? నా అంతరంగ జీవితములో చలించే మిగిలిన వ్యర్థమైనవాటితోపాటు దేవుడు నాలో నివసించుచున్నాడనే విషయమును అర్థము చేసికొనుటకు చాలాకాలముపట్టినది.

సణుగులు గొణుగులు మరియు ఫిర్యాదులు వంటివి ఇంకను నివసించే ఒక హృదయములో ఆయన నివసించుటయనగా అది ఏవిధముగా ఉంటుందనే విషయమును గూర్చి నాకు ఒక ఉదాహరణముతో దేవుడు వివరించినాడు. ఉదాహరణకు నీవు ఒక స్నేహితురాలి ఇంటికి వెళ్లినావనుకొనుము. ఆమె నిన్నుచూచి ఓహో ఇంట్లోకి రండి అని ఇది మీ ఇల్లులాగ భావించుకొనమని నిన్ను కూర్చొనబెట్టి కాఫీ తీసుకొనివస్తానని చెప్పి లోపలికి వెళ్లింది. నీవు దానిని బట్టి లోపలికి ప్రవేశించి హాయిగా కూర్చుంటావు. ఆకస్మాత్తుగా నీ స్నేహితురాలు తన భర్తపై బొబ్బరింతలు పెట్టుట ప్రారంభించినది. నీవు అక్కడకూర్చొని చూస్తూ ఉండగానే వారిరువురూ అన్నిరకముల జగడములాడుచున్నారు. నీముంగిట అక్కడే వారిద్దరు వ్యర్థమైన పెద్ద పెద్ద మాటలతో మరియు బుద్ధి భ్రమించిన వారిగా ప్రవర్తించుచున్నారు. అటువంటి జగడములు ఉన్న ఇంటిలో నీవు హాయిగా ఉండగలనని అనుకొనుచున్నావా?

లేకపోతే నీవు మరొక స్నేహితురాలిఇంటికి వెళ్లినావు అనుకొనుము. అక్కడ ఆమె అకస్మాత్తుగా నీవు అత్యధికముగా ప్రేమించే నీ ప్రియమైన ఇంకొక స్నేహితురాలిని గూర్చి అసహ్యముగా మాట్లాడుట ప్రారంభించినది. అటువంటప్పుడు ఆమె చెప్పే ఆ ప్రలాపములు మరియు కొండెముల మధ్య నీవు ఆ ఇంట్లో కూర్చొనుటకు ఇష్టపడతావా? అయినప్పటికిని అనేక మారులు క్రైస్తవులు యేసు ప్రేమించి తన్ను తాను అప్పగించుకొనిన ఇతరులైన వారెవరినో గూర్చి అసహ్యముగా మాట్లాడుటలేదా?

చాలా మంది క్రైస్తవులు తమ లోపల ఉండి తమను ప్రేరేపించే పరిశుద్ధాత్మకు అధీనము చేసుకొనేటందుకు ఇష్టపడుటలేదు కాబట్టి వారిలో సంపూర్ణ సమాధానము లేదు. వారు తమ అంతరంగ జీవితాలను స్థిరమైన యుద్ధ భూమిగా ఉంచుకొనుచున్నారు. వారిలో ఉన్న ప్రభువు యొక్క విశ్రాంతినిగూర్చి వారు స్పర్శించలేకపోతున్నారు ఎందుకనగా ఆయనయే ఆ విశ్రాంతి అయినప్పటికిని "కార్యములు జరుగునట్లు మరియు ఆయనయందు నమ్మికయుంచునట్లు" పరిశుద్ధాత్ముడు చేయు సంజ్ఞలను వారే అడ్డగించుచున్నారు. వారి కలతలు అధికమవుచున్నవి ఎందుకనగా వారు పరిశుద్ధాత్ముని ప్రేరేపణకు లోబడుటలేదు. అంతేకాకుండా వారి అంతరంగ జీవితము క్రీస్తు స్వభావముతో నమ్మలేకపోయినట్లయితే వారు విశ్రాంతి పొందలేరు.

ప్రభువు కొరకు అనువైన గృహముగా మనము ఉండాలనుకొనినచో మనము తప్పకుండా సణుగులను, గొణుగులను, ఫిర్యాదులను మరియు తప్పిదములను కనుగొను స్వభావములను విడిచిపెట్టవలెను. మన మాటలు స్తుతితో నింపబడినవిగా ఉండవలెను. మనము ఉదయముననే లేచి "ఓ యేసయ్యా, మీకు శుభోదయం. ఈరోజు నాలో నిన్ను స్తుతించుచున్నాను. ప్రభువా నిన్నే ప్రేమించుచున్నాను. నీవు చేయుచున్న మంచి కార్యములన్నింటిని బట్టి నీకు వందనములు" అని చెప్పవలెను.

కీర్తనలు **22:3**లో దేవుడు తన ప్రజలు చేయు స్తోత్రముల మీద ఆసీనుడగునని బైబిలు సెలవిస్తుంది. మనము చేయు మధురమైన స్తుతుల మధ్య ఆయన హాయిగా ఉండును గాని చెడ్డవైన వైఖరుల అసహ్యమైన లక్షణముల మధ్య ఆయన హాయిగా ఉండడు.

మీ అంతరంగ జీవితాలను నూతన కల్పన చేసుకొనమని మిమ్ములనందరిని నేను ప్రోత్సహించుచున్నాను. ఎందుకనగా అది దేవుడు నివసించే స్థలము కాబట్టి. అరణ్యములో ఇశ్రాయేలు ప్రజలు మోసుకొనిపోయే ఆ చిన్న ప్రత్యక్ష గుడారములో దేవుడు నివసించు చుండినప్పుడు దానిలోని అంతరంగము లేక లోపలి ఆవరణము పరిశుద్ధమైనదని తెలుసుకొనినారు. కాని ఇప్పుడు దేవుని ప్రణాళికలోని మర్మమేదనగా మనందరము ఆ చిన్న ప్రత్యక్ష గుడారముల వంటివారమై ఒక స్థలము నుండి మరొక స్థలమునకు సంచరించుచున్నాము, మనలోపట దేవుడు నివసించుచున్నాడు. అక్కడ బయట ఆవరణము, పరిశుద్ధ స్థలము మరియు అతిపరిశుద్ధ స్థలములు కలవు. బయట ఆవరణము మన శరీరము లేక దేహము, పరిశుద్ధ స్థలమేమో మన జీవము / ప్రాణము మరియు అతిపరిశుద్ధ స్థలము మన ఆత్మయై యున్నది.

మనము మన అంతరంగ జీవితాలను పరీక్షించుకొనినప్పుడు, మనము పరిశుద్ధ స్థలము వైపు చూస్తున్నాము. అందులోనే ఆత్మస్వరూపుడైన దేవుడు తన నివాసము చేసుకొనవలెనని ఆశపడుచున్నాడు. దేవుడు మన బాహ్యజీవితముకంటే ఎక్కువ శ్రద్ధను మన అంతరంగ

జీవితంపైనే చూపించును. అందునుబట్టి మనము మన బాహ్య జీవితము కంటే ఎక్కువ శ్రద్ధను మన అంతరంగ జీవితముపైనే చూపవలెను. మన బాహ్య జీవితము ప్రజలతో మనకున్న ఖ్యాతిని ప్రకాశింపజేయును గానీ మన అంతరంగ జీవితం మన దేవునితో మనకుండే ఖ్యాతిని నిర్ణయించును.

"దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తుద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినమందు ఈలాగు జరుగును" అని రోమా **2:16**లో బైబిలు సెలవిస్తుంది. తీర్పు దినమున మనము చేసినదంతయు అగ్నినేత్రముల ద్వారా పోవును, పూర్తిగా పరిశుద్ధమైన తలంపులతో చేయని ప్రతికార్యము కాల్చివేయబడును! అంతమగును! లయమగును!

> అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను. అయినను మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును. ప్రియులారా, వీటికొరకు మీరు కనిపెట్టువారు గనుక శాంతముగలవారై, ఆయన దృష్టికి నిష్కళంకులుగాను నిందారహితులుగాను కనబడునట్లు జాగ్రత్తపడుడి". **(2 పేతురు 3:10-14)**

ఈ పాఠ్యభాగము మనలో గౌరవముతో కూడిన ప్రార్ధనా భయమును మరియు భక్తిపూర్వక భయమును కలిగించును. ప్రజలకు మెప్పుకొరకు ప్రయత్నము చేయుట సమయము వృధా చేయుటయే. మనలోని సంగతులను బట్టియే దేవుడు మనలను గూర్చి ఆలోచించును. శాశ్వతమైన విలువలు కలిగిన సంగతులను జరిగించుటకొరకు యథార్ధమైన మరియు పరిశుద్ధ తలంపులచే ప్రేరేపించబడే సంగతులకొరకు మనము సమయమును గడపవలెను.

## నీ లోపల ఏమున్నది?

మన జీవితముల లోపల ఏమియు లేకుండా అందముగా చుట్టబడి కట్టిన మాటలవలె ఉండవచ్చును. మన బాహ్య జీవితములు మంచిగా కనపడవచ్చును గాని మన అంతరంగ జీవితాలు ఎండిపోయి ఖాళీగా ఉండవచ్చును. మనము బయటకు ఆత్మీయముగా

కనబడవచ్చును గానీ మన హృదయములో పరిశుద్ధాత్మనికి తన గూడుకట్టుకొనుటకు మనము అనుమతించక పోయినట్లయితే మనలోపల మనము శక్తిహీనులముగా ఉంటాము.

మన అంతరంగ జీవితాలను క్రీస్తుప్రభుని ప్రభుత్వము క్రిందకు అప్పగించుకొనినప్పుడు మనము ఆయన నీతియు, సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందము మనలోనుండి పైకి లేచి సమృద్ధి జీవము కొరకు మనలను శక్తితో నింపును (రోమా **14:17** చూడండి).

కీర్తనలు **45:13**లో "అంతఃపురములో నుండు రాజుకుమార్తె కేవలము మహిమగలది, ఆమె వస్త్రము బంగారు బుట్టాపని చేసినది" అని చెప్పబడినది. దేవుడు మన అంతరంగ జీవితములో మన గుణలక్షణములు, మన ప్రతిచర్యలు మరియు మన గమ్యముల కొరకు పనిచేయుటకు పరిశుద్ధాత్మని ఉంచును. మనలోని ఆయన కార్యములను బట్టి మనము పరీక్షించబడవచ్చును మరియు మనలో ఆయన హాయిగా నివాసము చేయుటకైన ఆవరణము కొరకై మనలను పుటమి వేయును.

నా అంతరంగ జీవితమును గూర్చి నాకు ఎక్కువగా తెలియని దినములలో నేను అంత సంతోషకరమైన క్రైస్తవురాలిగా లేను. కాని ఇప్పుడు పరిశుద్ధాత్ముడు నాలో ఒక ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీసులాగా పనిచేయుచున్నాడు. నేను సరియైన పనులు చేస్తున్నప్పుడు ఆయనయొద్దనుండి ఆకు పచ్చలైటు వచ్చును, నేను తప్పుడు పనులు చేస్తున్నప్పుడు ఆయన యొద్దనుండి ఎర్రలైటు వచ్చును. నాయంతట నేనే ఏదైనా ఇబ్బందులలో పడబోవు సమయములలో దానికి సంబంధించి పూర్తి నిర్ణయమును నేను చేసుకొనలేని పరిస్థితులలో నాకు జాగ్రత్త సుమీ అని హెచ్చరింపు ఆయన యొద్దనుండి వచ్చును.

దిశల / మార్గముల నిమిత్తము ఎంతసేపు అయితే ఆగి మనము దేవునిని అడుగుతామో అంతగా మనలో నుండి వచ్చే పరిశుద్ధాత్మని గుర్తులకు అంత సున్నితముగా మారతాము. మనపై ఆయన బొబ్బరింతలు మరియు కేకలు వేయడు. "ఆహా–హా–హా నీ స్థానములో నేనుంటే నేను ఆవిధముగా చేయనని" మెల్లగా రహస్యముగా చెప్పును. మనము ఆయనకు సమర్పించుకొనినట్లయితే ఆయన మనలను ఎల్లప్పుడు జీవములోనికి మరియు అంతరంగ సమాధానములోనికి నడిపించును.

రోమా **7:6**వ వచనములో "ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దానివిషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీనస్థితిగలవారము కాక ఆత్మానుసారమైన నవీనస్థితి గలవారమై సేవచేయుచున్నాము" అని వివరించుచున్నది.

ఆ దినమున దేవుడు నాలోని అంతరంగమును చూచుకొనుమని చెప్పినప్పుడు, సాధారణ దినమున సాధారణ అనుభవము మధ్యలో దేవుడు ప్రాణాధారమైన బైబిలు సత్యమును నాకు బయలుపరచుట ప్రారంభించినాడు. ఆ సత్యమేమనగా "మనము దేవుని నివాసస్థలమై యున్నాము". దేవునితో సన్నిహిత సంబంధములో ఆనందించుటకు మరియు ఆయనతో సన్నిహిత సంబంధము కలిగియుండుటకు ఈ సత్యము మనందరికి అవసరమైనదని నేను నమ్ముచున్నాను.

అపొస్తలుడైన పౌలు **1** కొరింథీ **6:19-20** వచనములలో :

> "మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" అని చెప్పినాడు.

దేవుడు మనలో ఎందుకు నివసించాలని కోరుకొనుచున్నాడు? ఏ విధముగా? ఆయనేమో పరిశుద్ధుడు, మరియు మనమేమో దుర్భలమైన వారము లేదా దౌర్భల్యులము, లోపము గలవారము మరియు కళంకము గలిగిన బలహీన మానవ శరీరము కలిగిన వారమైయున్నాము.

జవాబు చాలా సులభమైనది : అదేమనగా ఆయన మనలను ప్రేమించినాడు మరియు మనలో ఆయన తన నివాసమును కట్టుకొనుటకు మనలను ఏర్పరచు కొనినాడు. ఆయన ఆవిధముగా చేయగలడు ఎందుకనగా ఆయన దేవుడు కాబట్టి, ఆయన కోరుకొనినదానిని చేయగలిగిన సామర్థ్యము ఆయన కల్గి యున్నాడు, అంతే కాకుండా మన హృదయములలో తన గృహమును కట్టుకొనుటకు ఆయన ఎన్నుకొనును లేక ఏర్పరచుకొనును. ఈ ఎన్నిక లేక అవకాశముమేదో సత్క్రియలు చేసినామేమో నని లేక చేస్తామేమోననికాదు గాని కేవలము దేవుని కృప, దయ మరియు ఆయన ఎన్నికయైయున్నది. మనము యేసుక్రీస్తు యందు నమ్మికయుంచుట ద్వారా మనలను ఆయన నివాసస్థలముగా చేసుకొను నిమిత్తముమనము ఆయన ఆలయమైయున్నాము.

యేసుప్రభువు యోహాను **5:37-40** వచనములలో కొంతమంది ప్రజలు ఎందుకు దేవునితో అన్యోన్య సహవాసమును, ఎన్నటికిని అనుభవించలేక పోతున్నారో దానికి గల కారణములను వివరించి "మీరు ఏ కాలమందైనను ఆయన స్వరము వినలేదు; ఆయన స్వరూపము చూడలేదు. ఆయన ఎవరిని పంపెనో ఆయనను మీరు నమ్మలేదు గనుక మీలో ఆయన వాక్యము నిలిచియుండలేదు. లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు" అని చెప్పినాడు.

యేసుప్రభువు మన పాపముల నిమిత్తము బలియర్పించబడినాడని మనము నమ్మే సాధారణమైన నమ్మకమే మనలను దేవుని సన్నిధిలోనికి అనుమతింపజేస్తుంది. యేసుప్రభువు మాత్రమే ప్రభువు రక్షకుడని మనము విశ్వసించి, మన జీవితాలను ఆయనకు అప్పగించుకొనినప్పుడు దేవుడు మన అంతరంగములను ఆయన నివాసములుగా తీసుకొంటాడు. ఆ స్థితినుండి పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు మనలో అద్భుతమైన పనిని ప్రారంభించును. ఈ సత్యము ఎంతో ఆశ్చర్యమైనది, దానిని మన పరిమితమైన మనస్సుతో నమ్ముటయు గ్రహించుటయు ఎంతో కష్టమైయున్నది.

## నూతన హృదయము మరియు నూతన ఆత్మ

యెహెజ్కేలు **36**వ అధ్యాయములో దేవుడు ఒకదినము వచ్చును ఆ దినమున నేను మీకు నూతన హృదయమును ఇచ్చి నా ఆత్మను మీయందుంచుదునని ప్రవక్త నోటిద్వారా వాగ్దానము చేసినాడు.

> "నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారిగాను మిమ్మును చేసెదను" (యెహెజ్కేలు **36:26-27**)

మనము చూసిన రీతిగా పాతనిబంధనలో పరిశుద్ధాత్ముడు మనుష్యులతో ఉన్నాడు. ప్రత్యేక ఉద్దేశముల నిమిత్తము ప్రత్యేకముగా ఏర్పరచుకొనిన జనుల మీదికి వచ్చినాడు గాని వారిలోపల ఆయన నివసించలేదు. ఈ విధముగా ఇచ్చిన సమయములలో దేవుడు మనుష్యుల హస్తములతో చేయబడిన ప్రత్యక్ష గుడారములలో నివసించినాడు గాని నూతన నిబంధనలో ఆయన యేసుక్రీస్తు రక్తముతో సంతకము చేసి ముద్రవేసినాడు. (హెబ్రీ **13:20** చూడండి), ఆయన ఇప్పుడు మనుష్యుల ప్రత్యక్ష హస్తములతో చేయబడిన గుడారములో నివసింపగోరుట లేదుగానీ ఎవరైతే తమ జీవితాలను ఆయనకు సమర్పించుకొనుచున్నారో వారి హృదయములలో నివసింపగోరుచున్నాడు.

యేసుప్రభువు మరణించి మరియు మరణమునుండి తిరిగి లేచిన దానికి ముందు ఎవడును తిరిగి జన్మించలేదు మరియు ఎవడును దేవుని ఆత్మకు నివాసస్థలముగా చేయబడలేదు. "తన కుమారుడు అనగా యేసుప్రభువు అనేక సహోదరులలో జ్యేష్ఠుడాయెను" (రోమా **8:29**). యేసుప్రభువు పునరుత్థానుడైన తరువాత యూదులకు భయపడి తలుపులు

మూసుకొనియున్న ఒక గదిలో దాగుకొనిన తన శిష్యులకు ప్రత్యక్షమైనాడు / కనపడినాడు. యేసు మీకు సమాధానము కలుగును గాక అని పలికి, "వారి మీద ఊది పరిశుద్ధాత్మను పొందుడి" అని చెప్పెను (యోహాను **20:22**). ఆ సమయములోనే శిష్యులు తిరిగి జన్మించినారు లేక ఆత్మ మూలముగా జన్మించినారు. కాబట్టి వారు మాట్లాడుటకు ఆత్మీయ మేలుకొలుపు పొందుకున్నారు.

ఈ సంఘటన వారి జీవితములో ఒక నూతన ప్రారంభమునకు గురుతుగా ఉన్నది, గానీ దేవుని రాజ్యములో యోగ్యమైన సేవ చేయుటకు వారిని సిద్ధపరచుటకు వారిలో చేయవలసిన పని ఇంకా మిగిలియున్నది. దేవుని వాక్యము ఈ క్రింది విధముగా వివరించుచున్నది:

"ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీ నోట బూతులు అను వీటన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడా మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొనియున్నారు. ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందక పోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియనుడని, దాసుడని స్వతంత్రుడని లేదుగాని, క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు" (కొలొస్స **3:8-11**).

## పవిత్రపరచెను మరియు పరిశుద్ధము చేసెను

యోహాను **16:13-15** ప్రకారము పరిశుద్ధాత్ముడు మనలను సర్వసత్యములోనికి నడిపించును. తండ్రియైన దేవుడు కల్గిన సమస్తము యేసుక్రీస్తుకు చెందినవియైయున్నవి మరియు యేసుక్రీస్తు వాటిని మనకు స్వాస్థ్యముగా ఇచ్చెను. పరిశుద్ధాత్ముడు యేసుక్రీస్తు నుండి ఆయనకు సంబంధించిన సమస్తమును పొందుకొని వాటిని మనకు స్వాస్థ్యముగా పంపుచున్నాడు.

**1**పేతురు**1:2**లో మనము పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధ పరచబడినామని చెప్పబడినది. పరిశుద్ధ పరచబడుటయనగా ఒక పరిశుద్ధమైన ఉద్దేశము నిమిత్తము ప్రత్యేకింపబడుటయే. వైన్స్ పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన విశ్లేషణ నిఘంటువులో పరిశుద్ధపరచుట అను మాటను రెండు విధములుగా వివరించెను. ఎ) "దేవుని కొరకు ప్రత్యేకింపబడుట", బి) "ప్రత్యేకింపబడిన వారు తమ జీవితకాలంలో ప్రత్యేకింపబడిన దానికి తగినట్లు జీవించుట" అది "యేసుక్రీస్తునందు విశ్వాసము ద్వారా మనుష్యులు దేవునితో సంబంధములో ప్రవేశించుచున్నారు... ఏదైనను వారికున్న అధికారము కేవలము యేసుక్రీస్తు మరణము".

వైన్ దీనిని గురించి ఇంకా వివరించుచూ "కొత్త నిబంధనలో శుద్ధిచేయుటయనగా విశ్వాసులైన వారు దుష్టత్వమునుండి దాని మార్గముల నుండి ప్రత్యేకింపబడుటయే" అని

చెప్పినాడు. ఈ పరిశుద్ధత విశ్వాసులపట్ల దేవుని చిత్తమైయున్నది మరియు సువార్త చేత విశ్వాసిని పిలిచిన పిలుపులో ఆయన ఉద్దేశమును ఆయన తన వాక్యమునుండి మనకు బోధించును కాబట్టి మనము దేవునినుండి తప్పక దీనిని నేర్చుకొనవలెను. విశ్వాసి దీనినుండి తప్పిపోక ఆసక్తితో దీనిని వెంబడింపవలెను. పరిశుద్ధ లక్షణముల కొరకు, గొప్పపురుషుల చరిత్రకు ఇది ప్రతినిధికాదు, ఇది బదిలీ చేసేదో లేక మోపేదో కాదుగానీ ఇది పరిశుద్ధాత్మ శక్తిచేత యేసుప్రభువును వెంబడించుట ద్వారా మరియు దేవుని వాక్యమునకు విధేయతా ఫలితముగా కొద్దికొద్దిగా పైకి కట్టు కొనుచూ వ్యక్తిగతముగా స్వాధీన పరచుకొంటాము. శుద్ధి చేయుటలో పరిశుద్ధాత్ముడు ప్రతినిధియై యున్నాడు.

వైన్ ఇక్కడ వివరించి చెప్పిన మాట "శుద్ధి చేయుట" లేక "పవిత్రపరచుట" అనునది పరిశుద్ధతను కూడా సూచించుచున్నది.

క్రీస్తును రక్షకునిగా మనము అంగీకరించినప్పుడు, పరిశుద్ధాత్ముని శక్తి చేత యేసు మనలో నివసించుటకు వచ్చును. అప్పుడు మన జీవితాలలో మార్పు ప్రారంభమగును. ఎట్లు? **1** యోహాను **3:9**లో "దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు". సమస్తము కల్గిన తండ్రియైన దేవుడు ఏమైయున్నాడో ఆ రీతిగానే యేసుప్రభువు సమస్తముగా మనలోకి ఒక బీజముగా వచ్చును. కాబట్టి యేసుప్రభువుని మన రక్షకునిగా మనము అంగీకరించుట ద్వారా మనము తిరిగి జన్మించినప్పుడు పరిశుద్ధత అనునది ఒక బీజముగా మనలో నాటబడుతుంది, మనలో ఉండి మనలను ఎడతెగకుండా యేసుప్రభువు సారూప్యములోనికి మార్చే ఆ పరిశుద్ధాత్మునితో మనము కలసి పని చేసినప్పుడు ఆ బీజము సర్వ సంపూర్ణతలోకి ఎదిగి ఫలములను ఫలించును.

## పరిశుద్ధాత్ముడే మనలను మార్చును

> మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధికమహిమను పొందుచును, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము (**2** కొరింథీ **3:18**)

ఈ లేఖన భాగమునుండి విశ్వాసులమైన మనము యేసుక్రీస్తుయొక్క సరియైన ప్రతినిధులుగా మార్చబడుటకు దేవుని వాక్యము మరియు పరిశుద్ధాత్మ శక్తి ఈ రెండు అవసరమైయున్నవని నేర్చుకొనుచున్నాము.

క్రీస్తు దగ్గరకు వస్తున్న మనందరికి మార్పు అవసరమైయున్నది. మనము మార్పు కలిగియుండాలని కోరుకొనుట కాక తప్పక మార్పును ఆశించాలి గాని మనలను మనమే మార్చుకొనలేము. అవసరమైన మార్పులో ప్రయోజనము కలగాలంటే మనము తప్పక సంపూర్ణముగా ఆ పరిశుద్ధాత్మ శక్తిపైనే నేర్చుకొనవలెను. విశ్వాసులమైన మనము సహకరించే పనిని తప్పక చేయవలెను కాని పవిత్ర పరచే కార్యక్రమములో పరిశుద్ధాత్ముడు ఒక ప్రతినిధి అని మనము మరచి పోకూడదు. ఇంకొక విధముగా చెప్పినట్లయితే పరిశుద్ధాత్ముడు లేకుండా పరిశుద్ధత అనునది అసాధ్యము.

నేను ఒప్పుకొనవలసినది ఏమనగా అజ్ఞానములో అనేక సంవత్సరములు నేను శ్రద్ధకలిగి దేవునిని తన శక్తి కొరకు వెదకినాను. నేను అనేకులలో సూచకక్రియలను అద్భుతములను మరియు ఆశ్చర్య కార్యములను చూడగోరినాను, అంతేకాకుండా యేసుక్రీస్తు నామము పేరిట దుష్టాత్మలపై అధికారముకల్గి గొప్పబలమైన కార్యము చేయాలని ఆశపడినాను గాని బాహ్యపరమైన క్రైస్తవురాలిగా ఉంటిని. కనీసం పదిసంవత్సరములకు ముందు నేను ఆత్మలో బాప్తిస్మము పొందిన క్రైస్తవురాలిని, అటుతరువాత నేను అంతరంగ జీవితమును గూర్చి ఎక్కువగా అర్థం చేసుకొనినాను. అప్పుడు దేవుడు తన రాజ్యము నాలో ఉన్నదని భోదించుట మొదలుపెట్టినాడు. నేను నా అంతరంగ జీవితాన్ని పరిపాలించుటకు యేసునును అనుమతించినపుడు నా బాహ్యజీవితంలో నేను అధికశక్తిని చూచుట ప్రారంభించితిని.

యేసుప్రభువు తన రాజ్యమును గూర్చి ఎంతగానో తన శిష్యులకు చెప్పేందుకు ప్రయత్నించినాడు గాని శిష్యులుకూడా దీనిని అర్థము చేసుకోలేకపోయారు. ఆయన ఈ భూలోకములో ఒక రాజ్యము ఏర్పాటు చేయబోతున్నాడని ఆయన ప్రభుత్వములో మేమందరము పాలకులముగా ఉండబోతున్నామని శిష్యులు ఆలోచనలో ఉన్నారు.

దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయననడిగినప్పుడు ఆయన-దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడ, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను. **(లూకా 17:20-21)**

రోమా**14:17-19**లో అపొస్తలుడైన పౌలు దేవునిరాజ్యమును గూర్చి కొంచెము వివరముగా తెలియపరచినాడు. "దేవుని రాజ్యము భోజనమును పానమును కాదుగాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది. ఈ విషయమందు క్రీస్తునకు దాసుడైనవాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడునై యున్నాడు. కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము".

రోమా **14:17-19** దేవుని రాజ్యము మనలో ఉన్నది. ఒకవేళ నీవు దేవుని సన్నిధిలో ఆనందించాలని ఆశపడినట్లయితే మనము మనలోని పరిశుద్ధాత్మని శక్తి ద్వారా మన అంతరంగములకు యేసుప్రభువును ప్రభువుగా తప్పక చేసుకొనవలెను. మన జీవితాలకు యేసుప్రభువుని ప్రభువుగా లేక రాజుగా చేసుకొనినట్లయితే మనలో ఉన్న దేవుని రాజ్యమంతటిని ఏలుటకు మనమాయనను అనుమతించవలెను. ఆయన ఆత్మ మనలను ఎల్లప్పుడు సమాధానముగాను మరియు మన చుట్టూ ఉన్న వారికి మనకు పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేస్తూ నడిపించును.

విశ్వాసులమైన మన అందరిలో పరిశుద్ధాత్మ దేవుడు నివసించుచున్నాడనే నిజసత్యమే, మనకు అవసరమైనప్పుడెల్లా ఆయన మనకు సహాయము చేయుటకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్నాడనే దానికి రుజువైయున్నది. పరిశుద్ధతను ఆశించే మనందరము ఇప్పటికిని శోధనలు అనుభవించుచున్నాము గాని దేవునికి స్తోత్రములు ఆయనే తన ఆత్మను మనకనుగ్రహించి ఆ ఆత్మ ద్వారా మనము శోధనలను ఎదిరించుటయే కాక మంచి నిర్ణయాలను తీసుకొనుటకు మనలను శక్తిమంతులుగా చేయుచున్నాడు. మనము క్రమక్రమముగా, కొద్దికొద్దిగా లేక **2** కొరింథీ **3:18**లో చెప్పినట్లు మహిమనుండి అధిక మహిమ పొందుచూ మార్పుచెందుచున్నాము. ఇంతగా మనలో మార్పులు కలిగినప్పటికిని, మనమింకను తప్పిదములు చేయుచున్నాము మరియు యేసుక్రీస్తు ద్వారా దేవుని నుండి క్షమాపణ ఎల్లప్పుడు మనకు అందుబాటులో ఉన్నది. నిజానికి ఇటువంటి క్షమాపణలు పొందుకొనుట యనునది మనలను బలవంతులుగాను మరియు శక్తివంతులుగాను చేస్తూ శ్రేష్ఠమైన మంచి ప్రవర్తనవైపు లేక పరిశుద్ధతలో నూతనమైన పై స్థాయికి ఎదుగుటకు అవసరమైన మార్గములలో మనలను ఉంచును.

క్షమాపణ అనునది మన అసంతృప్తి, స్వప్రయోజన మరియు జగడ హృదయమును పవిత్రపరచి మనలను స్వతంత్రులనుగా చేయును. మన హృదయములోని దేవుని సన్నిధిని గూర్చి మనము తెలుసుకొనగలిగియున్నప్పుడు మనము పాపపు వైఖరిని పట్టుకొని యుండాలనే ఆశ ఇక ఎన్నటికిని మనకు ఉండదు. దేవుడు మనలోని పాపపు శక్తిని అణచివేయును అంతేకాకుండా మన మనస్సులను పరిశుద్ధాత్మను సంతోషపెట్టే కార్యములపై ఉంచి వాటిని వెదకినప్పుడు మనలను మార్చే పని ఆయనే చేయును.

మనము చేసే ప్రతి తప్పిదమును బట్టి మనము తృణీకరించబడినామని మరియు ఓడిపోవుచున్నామనే భావము మనలో కలిగినప్పుడు అది మనలను బలహీనపరచును మనలను బట్టి మనము చెడుగా భావించుటకు మన ఆత్మీయశక్తిని ఉపయోగించుటకు బదులుగా దేవునిలో నూతనమైన స్థాయిల కొరకు ముందుకు వెళ్లేందుకు దానిని ఉపయోగించుకొనవలెను.

ఏ విశ్వాసియైతే దేవుని పట్ల లేక దేవునికొరకు యథార్థహృదయ ప్రవర్తన కల్గియుండునో ఆ వ్యక్తి నిరంతరం తప్పకుండా పరిపూర్ణుడై ముందుకు వెళ్లును గాని ప్రస్తుతం మనం జీవించుచున్న ఈ లోకంలో మనము ఈ శరీరములో జీవించినంతకాలం మనలో ఏ ఒక్కరూ సంపూర్ణమైన పరిపూర్ణతను చేరుకొనలేరు.

ఇటీవల కాలంలో నాలో కనుపరచబడిన ఒక తప్పుడు ప్రవర్తనను బట్టి నేనెంతగానో బాధపడినాను. నేను ఒక పుస్తకం తీసుకొని దానిని చదువుచుండగా "ఈ రోజు నీవు తప్పిదము చేయుటకు నీకు నూరు శాతం అవకాశమున్నదనే" మాటలపై నా కనుదృష్టిపడినది. ఆ మాటలు యేసుప్రభువు నాలాంటి ప్రజలు కొరకు మరణించాడనే విషయమును జ్ఞాపకము చేసినవి. ప్రతిఒక్కరూ తన్నుతాను ఏదిమంచిదో దానిని చేయాలనే హృదయం కలిగియుండవచ్చును గాని అతడు నిరంతరము దానిని వెంబడించక పోవచ్చును.

దేవుడు తన కృప మరియు కనికరములను బట్టి మన పాపములకు సమకూర్పును ఏర్పాటు చేసినాడు. ఆ సమకూర్పే క్షమాపణ. నీవు విఫలమైనప్పుడు దేవుని క్షమాపణను పొందుకొనుము. శ్రేష్టమైన రీతిగా చేయు ప్రయత్నములను మానవద్దు లేక ఆపవద్దు.

## త్రిత్వములో ఉన్న మూడు వ్యక్తిత్వములు

యేసుప్రభువు తన శిష్యులతో ఇదిగో నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను. నేను వెళ్లినప్పుడు తండ్రి మీకు మరియొక ఆదరణకర్తను అనగా పరిశుద్ధాత్మను పంపును, ఆయన మీలో నివసించును, ఆయన మీకు న్యాయవాదిగా, బోధకునిగా, సహాయకునిగా, బలపరచువానిగా, విజ్ఞాపన కర్తగా, ఉత్తరవాది పనులను చేయువానిగా, పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు మిమ్ములను ఈ లోకమును ఒప్పింపజేయునని చెప్పెను. పరిశుద్ధాత్ముడు వారితో సమీప సహవాసములోనికి వచ్చును, సర్వసత్యములోనికి నడుపును, యేసుక్రీస్తుతోడి వారసులనుగా వారిని చేసి దేవుని వారసత్వములోనికి పంపును (యోహాను **16:7-15**, రోమా **8:17** లను చూడండి).

మనము దేనినైనా చేయాల్సిన అవసరము వచ్చినప్పుడు దానికి సంబంధించిన వాటిని దేవుడు సమకూర్పునివ్వకుండా దానిని మనము చేయాలని దేవుడు ఎన్నడూ ఆశించడు. పరిశుద్ధాత్ముడు మనకు అవసరమైయున్నాడు. దేవుడు ఆయనను మనకు సమకూర్చియున్నాడు. శ్రేష్టమైన ప్రతి ఈవియు దేవునియొద్దనుండి వచ్చును. ఆయనే సమస్త మంచి ఈవులకు ఆధారము (యాకోబు **1:17** చూడండి). తన కుమారుడైన యేసుక్రీస్తు బలియర్పణ ద్వారా మరియు పరిశుద్ధాత్మ ద్వారా ఆయన మనలను పరిపాలించుచున్నాడు.

పరిశుద్ధ త్రిత్వము అనగా ఒకే దేవునితో మూడు త్రిత్వములు అను భావమును పరిమితమైన మనమనస్సులు అంత సులభముగా గ్రహించుకొనలేవు. గణితశాస్త్రము ప్రకారము గాని మరొకరీతిగా గాని ఇది పనిచేయదు గాని ఇది సత్యము. మనము ఒకే దేవునిని సేవించుచున్నాము, ఆయనే నిజమైన దేవుడు కానీ ఆయన మూడు వ్యక్తిత్వములుగా అనగా తండ్రియైన దేవునిగా, కుమారుడైన యేసుక్రీస్తుగా మరియు పరిశుద్ధాత్మునిగా మనకు పరిచర్య చేయుచున్నాడు.

మనము ముందు చూసినరీతిగా మనకు అవసరమైన సమస్తము యేసుప్రభువు ద్వారా తండ్రియైన దేవుని యొద్దనుండి వచ్చును. మరియు అది పరిశుద్ధాత్ముని చేత పరిపాలించ బడును లేక జరిగించబడును లేక నడిపించబడును. నేను మరలా ఇదే అంశమును ప్రారంభించి దాని ప్రాముఖ్యతను అనగా తండ్రియైన దేవునిని మరియు యేసుక్రీస్తును ఎరుగుటయే కాదు గాని వ్యక్తిగతముగా పరిశుద్ధాత్ముని తెలుసుకొని ఆయనతో దగ్గరి సంబంధమును కలిగియుండాలని నొక్కి వక్కాణించి చెప్పుచున్నాను.

త్రిత్వమునకు సంబంధించిన లేఖనభాగములు ఋజువులుగా బైబిలునందు మనమెన్నో స్థలములలో కనుగొనవచ్చును. ఉదాహరణకు ఆదికాండము **1:26**లో "దేవుడు-మన (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ) స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము". ఈ వచనములో దేవుడు "నేను" మరియు "నా" అని చెప్పుట లేదు గానీ "మన" అని చెప్పినాడు. మనము మత్తయి **3:16-17**లో యేసుప్రభువు బాప్తిస్మ సమయములో త్రిత్వమును చూడగలము. యేసు బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్ముడు పావురమువలె దిగివచ్చెను, అదే సమయములో ఆకాశమునుండి ఒక స్వరము (తండ్రి) "ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని" (**17**వ వచనము) వచ్చెను. యోహాను **14:16**లో "నేను తండ్రిని వేడుకొందును... ఆయన వేరొక ఆదరణకర్తను" మీకిచ్చునని యేసుప్రభువు తన శిష్యులతో చెప్పెను.

మత్తయి **28:19**లో యేసుప్రభువు తన శిష్యులతో తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మము ఇయ్యుడని చెప్పెను. **2** కొరింథీ **13:14**లో అపొస్తలుల ఆశీర్వచనములు "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికి తోడైయుండునుగాక" అని పలికెను.

యేసుప్రభువు సిలువలో మరణించినప్పుడు తనను మృతులలోనుండి లేపుటకై తండ్రియందు నమ్మకముంచినాడు. తండ్రియైన దేవుడు పరిశుద్ధాత్మ శక్తిచేత యేసుప్రభువుని మృతులలోనుండి లేపినాడు. ఈ సత్యము రోమా **8:11**లో వివరించబడినది.

పైన చెప్పబడిన లేఖనములు మరియు వీటికి ఆధారముగా ఉండే మరికొన్ని లేఖనభాగములను బట్టి పరిశుద్ధ త్రిత్వములో ఏకమైయున్న త్రియేక దేవుని ఉనికి లేదని చెప్పుట అసాధ్యము. త్రిత్వమనునది లేఖనానుసారమైన సత్యము మరియు ఇది పరిశుద్ధాత్ముని సమయము కాబట్టి మన జీవితాలలో ఆయనకు ఇవ్వవలసిన ఘనతను ఆయనకు మనము చెల్లించెదము. చాలాకాలము నుండి చాలామంది చేత పరిశుద్ధాత్ముడు ఎరుగనన్నట్లు విడిచిపెట్టబడినాడు. ఆయనను మనము ఎరుగనన్నందుకు మరియు ఆయనను మనము ఉపేక్షించినందుకు ఆయన మనలను క్షమించునుగాక.

## పరిశుద్ధాత్మను గూర్చి తెలుసుకొనుము

ఈ పుస్తకమును వ్రాయుటకు మరియు దీనిని ముందుకు తీసుకొనిపోయే ఈ ప్రయత్నము పరిశుద్ధాత్మ దేవుని ప్రత్యక్షతయు మరియు ఆయన పనియైయున్నది. పరిశుద్ధాత్ముని అంశమును నేను ఎంతో భయముతో మరియు వణకుతో సమీపించినాను. ఎందుకనగా పరిశుద్ధాత్ముడు నాయకునిగా లేకున్నయెడల ఆయనను గూర్చి హెచ్చుతగ్గులు లేకుండా ఖచ్చితమైన రీతిలో ఏ మానవుడు వ్రాయగలడు? కాబట్టి సహాయకుడైన పరిశుద్ధాత్ముని తన నడిపింపు కొరకు మరియు జ్ఞానము కొరకు అడిగి ఆయనను గూర్చిన ప్రత్యక్షతలను ఈ పుస్తకము రూపంలో మీ కందించు నిమిత్తము సంపూర్ణముగా ఆయనపై ఆనుకొనినాను.

పరిశుద్ధాత్ముని పరిచర్యను మీరు అర్థం చేసుకోవాలనేదే నా కోరిక, మీరు దానిని అర్థం చేసుకొనినప్పుడు దానిని అభినందించగలరు, దానితో సహకరించగలరు మరియు దాని ద్వారా దేవునితో సన్నిహిత సంబంధము కొరకు నూతనమైన స్థాయిలోనికి రాగలరు. ఆయనొక్కడే మీ జీవితం పట్ల దేవునికి ఉన్న మంచి ప్రణాళికలలోనికి నడిపించగలడు.

కేవలం లోపలి పరిశుద్ధతను బట్టి బాహ్యమైన శక్తివచ్చును. ఆ లోపలి పరిశుద్ధత (పవిత్రత/ శుద్ధీకరణ) నీ లోపల నివసించుచున్న పరిశుద్ధాత్ముని పనియైయున్నది. యేసుక్రీస్తుని నమ్ముకొనుటవలన నీకు అందుబాటులో ఉన్న సమృద్ధియైన జీవితమును జీవించుటకు కావలసిన శక్తిని ఇచ్చుటకు ఆ పరిశుద్ధాత్ముడు నిన్ను తన ఆత్మతో నింపాలని ఆశపడుచున్నాడు.

నీ అంతరంగ జీవితములో ఏమేమి జరుగుచున్నవనే జాబితాను నిజముగా వ్రాయుటకు సిద్ధపడి యుండుము. నీ ఇంటి దగ్గర పరిస్థితులు ఏవిధముగా జరుగుతున్నాయని కాదు గాని, నీ బ్యాంకు ఖాతాలో ఏమి జరుగుచున్నదనేది కాదు, నీ వివాహ జీవితంలో లేక పరిచర్యలో ఏమి జరుగచున్నదని కాదు, గాని నీ హృదయ అంతరంగములో ఏమి జరుగుచున్నదనే దానిని గమనించుము. పరిశుద్ధాత్మ దేవుడు తన పరిపూర్ణ, సమాధానములోనికి నిన్ను నడిపించునట్లు ఆయనను నీవు అనుమతించుము.

# 4

# నూతన నిబంధన క్రింద జీవించు

ఆదాము హవ్వలు పాపములో పడిపోవుటకు ముందు ఏదేను తోటలో వారు దేవునితో ఉన్నప్పుడు, వారు దగ్గర సంబంధమును మరియు ఆయనతో (దేవునితో) అన్యోన్య సహవాసము కలిగియున్నారు. అప్పుడు వారు ఆత్మీయముగా సజీవులైయున్నారు. వారి ప్రాణాత్మ దేహములకు నాయకుడైన దేవుని సన్నిధికై వారి ఆత్మ చురుకుగా లేక జాగరూకతతో ఉన్నది. వారు దేవునికి అవిధేయత చూపినట్లయితే వారు మరణిస్తారని వారికి హెచ్చరిక చేయబడినది (ఆదికాండము **2:16-17** చూడండి). వారికి శరీర మరణమును గూర్చి హెచ్చరిక ఇవ్వలేదు గానీ ఆత్మీయ మరణమును గూర్చియే హెచ్చరిక ఇవ్వబడినది.

ఆదాము హవ్వలు అవిధేయతను ఒకసారి అనుభవించిన తరువాత అకస్మాత్తుగా వారు దేవుని పరిశుద్ధత యొక్క గొప్పతనమును అర్థం చేసుకొనగలిగినారు. వారు తమ అపరిశుద్ధ స్వభావమును బట్టి సిగ్గుపడి దేవుని నుండి దాగుకొనినారు. వారు దేవునిని ఒక స్నేహితునిగాను, ఆయనతో కలసి ప్రక్క ప్రక్కన నడుచుటను గూర్చియు మరియు ముఖాముఖిగా మాట్లాడుటను గూర్చియు ఎరిగియున్నారు. కాని ఇప్పుడు వారికి ఆయన ఒక దహించు అగ్ని అయినట్లుగా వారు ఆయనకు భయపడుచున్నారు.

దేవుని పరిశుద్ధ సన్నిధిలో పాపము జీవించలేదు గనుక ఆదాము హవ్వలు ఏదేను తోటలో దేవుడు నడచి వస్తున్న శబ్దమును విని వారు తమ సహజసిద్ధమైన జ్ఞానముతో వారి దిగంబరత్వము యొక్క సిగ్గును దాచుకొనుటకు ప్రయత్నించిరి. వారి అవిధేయతలో కూడా దేవుడు వారిపట్ల తనకున్న కనికరమును కనుపరచి వారి సిగ్గును దిగంబరత్వమును కప్పుటకు జంతువుల చర్మముతో చొక్కాయిలను చేయించి ఇచ్చినాడు. పాపము యొక్క పర్యవసానమును కప్పుటకు ఆయన మొదట మరణ ముద్రను మరియు రక్తార్పణమును చేసెను (ఆది. **3:9-21** చూడండి).

ఆదాము హవ్వలు శాశ్వతముగా దేవుని నుండి దాగుకున్నట్లయితే వారికి అది దుఃఖకరముగా ఉండి ఉండేది, గనుక ఆదికాండము **3:22-24**లో పాపము వలన వారికి దేవుని నుండి ఎడబాపు చేయబడియున్న ప్రస్తుత పరిస్థితిలో తమ చేతులు చాచి జీవవృక్ష ఫలమును కూడా తీసుకొని తిని నిరంతరము దాగుకొనే పరిస్థితులలోనే జీవించునేమోయని ఏదేను తోటనుండి వారిని పంపివేసెను.

ఆదాము హవ్వల జీవితాలు తలక్రిందులైనవి. వారు శరీరము మరియు ప్రాణముచే ఏలబడుచున్నారు గాని ఆత్మీయముగా మరణించినారు. అంతేకాకుండా దేవుని అన్యోన్య సన్నిధికై వారిలో సున్నితమైన మనస్సు ఇకనెన్నడును లేదు.

యేసుప్రభువు మనస్థానములో మనకొరకు ఆయన చేసిన క్రియ మరియు ఆయన యందు విశ్వాసము ద్వారా ఆయనను మన రక్షకునిగా పొందుకొని ఆయనను అంగీకరించు పర్యంతము మనము దేవునినుండి ఎడబాసిన స్థితిలోనే నిలచియున్నాము. మన పాపములు క్షమించబడటముతో దేవుని సన్నిధి నుండి మనమింక ఎడబాపు కలిగియుండవలసిన పనిలేదు; మన సృష్టికర్తయైన దేవుడు ఆదిలో ప్రణాళిక చేసినరీతిగా ఆయనతో స్వేచ్ఛగా మనము అన్యోన్య స్నేహభావము కలిగి దానియందు ఆనందించవచ్చును. గానీ ఇప్పుడు దేవుడు ప్రతిరోజూ సాయంకాలం పూట మనతోటలలో మనలను కలుసుకోవాలని కోరుకొనుట లేదు. ఇశ్రాయేలు ప్రజలు అరణ్యము మార్గముగుండా ప్రయాణించినప్పుడు ఆయన మోషేతో చేసినట్లు మనకు చేయులాగున ఆయన గుడారములలో నివసించాలని కోరుకొనుటలేదు. మరియు మన చేతుల చేత చేయబడిన ప్రత్యక్షగుడారములో నివసించాలని ఆయన కోరుకొనుట లేదు.

మనము యేసుప్రభువుని అంగీకరించినప్పుడు పరిశుద్ధాత్ముడు మనలో నివసించుటకు వచ్చును (యోహాను **14:20** చూడండి). దేవుడు మన ఆత్మలో చలించాలని, జీవమున్న ఏ వస్తువులోకన్నా ఆయన ఎక్కడనుండి అయితే మనకు సమీపముగా ఉంటాడో అక్కడ అనగా మన జీవిత కేంద్ర బిందువు లోనికి చలించాలని కోరుకొనుచున్నాడు. దేవుని పరిశుద్ధాత్మ మన ఆత్మలలోనికి కదలినప్పుడు లేక చలించినప్పుడు మన ఆత్మ దేవుడు నివసించే స్థలముగా సిద్ధపరచబడినది (**1** కొరింథీ **3:16-17** చూడండి). మరియు మన ఆత్మ పరిశుద్ధ పరచబడినది ఎందుకనగా దేవుడు అక్కడ ఉన్నాడు.

విశ్వాసులుగా మనలో ఈ పరిశుద్ధస్థితి పెట్టబడినప్పుడు అది మన అనుదిన జీవితములో మన శరీరము లేక దేహములో మరియు మన ప్రాణమందు పనిచేయుటను బాహ్యముగా కనుపరచవలెను. ఇది ఒక క్రమములో జరుగును, నిజానికి మనలో మార్పులు కలిగే భాగములగుండా మనము వెళ్లుటయనునది మనమెరిగిన వారికి మన సాక్ష్యముగా ఉండును.

ఆదికాండము 3వ అధ్యాయములో సాతాను చేత హవ్వ ఏ విధముగా మోసపరచబడినదని మరియు ఆమె ఆశ చూపి ఆదామును ఏవిధముగా ఆకర్షించుకొని అవిధేయత చూపినదో వాటిని గూర్చి చెప్పబడినది. వారి అవిధేయతా కార్యములు దేవుడు తన కృపలో లేక దయలో తాను సృష్టించిన సృష్టియంతటి విమోచన కొరకు వెంటనే ఒక ప్రణాళిక చేయుటకు కారణమాయెను. దేవుడు తన ప్రజలను బానిసత్వమునుండి తన సన్నిధికి వచ్చి మరొకసారి ఆనందించునట్లు మరియు పరిశుద్ధ జీవితాలు జీవించే స్థానములో ప్రవేశపెట్టుటకు వారిని కొనియున్నాడు (అ.కా. **20:28,1** కొరింథీ **6:20** చూడండి).

వేల సంవత్సరముల క్రితమే దేవుడు తన ప్రణాళికకై పనిచేశాడు. యేసుప్రభువు వచ్చే పరిపూర్ణకాలము కొరకు, పరిశుద్ధాత్ముడు మనుష్యులతో ఉండేందుకైన సమయము కొరకు దేవుడు వేచియున్నాడు. మనుష్యుడు సత్యమునుండి అసత్యమును ఎరిగియున్నాడు ఎందుకనగా మనుష్యునికి దేవుడు తన ధర్మశాస్త్రమును ఇచ్చెను. ఈ ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది మరియు పరిపూర్ణమైనది గాని మనుష్యుడు పరిపూర్ణుడు కాడు కాబట్టి ధర్మశాస్త్రమును పరిపూర్ణముగా పాటించలేక పోవుచున్నాడు. ఆ సంవత్సరములలో మనుష్యుడు పాపముల నిమిత్తము బలియర్పణ చేయవలసి వచ్చినప్పుడు, తన మనస్సాక్షి యొక్క పాపము నుండి ఎన్నటికిని విడుదల పొందేవాడు కాదు. అతడు నేనొక పాపిగా ఉన్నాను ఆ పాపము నా మీదికి శిక్షను మరియు అపరాధమును తీసుకొనివచ్చును అని ఎల్లప్పుడు ఎరిగిన వాడుగా ఉండును.

దేవుడు మోషేకు ఇచ్చిన ధర్మశాస్త్రము మానవజాతి కొరకు తమ పాపములను అర్పించబడిన ఎద్దుల యొక్కయు మరియు మేకల యొక్కయు రక్తము ద్వారా కప్పుకొనుటకు ఒక సమకూర్పుగా అనుగ్రహించబడినది గాని అతని పాపములు ఎన్నటికిని పూర్తిగా తొలగించ బడలేదు (హెబ్రీ **10:1-14** చూడండి).

మనుష్యుడు ధర్మశాస్త్రమును నెరవేరుస్తాడనే ఉద్దేశముతో దేవుడు ఎంతమాత్రమును దానిని ఇవ్వలేదు గానీ దానికి బదులుగా తను ఉన్న తన పాపపు స్థితిని, శక్తిలేని తన దుర్భరస్థితిని ఎరుగుటకు మరియు నిరాశతో ఉన్న తనకు ఒక రక్షకుడు కావలసియున్నదని తెలుసుకొనుటకు ఇవ్వబడినది (రోమా **5:20** చూడండి). మనకు అవసరమైన వాటిని మనము నమ్మకపోతే దేనిని కూడా మనము పొందుకొనలేము. ఎవరైతే నమ్ముతారో వారు విశ్వాసము ద్వారా పొందుకొనుటకై దేవుడు తన కుమారుడిని బలియర్పణ చేసినాడు. అవిశ్వాసుల జీవితాలలో వారి పాపమును గూర్చియు మరియు వారికి ఒక రక్షకుడు అవసరమైయున్నాడనే సత్యమును గూర్చియు తెలియజెప్పేందుకు పరిశుద్ధాత్ముడు వారిలోకి వచ్చి పనిచేయవలసిన అవసరమున్నది.

ప్రజలు క్రీస్తును రక్షకునిగా అంగీకరించుటకు ముందు వారి కొరకు ఒక రక్షకుడు అవసరమని వారు తప్పక ఒప్పుకొనవలెను. కొంతమంది ఇతరులకంటే త్వరగా ఒప్పింపబడతారు. కొంతమంది అసలెన్నటికిని ఒప్పింపబడరని చెప్పుట చాలా బాధాకరముగానున్నది. మరికొందరు తమను తాము రక్షించుకొనుటకు సర్వప్రయత్నములు చేసి సమయమును వృధాపరచి చివరికి యేసుకు తమను తాము సమర్పించుకొనుచున్నారు.

అవిశ్వాసులు తమ పాపస్థితిని మరియు తమకు రక్షణ అవసరమని తెలుసుకొనుటకై లేక ఎరుగుటకై వారి జీవితాలలో పరిశుద్ధాత్ముడు పనిచేయును. ఒకసారి యేసుప్రభువును వారి రక్షకునిగా అంగీరించినట్లయితే రక్షణకొరకు వారిలో పరిశుద్ధాత్ముని పనిపూర్తియైనది. పరిశుద్ధాత్ముడు వారిలోనికి వచ్చి వారిలో నివసిస్తూ వారికి అవసరమైన ప్రతిమార్గములో ఆయన సహాయము చేయును. ఈ సహాయమునకు పరిమితులు లేవు. శుద్ధిచేయు క్రమములో అనగా పాపమునుండి స్వతంత్రులై ఒక ప్రత్యేక ఉద్దేశము నిమిత్తము వేరుపరచుటయై యున్నది.

యేసుప్రభువు మరణించినప్పుడు ఆయన పరిపూర్ణ దేవుని గొర్రెపిల్లయై ఇకనెన్నటికి అవసరములేని విధంగా ఒక్కసారే తన్నుతాను అర్పించుకొనెను (**యోహాను1:29, హెబ్రీ 7:26-27** చూడండి). ఆ సమయము తరువాత ఎవరైతే ఆయనయందు విశ్వాసముంచి రక్షణ కొరకు ఆయనయందు నమ్మకముంచినారో వారు నీతియను మనస్సాక్షిని కలిగి దేవుని సన్నిధిని అనుభవించవచ్చును. ఆదాము హవ్వలు పాపము చేయుటకు ముందు దేవునితో కలిగియున్న అన్యోన్యసంబంధము మరియు సన్నిహిత సహవాసమువలె వారు కూడా కలిగియుండవచ్చును.

## పాపము కొరకు ఇక బలియర్పణ అవసరములేదు

> *ఈయనయైతే పాపముల నిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి, అప్పటినుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను...* వీటి క్షమాపణ (పాపములు మరియు ధర్మశాస్త్రములకు అవిధేయతలు) ఎక్కడ కలుగునో అక్కడ పాపపరిహారార్థబలి యికను ఎన్నడును ఉండదు (హెబ్రీ **10:12,18** ప్రధానంగా నొక్కివక్కాణించి చెప్పుచున్నది).

ఎంత శుభవార్త! పాపపరిహారము నిమిత్తము ఇక ఎటువంటి బలులు అవసరములేదు. ఇప్పుడు మనము సదాకాలము ఒక్కబలిగా అర్పించబడిన యేసువైపు తిరిగి ప్రతినిత్యము పాపముల నిమిత్తము ప్రాయశ్చిత్తమును మరియు క్షమాపణను పొందుకొనవచ్చును.

పాత నిబంధనలో ప్రధాన యాజకుడు సంవత్సరమునకు ఒక్కసారి అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించి అక్కడ కృపాసింహాసనము మీద ఆసీనుడైన దేవునిని కలుసుకొనును. అతడు ఎడ్లయొక్కయు, మేకలయొక్కయు రక్తము తీసుకొని తనకొరకును ప్రజల అజ్ఞాత కృతముల కొరకును ప్రాయశ్చిత్తముగా అర్పించును (హెబ్రీ 9:7 చూడండి).

ఆచార క్రియలను నెరవేర్చిన వెంటనే మరుక్షణం నుండి రాబోయే సంవత్సరము కొరకు లెక్కలు చేయుట మొదలగును. ఇది గత సంవత్సరపు క్రిస్మసు అప్పుల నిమిత్తము ఈ సంవత్సరమంతా పనిచేసి గత సంవత్సరపు అప్పు చెల్లించి బయటికి వచ్చిన మరుక్షణమే ఈ సంవత్సరం క్రిస్మసు కొరకు అప్పు చేసినట్లు ఉన్నది. కేవలం కొద్దినిమిషాలు మాత్రమే నీవు అప్పులనుండి బయటపడ్డావు. అపరాధములనుండి మరియు శిక్షావిధినుండి ఎన్నటికిని బయటపడక పోవుటయనునది ఎంతో దుర్భరమైనదిగా ఉంటుంది.

పాతనిబంధన క్రింద ఉన్నవారందరూ తమ పాపములనుండి తమను విడిపించుటకు ఒక మెస్సీయా వస్తాడని నమ్మినారు, గానీ నిజానికి వారి విశ్వాసము లేక నమ్మకము యొక్క ఫలితమును వారి హృదయములలో తప్ప వారెన్నడను చూడలేదు. వారు దేవునిని సంతోషపెట్టాలని ప్రయత్నిస్తూ నిరంతరము పనిచేసినారు.

## ఇంకనూ పాత నిబంధన క్రింద జీవించే క్రొత్త నిబంధన విశ్వాసులు

> మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి. రోమా **12:2**

అయినను యేసుప్రభువు తన మరణ పునరుత్థానము ద్వారా నూతనమైనదియు మరియు జీవముగలదియునైన మార్గమును మనకోసం తెరచినాడు (హెబ్రీ 10:19-20 చూడండి), క్రీస్తునందు విశ్వాసముంచిన అనేకులు ఇంకనూ తమ్మును తాము పాతనిబంధన క్రిందనే ఉంచుకొనుచున్నారు. వారింకనూ శరీరక్రియలలో కపటోపాయములచేత చిక్కించుకొనుట వలన మంచి నీతికార్యముల ద్వారా దేవునిని చేరాలని ప్రయత్నించుచున్నారు.

మనమిక ఎన్నటికిని దేవునిని చేరాలని ప్రయత్నించవలసినవసరం లేదు. యేసుక్రీస్తు ద్వారా ఆయన మనలోకి వచ్చి మనలను పట్టుకొని తన స్వాధీనములోనికి తీసుకువచ్చుచున్నారు. మన అంతరంగములోనున్న మన ఆత్మను గానీ లేక హృదయమును గానీ, ఆయన మనలో నివసించుటకు మనము ఆయనకు సమర్పించకుండా ఉంటే దేవుడు మనకు సమీపముగా

రాడు. నాకు 9 సంవత్సరముల వయస్సులో యేసుప్రభువును స్వంతరక్షకునిగా అంగీరించినాను. నేను నా పాపపు స్థితిని తెలుసుకొని మరియు యేసుప్రభువు ద్వారా దేవుని నుండి క్షమాపణను వెదకినాను. నేను ఆత్మ వలన జన్మించినప్పటికిని దానిని గూర్చి నేనెన్నడును తెలుసుకోలేకపోతిని. ఆ అంశముపై ఎవ్వరూ బోధించలేదు కాబట్టి నాలో వెలుగు జీవించుచున్నప్పటికి నేను ఇంకనూ చీకటి లేక అంధకారమును అనుభవములలోనే మిగిలియున్నాను.

ఒక యవ్వనస్థురాలిగా నేను ప్రతి ఆదివారం చర్చికి, నమ్మకముగా వెళ్లేదానిని, బాప్తిస్మము తీసుకొన్నాను, ప్రత్యేకమైన రూఢిపరచే తరగతులకు హాజరైనాను, నాకు అర్థమైనంతవరకు నేను చేయవలసిన పనులను చేసినాను అయినను దేవునితో అన్యోన్యమైన మరియు సన్నిహిత సంబంధమును నేనెన్నడూ ఆనందించలేదు. శతాబ్ధముల తరబడి అనేక జనసమూహములు ప్రస్తుతం అదే స్థితిలో ఉన్నారని నేను నమ్ముచున్నాను.

*యేసుప్రభువు మనకు మతమును ఇచ్చేందుకు మరణించలేదు. ఆయన ద్వారాను మరియు ప్రతివిశ్వాసిలో నివసించుటకు ఆయన పంపిన పరిశుద్ధాత్ముని శక్తిచేత మనకు దేవునితో వ్యక్తిగత సంబంధమును ఇచ్చేందుకు ఆయన మరణించినాడు.*

నేను ఆత్మవలన జన్మించినప్పుడు ప్రస్తుతం నేను కలిగియున్న ఈ సంబంధము అప్పట్లో నాకు కొదువైయున్నది. ప్రజలు ధనవంతులము అయియుండవచ్చును గాని వారు తాము దరిద్రులమని నమ్మినట్లయితే దారిద్ర్యముతో నింపబడి జీవించుచున్న ప్రజలకు వీరికి ఉన్న అనుభవమునకు ఎటువంటి వ్యత్యాసమును ఉండదు. ప్రజలు గొప్ప వారసత్వమును కలిగియుండినను దానిని గూర్చి ఎరిగియుండక పోయినచో వారు దానిలో గడపలేరు.

రోమా 12:2లో దేవుడు తన మనస్సులో మన నిమిత్తము గొప్ప ప్రణాళిక కలిగియున్నాడని తెలియజేయుచున్నది. ఆయన చిత్తము ఉత్తమమైనది, అనుకూలమైనది మరియు సంపూర్ణమునైనదిగాని, ఈ మంచి దేవుని ప్రణాళికలను మనమనుభవించుటకు ముందు మన మనస్సులు మాత్రము తప్పక నూతనమై రూపాంతరము చెందవలెను (1,2 వచనములు చూడండి). మన మనస్సులు మారి రూపాంతరము చెందినప్పుడు దేవుని వాక్యమును మనము చదివినప్పుడు నూతన స్వభావమును మరియు నూతన ఆలోచనలను పొందుకుంటాము. ఆయన వాక్యము సత్యము (యోహాను 17:17 చూడండి) మరియు ఆ వాక్యమే మనము నమ్మిన సాతాను యొక్క అబద్ధములను మరియు వాడు మనలను మోసగించిన సంగతులను బయలుపరచును.

ఆదాము హవ్వలు సాతాను అబద్దమును నమ్మినారు అది దేవుడు వారికి సమకూర్చిన దానంతటి నుండి కాక బాహ్యముగా వారికి తృప్తినిచ్చి యుండవచ్చు (ఆదికాండము3:1-7

చూడండి). సర్వశక్తుడైన దేవుని సన్నిధి తప్ప ఇంకేదియు మనకు లోతైన తృప్తిని ఇవ్వలేదని మనము నేర్చుకొనే వరకు మనమందరము ఇటువంటి తప్పిదములనే చేయుచున్నాము.

మన సంతృప్తి అనునది మన జీవిత భాగస్వామిపై ఆధారపడిలేదు. మన ఆనందమును మన పిల్లలనుండిగాని లేక మన స్నేహితులనుండిగాని లేక మనతో కలసి పనిచేయుచున్న వారినుండిగాని మనము ఉత్పాదించుకొనలేము లేక పొందుకొనలేము. ప్రజలు అనివార్యముగా మనలను నిరుత్సాహపరుస్తారు, ఎందుకనగా దేవుడు మనలను తన సహవాసము నిమిత్తము సృజించినాడు, ఆయన మాత్రమే మన ఆశలను తృప్తిపరుస్తాడు గానీ మరేదియు తృప్తిపరచలేవు.

సాతాను మాత్రము మన చెవులలో "ఓహ్, ఇది నిన్ను సంతోషపరచును. ఇదే నీకు కావలసినది" అని అబద్ధములను ఇంకనూ చెప్పుచున్నాడు. అప్పుడు మనము మన శక్తి సామర్థ్యములతో ఆ విషయమై ప్రార్థనలో దేవునితో గోజాడతాము. ఓహ్, అదే నాకు కావాలి దేవా? అని నేను ఆలోచించిన లేక నేను చింతించిన సమయాలను నేను లెక్కించలేను. అప్పుడు నేను నా ఆత్మీయ శక్తి సామర్థ్యములను, నా ప్రార్థనలను మరియు నా బైబిలు ధ్యానములన్నింటిని దానిని పొందుకునేందుకు తప్పక పెడతాను.

కొన్నిసార్లు మన హృదయవాంఛలు ఘనముగా కనబడవచ్చును. సంవత్సరములు తరబడి నేను చేయుచున్న పరిచర్య ఎదగాలని ఆశపడినాను. అది ఆవిధముగా జరుగనప్పుడు నేను భంగపడినాను. మరియు అసంతృప్తిచెందినాను. నేను ఉపవాసముండి ప్రార్థించినాను. నాకు తెలిసిన సమస్తమును ప్రయత్నించినాను.

నేను కోరుకొనిన అభివృద్ధిని లేక ఎదుగుదలను దేవుడు నాకియ్యనప్పుడు నేను ఆయనకు చేసిన ఫిర్యాదులును జ్ఞప్తికి చేసుకున్నాను. ఇది అధికసమయము నన్నుకలవరపెడుతూ వచ్చింది. సభలకు అందరూ ఆలస్యముగ వచ్చేవారు, ఎవ్వరూ ఉత్సాహముగా ఉండేవారుకాదు, అంతేకాకుండా ఇంతకు ముందు జరిగిన మీటింగ్‌లలో హాజరైన సభ్యుల సంఖ్యలో సగం మందికూడా అన్నిసార్లు హాజరుకారు. అప్పుడు నేను మీటింగ్ ప్రదేశమును విడచివెళ్తూ "ఇదేమిటి నేనేమైన తప్పుచేస్తున్నానా దేవా," నీవు నన్ను ఎందుకు ఆశీర్వదించుట లేదు, నేను ఉపవాసముంటున్నాను మరియు నమ్ముచున్నాను. దేవా, మంచిపనులన్నింటిని చూడండి, నీవు నాపక్షముగా ఎందుకు కదలటములేదు అని ప్రశ్నించేదానను.

నేను ఎంతో భంగపడినాను, నేను ఒక అగ్ని పర్వతంలా పేలునట్లు భావించేదానను "దేవా నీవునాకెందుకు అట్లు చేయుచున్నావని" అడిగేదానను.

ఆయన "జాయిస్, మనుష్యుడు రొట్టెవలన మాత్రము జీవించడని నేను నీకు బోధించుచున్నానని" చెప్పినాడు.

దేవుడు బైబిల్ నుండి నాతో మాట్లాడినాడని నేను తెలుసుకొనినాను, గాని ఆ సమయములో ఆ లేఖన భాగము ఎక్కడ ఉన్నదని అంతబాగుగా ఎరిగినదాననుకాదు. ఆయన తన వాక్యముతో "రేమా" (ఒక స్వంత, వ్యక్తిగత సందేశము) మాటలతో మాట్లాడినాడని నేను ఖచ్చితముగా ఎరిగియున్నాను. కాబట్టి అధిక వివరణకొరకు నేను లేఖనములో వెదకుట ప్రారంభించినాను, గాని నేను కనుగొనిన లేఖనము నాకు అంత ఇష్టము అనిపించలేదు. ద్వితీయోపదేశకాండము **8:2-3**లో చెప్పబడుతుంది.

> మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము. ఆహారమువలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతిమాటవలన నరులు బ్రదుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగజేసి, నీవేగాని నీ పితరులేగాని యెన్నడెరుగని మన్నాతో నిన్ను పోషించెను.

నా ఆశలన్నియు పూర్తిగా పరిశుద్ధమైనవిగాను అంతేకాకుండా అవి అధికంగా ఆయన కొరకై యుండాలని దేవుడు కోరుకుంటున్నాడు. దేవుడు "నీవు కల్గియున్నది ఏదైనను అది తృప్తిపరచేదిగా నాప్రక్కన ఉంటే ఆ ఒక్కదానిని అపవాది నీకు విరోధముగా వాడుకొననవచ్చునుని" నాతో చెప్పినాడు.

మనకు ఏ వస్తువులు లేక ఏ సంగతులు అవసరములేదని కాదు గాని ఆయన కొరకు మన కోరికలను ఆయన ముందుంచుట మనునది అవసరములేదు. మనము ఆయనలోను ప్రత్యక్ష్యపరచబడి మనము నివసించుచున్న ఆయన సన్నిదిలోను స్థలమును కనుగొనవలెనని మరియు ఆయనతోనే మనము సంతృప్తి చెందవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు. మన జీవితాలలో మొదటిస్థానము ఆయనకు మాత్రమే చెందాలని కోరుతున్నాడు. **1 యోహాను5:21** పరిగణలోనికి తీసికొని చూడండి.

> చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి (మన హృదయాలలో దేవుని స్థానమును ఏది అతిక్రమించినా లేక ఆయన స్థానంలో మరిదేనినైనా పెట్టి దానికి ప్రథమ స్థానం ఇచ్చినా అదే విగ్రహారాధన) పోకుండా జాగ్రత్తగా ఉండుడి.

## మీకు అవసరమైన యావత్తు క్రొత్త నిబంధన కలిగియున్నది

కొలొస్స **3:1** "పైనున్నవాటినే వెదకుడని" చెబుతున్నది. **2** మరియు **3** వచనములలో "పైనున్న వాటిమీదనే గాని భూసంబంధమైన వాటిమీద మనస్సుపెట్టుకొనకుడి; ఏలయనగా

మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది" అని చెప్పబడినది.

దినమంతయూ మన మనస్సులలో వేటిని కల్గియున్నాము? ఎల్లవేళలా మనము వేటిని గూర్చి ఆలోచించుచున్నాము? మన మనస్సు ఒకవేళ మన సమస్యపై ఉన్నట్లయితే అప్పుడు మనము దేవున్ని వెదకుటలేదు. ఏదైనా ఒక విషయములో దేవున్ని ఏవిధముగా పొందుకుంటామని ఏదో ఒక ఆకారము కొరకు ప్రయత్నించినట్లయితే అప్పుడు మనము పూర్ణహృదయముతో దేవునిని వెదకుటలేదు.

యెషయా **49:8-10** మనకు జవాబిచ్చుటకు దేవుని వాగ్దానము మరియు ఆయన కొరకైన మన అభిలాషలను తీర్చుటకు ప్రవచించబడిన ప్రవచనములను చూడగలము.

> యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. - అనుకూలసమయమందు నేను నీ మొర నాలకించి నీకు ఉత్తరమిచ్చితిని. రక్షణదినమందు నిన్ను ఆదుకొంటిని. బయలువెళ్లుడి అని బంధింపబడినవారితోను - బయటికి రండని చీకటిలోనున్నవారితోను చెప్పుచు దేశమును చక్కపరచి పాడైనస్వాస్థ్యములను పంచిపెట్టుటకై నిన్నుకాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని. మార్గములలో వారు మేయుదురు. చెట్లులేని మిట్టలన్నిటి మీద వారికి మేపుకలుగును. వారియందు కరుణించువాడు వారిని తోడుకొనిపోవుచు నీటిబుగ్గలయొద్ద వారిని నడిపించును. కాబట్టి వారికి ఆకలియైనను దప్పికయైనను కలుగదు. ఎండమావులైనను ఎండయైనను వారికి తగులదు".

**10** వచనము చాలా ఉత్సాహమును కల్గిస్తుంది.

> వారియందు కరుణించువాడు వారిని తోడుకొనిపోవుచు నీటిబుగ్గలయొద్ద వారిని నడిపించును. కాబట్టి వారికి ఆకలియైనను దప్పికయైనను కలుగదు. ఎండమావులైనను ఎండయైనను వారికి తగులదు.

నిజానికి మనము దేవునికొరకు అధికంగా దాహము కలిగియుండాలి, గాని మనమాయను తెలుసుకొనక పోయినచో మన వాంఛలను బట్టి మనము సులువుగా తప్పుదారిపట్టగలము. సాతాను ఆదాము హవ్వలకు చేసినట్లు మనకు కూడా అధికమైన ఎండమావులను పెడతాడు. "ఇదే నీకు కావలిసినది ఇది నిన్ను సంతృప్తిపరచునని చెప్పును". గాని మనమనస్సులను దేవుని వెదకుటయందుంచినట్లయితే మనకోరికలలో, ఆలోచనలలో, సంభాషణలో మరియు అవకాశములలో దేవునికి మొదటి స్థానము ఇచ్చినట్లయితే, దాహం నిజముగా తీర్చబడుటయేకాక మనము తప్పుడు మార్గములలో నడిపించబడము.

కీర్తనలు **42:1**లో దావీదు దేవుని కొరకు కలిగియున్న తృష్ణను బయలు పరచినాడు "దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది" **2**వ వచనములో "నాప్రాణము దేవునికొరకు తృష్ణగొనుచున్నది. జీవము గల దేవునికొరకు తృష్ణగొనుచున్నది. దేవుని సన్నిధికి నేనెప్పుడు వచ్చెదను? ఆయన సన్నిధిని నేనెప్పుడు కనబడెదను".

మనకెన్నో అవసరములున్నవి. దేవుడు "నేను ఇక్కడ ఉన్నాను. నీకు కావలిసిన యావత్తు నాదగ్గర ఉన్నదని" చెప్పుచున్నాడు. ఎడారిలో దాహంకలిగినవ్యక్తి నీటికొరకు వెదకినట్లు మనముకూడా దేవునిని వెదకవలెను. దాహం కల్గిన వ్యక్తి దేనిని గూర్చి ఆలోచిస్తాడు? నీళ్లుతప్ప మరేది కాదు! అతడు దేనిని గూర్చియు లక్ష్యముంచడుగాని తన దాహము తీర్చుకొనుటకు ఏమి తీసుకొనవలెనని వెదకుతాడు.

మనము దేవునిని వెదకుటకు బదులుగా శరీర విషయాలను లేక అభివృద్ధి చెందిన పరిస్థితులను వెదకినట్లయితే సాతాను ముందు ఎండమావులను పెట్టి తప్పుడు మార్గములోనికి ప్రవేశపెట్టును. మనము దేవునిని వెదకినట్లయితే సాతాను మనలను తప్పుత్రోవ పట్టించలేడు, ఎందుకనగా ఎవరు నన్ను పూర్ణ హృదయముతో వెదకుతారో వారు నన్ను కనుగొందురని దేవుడు వాగ్దానము చేసినాడు.

దేవుడు "నాప్రజలు ఇకయెన్నడును ఎండమావులచే నడిపించబడరు గాని వారు నన్నును మరియు జీవజలములను వెదకుట తెలుసుకొందురు. నాదగ్గరకు ఎవరైతే వచ్చి నేనిచ్చు నీళ్లు తాగు వాడెపుడును దప్పిగొనడు" యోహాను **4:10,11** చూడండి.

మన కోరికలు దేవునికొరకు అధికమై, అవి మనజీవితాలలో మొదటి స్థానమును తీసికొనునంతవరకు అపవాది ఏదో ఒక అంచున మనపై కొంచెము అధికారము కలిగియుండును. ఒకసారి మనము సత్యమును చూచినచో లేక తెలుసుకొనినట్లయితే వాడు తన అవకాశమును కోల్పోవును మరియు మనకు దేవునితో ఉన్న సహవాసమును మరియు సంబంధమును త్వరితముగా వృద్ధిచేసుకొనే స్థితిలో మనముండగలము. మనలో చాలామంది ఆఖరిలో మనము నేర్చుకొనినది మనకు అవసరమైనది దేవుడు మనకు ఏమి ఇవ్వగలడని కాదుగాని ఆయన ఏమైయున్నాడనేది తప్ప దానికి ముందు దాదాపు మనందరము సమస్తమును ప్రయత్నించినాము. ఆ సమయాలు తరచుగా భంగపాటు మరియు దుర్భర సంవత్సరాలకు ప్రతినిధిగానుండును, గాని దేవుని స్తోత్రములు, మనలో నివసించే ఆయనపరిశుద్ధాత్మ మనకు భోధించును. మనము దేవుని వాక్యమును ఎడతెగక చదువుతూ, ధ్యానించుచూ మరియు వినుచుండినచో పరిశుద్ధాత్ముడే మనకు సత్యమును బయలుపరచును.

> కాబట్టి యేసు తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని" (యోహాను **8:31,32**) చెప్పెను.

మీరు శ్రద్ధకలిగి దేవునిని వెదకినట్లయితే, మీరు అధికముగా అన్యోన్యతలో, లోతుగా ఆయనను ఎరుగుదురు. దేవుడు తన్నుతాను మీకు బయలుపరచుకొనును; మీరు ఆయనను కనుగొందురు. దేవుడు తన్నుతాను బయలుపరచు లేక ప్రత్యక్ష్యపరచుకోవాలని ఆశపడినపుడు, అది ఆయన తప్పకచేయును గాని ఆయనను కనుగొనుటకు ప్రయత్నంచేసి భంగపాటుచెందవద్దు. ఆయన మీద కనిపెట్టుకొనుట నేర్చుకొని "దేవా, నిన్ను నీవు నాకు ప్రత్యక్ష్యపరచుకొనుము. నీ సన్నిధిని నాకు బయలు పరచుమని" ప్రార్థించుము.

దేవుడు అనేక విధములుగా తన సన్నిధిని ప్రత్యక్ష్యపరచును. కొన్ని సార్లు మనము ఆయనను చూడలేము, గాని, ఆయన మనలో చేసిన పనిని మనము చూడవచ్చును.

ఒకవేళ నేను ప్రయాసపడిభారముతోను, అలసటతోను, వాడుక చేత చెడిపోయిన లేక పనికిరాని దానిగా భంగపడినా, లేక, దేనినిగూర్చిఅయినా కలతచెంది, నేను దేవుని సన్నిధిలో సమయము గడిపిన తరువాత సేదతీర్చుకొనినచో లేక విశ్రాంతి పొందినచో, అప్పుడు నాలోకి దేవునిగాలి ఊదబడినదని నేనెరుగుదును.

దేవుడు నీ జీవితములోనికి ఒక బలమైనగాలిలావచ్చి నీకు విశ్రమము లేక సేదతీర్చాలని కోరుకొంటున్నాడు. నీలోపల జవాబు నివసించినప్పుడు నీ ప్రాణములో పేదరికము చేత కొట్టబడినవానిగా ఉండవద్దు. దేవునితో సమయము గడపలేక చాలాబిజీగా ఉన్నట్లయితే, అప్పుడు నీ జీవన శైలిలో కొన్ని సవరింపులనుచేసికొనుము. సేద తీర్చ లేక విశ్రాంతి సమయములు నీకు అందుబాటులో ఉన్నపుడు ఒత్తిళ్లకును, కలవరములకును, గురయ్యే వానిగా ఉండవద్దు.

> ప్రభువు సముఖమునుండి విశ్రాంతికాలములు వచ్చునట్లును మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీపాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి (అ.కా.**3:19**).

యేసు చేసిన రీతిగా మీరును చేయునట్లు బిజీగా వున్న జీవితాలలో కూడా ప్రత్యేకముగా దేవునితో సమయము గడుపుట నేర్చుకొనండి. నేను ప్రజలకు "దేవునియొద్దకు నీవు ప్రత్యేకముగా వచ్చేదానికి ముందు కూడా రావటానికి నీవు శ్రేష్టమైన ప్రత్యేకతను కల్గియున్నావని" చెబుతాను. నీవు దేవునితో గడుపుటకు అవసరమైన సమయము కొరకు నీ చుట్టూ ఉన్న

ప్రజల అనుమతి లేక సమ్మతికోసం వేచియుండనవసరము లేదు. ఎవరో ఒకరు ఎల్లప్పుడు తప్పక ఏదోఒకటి కనుగొని దానిని వారి కొరకు నీవు చేయతగిన వాడవని వారు తలంచెదరు.

దేవునితో ఉండి సమయము గడిపే వేళలో, దానికి ప్రత్యామ్నాయముగా ఆ సమయమును దేవుని కొరకు పనిచేయు నిమిత్తమై ప్రయత్నంచేయవద్దు ఒకప్పుడు నన్ను చూచి నేనే గర్వపడేదానిని. ఎందుకనగా నాకు చర్చిలో ఒక ఉద్యోగము ఉన్నదని నేను ప్రార్ధనా కూడికలన్నింటికి హాజరయ్యేదానని, అంతేకాకుండా నేను ప్రజలకు దేవుని మార్గములను గూర్చి సలహాలనిచ్చే దానినని గర్వపడ్డాను, గాని "జాయిస్, నీవు నా కొరకు పనిచేస్తున్నావు కాని నాతో సమయమును గడుపుటలేదు" అని దేవుడు నాతో చెప్పిన దినము నేను ఎక్కడ ఉన్నాననే సంగతిని స్పష్టముగా ఖచ్చితముగా జ్ఞాపకము చేసుకొన్నాను.

వెంటనే నేను ప్రతిదినము కొంత సమయమును ప్రక్కనపెట్టి, ఆ సమయములో దేవునితో గడపాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. దేవునితో అనుదినము గడపాలని నిర్ణయించుకొనిన ఆ సమయములో మొదటగా నేను ప్రారంభించినప్పుడు నాకు నా పిల్లలకు దూరంగా ఉండే అలవాటు ఏమాత్రం లేకుండా ఉన్నాను.

వారు నా యొద్దకు వచ్చి "నీవు ఎప్పుడూ ఈ గదిలోనే ఉంటావని" ఫిర్యాదులు చేసేవారు.

"కాదు" నేను ఎల్లప్పుడు ఈ గదిలో ఉండను. వాస్తవంగా కొంత సమయము మాత్రమే ఉండి పనిముగించుకొనిన తరువాత బయటికి వస్తానని" చెప్పేదానను.

"కానీ నీవెందుకు బయటికి రావటము లేదు మరియు మాతో మాట్లాడుట లేదు? మాకు అల్పాహారమును సిద్ధపరచుటకు నీవెందుకు రాకూడదు?"

"మీరు బియ్యమును గిన్నెలో వేసి దానిలో పాలు పోయండని" ప్రత్యుత్తర మిచ్చేదానను.

ఇప్పుడు నేను మన కుటుంబాలను మనము చూసుకొనవద్దని మరియు కుటుంబసభ్యుల అవసరములను తీర్చవద్దని చెప్పుటలేదు. ఆ సమయములో నేను నా జీవితంలో అనేక సమస్యలను కలిగియున్నాను. వాటి విషయమై ఏదో ఒకటి చేయాలని కూడా నాకు తెలుసు. నేను అంత మంచిగాను పనిచేయులేదు. నేను నా కోపమును అంతమంచిగా స్వాధీనపరచుకొనలేదు. నేను ఆత్మ ఫలములో పనిచేయుట లేదు, నేను దేవునిని వెదకవలసిన అవసరమున్నది.

కాబట్టి చివరకు, నా పిల్లలతో నన్ను "ఈ గదిలోనుండి బయటకు రప్పించుటకు బదులుగా, నేను ఇక్కడే ఉండునట్లు ప్రార్ధించండి, నేను ఈ గదిలోకి వెళ్లుటకైన మార్గములను కనుగొనుటకు మరియు దేవునితో సమయము గడుపుటకు నాకు సహాయం చేయండి, దానిని బట్టి నేను ఒక మంచి వ్యక్తిగా ఉంటాను. వంటలు మేము వండుతాము మమ్మీ, నీవు ప్రార్ధనా గదిలోకి

వెళ్లి ప్రార్థన చేయుమని మీరు చెప్పదగినచో నేను వెళ్లెదనని" చెప్పాను. నేను నా దేవునితో సమయము గడపకపోయినచో నా కుటుంబము నాతో అంతగా సంతోషించలేదని నేనెరుగుదురు.

శరీరమనునది శరీరమును జయించలేదు, మనము పరిశుద్ధాత్మని వైపు తిరిగి "దేవా, నన్ను నేను మార్చుకొనలేను, గానీ నీవు నన్ను మార్చగలవు, నేను నిన్ను వెదకబోవుచున్నాను. నా మీద ఒక బలమైన గాలిని నీవు ఊదాలని కోరుతూ మరియు నా జీవితములోనికి సేదతీర్చుటను తీసుకొనిరండి" అని ఆయనతో చెప్పి ఒప్పుకొనవలసిన అవసరమున్నది.

నీవు నీ పూర్ణ హృదయముతో దేవునిని వెదకినప్పుడు ఆయనను నీవు కనుగొందువు. నీవు ఊహించిన దానికంటే అధికముగా నీవు సేదతీర్చుకుంటావు. ఆయన నిన్ను శాంతిసమాధానములతో నింపును. గానీ నీ జీవితములో పనికిరాని కొన్ని సంగతులను దేవుని ఆత్మచేతనే నీవు నరికి వేసుకొందువని నేనెరుగుదును. నీవెంత పనిలో మునిగిపోయినప్పటికిని నీ జీవితంలో దేవుని కొరకు పెద్ద గదిని ఏర్పాటు చేసుకొనుము.

పనికిరాకుండా నరికివేయబడే, కొన్ని సంగతులను, నీకు ఎటువంటి అవగాహన లేని మరికొన్ని సంగతులను కూడా నీకు తెలియకుండానే వాటిని నీవు మొదటి స్థానంలో చేయుచుండ వచ్చును. వాటిలో నీకు సంతోషము కలుగదు. ఇటీవల కాలములో కూడా నీవు అటువంటివి చేసి ఉండవచ్చును. నీవు వాటిని బట్టి భయపడి యుండవచ్చును ఎందుకనగా అవి నిన్ను శూన్యము చేసినవి, భంగపరచినవి మరియు నీ ఆనందము దొంగిలించినవి. అయినప్పటికినీ నీవు వాటిని చేయుచూ ఉన్నావు. ప్రత్యేక ఉద్దేశము మీద బ్రతికే సమయము ఇదే మరియు దేవునిని సన్నిహితముగా ఎరుగుటకు అవకాశములను ఏర్పరచుకునే సమయము కూడా ఇదే.

యేసుప్రభువుని స్వంత రక్షకునిగా ఎవరైతే అంగీకరిస్తారో వారు ఒక యాత్రను ప్రారంభిస్తారు, ఆ యాత్ర దేవునితో సన్నిహిత స్నేహబంధమునకు నడిపిస్తుంది. అంతేకాకుండా అది ఎంతో ఆశ్చర్యకరమైనది.

# సన్నిహిత స్థాయి
# 2

## రూపాంతరపరచే దేవుని శక్తి

మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును.

– ఫిలిప్పీ **3:20–21**

# 5

# శక్తిచేతనైనను బలముచేతనైనను కాదు గాని నా ఆత్మచేతనే

శక్తిచేతనైనను బలముచేతనైననుకాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను (జెకర్యా 4:6).

మన జీవితములో పరిశుద్ధాత్మని శక్తి ద్వారా తప్ప మనము ఏ విషయములో కూడా నిజమైన విజయమును కలిగియుండలేము. ఉన్నతస్థాయిలను మరియు పేరు ప్రఖ్యాతులను సంపాదించుకొనుటకు ప్రయాసపడినట్లయితే మనకు అలసటలు మరియు భంగపాటులు కలుగును. అయితే పరిశుద్ధాత్మను మన ద్వారా సత్‌క్రియలు చేయుటకు అనుమతించినట్లయితే మన జీవితములో లోతైన ఆనందమును మరియు సంతృప్తిని తీసుకొనివచ్చును.

యోహాను 17:4,5 వచనములలో యేసుప్రభువు తండ్రీ, "చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమపరచితిని. తండ్రీ, లోకము పుట్టకమునుపు నీయొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము" అని చెప్పెను. ఈ లేఖనభాగము ఒక దినమున నా హృదయమును ఎంతగానో హత్తుకొనుటను బట్టి నా హృదయము పగిలి కన్నీరు విడిచితిని. "ఓ దేవా, అంత్యదినమున నేను ఒక్కదానిని మాత్రమే నిలబడి, నీ కళ్లలో కళ్లుపెట్టి చూస్తూ, సిగ్గుపడనిదానిగా, ధైర్యముతో దేవా, నేను దీనిని చేసితిని. నీ సహాయముతో ముగింపులోనికి వచ్చితిని, నీవు నాకిచ్చిన దానిని నేను సంపూర్తి చేసినాను" అని ధైర్యముగా చెప్పగలనని తలంచితిని.

దేవుని మహిమ కొరకు దేవునిచే వాడబడు నిమిత్తము ఒక ఖాళీ పాత్రగా ఉండుటవలన నిజమైన ఆనందము వస్తుందని నేను గ్రహించితిని. ఆయన నన్ను ఎక్కడికి తీసుకొని వెళ్లాలని, నా ద్వారా ఆయన ఏమి చేయబోతున్నాడు, దానిని ఎప్పుడు చేయబోతున్నాడు, వాటిని గూర్చి

నేను వాదోపవాదము చేయక ఆయన ఎంపికనే నేను అనుమతించినాను. "మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి" (1కొరింథీ 10:31). దేవుని మహిమ కొరకు ఏదైనను చేయుటకు సమస్తము ఇష్టపూర్వకముగా ఉండవలెననునది మరొక విషయం.

పరిశుద్ధాత్ముడు మనలో నివసిస్తూ మనకును మన స్వంత సమస్యలకును మన మనస్సులు దూరముగా నుండునట్లు మనకు సహాయము చేయును. మనము మన సమస్యలను దేవుని దగ్గర ఉంచవలెను. ఎందుకనగా మనము వాటిని బట్టి ఏవిధముగాను ఏమియు చేయలేము. మనచుట్టూ ఉంటూ మనల్ని గాయపరుస్తున్న వారికి ఏదో ఒకటి చేయు నిమిత్తము ఎవరైనా అవసరములో ఉంటే వారిని ఆదుకొను నిమిత్తము మన సమయమును గడుపవలెను. మనలో ఉన్న దేవుని సన్నిధి ఇతరుల కొరకు మనము సునాయాసముగా సత్క్రియలు చేయుటకు మనలను అభిషేకించును.

> మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టించబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము (ఎఫెసీ 2:8-10).

సంవత్సరము క్రితము నేను దేవునితో అన్యోన్యముగా నడచుట ప్రారంభించినప్పుడు నేను ఆశపడి చేయాలనుకొనిన సమస్త కార్యముల నిమిత్తము దేవుని యొద్దనుండి తన మాటకొరకు, నాయందు సత్క్రియలు చేయుటకు ఆయన ఆత్మ నిలిచియున్నదని నేర్చుకునేవరకు నేను వేచియుండుటను అలవాటు చేసుకొంటిని. దేవునితో నేను నడచిన నా పూర్వపు దినములలో అవసరమున్న ఒక స్త్రీకి 10 డాలర్లు ఇవ్వాలని నా హృదయములో నేనుకొంటిని (ఇప్పుడు వాటితో కొనేవాటికంటే అధికముగా అప్పట్లో ఎన్నో కొనవచ్చును). ఈ ఆశను దాదాపు మూడు వారముల వరకు నా హృదయములో ఉంచుకొని నేను ఎక్కడికి వెళ్లినా అక్కడికి మోసుకొని పోయాను. చివరికి "దేవా, ఈ స్త్రీకి 10 డాలర్లు డబ్బులు ఇవ్వాలని నిజముగా నీవే నాకు చెప్పావా? నిజముగా నీవే నాకు చెప్పినట్లయితే నేను దానిని చేస్తానని" ప్రార్థన చేయువరకు మోసుకొని పోయాను.

ఆయన చాలా స్పష్టముగా "జాయిస్, ఒకవేళ నేనే నీతో చెప్పకపోయినప్పటికీ, నీవు ఒకవేళ ఎవరినైనా ఆశీర్వదించినట్లయితే నేను నీపై వెర్రివానిగా ప్రవర్తించనని" ఉత్తరమిచ్చినాడు.

మనలో నివసించే ఆత్మయొక్క ఫలములో ఒక గుణలక్షణము "మంచితనము" (గలతీ 5:22-23 చూడండి). కాబట్టి మనము ప్రజలపట్ల మంచితనము కలిగియుండాలి. దేవుడు

అబ్రాహాముతో నేను నిన్ను నిశ్చయముగా ఆశీర్వదించెదను, నిన్ను ఇతరులకు ఆశీర్వాదముగా చేసెదనని చెప్పెను (ఆదికాండము 12:2 చూడండి). కేవలము మనము దేవునిని ప్రేమించుటకు జీవించే జీవితమును మరియు మనలోనుండి సత్క్రియలు ప్రతిదినచర్యలో ప్రవహించే స్థాయిని పొందుకొనుటయనునది ఎంత మహిమకరముగా నుండునోయని ఒకసారి ఊహించండి.

ఎల్లప్పుడు ఎవరికో, ఎక్కడో ఒకరికి ప్రోత్సాహకరమైన మాటలు అవసరమైన వారు తప్పకయున్నారు. కొందరైతే చంటిబిడ్డను చూచుకొనినట్లు తమను చూడాలనే ఆశ లేక అవసరత కల్గినవారున్నారు. మరికొందరికి వేరే అవసరతలు ఉన్నాయి. ఈ లోకము ప్రజలతో నిండియున్నది, ఆ ప్రజలందరు ఎన్నో అవసరములతో ఉన్నారు. దేవుని సన్నిధిలో నిలిచియుండుట వలన మన మనస్సులు మన సమస్యలనుండి దూరము చేయబడుటయే కాక ఇతరుల అవసరములవైపు మళ్లించబడతాయి. అప్పుడు ఆయన తన మహిమకొరకు మంచిపనులు చేయుటకై తన శక్తితో మనలను అభిషేకించును.

అనుదినము ఆయన మహిమార్థమై ఎవరికైనా మనము ఆశీర్వాదముగా ఎలా ఉండగలమో చూపించమని ఆ దేవునిని అడిగినట్లయితే, మన నిమిత్తము ఆశపడే ఆ ఆనందమును, సంతృప్తిని మరియు సమాధానమును మనము అనుభవించగలము.

## నీవు నీతోనే నిండియున్నావా?

దేవుడు ఒకసారి నాతో "జాయిస్ ప్రజలు సంతోషము లేకుండా ఉన్నారు ఎందుకనగా వారందరూ వారిచేతనే నింపబడినారు" అనిచెప్పినాడు. మనము ఒకవేళ మనతోనే నిండియున్నట్లయితే ఇతరుల అవసరములు మరియు కోరికలు గూర్చి ఆలోచించుటకు బదులుగా, ఎల్లప్పుడు మనము మన అవసరములు మరియు కోరికలపట్ల శ్రద్ధ కలిగియుంటాము.

నేను తరచుగా మీటింగ్‌లలో మనము మనతోనే నిండియున్నామని, ఇతరులకు మనము రికార్డ్ చేయబడి, తిరుగుతూ మరలా మరలా "నాగురించిఏమిటి?" "నా గురించి ఏమిటి" "నా గురించి ఏమిటి" యని చెప్పే రోబోట్‌లాగా కనబడతామని నిదర్శనము చూపుతూ చెబుతాను.

ఒకవేళ మనము దేవునితో నింపబడి యున్నట్లయితే మనచుట్టూ పరిస్థితులు ఏవిధముగా ఉన్ననూ మనము చాలాసంతోషముగా ఉంటాము. మనము సంపూర్ణముగ దేవునితో నిండి యున్నట్లయితే, ఆయన పునరుత్థానశక్తి మనలో ఉద్భవింపచేసి మనలను క్రీస్తు

సారూప్యములోనికి మార్చును. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీ 3 వ అధ్యాయములో తాను దేవునితో నిండియుండాలనే ఆశకల్గి దానిని కనుపరచి చెప్పినాడు.

> ఏవిధము చేతనైనను (తాను నిశ్చయించుకొనిన ఉద్దేశములు) మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని (ఆత్మీయంగా మరియు శారీరకముగా), ఆయన మరణవిషయములో (నేను శరీరములో ఉన్నప్పటికిని) సమానానుభవము గలవాడనై, ఆయనను ఆయన పునరుత్థానబలమును (విశ్వాసులపై వినియోగించేది) ఎరుగు నిమిత్తమును (క్రమ క్రమముగా నేను అన్యోన్యముగా లోతుగా దేవునినెరిగిన వాడిగా ఉండుటకు), ఆయన శ్రమలలో పాలివాడనగుట ఎట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను (ఫిలిప్పీ 3:10-11).

మనము మనతోనే నింపబడియున్నప్పుడు మనము మరణముతోను మరియు చీకటితోను నిండియుంటాము. మనము దేవునితో నింపబడియున్నప్పుడు మనము జీవముతోను మరియు వెలుగుతోను నిండియుంటాము. మనము కూడా "ఓ దేవా నేను ఈ దేహములో లేక శరీరములో ఉన్నప్పటికిని చనిపోయిన వారిలోనుండి నన్నులేవనెత్తగలిగే ఆ నీ పునరుత్థానశక్తిని మరియు నిన్నును ఎరుగునట్లు" సహాయము చేయండి అని పౌలులాగా ప్రార్థించవలెను. ప్రజలు ఏమిచేయవలెనని మనము కోరుకొనుచున్నామో ఆ విధముగా ప్రార్థించుటవలన మనలను ప్రజలు ఏమిచేయవలెనని మనమాశపడుచున్నామో వాటిలోనుండి తంత్రము చేయప్రయత్నించు ప్రజలనుండియు మరియు సంగతులు మన కనుకూల మార్గములో వెళ్లనప్పుడు మన యోగ్యతలను పారవేయుటనుండి దూరముగా ఉంటాము.

నన్ను నమ్మండి, సమస్తము కొరకు నాపై నమ్మకముంచుమని దేవుడు నాకు భోధించే వరకు నేను యోగ్యతలను విసిరివేయుటలో నిష్ణాతురాలనుగా ఉన్నాను. ఉదాహరణకు ఒకరోజు మీటింగుకు వెళ్లేమార్గములో ఒక చోటున ఆగి భోజనము చేయాలని ఆశపడితిని.

డేవ్‌తో "ఇక్కడ నాకిష్టమైన మంచి శాండ్‌విచ్, సూప్, సలాడ్ మరియు కాఫీ దొరుకుతాయి" కాబట్టి నిజంగా ఇక్కడ ఆగి తినాలనిపిస్తుందని చెప్పాను. అన్ని వారాంతములలో నేను చాలాకష్టపడి పనిచేయబోతున్నాను కాబట్టి తృప్తికరమైన మంచిభోజనము చేయాలని ఆవిధముగా చేయుటలో ఎంతో ఆనందించాలనిపించింది.

నిన్ను అక్కడికి తీసుకొనివెళ్లాలని నాకు ఉన్నదిగాని ఆవిధముగా సాధ్యపడుతుందని నేనను కొనుటలేదు. ఎందుకనగా మనమక్కడికి వెళ్లినట్లయితే మీటింగ్‌కు ఆలస్యమౌతుంది, నేనేమో టేప్ చేసేటేబుల్స్ చూడాలి, మీటింగ్ ఏర్పాటు నిమిత్తము నేను చేయవలసిన కార్యములు ఎన్నో ఉన్నవని డేవ్‌చెప్పాడు.

స్వార్ధముతోను మరియు నాతో నేను నిండియుండకూడదనే ప్రాముఖ్యమైన విషయములను గూర్చి దేవుడు నాలో ఎంతగానో పనిచేయుచున్నాడు. కాబట్టి నేను నిరుత్సాహపడినప్పటికి, డేవ్ మీటింగ్ స్థలమునకు ముందుగా వెళ్లవలసిన అవసరమును బాధ్యతలను గూర్చి నేను ఎటువంటి చింతలేకుండా కేవలము నాకు అవసరమైన వాటినిగూర్చి ఆలోచించినట్లయితే నేను అసంతోషముగా ఉండేదానినని గ్రహించాను. నేను శరీరానుసారముగా పనిచేయాలా లేక ఆత్మానుసారముగా పనిచేయాలా అని ఎంపిక చేసుకొనే అవకాశము నాకున్నది. ఆప్రకారముగా "సరేలే డేవ్, నీవు చేయవలసిన పనులు అనేకములున్నవి, నేను నిన్నుఅర్ధం చేసుకోగలనని" చెప్పినాను.

రెండు, మూడు, నాలుగు సంవత్సరముల క్రితమే నేను ఆగాలని కోరుకొనిన స్థలములో ఆగకపోవుట గూర్చి నాకున్న అర్హతను విసిరివేసి యుండవలసినది. డేవ్ సమాధానము కలిగి ప్రేమించే వ్యక్తియని ఆయనకు బాగుగా తెలియును, నేను ఒకవేళ బలవంతముగా పట్టువిడవనిదానిగా చేసినట్లయితే నేనుండాలని కోరుకొనిన స్థలములోకి నన్ను తీసుకొని పోయేవాడు. అప్పుడు నేను డేవ్మీద విజయం పొందేదానను, గాని దేవునితో మాత్రము కోల్పోయేదానను. మన మార్గములను మనము పొందుకొనుటయనునది మన శరీరమునకు ప్రీతికరముగా నుండవచ్చుగాని అవి దేవునికి ప్రీతికరముగా ఉండవని మనము తప్పక నేర్చుకొనవలెను. మన ఆలోచనలు మార్గముల ప్రకారముగాక ఇతరుల ఆలోచనలకు మార్గములకు చోటివ్వటమనునది దేవునికి ప్రీతికరముగా ఉండవచ్చునేమో.

మేము మీటింగులలోకి వెళ్లినప్పుడు నేనొక్కదానినే ఏదైనా చేయగలనని తలంచేదానను. ఇటువంటి సమయమునే డేవ్ కూడా ఎదుర్కొనియుండవచ్చునేమో యనునది నాకు అర్ధం కాలేదు. ఒక దినమున నేను డేవ్ను మనమెక్కడ భుజించుదామనే తొందరపెట్టినప్పుడు డేవ్ నామీద కొద్దిగా కఠినముగా మాట్లాడినాడు (భోజనము చేయుటకొరకు మన యోగ్యతలను పారవేయుట లేక విడచిపెట్టుటయనునది ఆశ్చర్యముగా లేదా? మనకు ఏ విధముగా భోజనము కావాలని ఆశపడుచున్నామో ఆ ఆహారము మనకు అవసరమైనప్పుడు మనలో ఎక్కువగా ఆహారము తిననివారు కూడా భోజనము నిమిత్తము తమ యొక్క సొగసైన చక్కటి యోగ్యతలను విడిచి పెట్టవచ్చును). ఆ దినమున మా బృందమంతయు టిఫిన్ చేయుటకు బయటికి వెళ్తున్నారు, నేను మాత్రము గదిలో ఉండి మీటింగ్ నిమిత్తము ధ్యానించవలసి యున్నది కాబట్టి నాకొరకు ఏమైనా టిఫిన్ తీసుకొనిరండని చెప్పినాను. కాని డేవ్ "నీకు టిఫిన్ తీసుకొనిరావటానికి నిజముగ మాకు సమయముండక పోవచ్చును. కాని తీసుకొని రావాలనే ఉంది కాని, నేను దాని కొరకు ఆగి తీసుకొని వచ్చినట్లయితే మీటింగు నిమిత్తము నేను టేప్ టేబుల్స్ మరియు ఇతర పనులకై ఆలస్యమగును కాబట్టి ఈ ఉదయానికి టిఫిన్ బదులుగా పండ్లు తినకూడదా"? అని అన్నాడు.

వెంటనే నాలోనుండి నాకున్న ఆ చిన్న యోగ్యతను శక్తితో బయటికి తన్నినట్లు అయి "మంచిది, నన్ను ఇక్కడేనే ఈ హోటల్ గదిలో విడిచిపెట్టి మీరందరూ బయటికి వెళ్లి మంచి టిఫిన్ తినిరండి మంచి సమయాన్ని గడపండి. నేను మాత్రము మీటింగు కొరకు వస్తువులతో సిద్ధపడతానని" చెప్పినాను.

దేనిని గూర్చియు ఎప్పుడూ మీరు మీకున్న యోగ్యతలను విడిచిపెట్టలేదా? మనము మెల్లనైన రీతిలో లేక గట్టి శబ్ధముతో మన యోగ్యతలను విసిరివేస్తాము. మనలోపల ఉన్న కోపముతో కూడిన అలకలను లోపలనే మూసి వేయాలి. తలబిరుసుతనము, నోటి దురుసును మరియు అతడు లేక ఆమె ముఖములు చిట్లించుకొంటూ ఉంటారు. లేక మనలను గూర్చి ఎవ్వరూ అలోచించుట లేదని మనలను మనము ఒప్పించుకొనుటకు దుఃఖముతో కూడిన అలకలను కల్గియుండవచ్చునేమో, మనము ఇతరుల నిమిత్తము మంచిపనులు చేయుచున్నప్పటికీ మనము భోజనము చేసినామా లేక చేయలేదా అని వారు పట్టించుకోరు.

డేవ్ నాతో కొంచెం ధృఢత్వమును పొందేవరకు నేను నా అలకలను చేయుట లేక నా యోగ్యతలను విసిరివేయుట చేస్తూ ఉండేదానను. (కొన్నిసార్లు మనతో ఎవరైనా నిశ్చలత్వము పొందుకొనుట మనకు అవసరమైయున్నది). "ఓ జాయిస్, ఈ బృందములో ఉన్నవారందరూ ఏమియు చేయుటలేదు గాని సంగతులు నీకొరకు సులభమైనవిగాను మరియు సరియైనవిగాను ఉండునట్లు చేసుకొనుమని చెప్పినాడు.

డేవ్ చెప్పినది సరియైనదని నాకు తెలియును గాని దానిని అంగీకరించుట నాకు చాలా కష్టమైనది.

కాబట్టి తరచుగా మనము మన మార్గాలను కోరుకున్నప్పుడు, మన చుట్టు ఉన్న ప్రజలు ఎటువంటి పరిస్థితులగుండా వెళ్లుచున్నారని కనీసం వారిని గూర్చి మనము ఆలోచించము. ప్రతిఒక్కరూ సంబాళించుకొనుటకు లేక చేతితో పట్టుకొనుటకు తమ స్వంత పరిస్థితులను పొందియున్నారు. ప్రతి ఒక్కరూ వారు వెళ్లుచున్న సంగతులను వారు పొందుకున్నారు. మనము శాశ్వతముకాని నిజమైన సంతోషముతో ఉండాలని ఆశపడినట్లయితే, స్వార్ధము, స్వార్ధము మధ్య నివసించే లేక జీవించే దానిని వెనుకకు పంపవలయును.

## సమస్త విషయముల కొరకు దేవుని నమ్ముకొనుటను నేర్చుకొనుము

మనకొక ఎంపిక అవకాశము ఉన్నది 1) ప్రజలను మభ్యపెట్టేందుకు మనము మనకున్న చిన్నపాటి అర్హతలను విసరివేయుట ద్వారా మన సొంతమార్గములను పొందేందుకు

ప్రయత్నించుట లేక **2)** దేవుడు మనలను ఏమిచేయాలని కోరుచున్నాడో దానిని చేయుట, మనపట్ల మరియు ప్రతిఒక్కరిపట్ల ఆయనకున్న పరిపూర్ణ ప్రణాళిక చొప్పున సమస్తము జరిగించుటకు ఆయనను నమ్ముకొనుట

డేవ్ ఎప్పుడూ నాతో "నన్ను ఒప్పింపచేయు ప్రయత్నమును ఆపివేస్తావా? నీవు నన్ను ఒప్పింప చేయలేక పోతున్నావు. నేను ఒప్పింపబడవలసి ఉంటే దేవుడే నన్ను ఒప్పింపచేయును" అని తరచుగా చెప్పేవాడు.

దేనిని గూర్చియైనను ఎవరినైనను దేవుడు ఒప్పింపజేస్తాడనే విషయములలో ఎన్నో కష్టసమయాలను ఎదుర్కొనియున్నాను. డేవ్‌ని ఒప్పింపజేయు ప్రయత్నములకై దేవునియందు నమ్మకముంచుటలో నాకెటువంటి సమస్యలేదు; కానీ దానిని డేవ్ వింటాడనే నమ్మకము అటువంటి నిశ్చయత నాకు లేదు. దేవునికి సహాయము చేయుటకు చేయు ప్రయత్నముల నుండి సంరక్షించుటయనునది చాలా కష్టమైనపని. మనందరము మనచుట్టు ఉన్న పరిస్థితులపట్ల జాగ్రత్త వహించుటకు మనకున్న మన సొంత చిన్నపాటి మార్గములలో ప్రయత్నించుచున్నాము, దానిలో మనందరము చిక్కుకొనియున్నాము.

ఎవరైతే సమస్తము సమకూడి మేలుకలుగుటకై జరుగుచున్నవని ఎరిగి దేవునియందు నమ్మకముంచుటను, సంపూర్తిగా ఆయనపై ఆనుకొనుటను నేర్చుకొనియున్నారో వారికి గొప్ప బహుమానమున్నది (సామెతలు **3:5**; రోమా **8:28** చూడండి). దేవునియందు నమ్మకముంచుకొనుటను నేర్చుకొనుటకై కొంతకాలము పట్టును. కాబట్టి కాబోయే **24** గంటలలో స్వభద్రతను నీవు అప్పగించలేకపోయినట్లయితే దానిని బట్టి నిరుత్సాహపడవద్దు. ఏది ఏమైనప్పటికి నేను మీయందు నమ్మకముంచుకొనునట్లు మరియు మీ ప్రతి అవసరము నిమిత్తము దేవుని సంరక్షణకు అప్పగించుకొనుమని గట్టిగా మిమ్ములను ప్రోత్సహించుచున్నాను. మీ చుట్టూ ఉన్న పరిస్థితుల నిమిత్తము మీ సొంతశక్తి సామర్థ్యములతో పనిచేయక దేవునియందు నమ్మకముంచి పనిచేయుటవలన నీ జీవితములో ఆనందమును లోతైన సంతృప్తిని తీసుకొనివచ్చును. కార్యముల నిమిత్తము ప్రారంభములో ఒక అడుగువేసి దేవునియందు నమ్మకముంచు. అటు తరువాత ఆయన చేయు ఆశ్చర్యకార్యములను చూచి నీవు ఎంతో విస్మయమొంది గ్రహించగలవు.

యోహాను **15:5**లో "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" అని యేసు చెప్పెను. హెబ్రీ **13:5**లో "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" అని చెప్పినాడు. మరొక విధముగా చెప్పినట్లయితే ఆయన ఎల్లప్పుడు మనకు తోడుగానుండును (మత్తయి **28:20**; యోహాను **14:18** చూడండి). యేసుప్రభువు నేను మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానని చెప్పుటకు గల కారణము మన అనుదిన జీవితములో ఆయన సహాయము మనకెంతో అవసరమని ఆయనకు తెలియును.

మనలను మనము తగ్గించుకొనుటకు మరియు ప్రతి అవసరము నిమిత్తము మనకు సహాయము కావాలని గ్రహించుకొనుటకు తరచుగా చాలాకాలము పట్టును. ఏ అవసరమున్నప్పటికీ స్వంతగా ఎవరి సహాయము లేకుండా మనంతట మనమే చేసుకొనగలమని మనలను మనము నమ్మకొనుటకు ఇష్టపడతాము. ఏది ఏమైనప్పటికీ దేవుడు సహాయము పంపియున్నాడు. మనకు తప్పక సహాయము అవసరమైయున్నది. యేసుప్రభువే తండ్రి కుడిపార్శ్వమందు ఆసీనుడై ఎల్లప్పుడు మనకొరకు ఆయన విజ్ఞాపన చేయుచున్నాడు (హెబ్రీ **7:25,** రోమా **8:34** చూడండి). కాబట్టి ఎల్లప్పుడు మన జీవితాలలో తప్పక దేవుని మధ్యవర్తిత్వము అవసరమైయున్నది. నిజానికి మనము ఎంతో అవసరములో ఉండి సంపూర్తిగా మన జీవితాలను మనము సరిగా సంభాళించుకొనలేక పోతున్నాము.

కొంతకాలము వరకు మనంతట మనము స్వంతగా పనిచేసుకొనవచ్చును, అటు తరువాత వెంటనే గాని లేక ఆలస్యముగా గాని, ఈ మార్గములో గాని లేక వేరొక మార్గములో గాని మనము దైవిక సహాయమును పొందుకొనకపోతే మనము పడిపోవుట ప్రారంభమగును. కొంతకాలము వరకు మనము మంచిగా ఉండవచ్చును గాని అటుతరువాత సమస్యలు వచ్చును.

ఆ సమస్యలు వైవాహిక జీవితం తెగిపోవుటే కావచ్చు, ప్రియమైనవారి మరణమే కావచ్చు, ఏదో ఒక రోగమే కావచ్చు, ఆర్థికలోటు కావచ్చు, ఉద్యోగము లేక మరి జీవితములో ప్రాముఖ్యమైనది ఇంకేదైనా కావచ్చును. వెంటనేగాని లేక ఆలస్యముగా గాని మనమందరము మన అవసరములను గుర్తించి వాటిని కల్గియుండే స్థలమునకు రావలెను (రోమా **14:17** చూడండి). జీవితమనునది నీతియు, సమాధానము మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నదని, అటువంటి జీవితమును ఎన్నటికిని జీవించాలనే ఉద్దేశము ఒకవేళ లేకపోయినప్పటికిని కనీసం ఆ సంగతినైనా మనము గుర్తించవలెను.

చాలామంది బాహ్యముగా సమస్తమును కలిగియున్నారని కనబడుచున్నారు గాని అంతరంగములో వారు అసంతోషముగా ఉన్నారు. కొంతమంది జీవితాంతము శ్రమపడుచున్నారు. ఎందుకనగా వారిలో ఉన్న గర్వమును బట్టి తమ్మును తాము తగ్గించుకొనుట లేదు మరియు ఇతరుల సహాయము కోరుటలేదు. మరికొందరు ఒప్పింపబడి విజయము పొందుతున్నారు, గాని నిజానికి వీరే అపజయం పొందిన ప్రజలు – తమ్మును బట్టి తాము ఒప్పింపబడని ప్రజలు స్వచ్ఛందముగా తమ్మునుతామే విజయవంతులనుగా చేసుకొనుచున్నారు, గాని వారిలో ఎక్కువమంది బాధాకరమైన జీవితాలుగా, ఖాళీ జీవితాలుగా శూన్యమైన జీవితాలుగా ముగించుచున్నారని చెప్పుటకు నేను ఎంతో చింతించుచున్నాను.

ఒకప్పుడు మతపరమైన విశ్వాసిగా ఉన్న నేను "మతపరమైన విశ్వాసి" అని నేను చెప్పినప్పుడల్లా, నేను ఏమని భావించానో అది నాకు ఎదురుపడినప్పుడు దేవా నాకు సహాయం

చేయండి అని అడిగాను అయితే అది నాకు నిరాశగా లేక తీవ్రమైన సమస్యగా దాని నిమిత్తం నాకు జవాబు దొరకలేదు. ప్రతిరోజు సాధారణ రీతిలో నేను ప్రార్థించాను. ఎక్కువగా లేక అధికముగా ప్రార్థన చేయలేదు గాని ప్రార్థన మాత్రం చేశాను.

నేను "సంబంధపరమైన విశ్వాసి"ని అయిన తరువాత, నేను త్వరితముగా నేర్చుకొనినది పరిశుద్ధాత్ముడు సహాయం చేయునిమిత్తము నాలో నివసించుచున్నాడని, నా జీవితంలో నిరాశ లేక తీవ్రమైన సమస్యలలో సరియైన నిర్ణయాలు తీసుకొని వాటిలోనుండి బయటపడుటకు, ఎవరికైనా ఏదైనా బహుమానము తీసుకొనునప్పుడు సరియైన బహుమానం ఎన్నికచేయుటకు, తల దువ్వుకొని సరిచేసుకొనుటకు, ఆటలలో ఎక్కువ పాయింట్లు పొందుకొనుటకు సమస్త విషయాలలో నాకు సహాయం కావాలని నిజంగా నేను నేర్చుకొనినాను. నేను ఈ సత్యమును అర్థం చేసుకొనినప్పుడు మరియు యేసుప్రభువు ఏదో ఒక ప్రత్యేక పేరు ప్రఖ్యాతులు గల మతపరమైన పేరు ఇవ్వటానికి కాదు గాని, దేవునితో లోతైన వ్యక్తిగత సంబంధములోనికి నడిపించు నిమిత్తము మరణించాడని నేను గ్రహించినప్పుడు "మతపరమైన విశ్వాసి" నుండి "సంబంధపరమైన విశ్వాసి"గా నేను మార్పు చెందినాను. నా విశ్వాసము ఎన్నటికిని నా పనులపై ఆధారపడియుండలేదుగాని కేవలం ఆయన పనులపైనే ఆధారపడియున్నది. దేవునితో దగ్గర సంబంధము కల్గియుండుటకు ఆయన తన దయను మరియు మంచితనమును ఒక మార్గముగా తెరచియుంచుటను నేను చూడగలిగాను.

యేసుప్రభువు మరణించిన క్షణములో దేవాలయములో పరిశుద్ధ స్థలమును అతిపరిశుద్ధ స్థలమును వేరుపరచే తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగెను (మార్కు **15:37-38**). ఎవరైననూ దేవుని సన్నిధిలోనికి ప్రవేశించుటకై అది ఒక మార్గముగా తెరువబడినది. ఇంతకుముందు మనము చూసినరీతిగా యేసుప్రభువు మరణముకంటే ముందు, కేవలం ప్రధాన యాజకుడు మాత్రమే దేవుని సన్నిధిలోనికి ప్రవేశించేవాడు. సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే వధించబడిన జంతువుల రక్తముతో తన పాపముల పరిహారం నిమిత్తము మరియు ప్రజలందరి పాపముల పరిహార నిమిత్తం ప్రవేశించేవాడు.

ఒక సూచనగా దేవాలయములోని తెర పైనుండి క్రిందికి చినిగెను. దేవాలయపు తెర చాలాగట్టిది మరియు మందము కలిగినది కాబట్టి ఏ మనుష్యుడును దానిని చింపలేడు, అది అసాధారణమైన దేవుని శక్తిచేత చినిగెను. దేవుడే తన ప్రజలు తన సన్నిధిలోనికి ప్రవేశించుటకు నూతనమైనదియు జీవము గలదియునైన మార్గమును తెరచెనని ఇది మనకు సూచించుచున్నది.

దేవునికి మనుష్యునితో సహవాసము కలిగియుండాలనే కోరిక ఆదినుండి ఉన్నది. మనుష్యుని సృష్టించుటలో ఆయనకున్న ఉద్దేశమదే. ఆయన తన సన్నిధిలోనుండి ప్రజలను

వెళ్లగొట్టాలనే కోరిక ఆయనకు ఎన్నటికిని లేదుగాని తన పరిశుద్ధత ఎంతో శక్తివంతమైనదని, అపరిశుద్ధమైనది ఏదైనను పరిశుద్ధతను సమీపించినప్పుడు అది నాశనమగునని ఆయనకు తెలియును. కాబట్టి మనుష్యులు దేవుని సన్నిధిలోనికి మార్గము కలిగియుండుటకు ముందు పాపుల కొరకైన మార్గము సంపూర్ణముగా పరిశుద్ధ పరచబడిన మార్గముగా సమకూర్చబడవలెను.

నిర్గమకాండము **3:2-5**లో దేవుడు మోషేకు మండుచున్న పొదలో నుండి ప్రత్యక్షమైనాడని, నీవు దగ్గరకు రావద్దు, నీ పాదములనుండి నీ చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశమని చెప్పిన విషయమును మనము చదవగలము. ఇది, భూమిని తాకినది ఏదైనను దేవుని పరిశుద్ధతతను తాకలేదనే దానికి సూచనగా ఉందని నేను నమ్ముచున్నాను.

మనము ఈలోకములో ఉన్నాము, కాని మనము ఈ లోక సంబంధులము కాము (యోహాను **17:14-16** చూడండి). మనలోక పద్ధతులు మరియు ఈ భూసంబంధమైన మార్గములు దేవుని సన్నిధినుండి మనలను ఎడబాపుచున్నవి. సమర్పించబడిన యేసురక్తము ద్వారా మనలను పవిత్రులుగా చేస్తుందని విశ్వాసము ద్వారా దానిని నిరంతరము స్వీకరించక పోయినట్లయితే, మనము దేవునితో సరియైన సహవాసములోనికి వెళ్లలేము మరియు అన్యోన్య సంబంధమును అనుభవించలేము.

## మానవ బలహీనత మనుష్యుని ఆశ్రయించునట్లు చేయును

> యెహోవా, తమ మార్గము నేర్పరచుకొనుట నరులవశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును (యిర్మీయా **10:23**).

పైన చెప్పిన వచనములో యిర్మీయా చాలా బాగుగా చెప్పియున్నాడు. ఒక మనిషి తన జీవితమును సరియైన మార్గములో నడిపించుకొనుటయనునది నిజముగా అసాధ్యమైనది. నీకు మరియు నాకు సహాయము అవసరమైయున్నది, అది ఎంతో అవసరమైయున్నది. ఆ సత్యమును అనుసరించుటయనునది ఆత్మీయ ఎదుగుదలకు ఒక సూచన, అది బలహీనతకు సూచనకాదు. మన బలమును దేవునిలో మనము కనుగొనినియెడల మనము బలహీనులమే. ఎంత త్వరగా మనము ఆ సత్యమును ఎదుర్కొంటామో అంత శ్రేష్ఠముగా మనము విజయము పొందియుంటాము.

ఒకప్పుడు నేను సరియైన కార్యములు చేయుటకు ఎంతగానో కష్టపడి ప్రయత్నించాను. అయితే ఎల్లప్పుడు అపజయాలే. మీరు కూడా ఆ విధముగా ఉండి ఉండవచ్చును. నీ సమస్య

నీవేదో అపజయం పొందావని కాదు, నీ సమస్య ఎంతో సులభమైనది ఏమనగా సహాయము నిమిత్తము నీవు సరియైన మూలాధారమునకు వెళ్లలేదు.

దేవుడు మనుష్యులకు తన ప్రమేయం లేకుండా జయమనుగ్రహించడు. జ్ఞాపకముంచుకొనుడి నిజమైన జయము వస్తుపరమైన సంపదను సమకూర్చుటకాదని; ఇది జీవితాన్ని నిజముగా ఆనందించుటకైన సామర్ధ్యము మరియు దానిలోనికి అవసరమైన దేవుడు సమస్తమును సమకూర్చిన చాలా మంది ప్రజలు ఉన్నత స్థానములు, ఐశ్వర్యము, శక్తి, కీర్తి ప్రఖ్యాతులు మరియు ఇటువంటి మరికొన్ని లక్షణము కలిగియున్నారు, గాని మంచి సంబంధబాంధవ్యాలు, నిలకడయైన మంచి ఆరోగ్యము, దేవునితో సరిగా నిలిచియుండుట, సంతోషము, సమాధానము, తృప్తి మరియు జీవితాన్ని ఆనందింపజేసే సామర్ధ్యము అను నిజమైన సంగతులను కలిగియుండక పోవచ్చును. మంచిగా కనపడేదంతయు మంచిది కాదు.

కీర్తనలు **127:1**లో యెహోవా ఇల్లు కట్టించనియెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. మనకు కట్టగల సామర్ధ్యముండవచ్చును, గాని మనము కట్టినదానిలో దేవుని ప్రమేయము లేనట్లయితే అది కడవరకు నిలువదు. మన జీవితములో ఆయన జీవిత భాగస్వామి, అప్పుడు మనము చేసే సమస్త కార్యములలో ఆయన భాగస్వామిగా ఉండాలని ఆశపడుచున్నాడు. మన జీవితాలలోని ప్రతి చిన్న పార్శ్వముయెడల కూడా దేవుడు ఆసక్తిని కలిగియున్నాడు. ఆ సత్యమును నమ్ముటయే ఆయనతో ఉత్సాహమును కలిగించే యాత్రకు ప్రారంభము. ఇది వ్యక్తిగతముగా చేస్తుంది గాని సార్వత్రికముగా మాత్రంకాదు.

యేసుప్రభువు లోకమంతటికొరకు మరణించాడని మనందరికి తెలుసు గాని వ్యక్తిగతముగా మరియు నా మట్టుకే ఆయన మరణించాడని మనము తప్పక నమ్మాలి. యేసుప్రభువు లోకములోని ప్రజలందరిని ప్రేమిస్తున్నాడని మనకు తెలుసు, గాని ఆయన మనలోని ప్రతిఒక్కరిని ఒక ప్రత్యేకమైన మరియు అసమానమైన ప్రేమతో ప్రేమిస్తున్నాడని మనము తప్పక నమ్మాలి. ఆయన ప్రేమ షరతులు లేని ప్రేమ. దాని అర్థము ఆయన ఏమైయున్నాడనే దానిపై ఆధారపడియున్నది గాని మనము ఏమైయున్నాము లేక మనము ఏమి చేస్తున్నామనే దానిపై ఆధారపడిలేదు.

మీకొక సవాలుతో చెప్పుచున్న దేమనగా విశ్వాసముతో కూడిన ఒక అడుగు ముందుకు వేసి చిన్నపిల్లలవలె దేవునిని చేరుకొనుటకు ప్రారంభించండి. నేను ఈ పుస్తకమును వ్రాయుచున్నప్పుడు, నాకొక **18** మాసముల వయస్సున్న మనుమరాలు ఉన్నది. ఆమె నిజంగా అన్నివిషయాల్లో ఖచ్చితంగా ఇతరులపై ఆధారపడాలి. ఆమె ప్రత్యేకముగా తన తల్లిదండ్రులమీద ఆధారపడుతుంది. ఆమె తప్పక ఎదుగుతుంది. అంతేకాకుండా ఆమె తన కొరకు తానే కొన్ని ప్రత్యేకమైన పనులు చేసుకొనును, ఆమె ఆ విధముగా చేస్తుంది అది సరియైనదే – మార్కు **10:13-15**లో యేసుప్రభువు ఇచ్చిన సూత్రములు సత్యముగా

నిలిచియున్నవి; చిన్నబిడ్డవలె, మనము దేవునియొద్దకు రాకపోతే, మనము దేవుని రాజ్యములో ఎంతమాత్రము ప్రవేశింపము. పెద్దలమైన మనము చిన్నపిల్లలవలె ఆయనయొద్దకు ఎలా రాగలము? మనము ఆయన యొద్దకు చిన్నపిల్లల వంటి మనస్తత్వముతో లేక స్వభావముతో రాగలము.

మనందరము తప్పక ఎదగవలెనని మనము తలంచుతాము, అంతేకాకుండా ఏదో ఒక మార్గములో మనము ఎదగాల్సిన అవసరమున్నది. అయినప్పటికీ అదే సమయంలో మరికొన్ని మార్గాలలో మనము చిన్నపిల్లలవంటి మనస్తత్వము కలిగి చిన్నపిల్లలాగా కావలెననుటకు ఎంతో వ్యత్యాసమున్నది. చిన్నపిల్లల మనస్తత్వము పరిణతిచెందని, భావోద్రేకములు మరియు ఆశలు స్వాధీనములో ఉండకపోవుట అను వాటితో జోడించబడినది, అంతేకాకుండా తమ్మును తామే కేంద్రముగా చేసుకొనే లక్షణము కల్గియుంటారు. చిన్నపిల్లలవలె ఉండుట అనునది వినయ విధేయతలతో, అణకువతో మరియు క్షమించుటకు సిద్ధమైన మనస్సు కలిగిన వాటితో జోడి చేయబడినది.

వినయము గల వ్యక్తికి సహాయము అడిగేందుకు ఎటువంటి కష్టము ఉండదు. అపొస్తలుడైన పౌలును నిశ్చయముగా గొప్ప వ్యక్తి అని ఎంచుతాము, అయినను అటువంటి వ్యక్తి **2 కొరింథీ 3:5**లో "మా వలన ఏదైనా అయినట్లుగా (అర్హత మరియు సరిపడా సామర్ధ్యము) ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు గాని, సామర్ధ్యము దేవుని వలననే కలిగియున్నది".

పౌలునకు తనకున్న సామర్ధ్యము మరియు శక్తి ఎక్కడనుండి వస్తుందని తెలుసు, అది తనలోనుండి వచ్చినది కాదని పౌలుకు తెలుసు. అతడు మనుష్యుల బలహీనతలను బట్టి శోధించబడినాడు, గాని నా బలహీనతలయందు క్రీస్తు శక్తి నన్ను పరిపూర్ణునిగా చేసినదని పౌలు చెప్పినాడు (**2 కొరింథీ 12:9**).

మనకు సహాయము చేయుటకు మరియు మనలను బలపరచుటకు ఆయన లేకుండా మనము చేయలేని కార్యములను సులువుగా చేయుటకు క్రీస్తు మన జీవితంలోకి వచ్చినాడు. "క్రీస్తు వెల చొప్పున దేవుని ఐశ్వర్యము" కొరకు నేను నిలబడినానని "కృప" సెలవిచ్చినది. దేవుని కృపను విశ్వాసము ద్వారా ఒక బహుమానముగా పొందియున్నాము (ఎఫెసీ **2:8-9** చూడండి). ఏదిఏమైనను ఆ కృప మనకు అవసరమని దానిని మనము అనుమతించాలి, లేనియెడల దానిని పొందుటకు మనము తెరువబడము.

## మేలు చేయుట

నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది (నేను మేలు చేయగోరు

చున్నాను గాని దానిని చేయుటకు నాలో శక్తిలేదు) గాని, దానిని చేయుట నాకు కలుగుట లేదు (రోమా **7:18**).

యేసుప్రభువును స్వంతరక్షకునిగా అంగీకరించినప్పుడు మనము నూతనముగా జన్మిస్తాము. ఆ జన్మ ద్వారా స్వాభావికముగా మనము మేలు చేయాలని, మంచి చేయాలని మరియు బాగుగా ఉండాలని కోరుకుంటాము, గాని అదే సమయములో దానిని చేయుటకు శక్తి లేనివారముగా కనబడుతున్నాము. అసలు సమస్య ఏమిటి?

మనము తిరిగి జన్మించినప్పుడు, దేవుడు మనలో నూతన స్వభావమును పెట్టును (**2** కొరింథీ **5:17** చూడండి) గాని మనలను శరీరపరమైన దేహములోనే విడిచిపెట్టబడ్డాము. ఆ దేహము ప్రాణముతోను లేక జీవముతోను పుట్టుకతో వచ్చిన బలహీనతలచే విడిచిపెట్టబడినది. ఇది కేవలం మనకు కొరత లేక లోపము చేయు ఒక ఉద్దేశము నిమిత్తమున్నది. జ్ఞాపకముంచుకొనుడి, ఒకవేళ యేసుప్రభువు మనకు అవసరములేనట్లయితే ప్రత్యేకముగా ఆయనతో మన నడకను ప్రారంభించిన దినములలో మనము సాధారణముగానే ఆయన పట్ల శ్రద్ధ చూపము.

సమస్త మంచితనము దేవునియొద్దనుండి వస్తుంది. మనిషి మంచివాడు కాడు గాని దేవుడొక్కడే మంచివాడు. యేసుప్రభువు కూడా తనను "మంచి బోధకుడా" అని సంబోధించి పిలిచిన ఒక వ్యక్తితో మంచివాడొక్కడు లేడు దేవుడొక్కడే మంచివాడు అని చెప్పినాడు (మత్తయి **19:16-17** చూడండి). నిజానికి యేసుప్రభువు త్రిత్వములో రెండవ వ్యక్తిగాను, దేవుడైయున్నను ఇక్కడ ఈ సందర్భములో తాను మనిషిగా ఉన్నానని యోచన చేసి చెప్పినాడు.

యేసుప్రభువు దేవుని కుమారుడని మరియు మనుష్యకుమారుడనియు జ్ఞాపకముంచుకొనుము. ఆయన ఈ భూలోకంలో మనుష్యునిగా ఉన్నప్పుడు మనుష్యరీత్యా ఎల్లప్పుడు చేయుచున్న మంచికార్యములన్నియు ఆయన ద్వారా పరిశుద్ధాత్ముడు చేశాడని ఆయనకు తెలియును. లూకా సువార్త మొదటి అధ్యాయములో ఆయన తల్లియైన మరియ పరిశుద్ధాత్మ దేవుని శక్తిచేత గర్భము ధరించెనని చెప్పబడినది. దేవుడు ఆయనకు తండ్రి. నిజానికి యేసుప్రభువు మానవావతారములోనున్న దేవుడు. మనము తిరిగి జన్మించి దేవుని పిల్లలమైనప్పుడు ఉన్న స్థితిలో యేసుప్రభువు కూడా అప్పుడు అదేస్థానములో లేక స్థితిలో ఉన్నాడు. మనము మానవ శరీరులము మరియు మనలో దేవుడు నివసించుచున్నాడు. ఇది వినుటకు మరియు చెప్పుటకు ఎంతో నిజమైనదిగా ఉన్నది. కాని ఇంతకుముందు మనము చూసినట్లు లేఖనానుసారముగా దీనిని మళ్లీమళ్లీ రుజువు పరచవచ్చును.

# కేవలము సాగిపోతూ ఉన్నావా

ఆదరణకర్త (ఉత్తరవాది, సహాయకుడు, విజ్ఞాపనకర్త, న్యాయవాది, బలపరచువాడు, ప్రక్కన నిలిచేవాడు). అనగా తండ్రి నా నామమున (నాస్థానములో, నాకు ప్రతినిధిగా నా పక్షమున పనిచేయువాడు) పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము (మీకు జ్ఞాపకం చేయును, మీకు జ్ఞాపకం కలుగునట్లు చేయును) చేయును యోహాను **14:26.**

మతపరముగా ఉండి వ్యర్థాచేసిన సంవత్సరములను బట్టి నేనెంతో పశ్చాత్తాప పడుచున్నాను. నియమాలను అనుసరిస్తూ కేవలం చలనాల ద్వారా వెళ్ళుచూ పరిశుద్ధాత్మ శక్తిద్వారా నాలో నివసించుచున్న యేసుప్రభువుతో సంబంధము కలిగియుండకుండా వ్యర్థాచేసినాను.

మనము ఎల్లప్పుడు ప్రజలను మీరు యేసయ్యను అంగీకరించారా అని అడుగుతాము, గాని ఎన్నడూ దాని అర్థమేమిటో అని ఆలోచించకుండానే అడుగుతాము. మనము ఆయనను అంగీరించినట్లయితే అప్పుడు ఆయనతో మనము ఏమి చేద్దాము? మనము నిశ్చయముగా ఆదివారము ఉదయమునసే గుర్తు కలిగిన చిన్నపెట్టెలో ఆయనను పెట్టకూడదు, ఆ దినమున వెళ్లి ఆయనను బయటికి తీసుకొనిరావటం, ఆయనకు కొన్ని పాటలు పాడటము, కొద్దిగా ఆయనతో మాట్లాడటము, అటుతరువాత వచ్చే ఆదివారము వరకు మరలా ఆయనను తిరిగి ఆ చిన్న పెట్టెలో పెట్టడడం. మనము ఆయనను అంగీకరించినట్లయితే అప్పుడు మనము ఆయనను కలిగియుంటాము. నేను మిమ్ములను విడువను ఎడబాయనని ముందుగానే ఆయన చెప్పినాడు కాబట్టి ఆయన తప్పక మన దేవుడై మనలను కాపాడును.

రక్తము వెలగా ఇచ్చి కొనబడిన మీరు, మీకున్న సంపూర్ణ అవకాశమును తీసుకొని యేసుప్రభువు ద్వారా పరిశుద్ధాత్మశక్తితో దేవునితో సంబంధము కొరకు ప్రారంభించమని నేను మిమ్ములను బ్రతిమాలుకొనుచున్నాను. అత్యవసరముల నిమిత్తము మరియు ఆదివారము ఉదయ కాలముల నిమిత్తము దేవునిని చుట్టేసి అవతల పారవేయకూడదు. పరిశుద్ధాత్మ దేవుని శక్తి ద్వారా నీ జీవితములో ప్రతిపరిస్థితులలో ప్రతి స్థలములలో ఆయన పనిచేయు నిమిత్తము ఆయనను అనుమతించుము. ఈ క్షణంలోనే ఆరాధనలో ఆయనవైపు చేతులు ఎందుకెత్తకూడదు మరియు యథార్థముగా "పరిశుద్ధాత్ముడా, ఇంటికి ఆహ్వానించుచున్నానని" చెప్పుము.

మేలు చేయుటకు పరిశుద్ధాత్ముడు మనకు సహాయము చేయును, మనము దేవునికి మాత్రమే మహిమ చెల్లించవలెను గాని ఆ మహిమను మన నిమిత్తము దాచిపెట్టుకొనుటకు

ప్రయత్నము చేయకూడదని జ్ఞాపకము చేయుటలో కూడా ఆ పరిశుద్ధాత్మ దేవుడు సహాయము చేయును. పరిశుద్ధాత్ముని పరిచర్యలలో ఒక పరిచర్య ఏమనగా మనకు ఏమి అవసరమున్నదో దానిని తెలుసుకొనుటయు ఎప్పుడు అది మనకు అవసరమున్నదో దానిని తెలుసుకొనుటయు పరిశుద్ధాత్ముడు మనకు జ్ఞాపకము చేయును.

పరిశుద్ధాత్మదేవుడు నేను మరచిపోయిన అనేక సంగతులను మరియు ఏయే ప్రదేశములలో ఏయే సంగతులు ఉండవలెనో వాటిని ఆవిధముగా నేనుంచకపోయిన సందర్భములలో గతించిన సంవత్సరములలో లెక్కించలేనన్నిసార్లు పరిశుద్ధాత్ముడు నాకు జ్ఞాపకము చేసినాడు. నా జీవితములో చాలా ప్రాముఖ్యమైన సమయములలో వాస్తవ సందర్భములలో దేవుని వాక్యానుసారముగా తీర్మానములు చేసుకొనుటకు నాకు జ్ఞాపకము చేయుట ద్వారా ఆయన నన్ను సరియైన మార్గములో ఉంచినాడు.

చిన్నచిన్న అవసరములను ఆయన దగ్గరకు తీసుకొని వెళ్లుటవలన కూడా ఉన్నతమైన తీర్మానములతో దేవుడు సహాయము చేయునని ఆయనయందు నమ్మకముంచుటను నేను నేర్చుకొనినాను. ఒకసారి మా కుటుంబ సభ్యులందరమూ కలసి టీ.వీలో ఒక కార్యక్రమమును చూడాలని ఆశపడినాము గాని టి.వి. రిమోట్ కంట్రోల్ దొరకలేదు. ప్రతిఒక్కరము టి.వి. గదిలో రిమోట్‌ను వెదకుచున్నాము. డేవ్‌కి మరియు నాకు మాత్రమే రిమోట్ లేకుండా టి.వి. ఏవిధముగా పని చేస్తుందనే విషయము తెలుసుగానీ అందరూ ఆతురతతో రిమోట్‌ను కనుగొనుటకు ప్రయత్నించుచున్నారు.

రిమోట్ కొరకు అంతటా వెదకినాము. పడక గదులలో, పరుపుక్రింద దిండ్లక్రింద వెదకినాము. క్రిందటి దినము మాకు తెలిసిన ఇద్దరు పిల్లలు టి.వి. చూచే అలవాటుండి, దానిని వాడారు కాబట్టి వారెక్కడైనా పెట్టారేమో అని వారిని కూడా అడిగినాము ఫలితము శూన్యము.

నేను ప్రార్థనచేయాలని తీర్మానించుకున్నాను. హృదయములో నిశ్శబ్దముగా "పరిశుద్ధాత్ముడా దయచేసి రిమోట్ ఎక్కడ ఉందో దయచేసి నాకు చూపించండి" అని అడిగినాను. అకస్మాత్తుగా నాకు స్నానాలగది గుర్తుకొచ్చి అక్కడకు వెళ్లి చూచినపుడు రిమోట్ అక్కడ దొరికినది.

ఇదే రీతిలో ఒకసారి నా కారు తాళపు చెవుల విషయములో కూడా జరిగింది. ఒకదినమున నేను బయటకు వెళ్లుటకు బయలుదేరి ఇంటిలో కారు తాళపుచెవులకొరకు చూసినప్పుడు అవి కనబడుటలేదు. సమయం అయిపోతుంది కాని తాళపుచెవులు దొరుకుటలేదు. తాళపుచెవుల నిమిత్తము వెర్రిగా లేదా ఉన్మాదిగా వెదికినాను, కాని దొరకలేదు. అప్పుడు నేను ప్రార్థన చేయనిశ్చయించుకొంటిని. నాఆత్మలో తాళపుచెవులు కారు ముందుసీట్లో ఉన్నట్లు నేను చూచినాను. వెళ్లిగమనించినప్పుడు తాళపుచెవులు ఖచ్చితంగా అక్కడనే ఉన్నవి.

**1** కొరింథీ **12** వ అధ్యాయములో వ్రాయబడిన పరిశుద్ధాత్మ వరములలో ఒక వరము "బుద్ధివాక్యము" దేవుడు రిమోట్ కంట్రోల్‌కొరకు, కారుతాళపు చెవులునిమిత్తము, నాకు బుద్ధి వాక్యమును అనుగ్రహించినాడు. ఎవరైతే పరిశుద్ధాత్మ నింపబడినవారో వారికి ఈ వరములన్నియు అందుబాటులో ఉన్నవి. విశ్వాసులు సాధారణజీవితమును అసాధారణమైన రీతిలోజీవించు నిమిత్తము వారి సహాయార్ధము అసాధారణమైన శక్తికలిగిన ఈ వరములు అనుగ్రహించబడినవి. మనకు జ్ఞాపకములేని సంగతులు పరిశుద్ధాత్మలో మనము జ్ఞాపకము చేసికొని లెక్కించవచ్చును. మనకు సహాయము అవసరములేనప్పడు, మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనినవారముగా, ఉండి జ్ఞాపకము చేయవలసిన అవసరము ఉండదు. గాని మనము యథార్ధముగా ఉన్నట్లయితే "సహాయము అవసరములేదు" అనే స్థితిలో మనము ఉండమని మనకు తెలియును. దేవుడు పోయిన కారు తాళపుచెవి కొరకు వాటిని గూర్చి మనతో మాట్లాడుటకు అంత శ్రద్ధ కలిగియున్నట్లయితే, సన్నిహిత సంబంధముకొరకైన సంగతులనిమిత్తము మనతో మాట్లాడుటకు ఇంకెంత ఆసక్తి కలిగియుండునో అని ఒకసారి ఆలోచించుడి.

వ్యాపారము చేయుచున్న కొంతమంది ఎటువంటి సమస్యలు లేకుండా ఉంటారు ఎందుకనగా వారు తమకొరకు ఏర్పాటుచేసుకొనిన సెక్రటరి వారికి జ్ఞాపకము చేయవలసిన సంగతులన్నింటిని జ్ఞాపకముచేయును. ఇటువంటి వ్యాపారవేత్తలు తమ సెక్రటరిపై ఆధారపడియున్నారు. అయితే ఈ వ్యాపారవేత్తలే తమకు జ్ఞాపకము చేయవలసిన ఆ చిన్న చిన్న సంగతులనుబట్టి సెక్రటరిపై ఆధారపడినట్లు దేవునిపై ఆదారపడేందుకు ఎంతో కష్టపడవచ్చును. ఇది రెండు కారణాలను బట్టి సంభవించును. **1.** జీవితములోని ఇటువంటి చిన్న చిన్న విషయాలలో కూడా దేవునిపై ఆధారపడుట సరియైనదేనని వారికి తెలిసి ఉండకపోవచ్చును; ఇటువంటి కార్యములపట్ల ఆయన ఆసక్తికలిగియున్నాడనే సంగతి వారునమ్మరు. **2.** ఇటువంటి సహాయము నిమిత్తము తమ్మునుతాము తగ్గించుకొనుటను వారు కనపరచురు.

గర్వము ఉన్న మానవజాతిగా అవసరము ఉన్న వారిగా కనుపరచుకొనుటమను సంగతిని మనము ఇష్టపడము. యోహాను**15:5** లో యేసుప్రభువు నాకు వేరుగా ఉండి మీరేమియు చేయరని చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొనుము. ఏమియు చేయలేరు అనగా అసలేమియు చేయలేమని అర్ధము. సత్యమును మనమెంత త్వరగా తెలుసుకొంటే మనమంత శ్రేష్టులమవుతాము. ఎందుకనగా బైబిలుగ్రంథము "దేవుడు దీనులకు సహాయము చేయువాడనియు, అహంకారులను ఎదిరించువాడనియు, సెలవిచ్చుచున్నది (యాకోబు **4:6, 1** పేతురు**5:5** చూడండి).

ప్రజలు తమ అనుదిన జీవితాలలో దేవునిని విడిచిపెట్టి మతపరమైన లేక ఆచారపరమైన సూత్రములతో పనిచేసి ఆయనను శాంతింపజేయుటయనునది దేవునికి ఇష్టులుగా చేయదు. కేవలము ఏదో చలనాలతో నడిచే నడకల ద్వారా సమయమును వృధా చేసుకొనవద్దు, దానికి బదులుగా నీకు లేని ఒక్కటి పొందుటకొరకు అసరమైనదానిని చేయుము. నీకు అవసరమైన ఆ ఒక్కటి ఏమనగా దేవునితో నిజమైన సంబంధము కలిగియుండుటయే, ఆ సంబంధము అర్ధవంతమైన మరియు సజీవమైన సంబంధము.

ఈ ప్రశ్నలతో నిన్ను నీవు ప్రశ్నించుకొనుము, దానిని బట్టి ఆత్మీయముగా నీవు ఎక్కడ ఉన్నా వెంటనే కనుగొనగలవు.

అనుదినము నీవు దేవుని జ్ఞానములో మరియు ఆయన మార్గములలో ఎదుగుచున్నావా?

నీవు చర్చికి వెళ్లాలని ఆసక్తితో ముందుకు వెళ్లుచున్నావా లేక తప్పనిసరిగా వెళ్లాలి కాబట్టి అని వెళ్లుచున్నావా? సంఘారాధన ఆసక్తికరముగా ఉన్నదా లేక ఎప్పుడు ముగించబడుతుందా, భోజనమునకు ఎప్పుడు వెళ్లాలనేదానినిబట్టి సంతోషముగా ఉన్నావా?

దేవునికి సమీపముగా ఉన్నానని నీవు భావిస్తున్నావా?

నీ జీవితములో ఆత్మఫలము "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము మరియు ఆశానిగ్రహము"ను (గలతీ **5:22-23** చూడండి) బయలుపరచుచున్నావా?

నీ జీవితమును క్రీస్తుకు సమర్పించుకొనిన దినమునుండి ఈ రోజువరకు నీవు ఎంతగా మార్పుచెందినావు?

ఈ ప్రశ్నలకు సంతృప్తిపరచే జవాబులను నీవు ఇవ్వలేని పక్షములో, నీ జీవితయావత్తును తెరచి దేవునికి అప్పగించుకొని, ప్రతిమార్గములలో పరిశుద్ధాత్ముడు కలుగజేసుకొనునట్లు ఆయనను వేడుకొనుము. యథార్థముగా మరియు హృదయపూర్వకముగా నీవు చేసినట్లయితే ఆయన నీ జీవితములో శక్తివంతముగా మరియు ఉత్సాహము కలిగించురీతిలో పనిచేయుట ప్రారంభించును.

కార్యములను చేయు నిమిత్తము పాత మార్గములలో అంటుకొని యుండవద్దు. అవి కొంతకాలము వరకు బాగుగానే ఉంటాయి గాని దీర్ఘకాలము లేక ఎక్కువ కాలము ప్రభావవంతముగా ఉండవు. ఎందుకనగా దేవుడు వేరే పద్ధతులను ఉపయోగించి ప్రస్తుతం నీవున్న స్థితిని మించిన స్థితిలోనికి నిన్ను తీసుకొనిపోవాలని ఆశపడుచున్నాడు. క్రొత్త సంగతులనుబట్టి భయపడవద్దు. కాని అవి లేఖనపరమైనవా కాదా అనే నిశ్చయతను కలిగియుండుము. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు నిన్ను తనలో ఉన్నతమైన స్థానములలో

తీసుకొని వెళ్లాలనే ఆశ కల్గియున్నాడని నేను నమ్ముచున్నాను. ఆయన హృదయమనే నీ ద్వారము తట్టుచున్నాడు. నీవు దానిని బాగుగా తెరచి ఆయనను ఆహ్వానిస్తావా?

పరిశుద్ధాత్ముని కొరకు నీవు ఒక మంచి గృహమును సమకూర్చక పోయినట్లయితే ఆయన నిన్ను కోల్పోవుచున్నాడు మరియు నీవు ఎరిగినా ఎరుగక పోయినా నీవు ఆయనను కోల్పోతున్నావు.

అనేకమంది అసంతృప్తిని అధికముగా అనుభవించుటకు గల కారణము పరిశుద్ధాత్ముని ద్వారా దేవునితో కలిగియుండవలసినంత సంబంధమును మరియు సహవాసమును కలిగియుండక పోవుటయే. నీవు వారిలో ఒకనివి అయిన యెడల ఈ పుస్తకము నీ జీవితమునకు ఒక మలుపునిచ్చే పుస్తకమని నేను నమ్ముచున్నాను. వెంటనే ఆ మలుపు ఎందుకు తీసుకొనకూడదు? ఆ ప్రకారము చేసిన యెడల నీవు దేవునితో మునుపెన్నడూ ఆనందించని విధముగా ఆనందించగలవు.

## దేవుని సహాయము లేకుండా మీ యుద్ధంలో మీరు జయము పొందరు

యెహోవా సెలవిచ్చునదేమనగా – ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, యీ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును. **(2 దిన 20:15).**

**2** దినవృత్తాంతము **20**వ అధ్యాయము యూదా దేశపు ప్రజల జీవితాలలోని కష్టసమయమును గూర్చి వివరించింది. వారు నాశనము చేయలేనంత గొప్ప సైన్యమును ఎదుర్కొన్నారు. గాని దేవుని ప్రవక్త వారితో భయపడకుడి, జడియకుడి, ఎందుకనగా ఈ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించునని చెప్పెను.

ఆ అధ్యాయములోని **12**వ వచనములో యూదారాజైన యెహోషాపాతు జ్ఞానయుక్తమైన ప్రార్థనను దేవుడు సమర్పించియున్నాడు: "మా దేవా, నీవు వారికి తీర్పు తీర్చవా? మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తి చాలదు, ఏమి చేయుటకును మాకు తోచదు; నీవే మాకు దిక్కు అని ప్రార్థన చేసెను".

సంవత్సరముల తరబడి నేను ఈ ప్రార్థనను చదివాను. దీని ద్వారా నేను సులభముగా సహాయము అడిగి దానిని పొందుటకు సహాయపడినది. మన శక్తి సామర్ధ్యములకు మించిన దానిని చేయుటకు, మనవలన వీలుపడని కార్యములను జరుగునట్లు తరచుగా మనము

గిరగిరా చక్రము త్రిప్పుతూ దానిని చేయుటకు ప్రయత్నిస్తాము. అంతేకాకుండా మనకు తెలియని దానిని గూర్చి తెలిసినట్లు ఎంతగానో నటిస్తాము. ఈ కష్టతరమైన వాటిని నేను "పరిశుద్ధాత్ముడా, ఈ కఠినమైన కార్యములు చేయుట నాకు చేతకాదు, ఒకవేళ నేను చేసినా ఏ సహాయము లేకుండా నేను చేయలేను కాబట్టి నీవే నాకు సహాయము చేయుము" అని చెప్పే సులభమైన మార్గమును కనిపెట్టినాను.

గర్వమనునది భయంకరమైన రాక్షస స్వరూపము గలదై మనము సహాయము అడుగకుండా మనకు అడ్డుపడేదిగా ఉన్నది. మనందరము స్వతంత్రముగా మరియు స్వయం సంతృప్తిగల వారిగా ఉండాలని కోరుకుంటాము. మనుష్యులమైన మనందరము ఎన్నోరకాల బలాలు కలిగి ఉన్నప్పటికినీ ప్రతివానిలో ఏదో ఒక బలహీనత కలిగినవారమై, ఎల్లప్పుడు సహాయము అవసరమైన వారముగా దేవుడు మనలను సృష్టించినాడు.

మనము ఎల్లప్పుడు సంపూర్తిగా దేవునిపై ఆనుకొనవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు. నిజముగా విశ్వాసమంటే అదేనండి. కొలొస్స **1:4**లో విశ్వాసమునకు నిర్వచనమును ఇంగ్లీషు భాషాంతరములలో ఒకటై విశదీకరించబడిన బైబిల్ నందు "యేసుప్రభువునందు సంపూర్ణ నిశ్చయతను కలిగిన వారముగా ఆయనపై సంపూర్తిగా ఆనుకొనుటయని" చెప్పబడినది. ఆ లేఖనభాగమంటే నాకెంతో ఇష్టము.

దేవుని చిత్తములో మనము జీవించాలంటే మనము దేవునిపై ఆనుకొనవచ్చును. మన స్వంత శక్తి క్రింద ఉండి ఆయన చిత్తములో నిలిచేందుకు ప్రయత్నము చేయుటకూడా ఎంతో కష్టమైనది. "ప్రతిదినము మనము ఏమి చేయవలసియున్నదనే సంగతి నూటికి నూరుశాతము నిశ్చయముగా ఎరిగియున్నామని" సహితము మనలో చెప్పనివారు ఎవరు? ఒకడు తాను చేయబోవునవి హృదయములో యోచించుకొనును. యెహోవా వాని నడతను స్థిరపరచును" (సామెతలు **16:9** చూడండి).

సరియైన తీర్మానము చేసుకొను నిమిత్తము నీకు తెలిసిన సమస్తమును నీవు చేయవచ్చును. నీవు చేయునది సరియైనది కావచ్చును గాని దానిలో దోషముండే అవకాశమున్నది. నీవు సరియైన వాడవని, నీవు చేయునది సరియైనదని నీవెలా తెలుసుకొనగలవు? తెలుసుకొనుట నీవలన కాదు. ఆయన చిత్తములో నీవుండు నిమిత్తము నీవు దేవునియందు తప్పక నమ్మకముంచవలెను. నీముందు ఉన్న కరుకైన లేక వంకర మార్గములను సరాళముచేయు నిమిత్తము, జీవమునకు నడిపించు ఇరుకైన సంకుచిత మార్గములో నిన్ను నడిపించుటకు, నాశనమునకు పోవు వెడల్పైన విశాల మార్గములోనుండి నిన్ను తప్పించు నిమిత్తము నీవు తప్పక దేవునియందు నమ్మకముంచవలెను (మత్తయి **7:13** చూడండి).

"దేవా, నీ చిత్తము నా జీవితములో నెరవేరునుగాక" అని మనము ప్రార్ధించవలసిన అవసరమున్నది. ఎక్కడో ఒక మార్గమున, ప్రజలలో కొందరు "నీ చిత్తము సిద్ధించును గాక!" అని మనము ఎన్నడూ ప్రార్ధన చేయవద్దని చెప్పే సిద్ధాంతమును విస్తరింపజేస్తారు (లూకా 22:42 చూడండి). కాని లూకా 22:42లో "నీ చిత్తము సిద్ధించును గాక అనియు" చేయుటకు "నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా భూమిమీద నెరవేర్చినానని" చెప్పినాడు (యోహాను 17:4-5చూడండి).

నాజీవితంలో కొన్నింటిని గూర్చి దేవుని చిత్తమేమిటో నేనెరిగియున్నాను, గాని సమస్తమును గూర్చి నాకు తెలియదు. కాబట్టి ఆయన చిత్తములో నన్నుంచుటకు ఆయనయందు నమ్మకముంచి, ఆయన చిత్తము జరుగునట్లు నేను ఆయనకు ప్రార్ధన చేయుచూ నా జీవితమును ఆయనకు సమర్పించుకొనుట ద్వారా విశ్రాంతిలో మరియు సమాధానములో నిలచియుండుటను నేను నేర్చుకొంటిని. నిర్దిష్టమైన తీర్మానము చేయు సమయాలలో దేవుడు నాలో పనిచేయుచున్నప్పుడు నేను దీనిని నేర్చుకొన్నాను. "దేవా, ఒక వేళ నేను ఏమైనా తప్పుచేస్తే?, ఒకవేళ నేను ఏమైనా దోషముచేస్తే? ఒక వేళ నిన్ను కోల్పోయినట్లయితే, దేవా!" అని మిక్కిలి దుఃఖపడినాను.

"జాయిస్, నీవు ఒకవేళ నన్ను కోల్పోయినట్లయితే నిన్ను కనుగొందునని" ఆయన చెప్పినాడు.

ఆనుకొనుటయనునది మంచిదైయున్నది. మనము ఎప్పుడైనా కొద్దిగా ఆశించినప్పుడు దానినిమిత్తము ఏ ఒకదానిపై లేక ఎవరో ఒకరిపై ఆనుకొనుటకు అలవాటుపడవద్దు! దేవునిపై ఆనుకొనుటను ఎంచుకొనుటయే అన్నింటిలో శ్రేష్టమైనది. ఎవరైతే వారిజీవితాలను ఆయనకు సమర్పిచుకొని ఆంయనపై ఆనుకొనినారో వారి జీవితాలలో ఆయున నమ్మకస్తునిగా ఋజువుపరచునట్లు బైబిలునందు వ్రాయబడినది.

# 6

# దైవిక సహాయకుడు

ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు భోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును **(యోహాను 14 :26)**

మనము ఇబ్బందులలో ఉన్నప్పుడు దైవసహాయుడైన పరిశుద్ధాత్ముని నుండి, సహాయము పొందిన సంగతులు లెక్కించనన్ని ఉన్నవి. పరిశుద్ధాత్ముడు చాలా మంచివ్యక్తి; ఆయన మార్గములను మన జీవితములోనికి లేక మన దినచర్యలోకి బలవంతముగా నెట్టడు. ఒకవేళ ఆహ్వానము ఇచ్చినట్లయితే, ఆయన వెంటనే స్పందించగలడు, గాని ఆయన తప్పక ఆహ్వానించబడాలి.

త్రిత్వములో మూడవ వ్యక్తిగా, పరిశుద్ధాత్ముడు వ్యక్తిత్వము కలిగియున్నాడు. ఆయన నొచ్చుకొనగలడు మరియు దుఃఖపడగలడు. ఆయన గొప్ప మర్యాదస్తునిగా తప్పక చూడాలి. నమ్మిన వారందరిలో ఆయన నివసించుచున్నాడని ఒకసారి మనమర్ధము చేసుకొనినప్పుడు, తన గృహములో నివసించుచున్నాననే భావము ఈయనకు కలిగేటట్లు మనము సమస్తము చేయవలెను.

పరిశుద్ధాత్ముడు అన్నివేళలా అందుబాటులో ఉన్నాడు. యాంప్లిఫైడ్ ఇంగ్లీష్ బైబిల్‌లో ఆయన మన ప్రక్కనే నిలబడియున్నాడని వ్రాయబడినది. ఆ మాట అంటే నాకు చాలా ఇష్టము ఎందుకంటే సమస్త విషయములలో నాకు ఏదైనా సహాయము అవసరమైనప్పుడు అన్నివేళలో ఆయన నాప్రక్కనే నిలబడియున్నాడని నేను భావించేదానిని. ఒక్క నిమిషం దానిని గూర్చి ఆలోచించండి, అది ఎంతో ఆకర్షితమైన ఉత్సాహమునిచ్చును. "దేవా, నాకు సహాయము" చేయుమని చేసే శక్తివంతమైన ప్రార్ధనలలో ఒకటైయున్నది.

పరిశుద్ధాత్ముడు మనప్రక్కనే నిలబడి మనకు అవసరమైన ఏపరిస్థితిలోనైనా మనకు సహాయము చేయుటయేకాకుండా, సూచనలు సలహాలు ఇచ్చేందుకు ఆయన మనకు అందుబాటులో ఉన్నాడు. పరిశుద్ధాత్ముని సలహాలు అడుగుటకు బదులుగా మనము తరచుగా మన స్నేహితుల దగ్గరకు ఎన్నిసార్లు పరుగెత్తలేదు? ఆయన మనజీవితాలను నడిపించాలని మనకు త్రోవ చూపాలని మరియు మనకు సరియైన మార్గములు చూపించాలని ఆశపడుచున్నాడు. మనము ఆయనను సలహా అడిగినప్పుడు అది ఆయనను ఘనపరచును.

ఎదిగి పెద్దవారైన నా పిల్లలు నన్ను సలహాలు అడిగనప్పుడు నేనెంతో ఘనముగా భావిస్తాను. ఆ సలహాలను వారు పాటించినప్పుడు ఇంకా ఘనముగా ఎంచుకొంటాను. నా మనస్సులో ఎల్లప్పుడు నా పిల్లలకు ఆసక్తి కలిగించే శ్రేష్ఠమైన సంగతులనే కలిగియుండి, అవి వారికి సహాయపడతాయనే స్థిరమైన విశ్వాసమును నేను కలిగియుండకపోతే వాటిగూర్చి ఎన్నడును వారికి నేను తెలియజెప్పను. మనుష్యులమైన మనమే ఆరీతిగా చేసినట్లయితే, ఆ పరిశుద్ధాత్ముని వైపు మనము తిరిగినయెడల ఆయన మనకు ఇంకెంత అధికముగా జేయును?

అనేకులైన ప్రజలు తమ జీవితాలలో వారి సమస్యలకు ఎన్నటికిని జవాబులు పొందలేకపోతున్నారని నేను భావిస్తున్నాను. ఎందుకనగా వారు సలహాలు మరియు అభిప్రాయముల నిమిత్తము సరికాని ఆధారములను వెదకుచున్నారు.

## పరిశుద్ధాత్ముడు ఏ విధముగా ఆలోచనలు లేక సలహాలిచ్చును

యోహాను **14:26**లో పరిశుద్ధాత్ముడు ఆదరణకర్త లేక సహాయకుడు లేక సలహాలిచ్చువాడు అని ఇంతకుముందే మనము చూసినాము. అయితే సలహాలు మరియు ఆలోచనల నిమిత్తము మీరు ఆయన యొద్దకు వెళ్లుటకు మీకిష్టముండక పోవచ్చును ఎందుకనగా ఆయన యొద్దనుండి ఏ విధముగా వినాలో మీకు తెలియదు కాబట్టి మీరు వినకపోవచ్చు. ఆయన మనతో ఏవిధంగా మాట్లాడుతాడు?

దేవుడు తన ప్రజలను నడిపించే గొప్ప మార్గములలో మనస్సాక్షి ద్వారా నడిపించే మార్గము ఒకటైయున్నది. మరొక విధముగా చెప్పినట్లయితే మన అంతరంగములో మనకు సత్యమేమిటో లేక అసత్యమేమిటో మనమెరిగియున్నాము. ఇది శరీర సంబంధమైన తెలివి లేక మేధస్సును మించిన లోతైన స్థాయి. ఇటువంటి ఈ జ్ఞానమును ఆత్మలో కలిగియుండినప్పుడు మనము సమాధానమును లేక అసమాధానమును కలిగియుంటాము, ఈ సమాధాన లేక అసమాధానములను బట్టి మనము ఏమి చేయవలెనని మనమెరుగుదుము.

నేను ఒకసారి ప్రాముఖ్యమైన ఒక తీర్మానమును చేసుకొనవలసిన అవసరమున్న ఒక స్త్రీతో మాట్లాడినాను. తన స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు సలహాలిస్తున్నారు గాని తన అంతరంగములో ఏది సరియైనదని తెలుసుకొనవలసియున్నది. ఎందుకనగా దానిలో నివసించవలసిన వ్యక్తి ఆమెయే. ఆమెకు ఒక వ్యాపారమున్నది. ఆ వ్యాపారమును జీవితాంతము వరకు చేసికొనవచ్చును గాని ఆమె దానిని విడిచిపెట్టి తన పిల్లలతో ఇంట్లో గడపాలని ఆశపడుచున్నది. అయితే ఇది తన ఆర్థిక పరిస్థితులలోను, వ్యక్తిగత జీవితములోను ఎంతో మార్పు తీసుకొనివచ్చి తన భావోద్రేకములపై ఎంతో ప్రభావము చూపగలదు. అందునుబట్టి ఇతరుల సలహాలు మరియు ఆలోచనలను మించియున్న మరొక ఉన్నతమైన ఆధారము నుండి తనకు ఏది మంచిదని తను ఏది చేయవలెనని సలహాలు ఇచ్చే వారు కావలసియున్నది.

ఈ స్త్రీ తన బంధువురాలితో కలసి ఒక సదస్సుకు వెళ్లినది. ఆ సదస్సు ఆఖరి దినములలో ఆమె కూర్చుని దేవునిని స్తుతించుచూ ఆరాధించుచూ మరియు ప్రసంగీకులనుండి వెలువడే వర్తమానమును వినుచుండగా ఆమె హృదయములోనికి సమాధానము వచ్చి, తను తన వ్యాపారమును మూసివేయాలని తెలుసుకొనగలిగింది. సందర్భము వచ్చినపుడు ఆమె ఆక్షణములో నేను సరియైన దానిని తెలుసుకొన్నానని చెప్పినది. దీనినిగూర్చి ఇంతకు మునుపెన్నడూ లేని విధముగా ఆ క్షణములో ఆమె సమాధానము కలిగియున్నది.

ఎంతమంది ప్రజలు ఎన్ని విషయాలు చెప్పినా మన జీవితాలలో కొన్ని సంగతులలో ఎటువంటి ప్రభావముండదు అనేది ఆశ్చర్యమును కలిగించుచున్నది, గాని దేవుడు ఏదైనా చెప్పినప్పుడు మనము సంపూర్ణ వ్యత్యాసమును అనుభవించగలము. స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు జీవితాలలో సమాధానమును ఇయ్యలేరుగాని దేవుడు ఇయ్యగలడు.

దేవుడు మనతో మాట్లాడే మరొక మార్గము ఏమనగా ఆయన తన వాక్యముతో మాట్లాడుతాడు. మనము దేవునినుండి నిర్ధిష్టమైన జవాబు నిమిత్తము ఎదురుచూస్తూ ఆయన వాక్యమును చదువుచుండగా లేఖనములలో నుండి మన హృదయాలతో తిన్నగా మాట్లాడే భాగమును చదివినప్పుడు మనము ఏమి చేయవలెనో తెలుసుకుంటాము.

ఏదైనా తీర్మానములలో లేక సంభాషణలలో పరిశుద్ధాత్ముని నడిపింపు కొరకు ఆయనను అడిగిన సందర్భములు అనేకములున్నవి. వాటియందు ఎటువంటి ప్రత్యేకమైన నడిపింపును నేను గ్రహించనప్పటికిని, వాటిగుండా నేను వెళ్లినప్పుడు ఆయన నన్ను నిశ్చయముగా నడిపిస్తున్నాడని నేను నమ్ముచుంటిని. నా బోధలు మరియు నా ప్రసంగాలే వాటికి ఉదాహరణలు. నేనెప్పుడు ప్రణాళికలు వేసుకుంటాను గాని దేవుడు తన ఆత్మతో నన్ను నడిపించునట్లు నేను ఆయనపై ఆనుకొని ఉంటాను. తరచుగా నేను నోరు తెరచి ఒక సంగతి చెబుతూ ఆలోచిస్తుండగానే అదే సమయములో ఇంతకుముందు నేను ప్రణాళిక చేయని వేరొక

మార్గముగుండా వెళ్లుట కనుగొనెదము. ఇది సంపూర్ణముగా లేఖనానుసారమైన విధానమే. సామెతలు **16:1**లో "హృదయాలోచనలు మనుష్యుని వశము, చక్కని ప్రత్యుత్తరమిచ్చుటకు యెహోవావలన కలుగును" అని చెప్పబడుటను మనము చూడగలము.

తరచుగా మనము నమ్మేది దేవుని నడిపింపేనని మనము విశ్వసించుటయనునది మనకు చాలా కష్టముగా నుండును. ఇదేదో మనము ఆయనయందు అపనమ్మకముంచుట కాదుగాని ఆయనయొద్దనుండి మనము వినుటకు కావలసిన మన శక్తి సామర్థ్యములయందు అపనమ్మకముంచుతున్నాము. తుదకు విశ్వాసముతో నేనొక అడుగువేయాలని కనుగొని మరియు అట్లు ఒక అడుగు ముందుకు వేసినప్పుడు అనుభవము ద్వారా పరిశుద్ధాత్ముని నాయకత్వమును గుర్తించుటను నేను కనుగొంటాను.

"బయటికి వచ్చి తెలుసుకో" అనే మాటలను నేను ఎల్లప్పుడు చెబుతుంటాను. పరిశుద్ధాత్ముని నడిపింపు ప్రకారము నడవాలని మనము నేర్చుకొనుచున్నప్పుడు, మనము కొన్ని తప్పిదములు చేసేటట్లు బంధించబడతాము గాని దేవుడే ఆ తప్పిదములను మనము తెలుసుకొనేటట్లు చేసి వాటినుండి మనలను సరియైన మార్గములో పెట్టేందుకు మనకు ఎల్లప్పుడు సహాయము చేస్తాడు.

దేవునిచేత నడిపించబడుటను నేర్చుకునే క్రమమునకు మరియు చిన్న చంటి బిడ్డలు నడకను నేర్చుకునే క్రమమునకు ఎటువంటి వ్యత్యాసము లేదు. వారందరూ ఆ క్రమములో క్రింద పడతారు గాని వాళ్లు తిరిగి లేచి మరలా మరలా ప్రయత్నించినంతకాలము తుదకు నడకను నేర్చుకొనుట మాత్రమేకాకుండా పూర్తిగా వేగముతో పరుగెత్తగలరు.

యాకోబు వ్రాసిన పత్రిక మొదట అధ్యాయము శ్రమలను మనము ఏ విధముగా ఎదుర్కొనవలెనని వివరించి చెప్పుటతో ప్రారంభించబడినది. సమస్యలను ఎదుర్కొనుటకు సహజ సిద్ధమైన మార్గములు కలవు గాని వాటిని ఎదుర్కొనేందుకు ఆత్మీయ మార్గములు కూడా కలవు.

> మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు. అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను సందేహించువాడు గాలిచేత రేపబడి ఎగిరిపడు సముద్ర తరంగమును పోలియుండును **(యాకోబు 1:5-6).**

మీలో ఎవనికైనను శ్రమలున్నయెడల అతడు ఏమి చేయవలెననే విషయమును దేవునిని అడుగవలెనని" ఇక్కడ యాకోబు చెప్పుచున్నాడు. నీవు చేసిన మనవికి వెంటనే నీకు ఉత్తరము

రాకపోవచ్చును గాని నీవు నీ పనిలో వెళ్లుచున్నప్పుడు నీ ద్వారా జ్ఞానము పనిచేయు చుండుటను నీవు కనుగొనగలవు. అదే దైవికమైనది మరియు ప్రకృతిరీత్యా నీకు అర్థము కానిదైయున్నది.

కీర్తనాకారుడు కీర్తనల **23:2**లో పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండజేయుచున్నాడు. శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడని చెప్పుచున్నాడు. మరొక విధముగా చెప్పినట్లయితే, మనము దేవునిని వెదకినప్పుడు ఆయన ఎల్లప్పుడు మనలను శాంతికరమైన స్థలములకు మరియు క్షేమకరమైన ప్రదేశములకు నడిపించును.

"అడుగుడి" అని యాకోబు చెప్పిన మాటను గమనించండి. మనందరము తరచుగా ఎటువంటి సహాయమును పొందుకొనుటలేదు. ఎందుకనగా మనము ఎవరిని అడుగుటలేదు. పరిశుద్ధాత్ముడు ఎంతో ఉన్నతమైన వ్యక్తియని మన పరిస్థితులలోకి ఆహ్వానించబడు నిమిత్తము ఆయన వేచియున్నాడని మనము జ్ఞాపకముంచుకొనవలెను. లేనియెడల ఆయన మన స్వచిత్తమును భంగపరచును. మనమేదో అనుకొనుచున్నాము మరియు తలంచు కొనుచున్నామని చేయుట కాదుగాని మనము తప్పక అడుగవలెను.

పోరాటములు మరియు యుద్ధములు మనలోపల రేకెత్తే మన భోగేచ్ఛలనుండియు మరియు దుష్టత్వము నుండి పుట్టుచున్నవని యాకోబు **4:1-6** వచనములలో మనకు బోధించుచున్నది. మనము ఇతరులు కలిగియున్నదానినిబట్టి అసూయపరులముగా మరియు దురాశపరులముగా ఉంటాము. అప్పుడు మన ఆశల నెరవేర్పు జరుగవు ఎందుకనగా మనము వాటిని పొందేందుకు అన్యాయ మార్గములలో వెళ్లుచున్నాము. ప్రజలు అసూయతో మండుచున్నప్పుడు వారి ఆశల పట్ల సంతృప్తి పొందలేకపోవుచున్నారు కాబట్టి వారు యుద్ధములు మరియు పోరాటములు చేయుచున్నారని యాకోబు చెప్పుచున్నాడు. యాకోబు స్పష్టముగా "మీరాశించుచున్నారు గాని మీకు దొరుకుట లేదు, ఎందుకనగా మీరు దేవుని అడుగనందున మీకేమియు దొరుకుట లేదని" వివరించి చెప్పాడు (**2**వ వచనం). స్ట్రాంగ్స్ కాంకార్డెన్స్ నిఘంటువులో "అడుగుట" అని అనువాదము చేయబడిన మాటకు గ్రీకు భాషలో "అడుక్కొనుట / భిక్షమెత్తుట, దానికొరకు మొర్రపెట్టుట, బ్రతిమాలుకొనుట, ఆశించుట, ప్రార్థించుట, అవసరమైయుండుట" అని అర్థమిచ్చునట్లు వివరించబడినది. మనము సాధారణముగా లేక సులభముగా అడిగినప్పుడు దేవుడు సమస్తమును ఇచ్చిన యెడల, వాటిలో కొన్నింటిని తిరిగి తీసుకొను నిమిత్తము మనము ఆయనను అధికముగా బ్రతిమాలినట్లు ప్రయత్నము చేస్తాము! దేవుడు మన పరిశుద్ధ ఉద్దేశములకు మరియు మన మనోభావముల రెండింటికి స్పందిస్తాడు. మనమాశించే సంగతులనుగూర్చి యాకోబు "మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరుకుట లేదు" అని చెప్పినాడు.

యాకోబు దీనంతటి సారాంశమును 6వ వచనములో "దేవుడు, ఎక్కువ కృపనిచ్చును" చెప్పి ముగించాడు. యాకోబు "దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును" చెప్పాడు.

**1** పేతురు **5:5**లో దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించునని వ్రాయబడినది. తరచుగా మనందరము ఏదో జరుగుతుందని ప్రయత్నిస్తాము గాని మనందరము భంగపాటుచెందుతున్నాము. అది ఆలాగున ఎందుకు జరుగుతుందంటే మనము మనపై ఆనుకొనుట లేక ప్రకృతి సంబంధమైన మరొక దానిపై ఆధారపడుటవలన జరుగును. మనము పరిశుద్ధాత్మ దేవునియొద్దకు రాకపోవుటను బట్టి పరిశుద్ధాత్ముడు కోపపడును మరియు దుఃఖపడును. కాబట్టి పరిశుద్ధాత్ముడు మనకు సహాయము చేయుటకు బదులుగా ఆయన మనలను ఎదిరించును లేక మనలను అడ్డగించును.

ఆలోచనలు మరియు సహాయము నిమిత్తము దేవునిని వెదకుట యొక్క ప్రాముఖ్యతకు సంబంధించి అర్ధము చేసుకొనుటను సంపాదించుకొనుటకు నీకు సహాయము చేయు నిమిత్తము ఈ క్రింది లేఖనభాగములను పరిగణించుము.

> "దుష్టుల ఆలోచనచొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటన కూర్చుండక" వాడు ధన్యుడు (సంతోషము, ధన్యత మరియు అభివృద్ధిని అపేక్షించు) (కీర్తన **1:1**).

> అన్యజనముల ఆలోచనలను యెహోవా వ్యర్ధపరచును. జనముల యోచనలను ఆయన నిష్ఫలములుజేయును. యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును. ఆయన సంకల్పములు తరతరములకు ఉండును" (కీర్తనలు **33:10-11**)

> అయినను వారు ఆయన కార్యములను వెంటనే మరచిపోయిరి. ఆయన ఆలోచనకొరకు కనిపెట్టుకొనకపోయిరి. అరణ్యములో వారు బహుగా ఆశించిరి. ఎడారిలో దేవుని శోధించిరి. వారు కోరినది ఆయన వారికిచ్చెను. అయినను వారి ప్రాణములకు ఆయన క్షీణత కలుగజేసెను (కీర్తనలు **106:13-15**).

విశ్వాసులలో మరియు అవిశ్వాసులలో గొప్ప జనసమూహములు అరణ్యములో ఇశ్రాయేలు ప్రజలు చేసినట్లు చేయుదురు. వారు తమ సొంత మార్గముల నిమిత్తము అధికారముతో కోరుతూ, అభివృద్ధి కొరకై దేవుడు కలిగియున్న ఆయన ప్రణాళికల కొరకు కనిపెట్టుటకు వారికి ఓపికలేదు. దేవుడు వారికి సహాయము చేయాలని ఆలోచన చెప్పాలని వారు కోరుకొనుట లేదు; వారే దేవునికి సలహాలు ఇవ్వాలని సహాయము చేయాలని కోరుతున్నారు. వారు దేవుడు ఏమి చేయాలని దేవునికే చెప్పుటకు ప్రయత్నము

చేయుచున్నారు. అందునుబట్టి దేవుడు దానిని జరుగకుండా చేసినప్పుడు వారు అసహనమును పొందుతున్నారు.

ఈ సంగతే ప్రస్తుత దినములలో జీవించుచున్న ప్రజలలో అసంతోషమునకును మరియు అసంతృప్తికిని మూలకారణమాయెను. దేవుడు మనలను ఆయన కొరకు సృజించిన యెడల మనము చేయబడని విధముగా జీవించాలని ప్రయత్నిస్తే, మనము నిత్యము ఎట్లు నింపబడగలము?

## పరిశుద్ధాత్ముడు మనలను ఆదరించును

> కనికరము (జాలి, దయ) చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు (ఆధారభూతుడు), మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక.
>
> దేవుడు మమ్మును ఏ ఆదరణతో (ప్రోత్సాహము మరియు ఓదార్పు) ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో (ఓదార్పు మరియు ప్రోత్సాహం) ఎట్టి శ్రమలలో (విపత్తులు మరియు శోధనలు) ఉన్నవారిసైనను ఆదరించుటకు శక్తిగలవారముగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించు (ఓదార్పు మరియు ప్రోత్సాహం) చున్నాడు (**2 కొరింథీ 1:3-4**).

మనకు అవసరమైనప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మనలను ఆదరించుటద్వారా మనకు సహాయము చేయాలని కూడా ఆయన ఆశపడుచున్నాడు. నీవు మరియు నేను నిరుత్సాహ పడినప్పుడు, గాయపరచబడినప్పుడు మరియు ఏదైనా నష్టమును అనుభవించుచున్నప్పుడు ఆదరించబడవలసిన అవసరముండవచ్చును. సాధారణముగా మనమలసిపోయినప్పుడు మరియు మన జీవితాలలోని మార్పులు లేక పరిణామంచెందుచున్న సమయాలలో మనకు ఆదరణ అవసరమైయుండవచ్చును. మనమేదో ఒక మార్గములో విఫలమైనప్పుడు కూడా మనమాదరించబడవలసియున్నది.

ఇంతకుముందు తెలియపరచినరీతిగా నిజానికి పరిశుద్ధాత్ముడు ఆదరణకర్తయని పిలువబడును. ఆయనకున్న వివిధ నామములు లేక పేర్లు ఆయన గుణమును వర్ణించును. ఆ నామకరణములు ఆయన చేయుపనిని లేక కనీసం విశ్వాసులకు ఆయన ఏమి చేయాలని ఆశపడుచున్నాడనియు బయలుపరచును. మనము ఆయన సహాయమును పొందుటకు ఇష్టపడినయెడల ఆయన మనకొరకు గొప్ప మొత్తములో సహాయము చేయుటకు ఇష్టపడుచున్నాడు.

నాకు ఆదరణ అవసరమైనప్పుడల్లా నా భర్త నన్ను ఆదరించకపోవుటవలన అనేక సంవత్సరములు నేను నా భర్త మీద ప్రతిరోజు కోపపడేదానను. నా భర్త దానికొరకు ప్రయత్నము చేసియున్నాడని ఖచ్చితముగా నేను చెప్పగలను గాని డేవ్ నన్ను ఆదరించుటకు దేవుడు అనుమతించలేదని ఇప్పుడు గ్రహించగలిగినాను. ఎందుకనగా ఆ ఆదరణ కొరకు నేను దేవుని దగ్గరకు వెళ్లవలసినదానను, నేను దేవుని దగ్గరకు వెళ్లి కేవలం నన్ను ఆదరించమని అడిగియుండిన యెడల ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా నాకు ఆదరణ అనుగ్రహించియుండు.

మన కొరకు ప్రజలు నిర్దిష్టమైన కొంత మొత్తము వరకే పనిచేయుటకు దేవుడు అనుమతించును గాని దానికి మించి అధికమొత్తమునకు అనుమతించడు. మనకు అతి సమీపముగా ఉండే మన ప్రజలే అన్నివేళలా మనకు అవసరమైన సమస్తమును మనకనుగ్రహించలేరు. దేవుడు మాత్రమే చేయగలిగిన దానిని ఇతరులు చేయాలని మనమాశించినప్పుడు, మన ఆశలు యుక్తముకాని స్థలములో పెట్టుటనుబట్టి మనమెల్లప్పుడు నిరుత్సాహపడుచున్నాము.

దేవుడిచ్చే శ్రేష్టమైన ఆదరణను మించిన ఆదరణ మరొకటి లేదు. వాస్తవానికి మనకవసరమైన దానిని మనుష్యుడు ఎన్నటికిని ఇవ్వలేడు గాని దేవుడు తనంతటతానే తరచుగా మనుష్యులను వాడుకొనుట ద్వారా ఆయన మనలను చేరుతున్నాడు. దేవుడే తనంతటతాను ఈవిధముగా చేయుచున్నాడు.

ప్రజలు ఒకరినొకరు ఆదరించుకొనగలరని మరియు ఆ విధముగా ఆదరించవలెను గాని నిజమైన ఆదరణకు ప్రధాన ఆధారము దేవుడు మాత్రమే. కొన్ని పరిస్థితులలో దేవా నన్నాదరించుమని నేనడుగవచ్చును. దేవుడు నన్నాదరించుటకు సరియైన వ్యక్తిని కలిగియుండవచ్చునేమో లేక ఆ వ్యక్తి నన్ను పిలువవచ్చునేమో గాని ఇదంతయు ఏర్పాటు చేసి దీనిని జరుగునట్లు చేసేది మాత్రము దేవుడేయని ఇంకనూ నేను ఎరిగియుండవలెను.

మనము ప్రజలను సహాయము చేయమని అడిగినప్పుడు వారు తరచుగా సహాయం చేయలేని శక్తిహీనులుగా కనబడెదరు గాని మనము దేవునిని సహాయము అడిగినప్పుడు దేవుడు ప్రజలను శక్తితో నింపి మరియు ఆయన వారి ద్వారా పనిచేయును.

దేవుని వాక్యము మనలను ఆదరించును. ఆదరణ నాకు అవసరమైనప్పుడు నేను అనేకసార్లు బైబిలు యొద్దకు పరుగెత్తాను. నాకు అధికప్రోత్సాహము అవసరమైనప్పుడు నాకు ఇష్టమైన లేఖనభాగములను నేను చదివి వాటిని ధ్యానిస్తాను.

కీర్తనలు **23**వ అధ్యాయము అనేకులకు ఇష్టమైన లేఖనభాగము మరియు మంచి ఉదాహరణయైయున్నది. ఔను దేవుని వాక్యము ఆదరించగల సామర్థ్యమును మోసుకొని వెళ్లగలదు. ఎంతకాలమైతే మన హృదయాలలో ఆయన వాక్యమును దాచుకుంటామో లేక

ఎంతకాలము మనము ఆయన పరిశుద్ధ గ్రంథమైన బైబిలును చదువుతామో అంతకాలము మన కష్టసమయాలలో మనమెల్లప్పుడు ఆదరణను కనుగొనగలము. పౌలు రోమా **15:4**లో "ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" అని చెప్పియున్నాడు.

ఒక సమయంలో విభిన్నమైన అనేక ఆధారములనుండి విరుద్ధమైన తీర్పులు తీర్చే వ్యక్తిగా ఉన్నాను. కొన్నిసార్లు కష్టాలు వచ్చినప్పుడు అవి అనేకమైనవిగా వచ్చేవి. ఇటువంటివి జరిగినప్పుడల్లా సాతాను నాపై దండెత్తుతున్నాడని అవి ఎల్లప్పుడు నాకు సూచనలు చేయును. అనుభవము ద్వారా నా విశ్వాసములో నేను స్థిరముగా నిలచియుండుటను నేనెరిగియున్నాను. ఎందుకనగా నేను ఆ విధముగా చేయుట వలన సాధారణముగా అపవాదిని దీర్ఘకాలము వేచియుండునట్లు చేస్తున్నాను. నేను ఏమి నేర్చుకొన్నానంటే నేను స్థిరముగా మరియు కదలని దానిగా ఉన్నట్లయితే శత్రువైన సాతాను వెంటనే తాను సమయము వృధా చేస్తున్నానని తెలుసుకొనగలడు.

కష్ట సమయాలలో నేను బాధ పరచబడుటలేదని దీని అర్థము కాదు గాని, నిజానికి నేను బాధపరచబడి మరియు ఆదరణ అవసరమైనదానిగా ఉన్నాను. అటువంటి సమయాల్లో నేను లేఖనభాగములను తీసుకొని వాటిని చదివినాను. అంతేకాకుండా నేను వాటిని ధ్యానించి మరియు ఇతరులను గూర్చి ఆలోచించినాను.

కీర్తనలు **20:6**లో దావీదు "యెహోవా తన అభిషిక్తుని రక్షించునని నాకిప్పుడు తెలియును" అని వ్రాసాడు. నన్ను గూర్చి ప్రజలు విరుద్ధమైన మాటలు చెప్పుకొనుటను నేను వినినప్పుడు నాకు కలిగిన కఠినమైన విభ్రాంతినుండి నేను కోలుకొనుచూ ఉన్నటువంటి రెండు దినముల కాలవ్యవధిలో నేను పలుమార్లు ఈ లేఖన భాగమును నాయంతరంగమునకు నేను చెప్పుకొంటిని. అది నన్ను ఆశ్చర్యపరచలేదు ఎందుకనగా అపవాదిని నేనెరుగుదును మరియు ప్రజలు ఎటువంటి వారో దానిని కూడా నేనెరుగుదును. ప్రజలు వెంటనే గానీ లేక కొంతకాలానికి గానీ దేవుని ప్రేమను తగినంతగా పొందుకొని ఇతరులకు తీర్పు తీర్చుటను ఆపివేస్తారని నేను ఊహించి నేనెల్లప్పుడు నిరీక్షణ కలిగియుంటాను.

నాపని చేసుకొనుటకే నాకు సమయం లేక నేను పనిఒత్తిడితో ఉన్నాను గాని ఇతరుల పనిలో తలదూర్చుటకు నాకెక్కడ సమయముంటుందని నేనెల్లప్పుడు చెబుతుంటాను. ఈ విషయములో అన్నివేళలా నేను అంత బలవంతురాలిని కాదు. ఈ విషయములో నేనెంతగానో ఎదగవలసి యున్నది. ఒకసారి నేను తప్పులు కనుగొని విమర్శించే దానిగా మరియు తీర్పుతీర్చే విధముగా ఉన్నాను. కాబట్టి నేను సత్యముతో "అక్కడా, అది దేవుని కృపవలన జరిగిందిలే, వెళ్లండి" అని చెప్పగలను.

ప్రజల దృష్టిలో లేక ఏదో ఒక తరగతిలో / విధానములో ఎవరైనా నేను నా పరిచర్యలో ఉన్నట్లు అధికారములో ఉన్నప్పుడు వారు ఆ స్థానములో నేను నా పరిచర్యలో ఉన్నట్లు ఆ స్థాయిలో లేని ప్రజలకంటే అధికముగా ఎల్లప్పుడు ఏదో ఒక విమర్శ లేక తీర్పులకు సమీపముగా వెళ్తుంటారు. విమర్శ మరియు తీర్పు అనునవి వాటి సరిహద్దులలో వెళ్తున్నట్లు కనబడతాయి కాబట్టి ఆ విధముగా మాట్లాడును. ఈ విషయాలు ఇంకనూ గాయపరచినట్లు కనబడతాయి గానీ యేసుప్రభువు వాటిగుండా వెళ్లాడు కాబట్టి మనము కూడా వెళ్లాలి.

నా జీవితములో దేవుని వాక్యము యొక్క శక్తిని మరలా మరలా అధికముగా అనుభవించినాను కాబట్టి ఆ దేవుని వాక్యమునకు నేనెంతో కృతజ్ఞురాలను. ప్రతివిధమైన శ్రమలలో ఆదరణను సమకూర్చి ఇవ్వగల సామర్ధ్యము దేవుని వాక్యమునకు ఉన్నది.

యెషయా **61:2**లో రాబోయే మెస్సీయా "దుఃఖాక్రాంతులందరిని ఓదార్చునని" ప్రవచించబడినది. కొండమీద ప్రసంగములో యేసుప్రభువు "దుఃఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురని" సెలవిచ్చినాడు. దేవుని ఆదరణ పరిశుద్ధాత్ముని ద్వారా కార్యనిర్వాహకము చేయబడుట ఎంతో ఆశ్చర్యమైనదియను దానిని అనుభవించుటకు సమర్థులగుటకై కేవలము ఒక సమస్య కలిగియుండుట దాదాపుగా అర్థమైనది. ఈ ఆదరణ సాధారణమైన ఆదరణను అన్ని విధములా అన్ని విషయములలో మించియున్నది.

దేవుడే నీ ఆదరణకు ఆధారముగా ఉండును గాక! భవిష్యత్తులో నీవు గాయపరచ బడినప్పుడు ఆయనను ఆదరించమని అడుగుము. నీ హృదయములో మరియు నీ బావోద్రేకములలో ఆయన పని చేసేంతవరకు ఆయన సన్నిధిలో వేచియుండుము. నీ యొద్దకు వచ్చి నీకు సహాయము చేయుటకు నీవు ఆయనకు అవకాశమిచ్చినట్లయితే ఆయన నిన్నెప్పుడు అపజయం పాలు చేయడు.

## పరిశుద్ధాత్ముడు మనలను బలపరచును

> తన (స్వంత) నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు (సమస్త దీవెనలను మరియు దయను నింపేవాడు) కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగాచేసి స్థిరపరచి బలపరచును (**1** పేతురు **5:10**).

పరిశుద్ధాత్ముడు తన సహాయమును మనలను బలపరచువానిగా కూడా ఆయన మనకనుగ్రహించును. నీకు అవసరమైనప్పుడల్లా నీవు తీసుకొనుటకు నీ లోపల సమృద్ధియైన బలమునకు ఆధారమును నీవు కలిగియున్నావని ఒకసారి ఊహించండి. నీవు విడిచిపెట్టేంతగా

నీవు బలహీనపడినప్పుడు, అలసిపోయినప్పుడు లేక నిరుత్సాహపడినప్పుడు కేవలం కొద్ది నిమిషాలు నిలిచియుండుము. కళ్లు మూసుకొని సాధ్యమైతే పరిశుద్ధాత్ముడా నన్ను బలపరచుమని అడుగుము. నీవు ఆయన సన్నిధిలో వేచియున్నప్పుడు తరచుగా దేవుని శక్తి నిజముగా నీలోకి వచ్చుటను నీవు అనుభవించగలవు.

దేవునిని గుర్తించకుండా లేక కనీసం దేవునిని గూర్చి ఆలోచించకుండా మనమేదైనా చేద్దామని చెప్పుట అంత జ్ఞానయుక్తమైనది కాదు. మనము తరచుగా విస్తారమైన కార్యక్రమాలను చేయ తలపెడతాము అయితే మనము వాటిలో బలహీనులముగా మరియు ఓడిపోయిన వారముగా కనుగొంటాము. దేవుడు తన ఆత్మచేత మనలను బలపరచును గాని ఆయన చిత్తములో లేని కార్యముల నిమిత్తము మనలను బలపరచడు! ఏదైనా చేయుటకు మనలను మనము ఒకసారి సమర్పించుకొనినయెడల, మనము చేసిన వాగ్దానమును మనము నెరవేర్చాలని ఆయన మననుండి ఆశించును గనుక ఆయన వాక్యములోనుండి మనకు ఆయన ఇచ్చే సలహా ఏదనగా "మీరు శాంతము కలిగి ఏదియు ఆతురపడి చేయకుండుట ఆవశ్యకము" (అ.కా. **19:36**).

ప్రసంగి **5:1**వ వచనములో లివింగ్ బైబిల్‌లో వ్రాయబడిన మాటలంటే నాకెంతో ఇష్టము.

> నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము; బుద్ధిహీనులు అర్పించునట్లుగా బలి అర్పించుటకంటె సమీపించి ఆలకించుట శ్రేష్టము; వారు తెలియకయే దుర్మార్గపు పనులు చేయుదురు.

అత్యుత్సాహముతో లేక ఆ క్షణమందలి ఆవేశముతో స్వేచ్ఛాపూర్వకముగా ఒక్కక్షణంలో ఏదైనా చేయుటకు ముందు నేను పరిశుద్ధాత్ముని అడుగవలెననే విషయమును నేర్చుకొనవలసి యున్నది. నేను నోరు జారవిడుచుకునే వ్యాధి లేక నోరు పారేసుకునే స్వభావముగలదానను. దానిని బట్టి భావప్రేరితమైన ప్రేరేపణల మధ్య నేను విస్తారముగా వాగ్దానములు చేయుటకు కారణమైనది. అటు తరువాత వాటిని నెరవేర్చుటకు నాకు శక్తి ఎట్లా వస్తుందని ఆశ్చర్యపడేదానను.

నేను నిప్పుల మీద కాల్చబడిన మాంసపువిందు కొరకు కొందరిని ఆహ్వానించేదానను. దానిని సిద్ధపరచుటకు నేను క్రమముగా చేయవలసిన పనంతటిని గూర్చి సణుగుకొనుటకు మరియు ఫిర్యాదు చేయుటకు నాకున్నంత సమయాన్ని గడిపేదానను. ఒక పర్యాయము నేను అనేక ఒప్పందములు చేసుకొని అటుతరువాత వాటినుండి బయటికి వచ్చేందుకు మార్గము నిమిత్తము నాయంతట నేనే అనేక ప్రయత్నములు చేయుట కనుగొంటిని ఎందుకనగా అసలెన్నటికిని వాటిని చేయాలని లేక నెరవేర్చాలని నాకిష్టము లేదు.

నా జీవితములో అనుకూలముగా ఎంతో ప్రభావము చూపిన ఒక ప్రాముఖ్యమైన సత్యమును గూర్చి దేవుడు నాకు కనుపరచినాడు. ఆయన "జాయిస్, నీవు నా అభిషేకమును మరియు శక్తిని మోసుకొని వెళ్లాలని ఆశపడినట్లయితే నీవు తప్పక నీ విచ్చిన మాటలను నెరవేర్చవలెను. నీవు నూతన వాగ్దానములు చేయుటకు ముందు నీవిచ్చిన వాగ్దానములను నెరవేర్చి, ఆలోచించుటను నేర్చుకొని ప్రార్థించి మరియు యోచించుకొనుము అని చెప్పినాడు. ఆయన దీనిని నాకు స్పష్టముగా తెలియపరచినాడు. ఒకసారి నేను ఒప్పందము చేసికొనిన తరువాత నేను దానిని నెరవేర్చాలని మరియు దానిని నేను సత్‌ప్రవర్తనతో వెంబడించాలని నానుండి దేవుడు ఆశిస్తాడు.

ప్రసంగి **5:4-7**లో మనము మ్రొక్కుబడులు చేసుకొనుటకు ముందు మనము దేవునిని వెదకాలని ఎంతో స్పష్టమైన సూచనలు ఇవ్వబడినవి.

> నీవు దేవునికి మ్రొక్కుబడి చేసికొనినయెడల దానిని చెల్లించుటకు ఆలస్యము చేయకుము; బుద్ధిహీనులయందు ఆయన కిష్టములేదు. నీవు మ్రొక్కుకొనినదాని చెల్లించుము, నీవు మ్రొక్కుకొని చెల్లింపకుండుటకంటె మ్రొక్కుకొనకుండుటయే మేలు. నీ దేహమును శిక్షకు లోపరచునంత పని నీ నోటివలన జరుగనియ్యకుము; అది పొరపాటుచేత జరిగెనని దూత యెదుట చెప్పకుము; నీ మాటల వలన దేవునికి కోపము పుట్టించి నీవేల నీ కష్టమును వ్యర్థపరచుకొనెదవు? అధికమైన స్వప్నములును మాటలును నిష్‌ప్రయోజనములు, నీ మట్టుకు నీవు దేవునియందు భయభక్తులు కలిగియుండుము.

మనము డాక్టరు కొరకు ఆసుపత్రిలో మరియు మందుల కొరకు మందుల దుకాణములలో వేచియుంటాము గాని దేవునియందు ఆ విధముగా ఎందుకు వేచియుండరని నేను తరచుగా చెబుతుంటాను. ఆయనే మనకు పరమవైద్యుడు. ఆయనను మించిన వైద్యుడిని మనమీలోకములో కనుగొనలేము. ఆయనతో ఒక నియామకము చేసుకొనుము. ఆ నియామకమును త్రెంచివేసుకొనవద్దు. ఆయన సన్నిధిలో వేచియుండుము, నీవు వేచియున్నదానికి ప్రతిఫలముగా ఆయన యొద్దనుండి నీవు పొందుకొనగలవు. నీకు అసాధ్యమైన కార్యములను నీవు సాధ్యపరచుటకును, నిన్ను ప్రోత్సహించుటకు మరియు నీ విశ్వాసములో నిన్ను బలపరచుటకును దేవుని యొద్దనుండి ఒక్కమాట నీకు చాలును.

ఒకసారి నాకు ఒక ఆపరేషన్ చేయించుకొనవలసి వచ్చినప్పుడు, ఆ అపాయకరమైన ఆపరేషన్‌కు ముందు తరచుగా అన్నివేళలా అనుమానములు మరియు భయములుగుండా నేను వెళ్తున్నాను. సహజసిద్ధంగా నా చుట్టూ ఉన్న కుటుంబ సభ్యులందరూ దేవునియందు

నమ్మకముంచుమని చెబుతున్నారు. నేను నమ్మకముంచాలని ఆశపడుచున్నాను గాని కొన్నిసార్లు ఇతరులకంటే నాకు అది ఎంతో కష్టతరముగా కనపడుచున్నది. ఆయనయందు నేను నమ్మకముంచినప్పుడు నేను భద్రతను అనుభవించుచున్నాను. అయితే అటువంటి సమయాల్లో వెంటనే అకస్మాత్తుగా భయమును కలిగించు ఆత్మ నాపై దండెత్తినప్పుడు మరలా నేను భయమును అనుభవించేదానను.

ఈ విధముగా ఒకరోజు ఉదయం దాదాపుగా 5 గంటల సమయములో నాకు నిద్రపట్టని సమయము వరకు కొనసాగినది. దేవుని స్వరము నా హృదయములో "జాయిస్, నాయందు నమ్మకముంచుము. నేను నిన్ను భద్రముగా కాపాడబోవుచున్నానని" చెప్పుట వింటిని. ఆ క్షణమునుండి నాకు ఎటువంటి భయము లేదు. ఎందుకనగా దేవుడు మనతో వ్యక్తిగతంగా మాట్లాడినప్పుడు మనకు విశ్వాసము కలుగుతుందని ఆయన సెలవిచ్చినాడు" **(రోమా 10:17 చూడండి).**

మనము వైద్యుని దగ్గరకు వెళ్లి మందులు కొనుటయనునది మనకు వెనువెంటనే బలమునను గ్రహించవచ్చును గాని ఏదో ఒక సమయాన మనము ఆ విధముగా చేయుటకు మనము వెనుకాడక పోవచ్చును. లేఖనముల నుండి నేను మీకు చెప్పునది ఏమనగా దేవుడిచ్చే ఆ బలము పరిశుద్ధాత్ముని ద్వారా మీకు అందుబాటులో ఉన్నది.

మనము వేటినైతే కోల్పోయామో అవి మనకు పరిశుద్ధాత్మలో ఎంతగానో అందుబాటులో ఉన్నవి. ప్రస్తుత దినములలో పరిశుద్ధాత్ముని అద్భుతమైన పరిచర్యను గూర్చి మనకు సరియైన రీతిలో బోధింపబడలేదు. యేసుప్రభువు ఈ భూలోకములో ఉన్నప్పుడు ఆయన ఏమి చేసినాడని మనము ఎల్లప్పుడు మాట్లాడుతాము గాని ఇప్పుడు పరిశుద్ధాత్ముని ద్వారా ఆయన చేయుచున్న దాని సంగతి ఏమిటి? మనమింకా గతంలోనే జీవించవద్దు గాని ప్రస్తుతము మనకోసం ఉంచబడిన దేవుని సంగతులలోనికి సంపూర్ణముగా ప్రవేశించుదాము.

నిర్గమ **15:1-2**వ వచనములలో మోషే మరియు ఇశ్రాయేలు ప్రజలు తమ బలమునకు ఆధారము ఆయనే అని ఎరిగిన రీతిగా మనము కూడా ఎరిగియుందుము.

> అప్పుడు మోషేయు ఇశ్రాయేలీయులును యెహోవాను గూర్చి ఈ కీర్తన పాడిరి-యెహోవానుగూర్చి గానము చేసెదను ఆయన మిగుల అతిశయించి జయించెను గుర్రమును దాని రౌతును ఆయన సముద్రములో పడద్రోసెను. యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను. ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమ నుతించెదను.

నిజానికి దేవుడు మనకు బలమును అనుగ్రహించాలని కోరుకొనుటలేదు గాని ఆయనే మన బలముగా ఉండాలని ఆశపడుచున్నాడు. **1 సమూ 15:29**వ వచనములో దేవుడు తానే ఇశ్రాయేలీయులకు బలమని సూచించినాడు. ఇశ్రాయేలీయులు తమకు దేవుడే బలమని ఎరిగిన సమయమున్నది. వారు దానిని మరచినప్పుడు వారెల్లప్పుడు అపజయాలపాలగుట ప్రారంభించుటయే కాక వారి జీవితాలు నాశనముతో నిండియుండుట ప్రారంభమైనది.

**2 సమూ 22:33-34** వచనములలో దావీదు "దేవుడు నాకు బలమైన కోటగా ఉన్నాడు. ఆయన తన మార్గమునందు యథార్ధవంతులను నడిపించును. ఆయన నా కాళ్లు జింక కాళ్లవలె చేయును. ఎత్తయిన స్థలములమీద నన్ను నిలుపును" అని వ్రాసినాడు. దావీదుకు శత్రువులు అనేకులున్నారు. కీర్తనల గ్రంథమంతటిలో దావీదు దేవుని బలమును గూర్చియు మరియు బలమును పొందుకొనుటకు గూర్చియు మాట్లాడినాడు.

బైబిలు గ్రంథములో స్త్రీ పురుషులనేకులు దేవుడే తమ బలమని ఎరిగియుండుటను మనము చదివినప్పుడు మనకు కనపడును. వీరు కూడా ఇతరులవలె మరచిపోయిన యెడల ఈ దినము వీరు మనకు ప్రోత్సాహము నిమిత్తము మాదిరిగా ఉండేవారు కారు.

అపొస్తలుడైన పౌలు **2 కొరింథీ 12:9-10**వచనములలో దేవుని బలము ఎంతో ఆశ్చర్యకరమైనదని కనుగొని, నిజానికి తన బలహీనతలయందు తాను విశేషముగా అతిశయపడుచున్నానని చెప్పినాడు. పౌలు తాను బలహీనుడనని, ఆ బలహీనతలో దేవుని శక్తి తన మీదికి వచ్చి నిలిచియుండను మరియు నింపబడుటను ఎరిగియున్నాడు. దీనినే మనకు అర్ధమయ్యే భాషలో చెప్పాలంటే పౌలు తాను బలహీనుడైనప్పుడు ఎంతగానో ఆనందించేవాడు. ఎందుకనగా అప్పుడే అతడు దేవుని బలమును అనుభవించటాన్ని పొందుకునేవాడు.

దేవుని నుండి మనము బలమును ఏ విధముగా పొందుకొనగలము? విశ్వాసము ద్వారానే. హెబ్రీ **11:11**లో కె.జె.వి ఇంగ్లీషు బైబిలునందు శారా పిల్లలను కనుటకు వయస్సు గతించినదైనను విశ్వాసము ద్వారా గర్భము ధరించుటకు శక్తి పొందెనని వ్రాయబడినది.

విశ్వాసము ద్వారా దేవుని బలమును పొందుకొనుట ప్రారంభించుము. అది నీ ప్రాణాత్మ దేహములకు చురుకుదనము పుట్టించును. ఉదాహరణకు నీవు నడుములో బలహీనత కలిగి యున్నట్లయితే అది బలపరచబడును. మన ఒప్పుదలను బట్టి మన బలహీనతలలో దేవుని బలము కొరకు దేవునిని అడిగినప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు బలహీన మోకాళ్లను, గిలకలను, చీలమండలను మరియు నడుములను బలపరచును. మనము ఆయన సన్నిధిలో వేచియుండగా ఆయన స్వస్థతాశక్తి మనలోనికి వచ్చెను. దానిని మనము ఆయననుండి పొందుకొన్నాము.

కఠినమైన యజమాని క్రింద కఠినమైన ఉద్యోగములో నిలుచుటకు, కఠినులైన పిల్లలను పెంచుటకు మరియు కష్టతరమైన వైవాహిక జీవితములో నిలచి సంసారమును కొనసాగించుటకును విశ్వాసము ద్వారా నీవు బలమును పొందుకొనవచ్చును. నీయంతట నీవు ఒకవేళ శారీరకముగా బాధను కలిగియున్నప్పటికీ గొప్ప కార్యములు చేయుట కొరకు నీవు బలమును పొందుకొనవచ్చును.

వాస్తవానికి దేవుని బలము చాలా ఆశ్చర్యకరమైనది. దావీదు కీర్తనలు **18:29**వ వచనములో నీ సహాయము వలన నేను సైన్యమును జయింతును. నా దేవుని సహాయము వలన ప్రాకారమును దాటుదునని వ్రాసినాడు. **1** రాజులు **19:4-8**వ వచనములలో దేవుని దూత నిరుత్సాహముతో మరియు అలసిపోయిన ఏలియాను ఒకసారి దర్శించగా అతడు పొందిన బలముతో నలుబది రాత్రింబగళ్లు ప్రయాణము చేసెను.

కష్టాలను త్రోసి వేయుటకు నీయంతట నీవే ఎన్నడును ప్రయత్నము చేయలేదా? ఒకవేళ ఆవిధముగా చేసినట్లయితే ఇప్పుడే ఒక మార్పును కలుగజేసుకొనుము. పరిశుద్ధాత్ముడు నివసించే స్థలమైన నీ అంతరంగము లోపలినుండి బలమును పొందుకొనుట ప్రారంభించుము. ఒకవేళ ఆ దైవిక బలము నీలో నివసించక పోయినయెడల, ఆ దైవిక బలము పొందు నిమిత్తము నీవు చేయవలసినది ఏమనగా నీవు నీ పాపములను ఒప్పుకొని, వాటిని బట్టి పశ్చాత్తాపము చెంది యేసుప్రభువు నీ రక్షకునిగా మరియు ప్రభువుగా ఉండు నిమిత్తము ఆయనను అడుగుము. నీవు ఏమైయున్నావో లేక నీవు ఏమైయుండలేదో అదంతటిని అనగా నీ జీవితమంతటిని ఆయనకు సమర్పించుకొనుము. పరిశుద్ధాత్మతో బాప్తిస్మము ఇవ్వమని మరియు పరిశుద్ధాత్మతో మరలా మరలా నింపమని ఆయనను అడుగుము. ఈ పుస్తకము నీవు ఆత్మీయముగా ఏవిధముగా నడవాలని నేర్చుకొనే సంగతులను మరియు ఓడిపోయిన జీవితమునకు బదులుగా విజయవంతమైన జీవితము జీవించుటకు సహాయపడును.

పౌలు ఎఫెసులో ఉన్న విశ్వాసుల నిమిత్తము వారి అంతరంగాలలో నివసించుచున్న పరిశుద్ధాత్ముని శక్తి ద్వారా వారి అంతరంగ పురుషులు బలము పొందు నిమిత్తము ప్రార్థించినాడు. ఈ ప్రత్యేకమైన లేఖనభాగము అనగా ఎఫెసీ **3:16**వ వాక్యభాగము నా జీవితములో ఎన్నో సంవత్సరములనుండి పరిచర్య చేయుచూ పనిచేయుచున్నది. శారీరకముగా, మానసికముగా, భావోద్రేకముగా మరియు ఆత్మీయముగా నేను అలసిపోయినా లేక బలహీన పడినను వాటిని బట్టి నా విశ్వాస జీవితమును విడిచిపెట్టవలసిన పనిలేదు ఎందుకనగా వాటిలో నా దేవుడు నన్ను బలపరచును. దేవునికి స్తోత్రములు కలుగును గాక! నేను నాలోనివసించుచున్న ఆ పరిశుద్ధాత్ముని శక్తి ద్వారా నన్ను బలపరచుచున్న నా దేవుని నేను వేడుకొనగలను. మీరు కూడా ఆవిధముగా వేడుకొనవచ్చును.

## పరిశుద్ధాత్ముడు మన విజ్ఞాపనకర్త

> అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింపశక్యము గాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు (రోమా **8:26**).

మనంతట మనముగా ఎందుకు విజ్ఞాపనము చేసుకొనలేము? ఈ విషయములో మనకు పరిశుద్ధాత్ముడు సహాయము చేయవలసిన అవసరమేమిటి? దీనికి జవాబు **1** కొరింథీ **2:11**లో వ్రాయబడినది "ఒక మనుష్యుని సంగతులు (తెలుసుకొనుట మరియు అర్థము చేసికొనుట) అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు (తెలుసుకొనుటయు మరియు గ్రహింపలేనివియు)". మనకు పరిశుద్ధాత్ముడు అవసరమైయున్నాడు ఎందుకనగా ఆయనలోని లేక దేవునిలోని తలంపులను ఆలోచనలను ఖచ్చితముగా ఆయన మాత్రమే ఎరిగియున్నాడు.

ఒకవేళ నీవుగాని లేక నేను గాని దేవుని చిత్తములో ప్రార్థించు నిమిత్తము మనము దేవుని తలంపులను మరియు ఆయన కోరికలను తప్పక యెరిగియుండవలెను. రోమా **8:26-28**లో మనమెట్లు యుక్తముగా ప్రార్థించవలెనో మనకు తెలియదు కాబట్టి ఆ పరిశుద్ధాత్ముడు సహాయము చేయుచున్నాడు.

> అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యము గాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మ యొక్క మనస్సు ఏదో ఎరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.

ఒకవేళ మనము పరిశుద్ధాత్మలో ప్రార్థన చేసినప్పుడు సమస్తము సమకూడి మేలుకలుగుటకై జరుగుచున్నవనే నిశ్చయత మనకెల్లప్పుడు కలుగును. దేవుడు గొప్పవాడు మరియు బలవంతుడు. మనము ఆయనయందు నమ్మకముంచి మరియు ఆయనకు ప్రార్థన చేసినప్పుడు మనకు మేలుకలుగుటకై ఆయన చేయలేని పరిస్థితి ఏమియులేదు. మనకు అనుకూలమైన విధముగా మనము ప్రార్థించుటకు ధైర్యము చేయుట లేదు గాని ఆ

పరిశుద్ధాత్ముని చేతనే మనము నడిపించబడుతున్నాము. ఆత్మచేత నింపబడి చేయబడిన ప్రార్ధనలకు మాత్రమే అవును, ఆమేన్ అనే నిశ్చయతను కలిగియున్నాము (**2** కొరింథీ **1:20** చూడండి).

## పరిశుద్ధాత్ముడు మన ఉత్తరవాది

> దేవునిచేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే (రోమా **8:33**).

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనల వైన్స్ సంపూర్ణ వ్యాఖ్యాన నిఘంటువులో పారాక్లెటోస్ అనే గ్రీకు మాటకు ఉత్తరవాది అని అర్ధమిచ్చేవిధముగా అనువదించబడినది. ఉత్తరవాదికి మరొక అర్ధము ఆదరణకర్తగా వ్రాసినారు. వైన్స్ వివరణ ప్రకారము దీని అర్ధముగా "ఒకని పక్షముగా పిలువబడుట" అనియు, "ఒకనికి సహాయకుడు" అనియు వ్రాసినాడు. వైన్స్ మరింత వివరణతో ఇది "కోర్టు ఆవరణములలో న్యాయపరమైన సహాయము చేయుటను సూచించుటకు మరియు రక్షణార్ధమైన సహాయము చేయుటకు" ఉపయోగించినట్లు వ్రాసినాడు. దీనంతటిని ఈ విధముగా వ్రాసినాడు "ఒకరు మరొకరి పక్షముగా వాదించువారిని విజ్ఞాపనకర్త అంటారు".

పై సమాచారము మనము ఇంకా అధికముగా ఆలోచించుటకు సహాయపడుతుంది. పరిశుద్ధాత్ముడు మన జీవితములో ప్రతిమార్గములో మన పక్షముగా నిజముగా మనకు సహాయకుడుగా పిలువబడుచున్నాడు. మన పక్షమున మనకు ప్రతిగా వాదించుట అవసరమైనప్పుడు, పరిశుద్ధాత్ముడు మన పక్షముగా వాదించి, ఒక ముద్దాయికి న్యాయపరమైన సహాయకునిగా ఆయన మనకు సహాయం చేయును. మనపైన దేనిని బట్టియైన ఏదో ఒక నేరారోపణ చేసినప్పుడు మనము దానిని బట్టి వాదించనవసరము లేదనేది తెలుసుకొనుట ఎంతో మంచిదియైయున్నది. మనమైతే పరిశుద్ధ దేవుని సహాయము అడిగి పొందు కొనవచ్చును. ఆయనే మన ఉత్తరవాది లేక మన న్యాయాధిపతి. దానిని గూర్చి మనమాలోచించి నప్పుడు అది మనకు తప్పక ఆదరణనిచ్చును.

మనలో ఎక్కువమంది మన పక్షముగా మనమే వాదించుకొనుటకు, మన స్థానముల కొరకు, మన చర్యల కొరకు, మన కీర్తి ప్రఖ్యాతి కొరకు, మన మాటల కొరకు మరియు మన తీర్మానముల నిమిత్తము అధిక సమయమును మరియు శక్తిని వ్యయపరచి ప్రయత్నించుచున్నాము. నిజముగా మనము మన సమయమును వ్యర్ధపరచుకొనుచున్నాము. ఇతరులు మనలకు తీర్పు తీర్చినప్పుడు చివరికి మనము అధిక ప్రయాసముతో పవిత్రమైనవని వారిని ఒప్పింపజేయ

ప్రయత్నిస్తాము. వాస్తవములో అబద్ధము అను సమస్యను బట్టి ఇతరులైన వారు మన సహజస్థితిలో లేక గుణములో తీర్పు తీర్చినయెడల వారు వెంటనే మరొక దానిలో తీర్పుతీర్చుట కనుగొనెదరు. దీనంతటిని బట్టి ప్రార్థన చేయుట మాత్రమే ఉత్తమమైనది. దేవుడే మనకు ఉత్తరవాదియగును గాక!

పరిశుద్ధ లేఖనములలో యేసుప్రభువు తన పక్షముగా తాను ఎన్నడూ వాదించుకొనలేదని మనము గమనించగలము. ఫిలిప్పీ **2:7**లో ఆయన "తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" అని వ్రాయబడినది. ఆయన ఒకటిగా చేయ ప్రయత్నించలేదు కాబట్టి దానిని కాపాడుటను గూర్చి ఆయన చింత కలిగియుండనవసరము లేదు.

అనేక సంవత్సరముల తరువాత ఒక మంచి ఆలోచన చేయ ప్రయత్నించి నేను కనుగొనిన సత్యమేదనగా భూలోకములోకంటే పరలోకములో మంచి పేరు ప్రఖ్యాతి కలిగియుండుట ఉత్తమమని గ్రహించినాను. ప్రజలలో నేను పేరు ప్రఖ్యాతులు కలిగియుండాలని కోరుకొని దానికి అనుగుణముగా నిరీక్షణతో ఆ విధముగా చేయ ప్రయత్నిస్తాను గాని దానిని గూర్చి నేనెప్పుడూ చింతించను. నేను నా శాయశక్తుల శ్రేష్టమైన రీతిలో చేసి మిగిలిన దానిని దేవునికి అప్పగించుకొంటాను.

రోమా **8:33**లో తీర్పు తీర్చేవాడు దేవుడే అని సెలవిచ్చుచున్నది. మనలను బట్టి మనము తీర్పు తీర్చుకొనవలసిన అవసరము లేదు అంతేకాదు అది తండ్రియైన దేవుని పని కూడా కాదు. ప్రజల యెదుట మనలను గూర్చి మనము తీర్పు తీర్చుకొనుటకు ఎందుకు ప్రయత్నించవలెను? పరిశుద్ధాత్ముడే మన న్యాయాధిపతి లేక ఉత్తరవాది అని మనము అర్థము చేసుకొనినయెడల మనము ఆవిధముగా చేయనవసరము లేదు.

# 7

# దేవుని ఏడు ఆత్మలు

> యోహాను ఆసియలో నున్న యేడు సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. వర్తమాన భూతభవిష్యత్కాలములలో ఉన్నవానినుండియు, ఆయన సింహాసనము ఎదుటనున్న యేడు ఆత్మలనుండియు ప్రకటన **1:4** కృపా సమాధానములు మీకు కలుగును గాక!

ప్రకటన పత్రిక దేవుని సింహాసనము ఎదుట ఉన్న ఏడు ఆత్మలను గురించి మాట్లాడుతున్నది. ప్రకటన **3:1** మరియు **4:5**లలో ఈ "ఏడు ఆత్మల" ప్రస్తావన ఉంది. మనకు తెలిసినంత వరకు పరిశుద్ధాత్మ ఒక్కరే. మరి ఈ ఏడు ఆత్మలు మనకు తెలిపేదేమిటంటే – మానవుల యొక్క జీవితాలను పూర్ణీకరింపజేసే నిమిత్తం ఆయన అనేక విధములుగా తనను పరిచయం చేసుకుంటాడని అర్ధమవుతుంది. ఏలాగనగా త్రిత్వం అనునది ముగ్గురు వ్యక్తుల కలయిక అయినట్లే. ఈ పరిశుద్ధాత్మ అనునది ఒకే ఆత్మ అయివుండి వివిధ రకాలుగా వ్యవహరించడం, వివిధ రకాలుగా తనను పరిచయం చేసుకోవడం జరుగుతుందన్నమాట.

మన అనుదిన జీవితంలో ఈ పరిశుద్ధాత్మ తాను అనుసరించే ఏడువిధాల పద్ధతులు తాను ఒకే ఆత్మ అయివుండి ఎలా ఆచరిస్తున్నదీ చూస్తాం. మనకు కావలసిన సమస్తమును ఈ ఒక్క పవిత్రాత్మ మాత్రమే చేస్తున్నా తాననుసరించే విధం, వివిధ విధాలైన అవసరాలు తీర్చడానికి తలెత్తే అవతారాల గురించి ఏడు ఆత్మలుగా చెప్పుకోవడం జరిగింది. ఈ పుస్తకం దైవ మానవ సంబంధాల మధ్య సన్నిహితత్వాన్ని గురించి చెప్పేది గనుక, పరిశుద్ధాత్మ మనలోను మన ద్వారాను జరిగించే వివిధ పద్ధతుల్లో గల విభిన్న ప్రయోగాలను జాగ్రత్తగా గమనించవలసి ఉంటుంది. ఏడు ఆత్మల ఆచరణ తీరును, ప్రాధాన్యతను, భిన్నపద్ధతులను గమనించండి.

# కృపకు మూలముగు ఆత్మ

హెబ్రీ **10:29**వ వచనంలో దేవునియొక్క అవిరళ కృపాబాహుళ్యం పరిశుద్ధాత్మ ద్వారా మనకు చేరుతున్నట్లు చెప్పబడింది. ఇదే పదం కొన్ని భాషాంతరీకరణలో "కృపాత్మ" గా ఉదహరించబడింది. అది చేయవలసిన కార్యములను బహు సుళువుగా చేయడానికి మనకు శక్తి లభింప చేసేదే కృపాత్మ.

ముందుగా మనము ఆయన గృహము అనగా పరిశుద్ధాత్ముని నివాసంగా మార్చబడి దేవుని మనతో పాటు నివసింపచేసికొనే శక్తి మనకు కావాలి. ఈ పరిశుద్ధాత్మ మనలో నివాసముంటే ఆ ఆత్మశక్తి చేత కష్టించి కూడా చేయలేని కార్యాలను సులువుగా సాధించగలము.

చిన్న ఉదాహరణకు నన్నే తీసుకోండి. నా నడతలోని అనేక లోపాల కారణంగా నన్ను నేను మార్చుకోవడానికి ఏళ్లుగా తపనపడ్డాను. నా సమస్త ప్రయత్నాలు, కష్టించి చేసిన పనుల వలన ఎట్టి మార్పులు రానందువలన ఎంతో నిస్పృహకు గురయ్యాను. నా కార్యాలు, నా మాటలు చేయకూడనివి, అనకూడనివి అని గుర్తించినప్పుడు వాటిని ఇకమీదట ఆచరించుకూడదనే నిర్ణయం తీసుకునేదానిని. కాని ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎంతటి కఠిన నిర్ణయాలు తీసుకున్నా, నాలో మార్పు రాకపోగా, ముందుకన్నా అన్యాయం నేను ప్రవర్తించేదానిని.

ఇక నాలో మార్పు రాదేమోనని చివరకు దేవునికి మొర్రపెట్టుకున్నాను. అప్పుడు ఆవిధంగా మొర్ర పెట్టినప్పుడు నా అంతరగం కదిలింది. "సరే, ఇప్పుడే నీ జీవితంలో మలుపు తెస్తానని" ప్రభువు కదిలించాడు.

గలతీ **3:3**వ వచనంలో అపొస్తలుడైన పౌలు ఈవిధంగా నిలదీస్తున్నాడు "పరిశుద్ధాత్మ శక్తి చేత ఆత్మీయంగా నీ క్రొత్త జీవితం సాగిస్తున్నావు సరే, మరి శారీరకంగా శుద్ధత ఏర్పడిందా?". పరిశుద్ధాత్మలో నడకే క్రమపద్ధతికి మార్గం. ప్రభువు సన్నిధిలో నడవ నేర్చుకోవడంలో గొప్ప ప్రాముఖ్యమైన పని ఏదనగా కృపాకార్యమును అర్థం చేసుకొనుటయే.

పరిణామం సంభవమైతే ఆ మహిమ ప్రభువుకే చెందాలి కనుక మనంతట మనమే మారడానికి ప్రభువు అనుమతించడు. ప్రభువుమీద ఆధారపడక మనకై మనం మారే ప్రయత్నం చేస్తున్నామంటే ఆయనను నిర్లక్ష్యం చేసి నెట్టివేసినట్లే, మనకై మనం మారే ప్రయత్నం చేయడం కంటే మార్పు నిమిత్తమై ప్రభువును వేడుకొని తద్వారా కృపాత్మ మన నిమిత్తం పని చేసేందుకు సహకరించాలి.

మంచి పనులు చేయడం ద్వారా ఆయన అంగీకారం పొంది ప్రభువును చేరవచ్చునన్నది కొందరి విశ్వాసం. అది వాస్తవం కాదు. దేవుని కృపవలన ఆయన కుమారుడైన యేసుక్రీస్తు యెడలగల విశ్వాసము ద్వారా లభించిన ఉచితమైన రక్షణ పొందుట ద్వారానే మనం దేవుని సాన్నిధ్యాన్ని పొందగలం. యేసునెరుగని ఎవడైనా దేవునితో చేరుట అసంభవము.

కృప మహాశ్చర్యకరమైనది. యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననే అది నరజాతికి రక్షణనిచ్చు మహాశక్తి అని పౌలు ఎఫెసీ **2:8** లో ఈవిధంగా చెప్పియున్నాడు:

> మీరు విశ్వాసముద్వారా కృప (దేవుని మితిలేని దయ) చేతనే రక్షింపబడి యున్నారు (క్రీస్తువలన రక్షణపొంది తీర్పునుండి విముక్తులు కావడం); ఇది (ఈ రక్షణ)మీ వలన కలిగినది కాదు (మీ స్వక్రియల వలనో, మీ కష్టార్జితం వలనో కాదు), వరమే.

తండ్రియైన దేవుని నుండి పరిశుద్ధాత్మ మనకు కృపను సంతరింప జేస్తుంది. నరజాతిని రక్షించడానికో, పరిశుద్ధ జీవితం అనుభవించే అవకాశం పొంది మహోన్నత దేవుడు తనకప్పగించిన కార్యాలు నెరవేర్చేశక్తి పొందేలాగున సర్వశక్తిమంతుడైన దేవుని సింహాసము నుండి ప్రభవించే మహా పరిశుద్ధాత్మ శక్తియే వాస్తవంగా కృప.

నేను ఎల్లప్పుడు వినేది – కృప అంటే దేవుని మితిలేని కనికరం అని – కాని అంతకు మించి ఇంకా ఎక్కువే ఉన్నది. కఠిన శ్రమ లేకుండా సకల క్రియలు సరళతరంగా చేసే శక్తి పరిశుద్ధాత్ముని ద్వారా నా కనుగ్రహించబడిందని తెలిసికొన్నప్పుడు నా ఉత్సాహానికి అంతులేదు. నా ప్రభువా – కృప, కృప మరియు అధిక కృపను అనుగ్రహింపుమని నేను దేవునికి మొరపెట్టాను.

జెకర్యా **4**వ అధ్యాయములో జనసమూహం దేవాలయపు పునర్నిర్మాణాన్ని చేపట్టినప్పుడు ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన వలసి వచ్చినది. దైవాకార్యాలను అడ్డగించడానికి సాతాను శక్తి నిత్యం పనిచేస్తూ  ఆటంకాలను కల్పిస్తుంటుంది. **6,7**వ వచనాల్లో ఎన్ని అడ్డంకులు ఏర్పడినా తలపెట్టిన కార్యం నిశ్చయంగా నెరవేర్చబడుతుందని ప్రవక్తతో దైవదూత చెప్పియున్నది. సైన్యముల కధిపతియగు దేవుడు ప్రజలతో ఇలా అన్నాడు "శక్తిచేతనైనను, బలము చేతనైనను కాక నా ఆత్మ ద్వారానే ఈ కార్యము జరుగును". దైవాత్మశక్తి కృపాప్రభావం మహాపర్వతాలను సైతం పిండిగా మార్చగలడని ప్రజలు దేవుని ద్వారా వాగ్దానం పొందారు కనుక కృప కలుగును గాక! కృప కలుగును గాక! అని కేకలు వేయుచు ప్రజలు నిర్మాణం చేపట్టారు.

సాధారణంగా మనకు అడ్డంకులుగా ఉన్న పర్వతాలను తొలగించుటను సరళతరం చేసే పరిశుద్ధాత్మ శక్తిని ఆహ్వానించకుండా మన స్వశక్తితోనే తొలగించే ప్రయత్నం చేస్తాం.

పరిశుద్ధాత్మకు మరో గుర్తు తైలం (జెకర్యా **4**వ అధ్యాయం చూడండి). ఈ తైలం గుర్తుకు వచ్చినప్పుడల్లా నాకు సరళత మనసులోకి వస్తుంది. ఏ వస్తువునైనా తేలికగా క్రిందికి జారవిడుచుటకు తైలం పనికివస్తుంది. కొందరికి తమ జీవితాలకు ఏదియు కఠినతరంగా ఉండకుండునట్లు ఈ తైలం పట్టించడం అవసరం. అలాంటి కొందరిలో నీవు కూడా ఒకడివైతే నీవు ప్రభువును చేరి "నేను ఆ తైలం కోసం వచ్చాను ప్రభూ" అని ఆయనను అర్థించమని నా అభ్యర్థన.

కృప లేనిదే జీవితంలో సుఖశాంతులుండవు. ఆనందం ఉండదు. దైవకృప నీ నిత్యకృత్యాలపై వర్షించబడితే కఠోర పరిశ్రమ లేకుండగనే నీ జీవితం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.

రోమా **5:2**వ వచనంలో ఇలా ఉన్నది "మరియు ఆయనద్వారా మనము (నిలకడగా, క్షేమంగా) విశ్వాసమువలన ఈ కృప (దేవుని ఉచితవరము) యందు ప్రవేశము (ప్రవేశం, పరిచయము) గలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణనుబట్టి అతిశయపడుచున్నాము". విశ్వాసం ద్వారా మాత్రమే మనం ప్రభువు కృపలో ప్రవేశించగలము. సమస్తం ప్రభువునందు పొందటానికి మనకదే గమ్యం. ఈ కృపయే దేవుని మహిమను పొందే నిరీక్షణలో మనకు అమితానందాన్ని కలుగజేస్తుంది.

దేవుని మహోన్నతమునకు, మంచితనమునకు మహిమయే పునాది. మనకు ఈ మహిమ కావాలి. యేసుక్రీస్తు విశ్వాసులముగా మనలో నివసిస్తున్న కృపాత్మ ద్వారా మాత్రమే మనము మహిమను పొందగలమన్న నిరీక్షణ మనలో ఉత్పన్నం కావాలి. కొలొస్స **1:27**లో పౌలు చెప్పునదేమనగా "అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో అది అనగా మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడనే సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి ఇప్పుడు ఆ మర్మమును వారికి తెలియపరచెను".

క్రీస్తుమనలో నివసించాలి. లేనియెడల దేవుని మహిమను చవిచూసే అవకాశమే మనకుండదు. ఆయన మనలో నివసిస్తున్నందున విశ్వాసులమైన మనకు కృపను అడిగి తీసుకునే విధము తెలిసినందున నిరంతరము ఆయన కృప మనపై జాలువారుతున్నందున నిత్యత్వము వరకు ఆ మహిమా ప్రభావము మనపై వర్షింపబడుతున్నందున నిరీక్షణతో ఉండాలి.

ఆనాటి దైవమందిరాలను వారు దర్శించినప్పుడు పౌలును ఇతర అపొస్తలులును ఈ విధములైన శుభవచనాలు చెప్పేవారు "యేసుప్రభువు యొక్క కృప మీయందరితోను ఉండునుగాక!" కృపాత్మ – తండ్రియైన దేవుని కుమారుడైన యేసుక్రీస్తుని పరిశుద్ధాత్మ ప్రజలతో ఉండి వారికి సహాయపడాలని, వారి ప్రతిదినచర్యలలో కావలసిన శక్తిని పొందాలని ఉపదేశిస్తూ ఉండేవారు.

మన జీవన గమనంలో కష్టాలలో ఏమి, ఉపద్రవములో యేమి, దినచర్యలలో కూడా (సోమవారం నుండి ఆదివారం వరకు) దేవుని యొక్క మహాశక్తి అవసరమని మనం గుర్తించడం లేదేమో అన్నది నా ప్రగాఢ విశ్వాసం.

ఇప్పుడే మనం దేవుని కృపాశక్తిని మన జీవితాలలో ఎందుకు ఆహ్వానించకూడదు? నీ అతి సామాన్యమైన దినచర్యలను తన మహాశక్తితో ప్రభావితం చేసి, నీలోనున్న పరిశుద్ధాత్మ శక్తిని

రగిల్చి తన వాడిగా నిన్ను నిలపటానికి ఇప్పుడే ఈ క్షణమే దేవుని నీలోనికి ఆహ్వానించు. నీకు *నాకును పరిశుద్ధాత్మ ప్రవేశం అవసరం గదా!*

కృప మహాశక్తివంతమైనది గనుక దానిని నిరసించవద్దని పౌలు అంటున్నాడు. విశ్వాసులతో (**2** కొరింథీ **6:1** చూడండి) "పరిశుద్ధ జీవనం గడపటానికి, నీలోనున్న దేవుని చిత్తం నెరవేర్చడానికో, ప్రభువు మహిమలో నీవు నిశ్చితంగా జీవించటానికో" అన్న ఉద్దేశంతో కృపాత్మను నీ జీవితంలోనికి ఆహ్వానించు.

దేవుని కృపలేకుండా ఇది జరిగే పని కాదు. దైవరాజ్యంలోని శాసనాలను "ఉపయోగించుకో లేదా పోగొట్టుకో" అన్నది ఆత్మీయతా నిబంధన. ఆయన మనకిచ్చేది తప్పనిసరిగా వినియోగించుకుంటామన్నది దేవుని నమ్మకం. ఆయన మనకిచ్చే కృపను మనం సద్వినియోగం చేసుకుంటే మరికొంత మనకు పుష్కలంగా లభిస్తుంది. పరలోకంలో కృప కొరత లేదు. అయితే మనం వినియోగించుకోవడం లేదు, అంతే.

గలతీ **2:21**లో పౌలు అంటాడు "నేను దేవుని కృపను నిరర్థకం చేయను" అని అంటే ఆయన ఉద్దేశమేమిటి? అని తెలియాలంటే దాని ముందరి (యాంప్లిఫైడ్ బైబిల్‌లో) వచనం చూడండి: ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు, నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము, నన్ను ప్రేమించి, నాకొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను అని దేవుని కృపను నిరర్ధకము చేయను అన్న వాక్యముతో పూర్తిచేశాడు. తాను స్వయంగా జీవించే ప్రయత్నం పౌలు చేసివుంటే కృపాత్మ నిరర్ధకమైయుండేది. క్రీస్తుయొక్క శక్తియనగా మనము గమనించిన పరిశుద్ధాత్మ శక్తితోనే తాను జీవింప ఉద్యమించాడు.

మనలను దూరంగా త్రోసివుంచే వారికి సహాయపడడం ఎంత నిరర్థకమైనదో మనకు తెలుసు. తాను మునిగిపోతూ, సహాయపడి రక్షించే ప్రయత్నం చేసే ఈతగాడిని విదిలించి, వదిలించుకునే వాడిని గురించి ఆలోచించు. అతడు చేయవలసిందల్లా తాను కదలకుండా ఉండి, రక్షించే వ్యక్తిని తన పని తాను చేసుకోనివ్వడమే లేనియెడల వారు మునిగిపోతారు.

ఒక్కొక్కసారి ఈ మునిగిపోయే ఈతగాడి లాగానే మనం కూడా ప్రవర్తిస్తాము. పరిశుద్ధాత్మ శక్తి మనతో ఉన్నది కాబట్టి మనలోని ఈ కృపాత్మ సరళమైన రీతిలో మన జీవితాలను నడిపించే ప్రయత్నం చేస్తూ ఉంటే మనం పిచ్చిగా ఎదురు తిరిగి, మన స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకునే దిశలో మనలను మనమే కాపాడుకునే యత్నం చేస్తుంటాము.

ఎఫెసీ **3:2** ప్రకారం మనం "దేవుని కృపా విషయమైన ఏర్పాటు"లోనే జీవిస్తున్నాము. ఇది సర్వశరీరులపైన కృపావర్షం కురిపించబడే కాలమునకు సంబంధించినది. యేసుక్రీస్తు

రెండవరాకడతో ఈ కృపావర్షావకాశం అంతమైపోతుంది. సాతాను దుష్టక్రియలను పరిశుద్ధాత్మ ఎప్పటికీ సహించదు (**2** థెస్స **2:6–7** చూడండి).

ఆత్మ ఎల్లప్పుడు నరులతో వాదించదు (ఆదికాండము **3**వ అధ్యాయము చూడండి). యెహోవా సెలవిచ్చినట్లు దేవుడెల్లప్పుడు నరులను సహించడు. ఈ కృప ప్రవహించే కాలంలోనే మన జ్ఞాన నేత్రాలు తెరచి మనకనుగ్రహించబడిన ఈ సత్ఫలాలను అనుభవించే ప్రయత్నం చేద్దాం. నిత్యం మన జీవితాలలోనికి పరిశుద్ధాత్మను ఆహ్వానిద్దాం. అలా చేయడం ద్వారా ప్రభువు సన్నిధి మనకు ఎంతో అవసరమని మనల్ని తన గృహాలుగా మలుచుకున్నందుకు ఎంతో, మరెంతో, మహదానందంగా ఉన్నామనునది ప్రభువుకు తెలియనిద్దాం.

## మహిమాస్వరూపియైన ఆత్మ

> క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందలపాలైనయెడల (మీరు సహిస్తున్నారు గనుక) మహిమాస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచు చున్నాడు గనుక మీరు ధన్యులు. (మీ బాహ్య ప్రవర్తన ఎలాంటిదైనా, దేవుని ఆదరణలో, రక్షణలో తృప్తి కలిగి, ఈర్ష్య పడవలసినంత సంతోషము, తృప్తి కలిగి జీవించు). **1** పేతురు **4:14**

క్రీస్తు నామము వలన మనము నిరసించబడినప్పుడు దైవాత్మ మహిమాత్మగా మనపైన నిలకడగా ఉంటుంది అంటాడు పేతురు. మనము క్రైస్తవులమైన కారణంగా మనలను ప్రజలు నిరసించినప్పుడు అది మన దృష్టికి హేయక్రియలాగా కనిపిస్తుంది కాని, దానిని దేవుడు మరోకోణంలో చూస్తాడు. ఆయన నిమిత్తం మనం హింసించబడునప్పుడు ఆయన తన సహాయం నిరాకరించడు. క్రీస్తులోని మన విశ్వాసం కారణంగా మనం నిరసించబడినా, హింసించబడినా, దానిని ఎదుర్కొనగలిగిన కొంత మహత్తరశక్తిని అదనంగా మనకిస్తాడని దేవుని యెడల మనము ధృఢవిశ్వాసం కలిగియుండాలి.

పరిశుద్ధాత్ముడు అప్పుడప్పుడూ ఒత్తిడి తట్టుకోగలిగిన శక్తిగా అవతరిస్తూ ఉంటాడు. రోడ్డుపై నడుస్తున్న రవాణా వాహనాలు, మార్గముపై ఏర్పడ్డ గుంటల కారణంగా ఎగిరిపడబోతున్నప్పుడు ఈ ఒత్తిడిని తగ్గించే సాధనాలు వాహనాల ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చేస్తాయి. జీవన మార్గంలో కూడా అలాంటి గుంటలు ఉంటాయి. కనుక దేవుని సహాయమే లేకపోతే జీవితాంతం మనకు అనేక కష్టాలు అనుభవించక తప్పదని నా నమ్మకం.

కొందరు మనుష్యులు దేవుని కొలవకపోయినా తమ అవసరాలకు మాత్రమే దేవుడుని వేడుకునే వారు, అనేక కారు ప్రమాదాలలో చిక్కుకొనబడినవారు మాట్లాడినట్లు మాట్లాడుతూ

అలాగు ప్రవర్తిస్తూ ఉంటారు. నా ఉద్దేశమేమంటే వారు వడలిపోయి వయస్సుకు మించిన ఆకారాలతో ఉంటారు. దైవాత్మ సహాయం రక్షణ లేకనే అనేక సంవత్సరాల నీలినీడలు ఆ ముఖాలలో కనిపిస్తూ ఉంటాయి. తగని విధముగా గడిపినవారు జీవిత సారాంశం వారి జీవితాలపై ప్రభావితమవుతూ ఉంటుంది. తమ గొప్పతనానికి తగ్గ జీవితం తమకు లభించలేదన్న దుగ్ధ వారిలో కనిపిస్తుంది. దేవునియెడల విశ్వాసముంచి పరిశుద్ధాత్మ రక్షణలో నడిచి వున్నట్లయితే తమకీ స్థితి వచ్చి వుండేది కాదనే గుర్తింపు వారికి రానేరాదు.

మన జీవితాలలో దైవాత్మ ఉంటే కష్టస్థితిని గణించక శాంతిసమాధానాలతో ఉండగలము. దానియేలు **3:20-27**లో షద్రకు, మేషాకు, అబెద్నగోల వలెనే ప్రళయాగ్నిగుండం (సమస్యలు, గొడవలు) లోనికి త్రోయబడిన వారిలాగానే వెంట్రుకల కమురు వాసన కూడా లేకుండానే బయట పడగలము.

**18** సంవత్సరముల వయస్సులో లైంగిక వేధింపులకు గురియైనాను. ఇంక నన్నెవరు వివాహం చేసుకుంటారనే భయంతో నాకు కనిపించి నా యెడల అభిరుచి ఉన్నట్లున్న వ్యక్తిని వివాహం చేసుకున్నాను. ఆందోళన, మనోవ్యాకులతల మధ్య అసంతృప్తికరమైన ఐదు సంవత్సరాల వ్యభిచార నిరాకరణల జీవితం పిమ్మట విడాకులతో నా వైవాహిక జీవితం అంతమైంది. నా జీవితంలో రొమ్ము కాన్సర్ మాత్రమే కాక అనేక శరీర సంబంధమైన ఇబ్బందుల నుండి విడుదల చేయబడ్డాను. క్లుప్తంగా చెప్పాలంటే ఎన్ని విధాలుగా అవకవత జీవితాన్ని అనుభవించినా శారీరకంగా బాగుగానే ఉన్నానని అనిపిస్తుంది. నేను నాలోనున్న పరిశుద్ధాత్మునిపై ఆధారపడినందున ఎన్నో వేదనలు, బాధలు అనుభవించిన వ్యక్తిలాగా కనిపించను.

తొమ్మిది సంవత్సరాల వయస్సులో నేను మారుమనస్సు పొందినా నాకు కావలసినది ఏమిటో నాకు తెలిసింది కాదు. ఆ స్థితిలో దేవుడే నాకు తోడైయుండి నన్ను ముందుకు నడిపించాడు. ఎన్నో సంవత్సరాల పాటు వివిధ కష్టాలనుభవించాను. అయితే నాకు కావలసిన పరిశుద్ధాత్మ బలము ఏమిటో కాలక్రమములో తెలుసుకున్నాను. ఎన్నో సంవత్సరాలు దేవునితో సన్నిహితముగా గడిపాను. తన మార్గాల ననుసరించటానికి, తనను కొలవడానికో తగ్గ విధి విధానం ఆయనే నేర్పాడు. చాలామంది లాగానే నా వలనను పొరపాట్లు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఎంతో సహనముతో ఆయన నన్ను నెట్టివేయక ఆదరిస్తూనే ఉన్నాడు.

సునాయాస జీవితంలో పొందేకంటే మిక్కిలి ఆనందాన్ని ఆయన నాకిచ్చాడు. సాతాను నానుండి దూరం చేసిన అనేక మేళ్లకంటే దేవుడు తన మహిమ ద్వారా ఎంతో ఎక్కువ నాకు ప్రసాదించాడు. ఎవరూ తమ జీవితాలను ప్రభువుకు అంకితం చేసి ఆయనను విశ్వసించి ఆయన మార్గంలో నడుస్తారో అట్టివారందరికీ నాకు కలిగిన మేళ్లు కలుగును.

క్రీస్తునామధారణ కారణంగా నేను అనేక సందర్భాల్లో నిరసించబడ్డాను. కాని మహిమాత్ముడు నిత్యం నాపై ఉన్నాడని నాకిప్పుడు తెలుసు. నా జీవితనౌక తుఫానులో చిక్కుకున్నప్పుడల్లా ఆయన నా జీవితాన్ని నిమ్మళింప చేస్తూనే ఉన్నాడు. ఉత్తమమైన దానిని చేయుటకు దుమ్ము, ధూళి, తుక్కు నుండి మహిమాయుక్తమైన దానిని తీయుటయే ఆయన లక్ష్యం.

అది కావాలని మీరు కోరితే మీ చిక్కులను వేరుపరచి వాటిని తమ మహిమతో ఉత్తమమైనదిగా మార్చి తన సేవలకు వాడుకుంటాడు. దేవుడు మిమ్మును బయటకు లాగిన చిక్కులవంటి వాటిలోనే ఇరికించబడి ఇబ్బందుల్లో ఉన్న వారిని కూడా బయటికి లాగి దేవుడు వారికి తోడ్పడేటట్లు ఇతరులకు మీరు సహాయపడవచ్చు. మీ మెడపైనున్న పెనుభారం మీకు ఆశీర్వాదకరమవుతుంది. నాటి నీ బలహీనతలే నేటి నీ విప్లవాత్మక ఆయుధాలవుతాయి.

దేవుని మహిమాప్రభావం నీలోనికి చొప్పించబడుట చూసినప్పుడు ప్రజలు నిన్ను, "ఆహో, ఎంత గొప్ప దేవుడిని నీవు పొందగలిగావు!" అంటారు. ఎందుకంటే ఆయన నీలో ప్రవేశపెట్టబడిన శుద్ధాత్మ శక్తిని వారు ప్రత్యక్షంగా చూడగలిగారు. ఇంకా, ఇంకా, ఇంకా ఈ ఆహాలు నీ నుండి, వారినుండి కోరుతున్నాడు.

హిబ్రూ, గ్రీకు భాషల్లో వ్రాయబడ్డ వైన్ గారి పదకోశంలో *మహిమపరచబడుట* అను పదమునకు అర్థం ఇలా ఉన్నది "దేవుని యొక్క మహిమ అంటే ఆయనకున్న సమస్తానికి, ఆయనేమైయున్నాడో అన్నది విశదపరచే పదం". కనుక దేవుని యొక్క మహిమా ప్రభావం మీపైకి వచ్చినప్పుడు, ఆయన మహోన్నత వ్యక్తిత్వం మీలోనికి, మీ జీవితంలోనికి చొప్పించబడుతుంది. దేవునియొక్క మహిమా ప్రభావం నీమీద ఉదయించుట చూచి నీవు పరమానంద భరితమవుతావు.

## జీవాత్మ

> దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆదికాండము **2:7**).

దేవుడు ఆదామును సృష్టించినప్పుడు దేవుడు అతనిలోనికి జీవాత్మ ఊదిన పిమ్మట అతడు ప్రాణి అయ్యేవరకు జీవరహితమైన స్థితిలో తాను భూమిపై పడియున్నాడు. **1** కొరింథీ **15:45**వ వచనంలో "ఆదాము మొదటి మనుష్యుడు జీవించుప్రాణి ఆయెనని పౌలు అంటాడు". ఆదాము దేవునితో నడిచాడు. దేవునితో మాట్లాడాడు. ఆయనను విశ్వసించాడు. ఆదాము భూ (మానవ) మనస్తత్వము కలవాడని వేదగ్రంథం చెప్తుంది. ఏదేను తోటలోని

పరిణామాలు చూస్తుంటే శోధనలను ఎదుర్కోలేక తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు మనం గమనించవచ్చు.

**1 కొరింథీ 15:45**వ వచనం ముగింపులో కడపటి ఆదాము (క్రీస్తు) జీవింపచేయు ఆత్మ (మృతులను సజీవులుగా చేయు) ఆయెను అని పౌలు అన్నాడు. **46**వ వచనంలో దేవుడు మనమే మొదటి ప్రకృతి సంబంధమైన ఆత్మయును, తదుపరి ఆత్మ సంబంధమైనదియు కలిగినట్లు వివరించబడింది. "ఆత్మ సంబంధమైనదిదే మొదట కలిగినది కాదు. ప్రకృతి సంబంధమైనదిదే మొదట కలిగినది; తరువాత ఆత్మసంబంధమైనది" కలిగినది. దేవుని యెడల విశ్వాసముంచిన వారికి మాత్రమే ఈ ఆత్మ పునర్జీవనం సంభవం. అట్టివారు క్రీస్తు తమ పాపముల నిమిత్తం తన ప్రాణం త్యాగం చేశాడని, తమ పాపముల నిమిత్తమై నిజమైన పశ్చాత్తాపం పొందిన వారి నిమిత్తమే ఆయన తన రక్తం ధారపోసాడని, విశ్వసించి మారుమనస్సు పొంది తమ మార్గాలు మార్చుకోవాలి. ఆదాము వలెనే మనమందరము ప్రకృతి సంబంధులమే. అయితే క్రీస్తు ద్వారా ఆత్మ సంబంధులము కాగలము.

> మొదటి మనుష్యుడు భూసంబంధియై మొదటినుండి పుట్టినవాడు, రెండవ మనుష్యుడు పరలోకము నుండి వచ్చినవాడు. మంటినుండి పుట్టిన వాడెట్టివాడో మంటినుండి పుట్టిన వారందరు అట్టివారే. పరలోక సంబంధి ఎట్టివాడో పరలోక సంబంధులందరూ అట్టివారే. మరియు మనము పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికను ధరింతుము (**1 కొరింథీ 15:47,49** చూడండి).

తన మానవతకు సంబంధించిన శోధనలన్నింటిని అధిగమించి సృష్టికర్త దృష్టిలో ధర్మపథముని భావించబడే క్రియలనాచరించుట ద్వారా దేవుని ధర్మశాస్త్ర నిబంధనలను పూర్తిచేశాడు. నిత్యుడగు ఆత్మద్వారా తనను తాను నిర్దోషినిగా దేవునికి అర్పించుకున్నాడు. నిర్జీవక్రియలు విడిచి జీవముగల దేవుని సేవించుటకై మనమనస్సాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధిచేయుటకే ప్రభువు ఈ త్యాగము చేశాడు (హెబ్రీ **9:14**).

పాపప్రక్షాళనకు రక్తము చిందింపబడవలెనన్న దైవశాసనం మేరకే మనుష్యులు మేకల దూడల రక్తాన్ని తమ పాప పరిహారం నిమిత్తం అర్పిస్తూ వస్తున్నారు. అయితే క్రీస్తు మన పాపపరిహారార్థం దేవునితో సమాధానపరచడం కోసం తన రక్తాన్ని చిందించుట ద్వారా శాశ్వత పరిష్కారం చూపి మహోన్నతమైన పరిశుద్ధతలోనికి చేరాడు.

యేసుప్రభువు ప్రాణత్యాగం కన్నా పాపవిమోచనకు మరో మహోన్నత క్రియలేనందున ప్రభువు మరణం తరువాత ఏ ఇతర బలిదానాలు దేవునికి అంగీకారం కాలేదు. మన

పాపపరిహారానికి మన సత్క్రియలు ఆమోదయోగ్యం కావు. మన అర్పణలు, బలులు యేసుప్రభువు పవిత్ర రక్తం కన్నా మిన్నయైనవేమి కావు. అందుచేత మన సత్క్రియలు మనలను రక్షించలేవు. మనలను దేవునితో అనుసంధాన పరచగలిగిన ఏకైక మార్గము పవిత్రుడైన ఓ మహాత్ముడిపై మనకుండవలసిన విశ్వాసం. యేసుప్రభువు స్వసమర్పణకన్నా మిన్నయైనది మరేదియు లేదన్న ఒప్పుకోలు కారణంగా దేవునికి మనకు మధ్య ఏర్పడిన సంధికారణంగా, ఆయనయందలి విశ్వాసం ద్వారా మనం మరణము నుండి తప్పించబడి చిరజీవనములోనికి చేరుకున్నాము.

హెబ్రీ **9:22-28** ఇలా ఉద్బోధిస్తుంది:

> ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తముచేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండా పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును. పరలోకమందున్న వాటిని పోలిని వస్తువులు ఇట్టి బలులవలన శుద్ధిచేయబడవలసియుండెను. కాని పరలోక సంబంధమైనవి వీటికంటే శ్రేష్ఠమైన బలులవలన శుద్ధిచేయబడవలసియుండెను. అందువలన నిజమైన పరిశుద్ధ స్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనపడుటకు పరలోకమందే ప్రవేశించెను. అంతేకాదు, ప్రధానయాజకుడు ప్రతి సంవత్సరము తనదికాని రక్తము తీసుకొని పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించినట్లు, ఆయన అనేక పర్యాయములు తన్నుతాను అర్పించుకొనుటకు ప్రవేశింపలేదు. అట్లయినయెడల జగత్తు పునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసివచ్చును. అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్ను తానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణచేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను. మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును. ఆలాగుననే క్రీస్తుకూడా అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తనకొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపములేకుండ రెండవసారి ప్రత్యక్షమగును.

క్రీస్తు ఈ లోకములోనికి ప్రవేశించినప్పుడు దేవుడు పాపపరిహారార్థ బలులు కోరడంలో ఆనందించడని అన్నాడు (హెబ్రీ **10:5-6** చూడండి). ఆయన పరిశుద్ధ సన్నిధితో సహవాసము కలిగి నిలబడగలిగినప్పుడు మాత్రమే దేవుడు సంతోషిస్తాడు. తండ్రి సన్నిధానంలో నూతన నిబంధన మనలను చేర్చుటకు తగిన అవకాశం కల్పించడానికే ప్రభువు ధర్మశాస్త్రమునకు కట్టుబడి తన బాధ్యత నెరవేర్చినాడు.

యేసు తండ్రితో 'నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాను' అని చెప్పుచున్నాడు. ఇవన్నియు ధర్మశాస్త్రము చొప్పున అర్పించబడుచున్నవి. ఆ రెండవదానిని (నిబంధనను) స్థిరపరచుటకు మొదటిదానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారే అర్పించబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము (హెబ్రీ **10:9-10** చూడండి).

యోహాను **10:10**వ వచనంలో యేసు ఇలా చెప్పాడు "దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొర్రెలకు జీవము కలుగుటకును (పొంగి పొర్లి ప్రవహించునంతగా) అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను".

యేసు ఈ మాటలు మృతులకు కాక ఇంకను జీవించియున్నవారికొరకే చెప్పిన మాటలివి. మరి నేను జీవమివ్వటానికే వచ్చాను అని ఆయన చెప్పిన మాటల ఆంతర్యమేమిటి? అనగా దైవాత్మతో నిండిన జీవమివ్వటానికే వచ్చాను అని ఆయన ఉద్దేశమైయున్నది. మన భౌతిక జన్మతో మనమనుభవించే ప్రకృతి సంబంధమైన జీవంకన్నా మహోన్నతమైన సద్గుణాలుగల పరలోక సంబంధమైన నైతిక జీవమును పరిశుద్ధాత్మ ద్వారా పునర్జీవం పొందుట ద్వారా లభించిన మహత్తర జీవమని ఆయన భావం కావచ్చు.

దేవుని వలన కలిగిన పునర్జన్మ (ద్వితీయ) గురించి యోహాను **1:12,13**వ వచనాల్లో ఇలా చెప్పబడింది "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికందరికీ దేవుని పిల్లలగుటకు ఆయన వారికధికారమిచ్చెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తము వలనైనను, శరీరేచ్ఛవలనైనను పుట్టినవారు కారు". మానవాత్మలను యేసుప్రభువు తన పరిశుద్ధాత్మతో నింపుట ఎందుకవసరమో రోమా **8:8-11**లో ఇలా చూస్తాము.

> "కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు. దేవుని ఆత్మ మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మస్వభావము గలవారు గాని శరీరస్వభావము గలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడు కాడు. ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయన వాడు కాడు. క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. మృతులలోనుండి యేసును లేపి వాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును".

ఆత్మద్వారా తిరిగి జన్మించిన మన అందరికీ ఖచ్చితంగా ఇలాగే జరుగుతుంది. క్రీస్తును మన రక్షకుడుగా మనం అంగీకరిస్తే, జీవాత్మ మనలో నివసించి, మనం ఆత్మీయంగా ఎదగడానికి

దోహద పడుతుంది. మనం కేవలం ఊపిరి పీల్చుకోవడం లేదు; మనం ఏ విధంగా జీవించడానికి ఉద్దేశింపబడ్డామో అలాంటి నిత్యసత్యమైన జీవితం గడపటానికి సిద్ధపరచబడుతున్నా మన్నమాట.

యోహాను **1:4**వ వచనంలో యేసును గురించి ఇలా చెప్పబడింది "ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను". యేసులో ఉన్నదేమిటి? పరిశుద్ధాత్ముడు ఆయనలో ఉండెను. ఆయన నీటితో బాప్తిస్మం పొందిన రోజునే మహాశక్తితో ఆయన మీదికి దిగివచ్చాడు. పరిశుద్ధాత్మ శక్తితో దయ్యం పట్టిన వ్యక్తిని బాగుచేయడం ద్వారా తన ప్రభావాన్ని ప్రత్యక్షపరచుకున్నాడు. ఆయనకున్న ఆ నిత్యాత్మ శక్తినే మనకు కూడా దయచేయుటకు ఆయన వచ్చాడు. మనం ఆయనను అనుసరించడానికి, ఆయన అడుగుజాడలలో నడవడానికి, ఆయన చేసిన కార్యములను చేయడానికి మరియు ఆయనవంటి సత్ప్రవర్తన కలిగియుండడానికి నేర్పబడ్డాము.

నీటిబాప్తిస్మం తీసుకొనుటకు తనయొద్దకు వచ్చిన యేసును చూచి యోహాను ఎంత ఆశ్చర్యపడ్డాడో జ్ఞాపకం చేసుకోండి:

> "ఆ సమయమున యోహానుచేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయనుండి యొర్దాను దగ్గరనున్న అతని యొద్దకు వచ్చెను. అందుకు యోహాను – నేను నీచేత బాప్తిస్మము పొందవలసినవాడనై యుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా?' అని ఆయనను నివారింపజూచెను గాని, యేసు–ఇప్పటికి కానిమ్ము; నీతియావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డుకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను. దేవుని ఆత్మ పావురమువలె దిగి తనమీదికి వచ్చుట చూచెను" (మత్తయి **3:13-14**).

బాప్తిస్మము పొందుట ఎంత ఆవశ్యకమో మనము తెలుసుకొనుటకు యేసు బాప్తిస్మము పొందెను. యేసు బాప్తిస్మము సమయములోనే యోహాను పరిశుద్ధాత్మను ఎంతో శక్తివంతమైనదిగా చూశాడు మరియు అదే శక్తితో అతని భూలోక యాత్రలోని మిగిలిన సంవత్సరాల పరిచర్యలో ఇతరులకు ఆ శక్తిని చూపించాడు. ఆ జీవాత్మశక్తి మనకు కూడా అందుబాటులో ఉన్నది.

"మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల" (యోహాను **1:29-30**) అని చెప్పాడు. **2** కొరింథీ **3:6**వ వచనం నాకు ఎంతో ప్రీతిపాత్రమైనది "ఆయనే మమ్మును క్రొత్త నిబంధనకు అనగా అక్షరమునకు

కాదు గాని, ఆత్మకే పరిచారకులమవుటకు (తగిన లక్షణాలు, సామర్థ్యము, సమృద్ధి కలుగచేయుట ద్వారా) మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము (చట్టము) చంపునుగాని ఆత్మ జీవింపచేయును".

**2 కొరింథీ 3:17**వ వచనంలో "ప్రభువే ఆత్మ. ప్రభువు యొక్క ఆత్మ యెక్కడ నుండునో అక్కడ స్వాతంత్ర్యము (సమస్త నిర్బంధముల నుండి విముక్తి)నుండును" అని చెప్పబడినది. విషయము అవగాహన చేసికొనలేనిదేమియు కాదు. దైవాత్మ ఉనికి ఎక్కడ ఉంటుందో అక్కడ స్వేచ్ఛ, జీవము ఉంటుంది. ఆయన లేనిది సమస్తము (సంఘముతో సహా) మృతమైయుండి బానిసత్వముతో (సాతానుకు) నిండిపోతుంది.

నా జీవితంలో అనేక మృతప్రాయమైన సంఘాలను సందర్శించాను. దైవాత్మతో నిండి కళకళలాడుతున్న జీవంతో కూడిన సంఘాలను చూశాను. ఇలాంటి రెండు విధాలైన సంఘటనలను మీరు చూస్తే వాటిమధ్య వ్యత్యాసమేమిటో మీకు స్పష్టంగా తెలుస్తుంది.

పురాతనాచారాలు, నమ్మకాలు గల పాత నిబంధనకాలపు పద్ధతులతో మనము నివసిస్తున్నప్పుడు లేదా మృతప్రాయమైన చట్టనిబంధనలకు (**2 కొరింథీ 3:6** చూడండి) లోబడి ఉన్నప్పుడు నిజమైన జీవితాన్ని కాని, దాని అనుబంధ క్రియలనుగాని అనుభవించలేము. పరిశుద్ధాత్మతో నింపబడి మహిమ కొరకు ఎదురుచూస్తూ కృపలో ఎదుగుతున్నప్పుడు జీవితం ఆనందకరమౌతుంది. ఉదయాన్నే మేల్కొని మరొక శుభోదయం కొరకు ఎదురుచూసే పరిశుద్ధాత్మ నిరీక్షణతో నింపబడతాము. సమస్తము నయనానందకరమై జీవము కలిగినదిగా ఉంటుంది. ఆ జీవమే ఉత్తమము సరళతరమై సుఖాంతమైన జీవితానికి మార్గము సుగమం చేస్తుంది.

**1 యోహాను 5:12**లో క్రీస్తును కలిగియుండని ప్రజల జీవితం జీవితమే కాదు. ఈ మాట నడిచే, మాట్లాడే, ఊపిరి తీసుకునే ప్రజలను ఉద్దేశించినది. వారు సాధారణ జీవితంలో నడుస్తున్నవారే తప్ప వారి ప్రమాణాలు దేహసంబంధమైనవే కాని దైవప్రమాణాలకు నిలువవు. వాస్తవమైన జీవితం మనకుండాలని దేవుని కోరిక. ఆ జీవితం జీవాత్మతో నింపబడినదై క్రీస్తులో జీవించుటయై యుండాలి.

రోమా **8:2**వ వచనంలో పౌలు "క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను" అన్నాడు. దేవుని దాసులమైయుండి, మరణకారకమైన ఐహిక వాంఛలకు కట్టుబడి చేసే నిబంధనావళినుండి విముక్తులము కావలెనంటే, యేసుప్రభువు యొక్క జీవాత్మ మాత్రమే మనలను ఒడ్డుకు చేర్చగలదు. మనలను తన నివాసముగా పొందటానికి యేసు మన యొద్దకు వచ్చినప్పుడు ఆయన తనతో తన నిత్యజీవాత్మను వెంటతెస్తాడు. "ఒకడు నన్ను (నిజముగా) ప్రేమించిన యెడల వాడు నామాట

గైకొనును (నా బోధను అంగీకరించును), అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము (శాశ్వత నివాస స్థానము) (యోహాను **14:23**). ఇలాగు మనకు జరిగినప్పుడు, మనలో పరిణామము ప్రారంభమై మనకు కలిగినదేమిటి, దానిని పొందటానికి మనము చేయవలసినదేమిటి అను ఇంగిత జ్ఞానము మనలో ఉంటే జీవన విధానంలోనే మార్పులు (అంతరంగాలను దైవనివాసముగా మార్చుకునే ప్రక్రియ) సంభవించును.

ఈ పరిణామము వద్దనే ఇక్కడే బోధనావశ్యకత ప్రారంభమవుతుంది. దైవానుభవము కలిగి, దేవుని వాక్యమును ఇతరులతో పంచుకొనవలెనని తాపత్రయం ఉన్నవారు రక్షించబడిన, తగిన పరిజ్ఞానం లేక, జీవన గమనంలో కొట్టుమిట్టాడుతున్న విశ్వాసులైన యువతరం వారికి నిర్దిష్టమైన సేవనందించాలి. హోషేయ **4:6**వ వచనంలో "నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు" అని దేవుడన్నాడు. యేసులో విశ్వాసులమైన మనము ఆయనకు నిత్యవారసులము. మనకొక వారసత్వమున్నది. మనకున్నదేమిటో మనకు తెలియనప్పుడు దానిని మనము సద్వినియోగము చేసుకొనవలెను. ఎలాంటి జీవితం మనము అనుభవించాలని యేసుకోరుకుంటున్నాడో అది మనకు లభ్యం కావడానికి దైవవాక్కు ఎంతో ప్రాముఖ్యమైనది.

మనము ఆత్మీయంగా ఎదుగునట్లు జీవాత్మ మనకు సహకరించుట మాత్రమే కాక మనం సహకరిస్తే మన అంతరంగాలను శరీరాలను కూడా తాకును. ఆ సహకారం ఎలా ఉండాలి? కేవలం విశ్వాసం ద్వారానే. రోమా **8:11**వ వచనంలో "మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరము (నశించిపోయే స్వల్ప జీవిత కాలముకలదు) లను మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును" అని పౌలు వివరించాడు.

మనము నిజమైన విశ్వాసులమైతే, క్రీస్తుయేసును మృతులలోనుండి లేపిన వాని ఆత్మ మనలో కూడా నివసించుటను ఊహించుకోండి. మరలా చెప్పుచున్నాను *"క్రీస్తుయేసును మృతులలోనుండి లేపినవాని ఆత్మ మనలో నివసించుచున్నది"*. అది నిజమేనా? తప్పక నిజమై యుండాలి ఎందుకంటే (**2** తిమోతి **3:16** చూడండి) ఎందుకంటే దైవప్రేరితమైన శుద్ధాత్మ ఈ కార్యం జరిగిస్తున్నాడని పరిశుద్ధగ్రంథం చెప్తుంది.

మనము విశ్వాసంతో ఈ సత్యపరిధిలోనికి ప్రవేశిస్తే మన ఉత్తేజితాత్మ, భావనాత్మలనే కాక శరీరాన్ని కూడా రగిలించి సత్యజీవన గమనాన్ని వేగవంతం చేస్తుంది. మనలను మనం శుద్ధీకరించుకోవడమే కాక ఇతరులను ఉద్ధరించడానికి పరిశుద్ధాత్మ పరిచర్య ప్రారంభిస్తుంది. శుద్ధీకరించడం, స్వస్థపరచడం అన్న ప్రక్రియ ఎలా ఉత్తమమైన ఈవిగా భావించబడుతుందో మరోచోట చూద్దాం.

జీవాత్మగా దేవుని మనం అంగీకరించనట్లయితే, దేవుని సంపూర్ణక్రియలు మనయెడల ఆచరించబడడానికి పరిశుద్ధాత్ముడు అనుమతించడు. దేవుని జీవమును నీలోనికి నివాసస్థానముగా ఆహ్వానించుము మరియు చీకటిని వెలుగు ఏవిధంగా మ్రింగివేస్తుందో అదే విధంగా నీ జీవితంలో జీవము ద్వారా మరణము మ్రింగివేయబడుతుంది (**1 కొరింథీ 15:54; 2 కొరింథీ 5:4** చూడండి). ఒక చీకటి గదిలోనికి ప్రవేశించి లైటు వెలిగించుటను ఆలోచించండి. ఆ వెలుగు చీకటిని మ్రింగివేస్తుంది. యేసు లోకమునకు వెలుగైయున్నాడు మరియు ఆయన యొక్క ఆత్మ జీవాత్మయై మనల్ని ఓడించాలని ప్రయత్నిస్తున్న మరణమును మ్రింగివేస్తుంది (యోహాను **8:12** చూడండి).

## సత్యస్వరూపియైన ఆత్మ

> అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన (సత్యమును అనుగ్రహించే ఆత్మ) ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి (సంపూర్ణ సత్యములోనికి) నడిపించును (యోహాను **16:13**).

ఈ భాగంలో పరిశుద్ధాత్మ సత్యాత్మగా మారిన తీరును ప్రభువు వివరిస్తాడు. అంతేకాక "నేనే మార్గమును, సత్యమును, జీవమును" అని చెప్పియున్నాడు (యోహాను **14:6**). ఒకవేళ యేసుప్రభువు మరియు పరిశుద్ధాత్మలు ఇరువురు సత్యమైయున్నప్పుడు వారిరువురు ఒక్కరే అనునది యథార్ధమైనది.

పరిశుద్ధాత్మ మనలను సత్యములోనికి నడిపించాడు. యేసుప్రభువు మరణించి, సమాధి చేయబడి, పునరుత్థానుడైన పిమ్మట శిష్యులతో తాను ఇంకను నిర్వర్తించవలసిన కార్యములు ఇంకా ఉన్నాయని, కాని వారింకా సిద్ధముగా లేరని వారితో చెప్పాడు. యోహాను **16:12**వ వచనములో (సిద్ధపాటులేని కారణంగా కలుగబోవు పరిణామాలు వారు భరించలేరన్న భావనతో) వారు ఆ విషయాలను గ్రహించి, ఆ భారాన్ని మోసి, సహించే నైతికబలం వారికి లేదని అంటాడు. ఆ విషయాలను గ్రహించటానికి వారు సిద్దమవుతున్న సమయంలోనే క్రమంగా పరిశుద్ధాత్మ వారికా విషయజ్ఞానం కలిగించగలదని ఆయన **13,14,15** వచనాల్లో చెప్పాడు.

మన జీవితాలలోనూ పరిశుద్ధాత్మ పనిచేసే విధానం ఇదే. ఆయా సమయాలలో మనం చేయవలసిన దానిని మనకు చూపిస్తూ నెమ్మది నెమ్మదిగా మనలో ఆయన పనిచేస్తూ ఉంటాడు.

సత్యమనునది అద్భుతమైనది. ప్రభువు యోహాను **8:31,32**లో చెప్పినట్లు – ఈ సత్యము మనలను సమస్త బంధకాలనుండి విముక్తి చేస్తుంది. అంతటి ఆశ్చర్యకరమైన సత్యాన్ని స్వీకరించటానికి మన అంతరంగాలు సిద్ధంగా ఉండాలిగదా! అనేక పర్యాయాలు సత్యం చాలా

కష్టతరంగానే ఉంటుంది. మన సమయం తగినవిధంగా లేకపోయినట్లయితే ఈ నిజం మనలను కుదిపి వేస్తుంది.

పరిశుద్ధాత్ముడు సత్యమును ప్రారంభించాడు ఎందుకనగా, మనలను సంపూర్ణతలోనికి నడిపించుటకు ఇదే ఆయన పద్ధతియైయున్నది. మనలను మనము భద్రపరచుకొనుటకు మనలో అనేకముంది ఈ అవాస్తవమైన లోకంలో జీవిస్తున్నాము.

ఉదాహరణకు జీవితంలో నేనెదుర్కొన్న కష్టాలన్నింటిని బట్టి పరిస్థితులను మరియు ఇతర ప్రజలను నిందించేదానిని. సత్సాంగత్యాన్ని నెలకొల్పుకొని, వృద్ధిపరచుకోవడం చాలా కష్టంగా ఉండేది. ప్రజలతో మన మనుగడ సక్రమముగా సాగాలంటే, మనం అభివృద్ధి నిరోధకులను కూడా మార్చమంటూ (నేరాలు వారి మీద మోపటానికి బదులుగా) పోవాలని గుర్తించాను.

నా భర్త మనసు మార్చమని ప్రభువును ప్రార్థిస్తున్న సమయంలో పరిశుద్ధాత్మ శక్తి నన్ను తాకింది. ప్రధాన సమస్య నేనే అనుకొని, నా భర్త కాదన్న సత్యాన్ని గుర్తించే అవకాశం ఆత్మ కలిగించాడు. మూడురోజుల వరకు తేరుకోలేని భయంకర వాస్తవం ఒకటి నాకు తెలుపబడింది. నేను కాక నా ఇరుగుపొరుగు వారే నా సమస్యలకు కారణమనుకుంటున్న నాకు ఎంతటి అధోగతికి నేను దిగిపోతున్నానో, ఆ గతికి కారణమైన వివరాలను పరిశుద్ధాత్ముడు తెలియపరుస్తుంటే మహా వేదనకు, కుదుపులకు గురయ్యాను. నా ముగ్గురు కుటుంబ సభ్యుల ప్రవర్తన మూడు దినాల పాటు ఆత్మ వివరిస్తూ ఉంటే ఆవేదనచెందాను. ఆనందనిరోధకులు, దుష్టులు, స్వార్థపరులు, ఆధిపత్యాభిలాషులు, పెత్తనదారులు, వక్రభాషులు, అనిశ్చిత స్వభావులు, ఫిర్యాదులతో విసిగించువారు అయినవారితోనైనా జీవితం దుర్భరమని తెలియపర్చబడ్డాను.

ఈ సత్యాన్ని జీర్ణించుకోవడం దుర్భరమే అయింది. అయితే పరిశుద్ధాత్మ కృపవలన పరిస్థితులు అవగాహన చేసుకున్నాను. పరిశుద్ధాత్ముని శక్తి వలన నా గాయాలు మాని నూతన జీవితం ప్రారంభించాను. నేను ఈ దినములలో ప్రజలకు బోధించే సత్యాలు ఈ నా జీవితంలో **1976**వ సంవత్సరంలో సత్యాత్మ నాకు చేసిన ప్రబోధము. అప్పటినుండి సత్యము వెంట సత్యము వరుసగా నాకు నూతన జీవితాన్ని ప్రసాదించింది.

అవును, పరిశుద్ధాత్మ సత్యాత్మగా దేవుడు మనలను సర్వసత్యములోనికి నడిపించే సత్యాత్మ అవుతుంది.

వాస్తవాలను మరుగుచేసి నటన చాతుర్యపు ముసుగులో నకిలీ జీవితాలుగల ప్రజలున్న కాలంలో జీవిస్తున్నాము ఇప్పుడు మనము. అది తప్పు, మహాతప్పు. ప్రజలు సత్యమార్గంలో నడవడానికి నేర్పించబడకపోవుటే దీనికి కారణము. ఆ కారణము వలననే సంఘాల్లో ఉన్న

మనము కూడా అప్పుడప్పుడు తప్పటడుగులు వేస్తుంటాము. మనకు నేర్పబడ్డ విషయాలకు తగ్గ అవగాహనలేదు. ఎఫెసీ **4:15** ప్రకారము "ప్రేమ కలిగి సత్యము చెప్పుచూ క్రీస్తులోనే ఉండుటకు మనము అన్ని విషయాలలో ఎదుగుదుము (మాట్లాడుట, వ్యవహరించుట, జీవించుట మొదలగు సమస్త విషయములలోను)". లేఖనము చెప్పునది అదియే. సత్యాత్మతో నింపబడిన మనమెల్లరము సత్యమార్గపు జీవితాన్ని అనుసరించాలి.

"నిజమంటే (సత్యము) ఏమిటి?" అని అడిగే వారున్న రోజుల్లో, సత్యాన్ని గ్రహించి స్వీకరించిన నేను ధన్యురాలను. దినదినము సత్యాన్ని నా జీవితంలో ఆహ్వానించి ఆరాధిస్తాను. మోసకరమైన జీవితము నాకు అక్కరలేదు.

సాతాను కొన్నిసార్లు మనలను మోసం చేస్తున్నా అనేక పర్యాయములు మనకు మనమే మోసపుచ్చుకుంటుంటాము. అయితే పరిశుద్ధాత్మ శక్తి ప్రమేయముతో అనుభవించవలసిన నిజజీవితాలను సుఖవంతమైన జీవితాలుగా స్వకీయ అవగాహనతో సమకూర్చు కోవడమన్నమాట.

పరిశుద్ధాత్మ శక్తి నిత్యము నా జీవితంలోని పొరపాట్లను ఎదుర్కొనుట మాత్రమే కాక నన్ను కూడా పిరికిపందను కాకుండా తప్పులను ఎదుర్కొనే ధైర్యాన్ని కూడా నూరిపోశాడు. ఎందుకంటే పిరికివారికి సత్యమంటే భయం. ఎప్పుడు అసత్యము వెనుక దాగుకొని ఉంటారు.

మీ అంతరంగములోని ప్రతిఅణువులోనికి నీవు సత్యాన్ని ఆహ్వానించటానికి తగిన ధైర్యం, జ్ఞానమును నీవు కలిగివుంటే (అంటే నీ నివాసగృహం కాదు) ఎప్పటికీ మరువలేని ప్రకాశవంతమైన నిత్యజీవితము లోనికి ప్రయాణిస్తున్నావన్న మాట.

సంవత్సరాలుగా నేను విశ్వసిస్తూ వస్తున్న అసత్యాలన్నీ నన్నెవిధంగా బానిసత్వంలో ఉంచినవో గుర్తుకు వస్తే అనంతాశ్చర్యం కలుగుతుంది. అప్పట్లో నాకు సత్యమంటే భయం. అదే విషయం నన్ను సంకెళ్లలో బంధించి విముక్తి లేకుండా చేసింది.

నా కన్నతండ్రి నా బాల్యంలోనే నన్ను లైంగికంగా హింసించాడు. నాకు పట్టిన ఈ దుర్దశను తలంచుకోడానికి, మాట్లాడుకోడానికి కూడా మనస్కరించని నేను ఇల్లువదలి వెళ్లిపోయాను. శారీరక హింసనుండి తప్పించుకొని వేధింపులకు దూరమవుదామని ఆలోచించాను. అయితే ఆ వేధింపుల తాలూకు మరకలు నా అంతరంగం (నా మనస్సు, భావం, ఆవేశాలతో సహా) నుండి, శరీరస్థితి నుండి తొలగిపోయిందన్న గుర్తింపు కలుగనే లేదు. బాల్యంలో నేననుభవించిన తీవ్రమైన ఒత్తిడి నన్ను శారీరక అస్వస్థతకు గురిచేసి మరమ్మత్తు చేయవలసిన స్థితికి తెచ్చింది. నా గతం నుండి దూరం కావాలని నేనెంత ప్రయత్నం చేసినా నా గతకాలపు నీలినీడలు నన్ను వదలలేదు. ఆ గతాన్ని ఎంత నిర్లక్ష్యం చేద్దామనుకున్నా అది పెరిగి పెద్దదై రాచపుండు అయినట్లు వృద్ధి అయింది.

పరిశుద్ధాత్మ నన్ను మేల్కొలపటం ప్రారంభమైన తరువాత, నా వలనే తన తండ్రి లైంగిక చర్యకు గురియైన ఒక స్త్రీ వ్రాసిన గ్రంథమును నా చేతులకు అందించాడు. పుస్తకం చదువుట ప్రారంభించిన తరువాత ఆ రచయిత్రికి కూడా నాకు కలిగిన సంఘటనలు ఎదురైనట్లు తెలుసుకున్నాను. ఈ సంఘటన మరచిపోదామనుకున్న నా జ్ఞాపకాలను వెలికితీసి అప్పటి మానసిక ఒత్తిడికి మరలా గురిచేసింది. ఆ పుస్తకాన్ని విసరివేసి ఇక ఎప్పటికీ ఈపుస్తకం చదవకూడ దనుకున్నాను. ఆయన పవిత్ర హస్తాన్ని అందిపుచ్చుకోడం అవసరమన్న సత్యాన్ని గుర్తుంచుకోడానికి పవిత్రాత్మచే ఈ స్థలానికి తీసుకొని రాబడ్డాననుకున్నాను.

గతంలో మనకు ఏర్పడ్డ గతాలన్నింటిని అధిగమించి విముక్తి పొందాలంటే దైవసహాయంతో వాటినెదుర్కొని ఆయనే వాటిని మననుండి త్రోసివేయనివ్వాలి. ఆయన ద్వారానే ప్రతికార్యం జరగాలి తప్ప ప్రక్కదారి పట్టే మన ప్రయత్నాలు సత్ఫలితాలనియ్యవు.

నేను, మావారు ఏ నగరానికి సమీపిస్తున్నా నా ద్వారా వాహనం వెళ్లడానికి మరోప్రక్క దారి ఏమైనా దొరుకుతుందేమోనని వెదకడం నా ఆనవాయితీ. అలాంటి ప్రక్కదారి దొరికితే నగర వాహనాల ఒత్తిడి వదులుకొని త్వరగా మరో మార్గం ద్వారా గమ్యం చేరడానికి అవకాశం దొరికినందుకు సంతోషించేవాళ్లం. ఇది రోడ్డు మీద ప్రయాణానికి అనుకూలమే గాని జీవన గమనానికి మాత్రం కాదు. సహజము, సత్యమైయున్న మార్గాల ద్వారానే తప్ప, ప్రక్కదారుల గుండా కాక నేరుగా ముందుకెళ్లడమే జీవిత లక్ష్యం కావాలి.

సత్యం గురించి భయపడే అవసరం లేదు. కొన్నిసంగతులు తెలుసుకోడానికి శిష్యులు సిద్ధంగా లేరనుకున్నప్పుడు అవి వారికి చెప్పడానికి ప్రభువు నిరాకరించాడు. నీవు సర్వసన్నద్ధంగా లేనప్పుడు తన పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు తన ప్రణాళికను బయలుపరచడు. బయలుపరిచాడంటే నీకు తెలిసినా తెలియకపోయినా నీవు సిద్ధపడినట్లే. మన ఆలోచనల యెడల కాక దేవునియెడల పరిపూర్ణ విశ్వాసముంచాలి.

## విజ్ఞాపనచేయు ఆత్మ

> దావీదు సంతతివారిమీదను యెరూషలేము నివాసులమీదను కరుణ నొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరింపగా... **(జెకర్యా 12:10).**

పై వాక్యమును గమనిస్తే పరిశుద్ధాత్మ దేవుడు విజ్ఞాపనాత్మ (అభ్యర్థనాత్మ) అని మనకు తెలుస్తుంది. అంటే అతడే ప్రార్థనా ఆత్మ. ప్రార్థించాలనే ప్రేరణ మనకు కలుగుతున్నదంటే ఆ ప్రేరణ పరిశుద్ధాత్మునిదే. ఎంత తరచుగా ఆయన మనలను చేయను ప్రేరేపిస్తాడో మన అవగాహనకు రాదు. ఓ ప్రత్యేకమైన వ్యక్తినో, స్థితినో పదే పదే మన మనః ఫలకము మీదికి

తెచ్చుకొనుట ఎంతో ఆశ్చర్యము. సాధారణంగా మనమెవరినో గుర్తు తెచ్చుకునేటప్పుడు తరగని ఆలోచనలతోనే ఉంటాము తప్ప ప్రార్థించము గదా.

ప్రార్థించుటకు మనలను పరిశుద్ధాత్ముడు ప్రేరేపిస్తున్నాడన్న అవగాహనకు రావడానికి మనకు చాలా సమయం పడుతుంది. దినదినము మనకు కలిగే అనేక క్రియలు అనుభూతులు, తలవని తలంపులుగా జరిగాయని అనుకుంటాము తప్ప ప్రభువు తన ఆత్మ ద్వారా అవి మనకు కలిగిస్తున్నాడని భావించము. నిర్ధారణ కొరకు చిన్న ఉదాహరణ క్రింద ఇవ్వబడింది.

ఒక సోమవారము రోజున మా పాస్టరు గారిని గురించి ఆలోచిస్తూ కూర్చున్నాను. ఆయన అన్నా, ఆయన పరిచర్యలన్నా నాకెంతో ప్రియము. అలాంటప్పుడు ఆయనను గూర్చి ఆలోచించడం అసందర్భం కాదుగదా! ఇలా వరుసగా మూడు రోజులు నా ఆలోచనలలోనికి ఆయన వస్తూనే ఉన్నాడు. ఆయనతో మాట్లాడాలనే ఉత్కంఠ నాలోరేగుతుది. మరి నేను పనుల తొందరలో ఉండుటతో ఆయనను పిలువలేకపోయాను. (ఇలాంటి సంఘటన ఏదైనా గుర్తువస్తుందా?)

ఆ బుధవారం ముందుగా ఏర్పాటైన ప్రకారం ఓ స్థలానికి వెళ్తుండగా అక్కడ మా పాస్టరుగారి కార్యదర్శి కనిపించింది. ఆయన ఎలా ఉన్నారని నేనామెను అడిగాను. నాకు తెలిసిన విషయం ఆయన జబ్బు పడిన మీదట – వైద్యుని వద్దనుండి తిరిగి వస్తున్నప్పుడు ఫోన్‌కాల్ ద్వారా ఆయనకు తెలియపరచబడిన విషయం ఏదనగా అతని తండ్రికి కాన్సర్ నిర్ధారించబడిందని మరియు అది శరీరమంతా శీఘ్రంగా ప్రాకుతుందని తెలియపరచబడింది.

నాకు వెంటనే మనస్సులో మెదిలింది. అంతగా ఆ వారంలో ఆయన ఎందుకు నా జ్ఞాపకాలలోనికి వచ్చాడో. ఆయన గురించి ప్రార్థించడానికి నేను సమయం తీసుకోలేదు. ఆయనను గురించి పదే పదే ఆలోచించానే తప్ప ఆయనను పిలవాలని ఆయన కొరకు ప్రార్థించాలనే తలంపు రాలేదు.

అవును, పరిశుద్ధాత్మ నడిపింపును నేను పొందలేదని చాలా విచారపడుతున్నాను. దేవుడు మరొకరి ద్వారా మా పాస్టరు గారిని హెచ్చరించడానికి ఆ వారము అంతే ప్రయత్నం చేసివుంటారని అనుకుంటున్నాను. నేను సోమవారం (పాస్టరు గారు నా తలంపులలోనికి వచ్చిన మొదటిరోజు) వారి కొరకు ప్రార్థన చేసివున్నా లేదా ఫోన్ ద్వారా మాట్లాడివున్నా తనకు కలుగబోతున్న ఆపద (వినిన దుర్వార్త) తనను చేరేటప్పటికి పరిశుద్ధాత్మ మేల్కొలుపు ద్వారా ఆయనను హెచ్చరించ గలిగానన్న తృప్తి మిగిలేది.

దేవుడు మనలను తన వార్తాహరులుగాను, పరిచారకులుగాను, ప్రతినిధులుగాను వినియోగింప కోరుకుంటున్నాడు. మనమే ఈ అభ్యర్థనాత్మకు అందుబాటులోఉండటానికి

నేర్చుకోవాలి. నేనిప్పుడు చెప్పిన అనుభవాలు జీవితంలో చాలామందికి ఎదురైయుండవచ్చు. అయితే ఇట్టి జీవితానుభవములనుండి మన పొరపాట్లను మనం తెలుసుకోగలము.

ప్రార్థనా జీవితానికి మనలను నడిపించడమేకాక పరిశుద్ధాత్ముడు ప్రార్థించడానికి సహాయపడతాడు. మనకేమి కావలసివుందో, దేని కొరకు మనం దేవుని అర్థించాలో మనకు తెలియకపోయినా ఆయనే మనకు మార్గం చూపి నడుపుతాడు (రోమా **8:26-27**).

మన ద్వారానే జరుగవలసియున్న ఎన్నో దైవకార్యాలు సఫలం కావడానికి విజ్ఞాపనాత్మను మన జీవితాలలోనికి ఆహ్వానించి ప్రార్థనా పరిచర్యను వృద్ధి చేసుకుందాం. నీకు ప్రార్థనా ఫలితంగా ఉత్పన్నమయ్యే అనేక ఆశ్చర్యక్రియలు గమనించబడుట ఎంత ఆనందకరము!

## దత్తపుత్రాత్మ

> ఏలయనగా మరలా భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్తపుత్రాత్మను పొందితిరి. (కుమారత్వాన్ని ప్రసాదించే) ఆ ఆత్మను కలిగినవారమై మనము అబ్బా (తండ్రీ), తండ్రీ అని మొరపెట్టుచున్నాము" (రోమా **8:15**).

ఈ పై వాక్యము పరిశుద్ధాత్మను మనకు దత్తపుత్రాత్మగా బోధపరుస్తుంది. మొదట మనము బయటి వారమైనా అనగా ఏవిధంగాను దేవునికి సంబంధించని వారమైనా ఆయన కుటుంబములోనికి స్వీకరించబడ్డామని తెలియపరుస్తుంది. పాపులము, సాతాను బానిసలమైన మనలను దేవుడు తన మహోన్నత కృపద్వారా మనలను బానిస శృంఖలాలనుండి విడుదల చేసి తన స్వకీయ పుత్రుని రక్తముతో మనలను కొన్నాడు.

> అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి మనము మన అపరాధములచేత చచ్చిన వారమైయుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను (ఎఫెసీ **2:4-5**).

దత్తత (స్వీకారము) అను పదము సాధారణార్థములో ఉపయోగిస్తూ ఉంటాము. సంతానహీనులైన అనేకులు తల్లిదండ్రులులేని పిల్లలను ప్రత్యేకముగా ఎంపిక చేసి స్వీయసంతానంగా స్వీకరించి పెంచుకోవడం మనకు తెలుసు. కొన్నిసంఘటలను చూస్తూ వుంటే ఒక కుటుంబంలో జన్మపొందటం కంటే ఈ మార్గము ఉత్తమమైనదేమో అన్న భావం కనిపించక మానదు. తల్లిదండ్రులకు ఇష్టమైన తాము కోరే విధానం కాక కుటుంబంలో పిల్లలు కలగడం అనునది విధివిధానం వలన జరిగిపోతుందంతే. ఇక బిడ్డలను దత్తతగా స్వీకరించడమంటే, వారిని ప్రత్యేకంగా ఎంపిక చేసికొని ప్రత్యేక ప్రణాళికతో నిర్ణయం చేసుకొంటారు కనుక సమస్యలు తక్కువ.

తరచుగా పెంపుకు వచ్చినవారిలో కలిగే తిరస్కార భావాల కారణంగా కొన్ని సమస్యలు ఉత్పన్నం కావచ్చు. ఆ సందర్భాలలో వారికి పరిస్థితులలో ప్రతికూలభావాలు తొలగించి అనుకూల భావాలపైన అవగాహన కల్గించవలసి ఉంటుంది. వారియెడల తమ అనురాగభావాలను వ్యక్తం చేయదలచుకున్నప్పుడు పనికట్టుకొని వారి నడతను సక్రమ పద్ధతిలో తీర్చిదిద్దాలనుకున్నప్పుడు దానికొరకై వెచ్చించే కొన్ని గంటల సమయం వృధా క్రిందికి రాదు.

దేవునికి మన యెడల కలిగే భావపరంపర లేఖనములో ఈవిధంగా చెప్పబడింది:

> ఎట్లనగా (తన ప్రేమలో) తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా (ప్రేమతో మన యెడల తన ప్రణాళిక వేసుకొని) తనకోసము నిర్ణయించుకొని, (వాస్తవంగా మనలను తన స్వంతవారినిగా ఏర్పరచుకొని), మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై (ఆయన కొరకు మనలను పరిశుద్ధపరచి వేరుపరచెను) యుండవలెనని (బయలుపరచి) జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను (ఎందుకంటే అది ఆయనకు తృప్తినిచ్చే దయగల ఉద్దేశము గనుక) (ఎఫెసీ **1:4–5**).

దేవుడు మహా దయతో నన్ను దత్తత తీసుకొనిన ఆశ్చర్యకరమైన స్థితిని గురించి లేఖనపఠనం ద్వారా ధ్యానిస్తూ ఉంటాను.

కీర్తన **27:10** ఈ విషయంపై మరొక గొప్ప వాక్యమైయున్నది. నా తల్లిదండ్రులు నన్ను విడిచినను యెహోవా నన్ను చేరదీయును (తన బిడ్డలుగా స్వీకరిస్తాడు). తమ తల్లిదండ్రుల ప్రేమను కోల్పోయి నిరసించబడిన వారికి నేనెప్పుడు ఈ వాక్యాన్ని వినిపించి ఓదార్చుతుంటాను. వారికది ఎంతో ఓదార్పు నిస్తుంది.

**23** సంవత్సరాల వయస్సులో నా భర్త డేవిడ్‌ను స్వీకరించినప్పుడు నాకు గత వివాహం ద్వారా కలిగిన తొమ్మిది నెలల బిడ్డ (అది నా **18**వ ఏట కలిగినది) ఉన్నాడు. కాముకుడై నన్ను వదలివేసిన నా తొలి భర్తనుండి నేను విడాకులు తీసుకున్నట్లు చెప్పాను. డేవ్ తనను పెళ్లాడవలసినదిగా నన్ను కోరినప్పుడు "నాకు పుత్రుడున్న సంగతి మీకు తెలుసు. నేను కావాలనుకుంటే నా బిడ్డను కూడా స్వీకరించవలసి ఉంటుంది" అని చెప్పాను.

డేవ్ ఒక ఆశ్చర్యమైన విషయం నాతో చెప్పాడు. "నీ కొడుకు గురించి నాకంతగా తెలియదు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను అన్నదే నాకు తెలుసు. కనుక నీలోని నీ యొక్క దేనినైనా ఏ భాగమునైనా ప్రేమిస్తాను".

నేను డేవిడ్ అనేవ్యక్తినే తరువాత జీవితంలో వివాహం చేసుకోవలసి వస్తుందని తెలియకపోవడంవలననే నాబిడ్డకు డేవిడ్ అని నామకరణం చేశాను. వానినే డేవ్ తన బిడ్డగా స్వీకరించాడు. మనకు తెలియకపోయినా దేవునికి తెలుసు. తగ్గ ఏర్పాట్లు ముందుగా ఆయన చేస్తాడు.

దేవుడు మనల్ని స్వీకరించే పద్ధతికి ఈ కథనానికి సారూప్యత కలదు. క్రీస్తునందు విశ్వాసులమైన మనము ఆయనలోని భాగమే. సృష్టికార్యమునకు ముందే దేవుడు, క్రీస్తును విశ్వసించిన ఆయనను ప్రేమించిన వారందరు తన ప్రేమకు పాత్రులవుతారని తనచేత స్వీకరించబడతారని నిర్ణయించాడు. యేసును తమ నిజరక్షకునిగా అంగీకరించిన వారందరిని తాను స్వీకరించానని (దత్తత తీసుకోవాలని) ఎప్పుడో నిర్ణయించారు ఎఫెసీ **1:3-6** చూడండి.

నూతన జన్మద్వారా మనము దేవుని కుటుంబములో చేర్చబడతాము. ఆయన మనకు తండ్రి అవుతాడు. దేవుని వారసులమై, క్రీస్తుతోకూడి సహవారసులమై (రోమా **8:16-17** చూడండి) ఆయన బిడ్డలుగా ఉంటాము. ఆయన ఆత్మ మనలో ఉన్నది. మేయర్ ఆత్మ నా బిడ్డలతో ఉన్నట్లుగా (నా దృక్పథం, నా మనోనిర్మాణచట్రం) నా బిడ్డలలో ఉన్నట్లుగా బిడ్డలుంటే మీ ఆత్మ మీ పిల్లలలో ఉంటుంది. మీ మేధా శక్తిని మీ బిడ్డలు వారసత్వముగా పొందుతారు. వారి నరాలలో మీ రక్తమే ప్రవహిస్తుంది. మీ శరీరాకృతి పొందటం ద్వారా మీ క్రియలను, మీ పద్ధతులను అనుకరించటం ద్వారాను మిమ్మల్ని పోలివుంటారు.

నా కుమార్తెలలో ఒకామె దాదాపు నాలాగే కనిపిస్తుంది. నా కుమార్తెలిద్దరి పాదాలు నా పాదాలలాగానే రూపొందించబడ్డాయి. నా కాళ్లేమో నా తల్లిగారి కాళ్లులాగా ఉంటాయి. నా కాళ్లు చిన్నవ్రేళ్లు గోళ్లు కొంత అసాధారణంగా ఉంటాయి. మా పెద్దబ్బాయి కాళ్లు అలాగే ఉంటాయి. అతని శరీర నిర్మాణము నాలాగే ఉంటుంది. నాలాగే ముక్కు ముఖం కనిపించే మా అమ్మాయి శరీర నిర్మాణం వాళ్ల తండ్రిది లాగానే ఉంటుంది.

ఈవిధంగా ఆలోచిస్తూ ఉంటే మనకు కుతూహలం రేగుతుంది. దేవునితో మనకున్న సాన్నిహిత్యంలో ఉన్న ఆత్మీయపోలికలు ఈ సాధారణ ఉదాహరణల (పై మా కుటుంబ సభ్యుల పోలికలవంటివి) తో పోల్చి చూడండి. ఎంతటి ఉద్రిక్తతకు గురియవుతారో.

ఆయన మార్గాలను, గుణాలను మనము కలిగియుండాలి. ఆయన శీలము మనలో ముద్రించబడాలి (ఆయన కుమారులము, కుమార్తెలము గనుక). యోహాను **14:9**వ వచనములో "నీవు నన్ను చూచిన యెడల నాతండ్రిని చూసినట్లే" అని ప్రభువన్నాడు. మనం కూడా ప్రభువన్నట్లు అనగలిగిన ధైర్యం, స్థైర్యం, అనుభవం, అలవాట్లు సంతరించు కోనక్కరలేదా?

ప్రభువు మనలను స్వీకరించకపూర్వం మనము ఆయన పోలికలలో ఉండనట్లే స్వీకృత (దత్త) పుత్రుడు స్వీకరించిన (దత్తత తీసుకున్న) తండ్రిని పోలియుండకపోవచ్చు. ఈ స్వీకృత పుత్రుడు కూడా (పెంపకం ప్రభావం వలన) దత్తత తీసుకున్న తండ్రి గుణాలను సంతరించుకోగలడు. నా పెద్దకుమారుడు డేవిడ్‌ను నా భర్త డేవ్ స్వీకృతపుత్రుడుగా పొందినాడంటే ప్రజలు ఆశ్చర్యపోతారు. తరచుగా వారు "అచ్చం మీ నాన్న గారి లాగే ఉన్నావు" అంటారు. అది అసంభవం. ఎందుకంటే నా భర్త డేవ్ జన్యువులు ఏవీ (రక్తకణాలు) నా కుమారునికి సంక్రమించలేదు.

నేను నా దేవుని కుటుంబంలోనికి స్వీకరించబడిన ప్రారంభంలో నేను ఆ తండ్రివలె ప్రవర్తించలేదు. కాలక్రమములో గణించదగ్గ మార్పువచ్చిన తరువాత ప్రజలు నాలో ప్రభువును చూడగలుగుతున్నారు. నేను ఆయన వలె ప్రవర్తించాలని ప్రార్థించుచున్నాను.

స్వీకృతాత్మ (దత్తపుత్రాత్మ) మహదాశ్చర్యకరమైన పరిశుద్ధాత్మ పరిశుద్ధ దేవుని కుటుంబంలోనికి నన్ను ప్రవేశపెట్టే నిమిత్తం నెమ్మది నెమ్మదిగా నాలో ఉత్కంఠ రగిల్చి, దేవుని కుమార్తెగా ఎదిగే స్థితికి నన్ను తెచ్చి క్రీస్తుతో సహవారసురాలిగా సంధించాడు. ఈ కుటుంబ సంబంధాల పరిజ్ఞానమే దేవుని సింహాసనం ఎదుటకి ధైర్యంగా వెళ్లేస్థితి కల్పించి మన మనవులను ఆయనకు చేరేటట్లు చేయును (హెబ్రీ **4:16,** ఫిలిప్పీ **4:6**). దేవుని కుటుంబంలోనికి నిన్ను చేర్చిన పరిశుద్ధాత్ముడే స్వీకారాత్మ. నీ మనస్సుకు ప్రేరణ కల్పించి దేవుని కుటుంబంలోనికి నిన్ను లాగిన శుద్ధాత్మ. బహుశా ఇది చదువుతున్న ఈ క్షణాల్లోనే పని జరిగించుచున్నాడేమో.

నా బిడ్డలు ఎప్పుడూ నా యెదుట వారి తండ్రియెదుట తమ కోరికను వెల్లడించటానికి వెనుకాడరు. వారు ఏక కుటుంబంలోని సభ్యులే. ప్రేమించబడుతున్నామన్న జ్ఞానం గలవారు గనుక మరలా ఈ ఇంగిత జ్ఞానమే వారిని ధైర్యంగా మాముందుకు తీసుకురాగలుగుతుంది. మన పరలోకపు తండ్రి విషయంలోను, పరిశుద్ధాత్మ విషయంలోను అలాంటి స్థితినే కలిగివుండటానికి మనము నేర్చుకోవాలి. అలా చేసే అవకాశం మనమాయనకిస్తే ఈ సత్యాన్ని స్వీకారాత్మ మన అంతరంగంలో నిలుపుతాడు.

## పరిశుద్ధమైన ఆత్మ

> యేసుక్రీస్తు (ఆయన పరిశుద్ధ స్వభావమును) పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను (రోమా **1:4**).

తాను దేవుని యొక్క పరిశుద్ధత అయినందున, యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించిన వారందరిలోను ఈ పరిశుద్ధతను చూపించే పనికి నియమింపబడినందున ఆయనకు పరిశుద్ధాత్ముడని నామకరణం చేయబడింది.

**1** పేతురు **1:15,16**లో "మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులైయుండుడి".

ఆ రీతిగా ప్రవర్తించటానికి తగిన సహాయము చేయకుండా దేవుడు ఎప్పటికీ మనలను పరిశుద్ధులుగా ఉండుడని చెప్పడు. అపవిత్రాత్మ మనలను ఎన్నటికి పవిత్రులుగా చేయలేడు. కనుక దేవుడు మన హృదయాలలో నిర్దిష్టమై సంపూర్ణమైన కార్యము జరిపించటానికి తన పరిశుద్ధాత్మను పంపుతాడు.

ఫిలిప్పీ **1:6**లో అపొస్తలుడైన పౌలు మనలో సత్కార్యము జరుపుటకు ప్రారంభించిన దేవుడు దానిని జయప్రదంగా ముగించుటకు సమర్థుడైనవాడు అని అంటాడు. మనము భూమిపైనున్నంత కాలము పరిశుద్ధాత్ముడు మనలో తన కార్యాలను చేస్తూనే ఉంటాడు. పాపము దేవునికి అసహ్యము గనుక మనలో ఆ ఛాయలు కనిపించినప్పుడు వెంటనే దానిని కడిగివేయటానికి పూనుకుంటాడు.

పరిశుద్ధాత్ముడిని మనలో నింపుకోవడం ఎంత అవసరమో తేల్చటానికి ఈ ఒక్కకారణం చాలు. పరిశుద్ధాత్ముని పని జీవితంలో మనకు మంచి దారి చూపి నడిపించుట మాత్రమే కాదు గాని దేవునియొక్క పరిశుద్ధ సహకారంతో, ఆయనకు అసంతృప్తి కలిగించే ఆచరణ మనలో ఉంటే వెంటనే దానిని తొలగించటానికి ఉపయోగింపబడుతుంది.

పరిశుద్ధాత్ముడు నిత్యం యేసును మహిమపరుస్తూ మనము కూడా అలాగే ప్రవర్తించేలాగున ప్రేరేపిస్తూ ఉంటాడు. యోహాను **14:2,3**లో యేసుప్రభువు "మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును" అన్నాడు. పరిశుద్ధాత్మ దేవుడు ఆయనతో "నేను వెళ్లి వారికి స్థలము సిద్ధపరచెదను" అన్నట్లున్నది.

యేసు పరమునందుండి మనకొరకు స్థలము సిద్ధము చేస్తున్నాడు. పరిశుద్ధాత్ముడు అక్కడికి చేర్చడానికి మనలను సిద్ధం చేస్తున్నాడు.

యెషయా **4:4**లో పరిశుద్ధాత్మను తీర్పు తీర్చు ఆత్మగాను, దహించు ఆత్మగాను చెప్పబడింది. "ప్రభువు సీయోను కుమార్తెలకున్న కల్మషమును కడిగివేయునప్పుడు యెరూషలేమునకు తగిలిన రక్తమును దాని మధ్యనుండి తీసివేసి (తీర్పు తీర్చు ఆత్మద్వారా, దహించు ఆత్మద్వారా) దాన్ని శుద్ధిచేయును".

తీర్పరి ఆత్మగాను, దహించు ఆత్మగాను చెప్పబడే పరిశుద్ధాత్మ దేవుని యొక్క ఆత్మగా తెలియబడవలెను. మనలోని పాపాలయెడల తీర్పుతీర్చి, వాటిని దహించివేస్తుంది. మన ఆలోచనల మేరకు ఇది ఆనందకరమైన కార్యక్రమము కాకపోయినా అది కాలక్రమేణా దేవుడు

మనలను ఏవిధమైన స్థితిలో ఉండాలని కోరుకుంటున్నాడో ఆయన మహిమార్థమైన ఆ గొప్పస్థితికి మనం చేరుకుంటాము.

మనలో ఆయనకు అయిష్టమైన సమస్త కల్మషములను దహించివేసే ప్రక్రియకు ఆయన పరిశుద్ధాగ్నికి మనం సహకరిస్తున్నామా? హెబ్రీ **12:10**లో మనమాయన పరిశుద్ధాత్మలో పాలివారము కావడానికి ఆయన మనలను కడిగి మన భాగ్యం నిమిత్తమే శుద్ధులముగా చేస్తాడు. దేవుడని చెప్పబడింది ఒక పాదము ఈ లోకములోను (ఈ లోక వాంఛలలోను) మరొక పాదము దైవ రాజ్యములోను (దైవసన్నిధికోరే స్థితిలో) ఉంచే క్రైస్తవుడుగా రాజీ పడవద్దు. అనునిత్యము ఆయన దహనాత్మ మీలో పని చేసేవిధంగా దహనాత్మతో సహకరించు. నులివెచ్చగా ఉండకు. అది దేవునియొక్క పుత్రత్వంయెడల ఆయన చూపే అవాజ్యప్రేమ విధానం కనుక ఈ దహనాత్మ ప్రక్రియకు అవరోధం కల్పించరాదు.

> *ప్రభువు తనను ప్రేమించిన వారిని శిక్షించును. తాను స్వీకరించిన ప్రతి కుమారుని దండించును.* అని వ్రాయబడిన హెబ్రీ **12:6,7**లను గుర్తించి ఆయన క్రమశిక్షణకు లోబడి నీ విషయంలో తన కుమారునికి వలెనే వ్యవహరిస్తూ ఉంటాడు. కనుక (సవరణ ద్వారా) తండ్రిచేత క్రమశిక్షణ ద్వారా సవరించబడని కుమారుడు ఎక్కడ ఉంటాడు?

పరిశుద్ధాత్మ శక్తితో కన్యయైన మరియ గర్భవతి అయింది. దేవుని దూత ఆమెకు ప్రత్యక్షమై తాను కుమారునికని యేసు అను నామకరణం చేస్తావని ఆయన దేవుని కుమారుడని పిలువబడతాడని చెప్పినప్పుడు మరియు దూతతో అన్నది - "నేను పురుషుని (పురుషునితో శరీరసంబంధం కలిగియుండని) ఎరుగనిదాననే; యిదేలాగు జరుగునని దూతతో అనగా, దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చునుప సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై (పాపరహితమైన) దేవుని కుమారుడనబడును" అని చెప్పాడు (లూకా **1:34,35**)

పరిశుద్ధాత్మ మరియను కమ్ముకొని ఆమె గర్భంలో "పరిశుద్ధక్రియ"ను ప్రవేశపెట్టాడు. ఈ పరిశుద్ధశక్తి ఒక విత్తనంగా ఆమె గర్భంలో నాటబడింది. నరుల పాపపరిహారార్థం జన్మించవలసిన వ్యక్తిగా ఆ గింజ మానవపుత్రుడుగా దైవపుత్రుడుగా ఆమె గర్భంలో పరిణామం చెందింది.

మనం మరలా జన్మిస్తే మనలోనూ ఇలాంటి పరిణామమే జరుగుతుంది. "పరిశుద్ధక్రియ" పరిశుద్ధాత్మ విత్తనంగా మనలో ప్రవేశపెట్టబడుతుంది. మనం ఆ విత్తనానికి నీరుకట్టి "లోకసంబంధమైన గురుగులు" దాని పెరుగుదలను అడ్డగించకుండునట్లు జాగ్రత్తపడి పోషిస్తే సత్యకరమైన మహా వృక్షంగా అది రూపుదిద్దుకుంటుంది. "ఆయన మహిమ పొందునట్లు దేవుని చేత విత్తబడినది" (యెషయా **61:3**) గా వృద్ధి చెందుతుంది.

పరిశుద్ధతను కలిగియుండుటకు మన ప్రభువు వాక్యము ద్వారా హెచ్చరించబడ్డాము. ఈ "పరిశుద్ధతను కలిగియుండు ప్రక్రియ" (హెబ్రీ **12:14**)లో మన హృదయాలను లభ్యంచేస్తే పరిశుద్ధాత్మ మనలను నడిపించుటకు సహాయపడతాడు.

పరిశుద్ధాత్మను కోరే ఎల్లరును పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపబడాలి. అది జరగాలంటే మన ఇంటి ప్రతీగది (హృదయాంతరంగము) లోనికి ఆయన ప్రవేశించే అవకాశం కల్పించాలి. ఒక్కోసారి ఎవరు గమనించకుండా ఒక ప్రత్యేక గదిలో కొన్ని వస్తువులును ఎలా మూసివేస్తామో అలాగే మన జీవితంలోని కొన్నిభాగాలను దేవుని దృష్టిపడకుండా మూసివేస్తాము.

మా ఇంటిలో ఒక ప్రత్యేక సామానుల గది ఉన్నది. మా ప్రయాణాల కవసరమైన వస్తువులను సర్దుకోడానికి ఆ గదిని నేను నా భర్త ఉపయోగిస్తూ ఉంటాము. ఆ గదిలో పెట్టెలు, ప్రయాణపు సంచులు మాత్రమే కాక మాతో ప్రయాణంలో తీసుకొని వెళ్లబడే అనేక అంశాలతో నిండివుంటుంది. ఆ గది అందంగా తీర్చిదిద్దబడేది కాదు ఇతరులకు ప్రదర్శించదగినది కాదు గనుక దానిని ఎప్పుడూ మూసే ఉంచుతాము.

నా జీవితంలోని అనేక సంవత్సరాల పాటు ప్రార్ధనా మందిరానికి వెళ్లే క్రైస్తవురాలినైయుండి కూడా, నా హృదయంలోని కొన్నిభాగాలు పరిశుద్ధాత్ముని దృష్టి తాకకుండా మూయబడివుండేవి. నరకప్రాప్తి నుండి దూరం కావడానికి తగినంతగా యేసును పొందాను అని ఎప్పుడూ అనుకుంటూ ఉన్నా, విజయపథంలో ఆయనతో నడిచేశక్తి చాలినంత లేదని నాకు తెలుసు. **1976**వ సంవత్సరంలో గౌరవ భావంతో కూడిన భయం కలిగే సంఘటన ఒకటి దేవునికి నాకు మధ్య జరిగింది. అది పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందే క్రమముని తరువాత గమనించాను. ఈ అనుభవానికి పూర్వం తిరిగి జన్మించిన నాలో పరిశుద్ధాత్మ ఉన్నప్పటికినీ ప్రభువు పూర్తిగా నన్ను గైకొనలేదు. నాలో ఆయన ఎంతవరకు పనిచేయాలో అంతవరకే ఆయన చేసేలాగున నేను నియంత్రించుకున్నందువలన పరిమిత పరిధిలో మాత్రమే నా హృదయం స్పందించింది. నేను తగినంత సంతోషం పొందకపోగా ఇటు క్రైస్తవ్యంలోను, సాధారణ జీవితంలోను కూడా నిస్పృహకు గురియవుతూ ఉండేదానిని. రెండవ అధ్యాయంలో నేను చెప్పినట్లు ఒకరోజు నా కారులోనే కూర్చుండి దేవునిని తలచుకొని పెద్దగా రోదించాను. ఆయన నేనున్న చోటికే వచ్చి అపరిమితమైన కృపావర్షం నాపైన కుమ్మరించాడు. మరియు ఇక ఎప్పటికిని ఆ తరువాత నేనాస్థితిని పొందలేదు (రోదన, వేదనలు).

అపొస్తలుల కార్యములు **10:34**లో చెప్పబడినట్లు దేవుడు పక్షపాతికాడు. ఆయనను నీవు అంగీకరిస్తే నాకు జరిగిన మేలులు మీకును జరుగును.

# 8

# అసాధారణ రాజ్యము

పరిశుద్ధాత్మతో బాప్తిస్మము అన్య భాషలతో మాట్లాడుట (ఈ విషయం తరువాయి భాగాల్లో పరిశీలిద్దాం). సూచక క్రియలు, అద్భుత కార్యములు, మొదలైన ప్రక్రియలు ఆదిమ సంఘములోనే అంతరించిపోయాయని నాకు తెలుపబడిన విషయం. అది యథార్థంగానే భావించినా అది దేవుని ఉద్దేశం కాదు, నిర్ణయం కాదు. సౌవార్తిక వివరణలలో పరిపూర్ణ విశ్వాసం, బైబిలు బోధనలపై అవగాహనగల తెగ ఒకటి ప్రపంచంలో ఉన్నది. ఆ తెగ వారి ద్వారానే దేవుడు సత్యాన్ని జీవింపచేస్తున్నాడు.

పైన చెప్పిన ప్రక్రియలను విశ్వసించని వాడివైనా, ఆ ప్రక్రియలను సక్రమము కాదని బోధింపబడిన వారిలో నీవు ఒకడివైనా దయతో ఈ పుస్తకాన్ని ప్రక్కన పెట్టక నేను నీతో పంచుకోబోతున్న లేఖన రహస్యాలను చదివి పరిశోధించమని మనవి. దేవుని వాక్యాన్ని లోతుగా పరిశీలించిన పిమ్మటనే, పరిశుద్ధాత్మ ద్వారా బాప్తిస్మము యొక్క ఆవశ్యకత ఏమిటో తెలుసుకొని ఇప్పటి వరకు నీకున్న అవగాహన లేమిని త్యజించగలవు.

తమకు తెలియని విషయాలను గురించి విన్నప్పుడుకొందరు భయభ్రాంతులవుతారు. అసాధారణ రాజ్యము (దైవికమైనది) గురించి మనకు అవగాహన లేకపోయినా అది మనకు కావాలి అనే విధంగా దేవునిచేత సృష్టించబడ్డాము. ఈ పరలోక రాజ్యము మీద మనకు అభిలాష ఉన్నా దాని అవసరాన్ని ప్రభువు మనకు సమకూర్చకపోతే నిశ్చయంగా సాతానుడు దాని వ్యతిరేక ఫలాలను మనకు రుచిచూపిస్తాడు.

ఇంతకుముందు చెప్పినట్లు పవిత్రాత్మ ఫలంకోసం తపించి మతపరమైన రంగంలో నాకు కావలసినది తగినంత లభించడం లేదని ఆత్మ సంతృప్తి కొరకు నాకు తెలిసిన మార్గంలో నేను పయనిస్తూ ఉన్నాను.

నక్షత్రాలను బట్టి భవిష్యత్తు చెప్పే ఒక స్త్రీ నాకు పరిచయమై నాతో పనిచేస్తూ ఈ శాస్త్రపరిజ్ఞానం నాకు ఉత్కంఠ కలుగజేసే విధంగా వ్యవహరించేది. మనుష్యులు తమ మనుగడకు

నడిపింపుకు నక్షత్రశాస్త్రంపై ఆధారపడటం దేవునికిష్టం కాదు. కాని ఆ విషయాలపై నా ఆసక్తి ఆకలి గమనించి ఆ దశలో నేను విషఫలాలనైనా తినగలననే నమ్మకం సాతానుకు ఏర్పడింది. ఆ స్త్రీ నాకిస్తున్న వివరణను బట్టి నక్షత్రాలు వాస్తవంగానే ఆవిడకు తెలివిని కూర్చిపెడుతున్నాయేమో ననిపించేది. నా జీవితంలో జరుగుతున్న పరిణామాలపైన సమగ్రదృష్టి లోపించుట వలన ఆవిడ చెప్పేది కుతూహలంగా వింటుండేదానిని.

ఈలాగుననే, సాతానుడు ప్రజలను మోసపరచును. ఈ ప్రజలు తమ జీవితాల్లో నిర్దేశాలు, పరిష్కార మార్గాల కొరకు తాపత్రయ పడుతున్నప్పుడు తగిన జవాబులు సమాజం నుండి లభించనప్పుడు వారు సులభంగా సాతాను కోరలకు చిక్కుతారు. ఆ నక్షత్రాలనే సృష్టించిన దేవుడు మనకుండగా మరి మనం మన జీవన నిర్దేశానికి నక్షత్రాలమీద ఎందుకు ఆధారపడాలి?

దేవుడు మనకిచ్చే సమస్త సత్ఫలాలను దుష్ఫలాలుగా మార్చాలన్న అభిలాష ఎప్పుడూ సాతానుకు ఉంటుంది. మనం విజ్ఞత కలిగి వేదబోధలను అనుసరిస్తూ ఉండాలి. లేదంటే మనం ఉన్న ఈ కడవరి దినాల్లో మనం మోసపోవడం తథ్యం. యేసు భూమి మీదికి తిరిగి వచ్చి తన వారనుకున్న వారిని విమోచించునట్లు సంభవించబోయే ఆపదలను గురించి బైబిలు చెప్తుంది (లూకా **21:8-11, 2** తిమోతి **3:13,14** ను చూడండి).

ఎవరో ఒకరు నా నిమిత్తం ప్రార్ధించుచుండుట చేత సాతాను నాకొరకై త్రవ్విన గుంటలో నేను పడకుండా దేవుడు నన్ను ఒడ్డుకు చేర్చాడు.

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన పిమ్మట నేను పూర్వముకంటే మరింత చేరువగా ఆయన సాన్నిధ్యంలో ఉన్నాను. నా జీవన గమనానికి ఆయన అనుసరిస్తున్న తీరు అర్ధమవుతున్నది. ఆయన నాతో మాట్లాడుతూ ఉంటే అది ఆయన స్వరమేనని నాకు తెలుస్తుంది. యోహాను **10:4,5**లో "నా గొర్రెలు నా స్వరము వినును గనుక అన్యుని అవి ఎంతమాత్రము వెంబడింపవు" అని యేసు అన్నాడు. ఆయన స్వరము నేను గుర్తించగలుగుతున్నాను. అది నన్ను ఆనందింపజేస్తుంది.

క్రైస్తవులుగా ఆత్మపరమైన ఉద్రిక్తతను పొందవలసిన అగత్యము మనకున్నది. ఇతర అన్ని విషయాలలోను ఉద్రిక్తులమయ్యే మనము ప్రభువుతో మనకున్న సంబంధం నిమిత్తం ఎందుకు ఉత్తేజితులమవ్వకూడదు?

ఆత్మ విషయములు కలిగి ఉత్తేజ ప్రదర్శన కేవలం "భావావేశమేనని" కొందరనుకుంటారు. చివరకు నేను అర్ధం చేసుకున్నదేమంటే ఈ ఉత్తేజములనునవి దేవుడే మనకిచ్చాడు. అవి మన జీవిత గమనాన్ని సాగించడం ఆయనకిష్టం లేకపోయినా ఒక ప్రత్యేక కారణమేదనగా మనం తృప్తికరమైన జీవితం అనుభవించాలనే భావనతోనే జీవించడం. దేవుని మనం సంపూర్ణముగా

అనుభవిస్తూ ఉంటే ఆయన మనయెడల కలుగజేసిన మేలుల నిమిత్తం ఉత్తేజం లేకుండా ఎలా ఉండగలము? మన ఆత్మీయ అనుభవాలు ఎందుకు మోడుబారి కళాహీనంగా, నిస్సత్తువగా, నిర్జీవంగా ఎందుకు ఉండాలి? క్రైస్తవులనగానే దిగులు ముఖాలతో నిస్సారమైన స్వరాలతో మందిరమునకు వెళ్లాలా? వద్దు. ఎప్పటికీ ఆ స్థితి వద్దు.

కీర్తనలు **122:1**వ వచనంలో "యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అన్నప్పుడు నేను సంతోషించితిని" అని దావీదు అన్నాడు. దావీదు దేవుని సముఖంలో నాట్యం చేశాడు **(2** సమూ **6:14)**, సితారా వాయించాడు, మహదానందం పొందాడు. అయినా పాత నిబంధనలోనే ఉన్నాడు. క్రీస్తును, ఆయన శిష్యులును నూతన నిబంధన ప్రకారం జీవించారు. సంతోషించి ఆనందించుడి, మీ పేరులు జీవగ్రంథంలో వ్రాయబడివున్నాయని క్రీస్తు అన్నాడు. యేసును నమ్మిన వారందరికీ ఈ వాక్యము వర్తిస్తుంది (లూకా **10:20,** ప్రకటన **21:27** చూడండి). రోమా **15:13**లో క్రీస్తునందు విశ్వాసం కలిగిన ప్రతివారు నిరీక్షణ కలిగి సంతోష సమాధానములతో (క్రొత్తనిబంధనలో) ఉంటారని చెప్పబడింది. మనం ఆనందించి ఉత్తేజం పొందటానికి ఈ ఆనందం చాలు!

పాత నిబంధన కార్యాలమయం, దేవునికి సమ్మతమైన శ్రమలు (పనులు చేయుటలో) నిరంతర కృషి, శరీర పరిశ్రమ అక్కడ కనిపిస్తుంది. అలాంటి నిబంధనలు మన స్వేచ్ఛను, సంతోషాన్ని హరించును. మరి క్రొత్తనిబంధనయైతే మన నిమిత్తమై మనం చేసికొనే పనులు కాక మన నిమిత్తమై క్రీస్తు చేసిన పనులద్వారా కలిగిన కృపానిబంధన కనుక మన పనులను బట్టికాక మన విశ్వాసమునుబట్టి న్యాయనిర్ణయం జరుగుతుందని గుర్తించు. అది ఎంతో ఆనందకరమైన విషయం. ఎందుకంటే మనం చేసే ఏ కార్యములోను ఒత్తిడి ఉండదు. కనుక మనం మన స్వప్రయత్నాలు మాని సమస్త భారాలు ఆయనపై మోపి, తన పరిశుద్ధాత్మ ద్వారా మనయెడల కార్యాలు జరిగించేవిధంగా దేవునికి అవకాశమిద్దాం.

చివరిమాట ఏదనగా, పాత నిబంధన బానిసత్వాలను ఇస్తే క్రొత్త నిబంధన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను ఇస్తుంది. దావీదు పాత నిబంధనకు లోబడి అంతగా గంతులు వేసాడంటే క్రొత్త నిబంధనలో జీవించే మనం ఎంత సంతోషించాలి?

## నీవు ఎప్పుడైన పరిశుద్ధాత్మశక్తిని పొందావా?

తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలు కందురు, మీ యౌవ్వనులు దర్శనములు చూతురు. ఆ దినములలో నేను పనివారిమీదను, పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును (యోవేలు **2:28,29**).

అవును, పరిశుద్ధాత్మతో నింపబడుటయే ఇతర క్రియలకన్నా భిన్నమైనది. అది మనము దేవునిలో ఎలా ఉండాలని కోరబడతామో దేవునికి ఏమిచేయాలని కోరబడతామో దానిని నేర్పుతుంది.

చాలామంది క్రైస్తవులు ఏదో ఒకటిగా మారకపూర్వమే ఏదో ఒకటి చేయాలనుకుంటారు. ఈ వైఖరి పడలబారిన, అసఫలమైన, నిస్త్రాణమైన, జీవహరితమైన క్రైస్తవ్యాన్ని ఉత్పత్తి చేస్తుంది. పరిశుద్ధాత్మ నింపుదల పొందకుండా కొందరు బోధకులే ప్రజలను నిరోధిస్తారు. ఎందుకనగా అది వారి అనుభవంలో లేదు.

లేదు అని మనం అనుకొనేది లేదని ఇతరులకు చెప్పడం తప్పు. దానికి బదులుగా వాక్యం తట్టు తిరిగి పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొంది భాషల్లో మాట్లాడిన పూర్వపు అనేకుల అనుభవాలను పరిగణనలోనికి తీసుకొని స్వస్థతపొందిన అనేకులను దయ్యాలను వెళ్లగొట్టబడుటను ప్రత్యక్షముగా చూసినవారి అనుభవాలుపొందే ప్రయత్నం చేయాలి. దైవశక్తితో మారిన మనుష్యుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడాలి.

మా వివాహానంతరం నేను దర్శించిన సంఘకాపరి గారితో సంభాషణ గుర్తుకువస్తుంది. నేను దైవదర్శనం పొందాను. ఉత్తేజింపబడ్డాను. తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే నేను మారుమనస్సు పొందిన ఒకరాత్రి వంటగదిలో గిన్నెలు కడుగుతున్నప్పుడు నా విశ్వాసం యొక్క నూతనపరచబడుట అనుభవించాను. దేవుడు నాకు క్రొత్తనిపించాడు. వాస్తవంగా తోచాడు. ఎన్నో సంవత్సరాలు అసలు ఉన్నాడా అన్న సంధిగ్ధంలో గడిపిన నన్ను ఇంతదూరం ఎలా నడిపించాడో అను దిగ్భ్రమకు గురయ్యాను. ఒకవేళ ఉన్నాడనుకున్నా నన్ను మరచిపోయాడేమో అనుకునేదానిని.

దేవుని విశ్వాస్యతను గూర్చి అబ్బురపడ్డాను. అలాంటి ఆత్మీయ విషయాలు ఎవరితోనైనా పంచుకోవాలని ఉవ్విళ్లూరాను. ఆ అనుభవాలు అర్థం చేసుకొనేవారు కావాలి. పాస్టరు గారి దగ్గరకు వెళ్లాను. నెమ్మది పడమని ఆయన హెచ్చరించినా నా ఉత్తేజం అంతమయ్యేది కాదని గ్రహించమన్నట్లుంది.

ఆయన ఉద్దేశాలు మంచివేకావచ్చు కాని నన్ను నిరుత్సాహపరుస్తున్నాడన్న భావం నాకు కలిగింది. ఎందుకంటే నేనాయనకు వివరిస్తున్న విషయాలపై ఆయనకు పూర్వానుభవం లేదు. కనుకనే ఆయన నా అనుభవాన్ని విలువలేనిదిగా జమకట్టాడు. ఎంతో నిరుత్సాహంతో గాలి తీసివేయబడ్డ బెలూన్‌లాగా తిరుగుముఖం పట్టాను.

ఒక విశ్వాసియొక్క రగులుతున్న విశ్వాసాగ్నిమీద నీరు చల్లటం సిగ్గుకరం. ఉత్తేజస్థితిలో ఉన్నవారు మృతతుల్యంగా మారుతారేమోనన్న భయం కొందరికి ఉంటుంది. ఎవరో ఒక

పెద్దాయన అన్నట్లు నాలో అసలు అగ్ని లేకపోవడం కంటే చెదరిపడిన చిన్న రవ్వగానైనా ఉంటే మేలు కదా!

కొందరు చర్చికి వెళ్లి వారి కారును అక్కడ ప్రక్కకు పెడతారు. ఇక వారి ఆత్మానుభవానికి ఆది అంతం కూడా. చాలా కాలం క్రిందట నేను గుర్తించాను. ఎక్కడికైనా వెళ్లాల్సివస్తే ముందు కారును ఇవతలికి తీయాలి.

నిలిపివేయబడిన స్థలంలోనే పాతుకుపోయిన కారును తోలడం అసాధ్యం కదా! నీ జీవితాన్ని నిలిపే స్థలంనుండి ఇవతలకులాగి డ్రైవరు స్థానం దేవునికివ్వు. నడుముకు నీ సీటు బెల్టు బిగించి నీ జీవిత గమనంలో సాగిపోడానికి సిద్ధపడు!

నీ జీవితంలో క్రొత్త అనుభవాలను నింపుమని ప్రభువును అడుగు. నీ మతసిద్ధాంతాల పరిధిలో దానిని చొప్పించే ప్రయత్నం మాత్రం చేయకు. ఎందుకంటే బైబిలు ప్రకారం మానవుల సిద్ధాంతాలవల్ల దేవుని శక్తి కప్పివేయబడుతుంది.

> పైకి భక్తిగలవారివలె ఉండియు దాని (నిజమతాన్ని) శక్తిని ఆశ్రయించనివారునై యుందురు (వారి వృత్తి ధర్మాన్ని వారి నడత తప్పు త్రోవపట్టిస్తుంది ఇట్టి వారికి (పూర్తిగా) విముఖుడవై యుండుము (**2** తిమోతి **3:5**).

> మీరు క్రీస్తుతోకూడా లోకముయొక్క మూలపాఠముల విషయమై మృతిపొందినవారైతే లోకములో బ్రదుకుచున్నట్టుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి-చేతపట్టుకొనవద్దు, రుచిచూడ వద్దు, ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల? అవన్నియు వాడుకొనుటచేత నశించిపోవును. అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను, వినయ విషయములోను, దేహశిక్ష విషయములోను, జ్ఞానరూపకమైనవని యెంచబడుచున్నవేగాని, శరీరేచ్ఛానిగ్రహ విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి కావు (కొలొస్స **2:20-23**).

పరిశుద్ధాత్మ శక్తిలోను వేలవేల విశ్వాసులు తమ జీవితాలలో ఈ మానవ నిర్మితమైన సిద్ధాంతాలవల్ల నలిగిపోయారు. మానవ నిర్ణయమైన ఈ సిద్ధాంతాలయెడల దేవునికి సద్భావము లేదు. ఆయన నియమించిన వాక్యసత్యసిద్ధాంతాలపైనే ఆయనకు నమ్మకం, మనకు అనుసరణీయం.

**1976**సంవత్సరము ఫిబ్రవరిలో పరిశుద్ధాత్మలో ప్రభువు నాకు బాప్తిస్మమిచ్చిన శుక్రవారం రోజు ఆయన నన్ను నా మత సిద్ధాంతాల గూర్చి అడగలేదు. అవి నా చర్చి మిత్రులకు అంగీకారమా కాదా? అనేది ప్రక్కన పెడితే అనుకున్నట్లుగానే వారు అంగీకరించలేదు. నన్ను

చర్చి నుండి బహిష్కరించడమే కాక నా మిత్రబృందాలన్నింటినీ వదులుకోవలసి వచ్చింది. నా జీవితానికిది మరో విఘాతం. దీని ద్వారా దేవునితోపాటు ముందడుగు వేయదలచిన ప్రతివిశ్వాసి విషయంలోను సాతానుడు ఎంతగా నిరసన బాధను చూపించగలడో గ్రహించగలిగాను.

జరిగినదంతా మరచిపోయి సాధారణ క్రైస్తవురాలిగా జీవించకూడదన్న ఆలోచన వచ్చింది. కాని, మహాశ్చర్యకార్యాలను దేవుడు నా యెడల చేశాడు. గతంలో నేనెలా జీవించానో ఏమి పొందానో ఆ పాత జీవితానికి ఎలాంటి మిత్రులు లేకపోయినా తిరిగి వెళ్లకూడదన్న కఠిన నిర్ణయం తీసుకొనియున్నాను గదా! ఇప్పుడున్న ఆనందం పాత జీవితంలో పొందలేదు. మున్ముందు రాదు కూడా.

ఎలాంటి దుష్పరిణామాలు ఎదురైనా నేను ప్రభువుతో కట్టుబడివుండాలని నిర్ణయించుకున్నాను.

ఈ పుస్తకం చదివిన తరువాత మీకు ఇలాంటి భావాలే కలగాలని ప్రార్థిస్తున్నాను. దేవుని ప్రేమించి పరిశుద్ధాత్మనుండి ఇంకా మరికొంత ఎక్కువ పొందాలని భావించే వారి ఆకలిని కదిలించటమే ఈ రచన ఉద్దేశం. అలాంటి వారిలో నీవు ఒకడివైతే నీవు వాకిళ్లు తెరచి దేవునికే నీ బాధ్యతను అప్పగించుకో. నీవు మతానికి కట్టుబడివుండాలని కాదు. యేసుప్రభువు నీ నిమిత్తం మరణించాడు, కాని ఆయన ద్వారా దేవునితో లోతైన ఆత్మీయమైన వ్యక్తిగతమైన బాంధవ్యాన్ని పెంచుకొని పరిశుద్ధాత్మ శక్తితో నింపబడిన ఆనందాన్ని పొందాలన్నదే ఆయన ధ్యేయం.

కార్ల రిపేరు షాపులో కూర్చున్నంతమాత్రాన ఏదో ఒక కారుగా ఎలా రూపొందలేదో అలాగే చర్చికి వెళ్లినంతమాత్రాన క్రైస్తవులు కాలేరు. దేవునితో మనకున్న సాన్నిహిత్యం ఇంకా ముందుకు తీసుకు వెళ్తుంది. అడుగగానే ఏ చర్చికి వెళ్లేది తాము క్రైస్తవులమని చెప్పే వారు చర్చికి వెళ్లినా దేవునిని ఎరుగని వారే.

## ఇంటి ప్రతి గదిని తెరువుము

> ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడా అతడును భోజనము చేయుదుము (ప్రకటన **3:20**).

నా శరీరంలోని ప్రతి అణువును అప్పటివరకు ప్రభువు తాకని ప్రదేశాలలో కూడా ప్రభువుకు ప్రదర్శన కలిగింది. ఆయన నా జీవితంలోని ప్రతి అణువును ఆయన ఎరుగని అంశం అంటూ

ఏదియు లేకుండా తాకినాడు (సంపూర్ణ సమర్పణ). నాకది ఇష్టమై కానట్లుగా ఉంటుంది. ఎందుకంటే ఉత్తేజం, ఆందోళన రెండునూ కలగడం వలన.

ప్రజలను గురించి వారితో వారినిగూర్చి నేనేమి మాట్లాడుతున్నానో అను అంశంలో ప్రభువు జోక్యం ఉంది. డబ్బు ఖర్చుపెట్టడం, వస్త్రధారణ, మిత్రుల ఎంపిక, మనో విలాసం కొరకు ఏమి చేయాలనే ప్రతి అంశంలోను ఆయన జోక్యం ఉంది. నా ఆలోచనలు, నా ఆచరణలు సమస్తం ఆయనవే. నా అంతరంగంలోని సమస్త రహస్యాలు ఆయనకు తెలుసు. ఆయననుండి ఏదియు మరుగు కాలేదు. "నా ఆదివారపు ఉదయం గది మాత్రమే"నే కాక ప్రతిగదిని ఆయన సంచరించాడు. హృదయంలోని, శరీరంలోని తాళాలు ఆయనవద్దనే ఉన్నాయి. నాకు తెలియకుండానే తలుపుతట్టక, గంటకొట్టక స్వేచ్ఛగా ప్రవేశించే అవకాశం కలిగింది. అంటే ఆయన ఏక్షణంలో నన్ను దర్శిస్తాడో, ఏక్షణంలో సమస్యలకు పరిష్కారం చెప్తాడో తెలియదు. మరీ తరచుగా ఇలా జరుగుతూ వస్తుందన్నట్లు ఎంత ఉద్వేగభరితము, మనోజ్ఞము అయినస్థితి. తీవ్రపరిణామాలు నా జీవితంలో జరుగబోతున్నట్లు త్వరలోనే గమనించాను.

మార్పు అనునది అందరికీ అవసరమే. అయితే అది జరుగుతున్నప్పుడు ఉద్విగ్నత ఏర్పడుతుంది. జీవన విధానం కాదుగాని జీవితాలు మారాలి. మనకున్న దానితోనే మనకు సంతృప్తి కలుగదు. మనకున్న దానికంటే ఇంకా ఎంతో ఎక్కువ మనకు లభించుచున్నదని తెలిస్తే? మనలను మనం అడుగవలసిన ప్రశ్న ఇది. మనం మన పరిధిలోనుండి ఇతరుల స్వాధీనం కాబోతున్న భావం కలిగినప్పుడు ఉద్విఘ్నతకు లోనుకావడం సహజమే కదా!

పరిశుద్ధాత్మతో నింపబడుటమంటే మన పరిధిని దాటి మనకోసం కాక దేవుని మహిమకు తృప్తికి సాధనం కావడం అన్నమాట. అంటే మన జీవిత గమనం నిమిత్తం మనం తీసుకున్న ప్రణాళికలన్నీ ఆయన స్వాధీనం చేసి మన నిమిత్తం ఆయన చేసిన ప్రణాళికలకు బద్ధులుకావడమే.

దేవుని వాక్యము ప్రకటించే బోధకురాలిగా నేను ప్రసిద్ధమవుతున్నానని తెలిసి నా జీవితగతాన్ని, జరిగిన జీవిత అవకతవకలు సమస్తాన్ని వెనుదిరిగి చూడగలుగుతున్నాను. సాధారణ గృహిణిగా ఉన్న నన్ను ఊహించుకున్నాను. జీవితానికి ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నాను. మరి ఆ ఫిబ్రవరి **1976**వ సంవత్సరము శుక్రవారం రోజున దేవుడు నా ప్రణాళికలన్నీ తలక్రిందులు చేశాడు.

మనకు తెలిసినట్లు సామెతలు **16:9**లో మానవాంతరంగం ప్రణాళికలు తీసుకున్నా నడిపించేది దేవుడేనని తెలుసుకున్నాం. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన మూడు వారాలకే దైవప్రేమేయంతో బైబిలు బోధను చేయడానికి నిర్ణయం తీసుకున్నాను. ఆ క్షణం నుండి ఒక్క సంవత్సరం తప్ప నిరంతరంగా దైవ వాక్యాన్ని బోధిస్తూనే ఉన్నాను.

వాహన డ్రైవరు బాధ్యత దేవునికి అప్పగించిన పిమ్మట త్వరితగతిని పరిస్థితుల్లో మార్పు వస్తుంది. అందుకే ముందు ప్రార్థన చేసుకొని పిమ్మట మన ప్రణాళికా రచన ప్రారంభించాలి.

జీవితంలో ఎక్కువభాగం నేను ముందుగా ప్రణాళికలు వేసుకొని ఆ పిదప నెరవేర్పు కోసం తండ్రిని ప్రార్థించేదానిని. *ఆ ప్రణాళికలు నావి.* వాటిని నెరవేర్చుటకు స్వప్రయత్నాలు చేసేదానిని. ముందుకు పోవాలని ప్రయత్నించే దానిని. అది నెరవేరకపోతే నిరాశపడి గందరగోళంలో పడిపోయే దానిని.

నీ "గృహం" తీర్చిదిద్దే బాధ్యత దేవాత్మకు అప్పగిస్తావా?. ఆయనను నీ జీవితంలోనికి ఆహ్వానించి (జీవితాంతం) తాళాలు ఆయనకే అప్పగించి సుఖభోగాలను అనుభవించనిస్తావా? అలా చేయకపోతే నీ జీవితయాత్ర సరళంగా సాగదు. వ్యతిరేకతలు (నిరసనలు) ఎదురుకావచ్చు. ఎందుకంటే ప్రతిసత్కారానికి వ్యతిరేకత అనునది సర్వసాధారణం కదా! విలువ (కార్యాచరణ బాధ్యత) ఎక్కువే అనిపించినా ఫలాలు (ప్రయోజనాలు) మహోన్నతమైనవి. నీవు దేవుని నివాసంగానే సృష్టించబడ్డావు. నిరాటంకంగా సంపూర్ణ ప్రవేశం ఆయనకు నీ జీవితంలో కల్పించు.

## పరిశుద్ధాత్మలోని బాప్తిస్మ నిరూపణ

> యెహోవా ఆత్మ నీమీదికి బలముగా దిగివచ్చును; నీవు వారితో కలిసి ప్రకటన చేయు చుండగా నీకు క్రొత్త మనస్సువచ్చును. **(1 సమూ 10:6).**

గలతీ **5:22,23**లో చెప్పబడినట్లు ఆత్మతో నింపబడిన జీవితాలకు స్పష్టమైన నిరూపణ నడత మారి పరిశుద్ధాత్మ ఫలాలను గణనీయంగా పెంచుకోవడమే. ఆయనతో నివసించి ఆయనతో నడవటానికే దేవుడు పరిశుద్ధాత్మతో మనుష్యులను శుద్ధీకరించాడు. అదే ఆచరించలేకపోతే పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని నిరూపించుకోలేక పోతున్నారని భావం. పెంతుకోస్తులో అన్యభాషలలో (వారికి అసలు ఏమాత్రము తెలియని) మాట్లాడుటమనునది పరిశుద్ధాత్మ ధారాళంగా కుమ్మరించబడిందనడానికి మంచి నిదర్శనం. అయితే ఎప్పటికీ మారిన స్త్రీ పురుషుల జీవితాలే ప్రబల నిదర్శనాలుగా మనం చెప్పుకోవచ్చు.

యేసుక్రీస్తు తీర్పు సమయంలో యూదులకు భయపడి పేతురు మూడుసార్లు ప్రభువును ఎరుగనని బొంకాడు (లూకా **22:56-62** చూడండి). మరి ఆ పిమ్మట పెంతెకోస్తు సమావేశంలో మహా గంభీరంగా ధైర్యంగా పరిశుద్ధాత్ముని నింపుదలతో ప్రభువును గురించి బోధించాడు. ఆ దినం పేతురు బోధ దైవరాజ్యములోనికి మూడువేల ఆత్మలను చేర్చడం మహోన్నతం (అ.కా. **2:14-41** చూడండి). పరిశుద్ధాత్మ ప్రోక్షణ పేతురులో మార్పును

తెచ్చి మరో మనిషిగా చేసింది. అతనిలోని భీతిని సంపూర్ణంగా తొలగించి మహా సాహసికుడుగా, ధైర్యశాలిగా తీర్చిదిద్దింది.

భయం కోరల్లో చిక్కుకొని మహావేదనను అనుభవించే ప్రజలున్న ప్రపంచమిది. పరిశుద్ధాత్మ నింపుదల ద్వారా తమకు సహాయం లభిస్తుందన్న విషయం కూడా వారికి తెలియదు.

పేతురు ఒకనికే కాక **11** మంది అపొస్తలులకు జ్ఞానోదయం పొంది ధైర్యసాహసాలు సంతరించుకొనే శక్తిని ప్రసాదించిన దినమది. యూదులకు భయపడి బంధించబడిన ద్వారాల చాటున బిక్కుబిక్కుమంటూ ఉన్న సమయంలో పునరుత్థానుడైన క్రీస్తు ప్రత్యక్షమైనాడు (యోహాను **20:19-22** చూడండి). పరిశుద్ధాత్మ కుమ్మరించబడటంతో వారిలో హఠాత్తుగా ధైర్యసాహసాలు పెరిగాయి.

సౌలును పరిశుద్ధాత్మ ప్రోక్షణ మార్చింది; పేతురు మొదలైన శిష్యులను కూడా మార్చింది. నన్ను మార్చింది. దృఢనిశ్చయంతో మార్పు కావాలని కోరే ప్రపంచ ప్రజలందరిని నిశ్చయంగా మార్చుతుంది. అవును, మార్పు నొందిన స్త్రీ పురుషులందరు ప్రత్యక్ష నిదర్శనం అవుతారు. అంతేగాని మనం అనుకునే ఏ ప్రత్యేకవ్యక్తి నిదర్శనం కాదు. అన్య (తమకు తెలియని) భాషల్లో మాట్లాడగలగడం ఒక నిదర్శనమే కాక మహావరం కూడా.

## అన్యభాషల్లో మాట్లాడినట్లు నిదర్శనం

> పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనపడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు (అంతరంగాలు శూన్యమై) పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషల (విదేశీయ, విభిన్న భాషల)తో మాటలాడసాగిరి (అ.కా. **2:1-4**).

ఈ అన్యభాషల్లో మాట్లాడుటయనునది కొందరికే పరిమితమని కొందరనుకుంటారు. అది యథార్థం కాదు. విశ్వాసులందరూ అన్యభాషలలో మాట్లాడలేక పోవచ్చు. కాని, మాట్లాడాలని వారు కోరితే (దైవశక్తితో) తప్పక మాట్లాడగలరన్నది నా విశ్వాసం.

ఈ రచనా భాగంలో పెంతెకొస్తుదినాన మేడగదిలో శిష్యులందరు అన్యభాషల్లో మాట్లాడిన విధానం బైబిలు చెప్తుంది. ఈ తొలి ఆత్మ ప్రోక్షణ దైవ మందిరాల వరకు వ్యాపించి సంఘాలు

ఈ విధానాన్ని పాటించడానికి చేసిన ఏర్పాటేమోనని నాకనిపిస్తుంది. కొందరు మాత్రమే భాషలలో మాట్లాడాలని దేవుని సంకల్పం కనుక మిగతావారికి ఆ ప్రాప్తి కలుగలేదు. మేడగదిలో సమావేశమై వెసులుబాటు కోసం ఎదురుచూస్తున్న, భయంకరమైన తుఫాను గర్జనవంటి శబ్దం విని భీతిల్లి మిక్కిలి ప్రకాశవంతమైన అగ్ని వెలుగు జ్వాలలు చూసిన **120** మంది శిష్యులలో **85** మంది మాత్రమే భాషల్లో మాట్లాడగలిగారు అని బైబిలు చెప్పేదికదా. కూడినవారందరు తమ తమ భాషల్లో మాట్లాడటం దేవుని చిత్తము కాకపోతే మరి నాలుగవ వచనంలో అందరు మాట్లాడారనే పదజాలం ఎందుకు ఉపయోగించబడింది?

అనేకులు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినా అందరు భాషల్లో మాట్లాడరు. అది వారికి చేతకాక కాదు. మాట్లాడడానికి భయం, అంతే. కారణం వారి సంఘ నియమాలు అలా మాట్లాడకూడదని నియంత్రించడమే. లేదా భాషలలో మాట్లాడగలరనే విషయం ఆపాదించబడ్డ కొందరివలె అవమానంపొందటం ఇష్టంలేకనో అనేకులు భాషలలో మాట్లాడే శక్తిని తమకు ప్రసాదించమని దేవునిని కోరతారు గాని అంతరంగాలలో దానిని పొందటానికి భయపడతారు. బైబిల్లో పొందుపరచబడిన వరాలలో ఈ ఒక్క వరాన్ని మాత్రమే ప్రజలకు అందకుండా చేయటానికి సాతానుడు ఎందుకు అతి శ్రద్ధ కనుపరుస్తాడో అర్థంకాదు. అంటే ఈ భాషలు మాట్లాడే ప్రక్రియలో ఏదో విశేషత ఉండి ఉంటుంది. లేకుంటే దానిని నిరోధించటానికి సాతానుడు అంత కఠిన శ్రమ తీసుకోడు.

ఆలోచించండి. ప్రజలు మనకు జ్ఞానము, అవగాహనశక్తి, వివేచన, విశ్వాసం వంటి పరిశుద్ధాత్మ వరాలు ఎన్ని ఉన్నా పట్టించుకోరు గాని, అన్యభాషల్లో మాట్లాడే శక్తి మనకుంటే తలక్రిందులైపోతారు, ఎందుకో మరి. ఈ వరాలు **1** కొరింథీ **12**వ అధ్యాయంలో విశద పరచబడ్డాయి.

పరిశుద్ధాత్మతో శుద్ధీకరింపబడిన ఎందరో మేధావి వర్గపు క్రైస్తవులున్నారు. నా ఎరుకలో వారెవరూ అన్యభాషల్లో మాట్లాడరు. ఫలవంతమైన జీవితాలు అనుభవించే ఇతరులకంటే అధిక ఫలాలు పొందే మరో వర్గం వారున్నారు. అన్యభాషల్లో మాట్లాడగలరు. పెంతెకొస్తు సంఘాలలోని కొందరు ఈ అన్యభాషలు మరీ విపరీతంగా మాట్లాడుతూ ఉంటారు. మనిషిని ఆత్మలో నడిపించే చర్య అది ఒక్కటేనని వారి భావమేమో. మరి ఆ భావం తప్పుకదా.

ఏ వ్యక్తియైనా పరిశుద్ధాత్మ ప్రోక్షణతో బాప్తిస్మం పొందినా భాషలలో మాట్లాడలేడన్నది నేనంగీకరించను. అందరి విషయంలోను ఇది వర్తించదు. పరిశుద్ధాత్మ శక్తితో నింపబడిన వారందరూ ఈ భాషలలో మాట్లాడకోరాలని పెంతెకోస్తు సమక్షంలోని **120** మందిలాగా తమ నోళ్లు విప్పాలని పరిశుద్ధాత్మవల్ల శక్తిని పొంది అన్యభాషల్లో మాట్లాడ ప్రారంభించాలని నా అభిలాష.

మనం రక్షించబడి, పరలోక వారసులము కావడానికి పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఒక్కటే చాలదు. మన నిత్య జీవితంలో, విజయోత్సాహంతో ముందుకు వెళ్లే శక్తిని పరిశుద్ధాత్మ బాప్తిస్మం ద్వారా పొందాలి. మన శరీరేచ్ఛలను దూరం చేసి అనుదినం కల్వరి విజయాన్ని సాధించి శత్రువైన సాతానును జయించిన వాడిపై పై చేయి సాధించిన క్రీస్తు ప్రభువు వల్ల శక్తిని మనం పొందే ప్రయత్నం చేయాలి.

దేవుడిచ్చే ప్రతి మంచి వరాన్ని అనుభవించటం నాకిష్టం. నన్ను నేను ఆత్మీయ పందిసను కుంటాను. పరిశుద్ధాత్మ బాప్తిస్మం లేకుండానే పరలోకరాజ్యాన్ని పొందగల నేను మరి బాప్తిస్మం తీసుకోవడం ఎందుకో అర్థం కాదు. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొంది అన్యభాషల్లో మాట్లాడలేను. మరి మాట్లాడాలని నేనెందుకు కోరుకోవాలి?

దేవుడు ఇచ్చే వరాలను వాటి పరిపూర్ణమైన స్థితిలో నేననుభవించాను. ఎందుకంటే మనం వాటిని పొంది సక్రమముగా అనుభవించటానికే ఆయన ఆ వరాలను సృష్టించి మనకు అందుబాటులోనికి తెస్తున్నాడని నా ప్రగాఢ విశ్వాసం. *ప్రజలకు శాంతిసమాధానలను ఇచ్చేందుకు దేవుడు ప్రసాదించినవే తప్ప ఏ ఇతరమైనవాటిని నేనాశించి పొందను.* దేవుడు నాకివ్వదలచిన దేనినైనా నమ్రతతో స్వీకరిస్తాను.

## అన్యభాషలలో మాట్లాడుటకున్న విలువ

(అపరిచిత) భాషల్లో ఒకడు మాట్లాడితే అది తాను మనుష్యులతో కాదు దేవునితో మాట్లాడినట్లే. ఎందుకంటే ఎవరికో దేవునికి తప్ప ఆ భాషగాని, ఆభావంగాని అర్థంకాదు. అతడు (పరిశుద్ధాత్మ) ఆత్మ శక్తితో అజ్ఞాత విషయాలను, రహస్య మంతనాలను ఉచ్చరిస్తూ ఉంటాడు.

నేను అన్య (అపరిచిత) భాషలలో ప్రార్థిస్తే నాలోని (నాలోపున్న పరిశుద్ధాత్మ) అంతరాత్మ ప్రార్థిస్తూ ఉంటుంది. కాని నా మనస్సు ఉత్తేజం కాదు (అది ఫలభరితం కాదు, ఎవరికీ సహాయపడదు).

మరి అటువంటప్పుడు నేనేమి చేయాలి? నేను నా అంతరంగములో (నాతో ఉన్న పరిశుద్ధాత్మ శక్తితో) ప్రార్థిస్తాను. అంతేకాదు, నా మనస్సుతోను, నా వివేచనతోను ప్రార్థిస్తాను. నేను గానం చేస్తే నా మనస్సుతోను, వివేచనతో కూడా గానం చేస్తాను **(1 కొరింథీ 14:14-15** చూడండి**).**

మనం అన్యభాషల్లో మాట్లాడుతున్నామంటే రహస్యాలు, విస్మయాత్మక విషయాలు దేవునికి నివేదిస్తున్నా మన్నమాట. సాతానుకు అర్థంకాకుండు నిమిత్తం ఆత్మభాషల్లో

మాట్లాడుతున్నామన్న మాట. అది మనకు అర్ధంకాదు. **14**వ వచనంలో పౌలు అంటాడు "మన ఆత్మలో ప్రార్ధిస్తే వివేచన ఫలం ఉండదు. మనస్సు ఉత్తేజితం కాదు. అంటే మనస్సుకు అర్ధం కాదు గాని ఆత్మ క్షేమాభివృద్ధిచెంది నవ నిర్మాణం పొందుతుంది. యూదా **20** వ వచనంలో మనం పరిశుద్ధాత్మలో ప్రార్ధించినప్పుడు నైతిక మెరుగుదల పొంది కట్టబడతాము. మనం మహా పరిశుద్ధ విశ్వాసములో నిర్మించబడతాము?

అనేక పర్యాయములు నేను నిరుత్సాహపరచబడి శారీరకంగా అలసిపోతుంటాను. కాని నా పనులు మిగిలిపోతుంటాయి. తరచుగా సమాజాలలో బోధచేయవలసి ఉంటుంది. అప్పుడు నేను దేవునిచేత అభిషిక్తం చేయబడ్డ విశ్వాసిలాగా పరులకు బోధించటానికి ఆత్మచేత నింపబడిన వ్యక్తిగా పరిగణించుకోలేను. సరిగా ఆలాంటి సమయంలోనే ఆత్మలో ప్రార్ధించుటకు మరియు అన్యభాషల్లో ప్రార్ధించుటకు అలవర్చుకున్నాను. అలా చేయడం వల్ల దేవుని శక్తితో జీవం పోసుకొని "అంతరంగ పురుషుని"లోనుండి పైకెత్తబడి పరిచర్య శక్తి సంతరించుకొని పూర్ణవ్యక్తినవుతాను (ఎఫెసీ **3:16** చూడండి).

యోహాను **7:38,39**లో "నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పునట్టు వాని కడుపులోనుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను". యేసు ప్రభువు ఈ మాటలు చెప్పుచున్నప్పుడు పరిశుద్ధాత్మ రావలసివున్నది అన్న భావం స్ఫురిస్తుంది. పరిశుద్ధాత్మ శక్తితో నింపబడిన వారిలోనుండి తరంగాలుగా ప్రవహించే జలఘోష శబ్ధమే ఈ భాషల్లో మాట్లాడుట అని నా ఉద్దేశం.

మనమావిధమైన భాషల్లో మాట్లాడడం సాధారణంగా మన జీవితాలలో జరిగిన, జరుగుతున్న ఉత్తమ క్రియలను ప్రవచిస్తున్నామన్న మాట. మనం మాట్లాడేదేమిటో మనకు తెలిస్తే మనం నమ్మలేనంత విస్మయతను మనకు కలుగజేస్తుంది. కనుక భాషల్లో మాట్లాడుటయనే ప్రక్రియ "లేనిది ఉన్నట్లుగా చెప్పడం". రోమా **4:17**లో ఇంకను జరుగని విషయాలనే జరిగినట్లు చెప్పే దేవునిని మనం సేవిస్తున్నాం కనుక ఆయన అడుగుజాడల్లో మనం నడవాలి.

మనం ప్రార్ధించవలసిన విధానం మనకు తెలియనప్పుడు "నిర్ధిష్టం"గా ప్రార్ధించగలిగే విధానమే భాషల్లో మాట్లాడుట (రోమా **8:26** చూడండి). సాధారణంగా ఈ ప్రార్ధనలు భావ స్పష్టత లేని నిట్టూర్పులులాగా, మూల్గులులాగా గోచరించును. రోమా **8:26**లో "ఉచ్చరింపశక్యము గాని మూల్గులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపన చేస్తున్నాడు" అని పరిశుద్ధాత్ముడే మన నిమిత్తమై విజ్ఞాపన చేయుచున్నట్లు చెప్పబడినది.

నిజం చెప్పాలంటే అది అనుభవించని వారికి ఈ విషయాలు బోధపరచడం సులభసాధ్యం కాదు. కాని ఒక్కమారు ఈ అనుభవాన్ని చవిచూస్తే భాషల్లో మాట్లాడుటయనే వాస్తవాన్ని మహాశ్చర్యకరమైన భాషలు నిరసించ ఇచ్ఛగించదు.

ప్రతిఒక్కరి ప్రార్థన భాషావిధానంలో తేడా ఉండును. సాతానుడు ఈ భాషకు ప్రజలు తమకే తాము సృష్టించుకున్న గజిబిజి భాష అంటాడు.

పరిశుద్ధాత్ముడు నాలో ప్రవేశించిన దినమున ఆత్మీయభాష లభ్యం కాలేదు. ఆ పిదప ప్యాట్‌బూనె గారి ఎ న్యూ సాంగ్ అనే పుస్తకం చదివినప్పుడు భాషలతో మాట్లాడుటయనే ప్రేరణ కలిగింది. ప్యాట్ తాను పరిశుద్ధాత్మ ప్రోక్షణలో బాప్తిస్మం పొందినప్పుడు తనకేమి సంభవించిందో తానేవిధంగా భాషల్లో మాట్లాడగలిగేవాడో ఆ పుస్తకంలో వివరించాడు. నేను కొంచెం ధైర్యస్తురాలిని కాబట్టి నా మధ్యలోనికి వచ్చిన పరభాష ఉచ్ఛరణలాంటి మాటలు నోరుతెరచి అనడం ప్రారంభించాను. అది కేవలం నాలుగు మాటలు మాత్రమే. పూర్తి అసత్యాలతో కూడిన గంభీర ఉపన్యాసం సాతానుడు వినిపించిన పిమ్మట అవి నేను కల్పించుకున్న మాటలేమోనన్న అనుమానం కలిగింది. ఇంకేముంది పొందిన ఈ వరం మీద గట్టిగా మూతపెట్టి నా వ్యాపకంలో మునిగిపోయాను.

సాతాను చెప్పే మోసకరమైన అబద్ధాలు విశ్వసించామంటే మనం పూర్తిగా మునిగిపోయినట్లే. నన్ను చూడండి, దేవునినుండి పొందిన మహావరము అబద్ధమేమో అన్నంతగా నేను మోసపోయాను.

నా కుమార్తె ఇంటిపని విషయంలో సహాయపడటానికి డిక్షనరీ చూస్తుంటే కొన్ని లాటిన్ పదాలు కనిపించాయి. వాటిలో కొన్ని మొన్న నేను భాషల్లో మాట్లాడిన రోజున ప్రభువు నాకు ప్రసాదించిన పదాలుగా గుర్తించాను. ఈ డిక్షనరీలో ఆనాడు నేనుచ్ఛరించిన పదాల అర్థం కోసం వెదకగా నాకు లభించిన అర్థమేదనగా "సర్వశక్తిమంతుడైన పరలోకపు తండ్రి" అని ఈ డిక్షనరీ ద్వారా ప్రభువు నాతో మాట్లాడుతున్నాడని ఆనాడు నేను ఉచ్ఛరించిన మాటలు నా కల్పన కాదని నిస్సందేహంగా నేను తెలుసుకోగలిగాను. నాకు లాటిన్ భాష తెలియదు. అలాంటి వాక్యనిర్మాణం చేయడానికి మాటలు కూర్చేవిధానం తెలియదు. ఇది యాధృచ్ఛికం కాదు. పరిశుద్ధాత్మ నాకు ఆ భాష ప్రసాదించి నా విశ్వాసాన్ని పెంచుటను కనుగొనే శక్తినిచ్చి దేవుడు నాకు ప్రసాదించిన భాగ్యాన్ని సైతాను నానుండి దొంగిలించకుండా నిరోధించాడు.

విశ్వాసం ద్వారా జీవించుట మూలంగానే మన విశ్వాస జీవితాన్ని సాతాను భంగపరచకుండా నిరోధించగలము. మనలను తాకే శక్తికి దృష్టికి అందని ఒక అతీతశక్తి విశ్వాసం. మన హృదయాంతరాలలో నిగూఢమైయుండే మహత్తర స్థితి.

జరిగిన దానిని తెలుసుకున్నప్పుడు చాలా ఉద్విగ్నం చెందాను. దేవుని నుండి విన్నాను. ఇది సత్యము. అది మొదలు సాతానుడు ఏనాడు నానుండి ఆ దివ్యవరాన్ని దొంగిలించలేక పోయాడు.

అప్పటినుండి నేను తొలిగా ఉచ్ఛరించిన ఆ నాలుగు చిన్నమాటలు క్రమం తప్పకుండా మననం చేసుకుంటూ వాటికి క్రొత్తమాటలు చేర్చుతూ వచ్చాను. ఇప్పుడు నేను పరభాషల్లో నిరంతరంగా ప్రార్థించగలను. అది నా దిన చర్యల్లో ఒక భాగము. పరిశుద్ధాత్మ బలంతో నేను దేవునితో సంభాషిస్తాను. ఆ ప్రార్థన, ప్రార్థనావసరమైన స్వచ్ఛమైన ప్రార్థనయని పూర్ణ హృదయంతో విశ్వసిస్తాను.

దేవుని విశ్రాంతిలోనికి మనల్ని తెచ్చే ఏకైక మార్గం విశ్వాసం. అది జీవితంలోని సమస్త సమస్యలకు పరిష్కారం. మనం నమ్మితే మనకు లభించేది ఆనందకరమైన జీవితమవుతుంది. సమస్యలున్నప్పుడు కూడా జీవితం ఆనందంగానే ఉంటుంది. ఎందుకంటే మనకన్నా మహాశక్తిమంతుడు మన పక్షమున ఉన్నాడను ప్రబల విశ్వాసంతో నింపబడియున్నాము (రోమా **8:31, 1 యోహాను 4:4**).

**1 కొరింథీ 14:3**వ వచనంలో భాషతో మాట్లాడువాడు అర్థం తెలుపుశక్తి కలుగుటకై ప్రార్థన చేయవలెనని వ్రాయబడియున్నది. మనము అనువదిస్తాము గాని, ప్రార్థనా సమయంలో ఆ పని చేయము. ఉదాహరణకు నా పరిచర్య దినాలలో నేను విరివిగానే ప్రార్థన చేస్తాను. ప్రార్థనకు ముందు భాషలలో ప్రార్థన చేస్తాను. ప్రార్థనా కూటాల్లో నేను అనుసరించివలసిన మార్గము నాకు తెలుసు. నేను చెప్పే, బోధించేవిషయాలన్నీ అవసరాలన్నీ తీరాలంటే అనువాదం కావాలి. దీని నిమిత్తము దినమంతా నేను ప్రార్థిస్తాను. ఆత్మలో దినమెల్లా నేను ప్రార్థించేది శ్రోతలకు నేను చెప్పింది గ్రాహ్యం కావాలని ప్రార్థిస్తాను.

తరచుగా నా శ్రోతలు నాతో చెప్పేమాట ఏదనగా వారి సమస్యలు నాకు అవగాహనలో ఉన్నట్లు నేను నేరుగా వారితో మాట్లాడుతున్నానని వారంటారు "నీవు మాతో పాటు మా ఇంట్లో నివసిస్తున్నట్లుగానే ఉంటుందమ్మా" అని అంటారు. వాస్తవంగా వారితోపాటు నివసిస్తున్నది నేను కాదుగాని, పరిశుద్ధాత్ముడు మాత్రమే. నా ద్వారా ఆయనే వారికి పరిచర్య చేస్తున్నాడు. వారి సమస్యలు ఆత్మకు తెలుసు. నేరుగా ఆయనే వారితో మాట్లాడగలడు.

ఆత్మలో నేను చేసే ప్రార్థనలే ప్రజలలో నా పరిచర్య నిమిత్తం నిత్యము నన్ను సిద్ధం చేయును. నేను చెప్పేది సర్వసాధారణ విషయంగా నాకు అనిపించినా వారికి మాత్రం అది విశిష్టమైన అసాధారణ సత్యంగా గోచరించడం విశేషం.

సాధారణమైన మార్గము నుండి అసాధారణమునకు మనలను నడిపించుటయే దేవుని ధ్యేయం అని నేను నిశ్చయంగా నమ్ముతాను. ఈ అసాధారణ స్థితి అనునది అంతా కూడా అస్తవ్యస్తంగా "ఉండదు". మనము స్థిరమైన పౌరులుగాను, అయినా ఆత్మపూర్ణులుగాను ఏకకాలంలో ఉండవచ్చు. "ముక్కలు చెక్కలు"గా మరియు "మబ్బులలో విహరించే" వారిగా మనం ఉండరాదు.

## తెలియని వాటిని గురించి భయపడకు

> కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి ఈవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును (లూకా **11:12,13**).

పరిశుద్ధాత్ముని గురించిగాని ఆయన వరముల గురించిగాని వాటిని ఎరిగియుండక పోవుటచేత భయపడకూడదని మిమ్మును వేడుకుంటున్నాను. మరి శ్రేష్ఠమైనది కావాలని ప్రార్థిస్తే దేవుడు మీకు చెడ్డ ఈవుల నెప్పటికి ఇయ్యడు.

కొరింథీ సంఘానికి వ్రాసిన లేఖల్లో ఒకచోట పౌలు "అందరు స్వస్థపరచు కృపావరము కలవారా? అందరు భాషల్లో మాట్లాడుచున్నారా? అందరు ఆ భాషల అర్థము చెప్పుచున్నారా?" అని అంటాడు (**1 కొరింథీ 12:29,30**). దీనికి కాదు అన్నది సరియైన జవాబు. భాషలలో మాట్లాడు వారిపై నేరము మోపడానికని, నేర నిరూపణ చేయదలచుకున్న వారిచేత సందర్భము తెలియకుండు నిమిత్తము మరుగుచేయబడ్డ వాక్యమిది. కొన్ని పవిత్ర గ్రంథాలనుండి అందరును భాషలలో మాట్లాడలేరనే పౌలు చెబుతున్నట్లు వారు భాష్యం చెప్తారు. అవును, పౌలు చెప్పింది యథార్థమే. అయితే అది బహిరంగ సభలలో ఉదహరించబడే భాషలలో మాట్లాడే వరం గురించి వివరణ ఇవ్వాలనే సందర్భమది. పౌలు చెప్పినదేదనగా పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొంది ఆత్మీయ భాషావరము కలిగి తిరిగి జన్మించి పొందిన ఆ వరం ప్రభావముతోను, దేవుని వాక్యమర్మాలను, ఆశ్చర్యకార్యాలను బహిరంగపరచే విశ్వాసము గురించి కాదు. "విశ్వాసులందరికీ స్వస్థతా వరములు ఉండవు". కాని విశ్వాసులైన వారందరు రోగులపై తమ చేతులుంచి వారు స్వస్థులుగా అగుట చూడవలసినదని బైబిలు ఉద్ఘాటిస్తుంది.

## నమ్మినవారిని సూచక్రియలు వెంబడించును

> నమ్మినవారివలన ఈ సూచక్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థతనొందుదురు (మార్కు **16:17,18**).

యేసు ఆరోహణము కాకమునుపు మార్కు సువార్తలో గ్రంథస్తము చేయబడిన చివరి సంఘటన ఇది. ఆయన వారిని విడిచి పోవునప్పటి చివరి మాటలైతే వాటికెంతో గొప్ప ప్రాధాన్యత ఉంటుంది.

మార్కు 16:17లో ఒక గొప్పఆదేశము గ్రంథస్తం చేయబడింది. "మరియు మీరు సర్వ లోకమునకు వెళ్లి సర్వసృష్టికి (మానవజాతి అంతటికి) సువార్త (సత్యబోధ) ప్రకటించుడి" అని. తరువాత 17,18 వచనాలలో యేసువారికి దయ్యాలు వెళ్లగొట్టమని, నూతన భాషలలో మాట్లాడమని రోగులపై చేతులుంచి స్వస్థపరచుడని ఆజ్ఞాపించాడు. ప్రతి క్రైస్తవ సంఘంలోను ఈ వచనాలను అంగీకరించి అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నా కొందరు దీనిని ఆచరించకపోగా వ్యతిరేకభావాల్ని నూరిపోస్తున్నారు.

మార్కు 16:15 మరియు 17,18 వచనాల్లో యేసుప్రభువు ఆజ్ఞాపించిన రీతిగా ఆసక్తి కలిగినవారికి విశదీకరించటానికి బోధించటానికి శుద్ధాంతరంగంతో నిర్వర్తించే కొన్నే కొన్ని లక్షణాలు చాలు. బైబిలులోని నియమనిబంధనలు నిర్ణయించి ఆచరించటం కష్టతరమే. సులభతరంగా ఉన్నవాటిని స్వీకరించి కష్టంగా ఉన్నవాటిని వదిలివేయరాదు. సువార్తను సంపూర్ణమైనదిగా ఆచరించదలిస్తే దేవుని వాక్యములోని సంపూర్ణతను అంతటిని స్వీకరించాలే తప్ప ముక్కలు చెక్కలుగా అనుసరించరాదు.

సువార్త శక్తిని అనేక సంఘాల్లో తొలగించటానికి విశ్వాసులను బలహీనపరచటానికి సాతాను చేస్తున్న కృషి విజయవంతమైనదనే చెప్పుకోవచ్చు. మానవరక్షణ వాని లక్ష్యం కాదు. అదే జరిగితే వారి జీవితాల్లో శక్తిని పొంది తదనుగుణంగా ఆచరించడం వానికి అసలు ఇష్టంలేని పని. తరువాత జీవితాలకు దైవిక శక్తిని ఆపాదించుకుంటూ ఇతర జీవితాలను వెలిగించి వారిని దైవరాజ్యంలోనికి తెస్తారన్న భయం సాతానుకుంది.

అవును, విశ్వాసులందరికీ స్వస్థతావరం ఉండదని, భాషలలో మాట్లాడేశక్తి గాని అనువాద వరం గాని ఉండదని పౌలు సూచించాడుకదా. నేను మరోమారు నొక్కి చెప్తున్నాను. ఇక్కడ పౌలు చెప్పింది ప్రతివిశ్వాసికి ప్రాప్తించిన శుద్ధాత్మను వినియోగపరచుకోమని, ఆచరించమని కాదు. కొందరికి మాత్రమే పరిమితమైన అసాధారణశక్తులను బహిరంగపరచి సత్ఫలితాలు సాధించమని చెప్పాడు.

విశ్వాసులందరికీ, ఇతరులందరికీ సహాయపడిన వారి జీవితాలు సరళతరమైన శక్తిపొందే రీతిగా ఆచరించడానికి ఇచ్చిన పరిశుద్ధాత్మవరాల గురించి మరోచోట ఈ పుస్తకంలో వివరించబడింది. దైవవరాలను ఆసక్తితో ఆపేక్షించాలి (1 కొరింథీ 12:3). అప్పుడు పరిశుద్ధాత్మ మనగుండా, మనకు కావలసినంత, తగినదని తనకు తోచినంత కృపను ప్రవహింపచేస్తాడు.

## పౌలు భాషల్లో మాట్లాడాడు

నేను మీ యందరికంటె ఎక్కువగా భాషలతో మాటలాడుచున్నాను; అందుకు దేవుని స్తుతించెదను (1 కొరింథీ 14:18).

అన్యభాషలలో మాట్లాడే అవకాశం ప్రాప్తించినందుకు పౌలు కృతజ్ఞతాభావం కలిగివున్నాడు. గ్రంథస్తం చేయబడిన విషయాలను పరిశీలిస్తే అతడు దీనిని తరచుగా జరిగించుచున్నాడని అవగతమవుతుంది.

పరిశుద్ధాత్మతో శుద్ధీకరించబడిన తరువాత మనం కోరుకున్నప్పుడల్లా అన్యభాషలలో మాట్లాడవచ్చు. ఏదో ఒక మహత్తరశక్తి మనపై కుమ్మరించబడి, మనలను ప్రేరేపిస్తేనే ఆ పని చేయగలమన్న భావన అక్కరలేదు. మనం అనుకొన్నప్పుడల్లా మన స్వభాషలో ప్రార్థిస్తున్నట్లే కోరినప్పుడు అన్యభాషలో ప్రార్థించగలం.

అన్యభాషలలో (ఆత్మావేశులై) మాటలాడేవారెవ్వరిని నిరోధించవద్దని పౌలు కొరింథీయులకు విజ్ఞప్తి చేశాడు. **1 కొరింథీ 14:39** ప్రకారం – "కాబట్టి నా సహోదరులారా, ప్రవచించుట ఆసక్తితో అపేక్షించుడి. భాషలలో మాటలాడుట ఆటంకపరచకుడి గాని సమస్తమును, మర్యాదగాను, క్రమముగాను జరుగనియ్యుడి" అన్నట్లు చూస్తాం.

పౌలు అన్యభాషలలో మాట్లాడువారెవ్వరినీ నిరోధించవద్దని స్పష్టంగా చెప్పినా ఇప్పటి నాయకులు కొందరు తమ అధికార పరిధిలో ఉన్నవారిని ఆ విధంగా మాట్లాడటం నిషేధిస్తూనే ఉన్నారు. నిబంధనల మేరకు జీవిస్తున్నామనుకునే లాంటివారు తమ చర్యలను ఏవిధంగా సమర్థించుకోగలరు? నేను చెప్పినట్లు వారికి స్వకీయానుభవం లేదు గనుకనే ఆ అనుభవాన్ని అనుభవించలేరు. గనుకనే ఇతరులను నిరోధించే ప్రయత్నం చేస్తారు. ఇది తప్పు మరియు అలాంటి పెత్తనదారులు నిజనిర్ధారణ కోసం ముందుగా వేదగ్రంథ నియమాలను పరిశోధించి నిర్ధారించుకొని మాత్రమే గౌరవప్రదంగాను ధైర్యంగాను వ్యతిరేకించాలి.

మనకు తోచిన విధానములో ప్రార్థించడం, ఆత్మలో (పరిశుద్ధాత్మతో) ప్రార్థించడం కూడా ఒకటి కాదని పౌలు చెప్పాడు. **1 కొరింథీ 14:14-15**లో "నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థనచేయునుగాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు. కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును. మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును" అన్నాడు.

వారి వారి మాతృభాషలలో ఆత్మ ప్రేరిత ప్రార్థన చేయడం వృథా అని చెప్పడం లేదు. అది విలువగల సరియైన పద్ధతే. పై వాక్యములో పౌలు చెప్పింది ఇది కాదు. ఆత్మతో ప్రార్థించానని ఆయన చెప్పడం ఇతర భాషల్లో తాను ప్రార్థించానని అర్థము.

## ఆదిమ సంఘాలతోనే భాషలు అంతమైనాయా?

అనేకులు చెప్పినట్లు ఆదిమ సంఘాలతోనే భాషలు అంతరించివుంటే తమ పూర్వీకులలాగానే లేదని చెప్పబడే ఈ విధానాన్ని కోట్లాది ప్రజలు ఆచరించడం సాధ్యం కాదుగదా. కొందరు

తమ స్వకల్పిత భాషలతో ప్రార్థనలు గందరగోళం చేస్తున్నారని నాకు తెలుసు. ఆలోచనపరంగా వినేవారిని నమ్మించడానికి భాషలతో మాట్లాడతారు.

నేను క్రమ పద్ధతి కలిగిన వ్యక్తిని. అలా చెప్పుకుంటూ నేను కాలం వ్యర్థం చేస్తూ అవివేకమైన పనులు చేయనిష్టపడను. మంచి పలుకుబడి, పేరు ప్రతిష్టలు గలదానను. భర్త, నలుగురు ఎదిగిన పిల్లలు, ఎనిమిది మంది మనుమలు సంతానం గల దానను. నాకు ఎందరో స్నేహితులున్నారు. *అయితే నా జీవితములో అనునిత్యము ఆత్మల భాషలతో మాట్లాడుతాను.* అంటే ఒక సాధారణ గృహిణి అయివుండి నేను క్రమంగా అసాధారణ క్రియలను ఆచరిస్తున్నాను.

ఆదిమ సంఘాలతోనే అన్యభాషలు అంతరించిపోలేదు. వాస్తవానికి అవి ఎప్పుడూ నశించిపోలేదు. ఎవరో ఎక్కడో ఆరిపోకుండా ఈ జ్వాలను రగుల్చుతూనే ఉన్నారు. శతాబ్ధాలుగా చేసేవారు ఈ అన్యభాషల యొక్క ఉనికినే లేకుండా చేసేవారు చేస్తూనే ఉన్నారు. వారి ప్రయత్నాలు ఫలించలేదు.

కొన్నిసార్లు నిజానిజాలు నిరూపించుకునే ప్రయత్నం చేయకుండానే ఎవరో చెప్పింది గ్రుడ్డిగానే నమ్మేస్తూ ఉంటాము. నేను కూడా అన్యభాషలు, ఆత్మవరాలు ఈరోజుల్లో ఉన్నాయంటే నమ్మేదానిని కాదు. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందేంత వరకు అప్పట్లో చాలామంది ఆత్మలో మునిగి తేలుతున్నప్పుడు తమను ఆవరించింది ఆత్మ కాదని, భాషలాంటి వరాలు ఈ రోజుల్లోలేవని చెప్పడానికి సతమతమవుతూ ఉండేదానిని.

అలాగే జరుగుతుందని యేసుప్రభువు చెప్పినట్లు దేవునిని వెంబడించడం ప్రారంభించిన తరువాత నాలో పెనుమార్పు సంభవించినది. మత్తయి **16:25-26**లో ఈలోకంలో మనం మన ప్రాణాన్ని రక్షించుకోగలిగితే పరలోకంలో దానిని పోగొట్టుకుంటామని ప్రభువు చెప్పాడు. దేవునితో నాకున్న సాన్నిహిత్యం స్థిరం చేసుకోవడం కోసం నా మిత్రులందరినీ దూరం చేసుకోవడమే నాకిష్టం. నరులను నమ్ముట కంటే దేవుని వాక్యమును నేను నమ్ముతాను.

అన్యభాషల్లో మాట్లాడటం విశ్వసించని వారు సాధారణంగా తమ వాదాన్ని నమ్మించడానికి ఇలా చెప్తుంటారు:

> ప్రేమ శాశ్వతకాలముండును (ఎన్నడూ వాడిపోదు లేక నిరుపయోగపడదు, ముగింపునకు రాదు). ప్రవచనము (దైవిక చిత్తమును మరియు ఉద్దేశ్యమును అనువదించే వరము) లైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకమగును (తన విలువను దిగజార్చుకొని సత్యాన్ని కోల్పోవును); మనము కొంతమట్టుకు (అసంపూర్ణంగా, పరిపూర్ణత లేకుండా) ఎరుగుదుము, కొంతమట్టుకు (అసంపూర్ణంగా, పరిపూర్ణత లేకుండా) ప్రవచించుచున్నాము

(మన బోధన) గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకముగును (పురాతనమై, శూన్యమై ఆకారము లేనిదిగా ఉండును) **1 కొరింథీ 13:8-10.**

ఈ వాక్యం గమనిస్తే జ్ఞానం నిరర్థకమై, భాషలు అంతరించే కాలమొకటి వస్తుందని పిస్తుంది. జ్ఞానం నిరర్థకమని నమ్మేవారెవరూ నాకు తారసపడలేదు. జ్ఞానాభివృద్ధి ప్రపంచంలో వేగవంతముగా జరుగుతున్నది. జ్ఞానము నిరర్థకమైనదని నమ్మని వారే కొందరు భాషలు అంతరించిపోయాయని బోధిస్తుంటారు. పై వాక్యాన్ని మనం యథాతథంగా తీసుకుంటే (నమ్మితే) కొన్ని వరాలు వృద్ధి చెందటమేమిటి – కొన్ని అంతరించి పోవడమేమిటి?

పై వివరణలో చెప్పబడిన "సంపూర్ణం, సమగ్రం" అను పదము యేసుక్రీస్తే. దేవుని రాజ్యం, నూతన ఆకాశం, నూతన భూమి స్థాపించబడటానికి తగిన తరుణంలో ఆయన వస్తాడు. ప్రస్తుతం మనమున్న ప్రపంచం పరిపూర్ణమైనది కాదు, అనగా మనకు కావలసిన ప్రతి సహాయాన్ని బయటనుండి కోరే స్థితిలో ఉన్నది. పరిశుద్ధ తండ్రియైన దేవుడు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా మనకు సమస్తమును అనుగ్రహిస్తున్నాడు.

కొందరు తమ అసౌకర్యాన్ని తొలగించడానికి ఏమేమో చెప్తూ ఉంటారు. అయితే వారి వాదనలను మనం పరీక్షిస్తే అందులో ఎలాంటి అర్థం ఉండదు.

## భాషలను సద్వినియోగ పరచుకొనుట

భాషలలో మాట్లాడుటను వ్యతిరేకించే వారికి మరో ఆధారం ఉంది – అది భాషలను దుర్వినియోగం చేయడం. వారు నిగ్రహం కోల్పోయి తగని సమయంలో తగని వారియొద్ద మాటలాడటం కొరింథీ సంఘం వారు ఇలాంటి కార్యాచరణలో ఉన్నప్పుడే పౌలు వారికి ఉత్తరం వ్రాశాడు. ఆత్మభాషలను, ఆత్మ వరాలను సరియైన క్రమపద్ధతిలో వినియోగించుకొమ్మని వ్రాశాడు **(1 కొరింథీ 14:40).**

అదే అధ్యాయం **22, 23** వచనాల్లో పౌలు వారితో ఎవరు, ఎందరు భాషలలో మాట్లాడాల్సి వచ్చినా సభలూ, కూడికలలో వినేవారికి అర్థమయ్యేలా వివరణ ఇవ్వమని చెప్పాడు. తాను చెప్పేది వింటున్న వారిలో ఎవరైనా ఆత్మభాషలో మాటలాడే అవకాశమివ్వమన్నాడు. ఆత్మతో మాట్లాడేవారెవరికైనా తమ మనస్సు స్వాధీనంలో ఉంటుంది గనుక అవసరాన్ని బట్టి నిశ్శబ్ధమై పోగలరు. ఆత్మ భాషలు అవిశ్వాసులకు సూచనలుగా కనిపిస్తాయి గాని, విశ్వాసులకు కాదు. కనుక అలాంటి వారు తడబడి దారితప్పకుండు నిమిత్తం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

పౌలు ఆత్మభాషల విషయంలో తనకు కావలసినదానికంటే అమితంగానే పొందాడు. దానిని సద్వినియోగం చేశాడు. అమితంగా పొందినది ఉన్నది గనుక ఆత్మభాషలను వదలి వేసినా మరేమి ఫర్వాలేదని చెప్పలేదు.

దేవుడు మనకిచ్చిన వరాలను సద్వినియోగం చేసుకోవడం చేతకానప్పుడు నిరసించడం ద్వారా అతి పెద్ద పొరపాటును చేస్తున్నాము.

నేను నీకన్నా గొప్ప వాడిని, ఆత్మల విషయంలో నీకన్నా అమిత జ్ఞానమున్నవాడిని అని చెప్పుకొంటూ ఇతరులను కించపరచే స్వభావమున్న కొందరు తటస్థపడినప్పుడు, కొందరికి, ఆత్మభాషలలో మాట్లాడేవారిని నిరసించడానికి కొంతకారణం దొరుకుతుంది. ఇలాంటి సంఘటనలు ఆహ్వానించదగ్గవి కావు. అది దేవుని చిత్తం కాదు. దేవుడు మనందరినీ సమదృష్టితోనే ప్రేమిస్తాడు కనుక భాషలలో మాటలాడే వారు గొప్ప అని, మిగిలినవారు తక్కువ అని కాదు. విశ్వాసులందరికీ లభ్యం కాగల అసాధారణ స్థితిలోనికి ద్వారాలు తెరిచేదే ఆత్మభాషయని నా ఉద్దేశం.

# 9

# పరిశుద్ధాత్మ పూర్ణత్వాన్ని పొందటం

జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసి (స్వానుభవం ద్వారా) కొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను. (మహోన్నత ధన్యతను పొంది నిండి పొర్లి పూర్ణశరీరమైన దేవునితో జత కలిగి యుండటం) (ఎఫెసీ **3:19**)

ఎఫెసీ **3:19**లో చెప్పబడినరీతిగా పరిశుద్ధాత్మను పూర్ణంగా మన జీవితాలలోనికి స్వాగతించి నడుస్తూ ఉండకపోతే పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందటం వలన ప్రయోజనము ఉండదు.

ముందుగా పరిశుద్ధాత్మను పొంది దానిని పూర్ణముగా నిలుపుకుంటూ ఉండాలి. అలా నింపబడటానికి కోరిక ఉండాలి.

స్థిరమైన క్రైస్తవ జీవితాన్ని గడపటానికి నేను పొందవలసిన దానిని పొందగలిగే స్థలానికి చేరానన్న విశ్వాసం నాకున్నది. పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన దినాన నేను ఎంతో ఆందోళనకు లోనయ్యాను.

మన జీవితాలలో తాను ఏమి చేయవలెనని కోరుతున్నాడో దానిని పొందేనిమిత్తం పూర్తి ఆందోళన మనం కనుపరచు వరకు దేవుడు తొలి మొరలను ఆలకించడు.

ముందటి పుటల్లో తనను రక్షించటానికి ప్రయత్నిస్తున్న గజఈతగాడు ప్రయత్నాలను నిర్వీర్యం చేస్తూ ఎదురు తిరిగిన ఒక నీటిలో మునిగిపోయిన వ్యక్తిని గురించి చెప్పాను. ఇద్దరు బాగా అలసి పోయేంతవరకు పెనుగులాడారు. నా స్థితి అలాగే ఉంది. ఆ మునిగిన వ్యక్తిలాగానే నేను నాలో త్రాణ తగ్గి నిరసించే వరకు జీవన "పోరాటం" సాగించాను. అది నా ప్రగతికి సోపానమే అయింది. నేను అట్టడుగున ఉన్నందున పైకి వెళ్లడం తప్ప వేరే దారి లేదు. నాకు కావలసినదేమిటో తెలిసినా ఆ మహావైద్యునికే బాధ్యత వదలి వేయటానికి సిద్ధపడ్డాను.

రోగంతో మరణయాతన పడుతున్న వ్యక్తి మరోక్షణం కూడా భరించలేనంత బాధ అనుభవిస్తున్నప్పుడు మరో ప్రశ్న లేకుండా వైద్యుడు చెప్పినట్లే చేస్తాడు. దేవునితో నడుస్తున్న మనము అలాంటి స్థితిలో ఉండాలి. ఆయన మన అంతరంగాలకు వైద్యం చేయాలని కోరుతున్నాడు. ఆయనను నిర్ధారించే విధం అవలంబించడమే మన విధి.

నాకాసమయంలో దేవుడిచ్చినది బాప్తిస్మ నిర్ధారణ. అప్పటినుండి నేను రోగ విముక్తి పొందే మార్గంలో నడుస్తున్నాను.

## తృష్ణను కలిగియుండుము

నీవు నీ గుప్పిలిని విప్పి ప్రతి జీవి కోరికను తృప్తి పరచుచున్నావు. **(కీర్తనలు 145:16)**

దేవుని నుండి మిక్కిలిగా పొందే నిమిత్తం ఆకలిగొన్నవాడివైతే నీవు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందే అర్హతగల దశలో ఉన్నావన్నమాట.

పరిశుద్ధాత్మ సంపూర్ణతను మన జీవితంలోనికి ఆహ్వానించటమంటే గౌరవపథములో, భక్తిభావనతోను, భయంతోను ఉన్న పవిత్ర క్రియ. దేవుడు తన పవిత్రశక్తితో మనలను కాపాడేది ఆటపాటల కోసం కాదు. ఆయన కార్యనిర్వాహకుడు. ప్రత్యేక కార్యాచరణకోసమే మన జీవితాలను నడుపును. ఆ లక్ష్యమేదో గుర్తించి మనలను తీర్చిదిద్దే అవకాశం ఆయనకివ్వడమే మన తొలి అన్వేషణ కావాలి.

నాకు అలాగే జరుగుతుంది. నేను కావాలనుకున్నదే నాకు లభిస్తుంది. మన అవసరాలను తీర్చుకునేందుకు తగిన పరిశ్రమ చేయడానికి అన్వేషించడానికి తగిన స్థితిలో మనము జన్మించాము గనుక మనకు కావలసినది సాధించడానికి గట్టి కృషిచేస్తుంటాము.

**18** సంవత్సరాల వయస్సులో నాభర్త డేవ్, పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందాడు. ఆయన ఉన్న సంఘంలో ఆయన తనకు కావలసినదానిని పొందలేకపోయేవాడు. పాపం ఆ సంఘమే అలాంటిది. ఏదో పోగొట్టుకున్నట్లు ప్రవర్తించేవాడు గాని, నాలాగ ఆయనకు ఏమీ తెలియదు. తనకు లభ్యం కాకున్నదేమిటో తనకు పొందాలన్న తృష్ణ అధికమైన తరుణంలో తన విశ్రాంతి గదిలోకి వెళ్లాడు. ఒకరోజు తన గది విభాగంలో కూర్చుండి తాను అన్వేషిస్తున్నదేమిటో తనకు లభించేంతవరకు అక్కడ నుండి కదలనని దేవునికి గట్టిగా మొరపెట్టుకున్నాడు. తన మొరను ఆలకించి పరమాత్ముడు అతనికి పరిశుద్ధాత్మను అనుగ్రహించాడు. తన నేత్రాలు కూడా శుద్ధీకరించబడ్డాయి. అంతకు పూర్వం ఆయన కళ్లజోడు ఉపయోగించేవాడు. కాని ఆ రోజు

నుండి వాటి అవసరం లేకపోయింది. దేవునితో అనుభవం పొందిన తరువాత అనేక సంవత్సరాల వరకు నేత్రాల సమస్య రాలేదు.

డేవ్ యొక్క అధిక తృష్ణ ఆయనకు కావలసినదేమిటో దేవునికి తెలిసేటట్లు చేసింది.

మన కోరికలు, మనమెవరమో, ఏమైయున్నామో తెలియజేస్తూ ఉంటాయి. మన మానసిక ఇచ్ఛ ఏమిటన్నది తెలియపరచే మూలస్థానం ఈ కోరిక. మన శీలాన్ని బహిర్గతపరచే శక్తి. ఇతరులు మనలను ఏవిధంగా అంచనా వేయాలో తెలియపరచబడే వాంఛ. అధిక ధనం కోరితే ధనాపేక్షగా పరిగణన లోనికి వస్తుంది. అధికారం కోరితే అధికార కాంక్ష అవుతుంది. మరి ఈ దైవికశక్తి అధికంకావాలని కోరుతూ అది మన హృదయాంతరంగంలో నిక్షిప్తమైన శక్తి వెలికి తీసి దేవునివైపు దృష్టించే అవకాశం కల్పిస్తుంది. ఆయన నుండి అధికంగా మనం నిరీక్షించే కోరికలన్నా దేవుడు తీరుస్తాడనేది నా ప్రబల విశ్వాసం. ఆయన ఎన్నటికీ మనలను ఆశలతో ఉంచడు. "ఆయన నీ హృదయవాంఛలను తీర్చును" (కీర్తనలు **37:4**).

దేవుని నుండి అధికంగా పొందాలన్న కోరిక అవసరమనుకొని ఉంటే అది ఎలా కోరాలి అన్న విధము మీకు తెలియకుంటే ముందుగా కోరిక కోరడం ఎలాగో నేర్పమని దేవునిని ప్రార్థించు. ఈ కోరిక మరికొంత అధికమైన కోరికలను కోరడం కోసమని విన్నవించు. నీకు తృష్ణ లేదేమో అని నా అనుమానం. దేవుని నుండి అధికఫలం పొందాలన్న కోరిక నీకు లేకుంటే బహుశా ఇంతదూరం వరకు పుస్తకాన్ని చదువలేకపోదువు.

నీవెక్కడ నిలిచియున్నావో అదే స్థానంలో ప్రభువు నిన్ను కలవగలడు. కారులో ప్రయాణం చేస్తున్న నన్ను కారులోనే కలిశాడు. తన విశ్రాంతి గదిలో విలపిస్తున్న డేవ్‌ను అక్కడే కలిశాడు. మతపరంగా ఆలోచిస్తే ఇది అసాధ్యమేమో అనిపిస్తుంది గదా? ఈ పుస్తకంలో చెప్పబడినట్లు ఎక్కడ నిలిచివుంటే అక్కడికే దేవుడు వచ్చి మనలను తాకుతాడంటే కొందరు నమ్మరు. ఎందుకంటే ఆయన స్థిరనివాసం చర్చి యనునదే మనలో గూడుకట్టుకున్న విశ్వాసం. ఆ నమ్మకం సరికాదు. సర్వాంతర్యామి అయిన దేవుడు మనలను చేరతాడు. తృష్ణగొన్న ఆత్మలను సంతృప్తిపరచడం కోసం ఆయనే మనం ఉన్నదగ్గరకు దిగివస్తాడు. మన ఆకలి తీర్చి మనలను తృప్తిపరుస్తాడు. అక్కడికి ఆయన వచ్చి నీవెక్కడ ఉండాలో ఆస్థలంలో నిన్ను స్థిరపరచి ఆనందకరమైన పవిత్రమైన జీవితాన్ని నీకిస్తాడు.

మన లేమిని మన అవసరాలను గుర్తించి మనలను సమీపించి అన్నివిధాలైన సహాయాలతో మనలను నింపి సంపూర్ణులుగాచేయు నిమిత్తం ఆయనే మనలను చేరును. సమగ్రమైన ఈవులతో సత్కరించి తృప్తిపరుస్తాడు. దీవెనకరమైన జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఇప్పుడే నీవున్న స్థలంలోనే దేవునికి మొరపెట్టు. నీవెక్కడ ఉన్నావో అక్కడికి ఆయనే వచ్చి నీవెక్కడ ఉండాలో ఆస్థలంలోనే నిన్నుస్థిరపరచి ఆనందకరమైన పవిత్రమైన జీవితాన్ని ఆయన నీకిస్తాడు.

# దాపరికము లేకుండా ఉండుము

ఫిలిప్పు నతనయేలును కనుగొని – ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరినిగూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిని; ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను. అందుకు నతనయేలు నజరేతులో నుండి మంచిదేదైనా రాగలదా అని అతని నడుగగా–వచ్చి చూడుమని ఫిలిప్పు అతనితో అనెను (యోహాను **1: 45,46**).

నతనయేలుకు ఒక స్థిరాభిప్రాయం ఉన్నది, ఒకవేళ అతని అభిప్రాయము తప్పో అని నిర్ధాంచుకొనుటకు కూడా దాపరికము లేకుండా ఉన్నాడు. మననుండి దేవుడు కోరేది కూడా ఇదే అని నేను నమ్ముతున్నాను.

పూర్తి సమాచారము మీవద్ద లేకుంటే (లేదా తప్పుడు సమాచారం మీకివ్వబడివుంటే) పరిశుద్ధాత్మ బాప్తిస్మం, ఆత్మల సంభాషణ, స్వస్థతా వరము వంటి వాటిని గురించి విన్నప్పుడు సాధారణంగా మీ అభిప్రాయం ఆ దైవిక శక్తిని గురించి వాటిపై తక్కువైనదిగాను, హెచ్చరిక గాను లేదా పూర్తి వ్యతిరేకమైనదిగాను ఉంటుంది. కాబట్టి దాపరికము లేని స్థితిలో జీవించు. అది నా కోరిక. స్వయంగా పవిత్రగ్రంథాలు పరిశీలించి దేవునిని సత్యము బహిర్గతము చేయమని అడుగు.

ఈ గ్రంథములో తెలుపబడిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము, అన్యభాషల్లో మాట్లాడుట, స్వస్థత వరము మున్నగు అంశాలు మనకు క్రొత్తగాను, విస్మయకరంగాను అనిపించవచ్చు. అవి ఇది వరకు మీరు వినని అంశాలైయుండవచ్చు. ఈ విషయాలపై పవిత్రగ్రంథమును పరిశీలించు, స్వయంగా అన్వేషించు. ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారానైనా వారసత్వము, ఇరువురి భాగస్వామ్యంగల వారసత్వాలను బట్టి దేవునిని ధర్మబద్ధంగా మీకు సంక్రమించవలసిన సమస్త మేళ్లను అనుగ్రహించుమని ఆయనను అర్థించు. ఆత్మీయ లేమిని అనుభవించకు. దినదినం నీకు లభించే కోరికలతో తృప్తిపడక పరిశుద్ధాత్మ ఫలాలను మరిఎక్కువగా పొందటానికి ప్రయత్నించు. సంపూర్ణులుగా ఆయనను నీ జీవితంలోనికి ఆహ్వానించు.

కొందరు తమ కారును గమ్యం చేరకముందే పొగలు కక్కిస్తారు. ఇప్పటి క్రైస్తవులు కూడా కొందరు ఆత్మశుద్ధి లేక అలాగే ఉన్నారు. దేవుని పరిశుద్ధ సమృద్ధినుండి దినమునకు తగినంత మాత్రమే వారు పొందుతారు. అది కూడా కఠిన పరిశ్రమతో వారు పొందుతారు. మరింతగా ప్రభువునుండి పొందే అవకాశం ఉన్నప్పుడు దానికోసం తాపత్రయపడక లేమితోనే ఎందుకు మగ్గిపోవాలి?

ప్రభువు కృపాశక్తి అమితంగా మీరు పొందాలనుకుంటే నతనయేలు వలెనే ప్రవర్తించు. గతంలో నీకు తెలిసిన విషయాలు ఎలాంటివైనా మీ అభిప్రాయాలు కనీసం వచ్చిచూడు, పరిశోధించి తెలుసుకో.

ప్రకటన 3:20వ వచనంలో చూస్తున్నట్లు ప్రభువు ఇప్పుడు అనేకుల హృదయద్వారము వద్ద నిలబడి తట్టుచున్నాడు. ద్వారాన్ని బంధించే పిడి మనవైపే ఉందని గుర్తించు. పరిశుద్ధాత్ముడు జ్ఞానం ఎరిగినవాడు. మన జీవితాలలోనికి మన అనుమతి లేకుండా ప్రవేశింపడు. మనమాయనను ఆహ్వానించాలి.

పరిశుద్ధాత్ముని ఆహ్వానించువాడిగా ఉండుము. కొంచెము నీవు నీ విశ్వాసము సడలించి నీ హృదయద్వారాలను తెరువు. శిష్యుల పరివారములో పడవనుండి దిగి అలలపై నడుచుటకు ప్రయత్నించిన పేతురులాగా ఉండుము. పడవలోనుండి బయటికి వచ్చినప్పుడు పేతురు కడుపులో ఆతృత కలిగివుండవచ్చు. తన దృష్టి ప్రభువు మీదనే కేంద్రీకరించి ఉన్నంతసేపు క్షేమంగానే ఉన్నాడు (మత్తయి 14:23-30 చూడండి).

తలబిరుసువున్న వ్యక్తుల మనస్సులెప్పుడూ కుంచించుకుపోయే ఉండును. వారి ఆలోచనలు, జీవితాలు కూడా చిన్నవిగానే ఉంటాయి. నీకోసం, నా కోసం ఒక మహత్తర పరిశుద్ధ ప్రణాళికను దేవుడు సిద్ధంచేసివుంచాడు. ఇశ్రాయేలీయులను దేవుడు (నిర్గమ 33:3లో చూడండి) అన్నట్లు లోబడనొల్లని వారిమధ్య తలబిరుసువారమైతే (ఈనాడు మనం ఉన్న రీతి) మనకోసం ప్రభువు సిద్ధంచేసిన దానిని పోగొట్టుకున్న వారిమవుతాము. మూర్ఖత్వం మనలను ఊపిరి సలపనియ్యదు. మన ఇష్టం వచ్చిన మార్గంలోనే మనలను నడిపిస్తుంది. మన మార్గాలు సక్రమమైనవా కాదా అని అడిగే అవకాశం కూడా మనకు ఇవ్వదు.

పాత నిబంధనలోని హగ్గయి పుస్తకంలో ప్రజలు లేమిలో నుండి వివిధ సమస్యలతో చిక్కుకొనియున్న తరుణంలో (హగ్గయి 1:5 చూడండి) దేవుడు వారిని తమ "ప్రవర్తనను గురించి ఆలోచించుకో" మన్నాడు. సాధారణంగా మనుష్యులు తాము కోల్పోయిన దేనిని గురించైనా తమను తాము పరిశోధించుకోకుండా ఆ కారణాలు ఇతరులకు ఆపాదిస్తూ ఉంటారు. నీ జీవితంలో అసంతృప్తి ఏర్పడితే దేవుడు యూదా ప్రజలకు చెప్పిన ప్రవర్తనను గురించిన ఆలోచన నీవు చేసికొని మార్గం సుగమం చేసుకో. నీ జీవితంలో నాకు వలెనే పరివర్తన రావటానికి నీకు ఈ సత్యశోధన సహాయపడుతుంది.

నేను మూర్ఖత్వం, స్వాభిప్రాయాలు, తలబిరుసుతనం, అతిశయం, మొదలైన అనేక దుర్గుణాల వలన జీవితంలో పురోగతి సాధించలేకపోయాను. దేవునికి స్తోత్రం! ఆయనే నాలో మార్పు కలిగించాడు. నన్ను నిరంతరం మారుస్తూనే ఉన్నాడని ఆయనవంటి అంతరంగాన్ని పొందేవరకు నన్ను మారుస్తూనే ఉండాలని దేవునిని ప్రార్థిస్తున్నాను. పరలోకం చేరేవరకు ప్రార్థిస్తూనే ఉంటాను. దేవునికి అనసరమని అనిపించినదంతా తప్ప నాకవసరమైనది నాకు కావాలి.

నేను ఆయనకు చెందినదానను. ఆయనచేత వెల ఇచ్చి కొనబడినదానను. మీరు అంతే. దేవుడే మన నివాసము. మీరే ఆయన నివాసము. అంతకన్నా రెండూ కలిసివుంటే సాధ్యత

ఎక్కడ ఉంటుంది? యోహాను 16:7వ వచనంలో విశ్వాసులతో "ఏకమై యుండేలాగు" యేసుక్రీస్తు పరిశుద్ధాత్ముని పంపినట్లు వ్రాయబడింది. మీ హృదయద్వారాల వద్ద తట్టిన శబ్దము విని జవాబుగా పరిశుద్ధాత్మ పరిపూర్ణుడుగా మీలో ప్రవేశించులాగున హృదయద్వారాలను తెరవండి.

## విధేయులగుటకు సిద్ధపడుడి

మీరు (నిజముగా) నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను (విధేయులవుదురు) గైకొందురు (యోహాను 14:15).

గర్విష్టులు దాపరికముతో ఉంటారు. వారు యదార్థల లేనివారు. అహంకారముతో నింపబడ్డారు. వారి అహంకార లక్షణం వారిని వారి స్వంత అభిప్రాయ పరిధిని దాటనివ్వదు వారికి వారి అహంకారం అడ్డు వస్తుంది కనుక. వారిలోని గర్వం వారికి తెలియని మరియేవిషయమైనను ఇతరులెవ్వరి యొద్దనుండి నేర్చుకొనుట క్లిష్టము.

పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందగోరేవారు తమ స్వంతమార్గం వదలి పరిశుద్ధాత్ముని అంగీకరించాలి. గర్విష్టులకది సాధ్యం కాదు. తనను తాను తగ్గించుకొనే విధేయత కోరుతుంది.

అదెలా సాధ్యమో నాకు బాగా తెలుసు. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన పిమ్మట దైవాత్మ నాలో ప్రేరణ కలిగించి కోపానికి విముఖురాలిగా చేసి, నన్ను నిరసించినవారిని, బాధించిన వారిని క్షమించడం నేర్పి, నాచేత నిరసించబడ్డవారికీ, బాధించబడ్డవారికీ క్షమాపణలు చెప్పే సహృదయం కలుగజేసింది. నా ప్రవర్తన ఎలా వుండాలన్నది ప్రభువు నాకు నేర్పుతున్నప్పుడు నా క్రియాకలాపాలకు నిర్దిష్టమైన విధేయత అవసరమయింది. క్షమాపణలు కోరడమను క్రియ ఆలోచించడానికి కూడా నాకు ఇష్టముండేది కాదు. ఆయా సందర్భాలలో ఏది జరిగినా అది ఎదుటివారి దోషంగానే భావించేదాన్ని.

పరిశుద్ధాత్మ ఇచ్చు సూచలనలకు వ్యతిరేకంగా నా శారీరక కోరికలు కేకలు వేస్తున్నట్లుగా నాకు అనిపించేది. అయినా నేను అమితంగా ప్రేమిస్తున్న ప్రభువును తృప్తిపరచగలిగిన ఒక ఉన్నత స్థానానికి చేరాను. చివరికి నన్ను నా ప్రభువును అన్నిటికంటే హెచ్చుగా సంతోషపరచాలనే స్థాయికి వచ్చాను.

పరిశుద్ధాత్మ బాప్తిస్మం కోరే మీలో ముందుగా ఆత్మపరిణామం రావాలి. అది నీ విధేయతకు పరాకాష్ట కావాలి. విధేయతకు ప్రాముఖ్యమున్న ఒక సత్కారాన్ని ప్రభువు నీనుండి కోరవచ్చు.

పరిశుద్ధాత్మ నడిపింపులో నీ జీవితాన్ని విషతుల్యం చేస్తున్న చర్యల ప్రభావంనుండి విడుదల పొందవచ్చు లేదా ప్రభువు మహిమకు అంగీకారం కాని నీనడతను మార్చుకోవచ్చు.

ఒక విషయం మాత్రం నిశ్చయం – **1976**వ సంవత్సరము ఫిబ్రవరిలో నాలో కలిగిన విప్లవాత్మక మార్పు నా జీవితాన్ని మార్చివేసింది. అంతకు మునుపు దేవునికి లోబడటం అను తలంపే ఉండేది కాదు. చర్చికి వెళ్తూండేదాన్ని – చర్చి కార్యక్రమాల్లో పాల్గొనేదాన్ని. అక్కడ సాంఘిక సేవాకార్యక్రమాలలో పాల్గొనేదాన్ని. మరి ఎన్నడూ ఆత్మరూపంలో దేవుడు నాలో ఉన్నాడని, నా జీవితాన్ని నడుపుతూ గమ్యమును అనుగ్రహించి, సూచనలిస్తున్నాడను అవగాహన ఉండేది కాదు. పరిస్థితులు చెడుగా మారుతున్న తరుణంలో ఆయనను పిలిచాను. అనుదినం ప్రార్థన చేశాను. అప్పుడప్పుడూ బైబిలులోని ఏదో ఒక అధ్యాయం చదువుతుండేదానిని. అంతే; అదే అప్పటి నా దినచర్య. చేయాలని నాకు తెలిసిందే చేస్తుండేదాన్ని. అంతేగాని నేను చేస్తున్నదే క్రైస్తవ విధానం కాదన్నది తెలియని రోజులవి. యేసుప్రభువు నా కొరకు ఏం చేశాడన్నది నాకు తెలియదు మరియు యేసును ఆచరించుటే క్రైస్తవ్యమని తెలియదు.

వారంలో ఆదివారం ఒక్కరోజు మాత్రం మందిరానికి వెళ్ళి, మిగతా రోజుల్లో మన సొంత కార్యాలలో మునిగిపోయి జీవిస్తూ, దేవునికి మన ప్రేమను, కృతజ్ఞతను చూపలేము. పరిశుద్ధాత్ముని నాయకత్వానికి లోబడి నడవడం ద్వారా మన అనుదిన జీవితం ద్వారా యేసుప్రభువుకు మన ప్రేమను, కృతజ్ఞతను చూపగలము. వారమంతటి జీవితంలోను ఆయనను మన అంతరంగములో నిలుపుకోవడం అనునదే ఆయన యెడల మనం ప్రదర్శించవలసిన ప్రేమ మరియు కృతజ్ఞతయైయున్నది.

యోహాను **14:15**వ వచనంలో యేసు – మనం నిజంగా ఆయనను ప్రేమిస్తున్నట్లయితే ఆయన తన తండ్రియొక్క ఆజ్ఞలను శిరసావహించినట్లు మనం కూడా ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తాము అంటున్నాడు.

యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నలువది దివారాత్రులు సాతాను చేత శోధింపబడటానికి, పరిశుద్ధాత్మవల్ల అరణ్యములోనికి నడిపించబడినట్లుగా చూస్తున్నాము. అది ఆనందించే అనుభవం కాకపోయినా విధేయత చూపించాడు. తన మంచితనం మేలుతోనే అది అంతమవుతుందని ప్రభువు తన తండ్రియందు గల పరిపూర్ణ విశ్వాసంతో ఈ కార్యం నిర్వర్తించాడు.

ఆ నలుబది దినాల అనంతరం యేసు తన బహిరంగ పరిచర్యను ప్రారంభించినట్లు చూస్తున్నాము. ఇది లూకా **4:14**లో "అప్పుడు యేసు ఆత్మ బలముతో గలిలయకు తిరిగివెళ్లెను. ఆయనను గూర్చిన సమాచారము ఆ ప్రదేశమందంతట వ్యాపించెను". శక్తిని, గుర్తింపును పొందేందుకు యేసు పరిశుద్ధాత్మను అనుసరించాడు. అంతేకాదు కష్టసమయాల్లోను

మాత్రమేకాక శోధింపబడు సమయాల్లోను పరిశుద్ధాత్మను వెంబడించడానికి యేసు సమ్మతించవలసియున్నది.

సాధారణంగా మేళ్లను పొందేందుకు మాత్రమే మనం పరిశుద్ధాత్మను అనుసరిస్తాము. మరియు మనకేమి కావలసినది లభించని స్థితిలోనికి ఆయనను వెంటాడాలంటే అది కఠినమైన నిర్ణయంగానే భావిస్తాము. మనకు కావలసిన వాటిని పొందలేని విషయాలను పెడచెవిన పెడతాము.

పౌలు పరిశుద్ధాత్మలో సంభాషించినప్పుడు బాప్తిస్మ కార్యక్రమాలప్పుడు తాను అనుభవించాల్సిన కష్టాలు, న్యూనతల సహింపు గురించి పరిశుద్ధాత్మ అతనితో ముందుగానే హెచ్చరించాడు (అ.కా. **9:15,16** చూడండి). పౌలు ఎన్నో దుర్భర కష్టాలు అనుభవించాడు. అయితే జీవితాంతం ఆశీర్వదించబడుతూనే వచ్చాడు. పరిశుద్ధాత్మ శక్తి వలన క్రొత్త నిబంధనలోని ఎక్కువ భాగాలను వ్రాసే భాగ్యం పొందాడు. తాను నిర్వచించలేనంత ఆత్మవరాలను పొందాడు. తాననుభవించిన అనేక ఆశ్చర్యమైన వరాలు కాక మూడవ ఆకాశాన్ని దర్శించాడు. దర్శనాలు అనుభవించాడు. దూతల దర్శనం పొందాడు. అవును, అతడు ఆశీర్వదించబడ్డాడు. అనుకూలమైన అననుకూలమైన కష్టమైనా సుఖమైనా మేలు జరిగినా, కీడు జరిగినా పరిశుద్ధాత్ముని హస్తాన్ని విడువక వెంటాడాడు.

ఫిలిప్పీ **4:11,12**లో పౌలు తాను కించపరచబడిన స్థితిలోను సమృద్ధిగల స్థితిలోను, లేమి స్థితిలోను కూడా తృప్తిగా ఉండటానికి నేర్చుకున్నాడు. తనను బలపరచిన క్రీస్తులో ఎటువంటి కఠినతరమైన కార్యమైనా నిర్వర్తించగలనని **13**వ వచనంలో అన్నాడు. తనలోని శక్తిలేమికి దేవుని శక్తిని కూడా అవగాహన చేసుకోగలగడం పౌలు నేర్చుకున్నాడు. అతడు శుభతరుణాలలో వాటిని అనుభవించి ఆనందించటానికీ, మంచి దృక్పధం కలిగియుండటానికీ కష్టసమయాల్లోనూ వాటిని అనుభవించి సహించి – అప్పుడు మంచి దృక్పధాన్ని కలిగియుండడానికి కూడా దేవునిచేత బలపరచబడినాడు.

మన దృక్పధం కూడా దేవునికి అంగీకారయోగ్యంగా ఉండాలి. దృక్పధం మన శీలానికి గీటురాయి. కఠిన సమయాలలోను దేవునికి విధేయతగా ఉండడం మనలోని దైవిక నైతికతను వృద్ధిచేస్తుంది. నేనప్పుడు "అనేక పర్యాయాలు మనకు ఇష్టంలేని స్థితిలో కూడా కొన్ని సక్రమమైన పనులు చేయడానికి పిలువబడతాం" అని అంటుంటాము. ఈ సరియైన పనికి తగిన ఫలితం మనకు చేరకముందు చాలాసేపు ఆ పనితో కాలయాపన చేస్తాము.

బహుమతిని, ఆశీస్సును ఆశించి మనం ఏ సత్కార్యము చేయకూడదు. దైవసన్నిధిని మనం కోరాలేతప్ప ఆయన ఇచ్చే ఈవులను కాదు. ఒకటి సరియైన పనియని మనకు తోస్తే అది సరియైనదే కనుక మనం చేయాలి. మనం యేసును ప్రేమిస్తున్నాం. ఆయనకు మహిమ

చేకూర్చడం మన ధర్మం కనుక మనం సత్క్రియలు చేయాలి. నిర్మల హృదయాలతో మనమాయనను వెదకాలి కనుక పరిశుద్ధాత్మ మన అంతరంగాలలో నిల్పి నడిపించే నిమిత్తం పంపబడ్డాడు. సుఖమయ సమయాలలోనూ ప్రత్యేకించి కఠినతర సమయాలలోనూ మనకు అండగా ఉండడానికే ఆయన పంపబడ్డాడు.

నేటి సమాజంలో అనేకులు బలహీనులుగాను, త్రాగుబోతులు గాను ఉంటున్నారు. తామేం చేయగలరో చెప్పకుండా, ఏమి చేయలేరో దానినే పేర్కొనడం వారి బలహీనత. ఏ కార్యసాధనకైనా ఆసాంతం చేసే పట్టుదల లేక మధ్యలోనే మానేస్తారు. అది ఒక వ్యక్తిగాని, పరిస్థితిగాని, సాతానుగానీ, వైరాగ్యం గాని, నిస్పృహగాని, పరిస్థితిగాని, నిరుత్సాహంగాని, ఏదైనాసరే, నా మార్గంలోనికి అడ్డుగా వచ్చిన దేనినైనా ఎదుర్కొని జయించడానికి దేవుడు నాకు పరిశుద్ధాత్ముని సహాయంగా ఇచ్చినాడని నేను ఎప్పుడో గుర్తించాను.

దేవునికి విధేయుడవై ఉండటానికి నీవు సిద్ధమేనా? అయితే నీవు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందడానికి అర్హుడవే! ఇష్టపడి స్వీకరించే హృదయమే నీకుంటే, ప్రభావంతో ఆయనను అనుసరించటానికి సహకారిగా సంపూర్ణుడైన శుద్ధాత్మను దేవుడు నీకనుగ్రహిస్తాడు.

## అడిగి విశ్వసించే సమయం

> అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసుద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాసనము నుండి విమోచించెను (గలతీ **3:14**)

ఇంతదూరం ప్రయాణించిన తరువాత నీవు అడుగుటయే తరువాయి. పరిశుద్ధాత్ముడు సాధుమూర్తియని గుర్తుంచుకో. పొందాలన్న కాంక్ష మనకు ఉండి ఆయనకు అవకాశమిస్తే నిన్ను పూర్ణునిగా చేస్తాడు. లూకా **11:13**లో తనను అడిగిన వారెల్లరికీ దేవుడు పరిశుద్ధాత్మనిస్తాడని యేసు చెప్పాడు. యాకోబు **4:2**లో దేవుని అడుగనందున మీకేమియు దొరుకదని చెప్పబడి యున్నది.

ధైర్యంగా ముందుకు వచ్చి అడుగు. పొందాలన్న నిరీక్షణతో అడుగు. ద్విమనస్కుడవై ఉండకు. నీ హృదయాన్ని నిరాశ ఆశ్రయించకుండా ఉండేటట్లు చూసుకో. విశ్వాసంతో అడుగు. నమ్ముట నీ వలననైతే నీకు సమస్తము లభిస్తుంది. అబద్ధం చెప్పడానికి దేవుడు నరుడు కాడు (సంఖ్యా **23:19**). విశ్వాసంతో నిరీక్షిస్తే ఆయన నిశ్చయంగా తన వాగ్దానం నిలబెట్టుకుంటాడు.

గలతీ **3:14**లో విశ్వాసం ద్వారా పరిశుద్ధాత్మ వాగ్దానం మనకివ్వబడుతుంది అని చెప్పబడింది. బహుమతులు ఇవ్వడానికి గాని, పుచ్చుకొనుటకుగాని ఇష్టపడాలి. దేవుడు తన పరిశుద్ధాత్మను మనకు దానం చేయదలిస్తే నిర్మల హృదయంతో, పూర్ణ విశ్వాసంతో దానిని స్వీకరించు. నీకు తెలిసినట్లే ఉండవచ్చు లేదా తెలియకనూపోవచ్చు.

## ఇది భావాలను గురించి కాదు

పరిశుద్ధాత్మ నామీద ప్రోక్షింపబడుతుందన్న స్పష్టమైన అనుభవజ్ఞానము నాకున్నది. పరిశుద్ధాత్మలో నాకు బాప్తిస్మము ఇవ్వబడుతుందన్న సంగతి తెలియకపోయినా ఒక ఆశ్చర్యకార్యమేదో నా యెడల జరిగిస్తున్నాడని ఆ సమయంలో తెలుస్తూనే ఉంది.

అప్పటినుండి పరిశుద్ధాత్మలో బాప్తిస్మ పరిచర్య సామర్థ్యంలో వేలాదిమందికి బోధిస్తూ గంభీర ధ్వనుల ద్వారాను పూర్తి నిశ్శబ్ధం ద్వారాను కూడా వారి ప్రతిస్పందన నాకు లభించింది. కన్నీరు చూశాను. దరహాసాలు చూశాను. గంతులు వేయడం చూశాను. పరిశుద్ధాత్మ శక్తితో విరుచుకుపడటం చూశాను.

ఊహించదగిన ఎన్నో రకాల స్పందనలు నా ద్వారా పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన అనేకులు తమకు ఎలాంటి భావోద్రేకాలు కలగడం లేదనేవారు. వారిలో కొందరు అనూహ్యమైన పరిణామాలు తమ జీవితాలలో కలిగినట్లు గ్రహించారు.

భావోద్రేకాల ద్వారా దేవునితో మన సాన్నిహిత్యానికి పునాదులు వేయలేము. విశ్వాసం ద్వారానే సాధించగలము. పరిశుద్ధాత్మతో నింపబడటానికి భావోద్రేకానుభవాన్ని పొందటానికి లేదు. మన జీవితాలలో ఆత్మఫలాలు గమనించినప్పుడు అంతా మనం పొందామన్నది మనకు తెలుస్తుంది (గలతీ **5:22,23** చూడండి).

పరిశుద్ధాత్మలో నింపబడితే దేవునిలో దగ్గరతనం సన్నిహితత్వం నీకు తెలుస్తూనే ఉంటుంది. యథార్థమైన, ఖచ్చితమైన ఆత్మ నడిపింపు నీ జీవితంలో నీకు తెలుస్తూనే ఉంటుంది. యథార్థమైన దైవిక శుద్ధత నీ అవగాహన లోనికి వస్తుంది. అంటే దేవుడు నీ సకల కార్యకలాపాలలోను జోక్యం చేసుకుంటున్నాడన్న మాట. నీ వ్యాపకాలు ఆయన వ్యాపకాలవుతాయి. ఆయన వ్యాపకాలు నీ వ్యాపకాలవుతాయి. నీతో సదా ఒక్క భాగస్తుడను భావం నీకు కలుగుతుంది. దేనిని గురించైనా, గాని అన్ని నీతో సంప్రదింపులు జరిపే ఒక వ్యక్తి నీకు లభించాడన్న మాట.

# పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందుము

తలపై చేతులుంచడం ద్వారా పరిశుద్ధాత్మను పొందగలిగిన ఇతర సందర్భాల్లో పరిశుద్ధాత్మ కుమ్మరించబడిందని దైవవాక్యం చెప్తుంది. అ.కా. **10:44**లో "పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను" అని వ్రాయబడియున్నది. పేతురుతో కూడి అక్కడికి వచ్చిన విశ్వాసులు మహదాశ్చర్యం పొందారు. ఎందుకంటే పరిశుద్ధాత్ముని ఉచిత వరం జనసమూహం మీద కుమ్మరించబడి వారందరూ అన్యభాషల్లో మాట్లాడారు.

కేవలం ప్రార్థించుట ద్వారా నీవు దేవునిని అడుగు. ఇప్పుడే నీవున్న ఈ సమయంలోనే పరిశుద్ధాత్మతో నిన్ను నింపి ఆత్మలో నీకు బాప్తిస్మమిమ్మని. ఈ క్రింది ప్రార్థన మీకు ఉపయోగ పడుతుంది.

*తండ్రీ, ఆత్మ భాషల్లో మాట్లాడేశక్తితో నాకు పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఇవ్వండి. పెంతెకొస్తు దినాన ఆత్మలో నింపబడిన వారికి నీవు ప్రసాదించిన ధైర్యము నాకును ప్రసాదించండి. నేను పొందాలని నీవు ఇష్టపడుతున్న ఆత్మీయ వరాలను యేసు నామములో ఇవ్వండి.*

"పరిశుద్ధాత్మద్వారా నేను బాప్తిస్మం పొందాను. నేనున్న స్థితిలోనికి తిరిగి ఎప్పటికీ రాను" అని ఎలుగెత్తి చెప్పడం ద్వారా నీ విశ్వాసాన్ని దృఢపరచుకోడానికి ఇష్టపడతాను.

నీవు ఈ విధమైన ప్రార్థన చేస్తే నెమ్మదిగా దేవునిని ఆనుకొని నీవు అడిగింది నీకు లభించిందని విశ్వసించు. నీకు ఆ వరము తగినట్లుగా విశ్వసించినట్లయితే ఒకవేళ నీకది లభించినా లభించినట్లు గానే పరిగణించబడుతుంది. నీవు కలిగివున్నావు అను విశ్వాసము నీకు లేకపోతే నీవేమి చేయలేవు. "విశ్వాసం ద్వారా నమ్ము" అని మరొకసారి గట్టిగా చెప్తాను. నీవు లభ్యం చేసుకున్నావు గనుక కేవలం ఊహాగానాలతో నీకిది లభ్యం కాలేదు.

నీ దృష్టిని మరల్చి నీ ఎదుటి పరికరాలపై ధ్యాస పోకుండా ప్రార్థన ద్వారా లబ్ధి పొందేటప్పుడు నీ కండ్లు మూసుకో. అప్పుడు నీ మొర దేవునికి వినిపించు. కదలక కూర్చుండు. విశ్రాంతిగా ఉండు. ఆయన ప్రతిక్రియ కొరకు ఎదురుచూడు. ఏదో జరిగేటట్లుగా నీవు చేయకు. ప్రభువును ఆపై చేయనివ్వు. ఉన్నత లోకమునుండి కుమ్మరింపబడిన ఆ శక్తి పొందేంతవరకు మేడగదిలో వారు "ఎదురు చూచుట" అనునది గుర్తుంచుకో.

దేవుడు నిన్ను ప్రేమించి శ్రేష్టమైనవి నీకివ్వకోరుతాడు. భాషలలో మాట్లాడుటకు ఉద్యమించినప్పుడు నీ నోరు తెరువు. మాట్లాడే శక్తి ఆత్మ నీకిచ్చినప్పుడు నీవు మాట్లాడ

ఆరంభించు. నీ అంతరంగము నుండి వెడలి వచ్చేది విని మాట్లాడు. మాటలు నీ తలనుండి వెలువడవని నీ ఆత్మలోనుండి మాత్రమే వస్తాయని గుర్తుంచుకో. నీ ఆత్మలో ఏమి జరుగుతున్నదో దానిపై నీ దృష్టి మరల్చు. నీ ప్రాణములో కదలిక గుర్తిస్తావు. జీవన స్రవంతి మన ఉదరాలలో ప్రారంభమవుతుందని దేవుడు చెప్పాడు (యోహాను **7:38** చూడండి).

ఈ మాటలు మీకు అసమంజసమైనవిగాను, అన్యపదాలు గాను ధ్వనించవచ్చు. మౌండ్యులు గాను, అస్పష్టధ్వనిగాను అనిపించవచ్చు. అప్పుడే మాటలు నేర్చే పాప చేసే నోటి ధ్వనులు గుర్తుకు తెచ్చుకో. అన్యభాషల్లో మాట్లాడబడే ధ్వని సరిగా అలాగే ఉన్నదని మీకనిపించవచ్చు. ఎలాంటి ధ్వనులు మననోటినుండి వెలువడుతున్నాయని పట్టించుకోకు. నీ నోటి ధ్వని మీకు వినిపిస్తున్నదేమిటని కూడా పట్టించుకోకు. నిన్ను నీవు పూర్తిగా దేవునికి అంకితం చేసి పూర్వం కంటే ఆయన యెడల నీ విశ్వాసం వృద్ధి చేసుకో.

ఎంతటి ధైర్యంగా ప్రార్థించగలిగితే అంత మంచిది. నీవు భయపడవలసిన పనిలేదు. సిగ్గుపడవలసిన పనిలేదు. నీవు దేవునికి చెందినవాడవు. ఆయన నీతండ్రి ఆయన నీలో పరిశుద్ధాత్మను నింపి ఎప్పటికిని నిన్ను విడువను ఎడబాయను అని నీకు అభయమిచ్చినవాడు. పరిశుద్ధాత్మలో నడువ వలసిందని ఆయన మనకు ఆజ్ఞ ఇస్తే ఆత్మతో మాట్లాడేశక్తి మనకెందుకుండదు?

మరీ త్వరపడకు. దేవుడు తనపరిచర్య నీలో ప్రారంభించనివ్వు. క్షమించరానిదేదైనా నీ హృదయంలో ఉండవచ్చు. దానిని గురించి నీతో చర్చించే అవకాశం ఆయనకివ్వు. పశ్చాత్తాప పడవలసిన పాపం ఏదైనా నీలో దాగివున్నదేమో ఇదేదో మనకు తెలియదు కనుక ఆయన చెప్పినది చేయుటయే మన విధి.

నీ ఆత్మలో కదలిక ప్రారంభమైనట్లు గుర్తిస్తే ఏడవాలని లేదా నవ్వాలని నీకనిపించవచ్చు. శాంతిని పొందినట్లు మహా భారం తొలగి నీ హృదయం తేలికైనట్లు అనిపించవచ్చు!

నీ అనుభూతులును ఎన్నడూ ఇతరుల అనుభూతులతో పోల్చకు. మనం ప్రత్యేకత గల వ్యక్తులము. దేవుడే మనలను అలాంటి స్థితిలో ఉంచుతాడు. మీకేది శ్రేష్టమో ఆయన ఎంపిక చేస్తాడు. ఆ దారిలోనే నీలోనికి వస్తాడు. ఇప్పుడే నీవు భాషల్లో మాట్లాడకపోయినా నిరుత్సాహపడకు. నీవు ప్రార్థించినప్పుడు ఆయన నీకనుగ్రహించిన సమస్తాన్నిబట్టి కృతజ్ఞుడవై విశ్వసిస్తూ ప్రార్థిస్తూ ఉండు. ప్రార్థనా భాషలు నీకనుభవంలోనికి వస్తాయి.

> ఎప్పుడూ ఈ దైవిక పరిశుద్ధవచనాన్ని జ్ఞాపకం చేసుకో. లూకా **11:9-13** అటువలె మీరును అడుగుడి, మీ కియ్యబడును; వెదకుడి, మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైన వాడు తన కుమారుడు

చేపనడిగితే చేపకు ప్రతిగా పామునిచ్చునా? గుడ్డు నడిగితే తేలు నిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి ఈవుల నియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీతండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.

## ఇప్పుడు ఏమిటి?

ప్రభువా నేనేమి చేయవలెనని నీవు కోరుతున్నావు? **(అ.కా. 9:6)**

పరిశుద్ధాత్మలో ఒక్కసారి బాప్తిస్మం పొందిన పిమ్మట నీవు చేయవలసినది ఏమిటి? తనకు జరిగినదానిని కొందరు ఇతరులకు చెప్పే తప్పు ప్రయత్నం చేస్తారు. ఉద్వేగభరితుడవై ఉంటావు గనుక నీ ఉత్సాహాన్ని ఇతరులతో పంచుకోవడానికి తాపత్రయపడతావు. అది జ్ఞానయుక్తమైన పని కాదు. నీలోని ఉద్విగ్నత వినేవారికి ఉండాలని నియమము ఏదియు లేదు కదా! కనుక ఇది నిన్ను ఇబ్బంది పెట్టకుండా చూచుకో.

మొదటిగా ఇతరులు నీ ఉత్సాహాన్ని అర్థం చేసుకోలేకపోవచ్చు. రెండవది వారికి లేనిది మీకున్నదని ప్రయత్నించి పొందేందుకు ప్రయత్నం చేయమని నీవు బెదరిస్తున్నావన్న భావం వారిలో కలుగవచ్చు. నీవు చెప్పే విధమును బట్టి నీ ఉద్దేశం మంచిదే కావచ్చు. కాని మీ అత్యుత్సాహం వారిని భయపెట్టవచ్చు లేదా అవమానంగా భావించవచ్చు. పరిశుద్ధాత్మ శక్తితో నడుపబడే మీ ఉత్సాహాన్ని ఇతరులతో పంచుకోవాలన్న తపన మీలో కలిగితే పభువు ఇచ్చే ఈవులను గురించి పూర్తి అవగాహన కలిగే లాగున ఈ పుస్తకం కాపీ ఒకటి వారికివ్వు.

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన తొలిదినాలలో నేను నా భర్త, మిత్రులు, బంధువుల యెడల చాలా పొరపాటులు చేశాము. నిజం చెప్పాలంటే మేము పోగొట్టుకున్న సత్సంబంధాలు తిరిగి పొందటానికి మాకు చాలా కాలం పట్టింది. మా పొరపాటు కాకపోయినా మరోవిధంగా ప్రయత్నించటానికి మేము విజ్ఞత ప్రదర్శించివుంటే ప్రారంభంలోనే పరిస్థితులు బాగుండేవి.

కొన్ని సందర్భాల్లో తక్కువగా మాట్లాడడం, ఆచరణలో మెరుగుగా ఉండటం మంచిది. ముందుగా నీలోని మార్పును ఇతరులు గమనించే అవకాశం ఇవ్వు. అప్పుడేం జరిగిందని వారే నిన్ను అడుగుతారు. అలా అడిగినప్పుడు పొందటానికి వారి హృదయద్వారాలు తెరువబడుచున్నవన్నమాట. వారు వినడానికిష్టంలేని విషయాలు నీవు వారిపై రుద్దే ప్రయత్నాలు చేస్తున్నావన్న భావన వారికి కలుగదు.

సాధారణంగా క్రైస్తవులమైన మనము ఎన్నో బోధలను చేస్తుంటాము. కాని "ప్రదర్శించి చెప్పు" అను ప్రదర్శనలో పాల్గొనే బడిపిల్లలాగా ఉండాలి. బోధనా సమయంలో ఒక ప్రత్యేకమైన

విషయాన్ని ప్రదర్శించిన పిమ్మట వివరణ పొందుతారు. ఏమియు చూపకనే బోధించు విధానం ఇక్కడ ఉండదు. వట్టి మాటలకంటే సజీవసాక్ష్యాలు ఉత్తమమైనవి.

నేను లోగడ చెప్పినట్లు ఒక శుక్రవారము మధ్యాహ్నం వేళ నేను పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందాను. డేవ్ మరియు నేను ప్రతి శుక్రవారము పెద్ద బంతిని విసిరే ఆట పోటీలో పాల్గొనేవారము, ఆ సాయంకాలము నేను నిస్సందేహంగా వైవిధ్యముగా ఉన్నాను, అయినప్పటికి దానిని నేను గమనించలేదు. నాకు ఏమి జరిగినది ఇతరులకు ఎలా వివరించాలో తెలియదు. కనుక ఇప్పటికీ దానిని గురించి చెప్పుకోవడం లేదు. సాయంత్రం గడుస్తుండగా ఆట సభ్యుల్లో ఒకరు నా వంక చూచి "మేయర్, ఈ రోజు నీకేం జరిగింది? మరో గ్రహం నుండి వచ్చిన జీవిలా కనిపిస్తున్నావేంటి?" అని ప్రశ్నించాడు.

నాకు నిజంగా ప్రభువు ప్రేమను త్రాగినట్లయింది. "త్రాగడ"మంటే నా ఆచరణాలు నిర్దేశించబడే విధంగా పూర్తిగా దేవుని పొందడం గొప్ప సమాధానం నాకు లభించింది. ఏవీ నన్ను ఇబ్బంది పెట్టలేదు. వాస్తవంగా ప్రతిది నాకు ఆనందమయంగానే కనిపించసాగింది.

దినాలు గడుస్తున్నకొద్దీ, వారాలు గడుస్తున్నకొద్ది ఏం జరిగిందని ప్రజలు నన్ను ప్రశ్నించడం మొదలు పెట్టారు. కొందరు నన్నిలా అడిగిన తరువాత ప్రభువు నాలో జరిగించిన క్రియ బయట పడుతుందను భావన నాకు ప్రారంభమైంది.

అప్పటికే కొన్ని పుస్తకాలు చదవటానికి కొన్ని సాక్ష్యప్రకటనలను వినే అవకాశం దేవుడు కల్పించాడు. అందువలన నాకు జరిగిందే ఇతరులకు కూడా జరగడం ప్రారంభమైందని గ్రహించాను. దానికి ఒక్క ప్రత్యేక నామధేయం కూడా ఉంది. పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందానన్న భావన నాకు కలిగింది. ప్రపంచవ్యాప్తంగా **1970**వ సంవత్సరములో ప్రజలమీద పరిశుద్ధాత్మకుమ్మరింపు జరిగింది. అన్నివర్గాల ప్రజలు పరిశుద్ధాత్మ పొంది అన్యభాషల్లో మాట్లాడుట ప్రారంభించారు. దేవుడు నన్ను ప్రోత్సహించి బాధ్యతాయుతంగా నడిపే శక్తినిచ్చినందున అప్పటికే నా మాతృసంఘంలోని విశ్వాసులకు ఈ అనుభూతి కలిగింది. **1796**వ సంవత్సరము శుక్రవారం కారులో ఉండగానే ప్రభువు నన్ను ముట్టి తన పనిలో నన్ను నడిపించడం నాకు సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. సాధారణంగా కారులో ప్రయాణించే టప్పుడు నేను రేడియో వినను. అయితే ఆ రోజు పనినుండి ఇంటికి వెళ్లేటప్పుడు రేడియో వినాలన్న ఉత్కంఠ కలిగించి "తలవని తలంపు"గా ఎన్నుకున్న రేడియో స్టేషన్ నుండి "తలవని తలంపు"గానే పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందటం వల్ల కలిగే ఆనందాన్ని అనుభవాలను ప్రకటించడం విన్నాను. దేవుడు నాకు కలిగించిన క్రియపై విశ్వాసం మరింతగా పెరగటానికి ఇది దోహదపడింది.

ఇప్పుడు నాకు తెలుసు ఇలాంటి సంఘటనలు దేవునిచేత ఏర్పాటు చేయబడతాయే తప్ప తమంతట తాము జరుగవు. నాజీవితాన్ని ఆయనకు సమర్పించిన తరువాత దానిమీద పెత్తనం ఇక దేవునిదే. నా విశ్వాసం బలపడి నాలో ఉత్కంఠ పెరగటానికి రేడియో పెట్టి నాకవసరమైనదే తలవని తలంపుగా వినడానికి ఆయన నన్ను నడిపించిన తీరుబడి క్రియలు నన్ను చాలా ఆశ్చర్యపరచేవి.

నాలో గణనీయమైన మార్పు కలిగినట్లు గుర్తించి ఏం జరిగిందని నన్నడిగే ప్రజలలో తమంతట తామే నన్ను పరామర్శించే విధం ద్వారా గౌరవభావం కనబడుతుండేది.

తమ జీవితంలో దేవుని అమితంగా పొందుకునేవారు ఇతరుల జీవితాలలో దేవునివలన జరిగిన వాటిని వినడానికి ఆసక్తి కలిగి ఉంటారు. వారు ఆకలితో లేకపోతే బలవంతగా మనం వారికి ఆహారం నోటిలో కుక్కినా ఇవ్వబడినదానిని బయటికి కక్కేస్తారు.

ఓపిక వహించండి. దేవుడు మన విశ్వాసాన్ని, ఉద్విగ్నతను పంచుకోడానికి తప్పక ద్వారాలు తెరుస్తాడు. "దైవిక అనుసంధానం" కలిగించే విధానం మీకు నేర్పి సంధిస్తాడు. మీకు కలిగిన అనుభవాలే ఉన్న అనేకులతో మిమ్మును కలుపుతాడు. ఆశ్చర్యకరమైన, ఇంతవరకు మరెన్నడు చవిచూడని విలువైన వ్యక్తిత్వం మీకు అందచేస్తాడు. పరిశుద్ధాత్మలో ముంచబడిన మరో విశ్వాసి మీకు తారసపడ్డప్పుడు ఆత్మీయుడైన బంధువును కలుసుకున్న అనుభూతి మీకు కలుగుతుంది. ఒక ప్రత్యేకమైన పద్ధతి ప్రకారం ఈ అనుసంధానం యొక్క అనుభూతిని పొందుతావు. సాధారణ మేధస్సుకు అందని ఆత్మసంధానమిది.

డెన్నిస్ జె. బెన్నెట్ వ్రాసిన "నైన్ ఓ క్లాక్ ఇన్ ద మార్నింగ్", రాబర్ట్ సి ఫ్రాస్ట్ వ్రాసిన "ఏ గ్లో విత్ ది స్పిరిట్" మరియు జాన్ ఎల్. షెరిల్ వ్రాసిన "దె స్పీక్ అదర్ టంగ్స్" పరిశుద్ధాత్మను వివరించే కొన్నిపుస్తకాలు చదివి పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఏవిధంగా ఉంటుంది? ఏవిధంగా అనేకుల ఆత్మలను మార్చింది అనే అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకో. ఎంత చదివితే అంత మంచిది. అ.కా. **1:8, 2:1-18, 8:12-17, 10:42-48, 19:1-6** వచనాలను చదవండి.

పరిశుద్ధగ్రంథాలను పరిశోధించు. నేనిచ్చిన సమాచారం సమగ్రంగా చదువు. నీవేస్థలంలో ఉండాలని దేవుడు కోరుతున్నాడో అక్కడికి నడిపించమని అడుగు. నీకవకాశముంటే ఆత్మతో నిండిన వేదాంత పాఠశాలలకు, చర్చి సర్వీసులకు వెళ్లు. వీలైతే, మనస్సుంటే మా సమావేశములకు హాజరుకండి. మేము మీ ప్రాంతములలో ఏర్పాటు చేసినప్పుడు లేదా సమయం కల్పించుకొని మేము సభలు ఏర్పాటు చేసినప్పుడు చేసే ప్రతి ప్రదేశాన్ని సందర్శించు.

నీవు క్రీస్తు యెడల విశ్వాసము కలిగియున్నావు కనుక నీవు నీటితోనైనా బాప్తిస్మం తీసుకొని ఉండకపోతే నీ విశ్వాస ప్రకటన నిమిత్తం పరిశుద్ధాత్మ ద్వారా ఎదుగు నిమిత్తం ఏదైనా ఒక చర్చిని

వెదకు. నీటి వలనను, పరిశుద్ధాత్మ వలనను పొందగలిగే రెండు విధములైన బాప్తిస్మాల ప్రాధాన్యతను తెలుపుతూ వివరించిన ఈ క్రింది రెండు ఉదాహరణలను గమనించు.

ఫిలిప్పు ఒక ఇథియోపియ నపుంసకునియొద్దకు దేవుని చేత పంపబడ్డాడు. ఫిలిప్పు వెళ్లిన సమయంలో ఆ నపుంసకుడు లోకరక్షకుని రాకడను వివరిస్తున్న యెషయా ప్రవచన గ్రంథ భాగాన్ని చదువుతున్నాడు. రక్షకుడు వచ్చియున్నాడని ఆయనే ప్రభువైన యేసు అని ఫిలిప్పు ప్రకటించినప్పుడు ఉద్విగ్నత నొందిన ఆ నపుంసకుడు వెంటనే తనకు నీటిలో బాప్తిస్మమిమ్మని ఫిలిప్పును అడిగాడు.

అ.కా. **8:37**వ వచనంలో ఫిలిప్పు "నీవు సంపూర్ణ హృదయంతో విశ్వసించినట్లయితే దానిలో (నీకు లొంగుబాటు సంతోషకరమైన నమ్మకం కలిగి యేసే మెస్సయ్యగా నమ్మి దేవుని రాజ్యంలోని రక్షణకర్తయని నమ్మి ఆయనను అంగీకరిస్తే అప్పుడు) నీవు బాప్తిస్మం తీసుకోవచ్చని అనగా నపుంసకుడు యేసుక్రీస్తు దైవకుమారుడని నమ్ముతున్నాను" అనగా ఫిలిప్పు వెంటనే అతనికి బాప్తిస్మమిచ్చాడు.

పేతురు బోధలు విని పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందిన విశ్వాసులు భాషల్లో మాట్లాడే వరం కలవారు. మొదట నీటితో బాప్తిస్మం పొందినవారుకారు. కనుక పేతురు "మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మం పొందకుండా ఎవడైనను నీళ్లకాటంకము చేయగలరా? అని చెప్పి యేసుక్రీస్తు నామమందు (మెస్సీయ) వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను" **(అ.కా. 10:47,48).**

జీవితంలో నీకు మిగిలిన అన్ని దినాల్లోను నీవు దేవునియెడల శ్రద్ధకలిగియుండులాగున ఆయన నీకు బోధించవలసిన అనేక అంశాలున్నాయి. మరలా చెప్పుదును, ఓపిక పట్టండి, ఆయనే నడిపిస్తాడు. దినదినము ఆయనకు ప్రత్యేక సమయం కేటాయించు. ఆయనను ఇంకా తెలుసుకునే ప్రయత్నం చేయుము. బైబిలు చదువుము. పరిశుద్ధాత్మను పూర్తిగా పొందిన తరువాత నీకు సులభంగా అర్ధమవుతుంది.

మహా ప్రయాణానికి సిద్ధమైనావు. కొన్నిసార్లు వేగంగా పయనించినా, కొన్నిసార్లు అసలు నేను నడుస్తున్నానా అను సందేహము వచ్చేంత మందకొడిగా సాగుతుంది. అయినా పని జరుగుతూనే ఉంటుంది. కనుక *ఓపికగా ఉండుము!*

ఈ పుస్తకం చదవడం వలన పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందివుంటే దేవునితో నూతనంగా ప్రయాణం కొనసాగిస్తున్నా, ఈ సంతోషంలో మేము పాలు పంచుకుంటాము. మీకొరకు ప్రార్థిస్తాము. మీకు ఏవైనా ప్రశ్నలుంటే ఆనందంతో మేము చేయగలిగిన సహాయమంతా చేస్తాము. మీరు మా కార్యాలయమునకు ఫోన్ చేసినా, ఉత్తరం వ్రాసినా ఎవరో ఒకరు మీకు సమాధానం చెప్తారు. ఫోన్ నంబరు, అడ్రసు పుస్తకం చివర ఉన్నది.

# సన్నిహిత స్థాయి 3

## ప్రతిఫలించు దేవుని మహిమ

మనము పిల్లలమైతే (ఆయన) వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడా మహిమపొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి (ఆయన స్వాస్థ్యములో పాలివారము) వారసులము. మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు (ఈ జీవితపు) శ్రమలు (కాని అవి ఏవైనప్పటికీ) ఎన్నతగినవి కావని యెంచుచున్నాను. దేవుని కుమారుల ప్రత్యక్షతకొరకు సృష్టి (సమస్తము) మిగుల ఆశతో తేరి చూచుచు (ఆయన కుమారత్వము యొక్క ప్రత్యక్షత కొరకు) కనిపెట్టుచున్నది.

**– రోమా 8:17–19**

# 10

## పరిశుద్ధాత్మతో నిత్యము నింపబడుడి

మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మ పూర్ణులైయుండుడి. (ఎఫెసీ 5:18)

నీవు పరిశుద్ధాత్మ చేత నింపబడివుంటే లేదా ఈ పుస్తకం ప్రేరణతో మీకు ఆసక్తి కలిగి యున్నట్లయితే నీవు తప్పనిసరిగా పరిశుద్ధాత్మునితో "నిత్యము నింపబడి" ఉండటానికి దైవవాక్య బోధన వలననే అది జరగాలి.

పరిశుద్ధాత్మ శక్తితో "నిత్యము నింపబడి" ఉండాలంటే నీ జీవితంలో ప్రథమ స్థానం దేవునికివ్వాలి. తరచుగా ఇతర కార్యకలాపాలు మన సమయాన్ని, శ్రద్ధను ఆక్రమించుకోవడం వలన ఈ నిత్యం నింపుదల ప్రక్రియకు కొంత క్రమశిక్షణ అవసరం. మనకవసరమైనవియు మనం కోరేవి చాలా ఉన్నా, ఏది దేవునికన్నా ప్రధానమైనది కాదు.

పరిశుద్ధాత్ముడు ఎప్పుడు దూరంగా వెళ్లిపోడు; వస్తాడు, స్థావరం ఏర్పరచుకుంటాడు తప్ప స్థలాక్రమణ చేసిన తరువాత స్థిరపడి వెళ్ల నిరాకరిస్తాడే గాని విలాసం మార్చుకోడు. అయితే మనం ఆత్మీయ క్రియలలో కదల్చబడి స్థిరపడటం ప్రాధాన్యం. నిప్పు ఆరిపోయిన వెంటనే వేడి తగ్గి వస్తువులు చల్లబడతాయి.

ఆయనను అధికంగా కోరుకోవడం తప్ప ఇతర విషయాలన్నీ దేవుడు నిషేధించిన సమయంలో నేను ఆరు మాసాలు గడిపాను. నాకు అంతకు పూర్వం అనుభవం లేని స్థితికంటె ఎంతో లోతైన స్థాయిలో ఆయన సాన్నిధ్యానికి లాగబడటం ఒక గొప్ప క్రమశిక్షణ. “దేవా, నాకు కావాలి” అని ప్రారంభించి ఆయన విధించిన నిబంధన గుర్తుకు వచ్చి ఆగిపోయేదానిని. నా అభ్యర్థనను “నీవెక్కువగా” అని ముగింపు పలికేదానిని.

ఆ సమయంలో ఇండ్లలో తయారు చేసుకునే "జుక్కుని" రొట్టె తినాలని మనస్సు పీడించేది. అయినా ఎవరికీ చెప్పుకునే దానిని కాదు. స్వయంగా రొట్టెలు కాల్చుకునే సమయం దొరికేది

కాదు. కొంత సమయం తరువాత ఒక సమావేశానంతరం ఒక సోదరి ఒక చిన్న పెట్టె నా చేతికిచ్చి "ప్రభువు దీనిని మీకిమ్మని నన్ను ప్రేరేపించాడు" అని చెప్పింది.

వంట పరికరం బొమ్మ ఆ పెట్టెపైన చూచి ప్రభువు ఆమెకు దీనినివ్వడానికి ప్రేరణ ఎందుకు కలుగజేశాడో ఊహించలేకపోయాను. పెట్టె మూత తీసి చూస్తే అప్పుడే కాల్చిన జొన్న రొట్టె ఉంది.

నేనాయనలో ఆనందిస్తే నా కోరికను మన్నించి నా రహస్య విన్నపాలు మన్నిస్తాడని ఈ సంఘటనతో నాకర్థమైంది. అన్నిటికన్నా ముందుగా నాక్కావలసిన సమస్తం ఆయనే ఇస్తాడు. ఎంత చిన్న కోరికనైనా ఆయన దృష్టిని దాటిపోవు. లెక్కకురాని చిన్నవే అయినా అవి నాకు గొప్పగానే ఉండును (కీర్తన **37:4** చూడండి).

## కృపావరమును ప్రజ్వలింపచేయుము

ఆ హేతువుచేత నా హస్తనిక్షేపణమువలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను (**2** తిమోతి **1:6**)

ఆత్మ సంబంధమైన విషయాల్లో ఉద్దేశపూర్వకంగానే మూర్ఖంగా ఉన్నట్లయితే ముందుకు దూసుకొనైనా వెళతాం లేదా పూర్తిగా చప్పబడి వెనుకకు జారిపోతాము. అంటే వృద్ధియైనా చెందుతాము లేదా పూర్తిగా పతనమవుతాము. క్రైస్తవ్యములో అచేతన స్థితి అనేది ఉండదు. మన క్రైస్తవీయ నడకను ఎక్కడో దాచి బంధించలేము. ముందుకు వెళ్లడమే ప్రధానం. అందుకే పై పాఠ్య భాగములో పౌలు తిమోతితో పెద్దలు తనపై చేతులుంచి నిర్ధారించినప్పుడు తనకు కలిగిన కృపా వరమును ప్రజ్వలింప చేయమని చెప్పాడు. ఒకప్పుడు తనలో మండిన అగ్నిని దీవెనలతో విసిరి తిరిగి ప్రజ్వలింపచేయమని పౌలు చెప్పాడు.

తిమోతి వెనుకంజ వేయడం ప్రారంభించాడు. **2** తిమోతి **1:7** ప్రకారము బహుశా అతడు భయపడి ఉండవచ్చు. దానికి ప్రతిగా పౌలు వ్రాసిన లేఖలో దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియనిగ్రహము గల ఆత్మనే ఇచ్చెను గాని పిరికితనము (ధైర్యములేని, భయముగల) గల ఆత్మను ఇవ్వలేదు అని వ్రాయబడియున్నది.

ఎప్పుడైనా మనకు భీతి ఏర్పడితే శరీరం ఆశక్తతకు లోబడుతుంది. ఉత్తేజితం కాకుండా భయం మనలను స్థంభింపచేయడమే కాక ఇంకా చెప్పాలంటే ప్రగతిని నిరోధిస్తుంది.

ఆనాటి క్రైస్తవులకు కలుగుతున్న శ్రమల కారణంగా తిమోతి భయపడి ఉండవచ్చు. ఆ కారణం గానే తన ధైర్యాన్ని కోల్పోయి మేధావి, తన సలహాదారుడైన పౌలు చెరసాలకు వెళ్ళాడు. తనకాలాగే జరిగితే?

తన ధైర్యాన్ని, స్థైర్యాన్ని తిమోతి ఎందుకు కోల్పోయాడో మనం తేలికగానే అర్థం చేసుకోవచ్చు. అయినా పౌలు అతనికి ప్రబోధం చేశాడు. తనను ప్రజ్వలింప చేసుకోమని, తిరిగి మార్గంలోనికి మళ్లమని, తానెందుకు పిలువబడ్డాడో గుర్తు తెచ్చుకోమని, భయాన్ని ఎదుర్కోమని చెప్పాడు. దేవుడతనికి "భయపడే ఆత్మను కాక; శక్తిని, ప్రేమను, శుద్ధమనస్సును కలిగిన ఆత్మనే ఇచ్చాడని" జ్ఞాపకం చేశాడు.

పరిశుద్ధాత్మ సంపూర్ణత్వాన్ని పొందగలిగితే మనకు దొరికేది ఆ ఈవులే. శక్తి, ప్రేమ, శుద్ధాంతరంగము రోమా **5:5** ప్రకారం దేవుని ప్రేమను మన హృదయాంతరములోనికి వ్యాపింప చేసేది పరిశుద్ధాత్ముడేనని అతడే శక్తి గల ఆత్మను, ప్రేమగల ఆత్మను మన అంతరంగాన్ని శుద్ధతతోను, శక్తితోను నింపే ఆత్మయైయున్నాడు.

తిమోతికి ఎంతో ప్రోత్సాహం అవసరం అయియున్నది. మనకు అంతే. పరిస్థితుల ప్రభావం బహుశా తిమోతి తప్పుగా ఆలోచిస్తూ ఉండవచ్చు. తప్పుగా మాట్లాడుతూ ఉండవచ్చు. అతడెక్కువగా ఆలోచించే కొలదీ ఎక్కువగా మాట్లాడే కొలదీ అతని ధైర్యం మరింతగా జారిపోయింది. పరిశుద్ధాత్మలో మనం ప్రజ్వరిల్లవలెనంటే మన ఆలోచనలను, మన మాటలను బహు జాగ్రత్తగా నిర్ణయించుకోవాలి.

## ఆనంద హృదయమును కలిగియుండుము

ఒకనినొకడు కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మసంబంధమైన పాటలతోను (వాద్యములతో) హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు (ఎఫెసీ **5:20**).

ఆంగ్ల కింగ్‌జేమ్స్ బైబిల్‌లో అయితే ఈ వాక్యము "మీలో మీరు స్తుతిగీతములతోను, ఆరాధన గీతములతోను, ఆత్మగీతాలతోను, మీ దేవునికి తియ్యని స్వరాలతో మీ హృదయములలో పాడుకొనుడి" అని వ్రాయబడియున్నది. దీనిని రెండు విధాలుగా అనువదించుకోవచ్చు. "స్వయంగా – తనలో తాను" మాట్లాడుట.

వ్యతిరేకభావాలు, జీవిత సమస్యలు, నిరాశ నిస్పృహలు, మొదలైన విషయాలు, మాటల గారడీ చేస్తుంటాయి. కొన్నిసార్లు వీటిలో ఏదో కూడా మన "పూర్ణనింపుదల"కు దోహదపడదు. ఆత్మలో ఎందువల్ల ? ఎందువలనంటే పరిశుద్ధాత్మ శక్తితో ఎప్పటికీ వ్యతిరేక భావాలుండవు. ఆయన మౌనస్థితి మన మాటల తీరు ఆమోదయోగ్యం కాదని మనకందుతున్న సంజ్ఞ.

నా హృదయం రగిలి పరిశుద్ధాత్మద్వారా ప్రజ్వరిల్లినప్పుడు ఆయన నా సంభాషణలను ఆమోదించినాడని తృప్తినొందినాడని; వెనుకంజలో ఉన్నప్పుడు అసంతృప్తితో ఉన్నాడని గమనించగలను.

"సరియైన" సంగీతం పరిశుద్ధాత్మకిష్టం. ఉత్సాహపరిచేది, అనుకూలమైనది, ఆనందం నింపేది అన్నమాట. ఇలాంటి సంగీతం శుభకరమైనది. ఎఫెసీ **5:19** ఆఖరిభాగంలో *కింగ్‌జేమ్స్ బైబిల్* మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుడి అనుమాటను గమనించుము. అంటే మన మనస్సులో ఆలపించుకొంటూ దినదినం గడపటం. అంటే గొంతెత్తి బిగ్గరగా అరవకుండా ఉండటమన్నమాట.

హృదయం ఆనందంగా ఉన్నప్పుడు నాకు తెలియకుండానే ఈల పాటలు పాడటం, కూనిరాగాలు తీయటం, దినమంతా నెమ్మదిగా పాడుకొనుట వంటివి చేస్తూ ఉంటాను. ఇలాంటి చర్యలు మనకు అయిష్టమైన క్రియలన్నీ ఇష్టమైనవిగా చేయును. మీ హృదయభారాన్ని తగ్గించి చీకటి సమయాలను వెలిగిస్తాయి. వాస్తవంగా ఇది ఆత్మీయ పోరాటం.

సాతాను మానవానందానికి వ్యతిరేకి. ఆనందాన్ని మనకు దక్కకుండా చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. నెహెమ్యా **8:10**వ వచనంలో యెహోవాయందలి ఆనందం మన బలము అని వ్రాయబడి యున్నది. సాతాను మనలను బలహీనపరచే ప్రయత్నం చేస్తున్నప్పుడు సంగీతమే మనలను ఉత్తేజపరుస్తుంది. అదే మనకు బలము. మనస్సులోని కూనిరాగాలు తీస్తూ పాడుకొన్న కొలది మన బలం పెరుగుతూ ఉంటుంది.

బైబిల్ స్తుతిగీతాలను మ్రొక్కుగీతాలతో కూడిన సంగీతంలో దేవుని వాక్యం మిళితం చేయబడిన విధానం కనపడుతుంది. "దేవునికి క్రొత్తగీతం పాడుడి" అన్నవాక్యం చాలాసార్లు చూస్తాము.

కొందరు జీవితమంతా పాతపాటలే పాడుకుంటూ ఉంటారు. వారి సంతోషగానం క్రొత్తది కావాలి. ఎవరూ ఎప్పుడూ విననది హృదయంలోనుండి ఉప్పొంగి స్తుతితో దేవునిని తృప్తి పరచేది క్రొత్తది కావాలి.

సంగీతం విను. వినడం ద్వారా పాటలు పాడటం నేర్చుకో. అప్పుడు నోరు తెరచి పాటలు పాడు. నీవు మహా గాయకుడివి కాకపోవచ్చు. అందుకే కీర్తన **98:4**వ వచనంలో "ప్రభువునకు సంతోషగానము చేయుడి" అని హెచ్చరిస్తుంది. నీలోని పరిశుద్ధాత్మ అగ్నిని రగిల్చి ప్రజ్వరిల్ల చేయడానికి సంగీతం ఒక సాధనం.

## కృతజ్ఞతను బయలుపరచు

మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమునుగూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. (ఎఫెసీ **5:20**)

నింపబడియుండుడి అని ప్రబోధించే వేద సమీకరణలలో కలిగిన ప్రతిదాని నిమిత్తం నిత్యం కృతజ్ఞతాభావం కలిగివుండాలనే, దేవునికి వందనాలు చెల్లించాలని చెప్పబడింది. ప్రస్తుతం మనమున్న పరిస్థితులెలాంటివైనా కృతజ్ఞతాభావం కలిగి ఉండటం ప్రధానం.

అస్థిరమైన పరిస్థితులలో చిక్కుబడి, నిలకడలేని భావావేశాల్లో కొట్టుకుపోయే మానవ స్వభావం కలిగియున్న మనకు పరిశుద్ధాత్ముని శక్తి ఉండటం చాలా అవసరం. ప్రకృతిసిద్ధమైన పద్దతులలో మనం ప్రవర్తించే శోధనసెదుర్కొనినప్పుడు పరిశుద్ధాత్ముని శక్తికలిగివుంటే అసాధారణంగా ప్రవర్తించగలం. ప్రకృతి స్వభావమును మనం కలిగే యున్నాము గనుక పరిశుద్ధాత్మ మాత్రమే మనకు అసాధారణతను ప్రసాదించగలదు. మన ప్రకృతి స్వభావమునకు దేవుని అసాధారణశక్తిని జోడిస్తే అప్పుడది – ప్రకృతేతర (అసాధారణ) శక్తిగా రూపొందుతుంది.

మనలో నివసించుచున్న ఆత్మను మనపైకి రప్పించుకున్న శక్తితో ఎలాంటి స్థితిలోనున్నా (పరిస్థితులు) క్రమపద్ధతిని పాటించాలి. సరియైన పనులే చేయాలి. ప్రస్తుతం మన జీవితంలో నడుస్తున్న స్థితిగతులేలాంటివైనా, దేవుడెప్పటికీ సత్యాత్ముడే గనుక, మనం కృతజ్ఞులమై వుండాలి. మన జీవితాన్నంతటిని పరిశీలించి చూస్తే, కృతజ్ఞత ప్రకటించనవసరమైనది ఎందుకంటే దేవుడు మనకొరకు ఎంతో చేసియున్నాడు.

పరిస్థితులు కఠినమై మనం నిస్పృహ చెంది ధైర్యం కోల్పోయినప్పుడు వ్యతిరేక స్వభావం మనలో ఏర్పడటం సహజం. మన సమస్యలను మసకబారిన కండ్లతోనే చూస్తాము. అయితే దేవుని విశ్వాస్యతను అన్ని సందర్భాలలోను అనుభవిస్తూనే ఉంటాము. సమకూర్చే దేవుని శక్తి మహాద్భుతమైనది.

దేవుడు ఎన్ని పర్యాయములు మనలను హానికరమైన ప్రమాదాలనుండి రక్షించాడో, గాయాలనుండి దూరం చేశాడో, కీడునుండి తొలగించాడో గుర్తుకు తెచ్చుకోండి. మనకొక అలవాటుంది – మనకు కలిగే వ్యతిరేకతల నన్నిటి గురించి ఫిర్యాదులైతే చేస్తాం గాని, దేవుడు స్పందించకపోతే మనకు కలిగే అనర్థాల గురించి ఆలోచించము. మరి ఇలాంటి విషయాల నిమిత్తం ఆయన యెడల కృతజ్ఞత చూపించవలసిన అవసరం లేదా?

కృతజ్ఞతాభావం కలిగి దానిని ప్రకటించడం వలన మనం పరిశుద్ధాత్మ వలన "నింపబడి, చురుకుగా" ఉండగలమని ఎఫెసీ **5:18**వ వచనం ద్వారా చెప్పబడ్డాము. ఈ వాక్యంలో చురుకుదనము అంటే మత్తుపానీయాల స్వీకరణవలనకాక, పరిశుద్ధాత్మ నింపుదల ద్వారా పొందేది అని వివరించబడింది.

చురుకుగా ఉండుట అను పదభావం చూద్దాం. వెబ్‌స్టర్స్ డిక్షనరీలో అది – అంకుశం పోటు వల్ల కలిగే ప్రతిక్రియవలెనే పనికి ఉపక్రమించడం (పనివేగవంతంగా చేయడం అనియు, ఉద్రిక్తత అంటే చైతన్యపూర్తితంగా ప్రవర్తించడం (పనిచేయడం) అని ఉన్నది.

మనకున్న కృతజ్ఞతాభావం మనలోని ఆత్మను కదిలిస్తుంది – అలా ఆయన ఆనందాన్ని గమనించగలం. మనలో అనేక పర్యాయాలు అనాసక్తిగా, సంతోషలేమితో బాధపడుతున్నప్పుడు దానికి, అంతరంగ పురుషుడు మన క్రియల వల్ల ఇబ్బంది పడుతున్నాడన్నది గమనించాలి. మనక్రియలు ఆయనకు అంగీకారమైతే మన అంతరంగంలో మనకు ఆనందం కలుగుతుంది. అంగీకరించకపోతే మనం నిరాశ నిస్పృహలకు గురిచేయబడి దుఃఖితులమై యుంటాము.

పాటలు పాడడం, తగినవిధమైన మాటలు, తగువిధమైన సంభాషణలు, సదాలోచనలు, కృతజ్ఞతా భావము మొదలైన గుణాలన్నీ పరిశుద్ధాత్మను కదిలించే (చురుకు కలిగించే) సాధనాలు. వీటివలన ఆయన పూర్తి నింపుదల మనకు లభిస్తుంది.

కొందరు చైతన్యం కొరకు మత్తుపానీయాలు స్వీకరిస్తారు. వీరిని ఇబ్బంది పెట్టేబాధలను మరచి సుఖానుభూతి పొందుతారు. కనీసం మరుసటి ఉదయం వరకు దేవుని మాటను పరిశుద్ధాత్ముడు ఉదహరించడంలోని వ్యంగ్యాన్ని గుర్తించు. మత్తుపానీయాలు త్రాగి మత్తిల్లకు. అది నీకు చైతన్యం కలిగించదు. బదులుగా పరిశుద్ధాత్మలో పూర్ణునిగా మారు – అది నీలో కదలికరేపి చైతన్యం కలిగిస్తుంది – అదే నీకు కావలసిన చురుకుదనం.

ముప్పైయ్యారు సంవత్సరాల పాటు నా సోదరుడు మత్తుపానీయాలకు, మాదక ద్రవ్యాలకు బానిసయ్యాడు. అతడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొంది మార్పుపొందిన పిమ్మట అనేక పర్యాయాలు ఇలా అంటుండేవాడు – తాను మత్తుపానీయాలు సేవిస్తూ మాదక ద్రవ్యాలు ఉపయోగిస్తూ ఉన్నప్పుడు ఏనాడు కూడా శూన్యం తప్ప తన వద్దకు ఎలాంటి భావము వచ్చేదికాదనీ, విశ్వాసంలో దేవుని సాన్నిధ్యమునకు వచ్చిన తరువాత – శూన్యం "పరిపూర్ణత"తో నింపబడిన భావం కలుగుతుందని చెప్పాడు.

## భౌతిక శక్తి

> సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే. శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే (యెషయా **40:29**).

పరిశుద్ధాత్మలో నింపబడుట ద్వారానే మనం శరీర శక్తిని పొందగలము.

పరిశుద్ధాత్ముని ద్వారా వేగవంతం చేయబడి నేను అనేక పర్యాయాలు పూర్తిగా అలసిపోయిన స్థితినుండి నగరం చుట్టు పరుగెత్తగలను అను అనుభూతి కలిగేది. మనం నింపబడ్డ స్థితిలో ఉండటానికి ఇదీ ఒక మంచి కారణమే. మనం పొందదగినంత నింపుదలకు మనకు శక్తి కావాలి. మనం మాట్లాడే నడిచే విధానం ద్వారా మనం ఎంతో శక్తిని కోల్పోతాము. అలాగే మన అనుదిన జీవితానికి బైబిలు పఠన సూచనల ద్వారా ఎంతో శక్తిని సంపాదించుకోవచ్చు.

ప్రపంచంలోని జనులందరికీ అలుపు అనేది ఉంటుంది. విరామం లేని కార్యకలాపాల వల్ల నిస్సత్తువ వస్తుంది. అయితే ఆ నిస్సత్తువ మన జీవన విధానం వల్లనే ఎక్కువ భాగం ఆవరిస్తుంది. అంటే ఇతరులయెడల మనం ఆచరించే క్రియలవల్ల, ఆలోచనా విధానం వల్ల మాటల వల్ల కూడా ఆవరిస్తుంది.

## ప్రేమాత్మ

మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో క్రుమ్మరింపబడి యున్నది (రోమా 5:5).

పరిశుద్ధాత్ముడు మనలో నివసించడానికి వచ్చినప్పుడు ప్రేమకూడా మనలో నివసించడానికి వస్తుంది. "దేవుడు ప్రేమాస్వరూపి" (1 యోహాను 4:8). ఆయన వస్తే ప్రేమ కూడా వస్తుంది.

**1** యోహాను **4:12** నాకెంతో ప్రీతికరమైనది. దానిని చదివి, దాని గురించి ఆలోచించడానికి ఎక్కువ సమయం వినియోగించడం నాకిష్టం. "ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు; మనమొకని నొకడు ప్రేమించినయెడల దేవుడు మనయందు నిలిచియుండును. ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును".

ఈ వాక్యభాగం పరిశుద్ధాత్మలో నేను బాప్తిస్మం పొందినప్పుడు ప్రేమద్రవం ఏదో నాలో నింపబడి అనుభూతిగా అవగాహన చేసుకోడానికి నాకు సహాయపడింది. ఆ సమయంలో మరికొంత దేవుని ప్రేమరసం నాలో పోయబడింది. ఆ ప్రేమను నేను పొందితేనే, నేను తిరిగి దానిని దేవునికివ్వడానికి, తద్వారా అది నానుండి బయటకు ప్రవహించి ఇతరులను చేరేందుకు దోహదపడుతుంది.

మనకు లేనిదే మనమెవ్వరికీ ఇవ్వలేము. మనకై మనం దేవుని ప్రేమను పొంది ఉండకపోతే మనం ఇతరులను ప్రేమించే ప్రయత్నం చేయడం వృథా. ఒక నిర్ణీత పద్ధతిలో, స్వార్థం లేనిది, స్వంత మేలు కోరేది కానటువంటి దానిలో ముందుగా మనల్ని మనం ప్రేమించుకోగలగాలి. నా బోధలేవనగా మనలను మనం ప్రేమించుకోవాలి గాని ఆ ప్రేమను మనలో ఉంచుకోకుండా ఇతరులను ప్రేమించుట ప్రారంభించాలి.

మరో విధంగా చెప్పాలంటే – నీ యెడల దేవునికున్న ప్రేమను విశ్వసించు. అది చిరకాలముండేది, షరతులు లేనిదని నమ్ము. ఆయన ప్రేమ నిన్ను స్థిరంగాను, భద్రతనిచ్చేదిగాను ఉండనివ్వు. అయితే నిన్ను భద్రంగా ఉండవలసిన దానికన్నా ఎక్కువ చేసికోకు (రోమా 12:3 చూడండి). ఒక నిర్దిష్ట స్థితిలో మనల్ని మనం ప్రేమించుకోవడం, మన నుండి

ప్రేమను మన చుట్టు ఉన్నవారికి ప్రవహించడానికి సహకరిస్తుందని నా నమ్మకం. నిర్ధిష్ట పద్ధతిలో మనకోసం దేవునినుండి పొందకపోతే అది మనకు కలిగించే అనుభూతి – అది వేరే వ్యక్తికి ఉద్దేశించబడినదేమోనని మానవీయ ప్రేమగానే ఉండిపోతుంది తప్ప, ఆ ప్రేమను దేవుడు ప్రోత్సహించకపోతే, షరతులు లేని ప్రేమను ఇతరులకు ప్రవహింప చేయలేము.

**1** పేతురు **1:22** "మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగా మిక్కటముగాను ప్రేమించుడి" అని చెప్పబడినట్లు – దేవుని ప్రేమను అంగీకరించి దానిని మననుండి ఇతరులకు పారించడానికి పరిశుద్ధాత్ముడే మన హృదయాలను శుద్ధీకరిస్తాడు. నిజాయితీ గల దేవుని ప్రేమ మనలో ఎక్కడ ప్రవహించగలదో అలాంటి స్థలానికి మనలను నడిపించవలెననునది పరిశుద్ధాత్ముని లక్ష్యము. ఈ క్రియ మనలను పరిశుద్ధాత్మునిచేత పూర్ణులుగా చేస్తుంది.

ప్రేమలో నడుచుటయే క్రైస్తవ్యం యొక్క ముఖ్యలక్షణం. దానికొరకే మనం తపించాలి. మన ప్రేమ అగ్నిలాగా ఉండాలని దేవుని వాక్యపు బోధ. ఒకరియెడల ఒకరు తీవ్రమైన ప్రేమ కలిగియుండాలి. ఆయన మనలను ఏవిధంగా ప్రేమిస్తున్నాడో ఆ విధంగానే మనం ఒకరినొకరు ప్రేమించుకోవాలని యేసు చెప్పాడు. అది క్రొత్త ఆజ్ఞయని దేవునియెడలను, ఒకరియెడల ఒకరును ప్రేమ కలిగివుండటం సకలాజ్ఞ సమ్మేళనమని చెప్పాడు (యోహాను **13:34,** మత్తయి **22:37-40** చూడండి).

నా కోసం నేనేమి చేయగలనన్న ఆలోచన వచ్చినప్పుడు ఇతరులు నన్నేవిధంగా దీవించాలని అనుకున్నప్పుడు నేను కేవలం "నేను" తోనే నిండివుంటాను. ఇతరులను గురించి ఆలోచించి వారికోసం నేనేమి చేయగలనని అనుకున్నప్పుడు నేను "పరిశుద్ధాత్మ"తో నింపబడతాను. అది పరిశుద్ధాత్మ ప్రేమ.

## మన ఆత్మ ఫలముల ద్వారా తెలియబడుట

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాట్లాడినను, ప్రేమ (ఊహాజనితం గాని, ఉద్దేశపూర్వకం గాని, దేవుని ప్రేరణతోకూడిన ఆత్మోద్రేకం గాని, మనలోను మనకొరకు ఇవ్వబడినా గాని) లేని వాడనైతే మ్రోగెడు కంచును, గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము (దైవచిత్తాన్ని ఉద్దేశాన్ని ప్రకటించేది) కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగిన వాడనైనను, కొండలను పెకిలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను ప్రేమ (సమృద్ధిగా) లేనివాడనైతే నేను వ్యర్థుడను (మృతప్రాయుడను). బీదలపోషణ కొరకు నా ఆస్తి

అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమ లేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. (1 కొరింథీ 13:1-3)

1 కొరింథీ 13:1-3 ప్రేమ విషయమైన విస్తృత వివరణతో ప్రారంభమవుతుంది. శుద్ధాత్మలో ఇన్ని విధములైన సూచకక్రియలు చేయగల వరాలు మనకున్నా ప్రేమతో ఆచరించకపోతే అంతా వ్యర్ధమని చెప్పబడింది. ఎన్ని భాషల్లో మాట్లాడినా (మాటలాడగలిగినా) ప్రేమలేకపోతే అది కేవలం ఒక పెద్ద ధ్వనిగానే మిగులుతుంది. ప్రవచన వరం కలిగి అర్ధం చేసుకోడానికి, అనువదించటానికి, రహస్యాలు, విస్మయక్రియలు బహిరంగ పరచటానికి శక్తికలిగి పర్వతాలను సైతం పెకిలించగలిగే శక్తి ఉన్నదని విశ్వసించినా ప్రేమలేకపోతే పౌలు చెప్పిన దానిని బట్టి వ్యర్ధులము, ఎట్టి ప్రాముఖ్యత లేనివారము. మనకున్నదంతా లేనివారికిచ్చినా, మన జీవితాలనే పణంగా పెట్టినా, చేసేదైనా ప్రేమతో కాక స్వార్ధబుద్ధితోను, దురాశతోను చేసినా ప్రయోజనము శూన్యం.

ఈ లేఖన ప్రవచనాలు నిరసించదగినవి కావు. ఈ భూమి మీద మన చర్యలు యేసుక్రీస్తు చేత నివేదించబడే దినాన అనేకులు బహుమతులందక తమను తాము అనర్హులుగా చేశాయని తెలుసుకొని నిరాశనిస్పృహలకు గురవుతారు.

1 పేతురు 1:22లో ప్రేమనునది నిర్మల హృదయంతో ప్రదర్శించబడాలి. చూపే అభిమానం నిజాయితీ కలిగియుండాలని చెప్పబడినది. రోమా 12:9వ వచనంలో మన ప్రేమ నిజాయితీ కలిగి వాస్తవమైయుండాలని చెప్పబడింది.

1 కొరింథీ 12వ అధ్యాయములో పౌలు పరిశుద్ధాత్మవరాలు లోతైన బోధన వలనే కలుగు తాయంటూ కృపావరములను (అతిగొప్ప వరాలు మరియు ఎన్నుకొనదగిన కృపలు) శ్రేష్టమైన ఆసక్తితో అపేక్షించుడి ఇదియు గాక సర్వోన్నతమైన (అన్నింటికంటే ఉత్తమమైనది మరియు ఉన్నతమైనదియునైన - ప్రేమ) మార్గమును మీకు చూపుచున్నాను అని ఊహించాడు.

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొంది ఆత్మలో బాప్తిస్మం పొందినా ఇతరులతో సహచర్యం ప్రారంభించిన పిమ్మట ఆత్మవరాలకు సంబంధించిన అనేక క్రొత్త విషయాలు విన్నాను. వారు పొందిన వరమేమిటో ఆ వరఫలమేమిటో దానిని వారు ఎలా అమలు చేస్తున్నారో అను విషయాలపైన వారి అభిరుచి కేంద్రీకృతమై యున్నట్లుగా గమనించాను. పరిశుద్ధాత్మ ఈవులకు సంబంధించిన అనేక గ్రంథాలు నేను చదివాను అయితే ఈవులను గురించి ఎంతో ఎక్కువగానే విన్నాను గాని, వాటి ఫలాలను గురించి ప్రస్తావన ఉండేది కాదు.

1 కొరింథీ 12వ అధ్యాయములో తొమ్మిది వరాలు, రోమా 12వ అధ్యాయంలో మరికొన్ని వరాలు ప్రస్తావించబడ్డాయి. గలతీయులకు 5లో తొమ్మిది వరాలున్నాయి. ఆత్మవరాలు బహు

ముఖ్యమైనవి. అయితే నేను ఇంతకు పూర్వము చెప్పినట్లు వాటిని పూర్తి నిబద్ధతతో కోరుకోవాలి. వాటిని గురించి తెలుసుకోవాలి గాని తప్పుగా అర్థంచేసుకోరాదు. లభించిన వరాలు పదిలపరచుకొని వాటిలో ఆచరించదగ్గ తీరును గురించి నేర్చుకోడం ప్రధానం.

**1 కొరింథీ 12:4**వ వచనంలో పౌలు కొరింథీయులకు కృపావరములు నానావిధములుగా ఉన్నాయి గాని ఆత్మఒక్కడే అని గుర్తుచేశాడు. దీనిని మనం "వరాలు పొందిన ఆనందంలో దాతను మరచిపోకూడదు" అని అన్వయించుకోవాలి.

తగిన స్థితిలో వ్యక్తులకు వరప్రసాదం దేవుడు చేస్తాడన్న నిశ్చయంతో పరిశుద్ధాత్ముని ఉనికిపై మనం మన దృష్టిని కేంద్రీకరించాలి. మనం ఆయన ద్వారా పొందిన ఈవులన్నీ తగిన పరిమాణంలో ఉంటాయన్నది మనం గుర్తించవలసిన విశేషం. అది పరిశుద్ధాత్ముని ద్వారా మనం పొందే ఫలం.

మత్తయి **7:16, 18**లో యేసు "వారిఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు" అన్నాడు. వారికి కలిగిన ఈవులను బట్టి క్రైస్తవులు గుర్తించబడతారు అని ఆయన చెప్పలేదు. తమ్మును ఉన్నత స్థానాలకు తీసుకొని వెళ్లగలిగే ఈవులున్నను కొందరు వారిని అక్కడ స్థిరపరచ గలిగిన శీలం వారికుండదు. పాపంలో పడి వారి స్థానాన్ని జీవితంలో పోగొట్టుకునే కొందరు వరప్రాప్తులున్నారు. వారు పరిశుద్ధాత్మ ఫలాలను వృద్ధి చేసుకోడానికి దేవుని గుణలక్షణాన్ని అనుకరించడాన్ని నిర్లక్ష్యం చేసే జాతివారు.

తన సమస్యలను గురించి నిత్యం ఆలోచించరాదని హెచ్చరించబడినా తమను తాము సంభాళించు కోలేక వాటిని గురించి ఆలోచించక మాట్లాడక ఉండలేకపోతున్నానని ఒకామె మా సమావేశాలకు వచ్చినప్పుడు ఒకసారి నాకు చెప్పింది. ఏమి చేయాలో ఆమెకు తెలుసు. కాని ఆ ప్రకారం చేసే శక్తి ఆమెకు లోపించింది. నిత్యం ఆ సమస్యలను గురించి ఆలోచిస్తూ మాట్లాడుతూ ఉండటం వలననే ఆమెకు శక్తి లేకుండా పోయింది. తనలాంటి స్థితిలోనే ఉన్న అనేకమంది స్త్రీలను ఆమె కలిసింది.

భోజనం చేస్తూ వారి సమస్య గురించి చర్చించుకుంటున్నప్పుడు ఆమె దేవుడు తనతో చెప్పినవన్నీ గుర్తుకు తెచ్చుకుంది. ఆయన వారికి చెప్పినదానిపై వారు లక్ష్యముంచారు. ఈమె నిర్లక్ష్యం చేసింది. దైవవాక్యంతో వారు తమ అంతరంగాలను పునర్విమర్శ చేసుకుంటే ఈమె తన సమస్యలను మరచిపోయే ప్రయత్నం చేయకుండా వాటిని తన మనస్సులోనే ఇంకా లోతుకు నెట్టింది.

మన మనసుల్లో నిక్షిప్తమైన దేదైనా నోటిద్వారా బహిర్గతమవుతుంది. ఆమె దేవుని ఆజ్ఞను కనుగొని తన ఆలోచనలను మాటలను అణచుకోకుండా తాను తప్పించుకోవడానికి వీలుకాని

చెరలో చిక్కుకు పోయింది. ఆలోచనల ద్వారా, మాటల ద్వారా పరిష్కారాలను కనుగొనే ప్రయత్నం చేస్తుంటాము. ఆవిడ భారం దేవునిమీద వేసి ఆయన చెప్పినదానిని ఆచరిస్తే బాగుండేది. కాని, తాను పరిష్కరించుకోవలసిన సమస్యలను తన ఆలోచనలకు అప్పగించి నైరాశ్యానికి గురైంది.

## ప్రేమను ప్రథమ స్థానంలో ఉంచు

నీవు క్రైస్తవుడవని ఇతరులు గుర్తించటానికి వారియెడల నీవు కనుపరచు ప్రేమతత్వం ప్రధానమైనది.

> తన్నుతాను ఎంచుకొనదగిన దానికంటే ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి విభజించి ఇచ్చిన విశ్వాస పరిమాణముప్రకారము, తాను స్వస్థబుద్ధి గలవాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకనుగ్రహింపబడిన కృపను బట్టి మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను. ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవము లన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము. మనకనుగ్రహింపబడిన కృప చొప్పున వెవ్వేరు కృపావరములు (అభిరుచి, నిపుణత, నాణ్యత) కలిగినవారమై యున్నాము (రోమా **12:3-6**).

పరిశుద్ధాత్మ ఫలాలను కోల్పోయిన వరములు కలిగినవారు తమ గర్వకారణంగా ఊది వేయబడతారు. అతిశయం అపాయకరమైనది. పరిశుద్ధాత్మ ఫలాలకు అర్హమైన అణకువకు అహంకారం పెద్ద ప్రతిబంధకమైన వ్యతిరేకి. సాతాను సంతానమైన ఈ స్వాతిశయం నిత్యం నిరసించదగినది.

రక్తమాంసాలతో కూడిన మన జన్మ గర్వానికి పుట్టిల్లు. అందుచేత మనము మనలను అనునిత్యము హెచ్చరించుకుంటూ ఉండాలి. మనం చేస్తున్నదంతా దైవాత్మ శక్తి సహాయంతోనే గాని మన స్వశక్తితో కాదు. వరాలన్నీ దేవుడిచ్చేవే గాని మనం తెచ్చుకునేవి కాదు (ఎఫెసీ **2:8-9**, యాకోబు **1:17**). వరాలు ప్రసాదించటమే కాదు వాటిలో ఎదిగే మహిమను కూడా ఆయనే అనుగ్రహిస్తాడని గుర్తుంచుకో. కఠోర పరిశ్రమ వలన మన చేత సాధించబడేవి కాక కేవలం పరిశుద్ధాత్మ శక్తివలన ప్రసాదించబడేది కృప.

రోమా **12:6**వ వచనంలో మనమీద వర్షింపబడే కృపాప్రభావం చేత మన వరాలను ఉపయోగించాలని చెప్తుంది.

బోధనా వరం గల ఇద్దరు ఉపాధ్యాయులుంటే ఒకరు రెండవవారికంటే బలిష్టుడై, పిలువ బడిన కార్యం నెరవేర్చడానికి తగిన శక్తి దేవునినుండి పొందిన వాడుగా లెక్కించబడతాడు. ఒక పాస్టరు ఐదు వందలమంది విశ్వాసులకు బోధింపశక్తికి అభిషిక్తుడైతే మరొక ఆయన ఐదు వేలమందికి బోధించే శక్తిగలవాడైయుంటాడు. ఎందువల్ల? పరిశుద్ధాత్ముడే ఈ పనిని విభజన చేస్తాడు (**1 కొరింథీ 12:11**). తన ఆచరణకు తగిన కారణాలు తనకుండును. కనుక పరిశుద్ధాత్ముని ప్రశ్నించే హక్కు మనకు లేదు. మనకు లభించినంతమాత్రాన మనం కృతజ్ఞత చూపాలి గాని ఎక్కువ లబ్ధి పొందిన వారిని గురించి ఈర్ష్య పడటం అవివేకం. ఒకనితో ప్రేమలో నడవటం అదేసమయంలో అతనిని ద్వేషించడం సాధ్యం కాదు.

ఆయనపైకంటే నామీదనే అధికమైన కృప కుమ్మరింపబడిందని నా భర్త డేవ్‌కు ఈర్ష్య. అయితే తనకు కలిగిన దానికంటే అమితమైన గొప్ప కార్యాలు ఆచరించడం తనకానందం కలుగచేయదు, తృప్తినివ్వదు అని కాలక్రమేణా గుర్తించాడు. నేనున్న విధంగా ఉండాలని ప్రయత్నిస్తే తన ఆనందము పోతుంది. కార్యనిర్వహణ, ఆర్థిక లావాదేవీల కొరకే తాను నిర్దేశించబడినా మా సేవా కార్యక్రమాలకు నా వలెనే ఆయన సేవలు ప్రధానమైనవి.

నీవు నిత్యసంతోషంగా వర్ధిల్లాలంటే దేనికొరకు నీవు పిలువబడ్డావో ఆ పనికి అంకితం కావాలి (రోమా **12:6-8** చూడండి). ఈర్ష్యను విడనాడి వేరేవారి దానితో నీ జీవితాన్ని పోల్చుకోకు. గర్వం తొలగించుకో. గర్వం వంటి అశుద్ధమైన భావాలను మనలను ఏలే అవకాశమిస్తే అది పరిశుద్ధాత్మునికి దుఃఖకారణ మవుతుంది. వీటన్నిటికి జవాబు ప్రేమలో నడుచుటయే.

చాలా సంవత్సరాల వరకు నేను పరిశుద్ధాత్మ వరాలను గురించి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ బోధిస్తూ ఉండేదాన్ని. పరిశుద్ధాత్మ నన్ను నిలువరించిన పిమ్మటనే ఒక ప్రమాణ పద్ధతిలో బోధింప నారంభించాను. పరిశుద్ధాత్మ ఫలాభివృద్ధి గురించే ప్రేమతో పురోగమించుటను గురించే నిర్దిష్టమైన పద్ధతి అవలంబించే విధానాన్ని సూచించాడు. ఈ రెండు రకాలైన విధానాలను గురించి క్రైస్తవ రీతిలో నడచిన విధానాల పరంగా ఆలోచించే కొలదీ పరిశుద్ధాత్మవరాలగురించి కన్నా ఈ రెండు అంశాలను గురించి బైబిల్లో ఎక్కువగా చెప్పబడిందేమోననిపిస్తుంది. ప్రేమతో నడుచుటయను ప్రక్రియకు నేను ప్రాధాన్యమివ్వడం ప్రారంభించిన పిమ్మట నేను పరిశుద్ధాత్మ శక్తితో, "నిత్యము నింపబడగలను" అన్న అనుభూతి కలిగింది. ఒక సత్కార్యం గురించి మనం ఉత్తేజం పొందుతున్నప్పుడు ఆ పరిశుద్ధాత్ముడు ఉత్తేజితుడవుతాడు. మనలో ఆయన ఉత్తేజపు అనుభూతిని చూడగలము. ఈ అనుభూతి జీవితంలో ఏది మనకివ్వలేనంత శక్తిని ప్రసాదిస్తుంది.

పరిశుద్ధాత్మ వరాలు ప్రధానమైనవైనా ప్రేమఫలాలంతకాదు. ఒక వ్యక్తి మహోత్తమ వరాలు (సామర్ధ్యము, శక్తి) కలిగినా ప్రేమలేనివాడైతే అది సమస్యే.

ఇలా చెప్పడం వల్ల పరిశుద్ధాత్మ వరాలను కించపరుస్తున్నానని, విలువ తగ్గిస్తున్నానని భావించకండి. వాస్తవంగా నేనీ పుస్తకం వ్రాస్తున్నది ఆ వరాలు పొందేఅవకాశం మీరు సంతరించుకోవాలని. అయితే దేవుడు మీకనుగ్రహించాలనుకున్నవి మీరు వెదికే క్రమంలో మీరు దిగజారిపోకుండా మీ అడుగులు స్థిరపరచుకోవాలన్న ఈ సత్యాలను మీతో పంచుకొనుచున్నాను. పరిశుద్ధాత్మ ఫలాలను గురించి మరెక్కువగా తెలుసుకోవాలంటే ఈ పుస్తకానికి *ఉదాత్త జీవిత రహస్యాలు* అని పేరు పెడితే బాగుంటుంది.

అన్యభాషల్లో మాట్లాడుట చాలా ప్రాముఖ్యమేననునది నా భావన. జ్ఞానవాక్కులు, జ్ఞానార్జన చాలా ప్రాముఖ్యమైనవి. అయితే మనకు తెలుసు అను అహం వాటిని ఊదివేయ నీయరాదు. ప్రేమ వినయం, నిగర్వం – కాని అహం పొగరుబోతుతనం కాదు.

విశ్వాసవరం, స్వస్థతవరం, సూచకక్రియాచరణలనేవి అన్నియు యోగ్యమైనవి. 1 కొరింథీ 13వ అధ్యాయం చెప్పేవి మనకిలాంటివి అన్నియు కలిగియుండి ప్రేమలేకపోతే అవన్నియు నిరుపయోగముని పరలోకం దానినొక గంభీర శబ్ధంగా మాత్రమే పరిగణిస్తుందని చెప్తుంది.

భాషల వివరణ, ప్రవచనాలు, అపవిత్రాత్మను వెళ్లగొట్టుటవంటివి మహోన్నతమైనవి. కాని ప్రేమకంటే గొప్పవి కావు. ప్రేమకు ప్రథమ స్థానమిచ్చి మిగిలిన వాటిని వాటి వరుసక్రమంలో నింపాలి.

పౌలు రోమీయులతో ఇవన్నీ ఉచిత వరాలని, ఇతరులను నొప్పించే విధంగా తమ స్వేచ్ఛ ప్రకారం ఉపయోగించరాదు అంటాడు (రోమా 14:15). తిరిగి తిరిగి అన్నీ ప్రేమవద్దకే వస్తాయి. మన సమస్త క్రియలలోను లక్ష్యం నిర్ణయించేశక్తి ప్రేమే కావాలి.

# 11

# పరిశుద్ధాత్మని దుఃఖపెట్టకు

దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి (ఎఫెసీ **4:30**)

పై వాక్యం నాకెప్పుడూ దుఃఖపూరితమైనదిగాను, గంభీరమైనదిగాను అనిపిస్తుంది. దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపెట్టకూడదని నాకు తెలుసు – గాని అది జరగకుండా నిషేధించడమేలాగు అన్నదే నాకు గ్రాహ్యం కాదు.

ఏదైనా దైవప్రమాణ గ్రంథాలకు వివరణ ఇవ్వాలంటే ఆ వాక్యాన్ని ముందు, తరువాత కూడా వచనాలను పరిశీలిస్తే పరిశుద్ధాత్మని దుఃఖపరిచే విషయం – మనుష్యులు ఒకరినొకరు నిరాదరించుకోవడమేనని స్పష్టమవుతుంది.

ఎఫెసీ **4:29**లో – ఇతరులలోని ఆత్మీయ ఎదుగుదలను ప్రోత్సహించే నిమిత్తం మన నోటి మాటలు మెరుగైనవి, ఉపయోగకరమైనవిగాను ఉండాలని మనలను ప్రోత్సహిస్తుంది. ఎఫెసీ **4:31** "సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వమును మీరు విసర్జించుడి" అని వ్రాయబడియున్నది. **32**వ వచనం "ఒకనియెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తు నందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకనినొకరు క్షమించుడి" అని వున్నది.

## పరిశుద్ధాత్మ మరియు ప్రేమ నడక ఒకదానికొకటి పెనవేసుకొనియున్నవి క్రీస్తు

మిమ్మును ప్రేమించి పరిమళ సువాసనగా ఉండునట్లు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణగాను, బలిగాను అర్పించుకొనెను. ఆలాగుననే మీరును ప్రేమకలిగి (ఒకరినొకరు గౌరవించుకొనుచు, ఆనందించుచు) నడుచుకొనుడి (ఎఫెసీ **5:2**).

ఈ వాక్యము మరియు ఇలాంటి మరికొన్ని దైవవాక్యములను గమనించినప్పుడు ప్రేమ నడక మరియు పరిశుద్ధాత్మ ఒకదానితోనొకటి పెనవేసుకొనియున్నట్లు మనకు తెలుస్తుంది. అది ఆయన (పరిశుద్ధాత్మ) ద్వారానే, దేవుని ప్రేమ మన హృదయాంతరంగములో ప్రవహిస్తుందన్నమాట. ఆయనే మనకు బోధించి, దుశ్శీలత నుండి మనలను మరల్చి ఇతరుల యెడల నిరాదరణ లేకుండా చేస్తాడు. మనకు మెత్తని (సున్నితమైన) హృదయాన్ని దయచేయువాడు ఆయనే.

మనం కఠిన హృదయాలను కలిగియుండుట దేవునికిష్టం కాదు. యెహెజ్కేలు **11:19**వ వచనంలో "వారు నా కట్టడలను, నా విధులను అనుసరించి గైకొనునట్లు నేను వారి శరీరములోనుండి రాతిగుండెను (ప్రకృతిసిద్ధంగా కఠిన పరచబడినది) తీసివేసి వారికి మాంసపు గుండెను (సున్నితముగా దేవుని స్పర్శకు స్పందించేది)ఇచ్చి, వారికి ఏకమనస్సు కలుగజేసి వారియందు నూతన ఆత్మ పుట్టింతును" అనునది దేవుని వాక్కు.

నాది రాతిగుండె కనుకనే బాల్యంలో నిరసించబడ్డాను. తొలిభర్తచేత వదలివేయబడ్డాను. నాకు తెలిసినంతవరకు నాజీవితంలో ప్రవేశించిన అనేకులు నా బలహీనతను ఆధారం చేసికొని, వారి స్వార్ధ ప్రయోజనాల కొరకు నన్ను వాడుకున్నారు. అలాంటి స్థితిలో నా ఉద్రిక్త బాధనుండి విడుదల పొందటానికి నా గుండెను రాతిగుండెగా మలచుకొనవలసి వచ్చింది.

ఒకసారి రాతిగుండెగా మారిన పిమ్మట దానిని స్వసంకల్పంతో మార్చడం కష్టం. అలాంటి మార్పు ఒక్క అసాధారణమైన పరిశుద్ధశక్తికే సాధ్యం. ఆయన మాత్రమే మన హృదయాలలోనికి ప్రవేశించి గాయాలను, పుండ్లను మాన్పగలడు. గాయపడక పూర్వం మనమున్న యథాస్థితికి తీసుకురాగల శక్తి ఆయనకే ఉన్నది.

ఎప్పటికీ కఠిన హృదయాన్ని కలిగివుండే స్థితిలో నీవుండకు. వారి అవసరాలు తీర్చే సున్నిత హృదయం నీకుండకపోతే వారితో నీవు ప్రేమలో నడిచే అవకాశం ఉండదు. నీ హృదయాన్ని మెత్తపరచి సున్నితాంతరంగం నీకు లభించేటట్లు దేవుని ప్రార్థించు. దేవుని స్పర్శకుస్పందించే హృదయం కోసం ఆయన ఉన్నతశీలం నీలో ప్రతిఫలించడానికాయన పనిచేసే విధంగా ఆయన అనుభూతులను నీలో ప్రవేశపెట్టమని అడుగు.

నేను ఇతరుల ఎడల కఠినంగా ప్రవర్తించినా, అసహ్యించుకున్నా, కోపం ప్రదర్శించినా పరిశుద్ధాత్మునికి ఎంతో దుఃఖం కలుగుతుందని నేను గ్రహించినప్పుడు, అలాంటి ప్రవర్తన తగనిదిగా భావించినాను. దైవాన్ని ప్రేమించాను. కనుక పరిశుద్ధాత్ముని దుఃఖపెట్టే పనులు ఎప్పటికీ చేయను.

మనం పరిశుద్ధాత్ముని దుఃఖానికి గురిచేస్తే మనం కూడా దుఃఖితులమవుతాము. మనలోని బలహీనత ఏమిటో గుర్తించలేకపోయినా, మనం దుఃఖాన్ననుభవిస్తున్నట్లు, మానసికంగా దిగజారిపోయినట్లు, ఎక్కడో మనకు తెలియకుండానే తప్పు జరిగిపోయినట్లు మనకు తెలుసు.

ఇతరుల యెడల మన నడత, మన క్రియలే మన విచారానికీ, దిగజారుడుకూ, హృదయభారానికీ కారణాలని, నా నమ్మకం. గలతీ **6:7**వ వచనంలో మనం విత్తేదానినే కోస్తామని చెప్పబడింది. ఇతరులను బాధపెట్టే క్రియలు, మాటలు, మనం విత్తితే మనకు లభించే ఫలం విచారమే. ఇతరుల జీవితాలలో సంతోషం నింపే విత్తనాలు నాటితే మనకు సంతోషఫలం లభిస్తుంది.

నిత్యము సంతోషంగా ఉండటానికి నేను కనుగొన్న రహస్యం – ప్రేమలో నడుచుటయే.

## దేవుని సన్నిధి ఎందుకు దొరకదు

> అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును (మత్తయి **7:7**)

పరిచర్యలోనున్నంతకాలము, తరచుగా నాకెదురైన ప్రశ్న ఏదనగా నేను దేవుని సాన్నిధ్యాన్ని ఎందుకు అనుభవించలేకపోతున్నాను? కొన్నిసార్లు నాకు నేనుగా కూడా ప్రశ్న వేసికొనవలసి వచ్చేది. ఆయనకు అసంతృప్తి కలిగించేది ఏదైనా మనవల్ల కలిగిన ప్రతిసారీ పరిశుద్ధాత్ముడు మనలను వదలి మననుండి పారిపోడు (హెబ్రీ **13:5**). వాస్తవంగా ఆయన మనకు హత్తుకుపోయి మన సమస్యలనుండి మనం దూరం కావటానికి సహాయపడుతూనే ఉంటాడు. సహాయం చేయకుండా మనలను ఆ సమస్యలలోనే వదలి వెళ్ళడు.

లేదు, ఎప్పటికీ పరిశుద్ధాత్మ మనలను వదలి వెళ్లడు. కొన్నిసార్లు మరుగవుతాడంతే. కొన్నిసార్లు తన బిడ్డలతో దాగుడుమూతలాడు వాడు మన దేవుడు. కొన్నిసార్లు ఆయన మనకు మరుగై ఆయనను మనం పోగొట్టుకున్నామని వెదకడం ప్రారంభించాలి. ఆయనను వెదకమని, ఆయన ముఖాన్ని వెదకమని, ఆయన ఇష్టాన్ని, మన జీవితాలలో ఆయన అవసరాన్ని, మనకు కావలసిన సమస్తము (ఆయనవలన) కావాలని వెదకమని మనతో పదే పదే చెప్తాడు. త్వరగా, ఆర్తిగా, శ్రద్ధగా వెదకాలని మనకు చెప్పబడింది (సామెతలు **8:17**, హెబ్రీ **11:6**). ఆయనను వెదకకపోతే మనకు మిగిలేది నిరాశాజీవితం.

ఆయనతో నడవాలంటే ముందాయనను వేడుకోవాలి. ఆత్మీయాభివృద్ధికి ప్రధానం ఈ నిజ నిర్ధారణ కొరకు మనం ఇదివరకు చదివిన ఈ క్రింది లేఖనభాగాన్ని చూడండి.

> యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని. దానిని నేను(ఆసక్తితో) వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో (ఆయన సన్నిధిలో) ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింప గోరుచున్నాను. (కీర్తన **27:4**)

నీతండ్రియొక్క దేవుడైన యెహోవా అందరి హృదయములను పరిశోధించువాడును, ఆలోచనలనన్నింటిని సంకల్పములన్నిటిని ఎరిగినవాడునై యున్నాడు. నీవు ఆయనను తెలిసికొని హృదయపూర్వకముగాను మనఃపూర్వకముగాను ఆయనను సేవించుము ఆయనను వెదకిన యెడల ఆయన నీకు ప్రత్యక్షమగును; నీవు ఆయనను విసర్జించిన యెడల ఆయన నిన్ను నిత్యముగా త్రోసివేయును **(1 దిన. 28:9).**

నిన్ను వెదకువారందరు నిన్నుగూర్చి ఉత్సహించి సంతోషించుదురుగాక **(కీర్తనలు 40:16)**

దుష్టులు న్యాయమెట్టిదైనది గ్రహింపరు. యెహోవాను ఆశ్రయించువారు సమస్తమును గ్రహించుదురు **(సామెతలు 28:5).**

యెహోవా మీకు దొరుకు కాలమున ఆయనను వెదకుడి. ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి. **(యెషయా 55:6)**

వారు మనస్సు త్రిప్పుకొని నన్ను వెదకువరకు నేను తిరిగి నా స్థలమునకు పోదును. తమకు దురవస్థ సంభవింపగా వారు నన్ను బహు శీఘ్రముగా వెదకుదురు. **(హోషేయ 5:15)**

వెదకువారికి ఆయన (దేవుడు) ఫలము దయచేయును. **(హెబ్రీ 11:6)**

బైబిల్లోని పవిత్ర వచనాలు ఎన్నో దేవునిని వెదకమని నన్ను హెచ్చరిస్తూ ఉన్నాయి. అసలు దేవునిని వెదకటమంటే ఏమిటి? వైన్ తయారు చేసిన *కంప్లీట్ ఎక్స్పోజిటరీ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూ టెస్టమెంట్ వార్డ్స్* అను పదకోశంలో ఈమాట దేవునితో మన సంబంధాన్ని నిర్ధారించేదిగా మన హృదయాలను హత్తుకునే విధంగా వివరించబడింది. "ఆలోచన ద్వారా వెదకు".

దేవునిని గురించి మనం ఎంతగానో ఆలోచించాలి. ఆయన మాట, ఆయన మార్గాలు, ఆయన మనకు చేసిన మేళ్లు, ఆయన మహా మంచితనం మనమెంతగా ఆయనను ప్రేమించాలి అను విషయాలను గురించి మన ఆలోచనా పరిధి, మన మాటల ముగింపు తీరు, మనం మాట్లాడుకోడానికి ఉత్తమమైన విషయం దేవుడే. జీవితంలో మనం ఎదుర్కొనే ఆ గమ్యానికి జవాబు ఆయనే. ఈ జవాబు గురించి ఆలోచించక సమస్యల గురించి మనం ఎందుకు ఆలోచించాలి?

మలాకీ **3:16**వ వచనంలో దేవుడు తనతో సంభాషించే వారిని గురించి, తనను గురించి మాట్లాడుకునే వారిని గురించి తన నామము గురించి ఆలోచించువారిని గురించి అన్న మాటలు "అప్పుడు, యెహోవాయందు భయభక్తులుగలవారు ఒకరితో ఒకరు మాటలాడుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను. మరియు యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయన నామమును స్మరించుచు ఉండువారికి జ్ఞాపకార్థంగా ఒక గ్రంథము ఆయన సముఖమందు వ్రాయబడెను".

దేవునిని వెదకే మరోమార్గం వైన్ డిక్షనరీలో చెప్పినట్లు మన కోరికలు మనలను గురించి మన కోరికలే ఎంతో చెప్పగలవు. మనకు కావలసిందేమిటో స్పష్టంగా చెప్పగలవు.

మన జీవితాలలో ఆయనకే ప్రథమ స్థానమివ్వాలనేది దేవుని వాంఛ. దేవుడు రోషము గల దేవుడు. మనలను దీవించాలన్న తపన ఆయనకున్నా అన్నింటికన్నా ఆయననే మనం కోరుకోవాలి. మనం కోరే కోర్కెలను తీర్చడానికి దేవుని ఉపయోగించుకోవాలనే ఉచ్చులో మనం పడకూడదు.

పాత నిబంధన గ్రంథములో అనేక చేయరాని దుష్క్రియలు చేసిన దావీదును దేవుడు ప్రేమించి గౌరవించాడు. కీర్తనలు **27:4**వ వచనములో దావీదు నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నానని అంటాడు. దేనికి, ఆయన ప్రసన్నత చూడటానికి మరియు ఆయన ముఖకాంతిని దర్శించుకోడానికి.

ఆయనను వెదకి ఏమి పొందటానికి, ఆయన ఎవరో తెలుసుకొని వెదకాలో అన్న మీమాసంతో నేను మార్పుపొందుతున్న కాలంలో పైన దావీదు చెప్పినది నన్నెంతగానో ప్రభావితం చేసింది.

విశ్వాసంలో క్రొత్తగా ప్రవచిస్తున్న వారు మనకు ఎంతో అవసరమైనా దేవుని సాన్నిహిత్యాన్ని వెదకాలి. నిత్యము మనకు అందుబాటులో ఉండి మన వాంఛలు తీర్చి ఆయన లేకుండా మనం చేయలేని పనులన్నీ ఆయన చేస్తూ మనతో ఆయనకున్న సంబంధాన్ని స్థాపించి పదిల పరచే దేవుడాయన. మన ప్రారంభదశకు ఈ ఉత్తమము ఆరోగ్యకరమైనది. మనం మారే స్థితిలో మాత్రమే ఇది సంభవిస్తుంది. ఈ ప్రారంభదశను దాటి ఎదిగి నైపుణ్యతను సాధించాలి.

బిడ్డలు వయస్సులో ఎదుగుతున్నప్పుడు వారి తల్లిదండ్రులు వారి ఎదుగుదలకు సంతోషంగా సహకరిస్తారు. అయితే దీనిలో స్వార్థబుద్ధి ఉంటుంది. అదేదనగా పిల్లలు ఎదిగి తమకొరకు ఏదైనా చేయాలని.

మాకు ఎదిగిన నలుగురు పిల్లలున్నారు. వారు బాల్యంలో ఉన్నప్పుడు వారికి చేయవలసిందల్లా మేము చేశాము. ఇప్పటికీ మేము చేయగలిగిందంతా చేస్తున్నాము. వారు

మాకేదో చేయాలన్న వాంఛ మాకున్నది. వారి అవసరాలకు ఇంకా ఏదో మానుండి కావాలని అయినా కోరికతో కాక మాయెడల వారికున్న ప్రేమ ప్రకటన నిమిత్తము మమ్మును చూడాలని, సంభాషించాలని మా కోరిక. మేము వారికి ఏమివ్వగలనో ఏమి చేయగలనో అన్న కోరికతో కాక తల్లిగా నన్ను కోరుకోవాలన్నది నా వాంఛ.

దేవునిని వెదకక పోయినా లేదా దురాశతో వెదకినా పరిశుద్ధాత్మ అంతరంగం క్షోభిస్తుంది. అదే ఆయన నుండి ఇంకా ఏదో కావాలని కోరికతో వెదకుట కంటే దేవునిని వెదకుట ముఖ్యమే. దేవునిని వెదకినట్లయితే మరుగుపడతాడు. మనమే ఆయనను వెదకే ప్రయత్నం చేయాలని.

నాలో మార్పుకలిగి నిత్యము ఆయనను వెదకుతున్నప్పుడు ఆయన సాన్నిధ్యములో ఉన్నాను అను అనుభూతి కలుగుతుంది. అంతకు పూర్వమైతే ఎందుకు ఆయన సన్నిధిని పొందలేకపోతున్నాను, ఎందుకు అనుభూతి పొందలేకపోతున్నాను అను సందేహం ఉండేది. ఇతరులకు లభిస్తుందని నేననుకుంటున్న అనుభూతి నాకెందుకు కలుగుట లేదన్నది నా బాధ.

నిత్యము మనమాయనను వెదకుతూ ఉంటే అది ఆయనకు ఎంతో తృప్తి. ఆయనకు తృప్తి కలిగే దానిలో మనకు పాలుంటుంది. ఎందుకనగా ఆయన ఆత్మ మనలోఉంటుంది. ఆయనకు బాధకలిగితే మనకు కూడా బాధే. నీవు నిరాశ నిస్పృహలతో ఉన్నప్పుడు ఈ పాఠం ద్వారా వాటికి కారణమైన మూలాలను వెదకితే నిన్ను నీవు క్రమపద్ధతిలో మలచుకునే సహాయం చేస్తుంది.

## అవిధేయత పరిశుద్ధాత్మకు దుఃఖకారణం

> పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తుయేసుకు కృతజ్ఞుడనై యున్నాను **(1 తిమోతి 1:13).**

అవిధేయత పాపము. పాపము పరిశుద్ధాత్మకు దుఃఖకారణం. అవిధేయతయని తెలిసి అవిధేయంగా ఉంటే అది హేయక్రియ. పరిశుద్ధాత్మునికి దుఃఖకారణం. దేవునికి అవిధేయులుగా ఉండే ఎన్నో సంఘటనలు జీవితంలో ఎదురవుతాయి. అయితే అది ఆజ్ఞనెరుగని అమాయకత్వం వల్ల జరిగేవి. ఆయన ఆజ్ఞలకు వ్యతిరేకంగా చేస్తున్నామని తెలిసి కొన్నిసార్లు అవిధేయులమవుతాము.

ఒకప్పుడు పౌలు అత్యుత్సాహముతో క్రైస్తవులను హింసించాడు. అది అతడు దేవునికి అనుకూలమైన కార్యంగా భావించి చేసియున్నాడు. అతడే అంతటి మతోన్మాది. అతడెంతటి

మతోన్మాదిఅంటే క్రైస్తవులు సాతాను సంబంధులు అని అనుకునేంతగా అతడు మతోన్మాది. ప్రభువతనిని ఎదుర్కొన్నాడు. వెంటనే అతడు మారి పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందాడు. అమాయకంగా ప్రవర్తించిన కారణంచేత దేవుడతనిని క్షమించి తన కృపను ప్రసాదించాడని మారిన మనిషిగా ప్రకటించాడు.

శాంతిసంతోషాలతో జీవించాలనుకున్న వ్యక్తి దేవునికి విధేయుడై జీవించుట నేర్చుకోవాలి. *అవిధేయత సమస్త అశాంతికి మూలకారణం.*

ప్రసంగి **12:13**వ వచనంలో ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే. దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలను అనుసరించి నడుచుచుండవలెను (ఆయనే దేవుడని నమ్మి గౌరవించి సేవిస్తూ). ఇదియే విధి (పరిశుద్ధమైన, ఆయన సృష్టియంతర్యం ఆయన దూరదృష్టికి మూలకారణం, సత్‌శీలతకు మూలం, ఆనందానికి పునాది). సూర్యునిక్రింద ఉన్న అనంగీకార స్థితిగతుల సవరణ మున్నగునవి.

ప్రసంగికర్త ఆనందంగా ఉండటానికి తగిన సమాసాన్ని ఆచరించినవాడు. ఆయనే మహా ధనికుడు. గొప్ప పాలకుడు. బహుభార్యలు కలవాడు. ఇహభోగాలు ఏవియు అతడు వదులుకోదలచుకోలేదు. తన చూపుపడ్డ ప్రతిది తీసుకొన్నవాడు. తిన్నాడు, త్రాగాడు, సుఖభోగాలు అనుభవించాడు. ఎంతో తెలివిమంతుడు. మహాజ్ఞాని గౌరవనీయుడు. ఇన్నికలిగినా జీవితమంటే ఏవగింపు. సమస్తము వ్యర్థమైనదన్నట్లు అతనికి అనిపించేది. జీవితమంటే ఏమిటి అని మరీ మరీ తరచి మరీ మరీ తడబడ్డాడు.

చివరకు తన సమస్యకు కారణం గుర్తించాడు. తానెన్ని చేసినా దైవాజ్ఞలను విస్మరించాడు. అదే అతని సంతోష హేయతకు కారణమని గ్రహించి సమస్త సంతోషాలకు మూలం విధేయతయని ప్రకటించాడు.

సంతోషహీనులై దుఃఖితులై తమ సంతోషరహిత జీవితాలకు కారణం ప్రజలు పరిస్థితులు అని నిందిస్తూ దేవునియెడల గల తమ అవిధేయత సమస్త కీడులకు మూలమని తెలియక సంచరించే వ్యక్తులెందరో లోకంలో ఉన్నారు. సత్యం మనలను స్వేచ్ఛాజీవులుగా చేస్తుంది. అది తెలియాలంటే దానిని ఎదుర్కొని అంగీకరించాలి.

దేవుడు మనకు నిర్ధారించిన విధులను వ్యతిరేకించి ఎదురు తిరగటం, ఆయన యెడల మనం అగుపరచే అవిధేయతా పద్ధతి. ఆ విధి భార్య లేక భర్త, యజమాని, ఉపాధ్యాయుడు, ఆధ్యాత్మిక గురువు, ప్రభుత్వం, మనం వస్తువులు క్రయం చేసే దుకాణ యజమాని, ఎవరైనా కావచ్చు. రోజులో ఎప్పుడో ఒక్కసారైనా ఈ ఆధిపత్య పెత్తనాన్ని ఎదుర్కోక తప్పదు. ఆధిపత్యానికి సహృదయంతో లొంగియుండాలని దేవుడంటాడు. అయినా తిరుగుబాటు తత్వంతోనే ఈలోకం ప్రవర్తిస్తున్నది.

నాకు తిరుగుబాటు తత్వం ఉంది. ఒక్కకారణం, నా పైన ఆధిపత్యం చెలాయింప వ్యక్తిచేత వేధింపబడడం, అంతేకాక నేను శారీరక క్రియల ద్వారా నడువటం మరొకటి. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన తరువాత నాకు కలిగిన తిరుగుబాటు తత్వం గురించి ప్రత్యేకించి నాభర్త విషయంలో ఆత్మ విమర్శ చేసుకున్నాను.

ఒక ఉదయం నా పరిచర్య అభివృద్ధి నిమిత్తం ప్రార్ధిస్తున్న సమయంలో దేవుడు "జాయిస్, నీవు విధేయత నేర్చుకున్నేంతవరకు నేనునీకు ఎలాంటి సహాయం చేయలేదు. నీ భర్త విషయంలో నేను నీకు చెప్పింది నిరాకరించావు" అని అన్నాడు. అప్పటి పరిస్థితులలో నేను కోరినట్లుగా జరుగకపోతే నాలో అవిధేయత, ఎదురుచెప్పడం, త్వరగా కోపపడటం వంటి తత్వాలు కలిగియుండేదానిని.

శారీరక బాధను అనుభవిస్తున్నా కూడా పరిశుద్ధాత్మ ప్రభావం వలన క్రమక్రమంగా మారి చివరికి దేవునికి లొంగిపోయాను. డేవ్‌కు లొంగిపోవడం ద్వారా లొంగుబాటు అంటే మనకు స్వంత అభిప్రాయలు ఉండకూడదని మనలను న్యూనతపరచే అవకాశం ఇతరులకు ఇవ్వాలనికాదు. కాని అన్ని సందర్భాల్లో మనమాటే నెగ్గాలన్న పట్టుదల ఉండకూడదు. మనకు కొన్ని అభిప్రాయాలు మనలోనే ఉంచుకోవాలి. అప్పుడు మనకుగా మనము చేయకూడదని నిర్ణయించుకున్న క్రియలు చేయాలని అనిపించకపోవడం దైవికం.

నేను ప్రస్తుతం మాట్లాడుతున్న విషయాలలాంటివే ఎదుర్కొనవలసిన పరిస్థితి ఒకటి వచ్చింది. నేను ఈ పుస్తకం వ్రాస్తున్నప్పుడు తానొక్కడు, గాని ఆపని చేయగలడని తెలుసు గనుక వెళ్లడం ఇష్టంలేక డేవ్ ఆహ్వానించిన ఒక సమావేశానికి వెళ్లడానికి నిరాకరించాను. నేనిక్కడే ఉండి తప్పని సరిగా చేయవలసిన పనులను గురించి ఆయనకు వివరించాను. అయితే నేను ఆ సమావేశంలో కనిపించడం ఒక ఫలవంతమైన ముగింపవుతుందని అతని ఆలోచన. అంగీకారయోగ్యంగానే నా అనంగీకారాన్ని తెలుప నిర్ణయించుకొని అతని వినతికి లొంగిపోయాను. సంవత్సరాల క్రితం ఈ విషయం నేను వ్యవహరించిన తీరుకు ఇది పూర్తి వ్యతిరేకమైన పెనుమార్పులు. నా తిరుగుబాటు తత్వం నిశ్చయంగా పరిశుద్ధాత్మను దుఃఖపరుస్తుంది. నా విధేయత ఆయనసెంతో సంతోషింప చేస్తుంది.

## సంబంధాలలో దేవునికి విధేయత

దేవుని పరిశుద్ధాత్మను (బాధపెట్టకుడి, వేదనపరచకుడి) దుఃఖపరచకుడి; విమోచన దినము (పాపపరిహారము మరియు చెడు నుండి క్రీస్తుద్వారా చిట్టచివరి విడుదల) వరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు (దేవుని స్వంతప్రజలుగా భద్రం చేయబడ్డారు) (ఎఫెసీ **4:30**).

ఎఫెసీ **4:30** వ వచనాన్ని నిశితంగా పరిశీలిస్తే దానికి ముందు వెనుక గల వచనాలు గమనిస్తే పరిశుద్ధాత్మను దుఃఖపరచకు అను ప్రబోధం ఇతరులతో మనకు ఉండవలసిన సంబంధాలు యొక్క ప్రాధాన్యతను తెలుపుతుంది. అది దేవునికైన ప్రాముఖ్యత.

మన ఆలోచనా విధానం సక్రమంగా లేకపోవుటవలన పనిలో ఆరోజు ఏర్పడ్డ శరీరబాధ వలనను నిరాశకు లోనుకావడంవలనను ఏర్పడిన చిరాకుతో కొన్నిసార్లు మన సన్నిహితులైన వారిని కూడా నిరసిస్తూ ఉంటాము. మనం మనకిష్టం లేనప్పుడు లేదా అలాగని తోచినప్పుడో కాక ఒకరితో ఒకరు సద్భావన కలిగివుండాలి.

ఇతరులతో వ్యవహరించినట్లు కాక నా భర్తతోను, బిడ్డలతోను కొన్నిసార్లు ఎందుకు వ్యతిరేక భావనతో ప్రవర్తిస్తుంటాను అని నన్ను నేను ప్రశ్నించుకుంటాను. నేను ఇతరులతో మాట్లాడేటప్పుడు నా వ్యతిరేక భావాలను స్వాధీనములో ఉంచుకుంటానని పరిశుద్ధాత్ముడు చెప్పాడు. అది నా వ్యవహారశైలి. ఇతరులకు మంచిదైనట్లు కనుపరచుకోవాలని వారిని నా ప్రవర్తనతో తృప్తిపరచాలని భావించడం వల్ల అలా చేస్తాను. అదే నా ఇంట్లో నా భర్త, నా బిడ్డలపట్ల చొరవ కలిగి ప్రవర్తిస్తాను. ఇది నా నడతలోని ఎదుగుదల, నా ఆత్మీయభావాన్ని తెలియపరుస్తుందని నాకర్థమైంది. నాకధిక కోపం వచ్చినప్పుడు పేచీలున్నప్పుడు గమన నిరోధం ఏర్పడ్డప్పుడు నన్ను స్వాధీనంలోనికి తెచ్చుకొని నన్ను నేను ఎందుకు సంభాళించుకోలేక పోతున్నానో అర్థం కాదు. అటువంటి సమయాల్లో ఎవరి మీదో ఒకరిపైన విరుచుకు పడాలనిపిస్తుంది.

ప్రాధాన్యతలేని చిన్నచిన్న విషయాలపై కూడా నాభర్త మీదను బిడ్డలమీదను ప్రదర్శించే కోపకారణం అసలది కాదని, నాలో అపరిష్కారంగా మిగిలిపోయిన మరో కారణమై యుంటుంది. ఆర్థిక వెసులుబాటు వలనో, వాహనాల రద్దీలో కారుప్రయాణం వల్లనో తలనొప్పి వలనో పనిలో జరిగిన పొరపాటుకు పై అధికారితో పొందిన చివాట్ల వల్లనో ఇలాంటి ఏదో ఒక ఇబ్బందితో మనస్సు కలతబారి ఈ స్థితి కలిగిస్తుంది. అది ఆ కారణం ఏమిటన్నది ఇక్కడ సమస్య కాదు. వాస్తవమేమిటంటే నాకు కోపం రావడం ఎవరు చెప్పింది వినడానికి ఇష్టపడకపోవడం నేను ఆగ్రహనేతను కాని శాంతిదూతను కాదు. కారణం నాలో ఉన్న అవిధేయత.

బాంధవ్యాలు మనకు కలిగిన దైవవరాలు. వానికి విలువనిమ్మని దేవుని కోరుకో. ఏ వస్తువుకైనా ప్రాధాన్యతనిచ్చినప్పుడు దానిని పదిలంగా వాడగలము. చాలా జాగ్రత్తగా ఉంటాము. దానిని అపాయంనుండి కాపాడుకోడానికి కొన్నిసార్లు అతిగా కూడా ప్రవర్తిస్తాము. మన అజాగ్రత్త కారణంగా ఆ వస్తువు పాడైపోకుండా శ్రద్ధతీసుకుంటాము.

నీ అనుచిత ప్రవర్తనతో ఏబాంధవ్యాన్ని అయినా ముక్కలు చేశావా? దీనికి మనందరినుండి వచ్చే జవాబు, అవును అని. దేవుడు మనకనుగ్రహించిన పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మనమిలాంటి స్థితినుండి విముక్తులము కాగలగటం ఒక శుభసూచకం.

అతి విలువైన వస్తువు ఏదైనా ప్రియమైనదిగా భావించి గౌరవించేదిగా ఉండి దానిని ఇతరులు నిర్లక్ష్యంగా ఉపయోగిస్తూ ఉంటే అనగా గాలికి వదలివేయడం, వాడకంలో తగిన జాగ్రత్త తీసుకోక పోవడం లాంటివి చేస్తే మనకెంతో దుఃఖం కలుగుతుంది.

ప్రతి వ్యక్తి విషయంలోను దేవుడు అలాంటి జాగ్రత్తపరుడైన యజమాని. ప్రతి ఒక్కరికి వారి వారికి తగిన పనిని నియమించే వ్యక్తి. ప్రతిఒక్కరూ జీవితంలో ఒకేవిధమైన వరాలుపొందివున్నా అందరూ ఒకే విధంగా ప్రవర్తించరు. తిరిగి జన్మించిన ప్రతివ్యక్తి దేవుని సొత్తు. క్రీస్తుతో జతచేయబడినవారు శాంతిసమాధానం, సంతోషం, సమపాళ్లలోనే ఇవ్వబడ్డాయి. వారి అవసరాలు తీర్చబడడానికి, దేవుని చేత ఉపయోగించబడడానికి, సంస్కరణ వారిలో ప్రవహించడానికి ప్రతి ఒక్కరికి అవకాశం ఉంది.

దేవుడు తాను సృష్టించిన ప్రతిదానిని గురించి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తాడు. మన వస్తువుల గురించి మనం ప్రవర్తించినప్పుడు గాని నరులు దేవుని సొత్తు, వారు ఆయన సృష్టియైనందును వారు తమ ఈవులను నిష్ప్రయోజనం చేస్తుంటే ఆయన ఎంతో బాధపడతాడు. దేవుడు దుఃఖితుడైతే పరిశుద్ధాత్ముడు కూడా దుఃఖితుడే. అదే ఆత్మ విశ్వాసులందరిలోను ఉన్నందున నిరాకరించబడిన ప్రతిఒక్కరూ దుఃఖితులే.

మనం చెప్పదలుచుకున్న ఆలోచనలు కొన్నిమనసులో అణచివేయవలసిన స్థితి వస్తుంది. ఒక్కొక్కప్పుడు ఇది ప్రేమ సిద్ధాంతం. మనం చేయదలుచుకొన్న కొన్ని పనులను ప్రేమ నిరూపిస్తుంది. మనం దాచుకోవలసిన కొన్ని వస్తువులను విసరివేస్తుంది.

వారి వారి పరిచర్యలలో తగిన ప్రతిఫలం పొందటానికి ప్రతిఒక్కరికీ సమానావకాశలు ఇవ్వబడ్డాయి. ఇతరులను ప్రేమించడానికి వారు అవలంబించే పద్ధతుల మీద వారికివ్వబడిన ఫలము ఆధారపడి వుంటుంది. దేవుడు నాకు నేర్పింది "ప్రేమతో ఇతరులతో కలిసి నడవలేకపోవడానికి ఒక కారణం ప్రయత్నం. ఇతరులతో నడిచినప్పుడు తామే ఏదోకొంత పోగొట్టుకోవాలి గనుక ఇతరులతో కలసి నడువలేము".

ఇతరులను ప్రేమించే ప్రక్రియలో దేవుడు నాతో వ్యవహరించే తీరు ఇలా – వెల ఇయ్యక తాను పొందిన దానిని దేవునికియ్యడానికి దావీదు నిరాకరించిన సమయం (**2 సమూ 24:24** చూడండి) నాకు సూచించబడింది. నేను ధరించి వదలివేసిన వస్త్రాలు ఇతరులకిచ్చినప్పుడు దేవుడు నాకు నేర్పింది వెల ఇచ్చి కొన్నానని మాత్రమే. అలాగివ్వాలని నాకు బాగా గుర్తు. ఒక

ఎర్రని చక్కని డ్రస్ కొన్నాను. అది నా సైజును మించింది. అయినా క్రొత్తది. ఒక ప్రత్యేక సందర్భం కోసమని ఖరీదు చేసిన చెవిపోగులు, ఆ వస్త్రాలుకి సరిగ్గా సరిపోతాయి.

కొంతకాలం పాటు నా బట్టల అరలో ఆ వస్త్రం ఉన్నది. ఒకరోజు దేవుని ఆజ్ఞ మేరకు నా కొరకు పనిచేసే మనిషికి అది ఇచ్చివేయాల్సి వచ్చింది. కొంచెం వెనుకంజ వేసి "ప్రభువు అది క్రొత్తది, దానిని నేనింకా కనీసం ఒక్కసారి కూడా ధరించలేదు. పైగా ఆవస్త్రానికి సరిపడే చెవిరింగులు కూడా సంపాదించుకున్నాను".

అనగా ప్రభువన్నాడు "జాయిస్, నీ చెవిరింగులు నీకు చాలా ఇష్టమైనవని నాకు తెలుసు. తెలిసి అవి నీకు వదలివేద్దామని అనుకున్నాను. అయితే ఉండవలసిన దానికంటే అమితమైన ఇష్టం వాటియెడల కనుపరుస్తున్నావు గనుక వాటిని కూడా ఆమెకివ్వు".

దీనివలన నాకు తెలిసిందేమంటే నీకోసం నీవు వెచ్చించదలుచుకున్న సమయంలో కొంతభాగం ప్రేమ నేర్పింది. నీవు వెళ్లకూడదని నిర్ణయించుకున్న స్థలానికి ఎవరినైనా ఎప్పుడైనా నీమార్గాన్ని మార్చుకొనైనా సరే గమ్యం చేర్చుకోవలసిన పరిస్థితి రావచ్చు. అది దైవ నిర్ణయం.

కొందరు అనర్హులైనా వారిని ప్రేమించమని ప్రేమ నీకు బోధిస్తుంది. పంతం నిలబెట్టుకోవాలని కోరుకొనుటకంటే క్షమించుట ఉత్తమం. క్షమించలేకపోవడం వలననే పగవాడికి విషమిచ్చి చంపాలను కోవడం వంటిది. ప్రేమ అనునది ఒక గట్టి ప్రయత్నం. సందేహం లేదు. ప్రేమ వలన నీది కొంత పోవచ్చు. తగిన మూల్యం చెల్లించి నీ వారికి ఇతరులను ప్రేమించే ప్రయత్నం చేయనివారికి తమ క్రియలవల్ల సత్యఫలాన్ని పొందలేరు. ఈ విషయం అవగాహనలోకి రాగానే ఇతరులయెడల నేను ప్రవర్తించే తీరు మార్చుకున్నాను. దేవునిని ప్రేమిస్తున్నాను. నా నిమిత్తమై ఆయన విచారించరాదు. కొన్ని సందర్భాలలో ఇతరులయెడల నేననుసరిస్తున్న అభ్యంతరకరమైన తీరు దేవునికి అయిష్టమై బాధపడుతున్నట్లు నా నడత మార్చుకోడం తప్పనిసరైంది.

యోహాను **16:8**వ వచనంలో పరిశుద్ధాత్ముడు వచ్చి దేవునితో పాటు నిలబడటానికి అది నిజాయితీతో మనలను ఆయత్తం చేసి పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనచేయును అని వున్నది. నేను మూర్ఖంగా ప్రవర్తించి అగౌరవము చూపి వారికి సహాయం చేయడానికి బదులు నానోటి మాటలతో ఇతరులను నొప్పించి ఇతరులను గూర్చి అనాలోచితమైన ఆలోచనలు చేసి అపప్రదమైన తీర్పులు చెప్పి లేదా నేను నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు త్వరగానే దేవుడు నన్ను శిక్షిస్తున్నాడు.

దేవుడు మనకు ఏమి చేయాలని మనము కోరుకుంటామో అది మనము ఇతరులకు చేయాలి. అది దేవుని కోరిక. ఆయన కృపాంతరంగము కలిగినవాడు. దయ, సహనము

కలవాడు. మృధువైన మనస్తత్వము కలవాడు. కారుణ్య స్వభావుడు. ఉత్తమ సలహాలు ఇచ్చేవాడు. ఇంకా ఎన్నో విధాలైన సద్గుణరాశి. దేవునియెడల మానవులయెడల వారి మనోభావాలకు విఘాతం కలుగని విధంగా ప్రభువు సముఖంలో నిర్మల అంతరంగంతో ఉందాము. పౌలు (అ.కా. **24:16**లో) ఇట్టి క్రియలే ఆచరణీయమని ఉద్భోదించాడు. ఇతరులయెడల దుర్నడతను ప్రకటించని నిర్మల హృదయాలతో ఉంచమని దేవునిని ప్రార్థించుదాం. ప్రత్యేకించి దేవుని బిడ్డల విషయంలో తృప్తిని, దుఃఖాన్ని పరిశీలించుకుంటూ ఉంటే, తృప్తి కలిగించగలవేమో లేక దుఃఖపెట్టావేమో మనకు తెలుస్తూనే ఉంటుంది.

దేవుని ప్రజలను గౌరవించడం ద్వారానే మనం దేవునిని గౌరవించగలము. ఇరుగు పొరుగు వారు నా పిల్లలు గనుక వారిని గౌరవిస్తున్నారన్న సత్యం నాకానందం కలిగిస్తుందని చెప్పగలను. నన్ను డేవిడ్‌ను నా సభికులు ఎలా గౌరవిస్తారో అలాంటి గౌరవాన్ని నా పిల్లలు వారి ద్వారా పొందాలన్నది నా ఆకాంక్ష.

పదిహేను సంవత్సరాల వయస్సులో వున్న నా కుమారుని ఒక ఉద్యోగి దూషించాడు. ఈ ఉద్యోగి సహనం కోల్పోయి బిగ్గరగా కుర్రవాడిని కేకలు వేస్తున్నాడు. గౌరవ భావంతో చూడవలసిన నా కుమారుని విషయంలో అతడు కొంచెం అతిగా ప్రవర్తించడం నాకు బాధ కలిగించింది.

తనకు కలిగిన పరాభవానికి కుర్రవాడు అర్హుడేమో అని మీరు నన్నడుగవచ్చు. అవును, యథార్థంగా కుర్రవాడు అలాంటి పరాభవ శిక్షకు తగిన విధంగానే ప్రవర్తించాడు. అయినా ఆ ఉద్యోగి ఆవిధంగా ప్రవర్తించి ఉండవలసినది కాదు. తగిన స్వరంతో ముఖకవళికలతో అతని పొరపాటును ప్రేమతో సవరించే ప్రయత్నం చేసివుంటే నాకు అభ్యంతరం ఉండేది కాదు. నా కుమారుని విషయంలో ఆ ఉద్యోగి కోపంగాను, అసహనంగాను ప్రవర్తించిన తీరు నన్ను కలవర పరచింది. విశ్వాసులమైన మనందరం దేవుని ఆస్తి. మన విషయం శ్రద్ధ వహిస్తాడు గాని, ఇతరులు మనలను నిరసించడం సహించడు.

మత్తయి **18:6**వ వచనంలో "ఈ చిన్నవారిలో ఒకనిని" అభ్యంతరపరచువాడెవడో వాడు మెడకు పెద్ద తిరుగటిరాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రంలో ముంచివేయబడుట వానికి మేలు అని యేసు స్వయంగా చెప్పాడు. ఈ ఉదాహరణ ఒక చిన్నబిడ్డను గురించి మాత్రమే చెప్పబడినా దానిని విస్తృతపరచి దేవుని బిడ్డయని మనం చెప్పుకోవచ్చు.

తోటివారితో మంచి సంభాషణలతో మాట్లాడటానికి నిర్ణయం తీసుకో. కఠినం కానట్టి మృధువైన హెచ్చరికలతో వారి ఓదార్పు వారిని గూర్చి సదుద్దేశం కలిగివుండు. వారిని గౌరవించు. అసహనంగా ప్రవర్తించకు. నీ పని దినము నీకు చికాకు కలిగించినా, ఆరోజు నీకు కీడు కలిగినా దాని ప్రభావం పరులమీద మోపకు. ప్రతివ్యక్తియొక్క విలువను గుర్తించు. దేవునివలె ఉండు. నరులను పూజించే వానిగా ఉండకు. పక్షపాతం చూపకు (అ.కా. **10:34**). పై విషయాలు మనస్సులో పెట్టుకొని పరిశుద్ధాత్ముడు దుఃఖపడేలాగున ప్రవర్తించకు.

# 12

# పరిశుద్ధాత్ముని ఆర్పకుడి

(పరిశుద్ధ) ఆత్మను ఆర్పివేయకుడి (అణచివేయుట, తగ్గించుట) (1 థెస్స 5:19)

పై వాక్యము పరిశుద్ధాత్మను ఆర్పివేయవలదని, అణచివేయవలదని, తగ్గించవలదని తెలుపుతుంది. ఆర్పివేయడమంటే "పూర్తిగా తొలగించడం". నిప్పును ఆర్పివేయటమంటే మంటపై నీరు, ఇసుక, మట్టి, బూడిద వంటి వాటిని చల్లి మంటరాకుండా అగ్నిలేకుండా చేయడం. మరి పరిశుద్ధాత్ముని ఆర్పనీయకూడదు; బదులుగా ఆ శక్తిని వృద్ధిచేయడానికి మన శక్తివంచన లేకుండా కృషిచేసి మన జీవితాలలోనికి ఆ పరిశుద్ధాత్మను ప్రవహించేవిధంగా చేయాలి.

మన జీవితాలలో వ్యక్తిగతంగా మనం ఈ పరిశుద్ధాత్మను వృద్ధిచేయడానికి, మనలో ప్రవహింపచేయడానికి చేయవలసినది ఏమిటి? **1** థెస్సలోనీకయులకు **5**వ అధ్యాయము ఈ విషయం మీద సమగ్రమైన వివరణనిచ్చింది.

**12**వ వచనం చూడండి ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధిచెప్పువారిని మన్ననచేసి వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని ఉన్నది గదా! ఈ వాక్యము సంఘనాయకులను ఉద్దేశించి చెప్పబడినట్లుండినా మనతోటి పనివారు అందరు ఈ పరిధిలోనికి వస్తారు. యేసుకు అది ఇష్టము.

**13, 14**వ వచనాలు మనం సమాధానములో నిలిచి దారితప్పుతున్న వారిని దారికి మళ్లించి అందరితోను మన ఆవేశాన్ని నిగ్రహించుకుంటూ సహనం కలిగిన ప్రవర్తనతో ఉండాలని సూచిస్తున్నది.

**15**వ వచనం ఎవరికిని కీడుకు ప్రతికీడు చేయక అందరియెడల కరుణాహృదయం కలిగి ఒకరికొకరు మంచినే చేసుకుంటూ మనతో మెలిగే ప్రతిఒక్కరికీ ఆ మంచిని పంచుతూ ఉండమంటుంది.

**16** నుండి **20** వ వచనం వరకు మనం విశ్వాసంలో ఆనందిస్తూ ఉల్లాసహృదయం కలిగి నిరంతర ప్రార్థనలో మునిగి పరిస్థితులెలాంటివైనా మనకు కలుగజేసిన సమస్తమును బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తూ ఈవులను, ప్రవక్తల వచనాలను తిరస్కరించక, ఆజ్ఞలను నిరసించక సలహాలివ్వక, హెచ్చరికలు మన్నించుచు జీవించాలి అని చెప్పబడింది.

పరిశుద్ధాత్ముని ప్రోక్షణ మన అంతరంగంలో హెచ్చుదల, తగ్గుదల, ప్రమాణం, మన నడతలపై ఆధారపడివుంటుంది.

## వైఖరి ఉద్దేశ్యాలను నిర్ణయిస్తుంది

నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నింటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము (సామెతలు **4:23**).

ప్రవర్తన ప్రాముఖ్యమైనది. అది మన క్రియలను, నడత విధానాన్ని ప్రస్ఫుటపరుస్తుంది. ప్రవర్తన మన శీలానికి లోబడివుంటే శీలం మన ఆలోచనలతో ప్రారంభమవుతుంది.

ఎవరో అంటే విన్నాను "ఆలోచనలు విత్తు, క్రియను కోసుకో. క్రియను విత్తు, అలవాట్లు కోసుకో, అలవాట్లు విత్తు, శీలాన్ని కోసుకో, శీలాన్ని విత్తు భవిష్యత్తును కోసుకో".

భావిని నిర్ణయించేది, నిర్దేశించేది జీవితం. మనమెవరమో ఎట్టివారమో తెలిపేది శీలం. అలవాట్లు శీలంచేత నిర్దేశించబడేవి. మన అదృష్టం అంటే అదే. జీవితం నిర్దేశించేది మన ఆలోచనలనుండే పుట్టుకు వస్తాయి. అక్కడే మన జీవన గమనం ప్రారంభమవుతుంది. అందుకే బైబిలు చెప్తుంది మీరు ఈలోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమైయున్న దేవుని చిత్తమేదో పరిశీలించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరం పొందుడి (రోమా **12:2**). అదే విషయం ఎఫెసీ **4:23**వ వచనంలో మీ ప్రాచీన స్వభావం వదులుకుని మీ చిత్తవృత్తి నూతనపరచబడాలి అని చెప్పబడింది. దేవుని వాక్యానికి బద్దులమైన మంచి విద్యార్థులం మనము. విద్యార్జనతో ఆలోచనా విధానాన్ని వృద్ధిచేసుకోవాలి. అది పూర్తిగా మన జీవితరేఖను మారుస్తుంది.

ఆలోచనా ధోరణి, ప్రవర్తన సక్రమమైనది కాకపోతే వెగటుతనం, కోపం, క్షమించలేకపోవడం, వ్యతిరేకభావాలు, అగౌరవం, పగ, మెచ్చుకోలుస్వభావం లేకపోవుట వంటి దుర్గుణాలే వంటబట్టేవి. సత్ప్రవర్తన కలిగినవారిలో పరిశుద్ధాత్మ నిత్యము ప్రవహిస్తూ ఉంటుంది.

నిత్యము మీ ప్రవర్తనను పరిశీలించుకుంటూ ఉండు. సామెతలు **4:23**వ వచనంలో చెప్పినట్లు నీ హృదయాన్ని భద్రంగా ఉంచుకో. ప్రవర్తనను మార్చుకోలేమేమోనన్న మీమాంస వద్దు. ఆలోచనా విధానం మారితే ప్రవర్తన మారుతుంది.

అనేకులు తమ ఆలోచనలను అమలు చేయలేమని నమ్మి మోసపోతారు. కాని ఆలోచనలు మన స్వయం నిర్ణయాలు. వేటిని గూర్చి ఆలోచిస్తున్నామని నిర్ణయం చేసేది మనమే. ఆ నిర్ణయం నిర్ధారించుకో గలిగితే ఆ తప్పు ప్రవర్తన మూలం తెలుస్తుంది.

మన అంతరంగాలనెప్పుడూ దుష్టాలోచనలతో నింపే ప్రయత్నం చేయడం సాతాను పని. అయితే వాటన్నిటినీ స్వీకరించక నిరోధించే శక్తి మనకున్నది. ఎవరో ఉచితంగా ఇచ్చారు గదా అని ఒక చెంచాడు విషం మనం తీసుకోము. విషం మ్రింగకూడదు అన్న వివేకం మనకున్నప్పుడు సాతాను విషంతో మన మనస్సును నింపే ప్రయత్నాలను ఎందుకు ఎదుర్కోలేము? మన ప్రవర్తనను చివరికి మన జీవితాలపైన స్వారీ చేసే అవకాశం మనం అపవాదికి ఎందుకివ్వాలి?

మనస్సే యుద్ధరంగం అనే శక్తివంతమైన విషయం గల పుస్తకం వ్రాశాను ఇది వరకు. అది చదివి ఉండకపోతే చదవమని నా సలహా.

## ఉపరితలం పరిధిదాటి దృష్టిసారించు

> క్రీస్తు మిమ్మును ప్రేమించి పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అర్పించుకొనెను (ఎఫెసీ **5:2**).

ఒకరియెడల ఒకరు గౌరవభావంతో సంతోషంతో కలసి మెలసి ప్రేమలో నడవాలని ఉపదేశించ బడ్డాము. ఒకరియెడల ఔన్నత్యమైన గౌరవం ఆనందం కలిగివుండాలంటే ముందుగా ఒకరినొకరు తెలుసుకోవడం ప్రేమకు పునాది.

ఏ వ్యక్తి అంతరంగాన్నైనా ఉపరితల పరిధిదాటి ప్రవేశించి పరిశోధించుటయనునది ఒక తపస్సు. శరీర సంబంధులమైనప్పుడు శరీర స్థితిగతులకనుగుణంగా తొందరపడి తీర్పుచెప్పే ప్రయత్నం చేస్తాము. ఇది శోధనాభరితమైన ఆచరణ గనుక ప్రభువు దీనిని నిరసిస్తాడు.

> వెలిచూపునుబట్టి తీర్పు తీర్చక (కృత్రిమమైన పైకి కనపడే స్థితి) న్యాయమైన తీర్పు తీర్చుడి (యోహాను **7:24**).
>
> కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చువరకు, దేనినిగూర్చియు తీర్పు తీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలుపరచునప్పుడు, ప్రతివానికిని తగిన మెప్పు దేవునివలన కలుగును (**1** కొరింథీ **4:5**).

ఉన్నఫళాన తీర్పుచెప్పే ప్రయత్నం నాది. అనేక పర్యాయాలు ఈ విషయంపైన దేవునిచేత మందలింపబడ్డాను. కంటికి కనిపించే విషయాల ఆధారంగా త్వరపడి తీర్పుచేయడం ఎంత తప్పో కాలక్రమములో నాకు తెలిసివచ్చింది.

ఏ వ్యక్తికైనా న్యాయం చెప్పేముందు అతని వ్యక్తిత్వాన్ని ముందుగా అంచనా వేయాలి. ఇదే పేతురు **3:4**లో అంతరంగ స్వభావంగా పేర్కొనబడింది.

లేకపోయినట్లయితే ఈ రెండు విధానాల్లో ఏదో ఒక తప్పు దొర్లుతుంది. **1.** వారు కానట్టి వ్యక్తిత్వం చూచి అంగీకరించి నిర్ణయం చేయడం. **2.** ఒక వ్యక్తి అంతరంగ పురుషుడు మహోన్నతుడైనా బాహ్యస్థితిని బట్టి వారి వ్యక్తిత్వాన్ని అంగీకరించక నిరసించడం.

మన అందరికీ వింత ప్రవర్తనలు, అనుచిత నడతలు, వివిధ విధాలైన స్పందనలు, ఇతరులు సులభంగా అర్థం చేసుకోలేని మాటలు సాధారణములు. దేవుడు ఎప్పటికీ బాహ్యప్రవర్తనను బట్టి, బాహ్యసౌందర్యాన్ని బట్టి తీర్పు తీర్చడు. మనము అనుసరించవలసిన తీరు.

దావీదు నరులచేత ఎప్పటికీ రాజుగా నియమించబడేవాడు కాదు. ఎందుకంటే ఆయన స్వంత కుటుంబీకులకే ఆయనంటే ఏహ్యభావం. అతనిని వారు కనీసం ఎంపికక్రియలో చేర్చలేదు కూడాను (**1 సమూ 16:1-3**). దేవుడు దావీదు హృదయాన్ని పరిశీలించాడు. అతనిలోని ఆరాధనా భావాన్ని గుర్తించాడు. దేవునియెడల తనకు గల భక్తిని చూశాడు. ప్రభువు హస్తం ద్వారా మలచబడిన హృదయం తేలికగా ఉండే స్వభావం గల వ్యక్తిగా తనను తాను దృష్టించుకొని నిరూపించుకొనిన వ్యక్తిగా దావీదును గమనించాడు దేవుడు. ఈ గుణాలు గల వ్యక్తికోసమే దేవుడు వెదికాడు.

అప్పుడప్పుడు పాచిపట్టిన మురికి శిలలను గురించి ఆలోచిస్తూంటారు. బయటకు అసహ్యంగా రూపులేనివిధంగా కనిపించే ఆ శిలల అంతర్భాగంలో అరుదైన రంగులుగల సౌమ్య పదార్థం ఉంది. లోపల విలువైన వజ్రతుల్యమైన పదార్థం ఉన్న పైకి అసహ్యంగా, ముడతగా, గరుకుగా కనిపిస్తాయి.

ఆ రాళ్ల లాగానే కరుకుగా, వికారంగా బయట చిల్లులుపట్టినట్లుగా ఉంటాము. ఆయన మనలో అమూల్య పదార్థాలు కూర్చినట్లు బంగారు కళలకోసం త్రవ్వకాలు సాగించే, బంగారు అన్వేషకునికి తానెంతో సహనంగా పనిచేయాలని తెలిసినట్లే పరిశుద్ధాత్ముని చేత మన అంతరంగ శోధన జయించి త్రవ్వి, మనలోని నిక్షిప్తసుగుణాలను వెలికితీయించాలని దేవునికి తెలుసు.

ఇతరులలోనికి మనం దేనినైతే విత్తుతామో ఆ ఫలాలనేమనం కోస్తాము. మనం తొందరపాటుగల కఠిన నిర్ణయాలు విత్తితే ఖచ్చితంగా మనకు లభించేవి అవే. మనయెడల ఇతరులు నిర్ణయాలు తీసుకోవడం మనకు ఇష్టం ఉండదు. ప్రజలు మనలను కేవలం ఒక్క కంటి చూపుతో మన అంతరంగాలలో వ్యక్తిత్వాన్ని బేరీజు వేయకుండా చేసే నిర్ణయాలు మనకు హర్షణీయం కాదు. మత్తయి **7:12**లో చెప్పబడినట్లు ఇతరులు మనకు ఏమి చేయాలని మనము కోరుతామో మనం కూడా అదే వారికి చేయాలి.

# ఘర్షణ తప్పించుకో

> **కక్షచేతనైనను (నియమ నిబంధనలు లేని స్వార్ధపూరితమైన ఘర్షణలకు తావిచ్చే ప్రక్రియ) వృథాతియము చేతనైనను) (మోసకరమైన... క్రియలకు) ఏమియు చేయక (ఆలోచనలకు స్పందించక), వినయమైన మనస్సుగలవారై (నలిగి వంగిన ఆత్మతో) యొకనినొకడు తనకంటె యోగ్యుడని (తనకంటే...కట్టబెట్టి) యెంచుచు...ఫిలిప్పీ 2:3**

**2** తిమోతి **2:24**వ వచనంలో పౌలు చెప్పినట్లు ప్రభువు సేవకులు ఘర్షణకు తావీయరాదు అంటూ తగాదా కోరులుగా ఉండవద్దన్నాడు. అయితే వారు కరుణాపూరితులై అందరియెడల మంచిగా ఉండాలి. అంటే సమాధానకర్తలు ఇతరులను నొప్పించని వారునైయుండాలి.

అనేక క్రైస్తవ గృహాలలోను చర్చిలలోను ఈ ఘర్షణలు కనిపిస్తూనే ఉంటాయి. ఘర్షణ బాప్తిస్మాత్మను చంపుతుంది. పరిశుద్ధాత్మ ప్రవాహాన్ని నిరోధిస్తుంది. ఆత్మ శక్తిని ఆర్పుతుంది. బాప్తిస్మం లేని చోట బాంధవ్యాలు తెగిపోతాయి. ఈ సంగతి సాతానుకు తెలుసు. కనుకనే వాడు ఎక్కడ అవకాశం ఉంటుందో అక్కడ ఈ ఘర్షణలు ప్రోత్సహించబడతాయి. ఘర్షణలో పాల్పడని దానిని నిరాకరించే జీవితాలే దేవునికి ఇష్టం. ఆయనకవి తృప్తినిస్తాయి. దానిని నిరోధించటానికి ఎదుర్కొనటానికి మనము ప్రయత్నించడం ఆయనకు మరీ ఇష్టం.

> అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండా ఎవడును ప్రభువును చూడడు. మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవర పరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు, ఒక పూట కూటి కొరకు జ్యేష్టత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను వ్యభిచారియైనను ఉండునేమో అనియు, జాగ్రత్తగా చూచుకొనుడి (హెబ్రీ **12:14-15**)

పై వాక్యము యొక్క భావాన్ని గమనిస్తే ప్రయత్నం అనునది సదాలోచనలు, సత్ప్రవర్తనలు కూడా కలిగించటానికి వర్తిస్తుంది. ఒకరినొకరు కనిపెట్టుకొనియుండి, ఒకరితో నొకరు సహకరించుకుంటూ సమాధానాన్ని హరించు క్రియలకు దూరంగా ఉండమని ఈ వాక్యము ద్వారా హెచ్చరించబడుతున్నాము. కోప ప్రదర్శనలు, మనో వేదనలు, కలిగించే క్రియలు అసహ్యత మున్నగు క్రియలు ఘర్షణ కారకులు, శోధనలు కలిగించేవి కనుక వాటిని విడనాడాలి. అనేకులు ఘర్షణ కారణంగా కలుషితులవుతారని అప్రతిష్ట కలిగించే మురికికి లోనవుతారని బైబిలు

చెప్పేది మీ దృష్టికి తేవాలి. ఆ కారణం చేత (ఘర్షణఫలం) ఎక్కడ తలెత్తినా అణచివేయడం మనబాధ్యత. ఈ ఘర్షణ అనునది అది తాకే ప్రతిదాన్ని అపవిత్రం చేసి, రోగగ్రస్తం చేస్తుంది.

మన హృదయవాంఛలు నెరవేరే నిమిత్తము దేవుని యెడల విశ్వాసం లేకపోతే ఈ ఘర్షణ క్రియ మనలో ప్రారంభమవుతుంది. ఓ మారు నేను, డేవిడ్ కొనుగోళ్ల నిమిత్తం ఒక దుకాణానికి వెళ్లినప్పుడు నేను కొనాలనుకున్న ఒక పటం చూశానక్కడ. అది మాకు అవసరమైనదిగా డేవిడ్ భావించలేదు. నేను నిశ్శబ్ద యుద్ధం ప్రకటించాను. కోపం అధికమై మాటా పలుకూ లేకుండా నిశ్శబ్ధమై పోయాను.

ఏమిటి, బాగానే ఉన్నావా? అన్నారాయన.

అవును, బాగానే ఉన్నాను, చాలా బాగున్నాను. అంతా బాగుంది. అది నా పెదవులు నవ్వుతున్నా, కండ్లు సంతృప్తిని ప్రకటించని స్థితి అది, మనసులో అనుకున్నాను - *ఎప్పుడూ నీవు చెప్పిందే నేను విని ఆచరించాలన్నట్లుగా ఆలోచిస్తావు. నా చిత్తానికి నన్ను వదిలేసి నేను చేయదలచుకున్నది ఎందుకుచేసుకోనివ్వవు? నేను చేసేదేమిటో నాకు తెలియదన్నట్లుగా ప్రవర్తిస్తావు. నీ ఇష్టప్రకారం గోల్ఫ్ ఆడుకోడానికి నీవెళ్లడం లేదా? నాకు కావలసిన పటం నన్నెందుకు కొనుక్కోనివ్వవు? లేదు లేదు లేదు.*

దుకాణంలో అటుఇటు తిరుగుతున్నంతసేపు ఇలా గొణుక్కుంటూనే ఉన్నాను. డేవిడ్ మనస్సు మార్చాలని ప్రయత్నిస్తూనే ఉన్నాను. ప్రశాంతంగా నిర్లక్ష్య వైఖరితోనే ఉన్న డేవిడ్‌ను నాతో తగాదా పడకుండా నాకోరికను మన్నించేటట్లు చేయగలననే నమ్మకం నాది. ఇది దైవచిత్తానికి వ్యతిరేకమైన చర్య అని అర్థం చేసుకునే స్థితికి నేను ఎదగలేదేమో. నాకు కావలసింది సాధించాలనే తపన ఘర్షణకు దారితీస్తుందని తెలిసింది. అది ఏవిధమైన తృప్తిని ఇవ్వదు.

కాని ఆరోజు లొంగిపోవడానికి ఒత్తిడి చేశాను ఆ దుకాణం దగ్గరే ఆగి ఆ పటం కొనాలని. డేవిడ్ శాంతికాముకుడు కావడం చేత "పద పద వెళ్లి ఆ పటం కొందాము అన్నాడు".

"లేదు, లేదు ఇప్పుడు నాకు ఆ పటం అక్కరలేదు" అన్నాను.

"పద, నీవు ఆ పటం తీసుకుంటున్నావు. అది నీకివ్వాలని నా కోరిక. తీసుకో. నీవు తీసుకోవడం నాకిష్టం అన్నాడాయన".

పటం తీసుకొనివెళ్లి ఇంట్లో పెట్టాను. పరిశుద్ధాత్ముడన్నాడు "చూశావా, గెలిచాననుకుంటున్నావు కదూ, పటమైతే నీకు దక్కింది. అయినా నీవు లేనిదానివే. ఎందుకంటే నీవు నా ఇష్టప్రకారం చేయలేదు గనుక" అన్నాడు.

ఉద్యోగంచేసేచోటగాని ఇరుగు పొరుగు వారితో ఉన్నప్పుడుగాని, బంధువర్గం మధ్యగాని, స్వంత కుటుంబంలోగాని, చర్చిలోగాని, చివరకు దేవునికి మనకు మధ్యగాని ఘర్షణ

ఆమోదయోగ్యం కాదు. దేవుడు మనతో ఎన్నడు ఘర్షణ పడడు. కొన్నిసార్లు ఆయనతో మనమే ఘర్షణ పడతాము. అది సరికాదు. అయినా అలా జరిగిపోతుందంతే.

మనతో మనం ఘర్షణ పడటం అన్న విషయాన్ని ప్రస్తావించకపోతే నేనేదో వదలి వేసినట్లు కొందరు తమకై తాముగా కూడా సరిగా ఉండలేరు. నిన్ను నీవు సరిచేసుకోలేకపోతే జీవితాంతం నరకప్రాయం అవుతుంది. నీలోనుండి నిన్ను తరిమివేయలేని వ్యక్తివి నీవు. నీవు ఎక్కడికి వెళ్లినా నీవెంట నీవు ఉంటూనే ఉంటావు. నీతో నీవే సక్రమంగా ఉండలేకపోతే ఇతరులతో ఉండలేవు.

చర్చిలో ఘర్షణ వాతావరణం ఉంటే చర్చిలోను, సభ్యులందరికీ ఈ జబ్బు వ్యాపిస్తుంది. నేనొక చర్చి పతనం కావడం చూశాను. అలా జరుగవలసిన పని కాదది. అయితే ఘర్షణ ప్రభావాన్నంతటిలో ఈ అనుభవం నేర్పింది నాకు. అన్ని విధాలలో ఇలాంటి స్థితిని దరిచేరనీయకూడదని అర్థమైంది.

> ధర్మశాస్త్రమంతయు (మానవసంబంధమైనది)–నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది. అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించినయెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోవుదురేమో చూచుకొనుడి. నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు (గలతీ **5:14–16**).

పరిశుద్ధాత్మ ఎల్లప్పుడు మనలను శాంతిలోనికి నడిపిస్తాడు. ఒక్కొక్క దశలో వ్యతిరేకదిశలో నడిపించినట్లున్నా అది చివరకు మనలను సమాధానంతో నింపడానికే.

మనం పరిశుద్ధాత్మ చేత నడపబడాలి. మనం మనుష్యులను ప్రేమించాలి. వారిని వ్యర్థమైన మాటలతోను, తప్పు నిర్ణయాలతోను తినివేయరాదు. అలాంటి ప్రవర్తన దైవవ్యతిరేకమైనది. మన జీవితంలోని ఆత్మను అది ఆర్పివేయును. మరి మనకు ఆత్మ రగలడానికి మనలో ప్రవహించడానికి అతని శక్తి మనకవసరం. ఆర్పబడటానికి కాదు.

## ప్రవచనాలను హీనపరచకు

> ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి (ప్రవచన ప్రకటనలను నిరసించక అంతరంగ ప్రబోధాలను నిరసించక) (1 థెస్స. **5:20**).

**1** థెస్స **5:19** కి పొడిగింపుగా పరిశుద్ధాత్మను ఆర్పివేయకుడి, ప్రవచనాలను నిర్లక్ష్యం చేయరాదన్న మరో సూచన. ఈ మాట ఆదిమ గ్రంథాలలో ఏమని చెప్పబడిందో చూద్దాం.

వైన్ డిక్షనరీలో ప్రవచనము అన్న గ్రీకు పదభావం "దేవుని యొక్క చిత్తాన్ని సలహాలను గూర్చి ముందుగానే చెప్పబడేది". ఈవులను ఆచరణలో పెట్టుట అని ఉదహరించబడింది.

వైన్ ఇంకా ఇలా అన్నాడు "పాత నిబంధన గ్రంథ ములోని ప్రవచనాలు భవిష్యత్తులో జరుగుటకు సాధ్యమైనవని చెప్పినవే అయినా ప్రవచనమునునది భావిలో ఖచ్చితంగా జరుగుతుంది అని చెప్పేది కాదు. సాధారణార్థానికి బోధపడని ఒక ప్రకటన మాత్రమే. దేవుని చిత్తాన్ని తెలియపరచే మాట భూత భవిష్యత్ వర్తమాన కాలాల్లో ఎప్పుడైనా జరుగవచ్చునని చెప్పే మాట".

క్రొత్త నిబంధన గ్రంథములో అయితే దేవుడు మనుష్యులకు ప్రవచకుడినే ఇచ్చాడు. ఇది ఆయన ఇచ్చిన వరాల్లో ఒకటి. వైన్ చెప్పేది "ఈ ప్రవచకుల పరిచర్య ఉద్దేశం మెరుగుపరచుట, ఓదార్చుట, విశ్వాసులను ప్రోత్సహించుట, వీటి ప్రభావం అవిశ్వాసులకు మానవుని అంతరంగ రహస్యాలు దేవునికి తెలుసునని, పాపాన్ని శిక్షించి, ఆరాధనా భావాన్ని పెంపొందిస్తాడని తెలియ పరచడమే.

పాత నిబంధన ప్రవక్తలు దేవునినోరు. వారి ద్వారా దేవుడు మనుష్యులతో మాట్లాడాడు. రాజులు కూడా ప్రవక్తల మాటలకు విలువనిచ్చేవారు. అలాగునే విలువనివ్వని సందర్భాల్లో రాజ్యాలు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. కొందరు క్రూరపాలకులు ప్రవక్తల మాటలను లెక్కించేవారు కారు. వారి రాజ్యాలు పతనమై నాశనం సంభవించి రాజ్యములోనికి దుష్టశక్తుల ప్రవేశానికి మార్గం కల్పించేవి.

నవీన యుగంలోను ప్రవక్తలున్నారు. ఈ ప్రవచనాలు చెప్తున్నామని చెప్పుకునే వారంతా ప్రవక్తల జాబితాలోనికి రారు. **1** కొరింథీ **12:10.** "దేవుని ఉద్దేశాన్ని తెలియపరచేది" అని ఈ ప్రవచనం అన్నమాట నిర్వచించబడింది. దైవవాక్యాన్ని ప్రబోధించినవారు శుద్ధి స్నానం పొందిన వారుగా తమ బోధనలలో ప్రవచనాలు చొప్పిస్తూ ఉంటారు. దేవుని యొక్క ఇష్టాన్ని, ఉద్దేశాన్ని అనువదిస్తూ భవిష్యత్తును బోధిస్తారు.

దేవునినుండి తమకు లభించే మాటలు ఎవరినీ ప్రవక్తగా మార్చదు. కొందరు మేము ప్రవక్తలమని చెప్పుకునే వారున్నారు. వాస్తవంగా కాదు. ప్రజల జీవన విధానాన్ని వారు నిర్దేశిస్తారు. తప్పుడు ప్రవచనాలు చెప్తూ వారి స్వంతదైన శైలిలో భవిష్యత్తును చెప్పేదానిని వారది దేవుని విధానంగా బుకాయిస్తారు. అమాయకులు, స్పష్టత నెరుగనివారు అయిన జనులను వీరు తికమక పరుస్తారు. ఈ తప్పుడు ప్రవక్తల బోధల కారణాల వలన గాడితప్పిన క్రైస్తవులెందరో ఉన్నారు. **1** యోహాను **4:1**లో "ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవి కావో పరీక్షించుడి"అని **1** థెస్స **5:21**లో "సమస్తమును పరీక్షించి మేలైన దానిని

చేపట్టుడి" అని చెప్పబడింది. ఎవరో ఏదో చెప్పారని ప్రతిదీ నమ్మకండి. వారి బోధనా విధానం, పరిచర్య ఉద్దేశ్యం దేవునికి అంగీకారమా కాదా అని నిర్ధారించుకోవాలి.

ప్రవచనాలను నిరసిస్తే పరిశుద్ధాత్మ నశిస్తుందని బైబిలు చెప్పడంతో ఉద్దేశమేమిటి?

ఒకటి దేవుని వాక్యబోధనలు మనము తప్పక వినవలసిందే. పరిశుద్ధాత్మ మనకు చేయాలనుకున్న దానిని నిరోధించడమవుతుంది. పూర్తిగా ఆత్మను ఆర్పివేయడమే అవుతుంది. దేవుని మాట లేకుండా మనం ఆత్మీయంగా ఎదగడం కుదిరేపనికాదు. మన శరీరాలకు ఆహారం ఎంత అవసరమో ఆత్మ ఉద్ధారణకు ఆయన వాక్యం అంత అవసరం. మన ఆరోగ్య పెంపుదలకు ఈ రెండు అతి ముఖ్యమైనవే.

రెండవది ప్రవచనవరాలు, అలాగే ఏ ఆత్మీయ ఈవులనైనా విమర్శనాత్మకమైన తీర్పులు ఇస్తే వ్యతిరేక భావాలను ప్రదర్శించే ప్రవర్తనలతో కించపరచరాదు. పురుషులే గాని, స్త్రీలే గానీ వారి ద్వారా దేవుడు జరపతలపెట్టిన కార్యక్రమాలను మనం గౌరవించాలి. ఈవులను శుద్ధాంతరంగముతో అభివృద్ధిపరుస్తూ వాటిని మనలో ప్రవహింప చేస్తున్నవారిని గౌరవించాలి. మనం వృద్ధిచెంది పరిణతి పొందటానికి పరిశుద్ధాత్ముడు వారికి, మనకు పంచే నిమిత్తం ఆ వరాలనిచ్చాడు.

## ఒక ప్రత్యేక మానవజాతిని దేవుడు వినియోగించుకుంటాడు

> మనమందరము విశ్వాసవిషయంలోను దేవునికుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను (సంపూర్ణమైనది, సమగ్రమైనది) ఏకత్వముపొంది, సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, (క్రీస్తుయొక్క పరిశుద్ధత ఎత్తుకు మన వ్యక్తిత్వం ఎదిగే వరకు) ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు (ఆయనచేత నిర్దేశించబడినవారు) సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము (చర్చి, సంఘము) క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను (ప్రేరణ పొందిన బోధకులు), కొందరిని సువార్తికులనుగాను (సువార్త బోధకులు, దూర ప్రాంతమునకు వెళ్లి ప్రచురించేవారుగాను, కొందరిని కాపరులను (ఆయన మందను కాపాడే పాస్టర్లు), గాను, ఉపదేశకులుగాను నియమించెను. (ఎఫెసీ **4:11–13**)

నాకివ్వబడిన బోధనా వరము నాకు ఒక గొప్ప ఆశీర్వాదము. ఇతర ప్రజల ప్రయోజనార్థమే వాస్తవంగా దేవుని చేత నాకు అనుగ్రహించబడింది. కొంతమంది ప్రజలు దేవుని యెడల విశ్వాసంలేని కారణం వలనో ఆయన నన్ను పిలిచాడనునది నమ్మకం లేకనో, వారి స్వకీయ

కారణాల వలనో నేనంటే ఇష్టపడరు. వారా విధంగా ప్రవర్తిస్తున్నారంటే దేవుడు వారి జీవితాలను వెలిగించటానికి నన్ను సాధనంగా ఉపయోగించుకుంటున్నాడని తెలియకపోవడం ద్వారా పరిశుద్ధాత్మను ఆర్పివేస్తున్నారు.

పరిచారకులందరికి దాదాపుగా ఈ స్థితి ఉంది. దైవసేవకులను హృదయపూర్వకంగా ఆహ్వానించి వారినుండి పొందదగినది పొందేవారు కొందరైతే, దీనికి పూర్తిగా ఉన్నత స్థితిలో ఉంటారు మరికొందరు. వివిధరకాలైన ప్రజలను దేవుడు ఉపయోగించుకుంటాడు గనుక మనము ఆ అనేకుల నుండి తగినది పొందవలసి ఉంటుంది. దేవుడు ఉపయోగించుతున్న పాత్రలను అదేపనిగా చూడనక్కరలేదు. పాత్రయొక్క బాహ్యస్థితి నచ్చనప్పుడు దానిలోని పదార్థాన్ని విసర్జిస్తుంటాము.

పదివేల డాలర్లు ఒకరు మీ పేర బ్యాంకులో వేస్తే తెచ్చుకోడానికి వెళ్లి బ్యాంకు యొక్క బిల్డింగు మీకు నచ్చకపోతే లోనికివెళ్లడానికి మీ డబ్బు తీసుకోడానికి నిరాకరిస్తావా? ఇది అజ్ఞానస్థితి. దారిద్ర్యం వెంటాడుతుంటే ఇలాగే జరుగుతుంది. కొన్నిసార్లు మనకు సంభవిస్తున్న సమస్యలు, ఆపదలు ప్రభువు మనకు అందించే సహాయాన్ని అందుకోడం ఇష్టం లేకపోతే వాటిని బయటపెట్టక మనలోనే అణచివేసుకుంటాము. మనకివ్వబడే సహకారం యథార్థమైనదా కాదా అన్నది నిర్ధారించుకోకుండానే నిరాకరిస్తాము.

కొన్నిసార్లు మనము మన సమస్యలను బంధకాలను దాచుకుంటామే కాని దేవుని సహాయముకొరకు అనుమతించము. ఖచ్చితమైన దానికొరకు పరిశీలించకుండ వ్యతిరేకమైనదిగా తిరస్కరిస్తూ ఉంటాము.

కొందరైతే తమకు లభించినదేదో పరిశీలించకుండానే మొత్తం అలాగే మ్రింగివేస్తుంటారు. కొందరు ప్రతిదీ నిశితంగా పరిశీలించి ఇచ్చేవారు నమ్మదగినవారా, కాదా అన్నది ముందుగానే నిర్ణయించుకుంటారు. దీనితో సమస్య ఏదంటే తాము విశ్వసించింది, విశ్వసించి స్వీకరించింది వారికి ఎలాంటి ఉపయోగాన్నివ్వదు. ఇలాంటి నిష్ప్రయోజనమైనది ఇంకా ఎక్కువ మోతాదులో పొందాలనుకోడం ఎందుకు?

మార్పు కావాలని కేకలు వేసి తీరా దేవుడు దానిననుగ్రహించిన తరువాత భయం దేనికి?

నీవు స్త్రీవని తెలిసివుంటే నీ బోధలు నేను స్వీకరించేవాడిని కాదు. స్త్రీల బోధలంటే నాకసలు నమ్మకం లేదన్నారు ఒక పెద్దమనిషి. అప్పట్లో రేడియో ప్రసంగాలు చేస్తుండేదానిని. నాకంఠధ్వని కొంచెం గంభీరంగా పురుషకంఠధ్వనిలాగా ఉండేది. నేను స్త్రీ అన్న విషయం ఆయనకు తెలిసే నాటికి నాబోధల వల్ల ఆయన జీవితంలో తీవ్రమైన మార్పు వచ్చిందని ఆయనే స్వయంగా చెప్పాడు. నేను దేవునిచేత నియమించబడిన దానినే అన్న సత్యాన్ని అంగీకరించకుండా ఉండలేకపోయాడు.

పరిచర్యలోవున్న స్త్రీలను వ్యతిరేకించేవారు వారి నమ్మకాలను ఆచరణలను బైబిల్లో పౌలు చెప్పిన స్త్రీలు చర్చిలో మౌనులై ఉండాలని వారికేదైనా తెలుసుకోవాలనే అభిలాష ఉంటే తమ స్వపురుషుల ద్వారా తెలుసుకోవాలని అన్న రెండు అంశాలపైన నిలబడి ఉంటారు (**1**తిమోతి **2:11-12, 1** కొరింథీ **14:34-35** చూడండి). తరతరాలనుండి ఈ రెండు అంశాలను గురించి తప్పుడు ప్రచారం జరుగుతూనేవుంది.

చరిత్ర నిశిత పరిశీలన గ్రీకు భాషలోని ఆదిమ గ్రంథాన్ని పరిశోధించి చూస్తే ఈ రెండు అంశాలు ప్రస్తావించబడ్డ ఆనాటి కాలంలో ప్రార్థనా మందిరాలలో స్త్రీ పురుషులు వ్యతిరేక దిశల్లో కూర్చుండేవారు. ఆ కాలంలో స్త్రీలు సాధారణంగా విద్యావిహీనులు, ప్రపంచ గౌరవం గురించి తెలియనివారైయుండేవారు. పరిశుద్ధాత్మ ఫలాలు, క్రైస్తవ్యం మొగ్గతొడిగి చిగురిస్తున్న కాలమది. స్త్రీలు పురుషులు కూడా ఈ ఎదుగుదలను విచిత్రంగా చూస్తున్న రోజులని కొన్ని పరిశీలనలో తెలిసింది. సభలు సమావేశాలు జరుగుతుండగా స్త్రీల సాక్ష్యము అవసరమైతే ఒక ప్రక్కగా తన భర్తను పిలిచి చెప్పాలి. ఈ జరుగుతున్నదేది నేరుగా జరిగేది కాదు. వారి ఉనికి స్వీకరించబడేది కాదు. ఇది కొంచెం గందరగోళం. మరి ఇలాంటి స్థితిని ఎలా చక్కపరచాలన్న ప్రశ్నకు పౌలు ఇచ్చిన సమాధానమే పై రెండు అంశాలు. స్త్రీలు చర్చిలో మాట్లాడరాదు. తెలుసుకోవలసినది ఏదైనా ఉంటే ఇంటిదగ్గర భర్త ద్వారా తెలుసుకోవాలి.

స్త్రీలు ప్రార్థనాలయాల్లో మౌనంగా ఉండాలని బోధించరాదు. మగవారి మీద పెత్తనం చెలాయించరాదని పౌలు బోధించిన దైవవాక్యాలను గురించి కొందరు విద్యానిపుణులు "పురుషులు" అని భాషాంతరీకరించబడిని గ్రీకు పదం ఇతరచోట్ల "భర్త"గా చెప్పబడింది. అలాగే గ్రీకు భాషలో "స్త్రీ" (**1** తిమోతి **2:12**) అన్న పదాన్ని "భార్య" అని వాడవచ్చు. ఒక స్త్రీ తన భర్తకు బోధించకూడదు. లేదా అతనిపై పెత్తనం చెలాయించ కూడదు అని చదవబడే విధంగా ఈ వేదపాఠ్యభాగాలు భాషాంతరీకరించబడియుంటే ఏమయ్యేది. పూర్తి సందర్భాన్ని మార్చి ఉండేది కదూ.

కొంచెం లోతుగా పరిశీలించి మనకు సంబంధించిన విషయ సేకరణకు సహాయపడే అనేక బైబిలు గ్రంథాలు వివరణ గ్రంథాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వేదగ్రంథాలు భాషాంతరీకరించబడేటప్పుడు ఇతర వేదగ్రంథాలతో క్రోడీకరించబడుతూ ఉండాలి.

దేవుడు స్త్రీలన్న పదాన్ని ఉపయోగించిన అనేక సందర్భాలు బైబిల్లో ఉన్నాయి. దెబోరా అన్న ప్రవక్త్రి దేవుని ఆదేశమును స్త్రీ పురుష బేధం లేకుండా ప్రకటించింది (న్యాయా **4,5,6** అధ్యాయాలు). కడవరి దినాల్లో దేవుడు స్త్రీపురుషులందరిపైన తన పరిశుద్ధాత్మ కుమ్మరిస్తానని, ఈ ఇరువర్గాల వారు ప్రవచిస్తారని యోవేలు అన్నాడు (యోవేలు **2:28,29**). ఏ స్త్రీయైనా ఏకకాలంలో ప్రవచించడం, మౌనంగ ఉండటం అను రెండు పనులు చేయలేదు. పెంతెకొస్తు దినాన పేతురు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించాడు (అ.కా. **2:16-18** చూడండి).

పౌలు వ్రాసిన దైవిక విషయాలను లోతుగా పరిశీలించకపోతే ఏ విధంగానైనా స్త్రీలు అసలు పురుషులకు బోధ చేయనేకూడదనే భావం స్ఫురించే ప్రమాదం ఉంది. అప్పుడు వారు విద్యాబోధకులుగాగాని, ఆదివారపు బడి బోధకులుగాగాని, వాహనాలు నడపటం నేర్పేవారుగాని, డాక్టర్లు, లాయర్లు, ఏవిధమైన వృత్తులను స్వీకరించరాదు. పురుషులకు నేర్పించే ఏ వృత్తినైనా స్త్రీలు చేపట్టకూడదన్న మాట. ఇది చాలా అవివేకమైన ఆలోచనయని మనకు తెలుసు.

స్త్రీలు ఆదివారపు బడి ఉపాధ్యాయులుగా లేకపోతే అసలు ఈ చర్చి ఉనికి ఏమయ్యేదో. చర్చిలలో పురుషులు చేసే పనులకంటే స్త్రీలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని మనకు తెలుసు. స్త్రీలకన్నా ఎక్కువ కార్యక్రమాలలో పురుషులు పాల్గొనే చర్చిలను నేనెక్కడా చూడలేదు. చర్చి వ్యవహారాలలో పురుషుల సభలో పాల్గొనడం తప్ప వారికేపని ఉండదు. ప్రతివ్యవహారంలోను స్త్రీల పాలుపంపులే ఎక్కువగా ఉండటం మనకు తెలుసు. బైబిలు చెప్పేది పురుషుడే ఇంటికి ఆత్మీయ యజమాని అన్నదే యథార్థమైతే పై చెప్పిన స్త్రీల యాజమాన్య కార్యక్రమాలకు తావే ఉండదు. ఈవిధమైన బేధ భావం దేవుని దృష్టిలో ఉండదు. గలతీ **3:28**వ వచనంలో పౌలు స్వయంగా చెప్పింది. "పురుషులు, స్త్రీలు క్రీస్తులో మనందరము సమానమే". దేవుడు తన పరిచర్య నిమిత్తం ఒక పురుషుడిని ఆహ్వానించాడంటే అతని సామర్థ్యం, బోధనా పటిమ, ఆసక్తి మొదలైన గుణాలను బట్టియే గాని లింగవిచక్షణతో కాదు.

వేద వాక్యపరంగానైతే నేను నా భర్తకు లోబడి విధేయతతో ఉంటాను. ఆయన బోధకురాలిగా నన్ను నేను పరిగణించుకోను (ఎఫెసీ **5:22,** కొలొస్స **3:18**). వేలాదిసార్లు ఆయన నా బోధలు విన్నాడు. ఎంతోకొంత నానుండి నేర్చుకున్నాడు. అయినా ఎప్పటికీ నేనాయన భార్యనేగాని బోధకురాలినన్న భావం మాలో కలుగదు. వేదికమీద ఉన్నప్పుడుగాని, ఇంట్లో ఉన్నప్పుడు గాని నా స్థానమేదో నాకు తెలుసు. మీరు జాయిస్ మేయర్ గారి భర్తగారా అనడిగితే లేదు ఆమె నాభార్య అని చెప్తుంటారు. ఈవిధంగా హాస్యకరంగా తమ యాజమాన్యాన్ని, వివాహంలోను ఇంటివ్యవహారాల్లోను  నిరూపించుకుంటారాయన.

నా బోధనలు పరిచర్యలను గురించి నా ఉద్దేశమేమిటని ప్రశ్నించే పురుషులంతా పనీపాటా లేనివారుగా పరిగణిస్తాను. వ్యక్తియొక్క పరిచర్యల ఫలితాలను పరిగణించాలి గాని, దేవుని పిలుపు విషయంలో లింగవివక్షకు ప్రాధాన్యమివ్వరాదు. దేవుడు నన్ను పిలిచివుండకపోతే **1976**వ సంవత్సరం నుండి నేను చేస్తున్న పరిచర్యలు ఏవిధంగాను ఫలించి ఉండేవి కాదు.

ప్రవక్తల బోధనా వరాలను, ఆ మాటకొస్తే ఏవిధమైన వరాలనైనా తిరస్కరిస్తే పరిశుద్ధాత్మను ఆపినట్లే. వినమ్ర హృదయాలతో ఒకరికొకరు లోబడి ఉండటం, ఒకరినుండి ఒకరు పొందటం నేర్చుకొందాం.

# 13

# ఆత్మవరములు

మరియు సహోదరులారా, ఆత్మసంబంధమైన వరములను గూర్చి మీకు తెలియకుండుట నాకిష్టము లేదు. (1 కొరింథీ 12:1)

**1900** లో నుండి ఇప్పటివరకు పరిశుద్ధాత్మ కుమ్మరింపు పరంగా ఆత్మవరాలను గురించి ఎంతో గొప్పగా వ్రాయబడింది.

పరిశుద్ధాత్మ యొక్క ప్రాబల్యం గురించి ఎన్నోరీతులుగా బైబిలు మనకు వివరిస్తుంది. వాటిని గురించి తెలుసుకొనకపోడం అవివేక కార్యమని కూడా చెప్తుంది. ఈ విషయం గురించి విపులమైన సమాచారం అందుబాటులో ఉన్న అనేకులు ఈవుల విషయంలో తెలుసుకోలేని స్థితిలో ఉన్నారు. నా విషయమే తీసుకుంటే ఎన్నో సంవత్సరాలుగా నేను చర్చికి వెళ్తున్నా ఆత్మవరములకు సంబంధించిన బోధ నేను వినియుండలేదు. ఆ వరాలు నాకు అందుబాటులోనే ఉన్నవి అన్న విషయం ప్రక్కన పెడితే అసలవి ఏమిటో కూడా నాకు తెలియదు.

"కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహింపబడు అసాధారణమైన శక్తి" అనేక విధములైన అనుగ్రహింపబడిన వరములుగా ఉన్నవి. వివిధమైన వరము లున్నటప్పటికిని అన్నియు ఒక్క పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడినవి 1 కొరింథీ 12:8-10లో చూడగలము అవి:

- జ్ఞానవాక్యము
- వివేక వాక్యము
- విశ్వాస వరము
- స్వస్థతావరము
- సూచకక్రియలు

- ప్రవచనం
- ఆత్మల వివేచన
- అన్యభాషలు (నానావిధ భాషలు)
- భాషల అర్థము చెప్పుట

ఇవన్నియు మహత్తర శక్తిచే అనుగ్రహింపబడిన తలాంతులు, వరములు, గొప్పకార్యముల ద్వారా ఒక విశ్వాసి అసాధారణమైన కార్యములను జరిగించుటకు తోడ్పడును.

ప్రాముఖ్యమైన ఈవుల గూర్చి ప్రత్యేకముగా చూద్దాం.

## జ్ఞానవాక్యము

ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధివాక్యము అనుగ్రహింపబడుచున్నది. **(1 కొరింథీ 12:8)**

**1 కొరింథీ 1:30** దేవుని జ్ఞానాత్మ మూలముగా మనం యేసుక్రీస్తునందున్నట్లు తెలియజేస్తుంది. సామెతల గ్రంథకర్త జ్ఞానమును వెదకమని దానిని పొందటానికి సమస్తమైన కృషి చేయమంటున్నాడు. అందరికీ అందేవిధంగానే జ్ఞానమున్నది. పరిశుద్ధాత్మ శక్తివరంగా అందించబడే కృషిచేసే జ్ఞానబోధవేరు.

జ్ఞానం దేవుని నుండి లభ్యమయ్యేది. అనుభవం ద్వారా సంపాదించే తెలివితేటలను వృద్ధి చేసుకునే ఇంకొక రకమైన జ్ఞానమున్నది. ఇది **1 కొరింథీ 12:8**లో చెప్పబడ్డ జ్ఞానం కాదు. ఆత్మ నడిపింపుద్వారా ఏర్పడేది మాత్రమే. అది మనలో పనిచేస్తున్నప్పుడు ప్రతి వ్యక్తికీ తెలియపరచ బడుతుంది. ఏదైనా ఒక వ్యవహారాన్ని యథార్థమైన తెలివితో దేవుని పనికి ముడిపడే విధంగా.

ఒక్కోసారి మనకు తెలియకుండానే ఇవి మనకు జరుగుతుంది. మనకు సాధారణం అనిపించే విషయం ఒకటి మనం వేరేవారికి చెప్తాము. అది విన్న వారికి అప్పటికీ తామున్న స్థితిలో అది మహా జ్ఞానవంతమైన స్థితిగా కనిపిస్తుంది.

ఈ అసాధారణమైన ఈవుల ప్రదర్శన చాలా సాదాసీదాగా ఉండుటే దేవునికిష్టం. చాలామంది తమకున్న అసాధారణ శక్తుల్ని ప్రదర్శించకుండా ఉండలేరు. తాను పరిశుద్ధాత్మ ఈవిని ప్రదర్శించలేనప్పుడు దానికి ప్రత్యేక ప్రచారం చేయనక్కరలేదు. ప్రజలు మన మీద దృష్టించేలా మన ప్రవర్తన ఉండకూడదు. ఆ అవధానం క్రీస్తుపై ఉంచాలి. పరిశుద్ధాత్మ వచ్చేది యేసుప్రభువును ఘనపరచడానికి కాని మనలను కాదు.

జ్ఞానాన్ని ఎవరిపైనా బలవంతంగా రుద్దలేరు. ఎప్పుడు ఎవరికీ ఎవరిద్వారా ఈ కార్యాన్ని ఫలింపచేయాలో ఆయనకు తెలుసు.

వారు చెప్తున్న విషయాలపైన పూర్తి అవగాహన కలుగక పోయినా పసిపిల్లల మాటలు కొన్ని నాకు వివేకాన్ని కలుగజేశాయి. పరిశుద్ధాత్ముడు నాలో ప్రవచించే ప్రయత్నం చేస్తున్నాడు. అయితే ఆయన ఒక సాధనాన్ని ఎన్నుకున్నాడు నాలో ప్రవచించడానికి. తాను చెప్పేది నేను తెలుసుకోవడానికి తానెన్నుకున్న మార్గమిది.

దేవుడు సాధారణంగా ఉన్నతులైన వారిని తన కార్యకలాపాలకు ఉపయోగించుకోడు. దీనికి వ్యతిరేకంగా ఉంటుంది ఆయన నిర్ణయం. **1 కొరింథీ 27-29** తాము జ్ఞానులమని చెప్పుకునే వారు సిగ్గుపడేవిధంగా దేవుడు కొన్నిసార్లు అశక్తులు అజ్ఞానులైనవారిని తన నిమిత్తం వాడుకుంటాడు. ఏ వ్యక్తి ఆయన యెదుట తనకై తాను అతిశయపడుటకు అవకాశం కల్పింపబడుకుండునట్లుగా ఎన్నికలేనివారిని తృణీకరింపబడిన వారిని నీచులైన వారిని దేవుడేర్పాటు చేస్తాడు.

దేవుడు మనకివ్వదలచి పంపిన దానిని మనము తృణీకరిస్తాము. ఎందుకంటే ఆ వస్తువు భద్రపరచబడిన పై ఆకారం మనకు నచ్చక. పెద్దలమైన మనకు పిల్లల బోధ స్వీకరించటానికి అహం అడ్డువస్తుంది. అలాగే ఎంతోకాలం నుండి క్రైస్తవులుగా ఉంటున్న మనకు క్రొత్తగా విశ్వాసులైన వారిచ్చే సూచనలు చెవికెక్కవు. మనం ఉపాధ్యాయులమైతే విద్యార్థి బోధలు స్వీకరిస్తామా? దేవుడు మనలో ప్రవేశించటానికి తనకిష్టమైన మార్గాన్ని ఎన్నుకుంటాడు. అది ఆయన పని. మనది కాదు.

పరిశుద్ధాత్ముని అనుజ్ఞ మేరకే మనకివ్వబడిన పనితనముంటుంది. అది మనకిష్టమైన పద్ధతి కాదు (**1 కొరింథీ 12:11** చూడండి). మనకిష్టమైన వరాలనే మనము నిర్ణయించుకోదలచిన లేదా ఇవ్వబడినవి మనిష్టానికి అనుకూలంగా మలచుకో చూచినా మనం నిశ్చయంగా ఇబ్బంది పడతాము.

స్వస్థతా వరాలు ఉపయోగించడం సూచకక్రియలు చేయడం లాంటివి ఆడంబరంగా ప్రదర్శించటానికి ఇష్టపడతారు కొందరు. **1 కొరింథీ 12:7**లో మనకివ్వబడిన ప్రతి ఈవి పరిశుద్ధాత్ముని సహాయంతో ఇతరుల మేలుకొరకు సుఖం కొరకు ఉపయోగించాలి. మనలో దేవునిచేత లభింపచేయబడ్డ ఎన్నో వరాలు నిక్షిప్తమైవున్నాయి. మనం కేవలం పాత్రలము అన్న భావన మనకుంటే దానిని గుర్తించగలిగితే పరుల కొరకే మనం వాటిని ఉపయోగిస్తాము. మనకు మనమేదో గొప్పవారమనిపించుకోవాలన్న కాంక్షతో ప్రభువునుండి ఏ వరము కోరవద్దు. ఇతరుల క్షేమం కోసం మాత్రమే కోరదాము.

# వివేక వచనం

ఒకనికి ఆత్మమూలముగా బుద్ధివాక్యమును, మరియొకనికి ఆ ఆత్మ ననుసరించిన జ్ఞానవాక్యము అనుగ్రహింపబడియున్నవి **(1 కొరింథీ 12:8).**

జ్ఞానవచనం పనిచేసే విధానంలోనే వివేకవచనం కూడా పనిచేస్తుంది. వివేకం అన్న పదానికి వేలాది అర్థాలున్నా ఒక ముఖ్యమైన భావన ఉంటుంది. ఒక వ్యక్తి సాధారణమైన మార్గంలో తెలుసుకునేస్థితిలో లేనప్పుడు దేవుడు విశదపరచి చేయించేశక్తిని వివేకముని చెప్పవచ్చు.

ఇతరులను గూర్చి దేవుడప్పుడప్పుడు మనకొక వివేకమైన మాట చెప్పినప్పుడు వారి నడతలో ఏదో లోపం ఉండి వుంటుందని ఆలోచిస్తాము. లేదా వారు ఫలానా కార్యాన్ని ఒక నిర్దిష్ట పద్ధతిలో చేసివుండ వలసిందని అనుకుంటాము. అయితే ఎవరిమీద ఈ అసాధారణ వివేక స్థితిని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయకూడదు. అయితే దీనిని వినమ్రతతో తెలియజేస్తే పని దేవుడే చేస్తాడు.

నాజీవితానికి సంబంధించిన ఏదో విషయం గురించి వివేక వచనం నాభర్త నాతో చెప్పవలసిన పరిస్థితి ఒకటి వచ్చింది. అమితమైన ఆగ్రహం కలిగింది నాకు ఆయన అది చెప్పినప్పుడు. మామూలుగానే ఆయన "నీవు చేయవలసినది ఈ విషయంలో నీవు చేయి. దేవుడు చెప్పాడని నేను నమ్మిందే నేను నీకు చెప్తున్నాను" అని. నన్ను ఒప్పించే ప్రయత్నం ఆయన చేయలేదు. దేవుడు తనకు చెప్పింది ఆయన నాకు చెప్పాడంతే.

ఆ తరువాత మూడు దినాలు నా భర్త ద్వారా తాను అందించిన మాట యథార్థమని దేవుడునన్ను ఒప్పించాడు. దేవుడు చెప్పింది యథార్థం కాదేమోనని శంకించినందుకు ఎంతగానో విలపించి కన్నీరు కార్చాను.

నా భర్త ద్వారా నాకందించబడిన వివేక వచనం వలన నా జీవితంలో ఎక్కడో ఉన్న వెలితిని గుర్తించగలిగాను. ఈ విషయం గురించి నేనెంతగానో దేవునిని వెదకినా జవాబు లభ్యం కాలేదు. డేవిడ్ నాకా జవాబు దొరికేలా చేశాడు. కాని ఆ జవాబు నాకు నచ్చలేదు. దేవుడు తాను చెప్పినా నేను నమ్మననే ఉద్దేశంతోనే నా భర్తను పురమాయించివుంటాడు.

నేను తీసుకున్న ఒక తప్పు నిర్ణయం ఆధారం లేనిది కాదు అన్న పాపాలను బట్టి వివేకం నన్ను నేరస్థురాలినిగా చేసింది. అది ఒక సమస్యగా నేను భావించలేదు. నాబోధనా సమయాల్లో ఆత్మావేశం రావడం లేదని ఈ స్థితి నాకు కొంచెం భయం కలిగిస్తుందని నేను డేవిడ్‌తో చెప్పాను. ఎక్కడో ఏదో నావల్ల పొరపాటు జరిగిందన్న భావననకు దేవుని నుండి ఆ కారణం తెలుసుకోవాలని కోరాడు. డేవిడ్ ద్వారా జవాబు పంపాడు దేవుడు. వేరొక పరిచారకుల

పరిచర్యలు, బోధలు నేను నిశితంగా విమర్శించాను. అది దేవునికిష్టం కాలేదు. నాకు పశ్చాత్తాపం అవసరమైంది.

ఈ రకమైన నడత పునరావృతం కాలేదు. నా జీవితానికి ఈ విషమ పరిస్థితివల్ల ఎంత దెబ్బతగిలిందో చెప్పలేను. దేవుడు నాతోనే నేరుగా ఈ విషయం వ్యవహరించి వుంటే నేను గుణపాఠం నేర్చుకొని ఉండేదానిని కాని వివేక వాక్యం డేవ్ ద్వారా నాకు చేరటంవలన నేను నేర్చుకున్న పాఠం లాంటిది నేర్చుకొని ఉండేదానిని కాదు. నాకు మానసిక వేదన కలుగుటయే కాక ఈ విషయం బహిరంగపరచబడింది.

మన పాపాలు కప్పిపెట్టుకోడానికి మనం ప్రయత్నించడం సహజం. అదేమిటో దేవునికి తెలుసు. కాని మరో వ్యక్తికి తెలియడం మనకిష్టం ఉండదు. డేవిడ్‌ను నిందించాను. ఆ పరిచారకుని బోధలు తాను కూడా విమర్శించిన విషయం గుర్తుచేశాను. ఆ బోధకుని ప్రసంగాన్ని నేనెంతగా నిరసించానో అంతగా తను కూడా విమర్శించాడని చెప్పాను. డేవిడ్ జవాబు "యథార్థమే, నేను కూడా అలాగే చేశాను. అయితే ఇప్పుడు సమస్య ఉత్పన్నమైంది నాకు కాదు నీకు. ఈ విషయం నీవే దేవునితో చర్చించు".

యాకోబు 3వ అధ్యాయానికి దేవుడు నన్ను నడిపించాడు. మన నోటిమాటలను గురించి "బోధకులు కాకుండుటయే మేలు. ఎందుకంటే మన నోటిమాటలు తప్పిదములైతే మన యెడలనైన తీర్పు సామాన్యులకు విధించబడిన శిక్షకంటే కఠినతరముగా ఉంటుంది (1వ వచనం చూడండి). నాకు జవాబు ఇక్కడే దొరికింది. దేవుడు డేవిడ్‌కు విధించిన దానికంటే కఠినమైన శిక్ష నాకు విధించాడు. నేనే బైబిలు బోధకురాలిని. ఇలాంటి వరముతోనే ప్రబోధం చేస్తున్న మరో బోధకుడిని కఠిన పదజాలంతో విమర్శిస్తే బలీయమైన శుద్ధజలం నన్ను ప్రోక్షించదు. విమర్శలు, వ్యతిరేకాభిప్రాయాలు, అనుమానాస్పద వ్యాఖ్యలు, మొదలైన వాటితో కూడిన నిర్ణయాలు మహాపరాధాలు. తన వలెనే బోధకులైన వారిని విమర్శించడం ఘోర తప్పిదం. మా వృత్తులు అభిషిక్తార్హమైనవి కనుక.

నాద్వారా అనేకులు వివేకము పొందారని తెలుసు. దైవప్రభోధం చేసేటప్పుడు పరిశుద్ధాత్ముడు నావాక్య సేవల్లోను, బోధలలోను ఈ వివేకం ద్వారానే వెల్లడిచేసేచర్యలు తీసుకుంటాడు.

నానుండి వివేక వాక్యము ద్వారా మేలు పొందిన అనేకులు అనుకుంటారు "నాగురించిన ఆ విషయాలు నీకు తెలుసా జాయిస్, మాఇంట్లో మాతోపాటు నీవున్నట్లు అనిపిస్తాయే?" అని. నేను వారికి చెప్తున్న విషయాలు సాధారణశక్తితో కాదని సరియైన సమయంలో దేవుడు నాతో మాట చెప్పిస్తాడని అంటాను. నాకది సామాన్య విషయంలా గోచరించినా వినేవారికి అసాధారణమైనవిగా అనిపిస్తాయి.

ఇతరులకు సహాయపడే నిమిత్తం వివేకము గురించి వివరణ ఇవ్వడానికి ఈ వివరణ వాక్యమే ఒక పరిచర్య పరికరంగా ఉపకరిస్తుంది. మన వృత్తి జీవితాల్లో ఈ వరమే పనిచేస్తూంటుంది. ఏదో పోగొట్టుకున్నప్పుడు కనపడనచోట ఒక వస్తువు పెట్టినప్పుడు ఈ వరము నాలో కనిపిస్తుంది. వెంటనే శుద్ధాత్మశక్తి ఆ వస్తువు ఎక్కడ ఉన్నది మానసిక దృశ్యం ఇస్తుంది.

ఓ మారు నా కళ్లజోడు కనపడలేదు. ఎక్కడ వదిలింది గుర్తులేదు. ఇల్లంతా వెదకి విసిగిపోయాను "ఆత్మ దేవా, నా కళ్లజోడు కనిపించే సహాయం చేయి" అని ప్రార్థించాను. వెంటనే నా ఆత్మ నేత్రానికి మంచం పరుపు మధ్యలో నా కళ్లజోడు కనిపించింది. వెళ్లిచూస్తే అవి అక్కడే ఉన్నాయి. సాధారణ స్థితిలో నేను చూడలేనిది ఆత్మనేత్రంలో చూడటానికి ఆత్మ దారి చూపింది.

## విశ్వాసవరము

> మరియొకనికి (ఆశ్చర్యక్రియ) ఆ ఆత్మ (పరిశుద్ధమైనది) వలననే విశ్వాసమును (**1** కొరింథీ **12:9**) కలుగును.

అపాయకరమైన సువార్త సేవా ప్రయాణాలు, సమస్యపూరితమైన స్థితిగతులవంటి ప్రత్యేక సందర్భాలలో దేవుని నుండి విశ్వాసవరం పొందిన అనేకులున్నారు. ఈ వరం మనుష్యులలో పనిచేస్తున్నప్పుడు వారు దేవునియెడల పదిలమైన విశ్వాసం కలిగివుంటారు అంటే ఇతరుల దృష్టిలో అసాధ్యంగా భావించబడేది వీరికి సాధ్యమవుతుంది. ఇతరులు అనుభవించడానికి భయపడే పరిపూర్ణ, ప్రగాఢ విశ్వాసం వీరికి స్వాస్థ్యం అన్నమాట.

ఆర్థికపరమైన వ్యవహారాలలో నా భర్తకు అపారమైన విశ్వాసవరము ఉన్నది. జీవితంలో ఆర్థికపరమైన పరిస్థితులెలావున్నా శాంతియుతంగానే అవసరాలన్నిటినీ దేవుడే తీరుస్తున్నాడన్న నిర్భీతితో ఉంటాడు. మా సంస్థయొక్క ఆర్థిక లావాదేవీలన్నీ డేవిడ్ చూస్తుంటాడు. లైఫ్ ఇన్ ద వర్డ్ అన్నది మా సంస్థ పేరు. మా మోకాళ్లు మడతపడే గొప్ప ప్రణాళికలు (ప్రాజెక్టులు) కూడా ఆయన దేవుని మీద భారం ఉంచి, ఆర్థిక నిబద్ధత కోసం ఆయనను ప్రార్థిస్తూ పూర్తి చేస్తుంటాము.

విశ్వాసవరంతో పని చేసే వ్యక్తి, ఈ విశ్వాసవరంలేని వ్యక్తులు విశ్వాసహీనులని, పిరికివారని అనుకోకూడదు. ఎందుకంటే ఏ వ్యక్తిలో ఈ విశ్వాసవరం పనిచేస్తున్నదో ఆవ్యక్తికి దేవుడు, విశ్వాసంలోని అపారభాగం ఇచ్చి తన నిమిత్తమై ఈ భూమిమీద నియమిత కార్యాలను నిర్వర్తింప చేస్తాడు. రోమా **12:3**లో "తన్నుతాను ఎంచుకొనతగిన దానికంటే ఎక్కువగా

ఎంచుకొనక దేవుడు ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణము ప్రకారము తాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకు అనుగ్రహింపబడిన కృపనుబట్టి మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను" అని చెప్పబడినది.

ఈ వాక్యభాగం మనకు చెప్పేది – ప్రతిఒక్కరికి ఒక పరిమాణము చొప్పున విశ్వాసము అనుగ్రహించబడింది. దేవుని చేత అప్పగించబడిన కార్యములు సఫలము చేయునిమిత్తము తగినంత విశ్వాసము తప్పనిసరిగా ఆయనిస్తాడు. మన వ్యక్తిత్వాన్ని విశ్వాస్యతను ఇతరులతో పోల్చరాదు. దేవుడు మనకప్పగించిన కార్యము నెరవేర్చడానికి కఠిన శ్రమ చేయడం వరకే మన బాధ్యత.

ఒక ప్రత్యేక కార్యము నిమిత్తము విశ్వాస వరము పొందిన మరొకరకం వారు మనలో ఉన్నారు. కొందరికి ప్రార్థనావరము కలిగి రోగగ్రస్తుల కొరకు ప్రార్థించి వారికి స్వస్థత కలుగుతుందని నమ్మేవారు కొందరు. కాన్సరువంటి మొండి జబ్బులను లేదా అలాంటి నివారణలేని జబ్బులను కూడా బాగుచేయగల వరం కొందరికి. నేను చెప్పినట్లు నాభర్తకు ఆర్థికరంగంలో తగినవిధంగా స్పందించే వరం ఉన్నది. కొందరికి కొన్ని ప్రత్యేక పద్ధతుల్లో దానిమిచ్చే వరం ఉంటుంది. ఇలాంటి వారికి ఏదో ఒక వ్యాపారసంస్థ స్థాపించి వృద్ధిచేసి వ్యవస్థాపకులుగా అధికరాబడి పొందే వరం ఉంటుంది. ఇతరులు తలంచటానికి కూడా భయపడే కార్యాలు సాధిస్తారు.

విశ్వాసవరం వ్యక్తికి అసాధారణ ధైర్యం కలుగజేస్తుంది. ఈ విశ్వాసవరాన్ని పొందినవారు వారికి కలిగిన ధైర్యం దేవుని నుండి పొందుకున్న వరమని గ్రహించి ఆయనకు ఎల్లప్పుడు వందనాలు చెల్లించాలి.

## స్వస్థతావరము

> ఆ ఒక్కవరము ఆ "ఒక్క ఆత్మ వలననే స్వస్థపరచు వరము" **(1 కొరింథీ 12:9)** కలిగియుండును.

స్వస్థతావరము విశ్వాసం ద్వారానే పనిచేస్తుంది. విశ్వాసులందరూ రోగులకొరకు ప్రార్థించి పనిచేయవలెనని **(మార్కు 16:17,18)** ప్రేరేపించబడిన కొందరిని మాత్రమే దేవుడు నియమించుకున్నాడు. ప్రార్థనద్వారా స్వస్థపరచడానికి అది ప్రత్యేకవరము.

మా ప్రార్థన కూటాలలో నిత్యము ప్రజలందరికొరకు ప్రార్థన చేస్తుంటాము. ఆశ్చర్యకరమైన స్వస్థతలు చూస్తుంటాము. శరీరసంబంధమైన స్వస్థత పొందినవారినుండి కుప్పలు తెప్పలుగా లేఖలందుతూ ఉంటాయి. మా కూటాలలోను టెలివిజన్ ద్వారాను

విశ్వాసప్రార్ధనలే మేము చేస్తుంటాము. మాప్రార్ధనల ఫలితంగా స్వస్థత పొందటం జరుగుతున్నట్లుగా వివేకవచనాలు మాకు అందుతూ ఉంటాయి.

విశ్వాసులమైన మనము రోగులకొరకు ప్రార్థించవలసిందే. అయితే అన్ని సమయాల్లోను విశ్వాసవరం బలహీనపడిన కారణంగా స్వస్థతావరం పనిచేయకపోవచ్చు. ప్రతిఒక్కరికీ దేవునివల్ల లభ్యమైన తగినపరిమాణమును బట్టి విశ్వాసంతో ప్రార్థించాలి. అయితే ఆ అసాధారణ విశ్వాసవరం పరిశుద్ధాత్మ ద్వారా మాత్రమే లభ్యమవుతుందని గుర్తించాలి.

స్వర్గీయ కాథరీన్ కుల్మాన్ గారికి స్వస్థతపరిచర్య చేసే భాగ్యం దేవుని వలన జరిగింది. బహిరంగ సమావేశాల్లో స్వస్థతలు ప్రారంభమైన పిమ్మట అందరిలాగా ఆమె కూడా విస్మయానికి లోనయింది. ఆమె నిర్ణయపుత్రికగా (డాటర్ ఆఫ్ డెస్టినీ)గా పిలువబడింది. స్వస్థతపరిచర్య ఆమె కోరింది కాదు. అది దైవవరం. పరిశుద్ధాత్మ నడిపింపుతో ఆ మార్గం అనుసరించిందంతే. సర్వమహిమలు దేవునికే సమర్పించింది. బహిరంగంగా చెప్పేది "ఇది కేవలం నావలనే జరిగేదైతే సర్వరోగులను స్వస్థపరచనా?" అని. ఈ స్వస్థత అనునది కొందరికే సంభవించి కొందరికి ఎందుకందదో అని అన్నది ఆమె నిత్యశంక. కాని ఒక అసాధారణ శక్తి ప్రోత్సహించటం వల్లనే ఈ కార్యాలు జరుగుతున్నవని ఆమె విశ్వాసం.

ఎవరైనా స్వస్థత పొందితే దాని ప్రభావం వెంటనే కనిపించదు. ఈ స్వస్థత అనునది నెమ్మదిగా ఔషధం లాగానే పనిచేస్తుందని విశ్వసించాలి. ఆ పిమ్మట క్రమంగా ఫలితాలు కన్పిస్తాయి.

సూచకక్రియల ద్వారా స్వస్థత నాటకీయంగా ఉంటుంది. ఫలితంగా వెంటనే కనిపించినట్లుగా ఉండవు.

స్వస్థత వరంతో పనిచేయించటానికి కొందరు పడిన శ్రమ కష్టంగా ఉంటుంది. అది ఆత్మ వలన పొందినవారమైతే సులభంగా ప్రవహిస్తుంది. మానవశక్తిని అధికంగా ఉపయోగించాల్సిన శ్రమ ఉండదు. చక్రాల కుర్చీలో వచ్చిన ఒక అంగహీనునికోసం ప్రార్థించి బలవంతంగా వాడిని కుర్చీలోనుండి లేపి నిలబెట్టే ప్రయత్నం చేసిన ఒక బోధకుడిని చూశాను. అ.కా. **3**వ అధ్యాయాన్ని పరిశీలిస్తే పుట్టుకతో అంగహీనుడైన ఒక వ్యక్తిని చూస్తాము. ప్రార్థన ఆలయము ముఖద్వారము వద్ద బిచ్చమెత్తుకుంటున్నాడు. ఆ ముఖద్వారం పేరు శృంగారం. ప్రార్థనా కార్యక్రమాల నిమిత్తం గుడిలోనికి ప్రవేశించబోతున్న పేతురు, యోహానులను అర్థించాడు భిక్షం కోసం వాడు. పేతురు అతని ముఖంలోకి చూసి పైకం లేదు మావద్ద భిక్షమేయడానికి, మా వద్ద ఉన్నది మీకిస్తామని చెప్పి "యేసునామము పేరట నడువు" అని ఆజ్ఞాపించాడు.

> యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి "వాని కుడిచేయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములును చీలమండలును బలము పొందెను.

వాడు దిగ్గున లేచి నిలచి నడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడ దేవాలయములోనికి వెళ్లెను"(అ.కా. 3:7,8).

ఈ వాక్యభాగంలో పేతురు చేయిపట్టుకొని లేవనెత్తుట అన్న ప్రక్రియకి, బలవంతంగా లేపే ప్రక్రియకు చాలా తేడా ఉన్నది.

మరొక మారు వివరంగా చెప్తాను. పరిశుద్ధాత్మ వరాలు బలవంతం చేయవు. తీవ్రమైన ఆశ కల్పించి ఉపయోగించుట ద్వారా వృద్ధిపరుస్తాయే తప్ప బలవంతం చేయటం అబద్ధీకరించడం చేయవు.

## సూచకక్రియలపని

మరియొకనికి అద్భుతకార్యములు చేయుశక్తి (1 కొరింథీ 12:10)

యేసు ఎన్నో సూచకక్రియలు చేశాడు. నీటిని ద్రాక్షారసంగా మార్చాడు (యోహాను 2:1-10 చూడండి). ఒక చిన్నబాలునివద్దవున స్వల్పాహారాన్ని బహుజనసమూహానికి పంచి మిగిలిన రొట్టెముక్కలను పన్నెండు గంపలలోనికి నింపించాడు (యోహాను 6:1-13 చూడండి). ఇంకా వివిధరకాల సూచకక్రియలు, అవసరములు తీర్చుట, విడుదల క్రియలు, స్వస్థత క్రియలు మొదలైనవి. స్వస్థతతో ముడిపడిన సూచకక్రియలను చూశాం గదా. లోతైన వివరణ ఈ విషయం మీద ఇవ్వడానికి మా మిత్రునికి ఒకసారి సంభవించిన విషయం గురించి చెప్తాను.

మతప్రచారకుడైన మాకు తెలిసిన వ్యక్తి ఒకరున్నారు. దేవుడాయనను స్వస్థక్రియలకు ఉపయోగించుకునేవాడు. అతడు యువకుడుగా ఉన్నప్పుడు ఒక సువార్త దండయాత్ర చేశాడు. ఈలాగు సువార్తదండయాత్రలు చేసే అనేకుల ప్రేరణతో తాను తన జీవితంలో ఈపిలుపుకు అర్హుడని భావించేవాడు.

పూర్వానుభవము, తగిన ధనము, ప్రాథమిక తర్ఫీదు లేకుండానే తన తొలిసువార్త దండయాత్రకు పూనుకున్నాడు. దూరప్రాంతపు పట్టణానికి వెళ్లి అక్కడ తానొక సువార్తదండయాత్రీకుడనని సూచకక్రియలు, సూచనలు, ఆశ్చర్యకార్యములు ప్రదర్శింపబడతాయని ప్రచారం చేశాడు. ఎలాంటి సూచకక్రియలు జరుపకపోతే చూపరుల ప్రతిచర్య ఎలాఉంటుందోనన్న ఊహ తనకు కలగగానే తర్వాత మాకు చెప్పుకొచ్చాడు.

తొలిగా వేదికపైకి ఆయన అడుగుపెట్టిన ఎందరో కుంటివారు, గ్రుడ్డివారు, చెవిటివారు సభలో దర్శనమిచ్చారు. కుష్టు మొదలైన తీవ్రవ్యాధులు కలవారున్నారు. చుట్టు గమనించిన

తన హృదయంలో భయం ప్రవేశించింది. "ఓ, నాదేవా, ఏమిటి నేను చేసిన పని? ఏ సూచకక్రియ జరుగకపోతే ఎలా"? అని దుఃఖిస్తున్న తరుణంలో హఠాత్తుగా తన హృదయంలో విశ్వాసం నింపబడింది. "నేను యేసునామంలో ఈ కార్యక్రమము తలపెట్టాను. కాని నా స్వంత తలంపులతో కాదు" అని దేవునికి మొరపెట్టాను. దేవుని నామమునకు ఇక్కడ పరిగణన కాని తనకు కాదని కూడా ప్రార్థించాడు.

ఈ నిర్ణయంతో తాను బోధింపనారంభించాడు. రోగుల కొరకు తాను ప్రార్థించి ప్రారంభించినపుడు అసాధారణ సంఘటన ప్రారంభమైంది. గ్రుడ్డివారు చూపుపొందారు, కుంటివారు నడిచారు. తాను ఒక ప్రేక్షకుడైనాడట. జరుగుతున్నదేమిటో చూశాడు. అయితే అది తనకెలాంటి సంబంధంలేని ప్రక్రియగా భావించాడు. అక్కడ అప్పుడు జరిగిన అద్భుతకార్యాలు అక్కడితో ఆగలేదు. ఈ సూచకక్రియల వరం యొక్క ప్రభావం తన తరువాత సువార్త దండయాత్రలో కూడా సాగిపోయింది.

అలాంటి కొందరివలెనే డేవిడ్‌కు నాకు కూడా సంవత్సరాలు గడుస్తున్నకొద్దీ ఈ సూచకక్రియల సరఫరా ప్రారంభమైంది. దేవుడు అసాధారణ క్రియలు కలుగజేసి సూచకక్రియలు జరిగేవిధంగా తోడయ్యాడు.

ఈ సూచకక్రియలనేవి వివరించడానికి వీలయ్యేవి కావు. సాధారణ స్థితులలో ఇవి జరుగవు. మన జీవితంలో దేవుని నుండి ఈ వరాలు అడిగి పొందవచ్చు. అయితే కొందరు మాత్రమే దేవునిచేత ఎంపిక చేయబడతారు. ఈ ప్రక్రియ తమ ద్వారా జరపడానికి. ఒకసారి జరుగవచ్చు, కొన్నిసార్లు జరుగవచ్చు. నిత్యము జరుగుతూనే ఉండవచ్చు. అది పరిశుద్ధాత్ముని వివేకంపై ఆధారపడి వుంటుంది.

## ప్రవచనం, భాషలు వాటి వివరణలు

> మరియొకనికి ప్రవచన వరమును, (దైవ ఇష్టాన్ని ఉద్దేశాన్ని వివరించేది) మరియొకనికి ఆత్మలవివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, (తెలియనివి) మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడి యున్నది (**1 కొరింథీ 12:10**).

ఈ వాక్యభాగంలో భాషల్లో మాట్లాడుటను గురించి ఎంతో చెప్పుకున్నా అది మహాద్భుతమైన వరమని **1** కొరింథీ **14:1**లో పౌలు చెప్పినట్లు మనమెంతో తీవ్రమైన పట్టుదలతో ఈ వరాల కొరకు కోరుకోవాలి. ప్రత్యేకించి ప్రవచనవరాన్ని. ఆయన ఉద్దేశం ఈ వరం చాలా ప్రశస్తమైనది. ఎందుకంటే భాషల్లో మాట్లాడటం అర్థం కాకపోవచ్చు గాని

బహిరంగ సభల్లో ఈ ప్రవచనాలు సులభంగా అర్ధమవుతాయని అతని భావన. భాషలకు వ్యక్తీకరణ ఎంతో అవసరం. 5వ వచనంలో భాషాంతరీకణ పొందిన భాషలు ప్రవచనంతో సమానమే అంటాడాయన.

అదే అధ్యాయం రెండవ వచనంలో పౌలు అన్నాడు. భాషలలో మాట్లాడుటంటే అది దేవునితో సంభాషణకాని మానవులతో కాదు. పరిశుద్ధాత్మ శక్తితో దేవునితో రహస్య సత్యాలు చెప్పుకోవాలి. ఐదవ వచనంలో సమస్తమైన వారు భాషలలో మాట్లాడాలని కోరాడు. "మరీ ప్రత్యేకంగా" ప్రజలు ప్రవచించాలని "దేవునియొక్క చిత్తాన్ని ఉద్దేశాన్ని ప్రేరణపొంది బోధించాలి, వివరణ ఇవ్వాలని" అంటాడు.

పై వాక్యభాగాల్లో మనుష్యులు మెరుగుపడి నిలపాలని దాని ప్రాధాన్యతను నొక్కిచెప్పాడు. చెప్పబడిన దానివలన అందరు మెరుగుపరచబడాలి. ఇక్కడ 15వ వచనంలో ఎవరైనా భాషల్లో మాట్లాడుతున్నారంటే కృతజ్ఞతాభావాన్ని వెలిబుచ్చుతున్నారన్నమాట. వినేవానికి అర్ధం కాదు. ఇది ఉపయోగం లేదు.

**18,19** వచనాల్లో ఇతరులకంటే తాను భాషలలో ఎక్కువగా మాట్లాడగలుగుతున్నట్లు అయితే బహిరంగ కూటాల్లో అర్ధంకాని వేయి మాటలకంటే చక్కగా బోధపడే ఐదు మాటలు మాత్రమే మాట్లాడతానంటాడు పౌలు.

ఈ అధ్యాయం చివరిభాగంలో బహిరంగసభల్లో భాషల్లో మాట్లాడుటను గురించి స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తపరచాడు.

భాషతో ఎవడైనను మాటలాడితే, ఇద్దరు అవసరమైనయెడల ముగ్గురికి మించకుండ, వంతులచొప్పున మాటలాడవలెను, ఒకడు అర్ధం చెప్పవలెను. అర్ధం చెప్పువాడు లేనియెడల అతడు సంఘములో మౌనముగా ఉండవలెను గాని, తనతోను దేవునితోను మాటలాడుకొనవచ్చును (1 కొరింథీ 14:27,28). కొరింథీయులకు పౌలు ఈ విధమైన ఉత్తరం వ్రాయడం యొక్క ఉద్దేశం పరిశుద్ధాత్మ వరాలను తమ స్వకీయ ప్రయోజనాల కొరకు కాక సమావేశాలలో ఎలా బహిరంగపరచాలన్నది తెలియపరచడం కొరకు ప్రార్ధనా సమావేశాలను ఉపయోగించే భాషలవరం వివరణ ఇవ్వబడాలి. ఈ వరం ఏకాంత ప్రార్ధనా భాషకంటే భిన్నమైనది. ఏకాంత ప్రార్ధనా భాషలో ఒకడు పరిశుద్ధాత్మను పూర్ణంగా పొందిన గుర్తుకోసం బాప్తిస్మం ద్వారా పొందింది భాషగాని, శబ్ధంగానే వేరే విధంగా చెప్పడం నా ఉద్దేశం కాదు. కాని వ్యత్యాసం ఆచరణలోనేనని ఏకాంత ప్రార్ధనలో మన ఇష్టమైనంత సేపు భాషలలో మాట్లాడుకోవచ్చు. అలా చేయడం వల్ల మనలను మనం మెరుగుపరచుకొని మన విశ్వాసంలో కదిలించబడతాం.

ఈ వివేచనతో ప్రవచన వరాలు భాషలు భాషావివరణలు విడివిడిగా ఇతర వ్యక్తిగత వరాల పరిధిలోనే అర్థం చేసుకోవాలి.

## ప్రవచనం

ప్రేమ (నీ లక్ష్యం, నీ అన్వేషణ) కలిగియుండుటకు ప్రయాసపడుడి. ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో అపేక్షించుడి; విశేషముగా మీరు ప్రవచన వరము అపేక్షించుడి (దేవునిచిత్తాన్ని, ఉద్దేశాన్ని విశదపరచుటకు, ప్రేరణగల బోధనలు, పరిచర్యలు చేయుటకు) **(1 కొరింథీ 14:1)**

ఒకడు ఒకనికి గాని సంఘమంతటికి గాని ప్రవచించవచ్చును. ప్రవచనం కొన్నిసార్లు సాధారణమైనదిగా ఉన్నా కొన్నిసార్లు నిర్దిష్టమైనదిగా ఉంటుంది. సిద్ధపడి వచ్చిన ప్రసంగం ద్వారా గాని దైవప్రేరితమైనదిగా గాని ఉండవచ్చు. ప్రవచనం దేవుని చిత్తానికి సంబంధించినది. అది ఆజ్ఞాపూర్వకంగా గాని మెరుగుపరచేవిధంగా గాని సవరించే విధంగా గాని ఉండవచ్చు. ప్రవచనము, ప్రవక్త పరిచర్య రెండు ప్రధానమైనవే. ఈ సందర్భంలో ప్రేమపూరితమైన హెచ్చరిక చేయకపోతే మిమ్ములను జాగ్రత్తపరచలేరు.

సంఘములలో ఈ వరం నిరసించబడి గందరగోళానికి దారితీసింది. సత్యప్రవక్తల లాగానే, అబద్ధప్రవక్తలున్నారు. తాము ప్రవక్తలమనుకొని వారి వలన ఎవరికీ కీడు జరుగకపోయినా తమ స్వంత మనస్సు ఆలోచనలు ఉద్రేకాలతోనే ఈ ప్రవచనాలు చెప్తుంటారు.

ఈ వరం ఒకరు వేరొకరితో తనకు "ఆత్మ" ప్రత్యక్షత జరిగిందని తప్పుడు ప్రచారాలు చేసికొని ఆ పదాన్ని దుర్వినియోగం చేస్తారు. ఇది హానికరం. ఈ ప్రవచనం ఎవరిని ఉద్దేశించి చెప్పబడిందో అతడు కూడా ఈ ప్రవచనం యథార్థమైనదా కాదా అని విచారించడు. యథార్థంగా అది దైవవాక్కా, కాదా? అని నిర్ధారించుకోడు **(1యోహాను 4:1, రోమా 8:16)**.

కొంత అస్పష్టత ఉన్నా ఒకనికి చెప్పబడిన విషయాన్ని నిజమైన ప్రవచన వాక్యం నిర్ధారిస్తుంది. అది యథార్థంగా తమ మనోగతానికి సాక్షిగా నిలుస్తుంది. ఇది సవరణ ప్రక్రియ. అయినా ఇంతకు పూర్వమే దేవుడు ఈ విషయం గురించి వ్యవహరించినట్లుగా అర్థమవుతుంది. ఈ విషయంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నవారి మనస్సులు మార్చి సరియైన దారిలో పెడుతుంది ప్రవచనం.

ప్రవచన వరం వల్ల గొప్ప ఉపయోగం ఉంది. **1985**లో నేను ఒక చర్చిలోని పాస్టరు గారి సహాయకురాలిగా ఆ ఉద్యోగం వదలివేయాలన్న నిర్ణయం తీసుకోడానికి ప్రయత్నిస్తున్న దినాలు. ఐదు సంవత్సరాలపాటు అక్కడ విజయవంతంగా నా పరిచర్యతో ఆనందం పొందాను. ఆ చర్చి సభికులందరినీ ప్రేమించాను. మంచి నాయకత్వ బాధ్యతలు నెరవేర్చాను. నా స్వంత సంస్థ ఏర్పాటు చేసుకుంటే తప్ప ఆ చర్చి ఆధీనంలో ఉండి చేయడానికి వీలుగాని కొన్ని కార్యక్రమాలున్నాయి. తప్పు చేయకూడదు. దేవుడు నన్ను అలా బయటకు నడిపించటానికి ఇష్టపడినా నా భయం నాకుంది.

ఈ నిర్ణయం గురించి నేను ఊగిసలాడుతున్న సమయంలో అనేకులు నాకు భవిష్యత్తు చెప్పేవారు. నన్నెరిగినవారు ఎరుగని వారుకూడాను దాదాపుగా అందరు చెప్పింది ఒకటే "దేవుడు నిన్ను బయటకు రమ్మని పిలుస్తున్నాడు. నాలుగు దిక్కులలోను నీవు విస్తరించి చేసే సేవ ఇదిగో నాకు దృగ్గోచరమవుతుంది. నీ పరిచర్యలో ఎంతో గొప్ప అభివృద్ధి నాకు కనిపిస్తుంది. మహా జనసందోహాన్ని నీవు దర్శించినట్లు నాకు దర్శనమవుతుంది" అని.

పరిచర్య నిమిత్తం మా చర్చికి వచ్చిన ఒక అపరిచిత స్త్రీ నీవు టెలివిజన్‌లోను సాటిలైట్ ఛానల్స్‌లోను కనిపిస్తున్నట్లు నాకు దర్శనమవుతుందని అన్నది. మరొక స్త్రీతో ఆవిడ గొప్ప టెలివిజన్ పరిచారకురాలిగా అవుతుందని ప్రవచించింది. ఈ మాటలు ఏ స్త్రీకి చెప్పబడ్డాయో ఆమె ఇప్పుడు నా టెలివిజన్ పరిచర్య సహాయకురాలు. రెండు కోట్లకు మించిన టెలివిజన్ వీక్షకులు నాకున్నారిప్పుడు.

నిజమైన ప్రవచనం నెరవేరి తీరుతుంది. ప్రవచనం యొక్క యథార్థత తెలియాలంటే దాని నెరవేర్పు చూడాలి. నేను ముందుగానే ఊహించినట్లు ఈ ప్రవచనాలన్నీ నా ఊహలకు ప్రాణం పోసాయి. నేను బయటకు వెళ్లడం దేవుని చిత్తం గనుక ఈ ప్రవచనాలు నా విశ్వాసాన్ని బలపరచి నన్ను బయటకు నడిపించాయి.

నిరుపయోగమైన సలహాలు కొన్ని ఇవ్వబడినాయి నాకు. నేనెరుగని కొందరు అపాయ సూచనలు చేశారు (వాళ్ల భాషలో అది దేవుని నుండి అందిన సమాచారం). నేను చాలా తప్పు చేస్తున్నానని నా నిర్ణయాలు తప్పని సంకేతాలిచ్చే సలహాలవి. ఇలాంటి సలహాలు భయాన్ని రేకెత్తించి ధైర్యాన్ని విశ్వాసాన్ని సడలించి నాశనం చేస్తాయి. అంతిమ నిర్ణయం నా హృదయానిదని గుర్తించటానికి నాకు చాలా సమయం పట్టింది. నాకివ్వబడిన సలహాలు నా ఆత్మ అంగీకరించకపోతే నేను దానిని ప్రక్కకు నెట్టివేసి చెత్తకుప్పలో వేస్తాను. దానిపై నిర్ణయం తీసుకోవడం ఆయనచిత్తం.

నాకు తెలిసినవారినుండి సవరణాత్మక ఆలోచనలందినవి నాకు. ఇలాంటి సలహాలు అయిష్టమైనవి త్రోసిపుచ్చదగినవే అయినా కాలక్రమేణా ఇది దైవప్రేరణగా భావించాను.

దేవునినుండి అందే సవరణ సలహాలైతే వాటిని విధేయతతో స్వీకరించాల్సిందే. తప్పనిసరిగా నేనేమి చేయాలో నిర్దేశించే సలహాలిచ్చే వారిమాటలు పట్టించుకోకుండాలని నేను కోరుకుంటాను.

మీరు అలా ఉండాలని ప్రార్థిస్తున్నాను.

## భాషలలో మాట్లాడటం

నేను మీ యందరికంటే ఎక్కువగా భాషలతో మాటలాడుచున్నాను; అందుకు దేవుని స్తుతించెదను. **(1 కొరింథీ 14:18)**

క్రీస్తులో కట్టబడిన కొన్ని విభాగాల వారు ఆత్మ చరిత్రగల చాలామంది కంటే తమ ఆత్మ విషయంలో ఎంతో ముందంజలో ఉన్నామనుకుంటారు. ఈ చర్చి గ్రూపువారు తమ బైబిలు బోధనా పాఠములను, ఆత్మవరాలను బోధన నిత్యము చేస్తుంటారు. అది ఒక విధిగా భావిస్తారు. ఇతర సంఘాల్లో ఈ వరాలుగూర్చి చదువుతారే తప్ప వాటిని ప్రదర్శించే ప్రయత్నం చేయరు. కొందరు ఈ బోధనకే ఇష్టపడరు.

పరిశుద్ధాత్మ వరములను ప్రదర్శించుమని ఏ చర్చి తన సంఘస్థులకు చెప్పదు. ఎందుకంటే పరిశుద్ధాత్మ వరము వారికి అర్థం కాకపోవడమైనా అయివుండాలి. లేదా ఆ ఈవులంటే భయమైన అయి ఉండాలి. ఈ వరాలు నిరసించబడడం వారు చూచిగాని వినిగాని ఉండి సాధ్యమైనంతవరకు పొరపాట్లనుండి అనాచరణాలనుండి తప్పుకోవడానికి చేసే ప్రయత్నమై యుండవచ్చు. ఏ చర్చి ఏ విధమైన బోధన చేస్తుందో నాకు తెలియదు. నాకు నేర్పబడిందేదో అంతవరకే నాకు తెలుసు. అయితే మా చర్చిలో ఇలాంటి బోధలు చేయరని అనేకమంది విశ్వాసులు చెప్తుంటారు. ఇలాంటి బోధలు వారెప్పుడూ వినలేదంట.

ఏళ్లతరబడి ప్రార్థనామందిరాలకు వెళ్తూ వేదగ్రంథాల్లో ఉన్న విషయాలకు సంబంధించిన బోధ తాము వినలేదని చెప్పడం సమంజసమేనా? బైబిల్లో చెప్పబడివున్న సమస్త విషయాలను గురించి బోధించబడనవసరం లేదా?

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందట ఆత్మ వరాలన్నవి మనలో ఆధిక్యతలు, నిరసనలు ప్రవేశించకుండా అడ్డుకట్ట వేయడమే కాక దానిని నిర్లక్ష్యం చేసినందువల్ల నిత్యము జీవితంలో ప్రజలకు అందవలసిన వేలాది ఆశీస్సులు దక్కకుండా ద్వారం మూసివేసినట్లే అవుతుంది.

మనకు పరిశుద్ధాత్మ వరాలు కావాలి. అసాధారణమైనవి పొందటానికి మనం సృష్టించబడ్డాము. మనం ఎదురుచూస్తున్న వరాల ఫలం మనకందించే ప్రయత్నం చర్చి

చేయకపోతే మన కోరికలకు చేదుఫలాలివ్వడానికి సాతాను మన ప్రక్కన సిద్ధంగానే నిలబడివుంటాడు.

పరిశుద్ధాత్మ బాప్తీస్మంతో ముడిపడివున్న భాషల్లో మాట్లాడటం గురించి మనం ఇదివరకే చర్చించుకున్నాము. ఉన్నతభావంతో సులభపద్ధతిలోను చెప్పుకోవాలంటే దీనికి ఆత్మీయ భాషలంటే పరిశుద్ధాత్ముడు బాగుగా ఎరిగియుండి మీ ద్వారా మీకు తెలియకుండానే చెప్పించేవి అని నామకరణం చేయవచ్చు.

పౌలు చెప్పిన విధంగానే నేను నా పాఠకులకు చెప్పేది "నేను భాషలలో మాట్లాడగలను" అని. నేను చాలా ఎక్కువగానే భాషలలో మాట్లాడతాను. పరిశుద్ధాత్మలో స్థిరంగా ఉండటానికిది సహాయపడుతుంది. ఈ స్థిరత్వం దేవుని నడిపింపులో పదిలపరచటానికి సహకరిస్తుంది. నేను వెలిగింపబడి, మెరుగుపర్చబడి, నిర్మించబడినదానను. భాషలలో మాట్లాడటానికి తగినంతగా బలపరచబడినదానను. భాషలలో ప్రార్థిస్తాను.

యుగాలుగా ఈ భాషలు మాట్లాడే వారిపై ఒక ముద్ర వేయబడింది వింతైన లేక విపరీతమైనవాళ్ళని. అంటే ఆత్మల భాషలకు ఒక చెడుభావం ఆపాదించబడిందన్నమాట. భాషల వరం గురించి ఏమీ తెలియనివారే ఈ కఠిన పదజాలం ఉపయోగిస్తుంటారు.

పౌలు భాషల్లో మాట్లాడేవాడు. పెంతెకొస్తు దినాన మేడగదిలో సమావేశమైన **120** మంది అపొస్తలులు భాషల్లో మాట్లాడారు. అపొస్తలుల కార్యాలు గ్రంథంలో గ్రంథస్తం చేయబడినట్లు ఎందరో విశ్వాసులు భాషల్లో మాట్లాడారు. నీవు నేను మాత్రం ఎందుకు మాట్లాడకూడదు?

## భాషల వివరణ

> భాష (ఇతర భాష)తో ఎవడైనను మాటలాడితే... ఒకడు అర్థము (విషయ వివరణ) చెప్పవలెను **(1 కొరింథీ 14:27).**

బహిరంగ ప్రార్థనా సమావేశాల్లో ఎవరైనా ఈ భాషల్లో మాట్లాడితే పౌలు చెప్పినట్లు ఒకరు విధిగా వివరణ ఇవ్వాలి. భాషలలో ఇవ్వబడే ప్రసంగ సారాంశానికి తరచుగా నేను వివరణ చెప్తుంటాను. శ్రోతలకు దేవుడు చెప్పదలచుకున్నది ఆత్మలో నేను గుర్తించులాగున నాకు చేరుతుంది.

ఒకనికి భాషల్లో మాట్లాడే విజ్ఞానం ఎలా అలవడుతుందో వాటిని వివరించే జ్ఞానం కూడా అలాగే అలవడుతుంది. ఒకనికి ఆత్మలో కదలిక ప్రారంభమవుతుంది. పరాయి భాషలో మాట్లాడమని ప్రేరణ కలుగుతుంది. ఆ మాట్లాడిన భాషయొక్క వార్త అతనికి తెలియదు.

దేవుడు చెప్పదలచుకున్న దేమిటో సూచనప్రాయంగా ద్విభాషి ఆత్మలో కదులుతుంది. ఇద్దరు విశ్వాసంలో చర్చించాలి. ఎందుకంటే వారి మనస్సులకు ఈ వాసన అంటదు. అంటే నా ఉద్దేశం వారు ప్రకటిస్తున్న వాక్యం వారి మనస్సుల్లో నుండి వచ్చేది కాదు. అది దేవుని యొక్క ప్రభావం వలన వారి ఆత్మలతో బహిరంగపరచేదని.

పౌలు విశ్వాసులను తమ భాషలను వివరించమనేవిధంగా ప్రార్ధించమని ప్రోత్సహించాడు. మనం చేయవలసినదది. అలా చేయడంవల్ల మన ఏకాంత ప్రార్ధనలపట్ల మరింత అవగాహన చేకూరుతుంది.

నేను పరభాషల్లో మాట్లాడేటప్పుడు నా ప్రార్ధనయొక్క నిర్దిష్ట భావ పరంపర నాకు అవగాహన లేకపోయినా నా ప్రార్ధన ఎలా సాగాలి అను మార్గం మాత్రం నాకు తెలుస్తుంది. కొంత సమయం నేను భాషల్లో ప్రార్ధిస్తాను, మరికొంత సమయం నా మాతృభాషలోను ప్రార్ధిస్తాను. నా ప్రార్ధన ముగింపు నాకు తృప్తినిచ్చే వరకు నేను భాషల్లోను, నా మాతృభాషల్లోను అటు ఇటుగా ప్రార్ధించుకుంటాను.

ఈ ప్రార్ధనా భాషలో మాట్లాడినా, నీవు నడిపింప ఏ ఇతర భాషలో మాట్లాడినా పరిశుద్ధాత్మ నడిపింపులోనే ఆచరించడమన్నది అత్యంత ప్రధానం.

## ఆత్మల గుర్తింపు

> మరియొకనికి భాషల అర్ధం చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి **(1 కొరింథీ 12:10).**

ఆత్మను గుర్తించే శక్తి ఒక మహోన్నతమైన వరంగా నేను భావిస్తాను. మీరును అలాంటి కోరికలు కలిగి అభివృద్ధి చేసుకోవలసిందని నా అభ్యర్ధన.

కొందరంటారు దేవుని అంగీకారమైనప్పుడు అసాధారణ, అంతర్గత దృష్టి ద్వారా ఆత్మ వలయంలోనికి ప్రవేశించడం ద్వారా ఆత్మలను గుర్తించగలము. మనుష్యులని, అపవిత్రాత్మలని, దయ్యాలని ఇలా గుర్తించడం సాధ్యం కాదని వారి భావన. ఫిలిప్పీలో ఒక శకునాలు చెప్పే బాలికలోని దైవాత్మను గుర్తించిన విధంగా గమనించండి (అ.కా. **16:16-18** చూడండి). మోషే ఆత్మ వలయంలో యెహోవా వీపును చూచిన విధానం వంటిదే ఈ ఆత్మల గుర్తింపు (నిర్గమ **33:18-23** చూడండి). పత్మాసు దీవిలో యోహాను బహిష్కృతుడుగా ఉన్నప్పుడు ఆయనకు కలిగిన ఆత్మ దృశ్యం యేసు పునరుత్థానమునకు సంబంధించినది ఇలాంటిదే (ప్రకటన **1:9** చూడండి).

ఎవరితో మనము వ్యవహరిస్తున్నామో వారు మంచివారా చెడ్డవారా అని వారి నిజస్వరూపం తెలుసుకునేందుకు కూడా ఆత్మల గుర్తింపు సహాయపడుతుంది. అంటే ఒక వ్యక్తి యొక్క అంతరంగం లేదా ఒక ప్రత్యేక పరిస్థితి యొక్క స్వభావమన్నది ఉదహరిస్తారు. ఒకడొక మంచిపని చేస్తున్నట్లుగా మనకనిపించినా మన మనస్సులో అతడు చేస్తున్నది మంచి పని కాదని అనిపిస్తుంది. వ్యక్తి చేస్తున్న పనిలోని తప్పొప్పులను తెలుసుకోడానికి మనలను హెచ్చరించే దేవుని పద్ధతి అది.

తాము పైకి కనిపిస్తున్నట్లుగా ఉండనివారు చాలామంది ఉన్నారు ఈ లోకంలో. తమది కానిది పొందటానికి తాపత్రయపడే నకిలీలు మోసకారులైన వారెందరో ఉన్నారు. ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం అని కాదు. ఏం పొందుతున్నామన్నదే వారి తాపత్రయం.

మా పరిచర్యలో అన్ని రకాలైన ప్రశ్నలకు జవాబులు లభించగల వ్యక్తులతో వ్యవహరిస్తూ ఉంటాము. మేము మా పని స్థలంలోను, చర్చిలోను, గుంపులోను, సంస్థలోను వారి ఉనికి మహా అవసరం అన్నంత స్థాయిలో వ్యవహరిస్తూ ఉంటారు కొందరు. తగిన వ్యక్తి అనిపించుకునే స్థాయి అన్నమాట. ఎన్నోరకాలైన వాగ్దానాలు చేస్తుంటారు. కాని ఒక్కటీ నెరవేర్చరు. మనలను ఒప్పించటానికి వారికి తోచిందేమో చెప్తుంటారు. చేయడం మాత్రం వారికి అనుకూలమైన పద్ధతిలో చేస్తుంటారు. చెప్పినట్లు చేయనందుకు ఏవో మిషలు చెప్తుంటారు.

"గొర్రెతోలు కప్పుకున్న తోడేళ్లు" వంటివారు కొందరు. మత్తయి **7:15**లో బైబిలు వీరిని గురించి చెప్పింది. మనకు సహాయం చేయడానికన్నట్లు నటిస్తారు. వాస్తవానికి వారి ఉద్దేశం మనలను నాశనం చేయడమే. క్రైస్తవులైన వారిని మోసం చేసి వారి దైవిక కార్యకలాపాలను ధ్వంసం చేయడానికి సాతాను చేత ఎన్నుకోబడ్డవారు వీరు.

ఇలాంటి వాటిని గుర్తించి నిరోధించడానికి నేనెంతగానో ప్రార్థన చేస్తుంటాను. నా పరిచర్య కాలంలో ఇలాంటి సందర్భాల నిమిత్తం ఏమని ఎలా ప్రార్థించాలో పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందక మునుపు నాకు తెలిసేది కాదు అప్పటినుండి ఈ అద్భుత వరం గురించి నేర్చుకున్నాను. దానిని గొప్పగా అమలులో పెట్టడానికి ఈ వరంపైనే ఆధార పడి వుంటున్నాను.

మా పరిచర్యలో సాధారణ వ్యక్తులు తీసుకోలేని కొన్ని ప్రముఖమైన నిర్ణయాలు డేవ్ మరియు నేను తీసుకోవలసి ఉంటుంది. ఈ నిర్ణయాలు ఇతరుల యొక్క ప్రగతికి సంబంధించినవే అయివుంటాయి. అది మా బాధ్యతగా భావిస్తాము. మా పరిచర్య ప్రస్తావనలో వారితో ఏకీభవించాలి వారిని నమ్మకూడదు అనే ఎన్నో నిర్ణయాలు మేము చేయవలసి ఉంటుంది. మనసులు మారుతూ ఉంటాయి గనుక నిర్ణయాలు సక్రమమైనవిగా ఉండాలి. అంటే మన చుట్టు ఉన్న వారిలో మేము మారిపోవచ్చు గదా. చాలా సులభం.

ఆయనతో కలసివున్నందుననే ఎలీషా ఏలీయావలె కాగలిగాడు (**2** రాజులు **2:15** చూడండి).

మనతో మెలిగే మన సహచరుల తత్వం మనకు అలవడవచ్చు. మనము ఎవరితో కలిసి మెలసి ఉంటున్నామో దానిని బట్టి లోకులు మన స్వభావాలను క్రియలను అంచనా వేయవచ్చు. మనం ఎవరి సహచర్యంలో ఉన్నామో వారు అవినీతిపరులైతే మనలను కూడా అదే కోవలో చూడబడటం సహజం.

తమ పరిచర్య చేస్తున్న వారిని విశ్వసించడం ప్రధానం. లేకుంటే వారి హృదయాలు, భయము, అనుమానముచేత మూతబడి తెరిపిడి పడటం చాలా కష్టమవుతుంది. ప్రజలు నన్ను విశ్వసించాలని, నా పరిచర్య వారి జీవితాలను ఫలింప చేయాలని నా కోరిక.

నాకు తెలియని ఒక రచయిత పుస్తకం నుండి నేను కొన్నిసందర్భాలను యధాతథంగా చెప్తుంటాను. నాకొక ఉత్తరం వచ్చింది. నేను ఏ రచయిత సూక్తులు ఉటంకిస్తుంటానో ఆయన తన భార్యకు విడాకులిచ్చినవాడని ఎన్నో దుష్కార్యాలు చేసినవాడని నాకు తెలుసా అని. అవును, వాస్తవంగా ఆ విషయాలు నాకు తెలియవు. వెంటనే ఆయన మాటలు అనుకరించటం మానివేశాను. ఎందుకంటే ఈ విషయం నా చదువరులకు తెలిస్తే నన్ను తక్కువగా అంచనా వేస్తారు. నాకు నా పరిచర్యకు మూతవేస్తారు. ఆ పుస్తకంలోని అంశాలు మంచివే. కాని దానిని వ్రాసినవాడు వెన్ను లేనివాడు. అతని రచనలు ఇతరులకు పరిచయం చేసే విషయంలో జాగ్రత్త పడ్డాను.

కొందరి ఆత్మీయ జీవితాలు వివరించటానికి ఇతరులయెడల ప్రేమభావన ప్రకటనకు మనము ఎన్నో మెళకువలు పాటించవలసి ఉంటుంది.

ఉద్యోగం కొరకు దరఖాస్తు వ్రాస్తూ మా కార్యాలయంలో కూర్చున్న ఒక వ్యక్తి గురించి. అందరికి అతడు తగిన వ్యక్తిగానే కనిపిస్తున్నా నాకే ఎందుకో అతని గురించి అయిష్టం కలిగింది. అతని పూర్వానుభవాల నైపుణ్యం బాగానే ఉన్నాయి. నా చర్చికి క్రమం తప్పకుండా వచ్చేవాడే. నాలో కలిగిన సంశయాన్ని తొలగించుకోవాలి. కానీ అతని స్వభావం మంచిది కాదని మనస్సులో ఏర్పడ్డ సంశయాన్ని తోలివేయలేక పోయాను. ఎన్ని అనుమానాలున్నా అతనిని పనికి నియమించాను గాని అతడొక పెద్ద సమస్య అయ్యాడు. కారణాలను బట్టి కాక నాకు కలిగిన గుర్తింపును బట్టి నేను ప్రవర్తించినట్లయితే బాగుండేదని అనేక పర్యాయాలు అనుకున్నాను.

ఓసారి ఓ స్త్రీకి ఉద్యోగమిచ్చాను. ఆవిడ గురించి ఇలాంటి స్థితిలోనే పడ్డాను. పైకి ఎంత అమాయకంగా కనిపించేదో తన కార్య విభాగంలో పెద్ద ఘర్షణకు అంతగా తావిచ్చింది.

కాలేజిని అప్పుడే వదలిన ఒక యువతిని స్నాతకోత్సవం తరువాత నియమించాను మా సంస్థలో. తాను పట్టభద్రురాలై మా సంస్థలో ఉద్యోగం చేయడం కోసమే కాలేజికి వెళ్లినట్లు చెప్పిందామె. చాలా తెలివి గలది. సమర్థత కలది. కానీ ఎక్కడో ఏదో లోపం ఉన్నట్లు అనిపించింది. ఆమెను పనిలో నియమించిన తరువాత ఒక్కొక్కరు ఆ విభాగంలో పని నుండి తప్పుకోడం ప్రారంభించారు. కానీ ఎవరూ ఆమె గురించి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. దాదాపు సంవత్సరంపాటు ఇలా జరుగుతూ వచ్చింది. ఈ కాలంలో చాలా మంది మంచి ఉద్యోగస్థులను వదులుకోవలసి వచ్చింది. ప్రతి రాజీనామా వెనుక ఒకే విధమైన కారణం కనిపించింది "తగినంత కారణం లేక ఒకే విభాగం నుండి ఇందరు రాజీనామా చేస్తారా?" అన్న సందేహం కలిగినా తగినంత కారణం మా స్పృహకు అందలేదు.

దరిమిలా ఈ యువతి విషయంలో జరిగిన వరుస సంఘటనలలో ఆవిడ ఉద్దేశపూర్వకంగా ఆ ఉద్యోగుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఒక్కొక్కరు వెళ్లిపోతూ ఉంటే ఆత్మానందం పొందేదని వారిలో ఒకరి ఎడల ఒకరికి ఆమె కల్పించిన సంశయాత్మకమైన అపోహలే ఈ పరిణామానికి కారణమని ఆలస్యంగా తెలుసుకున్నాను.

ఒక క్రైస్తవురాలు ఇలాంటి పనిచేయడం కొంత ఎబ్బెట్టుగానే తోస్తుంది. గమనించండి. క్రైస్తవులమని చెప్పుకునే చాలామందిలో ఈ గుణాలు కన్పిస్తుంటాయి. ఆవిడ యేసును నమ్మింది. ఆమెకు శరీర సంబంధమైన కొన్ని అలౌకిక మానసిక ఉద్విగ్నస్థ కారకమైన సమస్యలున్నట్లు తరువాత బయటపడింది.

కొందరు మహా గొప్పగా నటించగలరు. ఇతరులు తననుండి ఏం కోరుతున్నారో ఆవిధంగా తాము మలచుకోగలరు. ప్రపంచం సంకరజాతి మనుష్యులతో నిండివుంది. సమస్యలు అధిగమించి బాధలు తొలగించుకోవాలంటే అలాంటి వారిని అదుపులో ఉంచాలి.

మాకు ఎన్నో సమస్యలు సృష్టించిన యువతి కారణంగా ఆమె కార్యాలయ విభాగంలో ఏమి జరుగుతున్నా దానికి సరియైన వివరాలు కనుగొనలేకపోయాను. కేవలం ఒక సంకట స్థితి వలనే ఇలా జరుగుతున్నదేమోనని సరిపెట్టుకోలేక మనస్సులో తపన ఉండేది.

కారణాన్వేషణ కొన్నిసార్లు మనలను గుర్తింపునుండి దూరం చేస్తుంది. మన స్వంత అభిప్రాయాల మీద ఆధారపడరాదని చూచిందంతా నమ్మి మోసపోరాదని దైవవాక్యం చెప్తుంది (సామెతలు 3:5-7చూడండి). మనకు సమ్రత కావాలి పూర్తిగా మనస్వంత ఆలోచనలపైనే ఆధారపడక సత్య మార్గం చూపి నడిపించడానికి దేవునిపై విశ్వాసముంచి ఆయనపైనే భారం మోపాలి.

ఒక విషయం దేవునిదైనట్లు గమనించటానికి ఈ "గుర్తింపు" సహకరిస్తుంది. ఒక వ్యక్తి మా సంస్థలో నష్టం కలిగించిందని గుర్తించినప్పుడు నన్ను పతనం చేయడానికి ఎవరైనా

ప్రయత్నిస్తున్నారేమోనన్న తప్పు ఆలోచన రేకెత్తించి శోధన కలిగిస్తున్న స్థితి ఇది. ఉద్యోగుల పట్ల అసహనం ప్రదర్శించే వ్యక్తినైతే వారిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలన్న శోధన నాలో కలిగేది. అయితే దేవుడు జోక్యం కలుగజేసుకొని ఆ ఆలోచనలకు కళ్ళెం వేసి "నీతోనేను పనిచేస్తున్నట్లే నీవు వారితో పని చేయుము" అని ఉద్బోధించాడు. వారి బాహ్య ప్రవర్తన మార్పుకు అశక్యకమైనదైన మా సంస్థయెడల దేవునికి వారి హృదయాల్లో సద్భావన ఉన్నది. నాకైన జ్ఞానోదయం దేవుని కృపననుసరించి మాత్రమే నేను నడవాలని. నా దుర్నడత కారణంగా కొన్ని సంస్థలు నన్ను ఉద్యోగం నుండి తొలగించాలన్న అభిప్రాయానికి వచ్చినా సహనం వహించి నాతో కలసి పనిచేయమన్న దేవుని సంకల్ప జ్ఞానం వలననే నన్ను పనిలో కొనసాగించినారన్నది నాలో ప్రగాఢ విశ్వాసం.

ఈ గుర్తింపు చర్య క్రీస్తు విశ్వాసులందరికీ అవసరం. ఎందుకంటే ఒక సత్కారాన్ని సాధించాలన్న దీక్షతో కృషి చేయుటకు ఏర్పాటు చేయబడిన బృందాన్ని విడదీసి కకావికలం చేయడానికి సాతాను ఎప్పుడూ పనిచేస్తుంటాడు. అపార్థాలు సృష్టించి ద్వేషభావాలను ఉత్పన్నం చేసి వారి మధ్యగల ఐక్యతను చిన్నాభిన్నం చేసి ఒకరితో ఒకరు కలసి వుండి వారు సాధించే ఫలితాన్ని భగ్నం చేయడమే వారిపని.

ఏకీకృతం యొక్క ప్రభావమెలాంటిదో సాతానుకు తెలుసు. అందుకే మత్తయి **18:19**లో యేసు చెప్పాడు "మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమిమీద ఏకీభవించిన యెడల అది పరలోకముందున్న నాతండ్రి నుండి వారికి దొరుకునని". నా స్వంత తలంపులతో కాక హృదయంతో కఠిన మార్గాన్ని అనుసరించాలని అది దైవచిత్తమని సంవత్సరాల అనుభవంలో నేను నేర్చుకున్నాను. అయినా అప్పుడప్పుడు నా వల్ల తప్పులు జరుగుతూనే ఉంటాయి. అయితే గుర్తింపు ద్వారా మంచిచెడుల విచక్షణ తెలుస్తుంటుంది.

## సమస్త వరాలను అపేక్షించు

> కృపావరములు (కానుకలు, పరిశుద్ధాత్మవలన అంతరంగాలను ఉత్తేజపరచే దైవకృపా శక్తులు) నానా విధములుగా ఉన్నాయి, గాని ఆత్మయొక్కడే. **(1 కొరింథీ 12:4)**

ఆత్మవరాలు ఫలాన అని నిర్దేశించటానికి వీలుకాదు. ఎందుకంటే అవి ఆత్మ పరిధిలో మాత్రమే పరిణతి చెందుతూ ఉంటాయి గనుక. వాటిని వాటి క్రియాకలాపాలను గురించి తగినంతగా వివరణ ఇచ్చారనే అనుకుంటున్నాను. ఈ విషయం గురించి సమగ్ర చర్చ ఇంకా జరుపబడ వలసి యున్నది. నేనిదివరకు చెప్పినట్లు ఈ అంశం మీదగల ఇతర పుస్తకాలు కూడా చదివి పరిశుద్ధాత్మ వరములపై బోధపరచే అంకితభావం గలవాటి సారాన్ని ఆస్వాదించండి.

ఆత్మవరాలను గురించి ప్రార్థించటం ప్రారంభించమని మిమ్మును అభ్యర్థిస్తున్నాను. అవి మీతో నిర్వర్తించబడి మీలో ప్రవహించడానికి దేవుని చిత్తమైతే తగిన విధంగా స్పందించటానికి దేవునిని అడగండి. అలంకారప్రాయమైన వరాలు కోరవద్దు. అమోఘప్రభావం కలిగిన ఈవుల కోసమే అభ్యర్థించండి.

సమస్త ఈవులకు విశ్వాసం ప్రధానమైనది. జ్ఞానం వివేకంకన్నా గొప్పది. అయినా అన్ని ప్రముఖమైనవే. ప్రవచన వరం భాషల్లో మాట్లాడటం కన్నా వాటిపై వివరణనిచ్చే ప్రక్రియకన్నా గొప్పది.

కొంతమంది ఆకర్షణీయమైన వరాలను కోరుకొని వాటిని నిజముగా ఇతరులకై వినియోగించేటప్పుడు సమస్యాత్మకము కాని వాటిని వదులుకుంటూ ఉంటారు.

మనుష్యులకు వివేకముంటుంది గాని దానిని ఉపయోగించుకునే జ్ఞానం ఉండదు. గుర్తించే జ్ఞానం ఉన్న వారికివ్వబడిన ఆ గుర్తింపు వరాన్ని ఉపయోగించుకునే జ్ఞానం ఉండదు. కొందరు నిత్యము భాషల్లో మాట్లాడుతూ తమను నిరూపించుకోగలిగే శక్తి ఉండి తమ చుట్టు ఉన్న ప్రజలమీద దాని ప్రభావం ఉండే విధంగా ప్రేమలో ప్రవర్తించరు. కొందరైతే సూచకక్రియలు చేస్తారు గాని కష్టసమయాల్లో ఓర్పుగా నిర్వర్తించగల విశ్వాసం వారికుండదు.

నిత్యజీవితంలో పరిశుద్ధాత్మవరం మనలో పనిచేసేవిధానం మనలో నివసిస్తున్న క్రీస్తుయొక్క శక్తిని ఆత్మీయతను, అవిశ్వాసులకు ప్రదర్శించే నూతన శక్తిని మనకు ప్రసాదిస్తుంది. మన జీవితాల్లో పరిశుద్ధాత్మ వరం పనిచేస్తున్నప్పుడు యేసుయెడల తమ నమ్మకాన్ని పెంచుకోడానికి తపన పడుతున్న విశ్వాసులకు పంచడానికి మనపై కుమ్మరించబడిన దేవుని కృపామహిమ ఎంతగానో దోహదపడుతుంది. ఆయన శరీరమైన మనలో క్రీస్తు తన ప్రత్యక్షతను కనుపరచుకొనినప్పుడు **1 కొరింథీ 1:4-10** చెప్పిన దేవుని సత్యశక్తిని ప్రకాశింప చేయగలవు.

> క్రీస్తుయేసునందు మీకు అనుగ్రహింపబడిన దేవుని కృపను (అనుగ్రహము, ఆత్మీయ దీవెన) చూచి, మీ విషయమైన నా దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో స్థిరపరచబడినందున ఆయనయందు మీరు ప్రతి విషయములోను అనగా సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైతిరి; గనుక ఏ కృపావరమునందును లోపము లేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నారు. మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులైయుండునట్లు అంతమువరకు ఆయన మిమ్మును స్థిరపరచును.

> మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు (ఆధారపడదగిన, విశ్వసించదగిన) సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక ఏకమనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను.

అవును, సమస్త వరాల కొరకు వెదకండి. అంతేకాదు, శ్రేష్ఠమైన ఈవుల కొరకు మాత్రమే ఎడతెగక ప్రార్థించండి. సమస్తమైన ఈవులలోను ప్రేమ శ్రేష్ఠమైనది కనుక ముఖ్యంగా ప్రేమలో నడవండి.

# సన్నిహిత స్థాయి
# 4

## దేవుని నిత్యజీవఫలము

నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలింపదో, అలాగే నాయందు నిలిచియుంటేనేకాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును. నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.

– యోహాను **15:4–8**

# 14

# ప్రతిఒక్కరికీ ఈవులు

ఆయన వరములు వివిధములు (దేవుడు స్వయంగా ఏర్పరచి మనకివ్వబడిన మనుష్యులు) "కొందరిని అపొస్తలులను (ప్రత్యేక దూతలు)గాను, కొందరిని ప్రవక్తలను (ప్రేరణ పొందిన బోధకులు, లోతైన వివరణలిచ్చువారు)గాను, కొందరిని సువార్తికులను (సువార్త బోధకులు, కలదిరుగు ప్రచారకులు)గాను, కొందరిని కాపరులను (ఆయన మంద కాపరులు)గాను, కొందరిని ఉపదేశకులనుగాను నియమించెను" (ఎఫెసీ **4:1**).

మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు (అభిరుచి, సామర్థ్యము, గుణము) కలిగినవారమై యున్నాము గనుక ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణముచొప్పున ప్రవచింతము (అతడు పొందినది); పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోదించుటలోను, హెచ్చరించువాడైతే (ప్రోత్సహించువాడు) హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను (రోమా **12:6-8**)

పై రెండు పాఠ్యాంశాలను గమనిస్తే దేవునియొక్క ఈవులు అనేకములైనవని అర్థమవుతుంది. వాస్తవంగా ప్రతిఒక్కరికీ ఏదోవిధమైన ఒకటో లేక ఎక్కువ వరాలు ఇవ్వబడతాయి. మనుష్యుల గుణాలు వేరువేరైనా సాధారణంగా ఒకే ప్రాధమికవరం వారిలో పనిచేస్తుంటుంది.

ఉదాహరణకు నేను ఉపాధ్యాయురాలిని. సువార్త బోధకురాలిని. సువార్త పరిచర్య నిమిత్తం ప్రయాణాలు చేస్తుంటాను. అయినంత మాత్రం చేత నిర్థిష్టమైన విధినిర్వహణ కోసం

పంపబడిన మిషనరీని కాను. నేను సహాయపడతాను గాని సహాయక వరం లేదు (1 కొరింథీ 12:28 చూడండి). వాస్తవ జీవితాలకు ఇవ్వడానికి కృపాంతరంగముతో ప్రవర్తించగలను. కాని కృపావరము లేదు. ఈ రెండు పాఠ్యభాగాల్లో చెప్పబడిన దాని భావమదే. 1 కొరింథీ 12వ అధ్యాయంలో చెప్పబడిన తొమ్మిది వరాలను నేను ఆచరిస్తున్న విధంగానే సమయానుకూలంగా మన అవసరాలను బట్టి చేస్తుండవచ్చు గాని ప్రధాన ఈవి ఒక్కటే.

యాజమాన్యము, వ్యవస్థీకరణ అన్నది కూడా ఒక మంచి వరమే. నాకు యాజమాన్య పద్ధతులు తెలుసు. మరి నాకు ప్రాచుర్యము ఉన్నది. అయితే నాకు ప్రచారమంటే ఇష్టముండదు. ఇతరులకు సహాయపడుటయనే దిశలో నా కుమార్తెకు చాలా ఆసక్తి. ఎవరికో ఒకరికి సహాయపడుతూ ఉండకపోతే ఆమె సంతోషంగా ఉండలేదు. ఆమెకు ప్రచార కార్యక్రమాలు ఇష్టమే. తనకిష్టమైన పనులన్నీ (అది ఎంత పెద్దదైనా) ఒక పట్టికగా వ్రాసుకొని వాటిలో తాను నెరవేర్చినవన్నీ ఒక్కొక్కటి చొప్పున గుర్తులు పెట్టుకుంటూ వెళ్లడం తనకు చాలా ఇష్టమని చెప్పిందొకసారి. ఆ పట్టికలోని అంశాల వద్ద గుర్తులు (టిక్‌లు, క్రాస్ గుర్తులు) పెట్టడం అన్న అంశం ఆమెకు ఎంతో సంతోషకరం. ఈ క్రియ ఆశ్చర్యకరమైన ఆనందం కలిగిస్తుందంటుందామెకు.

నా గురించి నేనాలోచించుకుంటే దీనిలో నాకేమి సంచలనం కనిపించలేదు. సాధారణంగా వేటికైనా నేనెలాంటి పట్టికలు తయారు చేయను. ఒకవేళ ఎప్పుడైనా ఒకటి అర అలా వ్రాసినా పని కాగానే విసిరి పడవేస్తాను. అసలు పనులు పూర్తిచేసుకుంటూ వెళ్లడమేగాని చేసినట్లు గుర్తులు పెట్టను. ఆ పట్టిక చూసి చేయగా మిగిలిన వాటిని చేసుకుంటూ వెళ్లడమే. పనులన్నీ పూర్తయినవని అనుకోగానే పడవేస్తాను.

పట్టికలువ్రాయడం పనిపూర్తయిన వెంటనే చేసినట్లు గుర్తులు పెట్టడం అన్న దానికంటే ఇతరులకు పని కల్పించడమే నాకెంతో ఇష్టం. నేను యజమానిని. యజమానిని కావడానికే పుట్టాను. ఎప్పటికీ ఎవరికైనా యజమానిగానే కొనసాగుతాను. అది కుక్కయైనా కావచ్చు. నేను నాయకురాలిని. ఇతరులకు పనులు చెప్పటమే నాయకత్వ లక్షణం.

నా కుమార్తెలాంటి వారు తమ పనులు తామే చేసుకుంటారు. ఎందుకంటే దానివలన తనకు కావలసిన విధానం ప్రకారమే తమ కార్యాలు నిర్వర్తించబడుతున్నాయన్న గుర్తింపు ఉంటుంది గనుక.

మన పోలిక లేని ఉనికి ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. పై వాక్యాంశం ప్రకారం దేవుడు మనలను సృష్టించి యోగ్యత కలిగే స్థితి మనకు కల్పిస్తాడు.

# ఐదు విధాల పరిచర్యలు

పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తీకులనుగాను, కొందరిని కాపరులనుగాను, కొందరిని ఉపదేశకులనుగాను నియమించెను (ఎఫెసీ **4:13**).

అపొస్తలత్వం, ప్రవక్తత్వం, సువార్తికత్వం, కాపరిత్వం, ఉపదేశత్వం అన్నవాటిని ఐదు విధాల పరిచర్యలుగా చెప్పుకుంటాము. ప్రతిచర్చి పరిచర్యలోను ఈ ఐదు విధాలైన ప్రక్రియలను గమనించగలము. ప్రజలకు సంపూర్ణమైన వర్తమానాన్ని అందించటానికి ఈ ఐదు ప్రక్రియలు అవసరమే చర్చిలలో.

వీరిలో కాపరులు స్థానిక చర్చిలలో నివాసముండి తన గొర్రెలను కాపలా తర్ఫీదుతో మృదువైన హెచ్చరిక, మెరుగుపరచుట, సవరించుట, బోధించుట మొదలైన కార్యకలాపాలు ఆచరిస్తారు. కాపరి స్థానిక పౌరుల జీవన విధానం మీద ప్రభావం కలిగియుంటాడు. ఈయనకు స్థానిక ప్రజల యొక్క వారి బిడ్డలయొక్క నాడి తెలిసివుంటుంది. వారి కుటుంబాలలో వివాహ కార్యకలాపాలు, ఖనన కార్యకలాపాలు నిర్వహిస్తాడు. ఇతర వ్యవహారాలలో వారికి సలహాలు, సహకారం అందిస్తాడు. పాస్టరు ప్రజలను ప్రేమిస్తాడు. తాను నడిపిస్తున్న చర్చి విషయంలో ఒక అవగాహన ఉంటుంది.

ప్రాంతీయ సంఘసేవలను మిగతా నాలుగు విధాలైన పరిచారకులు ఆచరణ కార్యకలాపాలు చేపట్టను వచ్చు, చేపట్టకను పోవచ్చు. ఈ నాలుగు రకాల వ్యక్తులు స్థానికంగా నివాసముండక పోయినా వంతుల వారీగా ఏకత్వంగా జనానికి అన్ని వరఫలాలందేటట్లు చేయాలి. ఈ నలుగురిది స్వరపరిచర్య మాత్రమే. అంటే సంచారం చేస్తూ ప్రజల జీవితాలలోనికి వాక్యం నింపుతారు. ఈ పరిచారకులు ప్రజల మధ్య సంచరించకపోతే ప్రపంచపరిచర్య ప్రాధాన్యతనే మరచిపోయే ప్రమాదముంది. ఈ సంఘస్థులకు వాక్యం లోపించి బలహీనపడి తమ స్వంత సంఘం, స్వంత కుటుంబం, సంఘం, చివరకు దేశంపైన కూడా ఈ ప్రభావం పడేలా పతనమైపోతాడు.

అపొస్తలుడు వ్యవస్థాపకుడు ఒకనూతనమైన చర్చినే గాని, పరిచర్య సంస్థనే గాని ప్రారంభించటానికి దేవునిచేత ఉపయోగించబడినవాడు. సాధారణ బోధకునికంటే అపొస్తలుడు ప్రభావవంతమైన వరములతో బోధన చేస్తాడు. వీరివల్ల ప్రతిభావంతమైన సవరణలు సంఘంలో ప్రవేశిస్తాయి. పౌలు ఒక అపొస్తలుడు. ఆయన చర్చిలను, విశ్వాసులను నిర్మించాడు. వేరు తొడిగి భూమిలో పాతుకుపోయే విధంగా ప్రజలను సిద్ధపరచాడు. కేవలం

ఒక ప్రాంతీయ సంఘం కొరకు కాక క్రీస్తు శరీరమంతటిని బాగుచేయటానికి దేవునిచేత పిలువబడినవాడు.

ప్రవక్త చూస్తాడు. తెలుసుకుంటాడు. ప్రవక్తయొక్క వర్తమానం ప్రకారం జరుగవచ్చు, జరుగకపోవచ్చును గాని, పరిచారకుని బోధనలోని, అపొస్తలుల బోధనలోని స్పష్టత ఉండదు కాని చాలా లోతైన జ్ఞానం కలిగివుంటుంది. దానిని గుర్తించకలిగిన మేధ, చదువగలిగిన శక్తి కలిగివుండాలి. ఎందుకంటే ప్రవక్త చెప్పేది కేవలం ఆత్మ పరిధిలోని విషయాలు కనుక. ప్రవక్తలు లోతైన భావాలు గల బోధకులు కారు. వారు మంచి బోధకులైతే కావచ్చు గాని, అపొస్తలులు సాధారణ బోధకుల్లా విషయం యొక్క లోతులలోనికి వెళ్లరు.

ప్రవచన సామర్ధ్యం కలిగి, అపరిమితమైన మేధ గల సువార్తికురాలు బోధకురాలైన ఒక మిత్రురాలు ఉండింది నాకు. ఆమె బోధనా టేపులలో అమోఘమైన పరిమ కనిపిస్తుంది జనాలకు. కాని సరియైన వివరణ మాత్రం ఆమె ఇవ్వలేదు. ఆమె బోధనలు నేను శ్రద్ధగా వింటాను. ఎందుకంటే నాకు కొంత క్రొత్త వివరాలు తెలుస్తుంటాయి. పరిశీలించదగిన అనేక విషయాలను ఆమె చకచకా బోధిస్తుంది. నేనైతే ఒకే విషయం మీద తగినంత వివరణనిస్తూ దానిని జనములలో ప్రతిష్టిస్తాను. నేను ఆమె ఒక్కొక్క టేపును పరిశీలించి దానినుండి నాలుగు టేపులకు సరిపడా విషయ సేకరణ చేస్తాను. ఆమె నాతో అంటుంది "జాయిస్, నీవు నా ఒక్క ఆలోచనను స్వీకరించి దానిని చాలా బోధనలుగా మలచగలవు" అని.

వారు చూచేవి, ఇతరులు చూడలేరు గనుక ప్రవక్తలు కొన్నిసార్లు అభాసుపాలవు తుంటారు. దర్శనాలను చూచేవారు దేవుడు చేయదలచుకున్నవి చూస్తారు. కాని దానిని చేయడం వారికి చేతకాదు. ఎలా చేయాలో కూడా తెలియదు. ఎఫెసీ **2:20**లో అపొస్తలుల యొక్క ప్రవక్తల యొక్క పునాదిమీద చర్చి నిర్మాణం జరుగుతుంది. ఏం జరుగవలసి యున్నదో ప్రవక్త చూస్తే ఏం చేయవలెనో అపొస్తలుడు చూస్తాడు.

రాజులు రాజ్యాలు అది సాధారణ వ్యక్తులను సవరించటానికి ప్రవక్తలు పాతనిబంధన గ్రంథములో వివరంగా వాడుకోబడ్డారు. వారు దేవుని నోటివాక్కులు ఈ రోజుల్లో అయితే ప్రవక్తల ఆ ఆవశ్యకత లేదు. ఎందుకంటే దేవునినుండి మనకైతే మనం వినగలము. మాటిమాటికి మనలను వారు హెచ్చరించవలసిన అవసరం లేదు. తగిన సూచనలు చేయడానికి తప్పులు చూపి సవరించటానికి దేవుడు ప్రవక్తలను పంపుతూనేఉన్నాడు. దేవుని చిత్తాన్ని వారు బోధనల ద్వారా సువార్త సేవల ద్వారా మనకు వివరణ ఇస్తూ ఉంటారు.

బోధకులు వివిధ ప్రదేశాలకు తిరిగిబోధించే వారైనా కావచ్చు. స్థానికంగా ఒక సంఘంలో స్థిరపడి కూడా బోధనలు చేయవచ్చు. కొన్ని సంవత్సరాలపాటు ఒక స్థానిక సంఘము నిర్వహిస్తున్న బైబిలు కాలేజిలో వారానికి కొన్నిసార్లు అలాగే ప్రతివారము జరిగే సంఘ

కార్యక్రమములో వారానికి కొన్నిసార్లు బోధిస్తుండే దానిని. అప్పుడు దూరప్రాంతాలకు ప్రయాణం చేసి సువార్త ప్రచారాలు చేయవలసిందిగా దైవాజ్ఞ కావడం చేత దేవుని పిలుపులో విశ్వాసులను స్థిరపరచి యేసుక్రీస్తు యొక్క మరణ పునరుత్థానములలో వారికి ఎలా పౌరసత్వం లభిస్తుందో ప్రజలకు ప్రబోధించటానికి పంపబడ్డారు. ఏదైనా పొందటం ఒక ఎత్తైతే దానిని వినియోగించుకోవడం మరో ఎత్తు. యేసు వారికి ఏమి ఇచ్చే నిమిత్తం మరణించాడు అన్నది ప్రజలకు తెలుపటానికి నేను ఎంతో తపన పడుతుంటాను.

## వివిధ పరిశుద్ధాత్మ వరాలు

> కృపావరములు నానావిధముగా ఉన్నవి (బహుమతులు, అసాధారణ శక్తులు, పరిశుద్ధాత్మ శక్తి అంతరంగాల్లో పనిచేస్తున్న దైవకృపాత్మ కారణంగా ప్రత్యేకించబడిన క్రైస్తవులు) గాని ఆత్మ ఒక్కడే (1 కొరింథీ 12:4).

మనుష్యుల్లో పనిచేస్తున్న అనేకరకాలైన విస్మయాత్మక పరిశుద్ధాత్మ కృపావరాలు నేను గమనించాను. వీటిలో హెచ్చరిక చేయువరం నాకధిక ఇష్టం (రోమా 12:8). ఇతరులను హెచ్చరించే వరం కొరకు ఎంతో కృషిచేసినా దానిని పొంది వృద్ధిచేయడానికది సాధ్యం కాలేదు.

హెచ్చరిక వరం ఉన్నవారు ప్రతివారికి వారిని కోటీశ్వరులమన్న అనుభూతి కలిగేవిధంగా చేయగలగాలి. తాను ఎంతో ప్రముఖ వ్యక్తిని ప్రపంచంలో మహాధన్యజీవినన్నభావం వారికి కలుగజేయగలగాలి. క్రమం తప్పకుండా అతి సామాన్య పద్ధతిలో దీనిని ఆచరించగలరు ఆ హెచ్చరిక వరం ఉన్నవారు. నాకిలాంటివారు చాలామంది తెలుసు. ఇతరులనేకులు వారిచుట్టూ మూగి వుండడానికి ఇష్టపడతారు. వారు అనుకూల ప్రవర్తన కలిగి అందరినీ సంతోషపరచగల గొప్ప మానసిక శక్తి కలిగివుంటారు. వారు తప్పుకు చాలా దగ్గరలో ఉండి అకారణంగా అసలు సమస్యను గుర్తించలేక ఒక వేళ గుర్తించినా దానిని క్రమపద్ధతిలో పరిష్కరించే ఆసక్తి లేనివారైయుంటారు. అందరు అలాంటివారై యుంటారన్నది నా భావం కాదు. వారి సలహాల తీవ్రత వారికున్న వరం ఎంతబలమైనది ఎంత పురోగమనములో ఉన్నది అనిన దానిపై ఆధారపడివుంటుంది.

ముఖ్యంగా గమనిస్తే ఈవులలో మనం నిత్యము ఎదుగుతూనే ఉంటాము. సంవత్సరాల అనుభవాలతో వారు వరప్రసాదులైన వారని మనం చెప్పుకోవచ్చు. కాలగమనంలో మన సామర్థ్యాలు, మన బలహీనతలు ఎలాంటివో మనకు తెలుస్తూనే ఉంటాయి. దానితో పాటు సామర్థ్యతను వృద్ధిచేసుకోడానికి బలహీనతైతే పతనావస్థనుండి వాటిని ఉద్ధరించే నేర్పు కూడా మనకలవడుతుంది.

కృపావరం గల వ్యక్తిని చూద్దాం. అందరిగురించి విచారపడతాడు. వారియెడల సానుభూతి ప్రకటించడం అక్కరలేని వ్యక్తుల గురించి కూడా విచారం వ్యక్తం చేస్తాడు. ప్రతిఒక్కరికీ సహాయ పడదామన్న దృక్పథంలోనే ఉంటారు. కృపావరం కలిగిన వ్యక్తిని ఆశీర్వాదకరమైన పరిచర్యలో ఉపయోగించరాదు. ఎందుచేతనంటే అతని అత్యాశక్తి కారణంగా ఆ పరిచర్య స్వభావమే మారిపోతుంది.

తమకు గల కృపావరాన్ని సక్రమంగా వినియోగించుకోలేకపోతారు మరికొందరు. బాధలకు గురికాబడిన వ్యక్తుల విషయంలో వీరి ఆసక్తి వివేచనా పరిధిని దాటిపోతుంది.

ఈ విషయంలో మా భార్యాభర్తల మధ్య సమానభావం తక్కువే. మాలో ఒకరు మమ్ములను కొంచెం ఇబ్బందిపెట్టే ఉద్యోగిని సహించలేనప్పుడు కఠినంగా ఉండాలని నిర్ణయించుకుంటే రెండవవారు వారియెడల కనికరం చూపటం పరిపాటే అయింది. అది కొన్నిసార్లు డేవ్ అయితే కొన్నిసార్లు నేనుగా ఈ పద్ధతి మారుతుంటుంది. ఈవిధంగా దేవుడు మమ్మల్ని సమతూకంలో ఉంచుతున్నాడు.

అన్నివరాలను సమతుల్యంగా పనిచేస్తుండటం చాలా అవసరం. ప్రవచన ప్రభావం కలిగినవారు గాని, అపొస్తలుడుగా మలచబడినవారు గాని వారి వారి ప్రభావ పరిధిలో పనిచేస్తారేతప్ప అవసరంఉన్నవారికి ఆసరా ఇవ్వడంలో చొరవ చూపకపోవడం కృపావరం కలిగిన వారితో కలిసి ఉండటానికో, కలిసి పనిచేయడానికో ఆసక్తి చూపరు.

నాకంటే నాభర్త చాలా సహనశీలుడు. తనకు కావలసినది లభ్యమయ్యేంతవరకు ఎంతకాలమైనా నిరీక్షిస్తాడే తప్ప తాపత్రయపడడు. కొన్నిసార్లు ఆయన నా వేగాన్ని నిరోధిస్తూ ఉంటే కొన్నిసార్లు నేను జ్వాలరగిల్చి ఆయనను జాగృతుడిని చేస్తుంటాను. ఒకరికొకరం కావాలి మరి. ఒకరికొకరం సమతూకం సమకూర్చుకునే మా ప్రయత్నం మాది కాక దేవుని సమయ పాలనలో ముందడుగు వేయటానికి సహాయపడుతుంది.

దైవజ్ఞానాన్ని పదిమందికి పంచటంలో లేదా దేవుడందరిలో తన జ్ఞానాన్ని పంచటంలో గల తూకాన్ని తేలికగా పసికట్టవచ్చు. ఎందుకంటే ప్రతిది సమతూకం ఉండేటట్లు ఆయన ఆచరిస్తాడు. సహాయకులు, కార్యనిర్వాహకులు, సంగీతపరులు, ఇంకా రకరకాలైన వారి సహకారం, ప్రోత్సాహం లేకుండా నా జీవితాన్ని గాని, నా పరిచర్యను గాని ఎలా కొనసాగించగలను? మనమెవ్వరము ఏకమాత్రులము కాదు. ఒకరికొకరం కావాలి.

ప్రపంచలోని ప్రతి అంశం నిర్వర్తించబడుతున్న ఆశ్చర్యకరమైన ఆచరణను గురించి మేమిరువురము సమాలోచన చేస్తుంటాము. కొందరు వ్యక్తులు ఉన్నత భవనాలకున్న కిటికీలు తుడుస్తుంటారు. పరంజాల మీద సమతూకం పాటిస్తూ పరిచర్య గవాక్షాలను తుడిచే పని ఉంది. అది ఎక్కడో ఎవరో చేస్తూనే ఉన్నారు. సంతోషం.

పరిచర్య ఆసక్తి గలవారుకావడం చేత నా కుమారుల్లో ఒకరు ప్రపంచం చుట్టిరావడానికి ఎంతో ఆదుర్దాగా ఉంటాడు. ఏమాత్రం వెనుకాడడు. ప్రయాణం కఠినతరమైన కొలదీ అధికోత్సాహంతో ముందుకు వెళ్తాడు. మామూలు గృహాలు కాక సాధారణంగా నేను హోటల్స్‌నే ఎన్నుకుంటాను. దుమ్ము ధూళి ఇష్టముండదు నాకు. నేను తినేదేమిటో నాకు తెలియాలి. తీపి నాకు ఇష్టముండదు. నాకు భాష అర్థంకాని ప్రదేశాల్లో సంచరించడం అసౌకర్యంగా ఉంటుంది. పరిచర్య కార్యకలాపాలపై ప్రపంచంలో ఏ ప్రదేశానికైనా తిరుగక తప్పదు. నాపై మోపబడిన భారం నెరవేర్చడానికి ప్రజలంటే నాకిష్టం. వాళ్ల జీవితాలలో మార్పు అంటే ఇష్టం. దైవేచ్ఛ దేవుని వాక్కు ప్రభావం చేత నావలన వారి జీవితాలు మారుతూ వారనుభవించేంత ఆనందం చూడటం మరీ ఇష్టం కాని నేను నిజంగా మిషనరీని కాను.

నేను సంపూర్ణమైన పరిచారకురాలను కానని నాకు తెలియడం సంతోషమే. అన్ని విధములైన ఈవులు  నాకు లేవు. మనకున్న ఈవులేంటి లేనివేమిటి అని తెలియడం ఉత్కంఠనుండి విముక్తి పొందటమే. నా బలహీనతలేమిటో నా దగ్గర ఉద్యోగులకు తెలుపుకున్నాను. అంటే నేనేపని సక్రమముగా చేయలేనో దానివలన ఎందుకు ఆనందించలేనో నాకన్నా గొప్పగా పనిచేస్తున్న వారికి నన్ను నేను లొంగచేసుకుంటున్నానన్నమాట. ప్రతి పనీ తామేస్వయంగా చేయదలచుకున్నవారు దేవునిచేత ఉపయోగించుకోబడే విధంగా ఇతరులకు ప్రేరణ కలిగించలేనివారు ఏవిధమైన కార్యకలాపాలలోను కృతార్థులు కాలేరు.

## పోలికలేదు పోటీలేదు

> తమ్మును తామే మెచ్చుకొను కొందరితో జతపరచుకొనుటకైనను వారితో సరిచూచుకొనుటకైనను మేము తెగింపజాలము గాని, వారు తమలోనే యొకరిని బట్టి యొకరిని ఎన్నిక చేసికొని యొకరితో నొకరు సరిచూచుకొనుచున్నందున గ్రహింపు లేకయున్నారు **(2 కొరింథీ 10:12).**

మనలోనున్న పెద్ద లోపమేమిటంటే ఇతరులతో మనలను పోల్చుకోవడం. ఇతరులకున్న ఈవులతో మనకున్నవి పోల్చుకోవడం.

దేవుడు నన్నుగా నాకు సహాయపడేవాడే తప్ప ఇతరులతో పోల్చికాదు. అలాగే మిమ్మును బట్టి మిమ్ములనుగా మీకు సహాయపడతాడు. ఇతరులతో పోటీ పడటానికి మనలను పిలువడు. వారికి ప్రేమించి సహాయపడటానికి మాత్రమే మనలను నియంత్రిస్తాడు. మనకున్న ఈవులతో ఇతరులను వృద్ధిచేసేందుకు ఉపయోగించాలి. ఈర్ష్య అనబడే శోధన పీడితులంకాక వర్తించకపోతే అది సమాజంలో మనలను నిర్వీర్యులను చేస్తుంది.

ప్రతిఒక్కరు ఇతరులకన్నా పైస్థాయి సాధించే ప్రయత్నంచేస్తుంటారు. మొదటిదే శ్రేష్టమని. మనం ఎక్కడ ఉండాలన్నది దేవుడు స్థిరపరచినప్పుడే ఆస్థానం శ్రేష్టమైనదవుతుంది. కొందరికి రెండవ స్థానం స్థిరీకరించబడుతుంది. ఈ ద్వితీయ స్థానంలోని వారు ప్రథమ స్థానం లోనికి రాలేరు. వారిది ద్వితీయ స్థానమే. ఈ రెండవ స్థానం వాడు ప్రథమ స్థానం వానిపై ఈర్ష్యతో జీవితాంతం సాధిస్తూనే ఉంటాడు.

మా ఉద్యోగుల్లో కొందరికి పదోన్నతి కల్పించి పై స్థానానికి పంపడానికి మేము ప్రతిపాదిస్తే ఒకటవ స్థానంలో పనిచేస్తున్న వ్యక్తి క్రిందనే పనిచేయడం తమకిష్టమని మా ప్రతిపాదనను త్రోసిపుచ్చారు. ప్రథమ స్థానంలో ఉన్న వ్యక్తిని హెచ్చించి, గౌరవించి అతడు లేక ఆమె చేస్తున్న పని ఎలాంటిదైనా సహకరించుటకు తమకిష్టమైన భావాన్ని వ్యక్తం చేయుటమది. పదోన్నతిలోని కార్యనిర్వహణ భారం మోయడమన్నది వారికి బాధ్యతగా స్వీకరించడం ఇష్టం లేనట్లు.

తమకివ్వబడిన ఈవులను సామర్థ్యాన్ని సక్రమంగా వినియోగించుకునేవారంటే నాకు చెప్పలేనంత ఆనందం. ఎంతగానో గౌరవిస్తాను. తమకు లేని ఆధిక్యత తమకు ఉన్నట్లుగానే ప్రవర్తించేవారిని చూస్తుంటే బాధాకరంగానే ఉంటుంది.

ప్రావీణ్యతలు, విలువలు ఒకరు నియమితులైన ఉద్యోగ కారణంగానే లభిస్తాయన్న తప్పుడు ఆలోచనలతో నేను చాలా కాలం అలాగే ప్రవర్తించాను. నేను నేనుగా ఉన్న ఉన్నత స్థితినుండి యేసుప్రభువు నన్ను విముక్తి చేశాడు. ఎవరినో గురించి మనం అసూయపరులుగా ఉంటే ఆ అసూయ మనలో ప్రభువు నిక్షిప్తం చేసిన ఆ శుభవరాన్ని నిర్వీర్యపరచి అది ప్రసాదించే ఆనందాన్ని ఆస్వాదించనీయక భగ్నం చేస్తుంది. దేవుడు ఇతరులకు ప్రసాదించేవరాలు మనకోసం. ఒకరికి చక్కని కంఠస్వరం ఉంటే మనమతనికి సామర్థ్యాన్ని సంగీత పరిజ్ఞానానికి ఆ స్వరం సహకరించే విధానాన్ని అభినందిస్తాం. ఒక గాయకుడు చక్కగా గానం చేస్తుంటే అతడు పనిచేస్తున్నట్లు. మనమైతే దేవుని వల్ల అతనికి లభించిన ఆ వరాన్ని ఆస్వాదిస్తూ ఆనందిస్తాం.

వారు గానం చేసినట్లుగానే నేను గానం చేయాలన్న ఆకాంక్ష నాలో మెండుగా ఉన్న దినాల్లో ఆ గానకళాకారుల విషయమై బహు అసూయపడుతుండేదానిని. ప్రభువును నేను చక్కని గొంతుతో చక్కని సంగీత ధ్వనులతో స్తుతించకలిగినా నన్నెవరు కచేరీలు చేయమని ఆహ్వానించరు. వేరే విధంగా చెప్పాలంటే ఇతరుల సంతోషం కోసం పాడను. స్నానాల గదిలో నా స్వరము అబ్బో చాలా బాగుంటుంది. అంతే ఆ పరిధి దాటదు. ఒకరోజు కుదురుగా కూర్చుండి వారిలాగా పాడగలనా, వీరిలాగా పాడగలనా అంటూ కాలక్షేపం చేయడమంటే ఏ గానకళాకారుడిని గురించి ఆలోచిస్తుంటే అతనికి ఆ సంగీత వరం ఇవ్వబడింది నేను విని ఆనందించటానికేనని దేవుడు నాకు తెలిపాడు. అప్పటినుండి విని ఆనందించడం నేర్చుకున్నాను. యోహాను **3:27** చెబుతుంది:

పరలోకము నుండి (ఒక మనిషికి పరలోకము నుండి అనుగ్రహింపబడిన వరముతో తప్పక సంతుష్ఠి చెందవలెను; ఇంక వేరే మార్గమే లేదు) అనుగ్రహింపబడితేనే గాని యెవడును ఏమియు (తనకు తానుగా ఏమియు తీసుకొనలేడు; తనదని వాదించి ఏమియు పొందలేడు) పొందనేరడు.

ఈ వాక్యము మనము కలిగియున్న వరముతో సంతృప్తి చెందవలెనని చెప్పుచున్నది, ఎందుకనగా పరలోకము తప్ప వరములకు వేరే మూలాధారము లేదు. మరొక విధముగా చెప్పినట్లయితే సర్వశక్తిగల్గిన దేవుడు పరిశుద్ధాత్మునిద్వారా మరొక లేక వేరొక వరమును మనకు ఇవ్వాలని ఎంచుకొనితే తప్ప, ముందుగానే మనకున్న వరముతో మనము సంతృప్తి చెందవచ్చును. ఎందుకనగా మనమందరము ఆ రీతిగా పొందుకొనబోవుచున్నాము. పరిశుద్ధాత్మ దేవుడు వాస్తవానికి తండ్రియైన దేవుని ప్రణాళిక ఎరిగినవాడై కార్యములు చేయుననియు, మన జీవితములోను మరియు భూమిమీదను దేవుని చిత్తము నెరవేర్చుటకొరకైన సహాయము నిమిత్తము పరిశుద్ధాత్మ దేవుడు తండ్రియైన దేవుని చేత భూలోకమునకు పంపబడినాడని మనము విశ్వసించవలెను. మనమందరము పరిశుద్ధాత్మ దేవునిని నమ్మవలసియున్నది.

దయచేసి పరిశుద్ధాత్మ దేవుడు మనలో నివసించుటకై దేవుని చేత పంపబడినాడనే సత్యముపై ధ్యానించుడి. యేసుక్రీస్తును నిజముగా తమ రక్షకుడు మరియు ప్రభువని అంగీకరించిన ప్రతి వ్యక్తి అంతరంగములో పరిశుద్ధాత్ముడు నివసించును. యేసుప్రభువు తిరిగివచ్చి అంతా నాదేనని వాదించే ఆ చివరి విమోచనా దినము వరకు మనలను కాపాడుటకై పరిశుద్ధాత్ముడు పంపబడినాడు. మనము ఏమి కలిగియుండవలెనని యేసు ప్రభువు మనకొరకు మరణించాడో దానిని మనము సంపూర్ణముగా కలిగియుండుటకై ఆయన మనలో ప్రతి ఒక్కరిని నడిపించుటకై మరియు త్రోవచూపుటకై ప్రయత్నించుచున్నాడు. మనము మన పిలుపునకు విరోధముగా పోరాడినప్పుడే గాని లేక మనము ఏమైయున్నామో మరియు మనము ఏమి కలిగియున్నామో వాటినిబట్టి సంతృప్తి చెందనప్పుడేగాని మనము మనలో నివసించి పనిచేయుచున్న పరిశుద్ధాత్మునికి విరోధముగా పోరాడుచున్నాము. మనలను మనము ఆయనకు అప్పగించుకొందాము, ఆయన సహాయముతో మనలో ఆయన పెట్టిన వరములను అభివృద్ధి చేసుకొందాము; మరియు ఆయన మహిమ కొరకే జీవించుదాము గాని మన మహిమ కొరకు కాదు.

మనము కలిగియున్న వరములతో మనము సంతృప్తి చెందకపోవుటకుగల ఏకైక కారణము ఇతరులు మనలను గూర్చి ఏమి ఆలోచించుచున్నారనే దానిపై లక్ష్యముంచుటయే. మనము ఏ విధముగా ఉండవలెనని దేవుడు మనలను నిర్మించినాడో

ఆ ఆనందమును కోల్పోయి ఇతరుల పోలికలతో మరియు పోటీతత్వముతో ఆ విధముగా పనిచేయుచున్నాము.

గణాంకములు సరిగా తెలియక కార్యదర్శినిగా ఉన్న ఒక స్త్రీ జీవితాంతము శ్రమపడుచూ ఒక గణకుని వృత్తిలో ఎందుకుండవలెను? వంటలు చేయువారిలో పెద్దవాడైన ఒక వ్యక్తి కేవలం అధిక మొత్తములో జీతము తీసుకొనుటబట్టిగాని అతడు ఒక క్రీడాకారునిగా ఎందుకుండవలెను? అతడు ఒకవేళ వంట చేయుటను ప్రేమించినట్లయితే, అప్పుడు అతడు వంట చేయవలెను.

ఒకసారి నేను కుట్టుమిషన్‌పై కుట్టుపనిని నేర్చుకొనుటకు నా శాయశక్తుల కృషి చేసినాను. నా స్నేహితురాలు తన కుటుంబములోని వారందరి బట్టలు తనే కుట్టి తయారు చేయుట చూసి తనలాగా నేనుకూడా ఉండాలని ఆశపడినాను. నేను ఒక కుట్టుమిషన్(యంత్రము)ను తెచ్చి, దానిపై కుట్టుటకు సంబంధించిన తరగతులకు వెళ్లినాను. దానిని బట్టి నేను నిక్కర్‌లను (లాగు) కుట్టినాను. కుట్టుట అయిపోయిన తరువాత నిక్కరు వేసుకుంటే జేబులు క్రింద అంచున వ్రేలాడుతూ కాళ్లక్రిందగా ఉన్నవి. అది చూసి కుట్టు పనినే ద్వేషించినాను, గాని ఆ సమయములో దినము వెంబడి దినము ప్రతిదినము నేను ఏమని అనుకున్నానో దాని నిమిత్తము ఆ కుట్టు మిషన్ ముందు "సాధారణమైన మామూలు స్త్రీగా" కూర్చున్నాను. ఆ సమయములో నేను దేవుని దృష్టిలో దేవునికి ఒక సాధారణ స్త్రీని గుర్తించుటలో విఫలమైనాను. నాకు తెలిసిన నా స్నేహితురాలికి భిన్నముగా నా జీవితం పట్ల నేను దేవుని పిలుపు కలిగియున్నప్పటికి లోకము దృష్టిని ఒకవేళ మినహాయించితే; అది నన్ను ఒక అసాధారణమైన స్త్రీగా చేయలేదు.

రోమా **12:2**లో మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి అని చెప్పబడినది. "ఈ లోక మర్యాదను అనుసరింపక (ఈ యుగము), (బాహ్యముగా, పై పై మెరుగులతో సొగసుగా పొందుపరచుట), ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో (ఆయన దృష్టిలో నీపట్ల), పరీక్షించి తెలుసుకొనునట్లు మీ (నీ కొరకు) మనస్సు మారి నూతనమగుట (దానంతట అదే నూతన ఆదర్శముల మరియు నూతన ప్రవర్తనల వలన) వలన (అంతయు) రూపాంతరము (మార్చబడిన) పొందుడి." ఈ లోక ఆచారములను తిరస్కరించక పోయినట్లయితే మన వ్యక్తిగత జీవితాలలో దేవుని పరిపూర్ణ చిత్తమును మనమెన్నటికిని అనుభవించము.

ఇదే అధ్యాయము రోమీయులకు వ్రాసిన పత్రికలో వ్యక్తిగతముగా వరములను పంచియిచ్చుటను గూర్చి మాట్లాడుచున్నది. క్రీస్తు శిరస్సుగా, అనేకులమైన మనమందరము

క్రీస్తులో ఒక్క శరీరముగా, వివిధ అవయవములై యున్నాము. భౌతిక ప్రపంచములో శరీరములో ఉన్న ప్రతి అవయవము సక్రమముగా పనిచేయు నిమిత్తము తప్పక శిరస్సునకు స్పందించవలెను. శరీరములో ఉన్న వివిధ అవయవములన్నియు కలసి పనిచేయును; అవి పోటీపడవు లేక అసూయపడవు. పాదములను పాదరక్షలలో లేక బూట్లలో పెట్టుటకు చేతులు సహాయము చేయును. శరీరము ఎక్కడికి వెళ్లవలసి యున్నదో అక్కడికి శరీరమును పాదములు తీసుకొనిపోవును. శరీరమంతటి పక్షముగా నోరు మాట్లాడును. శరీరమునకు అనేక అవయవములు కలవు. అవన్నియు ఒకే రీతిగా పనిచేయవు, గాని ఒకే ఉద్దేశము నిమిత్తము అవన్నియు పనిచేయును. ఆత్మసంబంధమైన క్రీస్తు శరీరము కూడా ఇదే రీతిగా పనిచేయవలెను. అందునిమిత్తమే అపొస్తలుడైన పౌలును పరిశుద్ధాత్మడు రోమీయులకు వ్రాసిన పత్రికను వ్రాయించినప్పుడు భౌతిక శరీరమును దృష్టాంతముగా ఉపయోగించి వ్రాయించినాడు. **(రోమా 12:4-7** వరకు చూడండి**).**

మనము ఏదైనా కార్యము తలపెట్టినప్పుడు ఆ కార్యము చేయుటకైన తలాంతు లేక వరము మనకు అనుగ్రహింపబడనప్పుడు, అది కేవలము మన జీవితములో మనకు ఒత్తిడి పుట్టించును. మన జీవితాలలో మన కొరకైన ప్రత్యేక గమ్యమును కనుగొనుటకు మనము పరిశుద్ధాత్మతో పనిచేయవలెను. అప్పుడు దాని నెరవేర్పుకొరకైన కార్యములన్నింటిని మనము చేయవలెను.

ఇక్కడ మనము చెప్పుకొనిన తలాంతులకు తోడుగా ఇంకా చాలా చాలా తలాంతులు కలిగిన వారున్నారు. వారిలో కొందరు చేతి వృత్తిని వరముగా కలిగిన వారు, వాయిద్యములు వాయించువారు మరియు గాయకులు. వీరందరు వ్యాపారములో చాలా చురుకైన వారు. అనేకులు ఇతరులను వినోదపరచువారిగా, ప్రజలను నవ్వించే వారిగా, ప్రజల జీవితాలలో సంతోషమును తెచ్చే తలాంతులను కలిగియున్నారు. ఇంకనూ మరికొందరు పిల్లలను మంచిగా పెంచుటకొరకు పిలువబడి మరియు అభిషేకించబడినారు.

ఏదో ఒక “గృహిణి”గా లేక ఏదో ఒక “తల్లిగా లేక తండ్రిగా” మాత్రమే ఉండాలని లేదు. ఏది ఏమైనప్పటికి కొందరు నేను కేవలం ఇందు నిమిత్తమే ఉన్నానని చెప్పే మాటలు వినుట నాకిష్టము లేదు. మనము కలిగియున్న ప్రతి తలాంతు దేవుని దృష్టిలో చాలా ప్రాముఖ్యమైనది. ఇతరుల గమ్యమును నెరవేర్చలేదని మనము తీర్పు తీర్చబడము గాని మనము కలిగిన మన సొంత తలాంతులను బట్టి మరియు వరములను బట్టి మనము లెక్క అప్పచెప్పవలెను.

దయచేసి మీకున్న తలాంతులను ఇతరులు కలిగియున్న తలాంతులవలె ఒకే రీతిగా లేవని వాటిని పాతిపెట్టవద్దు. దేవుడు నీలో పెట్టిన వరములను చల్లార్చుటను బట్టి పరిశుద్ధాత్మను ఆర్పకుడి.

# 15

# అగ్ని బాప్తిస్మము

> మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటే శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను, అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును (మత్తయి 3:11).

విశ్వాసులముగా ఆదివారము ఆరాధనకు వెళ్లుటకు మాత్రమే పిలువబడలేదు గాని, నియమించబడిన ఆచారములను పాటించుటను మించి పనిచేయుట, మన తలలపై చిలకరింపులను మరియు బాప్తిస్మము ట్యాంకులో ముంచుటను మించి ఖచ్చితముగా పనిచేయవలెను. పై విషయాలన్నియు ప్రాముఖ్యమైనవే మరియు వాటిని మనము ఎరుగనన్నట్లు విడిచిపెట్టుట లేదుగాని "అగ్ని బాప్తిస్మమును" అనుభవించు నిమిత్తము అవి ఇష్టపడుటతో ముందుకు వెళ్లవలెను.

మత్తయి 20:20-21 వచనములలో జెబెదయి కుమారుల తల్లి తన కుమారులతో యేసు యొద్దకు వచ్చి నమస్కారము చేసి నీ రాజ్యమందు నా ఇద్దరు కుమారులలో ఒకడు నీ కుడివైపునను ఒకడు నీ యెడమవైపునను కూర్చుండ సెలవిమ్మని ఆయనను అడిగెను. అందుకు యేసు మీరేమి అడుగుచున్నారో అది మీకు తెలియదు అని చెప్పెను. మరల 22వ వచనములో యేసుప్రభువు నేను త్రాగబోవు గిన్నెలోనిది మీరు పొందగలరా? అని చెప్పెను.

యేసుప్రభువు ఏ బాప్తిస్మము గూర్చి ఇక్కడ మాట్లాడినాడు. ఆయన ఇంతకు ముందే బాప్తిస్మమిచ్చు యోహాను చేత యొర్దాను నదిలో బాప్తిస్మము పొందినాడు. అదే క్షణములో ఆయన పరిశుద్ధాత్ముని బాప్తిస్మము కూడా పొందినాడు (మార్కు 1:9-12). ఇంకా ఇతరమైన ఏ బాప్తిస్మము అందుబాటులో ఉన్నది?

యేసుప్రభువు మాట్లాడే బాప్తిస్మము అగ్ని బాప్తిస్మము. అగ్ని అనునది పరిశుద్ధపరచే ఒక సాధనము, అది పనిచేయునప్పుడు అసౌకర్యమును కలిగించేదిగా ఉంటుంది. యేసుప్రభువు పాపము లేనివాడు కాబట్టి ఆయన పరిశుద్ధ పరచబడవలసిన పనిలేదు, కాని మనము పరిశుద్ధ పరచబడవలెను. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుప్రభుని గూర్చి నా వెనుక వచ్చువాడు ఆయన పరిశుద్ధాత్మతోను, అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చునని చెప్పెను (మార్కు **1:8,** మత్తయి **3:11** చూడండి).

దేవుని అగ్ని యేసుప్రభువు జీవితములో మండెను. దేవుని మహిమ నిమిత్తము ఆయన మండెను. ఆయన అచ్చియుండనప్పటికి ఆయన సిలువలోకి వెళ్లి వెల చెల్లించవలసి వచ్చింది. ఆయన మానవునిగా ఉన్నప్పటికీ ఆ సిలువలోకి వెళ్లవలసిన అవసరంలేదుగాని తండ్రి చిత్తమును నెరవేర్చుట కొరకు ఎంత కఠినమైనప్పటికిని దానిని చేయుటకు ఇష్టపడినాడు (మత్తయి **26:37-39** చూడండి). సమర్పించు కొనినప్పుడు మనము పొందిన బాధలవలె ఆయన కూడా బాధపడినాడు.

యేసుప్రభువు కూడా భావోద్రేకములను కలిగియున్నాడు. మనము ఎల్లప్పుడు యేసుప్రభువు దేవుని కుమారుడని జ్ఞాపకముంచుకొనవలెను (మత్తయి **12:8** చూడండి). యేసుప్రభువు జీవితములో దేవుని అగ్ని బైబిలు గ్రంథములో దేవుని కొరకు నిలబడి అసాధ్య కార్యములను సాధ్యపరచుటకు దేవుని అగ్నితో మండి సంపూర్ణము చేసిన స్త్రీ పురుషులవలె మండెను.

యేసుప్రభువు తండ్రియైన దేవునిని మనము భూలోకములో ఆయన మహిమను ప్రత్యక్షపరచిన ప్రకారం మనలను పరిశుద్ధపరచమని మరియు మనలను ఏకము చేయవలెనని అడిగి ఈవిధముగా చెప్పినాడు.

> సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము; నీ వాక్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని. వారును సత్యమందు ప్రతిష్టచేయబడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ట చేసికొనుచున్నాను. మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించు చున్నాను. మనము ఏకమై యున్నలాగున, వారు ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నాయందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా

ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవునన్ను ప్రేమించినట్టే వారినికూడా ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని (యోహాను 17:17-23).

దానియేలు గ్రంథము 3:20-27లో షద్రకు, మేషాకు మరియు అబెద్నెగోలు అగ్నిగుండంలోకి వెళ్లిన దానిని నేను జ్ఞాపకము చేయుచున్నాను. మనము కూడా అదే విధముగా అగ్నిగుండా వెళ్లవలెను. ఆ హెబ్రీయులైన ముగ్గురు వ్యక్తులు బయటికి వచ్చినప్పుడు అగ్నివాసన వారి బట్టలను మరియు దేహములకు తగలకుండునట్లు మనము కూడా బయటికి వచ్చినప్పుడు అగ్ని లేక పొగ వాసన కూడా రాదు.

దేవుడు ఇశ్రాయేలు ప్రజలను అరణ్యములో పగలు మేఘస్తంభముగాను, రాత్రి అగ్ని స్తంభముగాను ఉండి వారిని నడిపించినాడు. నేను నిర్గమకాండము 13వ అధ్యాయంలో ఈ సంఘటనను ధ్యానించునప్పుడు దేవుడు నాతో మాట్లాడి మరియు ప్రజలతో "మీరు అగ్నిచేత నడిపించబడుటకు ఇష్టపడనట్లయితే మీరు ఎన్నటికి మహిమ చేత నడిపించబడరని" చెప్పమని చెప్పెను.

ప్రతిఒక్కరు దేవుని మహిమను పొంది ఆనందించాలని ఆశపడతారు గాని కొందరు మాత్రమే ఆయన అగ్నిని వెంబడించుటకు ఇష్టపడతారు. పగటివేళ ప్రజలందరూ చూస్తుండగా దేవుని మహిమచేత నడిపించబడవలెనని కోరుకొనినయెడల నీ జీవితములోని చీకటి ప్రాంతములలో మరియు చీకటివేళలో దేవుని అగ్ని నిన్ను తరుమును. దేవుని మహిమను మరియు దేవుని అగ్ని రెండింటిని ఆహ్వానించుటను నేర్చుకొనుము. ఇది నిన్ను దేవునితో అన్యోన్య లేక సన్నిహిత సంబంధమునకై ఉన్నతమైన లేక ఎత్తైన స్థాయిలోకి తీసుకొని పోవుటకు చాలా ప్రాముఖ్యమైనది.

నీ జీవితములోని వ్యర్థమైన చెత్తచెదారములను దేవుని అగ్ని కాల్చివేయును. ఇటువంటి కార్యము ఏదో ఒకసారి మాత్రమే జరిగేదికాదు. ఇది ఏదో ఒక గాలిలాగా వచ్చి నీ జీవితములోకి ఊది ఏదో ఒక పెద్దపని చేసి నిన్ను అమర్చి మరలా నీకు ఏమియు అవసరము లేకుండా చేసి పోయేది కాదు. కాదు కాదు, శుద్ధీకరించే దేవుని అగ్ని నీకున్న కారుగాని లేదా మోటారు సైకిలు గాని ప్రతినెల సర్వీసింగు చేసి పాడైన భాగములను సరిచేసి బాగుచేసి సక్రమముగా నడిచేటట్లు చేసే ప్రక్రియను పోలియున్నది.

ఉదాహరణకు వారమునకు ఎన్నిసార్లు నీ ప్రవర్తనను సర్దుబాటు చేసుకొనుట అవసరమైయున్నది? దేవుని మహిమ ఒకవేళ నీ జీవితము ద్వారా ప్రకాశించినప్పుడు, సాతాను తనకు అందిన అవకాశములన్నింటిలో నిన్ను నిరుత్సాహపరచవలెనని చూస్తాడు.

కొన్నివారములు, నిన్ను నిరుత్సాహపరచిన లేక నీకు కోపము పుట్టించి ఏదో ఒకదానినిబట్టి ప్రతిసారి నిన్ను నీవు సరిచేసుకొనుము, అప్పుడు మాసమునకు ఎన్నిసార్లు నీ నోరును బట్టియు మరియు నీ ఆలోచనలన బట్టియు నీకు సహాయము అవసరమైయున్నదనే సంగతిని నీవు చూడగలవు.

కొన్నిసార్లు దేవుడు తన వాక్యమును నీ పరిస్థితులనుబట్టి శుద్ధిచేసే ఒక అగ్నిలాగా నీపై ఉపయోగిస్తాడు. నీవు దేవుని వాక్యమును ఎంతగా నేర్చుకొంటే అంతగా నీ జీవితములో క్రీస్తుతో పోలికలేని కొన్ని ప్రతిచర్యలలో నీ హృదయములో నీకు పశ్చాత్తాపమును మరియు ఒప్పుదలను కలిగించే లేఖనములను నీకు జ్ఞాపకము చేయుటయనునది దేవునికి సులభమగును.

తుదకు ఆయన శుద్ధీకరణ ఫలమును నీవు చూసినప్పుడు, నీవు నిజానికి ఆయన ఒప్పుదలను ఆహ్వానించి, "ఔను ప్రభువా, నీవు సత్యమైయున్నావు. నేను ఒప్పింపబడినాను. నన్ను క్షమించుము. ఈ బంధకమునుండి తప్పించుకొనుటకు నాకు మార్గము చూపిన దేవా నీకు వందనము. నేనున్న ఈ మార్గములో ఇటువలె నిలచియుండవలెనని నేను కోరుకొనుట లేదు ప్రభువా" అని చెబుతావు.

ఈ విధముగా మార్పు చెందుటనునది అంత సులువైనది కాదని నేను గ్రహించినాను. నేను **26** సంవత్సరములనుండి దేవుని వాక్యమును చదువుతూ ఉన్నాను, ఇంకనూ అనేక విషయాలలో పనిచేయవలసి యున్నది. మార్పు అనునది అంత సులువైనది కాదు, ఇప్పుడు నేను ఎక్కడ ఉండవలసి యున్నదో అక్కడ నేను లేను కాని ఇంతకు ముందు ఏ విధముగా ఉండే అలవాటు ఉన్నదో ఆ విధముగా లేనందుకు నేను దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచున్నాను.

మనలోని ప్రవర్తన సరిచేయబడవలెనని ప్రభువు బయలుపరచినప్పుడు మనము కఠినపరచబడిన యెడల అప్పుడు ప్రేమ కూడా కఠినపరచబడును. మనము ఇంతకుముందు చూసినవిధముగా దేవుడు ప్రేమా స్వరూపియు మరియు దేవుడు రోషము గలిగినవాడు. మనలో ఆయనకు సంబంధించిన స్థలమును మరొకటి స్వాధీనపరచుకొనుటను ఆయన కోరుకొనుటలేదు. ప్రేమాస్వరూపియైన దేవుడు తనంతట తానే మనలో తన మార్గమును తాను పొందుకునేంతవరకు ఆయన రోషము కలిగి మరియు మనలను హత్తుకొని ఉండుటకు గట్టి పట్టుదలను కలిగియుండును. ప్రేమ అనునది మనము చూడకూడని విషయాలను గూర్చి చూపించుటకు మరియు మనము ఏ విధముగా ఉండవలసియున్నదో ఆవిధముగా ఉండుటకు సహాయపడును.

దేవునికి నీవు అవసరమైయున్నావు లేక కావలసియున్నావు. నీ హృదయమంతటిపై ఆయనే ఆధిపత్యము వహించాలని కోరుచున్నాడు గాని కేవలం నిన్ను సందర్శించి వెళ్లాలని కోరుకొనుట లేదు. ప్రజలు దేవునితో గడిపిన సమయమందు లక్ష్యముంచి మేము యేసుప్రభువు నామంలో ప్రార్ధనలు చేయుచున్నాము గాని ఎటువంటి కార్యములు జరుగుట లేదని ఫిర్యాదులు చూస్తూ ఉంటారు గాని వారు కేవలము దేవునితో దినములు మాత్రమే గడుపుచున్నట్లు స్పష్టమవుతున్నది. నేను నా భర్తను వివాహము చేసుకొనేనంతటి వరకు ఆయన పేరు నా పేరుతో కలువదు. యేసుప్రభువు మనతో అనగా తన సంఘముతో వైవాహిక సంబంధమును కోరుచున్నాడు కాబట్టి దానిని బట్టి మనకవసరమైనప్పుడు మనమెప్పుడైనా ఆయన నామమును ఉపయోగించు కొనవచ్చును మరియు ఆయన బలమైన శక్తి మనలో పనిచేయుటను మనము చూడగలము.

దేవునితో సన్నిహిత సంబంధము కలిగియుండుటయనునది మనకు అవసరమైన సమస్తమును మనకనుగ్రహించుటయేకాక మనకు విరోధముగా ఉంచబడిన దుష్టశక్తులపై జయము ననుగ్రహించు శక్తిని కూడా అనుగ్రహించును. కీర్తనలు **91:1-2** మరియు **9-11** వచనములు ఈ విధముగా సెలవిచ్చుచున్నవి.

> -మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు. ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవాను గూర్చి చెప్పుచున్నాను.

> -యెహోవా, నీవే నా ఆశ్రయము అని నీవు మహోన్నతుడైన దేవుని నీకు నివాసస్థలముగా చేసుకొనియున్నావు. నీకు అపాయమేమియు రాదు. ఏ తెగులును నీ గుడారమును సమీపించదు. నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.

కొంతమంది ప్రజలు అడవి గుర్రములవలె వారిపై సవారి చేయువారిని మోసుకొని పోవుటకు అవసరమైన సీటు వేయనివ్వరు. వారికి కావలసిన సమాధానము నిమిత్తమైన ఒక గొప్ప మార్పు నిమిత్తము వారు దేవునికి లోబడుటయు మరియు సరియైన రీతిలో విధేయత చూపుటయు వారు నేర్చుకొనలేదు. దేవుడు భద్రతను మరియు సమకూర్పును ఇచ్చే స్థలమునకు నడిపించుటకై ఆయన ఉపయోగించే కళ్లెము మరియు చిక్కములను, యవ్వను గుర్రములు కళ్లెములను అడ్డగించునట్లు వారును దేవునిని అడ్డగించుచున్నారు.

కొంతమంది ప్రజలు తమ జీవితాలకు కళ్లెము వేయుటకు దేవునికి అనుమతి ఇవ్వటానికి ఇష్టపడుటలేదు ఎందుకనగా వారి జీవితాల గురులను వారే స్వాధీనపరచుకొంటున్నారు. కాని

వారు కోరుకొను భద్రతను వారెన్నడూ అనుభవించలేరు లేదా వారు తమను పరిశుద్ధాత్మకు అప్పగించుకొనక పోయినయెడల వారెన్నడును సమస్తమును అర్ధము చేసుకొనుటకు పంపబడిన సమాధానమును కూడా అనుభవించలేరు. ఒకవేళ నీవు అభద్రతను మరియు సమాధానమును ఆశించినయెడల ఈ విధముగా ప్రార్ధించుము.

*దేవా, నాజీవితములోని సంకట సమయాలను నేను పరిష్కరించుకోలేను. నేను నా పరిస్థితులను మార్చలేను. నాలోనీవు ఏమి చేయాలని ఆశించుచున్నావో దానిని చేయుము మరియు నాకున్న పరిస్థితులలో నీవు ఏమి చేయాలని ఆశపడుచున్నావో దానిని చేయుము. నేను నీ సొత్తై యున్నాను. నా జీవితాన్ని నీ కాపుదలకు సమర్పించు కొనుచున్నాను. నేను నీ మహిమ చేత నడిపించబడాలని మరియు నీ అగ్నిని వెంబడించాలని ఆశపడుచున్నాను.*

అగ్ని సమస్త అపరిశుద్ధతను మ్రింగివేయును. అగ్నిలో మిగిలియున్నది దేవుని మహిమ కొరకు ఉంచబడుతుంది. గత కొన్ని సంవత్సరములనుండి పాత జాయిస్ మేయర్ జీవితములోని అధికభాగము అగ్ని బాప్తిస్మములో కాల్చివేయబడుచున్నది. ఇది ఖచ్చితముగా అంత సులువైనది కాదు గాని ఇది తప్పకుండా చాలా విలువైనది.

## పుటము వేయు అగ్ని

ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు (హెబ్రీ **12:29**).

దేవుడు మన జీవితములో ఆయనకు మహిమను తీసుకొనిరాని సమస్తమును దహించి వేయాలని ఆశపడుచున్నాడు. విశ్వాసులమైన మనలోపల పరిశుద్ధాత్ముడు నివసించు నిమిత్తము ఆయనతో సమీప సహవాసమును మనము కలిగియుండు నిమిత్తము మరియు మనలో మాటలు ఆలోచనలు మరియు క్రియలు ద్వారా చేసిన తప్పిదములను ఒప్పించు నిమిత్తము ఆయన పరిశుద్ధాత్మను పంపియున్నాడు. మనమందరము తప్పక "పుటము వేయు అగ్ని" గుండా వెళ్లవలెను (మలాకీ **3:2**)

దాని అర్ధము ఏమిటి? దీని అర్ధము దేవుడు మనతో సంభాషించును లేక మనలో పనిచేయును. ఆయన మన ప్రవర్తనలను, కోరికలను, మార్గములను, ఆలోచనలను మరియు మన సంభాషణలను మార్చును. ఎవరైతే ఈ అగ్నినుండి దూరముగా పారిపోవుటకు బదులుగా దానిగుండా ప్రవేశిస్తారో అటువంటి వారే తుదకు దేవునికి మహా మహిమను తీసుకొచ్చెదరు.

అగ్నిగుండా వెళ్లుటయనే మాటలు భయపెట్టునట్లు వినబడును. ఇది మనకు బాధను మరియు కొన్నిసార్లు మరణమును జ్ఞాపకము చేయును. రోమా **8:17**లో పౌలు మనము క్రీస్తుతోడి వారసులమైనయెడల మనము క్రీస్తు శ్రమలలో కూడా పాలివారము కావలసియున్నదని చెప్పినాడు. యేసు ఏ విధముగా శ్రమపొందినాడు? మనము కూడా సిలువలోకి వెళ్లాలని ఆశపడుచున్నామా? జవాబు ఔను మరియు కాదు. మనము మన పాపముల నిమిత్తము శారీరకముగా సిలువలోకి వెళ్లి మేకులు కొట్టించుకొనవలసిన అవసరములేదుగాని మార్కు **8:34**లో యేసుప్రభువు నన్ను వెంబడింపగోరువాడు తన్నుతాను ఉపేక్షించుకొని తన సిలువ ఎత్తికొని నన్ను వెంబడింపవలెనని చెప్పినాడు. ఆయన ఇంకా మన స్వార్థములను, స్వార్థమును కేంద్రముగా జీవించే మన జీవన విధానాలను ప్రక్కనపెట్టవలెనని చెబుతూ ముందుకు వెళ్లాడు. నన్ను నమ్మండి, స్వార్థమునుండి బయట పడవలెనంటే తప్పక కొంత అగ్నిని తీసుకొనవలెను మరియు సాధారణముగా ఎంతో అగ్ని అవసరమైయున్నది.

మనము "ఆత్మానుసారముగా నడుచుటకు" "ఆత్మలో దేవునికి అనుగుణముగా జీవించునట్లు" మరియు "ఆత్మ విషయములో దేవునిని బట్టి జీవించునట్లు" మనము పిలువబడినాము (గలతీ **5:25, 1** పేతురు **4:6** మరియు రోమా **8:9** చూడండి). దీనిని చేయుటకు నీవు చేసుకునే తీర్మానము కేవలము ప్రారంభ స్థానము మాత్రమే గాని నేను మీతో నా అనుభవమునుండియు మరియు దేవుని వాక్యమునుండియు చెప్పునది ఏమనగా మరియు ఇది ఒక తీర్మానమునకు మించినది అని చెబుతున్నాను, ఇది మన జీవితములలో పరిశుద్ధాత్ముని లోతైన పనియైయున్నది. దేవుడు తన వాక్యముతో, ఆ వాక్యమే మన ప్రాణాత్మలను విభజించేది (హెబ్రీ **4:12** చూడండి) మనపై పనిచేయును. మనము అన్నివేళలా ప్రేమలో స్థిరముగా నిలచి మరియు నడుచునట్లు మన చుట్టూ ఉన్న పరిస్థితులను ఆయన ఉపయోగించి మనకు శిక్షణనిచ్చును.

ఈ సంగతులన్నియు మనము చేయుటకు పిలువబడినాము గాని కేవలము అవి మనకు ఇవ్వబడలేదు, అవి మనలో తప్పక పనిచేయాలి. పులిసిన పిండి ముద్దంతటిలో తప్పక పని చేయునట్లు అది ఫలితాల నిమిత్తము దానిపై చిలకరించబడదు. అదే రీతిగా క్రీస్తు మనలో కూడా పనిచేయవలెను.

ఫిలిప్పీ **2:12**లో అపొస్తలుడైన పౌలు మీ స్వంతరక్షణను భయముతోను, వణకుతోను కొనసాగించుడని బోధించుచున్నాడు. దాని అర్థము పరిశుద్ధాత్ముడు మన ఆత్మలో నివసించుట ప్రారంభించుట మాత్రమే కాక మన జీవితములో లేక ప్రాణములో కూడా నివసించుటకు మనమాయనకు సహకరించవలెను. ఆయన మనలో సిలువ మరణక్రియను

లేక "స్వార్థమును చనిపోపచేయుట" అను క్రియను ప్రారంభించును. పౌలు "నేను దినదినము చనిపోవుచున్నాను" అని చెప్పినాడు (**1 కొరింథీ 15:31** చూడండి). మరొక విధముగా చెప్పినట్లయితే ఆయన దినదినము నిరంతరము "శరీరములో చనిపోవు" చున్నాని బయలుపరచినాడు. ఆయన శరీర సంబంధమైన మరణమును గూర్చి మాట్లాడుటలేదు గాని తన స్వచిత్తములో మరియు సొంతమార్గములలో చనిపోవుటను గూర్చి మాట్లాడినాడు.

## ఆత్మయు, జీవము / ప్రాణము మరియు శరీరము

> సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందా రహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక! **(1 థెస్స 5:23)**

మనము ఆత్మయు, జీవమును మరియు శరీరమైయున్నాము (**1 థెస్స 5:23** చూడండి). మన శరీరము మన ప్రాణమునకు మరియు ఆత్మకు కేవలం ఒక వాహనమువలె ఉన్నది. మనలో ఉన్న జీవము మరియు ఆత్మయను భాగములు నిరంతరము జీవించును. మనము మరణించినప్పుడు మన దేహము బూడిదగా మన్నుయై పోవునుగాని మన జీవము మరియు ఆత్మయు నిరంతరము జీవించును.

జ్ఞాపకముంచుకొనుడి, మనము యేసుప్రభువును మన హృదయములోనికి ఆహ్వానించినప్పుడు మన ఆత్మను పరిశుద్ధాత్ముడు తన గృహముగా, తన నివాసస్థలముగా చేసుకొనును. మన హృదయంలో ఆ స్థానము లేక స్థితినుండి మన జీవానికి ముఖ్యకేంద్రమైన ఆ స్థానం నుండి పరిశుద్ధాత్ముడు మన జీవములో పరిశుద్ధపరిచే ఒక ప్రక్రియను ప్రారంభించును (మన మనస్సు, మన చిత్తము మరియు మన భావోద్రేకములు). మన మనస్సు మన ఆలోచనలను గూర్చి చెబుతుంది గాని, దేవుని ఆలోచనలను చెప్పదు. దానిని మార్చుటకు పరిశుద్ధాత్ముడు మనతో పనిచేయును. **1 కొరింథీ 2:16** ప్రకారం మనము క్రీస్తుమనస్సును కలిగియున్నాము. మరియు రోమా **8**వ అధ్యాయము మనము రెండు మనస్సులను కలిగియున్నామని బోధించుచున్నది. శరీర మనస్సును మరియు పరిశుద్ధాత్మ మనస్సును కలిగియున్నాము. మనము దేవునితో ఏవిధముగా ఒడంబడిక చేసుకొనవలెనని ఆలోచించుటకు మనము తప్పక పరిశుద్ధాత్మునిచే బోధించబడాలి, ఆలోచించుట ద్వారా మనము దేవునికొరకు ఉపయోగించబడే పాత్రగా ఏవిధముగా ఉండాలనేది కూడా పరిశుద్ధాత్మునిచేత బోధించబడాలి. పాత ఆలోచనలు లేక తలంపులన్నియు తప్పక మనలోనుండి పరిశుద్ధపరచబడాలి.

మన హావభావాలు మనం ఏవిధంగా భావించుతామో లేక అనుభవించుతాయని చెప్తాము గాని పరిస్థితులను గూర్చియు మనుష్యులను గూర్చియు మరియు మనం చేసే తీర్మానమును గూర్చియు దేవుడు ఏవిధంగా భావిస్తాడనియు కాదు. కీర్తనలు **7:9** ప్రకారము దేవుడు హృదయాలను అంతరింద్రియాలను పరిశీలించును. మనము మానవతరమైన అహంభావాలతో కాక దేవుని ఆత్మ చేతనే కాని మానవపరమైన అహంభావాలతో మాత్రమే కదలించబడనంత వరకు తన ఆత్మ ద్వారా మనతో పనిచేయును.

అహంభావాల లోకంలో లేక భావోద్రేకాల లోకంలో జీవించుటయనునది మనకున్న సమస్యల్లో పెద్ద సమస్యయైయున్నది. భావాలు లేక మనస్తాపాలు అనునవి విశ్వాసుల జీవితాల్లో మొట్టమొదటి శత్రువుగా నిర్దేశించబడినది. మిగిలిన అన్నింటికన్నా అధికముగా దేవుని చిత్తము నుండి సాతాను నన్ను దూరపరస్తున్నాడను దానికి అలవాటుపడినారు. అహంభావాలనునవి చాలా బలమైనవియు మరియు వాటిని విడిచిపెట్టాలన్నా లేక తృణీకరించాలన్నా చాలా కష్టమైన సంగతి. అవి చంచలమైనవి నిత్యము మార్పు చెందేవి కాబట్టి వాటిని వెంబడించుట అతి ప్రమాదకరం. పరిస్థితులను గూర్చి దేవుడు అహంభావాలను కలిగియున్నాడు గాని అవి పరిశుద్ధమైనవి. శరీర సంబంధమైనవి కావు. మనం దేవుని హృదయాన్ని తప్పక వివేచించి లేక తెలుసుకొని మరియు ప్రతి పరిస్థితిలో ఆయన నడిపింపును వెంబడించవలెను.

మన చిత్తము మనకేమి కావాలని చెప్తుంది గాని దేవుడు కోరిన వాటినికాదు. చిత్తమనునది అహంభావాలను ఉపేక్షించును. అంతేకాకుండా మన తలంపులను కూడా నిర్లక్ష్యం చేయును. మనము ఎదుర్కొనే ప్రతినిర్ణయము ఇదే తుది ఎన్నిక కలిగియున్నది. మన చిత్తప్రకారమైన క్రియ ద్వారా నీవు నేను మంచి కార్యము చేయుటకు ఒకవేళ అది మనకిష్టము లేకపోయినను లేక దానిని భావించకపోయినను ఎన్నుకొనవచ్చును.

మనస్సు, చిత్తము మరియు అహంభావలను ఈ మూడింటిని యేసుక్రీస్తు ప్రభువు వారు ప్రభుత్వం క్రిందికి తీసుకొనివచ్చి ఒకసారి ఆయనను అనుమతించినయెడల మనము పరిణతి చెందినవారముగా లేక పౌలు చెప్పినట్లు ఆత్మీయులుగా లెక్కించబడతాము **(1 కొరింథీ 2:15** చూడండి**)**.

**1** కొరింథీ **3:3**లో అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన మీరు ఆయనలోనే ఆత్మవరములను అమలుపరచుచున్న శరీరానుసారులని చెప్తున్నారు. ఎందుకనగా వారు జీవమునకు వెలుపల లేక జీవము లేకుండా జీవించుచున్నారు. మనము బైబిలునందు ఈ వచనమును చదివి వున్నట్లయితే కొరింథీయులు శరీరమును, సాధారణమైన ప్రేరణలను వెంబడించినట్లు చూడగలము. "మీరింకను శరీరసంబంధులై

యయుండుటవలన ఇప్పుడును మీరు బలహీనులై యున్నారు కారా? మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా?".

ఆత్మీయత కానిదానినుండి తప్పించుకొనియుండుటకైన మార్గము నిమిత్తమై మనలను పరిశుద్ధాత్మచేత నడిపించబడుటకై మనము ఆయనను అనుమతించవలెను.

## పరిశుద్ధాత్మచేత నడిపించబడండి

> నేను చెప్పునది ఏమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు (గలతీ **5:16**).

దేవుని పిల్లలలో శరీరేచ్ఛలు చనిపోయి మరియు అవి ఎన్నడును వారిలో ఉండవని పౌలు చెప్పుటలేదు. ఆయన చెప్పినది ఏమనగా మనము ఆత్మానుసారముగా నడుచుకొనుటను ఎన్నుకొనవలెనని మరియు మనము ఈ తీర్మానము లేక ఎన్నిక చేసుకోవడం వలన మనలను నిత్యము శోధించే శరీరేచ్ఛలను మనము నెరవేర్చమని చెప్తున్నాడు.

మనలను నడిపించేందుకు మనకందుబాటులో అనేకం ఉన్నాయి. వాటిలో కొన్ని కొంతమంది మనుష్యులు, అపవాది మరియు వాని అనుచరులైన దయ్యపు శక్తులు, శరీరము (మన స్వంత దేహము, చిత్తము, మనస్సు లేక భావోద్రేకము) లేక పరిశుద్ధాత్మ దేవుడు. మనతో మాట్లాడే స్వరములు ఈ లోకంలో అనేకములున్నవి. తరచుగా కొన్నిసార్లు ఒకే సమయంలో అనేక స్వరాలు మాట్లాడతాయి. మనం పరిశుద్ధాత్ముని చేత నడిపించబడాలననునది ఒక ఆజ్ఞయైయున్నది. జ్ఞాపకముంచుకొనుడి. దేవుని చిత్తమును సంపూర్ణముగా ఎరుగునది ఆ పరిశుద్ధాత్ముడే. మనందరిలో నివసించుటకు దేవునిచే పంపబడినవాడు కూడా ఆ పరిశుద్ధాత్మ దేవుడే. దేవుడు మనలను ఏవిధంగా ఉండాలని నిర్మించాడో ఆ విధంగా ఉండుటకు మరియు దేవుడు మనం ఏమి కలిగియుండాలని కోరుకొనుచున్నాడో వాటిని కలిగియుండుటకు గుర్తింపుగా ఆ పరిశుద్ధాత్ముడు మనలో నివసించుటకు పంపబడినాడు.

మనందరికి సహాయము చేయు నిమిత్తము ఆ పరిశుద్ధాత్ముడు మనందరిలో నివసించుచున్నాడు.

మొదటగా ఆయన సహాయమును ఎల్లప్పుడు ఆహ్వానించక పోవచ్చును గాని దేవునికి స్తోత్రములు. ఆయన పట్టుదల గలవానిగా మరియు మనలను విడువని వానిగా ఉన్నాడు. మనము ప్రతిదినము మన జీవితమంతటిని ఎత్తిపట్టి మన శక్తినంతటిని కూడగట్టుకొని "పరిశుద్ధాత్ముడా, నా జీవితంలో ప్రతిస్థలములో లేక ప్రతి విషయములో నిన్ను ఆహ్వానించు చున్నానని చెప్పాలి".

నా జీవితంలో గత కొన్నిసంవత్సరములను తిరిగి గమనించి చూచినప్పుడు నేను భ్రమపుట్టింపబడిన దానిగా దేవునితో నా యాత్ర ఉన్నట్లు నేను చూడగలిగాను. ఆయన ఖచ్చితముగా నన్ను మార్చినాడు. ఇంకను మార్చుచున్నాడు. నేను పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందిన సమయంలో నా జీవితము లేక ప్రాణములను మరియు నా చుట్టు ఉన్న పరిస్థితులను బట్టి నేను అనేక సమస్యను కలిగియున్నాను. నా జీవితములో ఏమి జరుగుతుందో అను దానిని నేను కొద్దిగా గమనించగలిగాను. అప్పట్లోనేను దేవునిని నన్ను మార్చమని అడిగేదానిని. గాని నా జీవితంలో మరియు నాలో ఏమి మార్పు చెందవలసియున్నదనే సంగతి పట్ల పూర్తిగా ఎరుగనిదానిగా ఉంటిని. దేవుడు నాలో ఒక క్రమ పద్ధతిలో ప్రారంభించాడు. అది నెమ్మదిగాను నిశ్చలముగా లేక స్థిరముగాను మరియు నేను భరించగలిగినంత నడకను నేర్పేదిగా ఉన్నది. ఒక కంసాలిగా ఆయన అగ్ని దగ్గర కూర్చుని ఆ అగ్నిని మనలో మండింపచేయుటయే కాక మనలో మండే అగ్ని నుండి మనలకు అధిక వేడిమి తగులకుండా చూచుటయే కాక అది ఆరిపోకుండా జాగ్రత్తగా కాపాడును. ఆయన మనవైపు చూచినప్పుడు మరియు ఆయన ప్రతిబింబం మనలో ప్రకాశించినప్పుడు అగ్నిని ఆర్పివేయుట క్షేమమని దానిని ఆర్పివేయును. ఈ విధంగా జరిగినప్పటికిని మనకు కొన్నిమార్పులు, వ్యత్యాసమును మరియు కొన్ని దిద్దుబాటులు సమయానుకూలముగా అవసరమగును.

ఓర్పును గూర్చి దేవుడు నాలో పనిచేసినప్పుడు నాకెన్నో పరిస్థితులు ఎదురుపడినాయి. ఆ పరిస్థితిలో నేను ఓర్పును కలిగి ఉండవచ్చును. అప్పుడప్పుడు తరచుగా చెడుగా ప్రవర్తించినను గాని పరిశుద్ధాత్ముడు నన్ను ఒప్పింపచేస్తూ నాకు బోధించుచు మరియు దేవుని మహిమ కొరకు జీవించాలనే కోరికలను ఇస్తూ వచ్చాడు. క్రమక్రమముగా నెమ్మదిగా నేనొక స్థితిలో మార్పు చెంది అటుతరువాత మరొక దానిలో మార్పుచెందాను. సాధారణముగా నేను పోట్లాటల మధ్య కొంచెం విశ్రాంతి పొందుకునే దానను. తరచుగా ఆలోచనలను కాబోలు చివరకు నేను డిగ్రీ పూర్తిచేసి కేవలం నేను నేర్చుకొనవలసినది మరొకటి ఏదో ఒకటి ఉన్నదని కనుగొన గలిగాను.

పైన చెప్పిన మాటలు మీరు బాగుగా ఎరిగియున్నారనుకుంటా? నాకు తెలుసు ఆ మాటలు మీరు బాగుగా ఎరిగియున్నారని. ఎందుకనగా మనము నిజముగా అనుదినము ఈ లోకముచే, శరీరముచే లేక అపవాదిచే నడిపించబడుటకు బదులుగా పరిశుద్ధాత్మునిచే నడిపించబడే స్థలమునకు వచ్చియుండుటకు మనమందరము ఒకే విధానములో వెళ్లవలెను.

పరిశుద్ధాత్మ చేత నడిపించబడుటయనగా మనం తీసుకునే ప్రతిచిన్న మరియు పెద్ద తీర్మానములలో ఆయన ప్రమేయం ఉండవలెననియు, ఆయన మనలను సమాధానముతోను జ్ఞానముతోను మరియు అదే రీతిగా దేవుని వాక్యముతోను

నడిపించును. ఆయన మన హృదయములలోనుండి వెల్లనైన మరియు మృదువైన స్వరముతో మాట్లాడుతాడు. దీనినే మనము తరచుగా మనస్సాక్షి లేదా అంతరాత్మ అని పిలుస్తుంటాము. ఎవరైతే పరిశుద్ధాత్మ చేత నడిపించబడాలని కోరుకొనుచున్నారో వారు తప్పక తమ మనస్సాక్షికి వెంటనే స్పందించి దానిని వెంబడించాలి.

ఉదాహరణకు మనమొక సంభాషణలో మాట్లాడుచున్నప్పుడు మనలోపల మనకు అసౌకర్యముగా లేదా అసమాధానముగా ఉన్నట్లు భావించుట ప్రారంభమైతే అది మనకొకవేళ పరిశుద్ధాత్ముని సూచనగా భావించి మనము మన సంభాషణను మరొక కోణంలోనికి త్రిప్పవలసిన అవసరమున్నది. లేదా మనం మౌనంగా ఉండవలెను. మనం ఒకవేళ దేనినైనా కొనబోతున్నప్పుడు మన అంతరాత్మలో అసౌకర్యముగా భావించినయెడల మనం ఒక్క క్షణము ఆగి మనలోపల ఎందుకు ఇంత అసౌకర్యముగా ఉన్నదని వివేచింపవలెను. ఒకవేళ మనకు ఆ వస్తువు అవసరముండక పోవచ్చు. లేక అదే వస్తువు వేరొక స్థలములో తక్కువ ధరలో అమ్మకానికి ఉండవచ్చును. లేదా ఆ వస్తువు కొనుటకు ఇది అనుకూల సమయం కాకపోవచ్చు. జ్ఞాపక ముంచుకొనుడి. ఎందుకని ప్రతిదానిని గూర్చి మనము తెలుసుకొనవవసరం లేదు గాని కేవలం మనం విధేయత చూపవలసిన అవసరం ఉంది.

ఒకసారి నేను బూట్లు అమ్మే దుకాణంలోకి వెళ్లిన సందర్భం గుర్తుకు వస్తుంది. ఆ సమయంలో నేను దుకాణంలో అనేక రకములైన బూట్లు వేసుకొని పరీశీలిస్తున్నాను. అయితే అకస్మాత్తుగా నేనక్కడ అసౌకర్యముగా అనుభవించినాను. ఈ అసౌకర్యము వృద్ధిచెంది తుదకు "ఈ దుకాణములో నుండి బయటికి వెళ్లిపో" అని ప్రభువు స్వరము వింటిని. నేను నా భర్త డేవ్‌తో మనము వెంటనే ఇక్కడ నుండి వెళ్లిపోదామని చెప్పి మేమక్కడనుండి బయటికి వెళ్లినాము. అసలెందుకని నాకు తెలియదు లేదా నేను తెలుసుకోవలసిన అవసరం కూడా లేదు. దేవుడొకవేళ నా మార్గములో వచ్చే హాని నుండి ఆయన నన్ను రక్షించియుండవచ్చును. లేదా ఆ దుకాణంలో ఉన్న ప్రజలు కుటిల స్వభావం గలవారై యుండవచ్చును, లేకపోతే విధేయత కొరకు ఇది ఒక పరీక్షయై యుండవచ్చును. నేనింతకు ముందు చెప్పినట్లు దేవుడు కొన్నిమార్గాలలో ఎందుకాలాగున నడిపిస్తాడని తెలుసుకొనుట అన్నివేళలా మనకవసరం లేదు. మన భాగము లేదా మన పని విధేయత చూపుటయే. అది ఆయనను ఘనపరచును. మనమాయనను ఘనపరచినప్పుడు ఆయన మనలను ఘనపరచును (**1 సమూ 2:30** చూడండి).

అనేక సంవత్సరముల తరువాత నేను పరిణతి చెందిన దానిగా ఒక స్థానమునకు చేరుకున్నాను. అక్కడ నేనొక కార్యమును లేక సంగతులను బలవంతముగా లాగుకొని పొందుకొనవలసిన కోరిక నాటికి అవసరం లేదు. ఎందుకనగా ఆ కార్యములు లేక సంగతుల ద్వారా దేవుడు నాకు విలువైన పాఠములను బోధించి నేర్పుతున్నాడు. మొట్టమొదటిగా

మంచి స్థితిగతులను వెంబడించి తరుమనంత వరకు మంచి స్థితిగతులను కోరుకొనుటలో ఏ తప్పిదము లేదని నేను నేర్చుకొన్నాను.

వాస్తవానికి మనం దేవునిని వెంబడించి తరిమిన యెడల ఆశీర్వాదమును మరియు గొప్ప ఉన్నత స్థానము మనలను వెంబడించి తరుమును. జ్ఞాపకముంచుకొనుడి. యేసుప్రభువు మొదటిగా ఆయన రాజ్యమును అనగా ఆయన నీతిని, సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందమును వెదకిన యెడల అప్పుడవన్నియు (భోజనము మరియు వస్త్రముల వంటివి) మీకనుగ్రహింపబడునని చెప్పెను (మత్తయి **6:32,33** చూడండి).

నేను కూడా మనం చేసే సమస్తములో సమతుల్యతకై పరిణతి చెందిన బుద్ధిని లేక జ్ఞానమును అభివృద్ధిచేసుకొనుట అవసరమని నేర్చుకొన్నాను. కొంతమంది అధిక ఆసక్తి చూపి ఇతరులైన ప్రతి మనుష్యునికి చేయునిమిత్తం వెళతారు కాని తమ కొరకు మాత్రం ఏమియు చేసికొనరు. అతిగా తన్నుతాను తగ్గించుకొనుట కూడా సమతుల్యత తప్పినట్లును హద్దులేకుండా నడుచుకొనునట్లును ఉండును. **1** పేతురు **5:8**లో "నిబ్బరమైన బుద్ధిగలవారై మెళకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని తిరుగుచున్నాడు" అని చెబుతున్నది.

సమతుల్యముగా ఉండుటయనగా అది మనపై మనం పిచ్చి భ్రమగా ఉండకూడదు. మరియు మనము చేయునదంతయు మనకొరకు మాత్రమే చేసుకొనకూడదనియు అంతేకాకుండా మనము మరొక వైపు అతిగా వెళ్లకుండుటయు మరియు ఎన్నడు తమకొరకు మంచి చేసుకొనక పోవుటయను అర్ధమిచ్చును. ఉదాహరణకు నేను ఏదైనా కొనుగోలు చేసినప్పుడు నేను దేవుని అభిప్రాయమును వెదకుట నేర్చుకుంటాను.

నేనొకసారి ఉంగరమును చూసి దానిని ఎంతో ఇష్టపడినాను. మరియు దానిని కొనగల స్తోమత ఉన్నది. ఎందుకనగా అప్పటికే నేను కొంత ధనమును పొదుపు చేసినాను. కాబట్టి నేను దుకాణములోనికి వెళ్లి కొద్దిసమయం వేచియుండి అటు తరువాత దానిని గూర్చి ప్రార్థన చేసుకున్నాను. ఆ ఉంగరము కొంచెము విలువైనది. అయితే దానిని నేను కొనుగోలు చేసినట్లయితే దానిని బట్టి నేను నిత్యము ఆనందించగలనని నేనెరుగుదును. ఒక అర్థగంటసేపు వేచియుండి నా ప్రేరణ లేక ఉద్రేకమును పరీక్షించుకున్నాను. అటుతరువాత "దేవా ఈ ఉంగరము నాకొరకు కొనుగోలు చేయుట సరియైన పనేనా? ఈ ధనమును నీవు ఏం చేయమంటే నేను చేస్తానని నీవెరుగుదువు. గాని నీకిష్టమైతే నేను దానిని కొనుగోలు చేయవలెనని ఆశపడుచున్నానని"దేవునిని అడిగియున్నాను. దానిని కొనవద్దన్న అటువంటి ఒప్పింపు నాకు కలుగలేదు కాబట్టి ఆ ఉంగరము కొన్నాను.

కథకు అది గొప్ప ముగింపుగా ఉన్నది గాని అక్కడ ఇంకా ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి చేతికి ధరించే బ్రాస్లెట్. దుకాణంలో వస్తువులను చూపించి అమ్మే ఒక అబ్బాయి వచ్చి "ఈ బ్రాస్లెట్ రేపటి వరకు తగ్గింపు ధరలో అమ్మకానికి ఉన్నది. ఇది నీకు తగినది మరియు నీకు చాలా అందముగా ఉండునని" చెప్పినాడు.

నిజముగా నీవు దేనినైనా ఇష్టపడినప్పుడు అది సమతుల్యతకు సంబంధించిన సమస్తమును మరచిపోవునట్లు చేయును. నేను సంకోచించినాను గాని డేవ్‌ను చూచి "డేవ్, ఇటురా నీవు ఈ బ్రాస్లెట్ చూడాలని ఆశపడుచున్నాను" అని చెప్పినాను. ఒకవేళ దేవుడు అది నాకొరకు కొనమని చెప్పుతాడు అని నాలో నేను ఆలోచిస్తూ ఉన్నాను.

డేవ్ దానిని చూసి "అవును, చాలా బావున్నది. ఇది కూడా నీవు కావాలని కోరుకున్నట్లయితే నీవు దానిని కూడా తీసుకొనుమని" చెప్పినాడు.

నా హృదయములో నేను ఆ బ్రాస్లెట్ కొనకూడదనే సంగతి ఎరిగియున్నాను. కాని అది కొనుట ఏదో పాపమని మాత్రం కాదు. అది కొనుటలో ఎటువంటి తప్పిదములేదు. కాని ఆ సమయంలో నాకు కలిగే అతి గొప్ప ప్రయోజనమేమనగా ఏదో ఒకటి నాకు నిజంగా నచ్చియుండవచ్చును గాని అది నాకు అవసరం లేదు అను సంగతి నుండి నా గుణలక్షణమును నేను అభివృద్ధి చేసుకొనియున్నాను.

కొంతకాలము తరువాత దానిని ఇంకను ఆశించినట్లయితే దేవుడు నాకొరకు దానిని విడుదల చేయవచ్చునేమోయని నేను గ్రహించాను. గాని నా వెనుక తిరిగి జరిగిన సంఘటన గమనించినట్లయితే నా ఇష్టానుసారముగా నడుచుటకంటే ఆశానిగ్రహము అనునది ఎక్కువ సంతృప్తినిచ్చును.

డేవ్ వర్తకుని చిరునామా మరియు ఫోన్ నంబరున్న కార్డును ఆ దినము తీసుకొని వచ్చినాడు. దానిని బట్టి ఫోన్‌లో అతనితో బ్రాస్లెట్ ఇంకా తగ్గింపు ధరలో ప్రస్తుతం లేదా రాబోయే దినములలో అమ్మకానికి ఉన్నదా అని అడిగినాడు. కాని దానిని బట్టి నాలో ఎటువంటి సమాధానములేదు. దేనినైనా కొనుటకంటే సమాధానమనునది అతి విలువైనది. కాబట్టి నేను డేవ్‌తో మరలా ఆ దుకాణమునకు వెళ్లి బ్రాస్లెట్ కొనవద్దని చెప్పాను.

ఆయన ఆశ్చర్యమును ఒకసారి ఊహించండి. "అది నీకు వద్దా" అని అతనడిగాడు.

"అవును, అది నాకు కావాలి గాని ఈ సమయంలో అది కొనకుండా ఉండుటయే అతి గొప్ప సంగతి. ఇప్పుడు నాకు కావలసింది ఆ బ్రాస్లెట్ కాదు" అని చెప్పినాను.

పునాదిగా ఉండే గతము ఏమనగా మనము నిజముగా సంతోషంగా ఉండాలంటే మనం దేవుని మాటలు వినవలెను. ఏదైనా మనకు సరియైనదా కాదా అని మనము ఆయన నుండి

తెలుసుకుందాం. సమృద్ధియైన జీవితాన్ని ఏ విధంగా ఆనందించాలంటే దేవుని వాక్యము మనకిచ్చే విలువైన మార్గములను లేక త్రోవల్లోనే అందించగలము. "సుఖభోగముల" యందు ప్రవర్తించునది బ్రతుకుచుండియు చచ్చినదైయుండును **(1 తిమోతి 5:6)**. లోకములో ఉన్నవస్తువులన్నింటిచే మన దేహములను మనము వ్రేలాడచేసికొనవచ్చును గాని అంతరంగములో చచ్చినవారమై యుండాలి.

నేను సమృద్ధియైన జీవితంకంటే మిన్నగా నిష్ఫలమైన పనికిమాలిన డాగువస్తువులును, మరియు గాజులతో అలంకరణ కలిగియుండవచ్చును. నేను నా సమాధానమును విడిచిపెట్టి ఆ డబ్బులతో బ్రాస్లెట్ కొనినయెడల దానిని బట్టి నేనెన్నటికి ఆనందముగా ఉండలేనని నేను నమ్ముచున్నాను. నేను తళ తళ మెరుస్తూ ఆకర్షించబడే బ్రేస్లెట్‌ను కలిగివుండవచ్చు గాని వెంటనే ఆ తళతళ మెరుపులు నా సంతోషమును లేక ఆనందమును మసక మసకగా చేయును.

మనము కోరుకొనినది ఏదైనా ఒకదానిని మనం కొనకుండా ఉండేటట్లు దేవుడు మనలను ప్రేరేపించుచున్నాడని మనం భావించి మనలను మనము క్రమశిక్షణలో పెట్టుకొనినప్పుడు అది ఒక విత్తనము విత్తినట్లుండును. మనం విత్తినప్పుడు మనం ఎల్లప్పుడు పంటకోయుదుము. ఆ సమయమునుండి నేను ఎంతో కాలం క్రిందట విధేయత చూపి విత్తిన విత్తనం యొక్క పంటను గ్రహించకుండానే బహుశా ఎన్నో బ్రేస్లెట్‌లు వచ్చి నేను పంటను కోసియుండవచ్చును.

దేవుడు మనకొరకు మనం ఖర్చు పెట్టుటకు ధనమును విడుదల చేయుట లేదని మనం భావించినప్పుడు అది ఎందుకనగా పలుమార్లు లేక తరచుగా ఆయన ఆధనమును ఇతరుల జీవితాలలో విత్తాలని కోరుచున్నాడు. అది నాకెంతో మంచిదైయున్నది. ధనము కొన్ని శారీరకమైన వస్తువులన్నింటికంటే మిన్నగా నాకు సంతోష సమాధానములను కలుగజేస్తుంది. దేవుడు మనకిచ్చేవాటికంటే మిన్నగా మనమెప్పుడును దేవునికియ్యలేము. ఎవరైతే ఇంకను ఆత్మీయతలో లేకుండా లేక శారీరకంగా ఉన్నారో వారికిది ఒక బంధమైయున్నది. ఇటువంటి వారు తాము ఏదైనా చేయుటకు పొందుకొనినయెడల దానిని వారు బహు అరుదుగా పొందుచున్నారని భావించవచ్చు. ఏదేమైనను మనలో ఎవరైతే పరిశుద్ధాత్మ నడిపింపును వెంబడించాలని ఎంచుకుంటారో వారికి సిలువ వేయబడుతున్న ఇటువంటి జీవితము సంతోషకరమైనది. శరీరము తన స్వంతమార్గమును తృణీకరించనట్లు భావించినప్పుడు వచ్చే శ్రమలను బట్టి మనము నిజముగా ఆనందించవచ్చును. ఎందుకనగా ఉన్నతమైనవియు మరియు పరిశుద్ధమైన సంగతులు జరుగుతాయని మనము ఎరిగియున్నాము.

మన స్వంత ఇచ్ఛలకు ఇష్టులుగా ఉండుటకంటే ఎల్లప్పుడు దేవునికి ఇష్టులుగా ఉండుట ఎంతో శ్రేష్టకరమైనది. రోమా **8:13**లో ఎందుకని వివరముగా చెప్పబడినది. "మీరు

శరీరానుసారముగా ప్రవర్తించినయెడల చావవలసిన వారైయుందురు గాని ఆత్మచేత శారీరక క్రియలను చంపిన యెడల జీవించుదురు".

విశ్వాసులైనవారు ఎవరైతే ఇంకను శారీరకముగా ఉన్నారో నిజానికి వారెన్నడూ జీవించుటలేదు గాని మనలో నివసించుచు మనలను శారీరక క్రియలలో చనిపోయే వారిగా మనలో పనిచేస్తున్న పరిశుద్ధాత్మతో అలవాటుపడి పనిచేయుచు సొంత ఇచ్ఛలకు కాదని దేవునికి అవునని ఎవరైతే మనలో చెప్తారో వారు నాణ్యమైన జీవితమును అనుభవిస్తారు. అది ఎంతో ఆశ్చర్యమైనది. మనము నీతియు సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందమును కలిగియున్నాము (రోమా **14:17** చూడండి). మరలా నేను చెప్పునది ఇది ఎంతో ఆశ్చర్యమైనది లేక ఎంతో రమ్యమైనది!

## ఆత్మ ఫలము

> అయితే ఆత్మ ఫలమేదనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు (గలతీ **5:22-23**)

ఈ లేఖనభాగము మనము పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు ఫలము యొక్క వివిధ రకములను మనము ఫలించవచ్చని వివరించుచున్నది. యోహాను **15:8**లో మీరు బహుగా ఫలించుటవలన దేవుడు మహిమపరచబడునని యేసుప్రభువు చెప్పినాడు. మరలా యేసుప్రభువు మత్తయి **12:33** లో చెట్టు దాని పండువలన తెలియబడునని చెప్పాడు. మత్తయి **7:15, 16**లో యేసుప్రభువు ఈ పద్ధతినే ప్రజలకు అన్వయించి చెప్పాడు. ఈ వచనములన్నియు విశ్వాసులమైన మనము ఏ రకమైన ఫలమును ఫలించుచున్నామోయని లక్ష్యముంచమని చూపించుచున్నాడు. మనము పరిశుద్దాత్ముని యొక్క మంచి ఫలమును ఏవిధంగా ఫలించగలము.

దేవుడు దహించు అగ్నియైయున్నాడని మనము చూచినాము. యేసుప్రభువు పరిశుద్ధాత్మతోను మరియు అగ్నితోను బాప్తిస్మమిచ్చుటకు పంపబడినాడని కూడా చూసినాము. మన జీవితాలను కాల్చివేయుటకు దేవుడు అగ్నిని అనుమతించనంతవరకు మనమెన్నటికిని ఫలము కనుపరచలేము.

యోహాను **15:2**లో యేసుప్రభువు మాటలను మనము గమనించి చూచినయెడల ఫలము ఫలించుట కొరకు తీసిపారవేయుట లేక నరికిపారవేయుట అవసరమైయున్నది. "నాలో ఫలింపని ప్రతి తీగెను (ఫలించుటను నిలిపివేసే లేక ఆపివేసే తీగ) ఆయన తీసి

పారవేయును. ఫలించు ప్రతి తీగ మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును". మన జీవితాలలో పరిశుద్ధాత్ముని అగ్ని చేయు పనిని పనికిరాని తీగలను నరికి తీసి పారవేయునట్లు పరిశుద్ధాత్ముని అగ్ని మన జీవితాలలో పనిచేసే ఒక విధముగా వివరించవచ్చును. అగ్ని అనునది పరిశుద్ధపరచుట కొరకు మరియు శరీరమరణము కొరకు అవసరమైయున్నది. నరికి తీసిపారవేయుట అనునది ఎదుగుట కొరకు అవసరమైయున్నది. చనిపోయిన సంగతులు మరియు అక్రమమార్గములలో వెళ్ళుతున్న సంగతులు తప్పక నరికి తీసి పారవేయవలెను. దానిని బట్టి నీతియను మస్తకి వృక్షములుగా మనం దేవుని కొరకు విలువైన ఫలములను ఫలించవచ్చును (**యెషయా 61:3** చూడండి).

మా ఇంటా బయటా ఉన్న పాత వృక్షములకు అనవసరమైన కొమ్మలను నరికి తీసి పారవేయవలెనని డేవ్ నిర్ణయించిన సందర్భమును నేనెన్నటికిని మరచిపోను. వృక్షము యొక్క బాహ్య భాగములను సన్నగా చేయుట కొరకు ఆ వృత్తిలో నైపుణ్యత గలవారిని తీసుకొని వస్తున్నానని డేవ్ నాతో చెప్పినప్పుడు దానిని గూర్చి నేనెక్కువగా ఆలోచించలేదు. గాని నేనింటికి వచ్చి కొమ్మలను కత్తిరించుటలో లేక నరికి తీసిపారవేయుటలో నైపుణ్యమున్న మనుష్యులు తమ ఇష్టప్రకారముగా మా చెట్టును సన్నగా చేయుట చూసినప్పుడు అది నన్ను భయపెట్టినట్లు నేను భయముతో నిండియుంటిని.

డేవ్ "వచ్చే సంవత్సరం వరకు కొద్దిగా వేచియుండుము. మరలా చెట్టు అందముగా ఉండునని" చెప్పినాడు.

అయితే ఓపికతో వేచియుండుట నాకిష్టములేదు.

ఒకప్పుడు బలమైన కొమ్మలతో మరియు రసముతో నిండియున్న చెట్టు ఇప్పుడు సన్నగా పళ్ళలోని వ్యర్థమైన పదార్థాలను తీసే పుల్లలుగా ఉండుటను బట్టి దానివైపు చూసే ఇష్టం నాకు లేదు. కాని ఆ చెట్టు లేక వృక్షము ఇంతకుముందుకంటే ఎంతో సుందరముగాను మరియు ఎటువంటి బలమైన గాలులు వచ్చినను అనేక సంవత్సరముల వరకు నిలిచియుండే శక్తిని కలిగియున్నది. గలతీ **5**వ అధ్యాయములో శరీరము యొక్క పాపముల పట్టికయు మరియు ఆత్మఫలముల యొక్క గుణలక్షణముల పట్టిక వ్రాయబడినది. యాంప్లిఫైడ్ బైబిలునందు **22**వ వచనములో "మనం ఉన్న ఆయన సన్నిధే కార్యమును సంపూర్ణముగా నెరవేర్చునని వ్రాయబడినది". ఆత్మఫలములోని లక్షణములన్నియు యేసుప్రభువులో మాత్రమే చూడగలము. ఆ లక్షణములు లేక గుణలక్షణములు ప్రేమ, సంతోషము, సమాధానము, ధీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, మరియు ఆశానిగ్రహము మనలో ఈ ఫలములు ఫలింపచేయాలని లేక ఈ ఫలములను ఉత్పత్తిచేయాలని ఆ ఫలము చాలా పెద్దదిగాను మరియు మిక్కిలి రసముతో నిండి అందరు ప్రశంసించేలాగున ఉండాలని వుండే మనలో నివసించే ఆ పరిశుద్ధాత్ముని గురియైయున్నది.

ప్రేమ యనునది నిత్యము నిలిచే ఫలము మరియు అది ఎన్నటికిని వాడని ఫలము. మనము ఫలించునిమిత్తము మన పట్ల ఆయన చూపే ప్రేమలో మనము మెలకువగా ఉండి ఇతరులను ప్రేమించుట ద్వారా ఆయన ప్రేమలో నివసించి శోధనలకు స్పందించుట ద్వారా శ్రమలను సహించుచు మనము దేవుని ప్రేమలో నిలిచివుండవలెను. మనము దేవునిని మరియు ఇతరులను ప్రేమించాలనే ఆజ్ఞను నెరవేర్చిన యెడల మనమాయన స్నేహితులుగా లెక్కించబడుదుమని యేసు ప్రభువు చెప్పెను.

> మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినప్రకారము, ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ. తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువైన ప్రేమ గలవాడెవడును లేడు. నేను మీకాజ్ఞాపించువాటిని చేసినయెడల, మీరు నా స్నేహితులై యుందురు **(యోహాను 15:11-14).**

నీవు దేవునికెంత సమీపంగా ఉండాలని ఆశపడుతున్నావు? ఆయన స్నేహితునిగా ఉండాలని ఆశపడుచున్నావా? ఆయన నిజముగా ఏమైయున్నాడోనని తెలుసు కొనవలెననియు మరియు ఆయన నిజముగా చూడాలనియు నీవు కోరుకొనుట లేదా? యేసుప్రభువు ప్రజలను ప్రేమించిన రీతిగా మనము కూడా ప్రేమించుటయనునది మనలను దేవునికి స్నేహితులనుగా చేయును. చాలా మంది ప్రజలు "దేవునికి స్నేహితునిగా ఉండుటకు నేనెంతటి వాడనని?" చెప్పుదురు.

> మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని అని యోహాను **15:16**లో ప్రభువు చెప్పాడు.

మనము దేవునిని మరియు ఇతరులను ప్రేమించినప్పుడు మనము దేవుని చిత్తమునకు వెలుపల ఉన్న సంగతులను మనం అడుగమని ఈ వచనములు స్పష్టముగా సెలవిచ్చుచున్నాయి. ఒకవేళ మనము దేవునిని మరియు ఇతరులను మిగిలిన కోరికలన్నింటికంటే ముందు పెట్టిన యెడల మనమేమి అడిగినను ఆయన మనకు తప్పక అనుగ్రహించును. ఈ ప్రేమించే గుణము మన హృదయములు పవిత్రముగా ఉంచును. మనము దురుద్దేశముతో దుర్మార్గముతోను మరియు స్వంత భోగేచ్ఛల నిమిత్తం అడిగినప్పుడు దేవునియొద్దనుండి మీరేమియు పొందుకొనలేక పోవుచున్నారని యాకోబు

తన పత్రికలో స్పష్టముగా వ్రాసియున్నాడు (యాకోబు 4:3 చూడండి). కాని ప్రేమ శాశ్వతకాలముండును, అది ఎన్నడును విఫలము చెందదు (1 కొరింథీ 13:8 చూడండి).

గర్వము, సణుగుడు, మూర్ఖత్వము మరియు ఇతరులను అదుపులో పెట్టుటవంటి లక్షణములను పరిశుద్ధాత్ముడు మార్చివేసి వాటి స్థానములో సాత్వికము, దయ, లోబడుట మరియు పొందుపడు స్వభావము వంటి లక్షణములను ఒక వ్యక్తిలో పెట్టినప్పుడు వాటిని ప్రజలు గమనించగలరు. ప్రస్తుత ప్రపంచము వాస్తవమైనది లేదా నిజమైనది ఏమైనా ఉన్నదాయని ఎదురుచూస్తుంది. అది నటనాపరమైన ఆత్మీయతతో, వట్టిమాటలతో నిజముగా పనిచేయని జీవములేని సూత్రాలతో మరియు కేవలం చలనములతో వెళ్లుచున్నవి. క్రీస్తులో విశ్వాసులమైన మనము మనలో ఉన్న పరిశుద్ధాత్మునికి సహకరించి ప్రపంచం వెదకుచున్న సత్యమును మనమందించుదము.

## ఫలమును పరిశీలన చేయువానిగా ఉండుము

కాబట్టి మీరు వారి ఫలములవలన వారిని తెలుసుకొందురు (మత్తయి 7:20)

నీ సొంత ఫలమును మరియు ఇతరుల ఫలమును పరీక్షించుము. ఇతరులకు తీర్పు తీర్చుటకొరకు మరియు విమర్శలు చేయుటకొరకు వారిని పరీక్షించవద్దు గాని వారేమైయున్నారని చెప్పుకొనుచున్నారో ఆ విధముగా ఉన్నారా అని మాత్రమే పరీక్షించుము. ఆత్మలను పరిశీలన చేయుటకు ఇది ఒక విధమైన మార్గము మరియు దీనిని బట్టి మనము సమస్యలనుండి దూరముగా ఉండగలము.

సంవత్సరముల తరబడి రోజంతా కూర్చుని నేనొక యాపిల్ చెట్టులాగా ఉన్నానని మరియు "నేనొక యాపిల్ చెట్టును" అని బొబ్బరింతలు పెట్టేదానిని. గాని నేనెన్నడూ యాపిల్ ఫలాలను ఫలించలేదు.

ఒకసారి నేను మరియు నా భర్త ఫ్లోరిడాలో ఉన్నాము. ఆ సమయంలో నేనొక చెట్టును చూశాను. అది చాలా ఆకర్షణీయంగా ఉన్నదని భావించాను. "ఇదేమి చెట్టు?" అని నేనడిగినాను. నా భర్త గాని లేక అక్కడ ఉన్న వారిలో ఎవరో ఒకరు చెప్పుటకు ముందుగానే ఆ చెట్టు కొమ్మలకు పిందెలుండుట చూసి "ఇది నారింజ చెట్టుకదా" అని నేనే చెప్పాను. నేను దాని ఫలముల వలన తెలుసుకొనగలిగాను.

క్రైస్తవులు తరచుగా బాహ్యపరమైన సూచనలను మోసుకెళుతూ ఇతరులకు తాము విశ్వాసులమని చెప్పుకొనుటకు ప్రయత్నిస్తారు. ఆటో మొబైల్స్‌పై బంపర్ స్టిక్కర్లు అన్నవి

దీనికి మంచి ఉదాహరణ. ఈ సూచనలను డ్రైవర్ ఒక క్రైస్తవుడని అయితే ట్రాఫిక్‌లో అతడు ఏరకమైన ఫలములను ఫలించుచున్నాడు? అనే సంగతులను తెలియచెప్పుచున్నవి. వారు వేగ పరిమితులకంటే తక్కువ వేగముతో నడుపుతున్నారా? లేక వేగ పరిమితులను మించి అతివేగముగా నడుపుతున్నారా? ట్రాఫిక్‌లో వీరిని ఆపివేసే వేరే డ్రైవర్ (వాహనం నడిపే సారధి) తన బండిని నడుపుతూ వెళ్లుతున్నట్లయితే వీరి స్పందన ఏవిధంగా ఉంటుంది. ఇవే వారేమైయున్నదనుటకు నిజమైన సూచనలు.

నీవు మరియు నేను ఒక పెద్ద పరిశుద్ధగ్రంథము మోసుకొని పోవచ్చు. క్రైస్తవాభరణములు అనగా సిలువను ధరించుకొనవచ్చును. మన వాహనములపై బంపర్ స్టిక్కర్లు కలిగియుండ వచ్చును. విస్తారమైన సాహిత్యపుస్తకములతో పెద్ద గ్రంథశాలను మన ఇంటిలో అనుకూల స్థలములో స్వంతగా ఏర్పాటు చేయవచ్చును. వీటన్నిటిని మనము చేయవచ్చును గాని ఇప్పటివరకు మనకు ఎటువంటి మంచి ఫలము ఫలించుటలేదు. మనం పరిశుద్ధాత్మ ఫలముయందు లక్ష్యముంచవలెను. ఎందుకనగా పరిశుద్ధాత్ముడు ఆ ఫలములయందు లక్ష్యముంచాడు. మనలో ఆయన తన నివాసము ఏర్పరచుకొనుట వలన ప్రాముఖ్యమైన ఉద్దేశములలో ఒకటి ఆయన తన ఫలము ఫలించు నిమిత్తము ఎడతెగకుండా మనలో పనిచేయుచున్నాడు.

యోహాను **15**వ అధ్యాయములో యేసుప్రభువు మనలను మరియు ఆయనతో మన సంబంధమును జీవముగల నిజమైన ద్రాక్షావల్లికి పోల్చినాడు. ఆయనే నిజమైన ద్రాక్షావల్లి మనము తీగెలమైయున్నాము. యోహాను సువార్త **15**వ అధ్యాయములో చెప్పినప్పటికీ మనలను నరికి లేక అనవసరమైన తీగలను కత్తిరించి తీసి పారవేసే వ్యవసాయకుడిగా పరిశుద్ధాత్ముడు చేయుచున్నాడనియు మరియు మనం ఫలించకుండా అడ్డుకొనుటకు వ్యర్థమైన కలుపు మొక్కలను మనలో ఉంచేది కూడా ఆయనేయని చెప్పవచ్చును.

దేవుడు మనందరిలో ఒకతోటను నాటినాడు. ఆ తోటలో వ్యవసాయకునిగా పరిశుద్ధాత్మను ఆయన నియమించినాడు. "మేము దేవుని జతపనివారమై యున్నాము, మేము దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నాము" **(1 కొరింథీ 3:9).**

ఒక వ్యవసాయకుడు తోటలో ఫలములను ఉత్పత్తి చేయుటకు తోడ్పడును. ఆవిధముగా మనలో చేయుటకే పరిశుద్ధాత్ముడు పంపబడినాడు. ఆ పరిశుద్ధాత్ముని సహాయంతో దేవుని కొరకు మంచి ఫలములను మనం ఫలించవచ్చు.

> ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను. నా ప్రియ సహోదరులారా, మీరీసంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు

> వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. అందుచేత సమస్త కల్మషమును, విర్రవీగుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. యాకోబు **1:18-21**

ప్రతిదినము మీ స్వంతఫలమును పరీక్షించుకొనుము. ఒకవేళ ఏదైనా అనారోగ్యముతో లేక కుళ్లిపోయినట్లుండిన యెడల పరిశుద్ధాత్మ సహాయమును అడిగి దానిని లేకుండా చేసికొని నూతన పంటను ఉత్పత్తి చేయుము. ఒకవేళ నీవు ఒక చిన్న ఫలము కలిగియుండి అది వృద్ధికాకుండా ఉండవచ్చును. అది ఒక కొమ్మకు చాలా చిన్నదిగా ఏమంచికి పనికి రాకుండా ఏ మంచి చేయకుండా ఉండవచ్చును. ఒకవేళ నీకు ఇంకొద్దిగా ఎరువు అవసరమై యుండవచ్చును. ఇటువంటి ఉదాహరణే యేసుప్రభువు ఉపయోగించి ఒక ఉపమానమును చెప్పినాడు.

## మంచి ఫలము ఫలించుడి

> మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను - ఒక మనుష్యుని ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను. అతడు దాని పండ్లు వెదక వచ్చినప్పుడు ఏమియు దొరకలేదు. గనుక అతడు - ఇదిగో మూడేండ్లనుండి నేను ఈ అంజూరపు చెట్టున పండ్లు వెదకవచ్చుచున్నాను. గాని ఏమియు దొరకలేదు; దీనిని నరికివేయుము, దీనివల్ల ఈ భూమియు ఏల వ్యర్థమైపోవలెనని ద్రాక్షతోట మాలితో చెప్పెను. అయితే వాడు - అయ్యా, నేను దానిచుట్టూ త్రవ్వి, యెరువు వేయుమట్టుకు ఈ సంవత్సరము కూడా ఉండనిమ్ము; అది ఫలించిన సరి, లేనియెడల నరికించి వేయుమని అతనితో చెప్పెను లూకా **13:6-9.**

నేను దేనిని గూర్చి మాట్లాడుచున్నానో దానికి ఇది చాలా మంచి ఉదాహరణగా ఉన్నది. ఒకవేళ మనము మంచిఫలము ఫలించకపోయినయెడల అప్పుడు మనము, కేవలం మేడగదిని పుచ్చుకొన వలెను.

రక్షణ తరువాత దేవుడు మన పట్ల గొప్ప ప్రణాళికలు కలిగియున్నాడు లేనియెడల ఆయన మనలను ఈ లోకమునుండి తీసుకొని పోయివుండవచ్చును. మనము ఒకవేళ ఆయన ప్రణాళికలను వెంటాడని యెడల అప్పుడు మనము కేవలం కొంత స్థలమును

ఆక్రమించుకొని మనకొరకును దేవుని కొరకును మరియు మిగిలిన ఇతరుల కొరకును ఎటువంటి మంచి చేయకయుంటున్నాము. మనము ఒకవేళ ఆయన ఆశీర్వాదములకు విరుద్ధంగా శ్రమపడిన యెడల ఆయన తన గృహములో నుండి పరలోకమునకు మనలను తీసికొనుపోవుట అనునది మనకు మంచిదియైయున్నది. మనము ఆయన మార్గములకు బదులుగా మన సొంతమార్గములను వెంబడించినప్పుడు మనము ఖచ్చితముగా ఆయనను మహిమపరచుటలేదు మరియు మనమాయన గుణాతిశయములను ఇతరులకు కనుపరచుటలేదు.

వ్యవసాయకుడైన దేవుడు ఇంకొంతకాలము నాలో వ్యవసాయపు పనిచేయుటకు ఎల్లప్పుడు ఇష్టపడుచున్న దానిని బట్టి నేనాయనకు ఎంతో కృతజ్ఞురాలనైయున్నాను. ఒకవేళ మనపై మనము ఆశను విడిచిపెట్టినప్పటికిని ఆయన మనపై ఆశను విడిచిపెట్టుటను తిరస్కరించుచున్నాడు.

నేను మాట్లాడుచున్న ఫలము అనగా ప్రేమ, సంతోషము, సమాధానము, ధీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము మరియు ఆశానిగ్రహమను ఈ ఆత్మ ఫలమును పరిశుద్ధాత్మను తమలో నివాసముగా కలిగియున్నవారెవరైనను ఫలించవచ్చును. ఈ సంగతులన్నియు ఏదైనా ఒక వృక్షముగా అభివృద్ధి చేసుకొనవలెను గాని విశ్వాసులమైన మనందరము మనలో తప్పక ఇటువంటి ఆత్మఫలమును ఉత్పత్తి చేయవలసిన అవసరమున్నది.

యేసుప్రభువు యోహాను **15:4**లో ఏ తీగయు తనంతట తానే ఫలించదని చెప్పినరీతిగా ఆ తీగ తప్పక ద్రాక్షావల్లిలో నిలిచియుండవలెను. ఈ కారణమును బట్టి తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ దేవునితో సహవాసము మరియు సన్నిహిత సంబంధము కలిగియుండుట యనునది అతి గొప్ప ప్రాముఖ్యమైన సంగతి.

మనము ప్రభువు సన్నిధిలో నిలిచియుండవలసిన అవసరమున్నది. ఇది ఒక వృక్షము సూర్యకాంతిని స్వీకరించుట ఎంత ప్రాముఖ్యమైనదో మనము కుమారత్వమును స్వీకరించుట కూడా దానికి సరిసమానత్వముగా అంతకు మించిన ప్రాముఖ్యతయైయున్నది. వృక్షమునకు నీళ్లు పోయునట్లు యేసుప్రభువు తన సంఘమునకు దేవుని వాక్యముతో నీరు కట్టుచున్నాడు (ఎఫెసీ **5:25-26**).

ఫలము ఫలించుట కొరకు ఆజ్ఞాపించబడిన నియమాలను లేక ఆజ్ఞలను మనము వెంబడించినయెడల, అనగా - నాటబడుటకు, వేరుపారుటయు, కుమారత్వముతో పునాదివేయుట, సమృద్ధియైన దేవునివాక్యముతో నీరు కట్టుట మరియు వ్యవసాయదారునికి అప్పగించు కొనుట. అప్పుడు మనము మంచి ఫలము ఫలించుదుము.

# 16

## పరిశుద్ధాత్మ సహవాసము

ప్రభువైన యేసుక్రీస్తు కృపయు (దయ మరియు ఆత్మీయ ఆశీర్వాదములు) దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును (కలసి పంచుకొనుట మరియు పాల్గొనుట) మీకందరికిని తోడైయుండును గాక! **(2 కొరింథీ 13:14)**

పరిశుద్ధాత్మలో సహవాసము ఇతర విశ్వాసులతో సహవాసమును మరియు వ్యక్తిగత ఆత్మతో సహ సంబంధమును చూపించును. పరిశుద్ధాత్ముడు మనలో నివసించుచున్నాడు కాబట్టి ఆయనతో సంబంధము మరియు సహవాసము కలిగియుండుటకు మనము ఎక్కువ దూరము వెళ్లవలసిన అవసరంలేదు.

ఎన్నో సంవత్సరములు సంఘములో ఆరాధన ముగింపు సమయములో పలికే ఆశీర్వాద వచనములకు హాజరైనాను. ఆ ఆశీర్వాద ప్రార్థనలో "పరిశుద్ధాత్ముని అన్యోన్య (సన్నిహిత) సహవాసము మీకు తోడైయుండును గాక!" అనే మాటలు ఎల్లప్పుడు ఇమిడియున్నవి. అవి ఉచ్ఛరింపునకు ఆత్మీయముగా నున్నవి గాని దాని అర్థమునకు సంబంధించి నాకు ఎటువంటి అవగాహన కూడా లేదు. ఇటువంటి అనుభవము కలిగినవారు అనేకులు ఉన్నారని నేను నమ్ముచున్నాను.

ఈ పుస్తకము ప్రారంభములో నేను తెలియజేసినరీతిగా ఆయన ఎల్లప్పుడు నాలో ఉన్నాడనే సంగతి ఎరుగకనే దేవునికి చేరువకావడానికి ప్రయత్నించి అనేక సంవత్సరములు గడిపినాను. అప్పట్లో నేను సహవాసమును అనుభవించవచ్చును గాని కేవలం నేను సంఘనియమాలను మరియు సంఘ సూత్రాలను మాత్రమే వెంబడించితిని. నేను ఎంతగానో శ్రమపడినాను మరియు అపజయాలు పొందుతున్నాననే భావించేదానను. నిజానికి అసలు నేను ఏ సమయములో ఏమి చేయవలసియున్నదో దానిని చేయుటకు సహాయము చేయు నిమిత్తము ఎల్లప్పుడు ప్రభువు నాలో ఉన్నాడు.

పరిశుద్ధాత్ముడు మనకు సహాయము చేయుటకు వస్తాడు ఎందుకనగా నిత్యము ఆయన సహాయము మనకవసరమని ఆయన ఎరిగియున్నాడు. అవసరతలో సహాయము నిమిత్తము సిగ్గుపడవలసిన పనిలేదు ఎందుకనగా మన మానవ జీవితములో అదొక భాగమైయున్నది.

**1** యోహాను **1:3**లో "నిజముగా మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది". ఈ సహవాసము లేక అన్యోన్యత మనలో నివసించే పరిశుద్ధాత్ముని ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది.

నేను ఒక గృహములో నా భర్తయైన డేవ్‌తో నివసించుచున్నాను. మేము అతి సమీపముగా లేక చాలా దగ్గరగా జీవిస్తున్నాము. నేను నా భర్త డేవ్ ఇద్దరము కలిసి పనిచేస్తాము. ఎక్కువ పనులు ఇద్దరం కలిసే పనిచేస్తాము. అయితే కొన్నిసమయాల్లో నా భర్త గోల్ఫ్ అనే ఆట ఆడటానికి వెళ్తాడు. ఆ సమయములో నేను ఆయనతో ఫోన్‌లో మాట్లాడతాను. ఆయన ఒకవేళ టి.వి.లో ఆటలు చూస్తుండవచ్చును. నాకు ఆటలపై అంతగా ఆసక్తి లేకపోయినను నేను అదే గృహములో నివసించుచున్నాను. భోజనము కలసి భుజిస్తాము, కలసి వండుకుంటాము మరియు ఉదయకాలం, సాయంకాలం అన్నివేళలా ఒకే స్నానాలగదిని ఇద్దరము వాడతాము. మేము ఎడతెగక ఎల్లప్పుడు మాట్లాడుకోముగాని ఇద్దరము ఒకరిపట్ల ఒకరు మెళకువగా ఉంటాము. ప్రాముఖ్యమైన మరియు ప్రాముఖ్యముకాని సంగతులను గూర్చి నేను డేవ్‌తో మాట్లాడతాను. ఆయన నాతో మాట్లాడినప్పుడు నేను వింటాను. సహవాసము కేవలం మాట్లాడుట మాత్రమే కాదు గాని దీనిలో వినుట కూడా ఉన్నది.

డేవ్ మరియు నేను కొన్ని సందర్భాల్లో మౌనముగా ఉండి ఆనందిస్తాము. కొన్ని సమయాలలో ఎవరితోనైనా ఒకరితో మౌనముగా ఉండే సౌకర్యము కలిగియుండుట ఎంత అద్భుతముగా ఉంటుందోయని దానిని గూర్చి ఇరువురము తరచుగా మాట్లాడుకుంటాము. ఏదైనా ప్రాముఖ్యమైన నిర్ణయము తీసుకునే ముందు మేము ఒకరినొకరము సంప్రదించుకొని, ఒకరినొకరము గౌరవించుకొని ఇరువురి అనుమతిని బట్టి చేస్తాము.

సామెతలు **3:6**లో "నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును". నా మట్టుకైతే దేవుని అధికారమునకు ఒప్పుకొనుటయనగా నా క్రియలను గూర్చి ఆయన ఏమి ఆలోచిస్తున్నాడనే జాగ్రత్త కలిగియుండుట మరియు నా స్వచిత్తము కంటే ఆయన చిత్తమును కోరుకొనుటయే.

యిర్మీయా **2:13**లో దేవుడు "నా జనులు రెండు నేరములు చేసియున్నారు. జీవజలముల ఊటనైన నన్ను విడిచియున్నారు, తమకొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్లు నిలవని తొట్లను తొలిపించుకొని యున్నారు". మొదటిగా మరియు అతి పెద్ద ప్రాముఖ్యమైన తప్పిదము ఏమనగా దేవునిని విడిచిపెట్టుట, ఆయనను ఎరుగనన్నట్లు ప్రవర్తించుట మరియు ఆయన

లేడని భావించుటయే. యిర్మీయా **2:32**లో "నా ప్రజలు లెక్కలేనన్ని దినములు నన్ను మరచి యున్నారు". అది ఎంతో విషాదకరముగా ఉన్నది. అంతేకాకుండా దేవుడు ఒంటరివాడనో లేక దేవుడు విచారకరుడనే విధముగా వినబడుచున్నది.

ఒకవేళ నాపిల్లలు నన్ను మరచిపోవుటను నిశ్చయముగా నేను ఇష్టపడను. నేను నాకున్న ఇద్దరు పిల్లలతో మాట్లాడకుండా అనేక దినములు గడుపలేను. నాకున్న ఇద్దరు కుమారులు పరిచర్య నిమిత్తము మాతో కలసి ప్రయాణం చేస్తున్నారు. వారు ఒకవేళ పరిచర్య నిమిత్తము వేరొక దేశమునకు వెళ్లినను రెండు మూడు రోజులకొకసారి ఫోన్ చేసి మాతో మాట్లాడతారు.

ఇటీవల కాలంలో డేవ్ మరియు నేను మా ఇద్దరి కుమారులలో ఒక కుమారుని ఇంట్లో రెండురోజులు రాత్రులు భోజనము చేయుటకు ఒకే వరుసలో కూర్చుని భుజించినాము. అయినప్పటికి మరుసటి దినము నా కుమారుడు మమ్ములను ఆ రోజు సాయంత్రం నిమిత్తము వారు చేయుచున్న సంగతులను చూడమని చెప్పుటకు మరియు ఆరాత్రి నిమిత్తము మాతో కలసి ఏదైనా పనిచేయాల్సి ఉన్నదా అని అడుగుటకు పిలిచినాడు. వారు మమ్ములను పిలుచుటకు గల కారణాలలో ప్రాముఖ్యమైనది ఒకటి వారు చేయుచున్న సమస్త విషయాలలో మేము చేయుచున్న సహాయము నిమిత్తము మమ్ములను భార్యభర్తలుగా అభినందించుటకు పిలిచినారు.

ఈ విధమైన సంగతులే మంచి సంబంధ బాంధవ్యాలు కట్టబడుటకు మరియు కలిగియుండుటకు దోహదపడతాయి. కొన్ని సందర్భములలో చిన్నచిన్న విషయాలే చాలా ప్రాధాన్యత వహించి ప్రాముఖ్యమైనవిగా ఎంచబడును. నా పిల్లలు చేసిన దానినిబట్టి నేను వారిచే ప్రేమించబడుచున్నాని భావించినాను. నాలోని నా వాదము వారు నన్ను ప్రేమించుచున్నారని చెప్పవచ్చును కాని నేను దానిని భావించుట అనునది ఎంతో మంచిదై మరి నిశ్చయత కలిగియుండును.

దేవుడు తన ప్రియమైన పిల్లలకు తోడైయుండే విధానము ఆ విధముగా నుండును. మనము ఆయనను ప్రేమిస్తున్నామని ఆయన ఎరిగియుండవచ్చును గాని ప్రత్యేకముగా ఆయనతో మనము కలిగియున్న సహవాసము ద్వారాను, మన క్రియల ద్వారాను మన ప్రేమను ఆయన కూడా అనుభవించవలసియున్నది.

## సహవాసము చేత నూతనమగుట

మనమున అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహాప్రేమచేత (సహవాసము చేత) మనలను క్రీస్తుతో కూడా (ఐక్యపరచి) బ్రదికించెను (ఎఫెసీ **2:5**).

మనకు జీవమిచ్చుటకు సహవాసము అనునది మనకు పరిచర్య చేయును. మనము దానిచే నూతన పరచబడినాము. అది మన బ్యాటరీలకు చార్జి చేయును. దేవునితో సహవాసము మరియు ఐక్యపరచబడుట ద్వారా మనము బలవంతులముగా చేయబడుటయే గాక, మన ఆత్మలకు శత్రువైన సాతానును ఎదుర్కొన బలమైన శక్తిమంతులుగా చేయును (ఎఫెసీ **6:10-11** చూడండి).

మనము దేవునితో సహవాసము చేయుచున్నప్పుడు, శత్రువైన సాతాను నుండి మనలను మనము కాపాడుకునే ఒక రహస్య స్థలములో మనముందుము. కీర్తనలు **91**లో ఈ రహస్య స్థలమును గూర్చి మనము చదువుతాము. మొదటి వచనములో ఎవరైతే నివసిస్తారో వారు సమస్త శత్రువులను ఓడిస్తారు. "మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు (నీ యెదుట ఎటువంటి శత్రుబలము నిలువలేదు)".

దేవుని సన్నిధే రహస్యస్థలమని నేను నమ్ముచున్నాను. మనము ఆయన సన్నిధిలో ఉన్నప్పుడు మనమాయన సమాధానమును అనుభవించగలము. ఒక విశ్వాసి తన చుట్టూ ఎటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ లెక్కచేయక సమాధానముతో నిలిచియుంటే ఆ విశ్వాసిని సాతాను ఏమియు చేయలేదు. కొన్ని సమయాలలో ఈ విధముగా చేయుట చాలా కష్టమే గాని మనము పరిశుద్ధాత్మ ద్వారా దేవునితో సహవాసము మరియు అన్యోన్యత కలిగియున్నప్పుడు దాని ద్వారా మనము స్థిరముగా నిలబడుటకు కావలసిన శక్తిని రాబట్టుకుంటాము.

కీర్తనలు **16:8**లో "దేవుడు నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుక నేను కదల్చబడను". అని చెప్పబడినది. కీర్తనలు **31:20** ప్రకారము "మనుష్యుల కపటోపాయములు మనకంటకుండా మరియు మనుష్యుల వాక్కలహమును మాన్పివేసి మనలను ఆయన సన్నిధి చాటున దాచుచున్నాడు". యెషయా **54:17** ప్రకారం మనకు విరోధముగా రూపింపబడిన ఏ ఆయుధమును, మనకు విరోధముగా మాట్లాడుటకు సాతాను ప్రేరేపించే మనుష్యుల మాటలు వర్ధిల్లవు. దేవునిలో ముందుకు వెళ్లేవారిని నిరుత్సాహపరచు నిమిత్తము మరియు బలహీనపరచు నిమిత్తము ఇటువంటి చర్యలు చేయబడును. అయితే మనము దేవునితో సహవాసము చేయుటవలన ఇటువంటి ప్రతికూల పరిస్థితులనుండి ప్రతికూల దాడులనుండి మనలను దాచును.

దేవునితో మనకున్న సహవాసమును సాతాను ద్వేషించును. ప్రతిదినము మనము ప్రభువుతో సన్నిహిత సహవాసము కలిగియుంటే అది ఎంత బలమైనదో దానిని వాడెరుగును. వాడు వాని ఛాయాశక్తులతో ఆ అన్యోన్య సహవాసమునకు విరోధముగా పోరాడును.

అనుదినము దేవునితో నాణ్యమైన సమయమును గడుపుట ఒక సవాలుగా ఉన్నదనే విషయమును ఒకవేళ విశ్వాసిని అడిగినా వారు ఎల్లప్పుడు ఔననే చెబుతారు.

ప్రతిదినము మనకు ఇతరత్రా కార్యక్రమముల నిమిత్తము (ఉదాహరణకు టి.వి. చూచుటకు లేక వినోదముల నిమిత్తము ఏదో ఒకదానిలో పాల్గొనుట) విస్తారమైన సమయముండును గాని దేవునితో సహవాసము కొరకు, ఆయనకు ప్రార్థన చేయుట కొరకు మరియు ఆయన వాక్యము చదువుట కొరకు నాణ్యమైన సమయము గడుపుట చాలా కష్టతరమైన సంగతిగా నున్నది. మనకున్న కేవలం అత్యవసరమైన పెట్టెలోనుండి మనందరము దేవునిని బయటికి తీసుకొని వచ్చి మన అనుదిన జీవితములో ఆయనను అనుమతించవలసిన అవసరమున్నది. మనలను అధికముగా ప్రేమించేవారు వారియొక్క అత్యవసరములలో మాత్రమే మనతో మాట్లాడినప్పుడు మనము ఏవిధముగా భావిస్తాము? నిజానికి, అది మన సంబంధమును నాశనము చేయును.

సంకట సమయములలో కార్యములను జరిగించుట గూర్చి దేవుడు నాకు విలువైన పాఠములను బోధించినాడు. యేసుప్రభువు "నా యొద్దకు రండని" చెప్పినాడు గాని సెల్‌ఫోన్‌లో మన స్నేహితులైన ముగ్గురులో ఎవరికో ఒకరికి ఫోన్ చేయమని చెప్పలేదు. ప్రజలు మా కొరకు ప్రార్థన చేయండని అడిగేదానికి నేను విరుద్ధముగా చెప్పుటలేదు గాని ప్రజలయొద్దకు మనము పరుగిడినట్లయితే మనము స్వస్థతను కనుగొనలేము గాని కేవలము కట్టు నిమిత్తము సహాయమును కనుగొనగలము.

స్థిరమైన అత్యవసరతలను తప్పించుకొనుటకు ప్రభువును యెడతెగక లేక శ్రద్ధతో వెదకుటకు దేవుడే నాపై ముద్రవేసినాడు. ఒకప్పుడు ఎప్పుడో ఒకసారి లేక నా జీవితములో పెద్ద సమస్య వచ్చినప్పుడు మాత్రమే నేను దేవునిని వెదకే దానిని. కడకు అత్యవసర స్థితిలో జీవించే జీవితము నుండి నేను ఎన్నటికి బయటికి రావాలని కోరుకొనని ఎడల సమృద్ధియైన ఆశీర్వాదములు మరియు గొప్పగా అభివృద్ధి చెందుతున్న సమయాలలో కూడా నేను నిరాశలో ఉన్నానని నాకు దేవుడు అవసరమైయున్నాడని ఆయనను వెదకవలసిన అవసరము నాకున్నదని నేను నేర్చుకున్నాను.

ఇశ్రాయేలు ప్రజలు అభివృద్ధి చెందిన లేక వర్ధిల్లిన సమయాలలో దేవునిని మరచిపోయినట్లు మన జీవితాలలో అన్నియు మంచిగా సక్రమముగా ఉన్న సమయాలలో దేవునికి తక్కువ ప్రాధాన్యతను ఇస్తాము. క్రింది విధానములోని దేవుని హృదయ ద్వారమును జాగ్రత్తగా పరిశీలన చేయండి: "మనము కేవలము నిరాశ లేక నిస్పృహలలో మాత్రమే దేవునిని వెదకినయెడల అప్పుడు ఆయన మనలను ఎల్లప్పుడు నిరాశలేని నిస్పృహలలోనే ఉంచుతాడు. ఎందుకనగా ఆయన మనతో సహవాసము చేయుట కొరకు నిత్యము ఎదురుచూస్తూ ఉన్నాడు".

మనము దేవుని దగ్గరకు వచ్చినప్పుడు ఆయన ఎల్లప్పుడు మనలను సమస్యల నుండి తప్పించును మరియు వాటినుండి బయటికి విడిపించును. ఒకవేళ మనము నిత్యము జయించే స్థలములో ఉండాలని ఆశపడినయెడల మనము తప్పక ఎల్లప్పుడు ఆయనను శ్రద్ధతో

వెదకవలెను. సొలొమోను ఈ ప్రాణాధారమైన సత్యమును నేర్చుకొని ఈ జ్ఞానమును క్రింది విధముగా వ్యక్తపరచినాడు. "దేవునియందు భయభక్తులు కలిగి ఆయన సన్నిధికి భయపడువారు క్షేమముగానుందురు" (ప్రసంగి **8:12** చూడండి).

*సంబంధ బాంధవ్యములు సహవాస బాంధవ్యాలపై కట్టబడతాయి* అనే సత్యమును మనము ఎన్నటికిని మరచిపోకూడదు.

## వ్యక్తిగతముగా పొందుకో

దాసుడు తన యజమానుడు చేయు దానిని ఎరుగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను, ఎందుకనగా నేను నా తండ్రివలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని (యోహాను **15:15**)

మనము దేవునిని వ్యక్తిగతముగా తెలుసుకొని పొందుకొనవలెనని దేవుడు ఆశపడుచున్నాడు. ఆయన మనలో నివసించుట ద్వారా ఆయన దీనిని రుజువు పరచినాడు. ఒక వ్యక్తి మరొక వ్యక్తిలో జీవించుట లేక నివసించుట కంటే ఇంకా ఎక్కువైన వ్యక్తిగత సంబంధమేముండును?

ఒకవేళ దేవుడు మనతో కొంత దూరం లేక ఎడబాపును కోరుకొనినయెడల, వృత్తిపరమైన ఏదైనా సంబంధమును కోరుకొనినయెడల ఆయన దూరముగానే నివసించి యుండేవాడు. ఆయన అప్పుడప్పుడు మనలను దర్శించి యుండవచ్చును గాని మనలో తన గూడు కట్టుకొని స్థిరముగా మనలో నివసించుటకు మనలోకి వచ్చియుండే వాడు కాడు.

యేసుప్రభువు సిలువలో మరణించినప్పుడు ఆయన సర్వశక్తుడైన దేవునితో వ్యక్తిగత సంబంధము నిమిత్తము ఒక మార్గమును తెరచినాడు. అది ఎంత ఆశ్చర్యకరమైన ఆలోచన! ఒకసారి దానిని గూర్చి ఊహించండి; దేవుడు మన వ్యక్తిగత స్నేహితుడు!

ప్రాముఖ్యమైన ఒక వ్యక్తిని గూర్చి మనకు తెలిసినప్పుడు ఆయనను గూర్చి "ఓ, ఔను, ఆయన నాస్నేహితుడు. తరచుగా ఆయన ఇంటికి నేను వెళ్తాను. నా ఇంటికి ఆయన వస్తాడని అవకాశము వచ్చినప్పుడల్లా చెప్పేందుకు ఇష్టపడతాము. ప్రతిదినము దేవునితో ముచ్చటించి మరియు సహవాసము కలిగి మనవంతు మనము చేసి ఆయనను వెంబడించినయెడల మనము కూడాదేవునినిగూర్చి ఆ విధముగా చెప్పవచ్చును.

## దేవుడు మనపై మత్సరపడును

ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా అను లేఖనము చెప్పునది వ్యర్థమని అనుకొనుచున్నారా? (యాకోబు **4:5**)

అక్కడ ఒక వచనములో మనము ఈ విధముగా కలిగియున్నాము. పరిశుద్ధాత్ముడు తనను మనము ఆహ్వానించాలని ఆశపడుచున్నాడు. మనతో సహవాసము కొరకు ఆయన ఆశపడుచున్నాడు లేక తృష్ణగొనుచున్నాడు.

మీ జీవితాన్నంతటిని తెరచి మీ హృదయమంతటితో "పరిశుద్ధాత్ముడా మిమ్మును ఆహ్వానించుచున్నాను, నీవు నీ నివాసమును నాలో ఏర్పాటు చేసుకొనినందుకు నేనెంతగానో ఆనందించుచున్నానని" చెప్పండి.

యాకోబు **4:4** ప్రకారము మనము దేవునికి ఇయ్యవలసిన దానికంటే ఎక్కువగా ఈ లోక సంబంధమైన సంగతులకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు వివాహములో దేవునితో చేసిన ప్రమాణమును త్రెంచివేసి అక్రమ సంబంధమైన ప్రేమను కలిగిన అపనమ్మకస్తురాలైన భార్యవలె ఆయన మనలను చూచును. మనలను ఆయనకు నమ్మకస్థులనుగాక, ఆయనతో మనము సమీప సంబంధమును మరియు సహవాసమును కలిగియుండుట నిమిత్తము కొన్ని సమయాలలో మన జీవితములో మనలను ఆయనకు దూరముగా ఉంచే కొన్ని సంగతులను ఆయన తీసివేయును.

మనకును మరియు దేవునికిని మధ్యలో మరేదైనా ఉద్యోగమును మనము అనుమతించిన యెడల మనము ఆ ఉద్యోగమును కోల్పోవచ్చును. ఒకవేళ ధనము మనలను దేవునికి దూరముగా ఉంచిన యెడల దేవునికి దూరముగా ఉండుటకంటే బీదవారముగా ఉండుట శ్రేష్టము. మన పరలోకపు తండ్రికిని మరియు మనకును మధ్యలో జయము వచ్చిన యెడల మనము ఉన్నత స్థాయికి బదులుగా తక్కువస్థాయిని పొందుకొనవచ్చును. మన జీవితములో స్నేహితులు మొదటి స్థానమును తీసుకొనినయెడలను, మనంతట మనము ఒంటరితనము ననుభవించవచ్చును. సాధారణముగా ఒంటరిగానున్న ప్రజలు దేవునికి అతి సమీపస్థులగుదురు. మనము కలిగియున్నదంతయు ఒక వ్యక్తియైన యెడల ఆ వ్యక్తిని గూర్చి మనము శ్రేష్టముగా తెలుసు కొనుటయనునది ఎంత ఆశ్చర్యము.

నా జీవితములో ఒక సమయాన ఒంటరి తనముతో కడస్థాయికి వెళ్లినాను. నేను నా కుటుంబమును కలిగియున్నాను గాని నా స్నేహితులందరిని నేను కోల్పోయినాను. దేవుడే కావాలని నేను ఇష్టపడేవారిని మరియు నేను ఎవరితోనైతే సంతోషముగా ఉంటున్నానో వారిని నా నుండి దూరపరచినాడని నాకనిపించినది గాని నేనసలు దానిని అర్థము చేసుకొనలేదు. తరువాత వారిపై నేను అమితముగా ఆధారపడుచున్నానని గ్రహించినాను. వారు ఆలోచించేదానికి అనుగుణముగా మరియు వారు ఏమి చేస్తే ఆవిధముగా నేను వెళ్లినాను. దేవుడు తన ఆత్మచేత నేను నడిపించబడాలని కోరుచున్నాడు గాని నా స్నేహితులచేత నడిపించబడాలని కోరుటలేదు. వారినుండి ఆయన నన్ను దూరపరచకపోయిన యెడల

మరియు ఆయనలో ఆయన ప్రేమలో వేరుపారుటకు సమయము తీసుకొనకపోయిన యెడల ఈ దినమున నేను చేయుచున్న సేవను నేను కలిగియుండే దానను కాదు.

మత్తయి **6:33**లో "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహించబడును" అని చెప్పినరీతిగా లక్షలకొలదిగా ప్రజల జీవితాలలో నిజముగా దేవునికి మొదట స్థానమును ఇవ్వకపోవుట వలన వారాశించిన సంగతులను వారు పొందుకొనుట లేదు.

లూకా సువార్తలో దేవునికి మొదటి స్థానమును ఇచ్చిన ఒక వ్యక్తిని మరియు మరొక వ్యక్తి తనకును తన దేవునికిని ఉన్న సహవాసము మధ్యలోకి ఈలోకపరమైన చింతలను అనుమతించిన విధానమును మనము కనుగొనగలము.

## మరియ – మార్త

> అంతట వారు ప్రయాణమై పోవుచుండగా, ఆయనయొక గ్రామములో ప్రవేశించెను. మార్త అను ఒక స్త్రీ ఆయనను తన ఇంట చేర్చుకొనెను. ఆమెకు మరియ అను సహోదరియుండెను. ఈమె యేసు పాదములయొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండెను. మార్త విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందరపడి, ఆయన యొద్దకు వచ్చి – ప్రభువా, నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచిపెట్టినందున, నీకు చింతలేదా? నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను (లూకా **10:38-40**).

ప్రభువు మార్త మరియు మరియలను దర్శించుటకు వచ్చెను. మార్త, యేసయ్య కొరకు సమస్తము సిద్ధపరచుటకొరకు తొందరపడినది. ఆమె ఇల్లు శుభ్రము చేయుచు వంట చేయుచు మరియు సమస్తమును సరిగాచేసి ఆయనచే మెప్పు పొందుటకు ప్రయత్నించు చున్నది. మరొకవైపు మరియ యేసుప్రభువుతో సహవాసము కలిగియుండు నిమిత్తము వచ్చిన అవకాశమును తీసుకున్నది. మార్త తన సహోదరిపై కోపపడినది. అంతేకాకుండా ఆమె సహోదరి లేచి ఆమెకు సహాయము చేయాలని కోరుకొన్నది. అంతమాత్రమే కాకుండా తన సహోదరిపై యేసుప్రభువుకు ఫిర్యాదు చేస్తూ యేసయ్యా, నీవైనా నాకు సహాయము చేయమని మరియతో చెప్పుమనెను.

> అందుకు ప్రభువు – మార్తా, మార్తా, నీవనేకమైన పనులను గూర్చి విచారముకలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే. మరియ ఉత్తమమైనదానిని

ఏర్పరచుకొనెను, అది ఆమె యొద్దనుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను **(లూకా 10:41-42).**

యేసు ప్రభువు "మార్తా, మార్తా," అని చెప్పబడిన రెండుమాటలలో మనము గ్రహించిన దానికంటే ఎక్కువైన అంతర్గత భావమును సూచించును. మార్త అనుబంధముల కొరకు తొందరపడుచున్నది. ఈమె అన్యోన్యతకు పైగా పనిని ఎంచుకున్నది. అందును బట్టి మార్త సమయమును నిరుపయోగము చేసుకొనుటయే గాక ప్రాముఖ్యమైన లేక ఉత్తమమైన దానిని కోల్పోతుంది.

మరియు జ్ఞానమును ఉపయోగించుకొని యేసయ్య వచ్చిన సందర్భమును ఒక అవకాశముగా స్వీకరించినది. మిగిలిన తన జీవితకాలమును శుభ్రపరచుట కొరకు గడిపి ఉండవచ్చును గాని యేసయ్య తన ఇంటికి వచ్చినాడు కాబట్టి ఆయన ఆహ్వానించబడినాడని ఆయన భావించునట్లు ఆమె కోరుకొన్నది. ఆయన తనను మరియు మార్తను చూడవచ్చినాడు గాని, తమ యొక్క శుభ్రమైన గృహమును కాదు. దీని అర్థము శుభ్రమైన గృహము అంత ప్రాముఖ్యమైనది కాదని కాదుగాని ప్రతిదానికి ఒక సమయమున్నది కాబట్టి ఈ సమయము గృహమును శుభ్రము చేయు సమయము కాదు. నా జీవితములో అధికశాతము మార్తవలె ఉన్నది. ప్రస్తుతము నేను పశ్చాత్తాపపడే విషయాల్లో ఒకటి నా పిల్లలు పసిపిల్లలుగా ఉన్న సమయములో వారితో నేను ఆలనా పాలనా విషయములో ఎక్కువ సమయం గడుపలేదు. నా కుమారుడు అమ్మా దీనిని చేద్దామా అని ఏదైనా అడిగినప్పుడు నాకు సమయం లేదు నేను బిజీగా ఉన్నానని చెప్పినాను. కనీసం ఐదు నిమిషాల సమయము గడిపినను అప్పుడు మా అనుబంధములో చాలా వ్యత్యాసముండేది. అంతేకాకుండా అది నా కుమారుడు పెద్దవాడైన తరువాత అనగా ఇప్పుడు ప్రస్తుతమున్న ఫలముకంటే అధిక ఫలమును ఫలించుటకు దోహదపడియుండేది.

ప్రస్తుతము నేను నా పిల్లలందరితో సమీప సంబంధము కలిగియున్నాను. తొంబది తొమ్మిది శాతం వరకు నేను నాపనిని నిలిపివేసి నా పిల్లలతో సమయము గడుపుతాను. ఎందుకనగా ఆ అనుబంధము యొక్క ప్రాముఖ్యతను నేను గ్రహించినాను. ఒక సత్యమేదనగా దేవుడు నిలిచియుండే సంబంధాలను మరియు దగ్గరి సంబంధాలను అభివృద్ధి చేసుకొనుటకు మరియు వాటిలో ఆనందించు నిమిత్తము మనకు సమయమనుగ్రహించి యున్నాడు కాబట్టి దానిని సద్వినియోగ పరచుకొనవలెను. మనందరము దేవునిని ప్రేమించుట కొరకు మరియు ఒకరినొకరు ప్రేమించుట కొరకైయున్నాము. చాలామంది క్రైస్తవులు ఒకరికి ఒకరు సేవ చేసుకొనుట కూడా దేవునికి పరిచర్య చేయునట్లుగా భావించక వేరే వాటిని బట్టి తొందరపాటుగా లేక బిజీగా ఉంటుంటారు.

మనందరము జ్ఞానమును ఉపయోగించుకొని దేవుని సన్నిధి అందుబాటులో ఉన్నప్పుడు దానిని మనము కోల్పోవద్దు. కొన్ని సమయాలలో పరిశుద్ధాత్ముడు ప్రార్థించమని మనలను పురికొల్పుటను లేదా ప్రేరేపించుటను మన ఆత్మలో మనము గమనించినప్పుడు కూడా మనము పనిచేయుటకు లేదా ఆడుకొనుటకు ప్రాధాన్యతను ఇస్తాము. ఆయన మనలను పిలిచినప్పుడు వెనువెంటనే మనము స్పందించాలి. ఉదయకాలము లేదా సాయంకాలము తరచుగా మనము ప్రభువుతో సమయము గడుపుతామని వాగ్దానము చేసి, ఆ సమయము వచ్చినప్పుడు ఆయనతో సహవాసము చేయుటలో మరియు ఆయనకు ప్రార్థించుటలో విఫలమవుతూ కొన్నిసార్లు ఆ మార్గములలో నుండి మనము బయటికి వెళ్లుచూ ప్రభువుతో ఏవిధంగా చెప్పగలుగుచున్నాము?

ఎల్లప్పుడు జ్ఞానముతో ప్రభువుని శ్రద్ధగా లేక జాగ్రత్తగా వెదికేవారి కొరకు క్రింద తెలుపబడిన ఆశీర్వాదము వేచియున్నది.

నన్ను ప్రేమించువారిని నేను ప్రేమించుచున్నాను. నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొందురు. ఐశ్వర్య ఘనతలును స్థిరమైన కలిమియు నీతియు నాయొద్ద నున్నవి. మేలిమి బంగారముకంటెను అపరంజికంటెను నావలన కలుగు ఫలము మంచిది. ప్రశస్తమైన వెండికంటె నావలన కలుగు వచ్చుబడి దొడ్డది. నీతిమార్గమునందును న్యాయమార్గములయందును నేను నడచుచున్నాను. నన్ను ప్రేమించువారిని ఆస్తికర్తలుగా చేయుదును. వారి నిధులను నింపుదును" **(సామెతలు 8:17-21).**

అనుదినము దేవుని కొరకు కొంతసమయము కేటాయించుము. ఆయనను కనుగొను నిమిత్తము దూరముగా వెళ్లవలసిన అవసరములేదని జ్ఞాపకముంచుకొనుము. కేవలము కళ్లు మూసుకొని నీ హృదయములో నిశ్చల ప్రశాంత సమయములో ఆయనను నీవు కనుగొందువు. ఆయన పంపిన పరిశుద్ధాత్ముడు ఎల్లప్పుడు అక్కడే నీ కొరకు వేచియున్నాడు. నీనుండి ఎటువంటి అవధానము లేకుండా ఆయనను ఒంటరిగా విడిచి పెట్టకుము. ఆయన నీలో నివసించుటను బట్టి ఆయన సంతోషించునట్లు నీవు ప్రవర్తించుము. నీ హృదయమును గృహములో ఆయన నివసించునట్లు ఆయనను హృదయ పూర్వకముగా ఆహ్వానించుము. ఆయనకు కావలసిన సౌకర్యములన్నింటిని సమకూర్చుము. ఆయన నీతో సమస్తము పంచుకొను నిమిత్తము వచ్చినాడు కాబట్టి నీవును సమస్తము ఆయనతో పంచుకొనుము.

# 17

# అన్నిటిలో అద్భుతమైనది

> దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు (ఎఫెసీ **1:14**)

మనకొరకు రాబోయే శ్రేష్టమైన సంగతులకు పరిశుద్ధాత్ముడే మన అభయమైయున్నాడు. నేను తరచుగా చెబుతాను; ముఖ్యముగా నేను పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు, "ఇది చాలా మంచిదైయున్నది. పరిపూర్ణ మహిమ అనునది ఏవిధముగా ఉంటుందనే దానిని నేను ఊహించలేక పోవుచున్నాను".

మనదైన స్వాస్థములోనుండి మనము ఒకవేళ **10** శాతము (సాధారణముగా పొందే శాతం) అనుభవించినయెడల దేవునిని ముఖాముఖిగా చూస్తామని చెప్పబడిన వాగ్దానమును గూర్చి నేను ఆలోచించినప్పుడు నేనెంతో ఆశ్చర్యపడుచున్నాను. అక్కడ కన్నీరుండదు, అక్కడ బాధలుండవు. అక్కడ మరణమే ఉండదు. ఇది ఎంత ఆశ్చర్యము.

ఎఫెసీ **1:13-14**లో బైబిలు గ్రంథము మనము పరిశుద్ధాత్మ చేత ముద్రించబడినామని సెలవిచ్చుచున్నది. మనందరము పాపమునుండియు మరియు వాటి ప్రభావములన్నిటి నుండియు, ఆ కడవరి దినమున నాశనమునుండి కాపాడబడి మనకు విమోచనము కలుగునిమిత్తము ఆ పరిశుద్ధాత్ముని అభయమువలన సురక్షితముగా చేరుకొంటాము. ఇది ఎంత ఆశ్చర్యమో ఒకసారి ఆలోచించండి. పరిశుద్ధాత్ముడు మనలో ఉండి మనము విశ్రాంతి తీసుకొనబోయే ఆ కడవరి స్థలము కొరకు భద్రపరచుచూ ఉంటున్నాడు. ఆ కడవరి స్థలము ఏ సమాధుల దొడ్డిలాంటిది కాదుగాని పరలోకములో మనకొరకు సిద్ధపరచే నివాస స్థలములు లేక రాజభవనములు (యోహాను **14:2** చూడండి).

ఈ పుస్తకము ముగింపులోనికి నేనొస్తుండగా పరిశుద్ధాత్ముడు మనలో నివసించుట అనే ఈ గొప్ప ఆశీర్వాదమును గూర్చి నేను ఆలోచించినప్పుడు ఇది నాకు ఎంతో ఆశ్చర్యమును మరియు అద్భుతమును పుట్టించుచున్నది. ఆయన మనలను గొప్ప కార్యములు చేయుటకు ప్రేరేపించును. మన గమ్యము లేక గురిలన్నింటి నిమిత్తము ఆయన తన శక్తిని మనకు దయచేయును. ఆయన మనకు అతి సమీపముగా ఉండి నేను నిన్ను ఎన్నడును విడువను ఎన్నడును ఎడబాయనని సెలవిచ్చుచున్నాడు.

నీవు మరియు నేను యేసుక్రీస్తు విశ్వాసులమైతే మనము పరిశుద్ధాత్మ దేవుని నివాసమై యున్నామనే సంగతిని గూర్చి ఒకసారి ఆలోచించుము. మన జీవితాలలో ఇది నిజమయ్యే వరకు దీనిని గూర్చి మనము మరలా మరలా ధ్యానించుచుండవలెను. ఒకవేళ మనము ఈ విధముగా చేసినయెడల మనము ఎన్నడును నిస్సహాయులముగా, నిరీక్షణ లేనివారముగా లేక శక్తిలేనివారముగా ఉండము. ఎందుకనగా ఆయన మనలను శక్తితో నింపుటకు మరియు మనలను బలపరచుటకు ఆయన మనతో ఉంటానని వాగ్దానము చేసినాడు. మనము ఎన్నటికి స్నేహితులు లేనివారముగాను మరియు మార్గము లేక త్రోవలేనివారముగా ఉండము ఎందుకనగా ఆయన మనలను నడిపించుననియు మరియు మనతో ఎల్లప్పుడు వస్తాననియు, మనకు తోడుగా ఉంటాననియు వాగ్దానము చేసినాడు.

ఈ సంగతులన్నింటిని మీతో పంచుకొనుటను గూర్చి నేనెంతో ఉత్సాహపడుచున్నాను. నేను పంచుకొనిన ఈ సంగతులన్నియు మరియు వాటి అద్భుతములన్నియు మీ హృదయములను తెరువజేసేవిగా ఉండాలని నేను యథార్థముగా ప్రార్థించుచున్నాను.

పౌలు తన శిష్యులలో ఒకడును యవ్వనస్థుడైన తిమోతికి "నీకు అప్పగింపబడిన ఆ మంచి పథార్థమును మనలో నివసించు పరిశుద్ధాత్మ వలన కాపాడుము" అని **2** తిమోతి **1:14**లో వ్రాసినాడు.

నేను మీతో పంచుకునే ఈ సత్యము చాలా ప్రశస్తమైనది కాబట్టి దీనిని కాపాడుకొనుమని మీ హృదయంలో  భద్రపరచుకొనుమని మిమ్ములను ప్రోత్సహించుచున్నాను. ఇది మీనుండి జారిపోయేటట్లు దానికి మీరు అనుమతించవద్దు. మీరు యేసుక్రీస్తు విశ్వాసులు కాబట్టి ఈ ప్రత్యక్షతలను కాపాడుకొనుటకు మీలో నివసించుచున్న పరిశుద్ధాత్ముడు మీకు సహాయము చేయుటయే కాకుండా దీనికి తోడుగా అనేక ప్రత్యక్షతలను మీకిచ్చును. ఆయనను అభినందించు, ఆయనను ఘనపరచు, ఆయనను ప్రేమించి స్తుతించుము, ఆయన ఎంతో మంచివాడు, ఎంతో దయగలవాడు, ఎంతో భీకరుండైన దేవుడు. ఆయన ఆశ్చర్యకరుడు.

# త్రిత్వము

**సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్లును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించి యున్నారు (1 యోహాను 5:7).**

నేను ఈ పుస్తకమును ముగించుటకు ముందు నేను తప్పక త్రిత్వమును గూర్చి మరలా చెప్పాలి. తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్ముడు. వీరు ముగ్గురు మరియు ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఈ ముగ్గురు ఏకమైయున్నారు. గణితశాస్త్రం ప్రకారం మనము గణించాల్సిన పనిలేదు మరియు ఇంకనూ దేనిని గూర్చియు పట్టించుకొనవలసిన అవసరము లేదుగాని పరిశుద్ధ లేఖనముల ప్రకారము ఇది సత్యమైయున్నది. పరిశుద్ధాత్ముడు మనలో నివసించుటను మనము కలిగియున్నప్పుడు తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన యేసుప్రభువు కూడా మనలో నివసించుచున్నారు.

అన్నింటికంటే ఇదెంతో ఆశ్చర్యము. దీనిని వివరించి చెప్పుట కూడా ఇంకెంతో ఆశ్చర్యము. దీనిని కేవలం మన హృదయాలలో విశ్వసించవలెను. దీనిని లోతుగా అర్ధము చేసుకొనుటకు ప్రయత్నించవద్దు. ఒక చిన్న పిల్లవానిలాగా కేవలం విశ్వసింపవలెను ఎందుకనగా బైబిలు గ్రంథము ఆవిధముగా సెలవిచ్చుచున్నది. యేసుప్రభువును నిజముగా సొంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించిన మనందరిలోను, తిరిగి జన్మించిన ప్రతి విశ్వాసిలోను త్రిత్వములో ఏకమైయున్న తండ్రి కుమార పరిశుద్ధాత్మ దేవుడు మనందరిలో నివసించుచున్నాడు (కొలొస్స 2:9-10 చూడండి).

ఈ సత్యము మనందరిని ధైర్యవంతులనుగాను, భయములేని వారిగాను మరియు సమతుల్యతలో బలవంతులుగా చేయును. మన జీవితముల కొరకైన దేవుని ప్రణాళికలలో మనమేది చేయవలసివచ్చినను దానిని మనము చేయగలమని విశ్వసించాలి ఎందుకనగా మనలో నివసించే పరిశుద్ధమైన త్రిత్వము మనలను శక్తితో నింపును. ఆయనే మనకు మన్నాగా మన భాగముగా ఉన్నాడు (కీర్తనలు 119:57). ఆయనతో మనకు అవసరమైనవన్నింటిని మరియు ఇంకా అధికమైన వాటిని మనము కలిగియున్నాము.

మార్కు 10:27లో మనుష్యులకు అసాధ్యమైనవి అనేకములున్నవి గాని దేవునికి సమస్తమును సాధ్యములే అని చెప్పబడినది. జీవితములో ముందుకు దూసుకొని వెళ్లుము. అనుకూల ప్రవర్తనతో దేవుడు నీతో ఉన్నాడనియు మరియు నీ కొరకున్నాడనే నిశ్చయముతో వెళ్లుడి. ఆయన నీ పక్షముందున్నాడు, ఆయన నీ పక్షముందుండగా నీకు విరోధముగా ఎవరొచ్చినా లేక ఏమొచ్చినా ప్రేమించుచున్న క్రీస్తుయందు అత్యధిక విజయము పొందుచున్నావు (రోమా 8:31,37 చూడండి). మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని

(సాతాను) కంటే గొప్పవాడు (1 యోహాను 4:4 చూడండి). నీలో ఉన్న ఆ గొప్పదేవుడు నీలో నివసించుచున్న ఆయన పరిశుద్ధాత్మ ద్వారా ఆయనను నీవు సన్నిహితముగా ఎరుగవలెనని ఆయన ఆశపడుచున్నాడు.

మొత్తము మీద ఇది ఎంత ఆశ్చర్యము. క్రీస్తు ద్వారా దేవుని విశ్వాసిగా ఉన్న నీవు దేవుని గృహము లేక నివాసమైయున్నావు. ఈ బోధ నీ ప్రాణమునకు సేదతీర్చును. ఈ క్షణములోనే నీవు బిగ్గరగా చెప్పబోయే ఆ మాటలను నేను వినగలుగుచున్నాను. నీవు చేతులెత్తి బిగ్గరగా "తండ్రియైన దేవా, నీవు పంపిన నీ పరిశుద్ధాత్మను బట్టియు, నీవునాలో నివసించుచున్నందుకు నీకు నా నిండు వందనములు" అని చెప్పే మాటలను నా ఆత్మీయ చెవుల ద్వారా వినగలుగుతున్నాను.

# ముగింపు

# ప్రత్యక్షత - వేదన తీవ్రతను తగ్గించును

> అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును (యోహాను 16:13)

మొదటిసారి త్రిత్వములో ఒక వ్యక్తియైన పరిశుద్ధాత్మ దేవునిని గూర్చిన మరియు ఆయన పనులను గూర్చిన పుస్తకమును చదివినప్పుడు నేనెంతగా పులకరించి పోయాననే సంగతిని నేను వివరించి చెప్పలేను. దేవుడు నా తండ్రి అనియు మరియు యేసుప్రభువు నా రక్షకుడనియు నేను కనుగొనిన రెండింటిని మినహాయించినట్లయితే పైన తెలుపబడిన ప్రత్యక్షతవంటి అద్భుతమైన ప్రత్యక్షతను నేనెన్నడు పొందుకొనలేదు.

మనము ఇంతవరకూ చూసిన విధముగా క్రైస్తవులమైన మనము త్రిత్వములో ఏకమైయున్న (తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్ముడు) త్రియేక దేవునిని సేవించుచున్నాము. త్రిత్వములో ఉన్న ఒక వ్యక్తిని గూర్చిన ప్రత్యక్షతలను సహజంగా ప్రజలు కోల్పోయినప్పుడు, అది పరిశుద్ధాత్మ దేవునిని గూర్చి ప్రత్యక్షతగా ప్రజలు దానిని పోగొట్టుకొనుచున్నారు. ఎందుకు? ఎందుకనగా పరిశుద్ధాత్ముని ద్వారా ఈ రోజు మనకు అందుబాటులో ఉన్న సమస్తమును గూర్చి మనము ఎరుగకుండునట్లు సాతాను చాలా కష్టపడి పనిచేయుచున్నాడు.

ఇందును ఉద్దేశించే ఈ పుస్తకం వ్రాయబడినది. అదేమనగా ప్రస్తుత దినములలో ప్రజలకు అందుబాటులో ఉన్న పరిశుద్ధాత్మ దేవుని శక్తిని ఏవిధముగా పొందుకొనవలెనని వివరించి వ్రాయబడినది. ప్రజలందరూ దీనిని గ్రహించి పరిశుద్ధాత్మ దేవుని శక్తిని పొందుకొందురు గాక!

ప్రజల జీవితాలలో అద్భుతకరుడైన పరిశుద్ధాత్మ దేవుని నిజమైన పరిచర్యను మరియు ఆయన స్వభావమును ప్రత్యక్షపరచుటకే నేను ఈ ప్రయత్నము చేసియున్నాను. ఆయనను

గూర్చి సమస్తమును ఎడతెగక నేర్చుకొనేందుకు మిమ్ములను నేను ప్రోత్సాహపరచుచున్నాను. నీలోని నీ హృదయమును ఆయన గృహముగా భావించునట్లు మరియు ఆ గృహములో ఆయన ఎల్లప్పుడు సౌఖ్యముగా జీవించేటట్లు చేయుటకొరకైన జీవితమును జీవించనేర్చుకొనుము. నీ జీవితములోని ప్రతి అవయవాలలోనికి ఆయనను ఆహ్వానించుము. అనుదినము నాకు అందుబాటులో ఉండే ఆయన పరిచర్యలను నీవు పుచ్చుకొనుము. ఆయన ఆశించిన రీతిగా ఎల్లప్పుడు ఆయన నీకు సహాయకునిగా ఉండునుగాక!

నీవు దైవిక సహాయకుని కలిగియుండి, ఆ సహాయకుడు నీ ప్రక్కనే నిలబడి నీకు సహాయము చేయుటకై నీ ఆహ్వానము కొరకు ఎదురు చూస్తున్నప్పుడు ఒంటరిగా కార్యములు చేయుటకు ప్రయాసపడకుము. ప్రస్తుత దినములలోని పరిచర్యను గూర్చి పరిశుద్ధాత్ముని ప్రత్యక్షత నీ జీవితములో నీవు సొంతగా చేయప్రయత్నించు కార్యములలో నీకున్న వేదన తీవ్రతను తగ్గించును. నీ జీవితమును ఆయన స్వాధీనమునకు అప్పగించుకొనినప్పుడు, నీ కొరకైన పరిపూర్ణ దేవుని చిత్తప్రకారం నీవు అధికముగా, సమృద్ధియైన ఆశీర్వాదములను, సంతోషసమాధానములను, మిక్కిలి సమీపముగా మరియు దేవునితో సన్నిహిత సంబంధమును అనుభవించు స్థలమునకు ఆయన నిన్ను నడిపించును.

# రచయితను గురించి

జాయిస్ మేయర్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బైబిలు బోధకులలో ఒకరు. అధికముగా అమ్ముడుబోయే పుస్తకముల రచయిత్రిగా ఆమె “న్యూయార్క్ టైమ్స్” పత్రికా ప్రశంసలు అందుకున్నారు. ఆమె మానసికరణరంగం వంటి ఉజ్జీవంతో ఉట్టిపడే 80 పుస్తకాలకు పైగా రచించారు. ఆమె చేసిన బైబిలు బోధనలతో నిండిన వేలకొలది ఆడియోలు, వీడియోలు విడుదలయ్యాయి. జాయిస్ గారి, “ఆనందించాలి ప్రతిదినం జీవితం” అన్న శీర్షికతో రేడియో, టి.వి. కార్యక్రమాలు ప్రపంచమంతటా ప్రసారమౌతున్నాయి. ఆమె సభలు సమావేశాలు నిర్వహించు నిమిత్తము విస్తృతంగా పర్యటిస్తారు. జాయిస్, ఆమె భర్త డేవ్, వారి నలుగురు ఎదిగిన బిడ్డలు సెంట్‌లూయీ, మిస్సోరిలో, స్థిరపడ్డారు.

# ప్రభువుతో వ్యక్తిగతమైన సంబంధం కొరకైన ప్రార్థన

అన్నిటికంటే ముఖ్యంగా యేసు ప్రభువు నిన్ను రక్షించి, నిన్ను తన ఆత్మతో నింపగోరుచున్నాడు. సమాధానకర్తయగు అధిపతియైన యేసును నీ జీవితములో రక్షకునిగా ప్రభువుగా నుండుటకు నీవు ఇంతవరకు ఆహ్వానించనియెడల, ఇప్పుడైనా ఆలాగు చేయాలని నిన్ను కోరుచున్నాను. ఈ క్రింది ప్రార్థన నీవు యదార్థంగా చేసినట్లయిన నీవు క్రీస్తులో నూతన జీవితం అనుభవిస్తావు.

*ప్రియ తండ్రీ,*

*నీవు లోకమును ఎంతో ప్రేమించావు. ఆయనయందు విశ్వాసముంచు వారందరు నశింపక నిత్యజీవము పొందునట్లు నీ ప్రియకుమారుని అనుగ్రహించావు.*

*మేము కృపద్వారా విశ్వాసమును బట్టి రక్షణ పొందాము అని, అది దేవుని వరమని నీ వాక్యము సెలవిస్తుంది. రక్షణ సంపాదించుకొనుటకు మా స్వంత క్రియలు ఏవియు పనికిరావు.*

*నీ కుమారుడైన యేసు క్రీస్తు లోకరక్షకుడని, నమ్మి నా నోటితో ఒప్పుకొనుచున్నాను. ఆయన సిలువపై చనిపోయి నా పాపములన్ని సిలువపై మోసి వాటి కొరకైన క్రయమును చెల్లించాడు. నీవు యేసును మృతులలో నుండి లేపావని నా హృదయపూర్వకంగా నమ్ముచున్నాను.*

*నా పాపములు క్షమించుమని నేను మనవి చేయుచున్నాను. యేసు నా ప్రభువని ఒప్పుకొనుచున్నాను. నీ వాక్యం చెప్పిన రీతిగా నేను రక్షణ పొందాను. నిత్యత్వంలో నీతోనే ఉంటాను. తండ్రి నీకు స్తోత్రములు, నీకు కృతజ్ఞుడను. యేసు నామమున ఈ ప్రార్థన చేయుచున్నాను. ఆమెన్.*

యోహాను 3:16, ఎఫెసీ 2:8,9, రోమా 10:9,10, 1 కొరింథీ 15:3,4, 1 యోహాను 1:9, 4:14-16, 5:1,12,13.

# Other Books by Joyce Meyer

Books Available In English

A Celebration of Simplicity

Approval Addiction

Battlefield of the Mind - **KIDS**

Battlefield of the Mind - **TEENS**

Battlefield of The Mind **- Devotional**

Be Anxious for Nothing

Be Healed in Jesus Name

Beauty for Ashes

Do it Afraid

Don't Dread

Eat and Stay Thin

Enjoy where you are on the way....

Expect a move of God Suddenly

Filled with the Holy Spirit

Healing the Brokenhearted

Help Me! I'm Married

Help Me, I'm Afraid

How To Succeed At Being Your Self

I Dare you

If not for the Grace of God

In Pursuit of PEACE

Knowing God Intimately

Life in the Word - **Devotional**

Life in the Word - **Journal**

Life in the Word - **Quotes**

Look Great Feel Great

Managing Your Emotions

Me and My Big Mouth

Never Lose Heart

Nuggets of Life

PEACE

The Penny

Power of Simple Prayer

Prepare to Prosper

Reduce Me To Love

Secrets to Exceptional Living

Seven Things That Steal Your Joy

Teenagers Are People Too

Tell them I love Them

The Confident Woman

The Every Day Life **BIBLE**

The Joy of Believing Prayer

The Secret To True Happiness

When God When

Why God Why

Woman to Woman

## Books Available In Telugu

A Leader in the Making

Battlefield Of The Mind

Beauty For Ashes

Reduce Me to Love

Secrets to Exceptional Living

The Battle Belongs to the Lord

The Power of Simple Prayer

The Secret Power of Speaking God's Word

The Word, The Name, The Blood

To contact the author in the United States, please write:

Joyce Meyer Ministries
P.O. Box 655,
Fenton, Missouri 63026
or call: (636) 349-0303
or log on to: www.joycemeyer.org

To contact the author in India, please write:

Joyce Meyer Ministries
Nanakramguda,
Hyderabad - 500 008
or call: 2300 6777
or log on to: www.jmmindia.org

*Please include your testimony of help received from this book when you write. Your prayer requests are welcome.*